UNIVERSAL
LIBRARY
OU_206031
UNIVERSAL
LIBRARY

# దాశరథి విలాసము.

# దాశరథి విలాసము.

కొత్తపల్లి లచ్చయకవి ప్రణీతము.

శ్రీ చెలికాని సూర్యారావు

గారిచేఁ బ్రకటింపఁబడినది.

మొదటికూర్పు

కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1928.

వెల రు. ౧-౮-౦.

# కవిప్రశంసాదులు.

(క్రీ. శ. 1863?—1898.)

ఈ దాశరథివిలాసమును రచించినకవి కొత్తపల్లి లచ్చయ్య. పిఠాపురము సమీపముననున్న చెందుర్తిగ్రామవాస్తవ్యుఁడు. ఈతఁడాపస్తంబసూత్రుఁడు. కౌండిన్యసగోత్రుఁడు. తెలుఁగాణ్యవైదికబ్రాహ్మణుఁడు. తండ్రిపేరు రామన్న. తల్లి సుబ్బమ్మ ఎనమండ్రన్నదమ్ములలో నితఁడు నాల్గవవాఁడు. తనవంశవృత్తాంతమును గవి కృత్యాదిని వివరించియున్నాఁడు. ఇక్కవికుటుంబము చిరకాలమునుండి రావువారిసంస్థానమునే యాశ్రయించి యుండెను. ఈతఁడు శరీరారోగ్యము చాలనివాఁ డగుట నారోగ్యేచ్ఛచే మొదట దుష్కరప్రాససూర్యశతకమును రచించెను. తర్వాత తిరుమలయాత్ర పాదచారియై చేసి వచ్చి శ్రీవేంకటేశ్వరున కంకితముగా శ్రీమన్నారాయణుని దశావతారములలో నేడవదియగు శ్రీరామచంద్రుని దివ్యచరిత్రమును (దాశరథివిలాసముగా రచియించి) సమర్పించెను. భారతవర్షములో నాబాలగోపాలమునకు నిత్యస్మరణీయుఁడును బూజనీయుఁడు నైన శ్రీరామదేవుని దివ్యచరిత్రమును తనలలితకల్పనాకల్పకమునుండి ప్రౌఢపద్యప్రసూనరూపమున వెలువరించుటకుఁ గవి తనయిరువదియవయేఁటఁ బ్రారంభించి తల్లి తమ్ముల మొదలగువారు మరణించుచుండుటచే నడుమనడుమ విఘ్నములు సంభవించుచుండినను బూర్ణకవి దువక పదిసంవత్సరములకుఁ బూర్తిచేసెను. తరువాత, తానే యిప్పటికి రెండుప్రతులను వ్రాసెను. మొదటిచిత్తుప్రతి చాలభాగము తాళపత్రప్రతి. రెండుమూఁడుప్రతులు కాగితములు. కవి, తాళపత్రములమీఁదఁ గాకితములమీఁద నొక్కవిధముగానే వ్రాయఁగలిగి యుండెను. అతఁడు వ్రాసినశుద్ధప్రతులలో నొక్కటి చెన్నపురి ఓరి

యంటల్ లైబ్రరీలోనున్నది. రెండవదానిం బట్టి యీముద్రితప్రతి సిద్ధముచేయఁబడియెను. కవి గ్రంథసమాప్తి చేసినపిమ్మటఁ దన ముప్పదియైదవయేఁటఁ గావచ్చును, హేమలంబిసంవత్సరాశ్వయుజ బ ౮ నాఁడు కాలధర్మము నొందెను. తనజీవితకాలములో ముద్రణమునకై యనేకయత్నము లొనర్చెను, గాని, కాలమును బురస్కరించుకొని కొనసాగలేదు. తదనంతర మతనితమ్ములప్రార్థనమున శ్రీరాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరుగారు తమమంజువాణి పత్రికలోఁ బ్రకటింప ననుగ్రహించిరి. కాని యంతలో నాపత్రికాప్రకటనము నిల్చిపోవుటచే నైదాశ్వాసములతో నీగ్రంథ మసమగ్రముగనే యుండవలసివచ్చినది. ఆపుస్తకములైన నెక్కడ దొరకుట లేదు. ఇన్నినాళ్ళ కిపుడు రసజ్ఞులును, భాషాపోషకులును, నాశ్రితపక్షపాతులు నగు శ్రీరావు వెంకటనరసింహారావుగారీగ్రంథమును జిత్తగించి చూపిన ప్రోత్సాహముచే గవివంశమునకుఁ బోషకు లగు శ్రీకోలంకవీరవర సంస్థానప్రభువులు రాజ్ఞీమణులు సత్కార్యనిర్వహణమునకు ముందంజవేయువారు, దేవబ్రాహ్మణభక్తిపరతంత్రులు, నగు శ్రీరాజా రావు చెల్లయ్యమ్మారావుబహద్దరువారి యొక్కయు శ్రీ రాజారావు రామయ్యమ్మారావుబహద్దరువారియొక్కయుఁ గరుణాకటాక్షలేశమున సంపూర్ణముగఁ బ్రకటింపఁబడినది. ఈదాశరథివిలాసము పూర్తిచేసిన యనంతరమునఁ దనప్రభుభక్తి వెల్లడించుచుఁ గవి రచించిన చెల్లయ్యమ్మశతకమునాఁడే యిక్కార్యము నెఱవేఱవలసినది, గాని, యప్పటికి దీనికిఁ బ్రకటనకాలము రాలేదు. అనారోగ్యతచేతఁ గవి వివాహమును నిరాకరించెను. ఈకవి విద్యాభ్యాసము తనపెద్దయన్నగారగుగంగయ్యగారి యొద్దఁ గావించెను. గంగయ్యగారు పురాణము చెప్పుటలోఁ బ్రసిద్ధుఁడు. ఆయనతోఁగూడ నుండి రామాయణాది పుస్తకములుచదివియే కవి యీతఁడీగ్రంథమును నిర్మించుప్రజ్ఞ

ను గడించెను. గంగయ్యగా రిప్పటికి రెండుసంవత్సరములక్రిందటఁ దనడెబ్బదియవయేట స్వర్గస్థులైరి. ఈలచ్చయ్యకవి యాశుకవిత్వము గూడఁ జెప్పువాఁడు. సమస్యాపూరణమున నిపుణుఁడు. పల్లెటూరి జనులను రంజింపఁజేయుటలో గట్టివాఁడు. ఎవ్వ రేకథ నేరీతిని జెప్పుమన్న నారీతిని బొబ్బిలిపాట, శారదకావ్యము, కోలాటపుఁబదములు మొదలగురీతులతో, అశుధారను గ్రామమధ్యమున రాత్రులలో వీధిలో నిలువఁబడి పాడి జనరంజనము చేయువాఁడు. ఈయనపాటలు వినఁగోరి చుట్టుప్రక్కల గ్రామజనులు పిల్చిన వచ్చుట వివిధరీతులఁ బాడి యానందపఱుచువాఁడు. కొందఱు శిష్యుల కాపాటలు నేర్పెను గాని యాశిష్యులును గురువుగారితోనే యున్నారు నవ్వుపుట్టించునట్లు మాటలాడువాఁడు. ఒక్కనాఁడు పొలములోఁ జెట్టెక్కి తేనెపట్టును దీసెను. ఈఁగలు చేతివ్రేళ్ళమీఁద గుట్టినవి. ముంజేతివఱకు వాఁచెను. చూచినజనులు "లచ్చయ్యగారు! చేయివాఁచినదే" మని యడిగిరి. ఝటితిస్ఫురణచేఁ బ్రత్యుత్తరముచెప్పి లోకమును మెప్పించు నేర్పుగలుగుట—"నేనీనాఁ డుదయమున నడవిలోనికి వెళ్ళియుంటిని. "పులిగవి"లో నొక్కసిద్ధుఁడు దర్శన మిచ్చి నీరసించిన నాశరీరము బలుపుఁజెందుటకై యొకసిద్ధరసమును జెప్పినాఁడు. ఆయాకుఁబస రెంతవఱకుఁ బనిచేయునో యని నలఁపి యీచేతికిఁ బట్టించితిని. పట్టినంతమట్టు నిట్లు బలిసినది" యని వారినాశ్చర్యమగ్నులఁ గావించి కొంతవడికి వాస్తవమును జెప్పి నవ్వించెను. ఇక్కవి తనకవిత్వము, కల్పనలు, వర్ణనలు, మొదలగునవి జన్మభూమి యగుచెందుర్తిలోని ప్రజలు, అక్కడి యడవి, పర్వతములు, మృగములు, వృక్షలతాదులును జూచియే విరివిగా సంగ్రహించెనని గ్రంథమునందలి యనేకదృష్టాంతములను బట్టి కవిస్వభావ మెఱింగినవారికిఁ బొడకట్టకమానదు. ఒక్కనాఁడు బొమ్మలాటవారివలె రంగనాథరామాయణములోని

లక్ష్మణమూర్ఛసుట్టము రాత్రిపూట జరుపుచున్నాడు. అందు సంజీవకరణి విశల్యకరణి యిట్లు కొన్ని పేరులు వచ్చినవి. ఒక్కడు వానిని విని కరిణి యేమి టని ప్రశ్నించెను. కరిణి యెఱుంగవా "మద్దెలకరిణి,......" యని నవ్వుచుం జెప్పెను. చెప్పినంతనె తనకు స్వవిషయ మొక్కటి తలంపునం బడినది. ఈయనతమ్ముండు అక్కప్ప యను అర్కయ్య జ్వరములోం జెవికిందనొక్కకర్ణి యనుగడ్డ లేచి మృతుండయ్యెను. ఆవిషయము, కరిణియని చెప్పినంతలోం దోంచి పుస్తకము మూసి తలవాంచెను. కారణము దెలిసికొని శ్రోతలు, ఎప్పుడో చనిపోయినవానికై యిప్పుడు మీవంటివారు విచారించెదరా? గతముగతమే యని యోదార్చిరి. అంతకుం గొంతకాలములోనే తనరామాయణములో (దాశరథివిలాసమున) లక్ష్మణమూర్ఛఘట్టము వచ్చినది. అపుడు 6 ఆశ్వాసము 921 పద్యమును-

గీ. ఒంటినున్నయపుడు సౌఖ్య మొందునపుడు
నాడునప్పుడు బంధులం గూడునపుడు
మఱపురాక సహోదరమరణశల్య
మెమ్ములను గీఱుచున్న నూతేండ్లకైన.

అని వారికిం బ్రత్యుత్తరముగా వ్రాసిపెట్టెను. ఈఅక్కప్పగారిప్రజ్ఞ యసాధారణమైనది, అగ్నిస్తంభన, జలస్తంభనము, గారడి, నరవిద్య, సాము, గరిడి, కాగితపుటట్టలు కత్తిరించి తెఱబొమ్మలాడించుట, పందెమువేసి యగాధజలములో ననేకవిధముల గంటలకొలంది నీదుట, వంటచేయుట, కావడిమోయుట, కుట్టుట, బొంగరములు బరిణెలు పట్టుట, కమ్మరము, నేతపని, త్రాళ్లుపేనుట, మంచములు

నేయుట, బుట్టలల్లుట మొదలగు వివిధములైన చేతిపనులు వినోదమున కై యభ్యసించెను. కవిత్వము చెప్పువాఁడు, వివాహోపనయనాదులు చేయుచు స్మార్తకలాపము కొంత నేర్చెను. అట్టివానిమృతి యాకవికి విచారజనకము కాకపోవునా? ఇక్కవి బీదలను గాంచి యోర్వలేఁడు. తన కున్నదానిలోనే వారికి వారమునకు నెలకుఁ గొంత కొంత యిచ్చువాఁడు. దానికై వినియోగించుటకుఁ మిత్రులయొద్దఁ జేసిన చేబదుళ్ళు ఈతనిమరణానంతరము జనశ్రుతినిబట్టి యుత్తమర్ణులను దెలిసికొని గంగయ్యగారు మరల నిచ్చివేసిరి.

ఇట్టి మహనీయకృతిని పండితపామరలోకమునకై యొసంగి తత్ప్రసాదమున నుత్తమలోకమునందుఁ జిరస్థాయియై యున్నకవియొక్క చిత్తము శ్రీరాజ్ఞీద్వితీయమున కాతనిపైఁ గలవాత్సల్యమునఁ బ్రచురింప ననుగ్రహించినందునఁ బ్రశాంతమై యుండుఁగాక. ఇట్టిఘనకార్య మొనర్చిన తమయేలికలయు వారిపూర్వులయు గుణకీర్తనము గావించుచు, ప్రభుప్రశంస యనుపద్యములను మొదటఁ జేర్చిన నలువురలో సూర్యరావు సుందరరామయ్య యనునిరువురును గవికిఁ దమ్ములు. రామచంద్రమూర్తి పెద్దన్నగారగు గంగయ్యగారి పెద్దకుమారుఁడు, సోమసుందరము రెండవయన్నగారగు వెంకయ్యగారి పెద్ద కొడుకు.

శ్రీమతు లగునీప్రభ్విద్వయము సాధుజనావనము సత్క్రియాచరణమును గావించుటయే పరమధర్మం బని సంపూర్ణముగ నెఱిఁగి యుండుటచే నింకను నిట్టిభాషాపోషకములును చిరకీర్తిదాయకములు నగుకార్యము లొనరించి నిజసంస్థానము కవిపండితసజ్జననివాసయో

గ్యమై లక్ష్మీసరస్వతులకు విహారస్థానమై యుండునట్లు చేయును గాక ! శ్రీవారియశస్సు దిగంతవిశ్రాంతముగా నుండు నట్లొనర్ప వారి యిష్ట దైవము లనుగ్రహింతురుగాక.

సహజపాండిత్య మగుటను, పండితసాంగత్యము పూర్తిగా లేని వాఁ డగుటను గొన్నికొన్నితావులఁ బ్రమాదము లగపడును. దోషజ్ఞులు వానిని బెద్దచేయరు. కవిత్వమునందలి తక్కినసుగుణములఁ గాంచి యానందించిరేని గీర్తిశేషుఁడయినకవి కృతార్థుఁ డగును.

లక్ష్మీనరసాపురము,
4 జనవరి 1928.

చెలికాని సూర్యారావు.

శుభమస్తు.

# ప్రభుప్రశంస.

ఉ. శ్రీశుభదాయకంబును, విశిష్టమనోజ్ఞము, వాంఛితప్రదం
బాశరధీనివారణ, మనంతకథాబహుళం, బజాతసం
కాశము, ముక్తివేళ, మురుకాండవికాసము, ముక్తహాళ మహా
దాశరథీద్విలాసము ముదంబొనరించుత రావువారికిన్. 1

మ. వసుసంపత్తియుఁ, జక్రిపోషకశౌర్యప్రావీణ్య, ముద్యత్ప్రభా
విసరోద్ఘాటితదోషయుక్తియు, బుధప్రేమాతిరేకమ్ము, లో
కసుహృత్త్వమ్ము, స్వభావసిద్ధ మగుటం గాఁ గోలుఁ బేర్గాంచినా
రసమానప్రథఁ బద్మనాయకులు గేయామేయనిత్యోదయుల్. 2

ఉ. అందుఁ బ్రజానురాగపరులై, పరభంజనులై, విశేషశో
భం దనరారి మించిరి శుభప్రతిపాదకవృత్తి రావువా
రందు మహీపతీద్యబిరుదాంచితులై, సుయశోవిశాలురై
కొందఱు నైజవంశమునకుం గడువన్నియ వెట్టి రాఢ్యులై. 3

క. ఆమహీపతులకు నెల్లను, దా మూలపురుషుఁ డయి రిపుదళననిపుణుఁ డై
శ్యామలకోటనిశాంతుం, డై మనియెం దెలుఁగురాయఁ డమితప్రథిన్. 4

గీ తెలుఁగురాయని వర్ణింపఁ దివిరి వేల్పు, బాస గూడి క్రొత్తగఁ గొంత బాసనేర్చి
కొనియె నదియ తెలుఁగుబాస యనఁగ నొప్పెఁ, గాక మిశ్రమభాషకుఁ గలదె తపు?

శా. భావింపందగు తెల్గురాయకులసద్వంశమ్ము దీపింపఁగా
దేవబ్రాహ్మణకార్యతత్పరతఁ గుంతీమాధవారాధనన్
శ్రీసర్వజ్ఞనిజప్రజావనమతి న్నీలాద్రిరాయప్రభుం
డావిర్భావము నొంది మించె సకలాశాంతస్ఫురత్కీర్తియై. 6

మ భువనీలాద్రినృపాలశేఖరుఁడు వేడ్కన్ రాజ్ఞిభావమ్మయం
దనదేవేరిగఁ గోరి కాంచె సుతుల న్నానసత్యసౌందర్యభా
జనుల న్మాన్యుల సింహసంహననులం జంద్రాద్రినామీనకే
తనలన్ సూర్యకుమారనామకకుభృత్పంచాస్యులౌనిర్వురన్. 7

శా. ఆనీలాద్రినృపాలుపిమ్మటః గుమారాగ్రేసరుండున్ బహు
క్ష్మానాథస్పృహణీయవర్తనుఁడు శ్రీమత్సూర్యభూపాలుఁ డ

త్యానందమ్ము వహించి లోకములు కొండాడంగ నేలె న్మహీ
జాను ల్వాటియె వీని కన్యు లన రాజద్రాజధర్మస్థితిన్. 8

గీ. ఇట్లు సూర్యకులమువార లెల్లఁబిఠాపురము నేలువార లయి యొప్పుదురు వారి
వారిచరితలు వేర్వేఱఁ బలుకవశమె, పరఁగ నేండ్లను బూండ్లను బట్టుఁగాక. 9

క. వినుతయశుం డగుసలసూర్యనృపాలునను గుదమ్ముఁ డలరు న్యాజ
న్యనిధియు మాన్యచరిత్రుఁడు, మనుమార్గుఁడు నయి కుమారమహీపతి యనఁగన్. 10

సీ. అర్థిసంఘములదైన్యముదీఱునందాఁక, నిరవారనికృపాసముద్రుఁ డితఁడె
వినయపవిత్రనమ్మన రామచంద్రుని, మఱపించుపితృభక్తినిరతుఁ డితఁడె
కఱకుశాత్రవునైనఁ బరుషాక్షరమొకండుఁ, బలుకనిసరళస్వభావుఁ డితఁడె
ప్రజ లెల్లఁ దనకన్నప్రజలట్లు భావించి, తన్పఁజాలెడిసమదర్శి యితఁడె

గీ. యనఁగఁ గోలంకవీరవరాధిపతి య. శేష రాజలక్ష్మణావిరాజితశుభయశుఁ
డకుమారమహీపతి గాంచు మించెఁ, గేవలన్నపమాత్రుండె తర్కింప నతఁడు.

క. లక్ష్మీకరమూర్తి ననఘు. లక్ష్మీనరసమ్మ యను వధూలలామ విలస
ల్లక్ష్మణలక్షితను గుమారక్ష్మాపతి పెండ్లి యాడెఁ బ్రమద మెలర్పన్. 12

క. శ్రీరంగనాథపదసరసీరుహాలగ్నప్రేమాంచితాంబుజ, ల
క్ష్మీరమణీకరుణావ్యాపారపరిగ్రస్త యాగమంచస్సతి వెలసెన్. 13

గీ. అతులితభాగ్యశాలి యతఁ డామను గాంచున నిత్యసూనృత
వ్రతులఁ గుమారరాజన్య రాజకిశోరుల రాజతేజులం
బ్రతిభాతిసాన్నుప్రియులు జితసద్గుణరాజులన్ మహా
ప్రతిభుల సూర్యధర్మమహీపాలురనిర్వురఁ గాంచెఁ బుత్రులన్. 14

ఉ. పెద్దది యాత్మగౌరవము, పెద్దవి చూపులు, సాహసంబు లొల్
పెద్దది, సర్వభంగులను బెద్ద యగు నారగుణంబు పోల్చనం
బెద్దది కీర్తి, నేయ కనంబెద్దది యక్కుడి కిట్టు లన్నిటం
బెద్దవహింప సూర్యవిభు వేంగ్వలపెద్ద సృజించె ధారణిన్. 15

శా. ఆర్యామోదిఁ, గుశాగ్రధీలలితు, వ్యాయామసంస్ఫూర్తిగాంగున్ మహా
ధైర్యస్థైర్యసువర్ణభూధరుని, సంధాభార్గవున్, రావుశ్రీ
సూర్యారాయనృపాలకానుజుని సంస్తుత్యాశ్వశిక్షాకళా
చార్యుం జేర్కొనఁ జెల్లుఁ బుణ్యనిధి రాజాధర్మరాయప్రభున్. 17

గీ. అనఘపెల్లంకివంశపావన తిరూపు, విభుజగన్నాథరాయనిపిన్నపట్టి
రాజ్ఞి శ్రీచెల్లయాంబను గనుంగఁ జెట్టు, వట్టె శ్రీసూర్యరాయనృపాలవరుఁడు. 18

క. ఆరాజును, నారాష్ట్రియుఁ, గారాజ్యముఁ బోల్ప నెట్టి దని పలుకఁగ నే
వీటేఁడి పూనెదఁ గవి తన, గౌరవ ముడుగు నని నుడువుఁగా లోకభంగిన్. 19

సీ. ఎవనిప్రతాపవహ్నికి బాడబానల, మది విస్ఫులింగమునట్లు తోఁచు
నెవనియశోరమ కీరేడుజగములు, నర్తనశాల లై యనువుపఱుచు
నెవానిదానధారాప్రవృద్ధికిఁ బోల్ప, జలనిధుల్ పల్వలాల్పలనఁ జెల్లు
నెవానిశత్రుల కేడువారాసులకడ,నున్న కొండ యొక్క ఱుయి కారులు

గీ. నట్టిశుభతరరావుమహాన్వవాయ,జలనిధిసుధాకరుం డన జననమంది
వెలయు నాసూర్యరాయభూభర్తతిలకుఁడు, వఱలుప్రసవు రాఁడు జన్మజన్మములకైన.

సీ. స్థాపించె నేయమ్మ తనపేరఁ బీరికా,పట్టు ప్రోన్నతపాఠశాలఁ
గట్టించె నేధన్య ఖ్యాతిమై నత్రసే,రవహితకీర్తిగాగసపురమున
వెలయించె నేరాజ్ఞి యల రత్నగమునఁ, సత్యనారాయణస్వామిభక్తిఁ
గల్పించె నేదేవి ఘనతరస్థిరవృత్తి, సింహాచలశ్రీనృసింహామూర్తి

గీ. కట్టె శ్రీచెల్లయాంబిక ననఘచరిత, నారపిళశితాక మగుచు శమఁ గోరి
ధర్మకార్యము లొనరించి తద్ధనగడా,వారిలో మున్నమనుగఁ జెప్పంగరాదె! 21

సీ. సుకృతకార్యపరత్వశుభచిహ్నము లెవని,వేంకటత్వముఁ యును వెలయఁజేసె
సహజప్రభావిలాసవిశేష మెంతయు, నెవ్వనిసూర్యత్వ మేర్పరించె
శక్తిసంపన్నప్రశక్తి జగంబుల, నెవనికుమారత్వ మెఱుకపఱిచె
సలలితరాజలక్షణశుభాకృతి యెని,మహీపతిత్వంబును విహితపఱిచె

ఆ. నట్టిమారసుందరాకారు సుకుమారు, ధీరు శాంతమూర్తి ధీవిశాలుఁ
బట్టిగాఁగఁ బడసెఁ బ్రజసంతసింపఁగాఁ, దల్లి చెల్లయాంబ ధన్యగాదె! 22

చ. అనుట్టిలుఁ డాఢ్యసమ్మతుఁ డహంకృతిదూరుఁడు సత్కవీంద్రపో
షకుఁ డురుదానశీలుఁడు ప్రజాపరిరక్షకుఁ డాత్మబాంధవ
ప్రకరము దా నహుండు గుణబంధురుఁ డుత్తమరమ్యకీర్తి ధీ
నిక సితపృథ్విరోరుహుఁడు వేంకటసూర్యకుమారుఁ డారయన్. 23

గీ. అతఁడు చెలికానిభావనారాయణాత్మ,జాత నకలంకచారిత్ర సాధ్వి ననుప
మానసద్గుణమణి గురుమాననీయ, రామయాంబ వరించెఁ గరంబుఁ బ్రీతి. 24

సీ. ఏరాజ్ఞి శాత్రవప్రారంభితోత్తతు,లెల్ల నడఁచెఁ దల యెత్తకుండ
నేతల్లి యాశ్రితవ్రాతమ్ము రక్షించెఁ, గోర్కులు తుదముట్టఁ గురియఁజేసి
యేసాధ్వి దిక్కులనెల్లను సితయశ,శ్చంద్రికాపుంజమ్ము నించె
నేరామ ధాత్రి నహీనప్రతాపాగ్ని,పాకంబుఁ జల్లగఁ బ్రతుకఁగలిగె

గీ. నట్టి శ్రీచెల్లయాంబ మహాజ్ఞ మసలి, సన్నుతుల నొందె నని యెందు జను లనంగ
నత్తఱిం దలలోనాల్క యగుచు వెలసె, రమ్యసద్గుణనికురుంబ రామయాంబ.

సీ. తాతతండ్రులనుండి తమకొలువుం దీర్చు భృత్యులఁ గాచి పుణ్యంబునొందు ననియు
దేశమ్ముఁ గాలమ్ముఁ దెలిసి ప్రజానురంజనముగఁ బాలింపఁ జాలు ననియుఁ
బుట్టినయింటికి మెట్టినయింటికిఁ, బేరుఁ దెచ్చి యశంబుఁ బెంచు ననియు
మానితసంస్థానమర్యాద లరసి, కులమువారల పేరు నిలుపు ననియు

గీ. నరసి చెల్లాంబ స్నుషకు రాజ్యంబొసంగె, నాదిరాజన్యపద్ధతి ననుసరించి
యహహ! స్వార్థపరిత్యాగ మనఁగ నిట్లు, లుండవలదె యని మెచ్చ నుర్విజనము.

సీ. నాఁటనాఁటను రమానాథుపైఁ బొదలుభక్తి యవిరళం బని తెలుపుకొనుచు
వరనరార్యరాణ్మహితమూర్తిపైఁ గల్గు కడింది ప్రేమముఁ బ్రకటించుకొనుచుఁ
బావనలక్ష్మీనివాసరంగములపై, భావ మెంతయుఁ దేట పఱచుకొనుచు
నిర్మలఘనయశోనిలయ మై వనియెద, నంచు జగతి కెఱిఁగించుకొనుచు

గీ. ఎవిర! చెల్లయాంబను దిరుపతియు నెండపల్లె క్షేత్రంబు దామరవాడయు సిత
చంద్రసౌధమ్మను స్వయసాక్ష్యంత మట్లు, చెందె; మాఱునె సాధ్వీలశీల మెందు

సీ. తనభవ్యవినయాదిఘనలక్షణంబులు, నారాయణాంశసంజనతఁ దెలుపఁ
దనగురుశుశ్రూష యనయంబు వాయని, సూర్యపత్నీత్వవిస్ఫూర్తి నెఱపఁ
దనయపూర్వసమాజధర్మగుణప్రౌఢి, ప్రత్యర్థిపటలసంవర్ధనముగఁ
దనయందె యయి నిల్చినస్పృహ నాదృతి, శ్రితులఁ బ్రహ్లాదత్వసిద్ధిఁ దేల్పఁ

గీ. బ్రబలుఁ గవిమండలాశీఃపరంపరాత్తి, పుణ్యరాజ్యాధికారప్రభూతపూత
నిర్మలవియన్నదీసద్బృహన్నిబిడకీర్తి, రాజితాశాకదంబ శ్రీరామయాంబ. 28

సీ. సితచంద్రసౌధపఙ్క్తిప్రభావరణంబు, పద్మనాయకకులపాలితంబు
ప్రూరనిశాటసంకులధూమకేతువు, మాధవక్రీడాసమానసీమ
విబుధసన్నుతసత్రవేశ్మప్రపూర్ణంబు, ధన్యసుమిత్రావతంసభవన
మనిలకిశోరవిహారోపవనరాజి, వనగతభూజాతివైభవంబు

గీ. భరతశత్రుఘ్నచణభద్రభటనివహాయుతంబు కుశలవసుప్రసిద్ధమ్మ నగుచు
రామరాజ్య మనంగ నీరామరాజ్య, మలరె నవ మించె రావురామాంబదేవి. 29

సీ. రావుసద్వంశవారాశి యుప్పొంగఁగా, వెలసినచంద్రునికళ లనంగ
ధర్మంబు నాల్గుపాదముల వర్తిలఁ గలిఁ, బ్రబలినధర్మదేవత లనంగఁ
బ్రాచీనకావ్యసుప్రకటవాసక్తి మై, జమ్మిందిన సరస్వతు లనంగ
నాంధ్రకవీంద్రదీయాశీర్వచిడసిరి, ధన్యపావనతపఃఫలము లనఁగ

గీ. వన్యవాయుమునన బ్రజ నగయుపట్లు, నధికవిద్యాప్రపత్తిc గా నధిక లగుచుc
రాజిలెడు చెల్లయాంబయు రామయాంబ, సన్నుతికిc బాత్రములు కారె జగతిలోన.
క. విద్యాసరస్వతులు నృప, విద్యాపారగలు భార్గవీపూర్ణకృపా
మాద్యత్సంపద్విలసిత, లాద్యలు మతి యు త్తకోడ లన్నిటిలోనన్. 31
ఉ. ఆరయc బూర్వికాశ్రితుల నాశ్రితపుత్త్రుల వారిబిడ్డలన్
వారియనుంగుమానల నవక్రదయామతిc గాచుప్రభుత్వ శ్రీ
ధారణి రావుచెల్లయమc దత్సుత రామమ యంచు లోకముల్
సారెకు సన్నుతింపcగc జెలంగి వదాన్యత మించి రెంతయున్. 32
ఉ. అయ్యలు నమ్మలై ప్రజల నారయుచుండిరి చెల్లయాంబ రా
మయ్యయు వారి నెట్లనిన నర్మము; పోషిత గాక యుల్పమే?
యియ్యెడ నాయుహోబలుని నేమెదిరింతును మూcడుమార్లు చె
ల్లయ్యయు రామయాంబ యని తా డ్డెcc జూతుము వ్యాకృతిప్రథన్. 33
క. ఇందుగ్రం దని చందుగ్రింపు ౯, నేందుగ్రం దని పొగడు కవిమహిమమ్మగ వాc
డిందుగ్రcడొ చందుగ్రcడొ తెలియ ది, నేందుగ్రcడొ యారి త్తమాట లేట్రికి మానన్. 35
ఆ. ఉన్న దున్నయట్లు లుగ్గడింపcగ నేండ్లుc, బూండ్లుc బట్టు లేనిపోని వేల?
యట్టి కెగురలేని గూపికతో నండి, స్వర్గమునకు నెగుర పొగునట్లు. 36
గీ. బ గమానానురూపపద్మ గనమున, మించి యశముc బ్రజలc బాలించు నల్ల
దివ్యరేచర్లగోత్రసందీపిత లగు, న త్తకోడం డ్రొ కానొక యవసరమున. 37
సీ. శ్రీకణయుగాభిరంజనదివ్యకుండల, భ్రాజితం బగుసోమగూజికులము
బహుమానితానర్ఘభర్మశాటీవిరా, జిత మగుపండితసింహాసితతి
శుద్ధమాణిక్యసన్నద్ధకాంచనకంక, ణాదిభూషితకవీంద్రావలియును
హారికిరీటకేయూరవిభూషాభి, రామ మౌ సామంతరాజసమితి
గీ. నాగవల్లీదళకరండపూగమాల్య, చందనాగురుకర్పూరచారుముకుర
ముఖ్యనృపలాంఛనద్రవ్యములు గ్రహించి, సేవకాళియు నందందుc జేరియుండ. 38
మ. మముc గౌండిన్యసగోత్రసంభవుల సమ్మానార్హులన్ శిశ్వను
త్తమకావ్యప్రకరప్రకల్పనకళాధౌరేయులన్ రాజస
త్తమనిర్వ్యాదయకార్యవాంఛితుల సత్సంగత్యశోభాధుర్యులం
బ్రమదాన్వీతులc బూర్వికాశ్రితులc బిల్వంబంచి ప్రేమంబునన్. 39
చ. కుశలమె మీకు బిడ్డలకుc గూరిమిc దప్పక మీర లుందురే?
పశువులు పాcడినేcపెడినె? పన్యమృగంబులబాధ వాసెనే?

కుశలమె యూరివారలకుఁ గూపతటాకములందు నీరముల్
భృశముగ నున్నవే? తొలుత నిచ్చిన క్షేత్రము పండుచున్నదే? 40

గీ. పూర్వమునుబోలె సంతతంబును బురాణ,గోష్ఠి నుందురె? కావ్యముల్ గూర్చుచుండ్రె!
ఘనతరాశ్రితకుటుంబగౌరవంబు, నడపుచుందురె మీర లందఱును వేడ్క? 41

క. అనిశంబును మీ క్షేమము, వినుచుందును వారు వారు వినిపింపఁగ మీ
రును వచ్చిపోవుచుండుం, జనుఁగాక! యటంచు నాప్రసంగవశమునన్. 42

ఉ. అచ్చవగాయ లాతతియుందునఁ బ్రౌఢి మెలర్పఁ జెప్పె మీ
లచ్చన రామభద్రనిశలాన మపూర్వము గాఁగఁ దొల్లి; నా
మెచ్చుప్రబంధరాజ మది మేకొని నామదిఁ బాయకుండు నీ
వచ్చునుగాదె దానికి ఘ్రికంబుగ నక్షరలక్ష లెమ్మెయిన్. 43

సీ. ఆంధ్రగీర్వాణము లభ్యసింపఁగ లేను, సేవించి నేర్వ దేశికుఁడు లేఁడు
వ్యాకరణజ్ఞుల పరిచయంబు హుళక్కి, పండితస్నేహ మావంత లేదు
కవిజనపాళిసాంగత్య మ్మపూజ్యంబు, ఛందోజ్ఞులపరిశంస స్వప్నవార్త
గ్రంథావలోకనగతియును నల్పంబు, సహపాఠులసహవాసంబు కల్ల

గీ. నయవిశారదుఁ డెన్న మనంబు లెన్న, వయసునకుఁ బిన్న కల్పనాప్రతిభ మిన్న
యమరఁ బదరాజిఁ గూర్పఁ బోతన్న క్రొత్త,పల్లలచ్చన్న యతఁడు కేవలుఁ డెతెలుప.

సీ. సభఁ బురాణముఁ జెప్పసాగినాఁ డవ,సూతుఁ డితం డనుచొప్పఁ బొలిచి
రాజకీయరహస్యయోజనాపిసిల యుగంధరమంత్రిఁ ఖ్యాతిఁ బడసి
మన్నించుప్రభువులమాట నొందలనిడు,పట్టి కేవలభటత్వంబుఁ జూపి
నీతిబోధనమును నెఱపుచో నపరచాణక్యుఁ డీ యాతఁ డనంగఁ దవరి

గీ. మానఘనుఁ డయి మత్సన్నిధానమునన, చిలుత నాఁటను గొల వసించినట్టి
లచ్చనార్యుని మఱువంగ వచ్చునెట్లు, కవివరుఁ డతండు రామనగన్న సుకృతి. 45

ఉ. ఆతనికల్పనావిభవ మాతనిమంజులశబ్దగుంభనం
బాతనిశైలిమాధురియు నాతనిసన్నయమప్రకీర్తకం
బాతనియర్థగౌరవము నాతనిసాహితి యెన్నఁ బోలునే?
తాతకు వానితాతకు సతంబు ధరిత్రివహించు తాతకున్. 46

గీ. అరయఁ జెందుర్తి జన్మించి యంద పెరిఁగి, యున్య మెఱుఁగక నిజశక్తి నఖిలకళల
నెఱిఁగి జగములఁ బేరొందెఁ బెరటిచెట్టు, మందునకు రా దటన్న సామ్యంబు దోఁప.

సీ. రామాయణగ్రంథరచనకు మున్నుగ, భాస్కరశతకంబు భాస్కరుండు
వ్రాసిన చందాన వ్రాసె సంయుక్తాక్షరప్రాసములను సూర్యశతకంబు

దాశరథిప్రబంధమునకుఁ దొలుత సూర్యోపాసకుండుగా నొప్పు మఱియు
నీతుల కిక్కయై నెగడ మత్కృతి గాఁగఁ గల్పించె శతక మొక్కంటు వేడ్క
గీ. ధన్యుఁ డాతఁడు జన్మసార్థకము గాఁగ, భగవదర్పిత మొనరించె భవ్యకృతిని
నాదికవిపథగామియు సాధువిదుఁడు, గామియు భ్రమింపఁజేసెను గాదె జగతి. 48
క. మతిఁదలఁప దివ్యుఁడొకఁ డీగతి హేలాగతి జనించి కడచనె నన స
ద్గతిఁ జెందె లచ్చనకవి సుకృతీగణాదు వనునట్టు లేమన వచ్చున్. 49
క. పరలోకగతుం డగునా, పరమునిగ్రంథంబు జగదుపకరణముగ సా
దరవృత్తిం బ్రకటించుట కరి మదుయోగ్యంబు. గీ. త్రికాంణ మెట్లున్. 50
మ. ఇదియెల్లప్పుడు నామనంబునఁ గరం బిష్టంబ యై యుండుఁ బా
యదు వో మత్సన్నవయిష్టవృత్తికివి దో డై తద్ద ప్రేరేచెనుం
గద! ముద్రించుట మేలుసేఁత ధనమున్నం బెద్దయే మాకు స
మ్మద మిక్కార్య మటంచు మాకు నయి సమ్మానంబుతోఁ బల్కనన్. 51
గీ. తడవఁగా నెందు సత్సంతానములను, గృతిపరిశ్రమ మఱియట్టికృతుల జగతిఁ
బ్రకటనము సేయు నాపుణ్యఫలవిశేష, మది యనంతము తలఁప మాయమ్మలార!
ఉ. ముదు పాకమంజువాణి యశము గనఁగాఁ బ్రకటింపఁ బూనె ల
స్సత్కృతి మైన దాశరథసచ్చరితం బది సాగదయ్యె ల
క్ష్మినిఁ దనయుత్తఁ జెంపమి ప్రసిద్ధను, కేశలలక్ష్మి సత్తఁజే
కొనె నిట మంజువాణి యిఁకఁ గోరిక తీరెక లెత్తు టబ్రమే! 53

చంపమాలిక.

అగయఁ బ్రసిద్ధికెక్కి దణుతై నయపద్ధతి భూము లేలు భూ
వరులును రాజ్ఞులుం గలరు పల్వురు లోకములోన వారిలో
నరిది సువిద్యఁ బ్రోచెను మహత్తర లంచుఁ గవిత్వపూనుకీ
పరిచితి గల్గువారు తడనం దడన న్మతి వేయిలొక్కరుం
దుగొ మాన శంక, యట్లగుటఁ దోఁపకు సక్కపు లెంను డాఁగిరో
పగవనవృత్తి మాని తమవిద్యకును నాఁడి ఘనోరిణాననాం
తరమునఁ గాయు వెన్నెల గదా యని యూయుడలన్ భవాన్యశల్
సరసతి గానవించినఁ బ్రసన్నతఁ జూపి యశంబు రెట్టిగా
విరచితకావ్యులై చనుట వింతయె? తొల్లిటిగ్రంథకర్త లె
ప్పరుసున రాజమాన్యు లయి భవ్యకృతు ల్రచియించి మించిరో
యెఱుఁగనిదేమి? తద్జ్ఞులు మహీపతు లెంచఁగ రావువారు శ్రీ

కరులును గ్రంథపోషకులు గాన వచింపఁగ వేయునేల ? దా
శరథివిలాస మాదికవిసత్తమునట్లు రచించి దేవతా
పురి కరిగాం గవిప్రకరపూజ్యుఁడు లచ్చన పెద్దిలయ్యె వ
త్సరములు తత్ప్రబంధము ముదంబున ముద్రణసేయ నెంచి యా
దరమున మా కనుజ్ఞ యిడఁ దద్దయు నాతనివార మాటచే
నరుదుగ లచ్చనార్యుఁ డనయంబు సజీవుఁడ యుంచు నెంచి ని
ర్భర పరితోష మాత్మలఁ దిరం బయి నెక్కొన నున్న వార మీ
యుర నగుభాగ్య మెవ్వరికినుర్విలభించును? మీకుమీర యా
దరుఁగదసాటి యంచు నతితుష్టుల మై నుతియించి వేఁడెదన్. 52

సీ. ధనలోపమునఁ బ్రకటనము సేయఁగ లేని, యాంధ్రోత్తమం బట్టె యడఁగిపోవ
నామూలమునఁ జూచి హర్షించుభాగ్యంబు, గలుగు నే యని యాత్మఁ గలఁగకుండ
నేనాఁటివాఁడో యీకృతికర్త యని తెలి,యఁగఁగోరి కష్టంబు నందకుండ
నెన్నటికైన నెన్నన్న వ్రాసినకృతిఁ, గందు మే యని పొంగుకుండుపోవ
గీ. మమ్ము బంధులఁ గా విమర్శకులను, బాంధవావళి నానందవార్ధి ముంచి
యాశ్రితాదరణంబు నైజ్యము నించి, చూఱగొంటిరి, సద్యశమ్ము నఖిలంబు. 53

సీ మీమాట ధర్మసమీహిత మై గుర్జ,రాట్టహాసమ్ముల నడచుఁ గాత!
మీ వ్రాలు నిఖిలాశ్రిత వ్రాతవశముల్, తరతరంబుల వాఁకఁ దమ ప్రఁ గాత!
మీయిల్లు తప్పక వేయుండ్ల మొదలయి, బహుబాంధవావృతిఁ బడయుఁ గాత!
మీకీర్తి లతికలు ప్రాఁకి దిక్కుడ్యమ్ము,లావలఁ గొనసాగి యాడుఁ గాత!
గీ. కృతయుగమ్మున వఱలిన నీతిధర్మ, సంగతిఁ బ్రజానురంజనపరత మించి
యాసుధాకరతారార్క మవని నేలు, చుండుదురు గాత! మీర లోహో యనంగ 54

వ. అని ప్రస్తుతించి.

మ. సుజలాంతర్గతముక్తి సుసస్యము ను బ్రస్తుత్యర్హ మాహాత్మ్యము
బ్రజఁ బోషింపఁగ సాధనంబు లని తెల్ప న్మించు శ్రీసింహశై
లజసౌభాగ్యము నిల్పుఁ గాక! మనచెల్లెమ్మ గామాంబ సా
ర్వజనీనంబుగ నేలురాజ్యమున నప్పన్నిప్పు డుత్సాహి యై 55

శా. శ్రీమంతంబు ఫలప్రదంబు నగు శ్రీసింహాద్రిపై నిల్చు సు
శ్రీమంతుండు నభీష్టపత్నులను డా శ్రీనారసింహుండు వి
ద్యాయామ్యల రావుచెల్లమును గామయ్యమ్మ నెల్లప్పుడుం
బ్రేమం గాంచుత మత్కోడలి నిత శ్రీమించ దీవించుచున్. 56

చ. బహుళతరరాజ్యవిస్తృతి శుభప్రదకీర్తితరాయువు న్మహా
మహిమయుఁ గీర్తి రావుకులమాన్యులు చెల్లయరామయాంబికల్
రహివహియింపఁగాఁ గరుణఁ బ్రీత్యహముం దలపోయుఁ గావుతన్
మహిపతి పద్మనాయకుఁడు మానుగఁ దత్త్వముపృద్ధి సేయుచున్. 57

ఉ. తామరకంటికిన్మగువ తామరకంటి వెడంద దామరం
దా మునుబుట్టి తామరముదంపుఁగుమారునితల్లి యైనయ
త్తామరపేరితల్లి, విదితామరతామరసాక్షు లెల్లరున్
రా మనచెల్లమాంబకును రామమకుం బొడనూపుఁగావుతన్! 58

మ. సమత న్వానకు నెండ కోర్చి బుధవిస్తారంబుఁ బోషింపఁగాఁ
దమిఁ జెందు ర్తిని జియ్యకంబముకడం దా నిల్చియున్నట్టి యు
య్యమపుత్రిం దగుబొజ్జదేవరయు నాయూ రేలురామాంబ న
య్యమయ త్తం దగఁబ్రోచుఁగావుత ను గార్యప్రాప్తి కాధారుఁ డై. 59

క. రత్నము ను రత్నగర్భను, రత్నాకరపుత్రిఁ బెన్నురంబున నిడునా
రత్నగిరిసత్యదైవత,రత్నము చెల్లాంబ రాజ్ఞి రామమఁ బ్రోచున్! 60

మ. కలలోనైనఁ దృణంబు ముద్దుగను నీఁగా నెంచి దాసాళి ద
వ్వేఁ బొక్కంగ నభీష్టముం డయి కడుం బొల్పారి సన్నద్ధుఁ డై
యులమేల్మంగను గూడి తిర్పతిని గుర్యాలింప నవ్వడ్డికా
సులవెంకన్న కృపామతి న్సతముఁ బ్రోచుం జెల్లయమ్మన్ స్నుషన్. 61

మ. గరుడాద్రిన్ గృహగోధికావిలసదాకారంబుతో భక్తిత
త్పరతన్ వైష్ణవు లర్చన ల్సలుప మోదంబంది యెవ్వేళఁ దా
నురుభోగానుభవాప్తి నొప్పెసఁగు నయ్యుప్పాక శ్రీవేంకటే
శ్వరుఁ డత్యంతముఁ బ్రోచుఁ జెల్లయను రాజారావు రామమ్మ హున్.ʼ 62

మ. అకలంకప్రతిభాభిరామోజ్యఁ డయి ప్రత్యక్షుండుగా నిల్చి పా
పకత న్మించిన రావుచెల్లయమ నిష్టప్రాప్తిరక్షించుచున్
సకలేశుం డను పేరఁ బీఠపురిసంస్థానమ్ముగా నున్న శ్రీ
సకలేశుం డిడుసర్వసంపదలు రాజారావు రామాంబకున్.

శా. శ్రీరంజిల్లెడు తోఁటపల్లెయుల గౌరీయుక్తుఁ డై యొప్పి త
ద్ధారాపాతము దానవహుం దగుట నిత్యంబంద కాఁడై నిరా
కాయల్ కొండదొరల్ నతు ల్సలుపఁగాఁ గాపాడుమల్లేశ్వరుం
డారూఢస్థితి రావువారల కభీష్టార్థంబులం గూర్చుతన్!

వ. అని కృతజ్ఞతం దెలుపుకొనుచు నాశీర్వదించి.

గీ. శాస్త్రులార! పండితులార! సత్కవీంద్రులార! సజ్జనులార! ధర్మాత్ములార!
యధిపులార! బంధువులార! యాప్తులార!, సకల సద్వర్ణులార! రసజ్ఞులార.

క. దేవతలను దాపసులను, దైవజ్ఞుల నమృతవాక్సుధావర్షుల స
ర్వావనిదేవుల యీమా, రావుకులాధిపులఁ బ్రోవఁ బ్రార్థింపుఁడొగిన్.

వ. అని లోకము ననారతము నారాధించుచున్నారము.

క్రొత్తపల్లి సూర్యారావు.
క్రొత్తపల్లి సుందరరామయ్య.
క్రొత్తపల్లి రామచంద్రమూర్తి.
క్రొత్తపల్లి సోమసుందరము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీశారదాంబాయైనమోనమః.

# దాశరథివిలాసము.

## ప్రథమాశ్వాసము.

శ్రీమద్గైరికధాతువేష్టితము నై జీమూతసంవ్యాప్త మై
రామం బై తనరారువేంకటనగేంద్రంబు న్హరిద్రావరో
ద్దామం బై మృగనాభిలిప్త మగుపద్మాదేవివక్షోజ మం
చామోదించెడివేంకటేశ్వరుఁడు మమ్మాసక్తి రక్షించుతన్.

ఉ. మారుఁ గుమారుగాఁ గనినమా కనయే సతి పల్కుఁ గొమ్మ యో
వారిజహస్త నాయెదకువచ్చినదానవు నీవ యంచు శ్రీ
జారుఁడు హారకౌస్తుభముఁ జక్కఁ నమర్చెనెపంబునం దదీ
యోరుకుచద్వయింబుడుక నుబ్బెడు లచ్చి వసించు మాకడన్. 2

చ. శివుఁ డని యెల్లవారు నుతిసేయఁగ నుగ్రత నీకు ధర్మమా
రవిశశివహ్నిలోచన హరా యన శంకరి సర్వమంగళా
ప్రవిమలనామ్ని వై తగునె భైరవినాఁ జన నీకు నంచు న
న్నువిహితరాగుఁ డై యుమఁ గనుంగొను శంభుఁడు మమ్ముఁ బ్రోవుతన్. 3

చ. అనుపమబాహుశాఖల శిఖాభ్రభవారసుమంబులం గన
ద్వనజవిరోధినిర్గత సుధారసపుష్పరసాతిమాలికా
ఘనఫలపఙ్క్తులం బొలుచు కామవిరోధిశరీరకల్పకం
బున వలిసంగతేద్ధలత వోలెఁ బెనంగొను గౌరిఁ గొల్చెదన్. 4

ఉ. నందశధారిపుత్రుఁడు సనందనముఖ్యులకెల్లఁ దండ్రి గో
నందననాయకస్తుతుఁ డనందగి యొప్పెడు మేటి నిర్మలా
నందమనస్కుఁ డద్రిభవనందనవిక్రముఁడైన యాశతా
నందుఁ డొసంగుఁ గావుత ఘనంబుగ మాకుఁ జిరాయురున్నతుల్. 5

చ. వరచతురాస్య పుణ్యజనవర్ధన దీక్షితసత్యలోక మం
దిరమృదుహాంసకస్ఫురిత దివ్యపదాబ్జప్రవాళహస్త వి
స్తరవిబుధాభినందితల సత్ప్రతిభారతిభారతీసమా
శ్వరహిఁ జెలంగు శారద దయామయత న్మనుఁ బ్రోచుఁగావుతన్. 6

చ. అధిక మతి న్భజింతుఁ గలుషాభ్రమహాబలు నమ్మహాబలుం
గ్రథనధరారివిక్రమహర న్మహితాంబరు నాహితాంబరు
న్విధివిహితస్తుతత్రిదివవేశ్మగణాధిపు నాగణాధిపుం
బృథుభయదాంతరాయభుజగేద్ధవినాయకు నావినాయకున్. 7

చ. పటుతరహర్షపాదప శుభస్థితిగాంచి ప్రపత్తిసత్ఫలో
త్కటరసమాని రాఘవకథాఘననిష్కుహవాసియై కడుం
జొటజొటఁదేనియల్గురియు సొంపున రాముని బల్కుచున్న య
వ్వటుమణి నాంజనేయ శుకవర్యము నాత్మఁదలంచి మ్రొక్కెదన్.

సీ. చక్రంబు లెవనిచే సంతసంబుగ మను, నెవనిచేఁ జక్రంబు లేపుఁ జెందు
వసురాజు లెవనిచే నసమతేజము గాంతు, రెవనిచే వసురాజు లెసఁగుచుండ్రు
విబుధు లెవ్వాని సేవింతు రెవ్వాని సేవింతురు విబుధులు విమలబుద్ధి
గగనధునీహంస గతిఁబోల్చు నెవ్వాఁడు, హంసాఖ్య నెవఁడు ప్రశంసనొందు

గీ. వరుణుఁ డెవ్వాని సారథియై మెలంగు, నెవ్వఁ డిలనరుణాభిఖ్య నెలమినొందు
నట్టిశ్రీలోకబాంధవుఁ డనుదినంబుఁ, గృప మొలక లెత్త నన్ను రక్షించుఁగాత. 9

చ. వితతగుణాధినాథుఁ బృథివీమహితాధునికాసనాతన
స్తుతహితగాధు వేష్టిత విశుద్ధవనోమునియూథు సంతతే
ధితఖలతావిరోధు గురుదివ్యవినిర్మలబోధు సాధు న
న్నతకరుణాసనాథుఁ గురునాథు భజింతు నభీష్టసిద్ధికిన్. 10

సీ. వరుసఁ బ్రహ్లాదాది పరమ భాగవతుల, వ్యాసవాల్మీకాది వరనియములఁ
గౌతమీగంగాది ఘనపుణ్య నదులను, భూమ్యాది పటు పంచభూతములను
గరుడాదిహరిపార్శ్వచరులఁ గుమారాది, కైలాసపర్వతాగ్ర ప్రచరుల
ద్వాదశాదిత్యుల వసువుల నెనమండ్ర, గ్రహముల నుత్తమ బ్రాహ్మణులను

గీ. నమరనాయక పావకాద్యష్టదిక్పతులనరుంధతి మొదలైన పుణ్యసతులఁ
బోతనను నన్నయాదిక పూర్వకవుల, మఱియుఁ దక్కిన పుణ్యుల మదిభజింతు.

గీ. అజ్ఞులగు దుష్టకవుల నేలాహసింపఁ, బ్రాజ్ఞులగు సత్కవుల నేల ప్రస్తుతింప
దుష్టులని వారి దూషింప దుష్టుఁడయగుఁ, బ్రస్తుతికి సంతసింపరు ప్రబలకవులు. 12

క. కృతిపతుని వేంకటేశునిఁ, గృతినాథునిఁ గానొనర్చి కృపపుట్టునమ
స్కృతి గావించెద మఱి సత్కృతియింతటికన్నఁ గలదె యెన్నివిధములన్. 13

వ. అనిమన్మనోభీష్టవరోత్కృష్టదిష్టపరిపాలనంబును సత్సంభావనంబును
సంక్షేపరూపంబుగా నడపి యస్మద్వంశానుకీర్తనంబు గావించెద.

## వంశావళి.

క. ధన్యుఁడు వినమితముని మూర్ధన్యుఁడు సంశ్రితకళావదాన్యుఁ డఖిలస
న్మాన్యుఁడు సౌజన్యుఁడు కౌండిన్యుఁడు వెలయుం దపఃపటిమ నధికుం డై. 1

గీ. అన్నియమిగోత్రరత్నాకరాబ్జుఁ డగుచు, వేదవేదాంతవిద్యాప్రవీణుఁ డగుచు
గోత్రనెంతయుఁ బొగడొందెఁ గొత్తపల్లి, నారసింహమనీషిమాన్యమతపోషి. 2

క. నరసింహాత్వము భక్తాదరణత్వముఁ గలిగి యెట్లు తా నెన యగు న
న్నరసింహుఁడు విబుధాదరణాగ్రహితుఁడై కొత్తపల్లి నరసింహునకున్. 3

క. అయ్యన నలుమొగములుగలజియ్యనదల్చుఁ దొలిచదువుచే ననఁ దగు వాఁ
డొయ్యన మైలవరప్రభొగయ్య నెనరుఁగూఁతుఁ బెండ్లియై తగు వేడ్కన్. 4

ఉ. శక్తి పరాశరుం గనినచాడ్పున వెంకమ యుండుఁ గాంచె వి
ధ్యుక్తవిధానధుర్యుని విషోరగబంధనమంత్రతంత్రసం
యుక్తసుచర్యునిన్ హిమనగోపమధైర్యుని భూరిసూరిసం
సక్తసభాసభావితయశస్స్థగితాశుని వేంకటేశునిన్. 5

ఉ. కన్నకుమారకోటి నతిగౌరవ మొప్పఁగ నాదరించుఁ దాఁ
గన్నకుమారు లట్లు కడకన్నరిసేయఁగవచ్చు గంగ ముం
గన్నకుమారుమారు నవకంబున మీఱును గొత్తపల్లి వెం
కన్నకుమాఱులే రని మహామహు లెన్నఁ బ్రసిద్ధి నొందుచున్. 6

సీ. ఒకముఖంబున నేర్చె నో నాల్గువేదంబు, లని బ్రహ్మఁ గాదనునాగమోక్తి
వేదాంతయుక్తులు విని నేర్చికొన్నవాఁ, డని శుకు మెచ్చఁ డధ్యాత్మవిద్య
ధర్మశాస్త్రంబు నర్థం బెఱుంగఁడు వ్యాసుఁ, డని ప్రహసించు స్మృత్యధిగమమునఁ
దనవారి కుపదేశ మొనరించె నా యని, ప్రహ్లాదు నవ్వు శ్రీపతిసుభక్తిఁ

గీ. దనరయెదుట నురుపటుమదగ్గంబొనర్చెఁ, దతుకుం డని కశ్యపుఁ దఱిమి పల్కు
సర్వముఖవిషమంత్రప్రశక్తియుక్తి, నతఁడు గేవలుఁడే వెంకనాఖ్యసూరి. 7

సీ. అతిథి యై మాయింటి కరుదేరఁ జాలదే, యీతండు పాపంబు లింకిపోవఁ
జెలఁగి మాయూర వసించినఁ జాలదే, యీతండు మిగులఁ బ్రఖ్యాతిగాఁగ
నీతండు మాకుఁ జన్విచ్చినఁ జాలదే, సకలశాస్త్రార్థము ల్సంగ్రహింప
వేడుక నొక్కమా టాడినఁ జాలదే, మాతోడ నితఁడు జన్మఫలముగ

గీ. ననుచు నూరిజనులు దను వినుతిసేయ, వసుధఁ గీర్తి వహించె నద్వైతతోషి
యుపలభాషి యరోషి దరూవిభూషి, ఘననిగమపరవేషి వేంకనమనీషి. 8

ఉ. ఆతఁడు మొక్కలాలవిమలాన్వయదుగ్ధపయోధిచంద్రుఁ డా
నీతఁ డనంగ సంస్తుతి వహించిన యర్కయ పెద్దకూఁతు వి
ఖ్యాతచరిత్ర ధర్మనిభగాత్ర లసచ్ఛతపత్రనేత్ర సం
ఖాతరుణీపవిత్ర సతిపాత్రను బ్రహ్మమగోత్రఁ బెండ్లి యై. 9

ఆ. అనఘశీల సాధ్వి యైన తత్సతియందుఁ, గాంచె రామగోత్రుఁ గలితగాత్రు
ననఘమిత్రుఁ ఖాత్రు నమితదోషలతాలవిత్రు నుభయకులపవిత్రుఁ బుత్రు. 10

క. ఆరాముఁడు పితృభక్తికి, నారాముఁడు జామవారి కారాముఁడు నా
త్మారాముఁడు గుణనికరపి, కారాముఁడు విప్రమాత్రుఁడా తలపోయఁగన్. 11

సీ. అనఘవ్రత రామునట్టివాఁ డౌఁ గదా, యచలసంధాప్రౌఢి నట్టివాఁడ
యాచారమున భీష్మునట్టివాఁ డౌఁ గదా, యమితశాంతిసుగ్రీవు నట్టివాఁడ
యాడితప్పమిఁ బలియట్టివాఁ డౌఁ గదా, యౌదార్యశీలత నట్టివాఁడ
హరిభక్తిఁ బ్రహ్లాదు నట్టివాఁ డౌఁ గదా, యఖిలసమానత నట్టివాఁడ

గీ. యనుచుఁ బొగడొందె ఖరదూషణాపహృతిని, మహి భరతలక్ష్మణాగ్రజన్మత్వమునను
వాసిమీఱినశివధర్మవర్ధనమున, రామనామంబుఁ దనకు సార్థక మొనర్చె. 12

సీ. ఒరులలేమికిఁ జింత నొందు నింతియుకాని, కలవారిసిరికి వెక్కసము లేదు
ఆత్మసంస్తుతి కలనైన సేయఁడు గదా, పరనింద వినుట కొప్పఁడు మనమున
లవమిచ్చినేని మేరువుగాఁగ భావించు, నీయనివారిపై నీర్ష్య లేదు
అధికదుష్కర్ముని యందైన సుగుణంబు, నైకంబు గని వాని సంస్తుతించు

గీ. నాప్రతిగ్రహరాహిత్య మానిగర్వ, మాప్రమోదనిమగ్నత యాప్రశాంత
మానిభృతి రామనుకృతి యందకాక, తిరిగి చూచిన మఱి కలదే పరులకు. 13

ఉ. తా నమరేంద్రసుస్థిరపదంబు వహింపఁగ రవుసూర్యరా
జ్ఞానవసాధవశాలిమణి మానక కోరి యొసంగిన న్సమా
ధానము సాగమోదితవిధానముఁ గాంచనసస్యగర్భభూ
దానము రామసార్యుఁడు ముదంబున గాంచె నయాచితంబుగన్. 14

వ. ఏవంవిధమహోసుగుణగరిష్ఠుం డగునమ్మహీసురశ్రేష్ఠుండు. 15

ఆ. పరమపావనుండు బ్రాహ్మణప్రవరుండు, నమలవిష్ణువర్ధులాన్వయుండు
ఘనవిహారి గతవికారి సుబ్రహ్మణ్యసూరివరుసూరి శుభము గోరి. 16

క. అంబికను సాటి యగుసు, బ్బాంబిక ధర్మపథిఁ బెండ్లి యై నిజదాంప
త్యం బభివర్ణించెదు సుజనులెల్ల గని పొగడు రావనవనీషి కదన్. 17

సీ. కన్నతండ్రికిఁ గీడుగ మెలంగకుండిన, దాక్షాయణీదేవి తనకు సాటి
యత్తమామల సపర్యను దాయొనర్చిన, జనకభూపతిసుత తనకు సాటి
ప్రజలభరింపనోపక బ్రహ్మతో నైన, వినిపింపకున్నను ర్వతి వసాటి
తానెట్టిదనుచు నందఱినోళ్ళఁబడకున్న, ననఘాత్మ శారద తనకుసాటి
గీ. కాని వెఱవారు తనసాటి గారువారు, గాపురంధ్రిజనవినుతి ఘనతఁ గాంచె
నమలతరకీర్తివీన దయాప్రవృత్తి, దుర్మతి సపత్ని రామనధర్మపత్ని. 18
క. అలుకయనుపేర యెఱుఁగదు, కలనామునఁ గొండియమువీసుఁ గఠిన వచనము
ల్కలనైన నెఱుంగదు తక్కల సతి సుబ్బాంబికిడె క్షోణిసురసతుల్. 19
సీ. ప్రొద్దునలేచి యిప్పుణ్యాత్మురాలి మొగంబుఁ జూచినఁజాలుఁ గలుగు మడఁగ
నీసాధ్వివాత్రిల నెదురైనఁ జాలును, సర్వకార్యంబులు సఫలతగన
బతిమాలికొనియైనఁ బసుపింత యీ కాంత, కిడినచోఁ జాలుజక్కనులు దనియ
నీయమ్మనున్భజియించి నఁజాలున,మగ్రిసౌభాగ్యసంపద వహింప
గీ. వేడ్కనీసతిగుణములు విన్నఁజాలు, వసుమతిఁ బతివ్రతలలోన వన్నె గొనఁగ
నని సమస్తజనంబుల వినుతిఁ గాంచె, సుగుణ మృదువచనకదంబ సుబ్బమాంబ 20
గీ. పతిహితంబు తనకుఁ బరమ వ్రతంబును, బతిమనంబు తనకు బహుధనంబు
కాని వేఱ సొమ్ముఁ గలిత వ్రతంబును, లేను సుబ్బయకును లేశమయిన. 21
గీ. అట్టిదగు సుబ్బమపురంధ్రి యందు రామ, నావనీసురకులముఖ్యుఁ డష్టపుత్రి
బహుధనంబన్న యట్టులఁ బడసె వసుస, ద్గుణులఁ బుత్రుల నెనమండ్రి సిద్ధయశుల.
క. అందఱు సర్వజనప్రియు, లందఱు సుందరులు సాధులందఱు మఱివా
రందఱు సత్యవచను ల,య్యందఱు దృఢమతులు వారి కందరు వేల్పుల్. 23
క వీరికిఁ దోఁబుట్టువులై, నారీమాళిమణులైన నరసమయుఁ బురం
ధ్రీరత్నము బ్రహ్మమయును, జానుమతీ సుమతులనఁ బ్రశస్తిఁ గనిరిలన్. 24
వ. అట్టివిశాలయశస్సంతానపరిష్కృతదిశాదశకంబగు రామన సంతానదశకంబునకు నగ్రి
జుండై 25
క. ఘనవిద్యాయోగతమహి, తనయాంచితపాలనాముదంబు శిర ధ
ర్మనిరూఢి నెల్ల గుణముల, జనకుని గతి గాంచ కృతి జగతినుతిఁ గనున్. 26
సీ. అష్టాదశపురాణ తుష్టిసూతుఁడు సాటి, క్రోధశాంతికిఁ గుశికుండు సాటి
యతిథిపూజారతి నలముద్గలుఁడు సాటి, నిందుమతికిఁ గుచేలుండు సాటి
యద్వైతమతసిద్ధి కవనివ్యాసుఁడు సాటి, పటుజోస్యమున నార్యభటుఁడు సాటి
మృదువచోరచనకు విదురుండు దన సాటి, గురుమనీషానూరి గురుఁడు సాటి

గీ. శ్రుతిహితాచారమునఁ బ్రవరుండు సాటి, శాస్త్రధర్మములకుఁ బరాశరుఁడు సాటి
గాని పెఱవారుదన సాటి గారనంగ, నలరు హితవేషి గంగనామాత్యమనీషి. 27

కం. సోదరులు పుత్త్రులన్య క్ర, శోదరులు సహోదరులు సహోదరులు సుత
ల్పాదరము మీఁగురంబనఁ, గాఁదర మేయిట్టిడనుచు గంగన సుకృతిక్. 28

వ. తత్సహోదరుండై. 29

సీ. తన పితృభక్తి సంధార్ఢ్యభార్గవ, రాము నామోదవారాశిపైవఁ
దన విశేషన విచిత్రము చిత్రగుప్తున, కత్యంత విస్మయం బావహింపఁ
దన సూనృతోక్తి సంతానము జాతశా,త్రివుకురుమోద వర్ధనముఁ గూర్పఁ
దన సౌకుమార్యభావనభావజన్మున, కతనుత్వ సంతోష మాచరింపఁ

గీ. బ్రబలె వైదిక లౌకిక ప్రతతి వినుతి, బాంధవాదృత నిప్పత్తు పాతవిహ్వతి
వనఘ మతి ఘునవియతి సత్యగతినిరతి, నతిసుకృతి దుష్టనిక్రృతి వెంకన్న సుకృతి. 30

వ. తత్సహజన్ముండై. 31

చ. సముచిత వాదిసర్వజన సమ్మతచారు వినోదిమద్దల
ప్రముఖ సువాద్యమోది హరిభక్తికి నాదిపరప్రమాది సం
శమితనిజాగ్రజానుజ విషాదిజ నేంగిత వేదివీత భే
దిమధుర వాది సుబ్బన సుధీనగ భేది కడు న్విరాజిలుక్. 32

వ. ఆతని తమ్ముండై. 33

కం. రామానుజన్మగను మి, త్రామోదక వృత్తినగ్రజానుజ భక్తి
ప్రేమాధిక తన నంతక, గోమతి లక్ష్మణుఁడ యనఁగ లచ్చన తనరున్. 34

వ. తదనుజుండై 35

సీ. అన్నల కొకయుడు నైన దాఁటఁడు తమ్ము, లను గన్నలను గప్పికొనెను నీతఁ
డేసీమలోనియే యేకార్యములనైన, దృష్టిమాత్రమున గ్రహించు నితఁడు
చింత చేమునిఁగి కృశించువారల నైన, మృదువచోగతినగియించు నితఁడు
భూతబేతాళప్రభూతపన్నగ దుష్ట, మృగవృశ్చికవిభీతి నెఱుఁగఁ డితఁడు

గీ. సకల జనులకుఁ బరమవాగ్నిధి యితఁడు, ముఖ్య వేదాంతచర్యకు మూల మితఁడ
నల్ప చిత్రకళాపరి కల్పఁ డితఁడ, నంగ నర్యన వెలుఁగొందు నవనియందు. 36

వ. తత్సోదరుండై. 37

సీ. పుష్కరాతువిహీనముఁ బొరయకుండినఁ, దగు నలభర్త కొంతతుల వచ్చుఁ
బెఱయూరఁ గోపత బిట్టుగిద్వడ కున్న, మాద్రితొల్పాలింత మాద్రి వచ్చు

వనవాసనియతివిజ్ఞ గానుండిన, సువసంతుఁ డొక నుంత సవతువచ్చు
నిజపాదపరిచారకుజ నింప నుండినఁ, గమలవైరిరవంత సమము వచ్చుఁ
గీ. గాని త్ర్యంబకు చేతను గరిమ జెడిన, పంచసాయకుఁ డెబ్బంగిఁ బ్రతిమవచ్చు
ధరణిశుభలక్షణాంగక స్ఫురణ నితని, కనఁగ శ్రీసూర్యరావు పుణ్యనిధి వెలయు.

క. కడుభక్తిరతుఁడు సుజనను, తుఁడు బహుభాషాగతుఁడు హితుఁడుమహితుఁడు శాం
తుఁడు సూనృతవ్రతుఁడు నియు, తుఁడు నాఁగను సూర్యరావు స్తుత చరితుఁడగుచు౯.

వ. తదనుజన్ముండై. 40

శా. కామక్రోధవికారహారిలలితాంగశ్రీసముంచత్ప్రభా
కామక్రోధవికారకారి మృదువాక్యస్వైరసత్సర్వభా
షామదాత్రిక్షుర శుంభనాపటిమ భాషామానినీ హారయా
శ్రీమత్సుందరసూరిసూరిపరిషత్సేవ్యుండు బొల్చుంగడు౯. 41

వ. అతని తోడంబుట్టువై. 42

ఉ. ఆనయము స్థ్యయంబు వినయంబు మితప్రియవాక్యయుక్తి ని
జ్ఞానము సూక్ష్మబుద్ధి సదసత్పరిభావనవిష్ణుభక్తి సం
ధానముఁ జారు గానము విధానము నీక్రియ నెవ్వారికిం
గానము వేంకటేశ్వరుఁడ గణ్యుఁడు నాఁబొగడొందు నెంతయు౯. 43

సీ. ఏతల్లి గన్నదో యీసుకుమారుల, నని చూచువారు ప్రత్యభినుతింప
నాయమ్మ సంతాన మందఱు నందనే, యని సర్వజనములు వినుతి సేయఁ
గన్నవారలు నోఁచి కొన్న నోముఫలంబు, వశమె వర్ణింప నెవ్వరికి ననఁగఁ
దండ్రి యట్టులకాక తనయుల వృత్తి వే, ఱొందు నేయని బంధు బృంద మలర
గీ. వీర లెదిరిని మదికంద నీరనంగ, వీరు కలనైనఁ గల్లలు పినరనంగ
వీరు మనవలదే పదివేలకనఁగ, వలయుదురు జిగిమరులు రామనకొమరులు. 44

సీ. బీదల నదల సాదుల రోగుల, గనుగొన్న యంతన కనికరింతు
రట్లు ప్రేమించి తారమ్మకు వడియైన, నర్ధవ్యయ మొనర్చి యాదరింతు
రొకరు గాననివ్వయం బొకరు సేయరు చేసి, రేని యదేమని యెన్నఁడడుగ
రడుగకున్నను దాఁప కంతయు వినిపింతు, రట్లు చెప్పిన విని హర్షులగుదు
గీ. రహహ యీసోదరుల ప్రసాదాభిముఖ్య, మర్థవాంఛావిరాహిత్య మైకమత్య
మమిత సజ్జనసాంగత్య మధిక సత్య, మరయ పాండుతనూజుల కైనఁ గలదె. 45

క. మాయూరికి రావలదే, మాయింట వసింపవలదె మముఁ గవవలదే
మాతొద్దఁ బలుకవలదే, యీయన్నలుఁ దమ్ములనని యెంతురు జనముల్. 46

వ. అట్టి మహామహనీయాభివర్ణనీయసుగుణసంతానంబును, సంశ్రిత దీనసంతానసంతానంబునగు రామన పుణ్యసంతానంబునం జతుర్థప్రత్యుండనగు నేను. 47

గీ. పరమభక్తిని దుష్కరప్రాసకంద, సూర్యశతకంబు విరచించి సూర్యదేవ
తాశిరోమణి కర్పించి తద్దయావి, శేషమాధుర్యకసుధాప్రసిద్ధి మఱియు. 48

షష్ఠ్యంతములు.

క. వ్యాసాదిముని మనోజ్ఞా, వాసునకుం దాసలోకవాంఛితఘటనో
ల్లాసునకుఁ దుష్టజన, త్రాసునకుం బృథుమనోహరవిలాసునకున్. 1

క. అక్షిగతరాక్షసోత్కర, శిక్షునకు సద్వృక్షునకుఁ బ్రసిద్ధతితిక్షా
పేక్షునకు దక్షునకుఁ బ, ద్మాక్షునకు న్వేంకటాచలాధ్యక్షునకున్. 2

క. చిత్రచరిత్రునకు జగ, న్మిత్రోత్పలమిత్రనుహితనేత్రునకు సద్వ
గ్గాత్రునకుఁ బవిత్రునకరి, జైత్రునకు న్భక్తపికలసచ్చైత్రునకున్. 3

క. శీలునకున్ జలధిసుతా, లోలునకుం దుష్టధీలోలునకుఁ బ్రభా
జాలునకు న్నుతలోచన, పాలునకు న్సర్వలోకపరిపాలునకున్. 4

ఉ. హారికిరీటచారుమణిహారికి సన్నుతహారికిల్బిషా
హారికి దుష్టసర్పఫణిహారికి నాశ్రితపూరుషప్రతీ
హారికి వేంకటాచలవిహారికి వార్ధిసుతాసతీమనో
హారికి భక్తదోషపరిహారికి నాస్యసరోరుహారికిన్. 5

వ. పరిసమర్పణంబుగా నా రచింపఁ దొరఁకొనిన దాశరథివిలాసంబను మహాప్రబంధంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన. 6

ఆ. వెలయునఖిలనికరుణవిమలరామకథాప్ర, పంచ మెల్లఁ గానఁబడిన వేడ్కఁ
బ్రచురభంగిఁ జెప్పఁబ్రాచేతసుండు య, థాక్రమంబుగా నుపక్రమించె. 7

## కథాప్రారంభము.

## అయోధ్యానగరవర్ణనము.

ఉ. సాకేతాహ్వయరాజధాని జనతాసంస్తుత్యమై నిష్కుటా
నేకానోకహసత్ఫలామృతరసాపేక్షాధికీభూతచే
తఃకౌతూహలతాసమాగతపతద్రాజ్యారవప్రచ్ఛలా
లోకాభిష్టుతదేవతానికరమై శోభిల్లు భూభామమై.

గీ. గురువిబుధరాజనందనభరిత మగుట, శుభ్రితునగాద్రిమాతంగశోభిత మగుట
విమలభాసురవాహినీభిత్తి యగుట, నరయఁగ ధరామరావతియగు నయోధ్య. 2

గీ. చంపకోత్పలమాలికాసహిత మగుచు, వాట మగు నాటవెలఁదుల తేటగీత
ములమహోత్సాహమత్తేభముల నయోధ్య, కృతియుఁ బోలెను నోహరాకృతిఁ దనర్చు.

మ. తలపం దత్పురరాజసౌధములు ప్రోద్యత్స్వర్గతోత్సేధము
ల్గలజాతాప్తపథావరోధములు గోసంబాధము ల్సాంతతా
కలితానర్ఘ్యమణీసనాథములు నక్షత్రస్ఫురాలేఖితా
ఖిలగంగావరరోధము ల్వ్రతబృహత్ఖేయోదకాగాధముల్. 4

ఉ. అప్పురసౌధమండలము నబ్జముఖీముఖసౌమ్యవప్రభం
దప్పక కాంచి తేనెలముదంబున సాఖ్యము నొందఁగోరి సాం
పొప్పఁగ నంత షోడశకళోజ్జ్వలుఁడయ్యును దన్ముఖప్రభం
జొప్పడలేక సిగ్గునఁ గృశుండగుచుండుఁ గ్రమక్రమంబునన్. 5

క. సగరుల తాతలచేతఁ బో, సఁగి యొరుచే పడక భంగసంగతిలేమిం
దగుపరిఘుఁ బోల్పవచ్చునె, యగస్త్యుచే పడి సభంగ మగు సాగరమున్. 6

మ. సరియౌనిప్పురి వియ్యమందెద భవిష్యత్కాలమందంచును
ర్వరతచ్ఛోభనవీక్షణోల్లసితయై రానమ్రమాదేవిసం
ధరియింపంగుల పర్వతాళి దిగిభవ్రాతంబు రాఁబోలుఁగా
కరదంబు ల్ద్విరదంబు లే పురమునం దారీతిఁ గన్పట్టెనున్. 7

వ. మఱియును.

మ. వరదంతద్యుతివిద్యుతిప్రచయము ల్వాంకారగర్జాధ్వని
స్ఫురితంబు ల్నిరతస్రవన్మదజలంబు ల్పర్వతోత్తుంగసు
దరనీలద్యుతిసద్గతిప్రకరవిస్తారంబునం బోల్చి సిం
ధురసంతానము లభ్రముల్దలఁచి సంతోషింపఁ గానప్పురిన్. 8

సీ. అవిదితవిగ్రహుం డై బయ ల్జరియించు, వానివాహ్యాళులజవం బదెంత
జడధిలోఁ బ్రభవించి స్వర్గమందు చరించు, హరిహయు హయసద్రయుం బదెంత
ఘనతఁ గాంచియు జనిచనిహీనతవహించు, జలదావిలుఁ బిత చర్య యెంత
చక్షుశ్శ్రవోసహ్యచారి యై మీఱు న, నూరుతమ్ముని త్వర నూన మెంత

గీ. యనుచు రణవిదితులకు వాహ్యాంబులగుచు, జడతపుట్టక దళశిళల్పంచరించు
చునగడుంజని హీనతఁ గనక కనఁగ, వినఁగ యోగ్యతఁ గొఱలున వీటిహయముల్.

క. పరుఁ డయ్యె నేని నీలాంబరుఁ డైన న్విజితభూమిపరు శారాడం
బరుఁ డైనం గడిమిది గంబరుఁ డైనం జెనకుదురు సు భటులావీటన్. 11

క. చతురాస్యులు వాగీశులు, నతిశయపద్మాస నాదికాసక్తులు భూ
స్థితికాధారులు సత్యాశ్రితులప్పురి విప్రుల విరించిసమానుల్. 12

చ. మహితలలాటలోచనులు మారజితాత్ములు సర్వమంగళా
వహులు శివాంకులు న్సవనవర్ధనులున్ ఘనపుష్పధారులు
న్విహితమహాభ్రికేశులును భీములుఁ గాంచనశైలధర్ములై
రహి విహరింతు రప్పురవరంబున నెంతయు రాజశేఖరుల్. 31

మ. తలఁపం దొమ్మిది పెన్నిధుల్ గలిగి మిత్రత్వుదగ్రత వ్మాన్న లేఁ
డల యక్షేశుఁడు చూడ నజ్జడధినాథాంచన్నిధిప్రాప్తుఁడై
పాలుపొందెందియు నప్పులం గలఁ గడుం బోయించు నవ్వీటి వై
శ్యులు పోషింతురు లెక్కలేనినిధులన్ శుంభద్గుణోజ్జృంభతన్.

క. భద్రులు నిరతాహాస్త, క్షుద్రులు భూదేవనికర శుభశుశ్రూషా
న్నిద్రులు నిరుపద్రులు ధై, ర్యాద్రులు సద్గుణసముద్రులప్పురిశూద్రుల్. 15

సీ. రంభమత్ప్రబలోరు రామణీయత గాంచి, యోడినిస్సారత నొందవలదె
శశిరేఖ మన్ముఖసౌషమార్యముఁ గాంచి, కృశత నానాఁటికి నివురవలదె
హేమాభిధాన మద్రామాంగరుచిఁ గాంచి, నిశ్చేష్టయగుచు వహ్నిఁ జొరవలదె
హారిణీసమాఖ్య మదాలోకనములు గన్గొని చిక్కి కసవేటి తినఁగవలదె
గీ. యమరు సౌదామని మదీయమైన సోయగంబుఁ గని డాఁగి చలనంబు గాంచవలదె
యనుచు విహరింతు రప్పురి నతిచలితను, ధీజనములగు వార నారీజనములు. 16

సీ. ననఁ బోణి వినుమెత్తుకొనఁగ వాక్పటంబు, దక్షిణసంపత్తి యింత తట్టికి మూల
మలివేణి వలపులు సిలికెకు నీకొమ్మ, తనుమధ్యసుమనస్త్వంబు కలిమి
రమణిగన్గొనఁగ నాకుముదంబు దనరారెఁ, గరమను రాగంబు గాఁగఁ గొనుము
పున్నాగముల నేల పొందవు మృగువాణి, యేట్రికిఁ బొగడరం జిల్లుమండ
గీ. నాలి శుచగుచ్ఛముల నేల యంటనీయు, వేలయుం జెదు చౌకగా నీవనంగ
ననుచు నర్మోక్తులాడుచు నమపు కాంత్రుఁ, బువ్వులమ్ము రమణులు నప్పురిఁ బొలుతురు

గీ. ఉరురతిశ్రాంతపౌర పయోజముఖుల, చెమటలార్పంగఁ బోయివచ్చెడు కతమునఁ
గరువలి తదంగపరిమళకలితుఁడగుట, గంధవహుఁడయ్యె దొల్లి నిర్గంధుఁడయ్యు

వ. మఱియు ననంతకల్యాణంబై భోగవతీపురంబును, ద్విజరాజమనోహరంబై హరజటా
జూటంబును, శారదారామంబై సత్యలోకంబును, శైత్యకరంబై చంద్రమండలం.

బును, రాజకుమారాగ్రేసరంబై కైలాసంబును, సుధర్మాన్వితంబై నాకలోకంబును, బద్మానుకూలంబై కమలాకరంబును, కమలాకరంబై విష్ణువక్షస్థలంబునుం బోలి, పుణ్యజనసుప్రవేశంబయ్యును బుణ్యజనసుప్రవేశంబు గాక, అనవరతదానధారార్ద్రంబయ్యును ననవరతదానధారార్ద్రంబై యొప్పు నన్నగరీవరంబు నందు. 19

శా. ఆదిస్తుత్యచరిత్రుఁడై జనుల కత్యానందసంధాత యై
యాదిత్యప్రభువైభవోజ్జ్వలుఁడునై యాదిత్యవంశోత్తరుం
డై దిత్యాత్మజవారఘోరతరబాహావీర్యుఁడై భూమి దే
వాదిస్తుత్యవిలాసుఁడై దశరథక్ష్మాధీశుఁ డేపారుచున్. 20

సీ. ఇనగోత్రవరుఁ డీతఁ డని వచింపఁగ నేల, ప్రబలప్రతాపవైభవము దెలుపుఁ
దగు సార్వభౌముఁ డీతఁ డని యాడఁగ నేల, దానకంకణసుహస్తంబ తెలుపుఁ
దనరు మహాబలుం డని చెప్పఁగా నేల, వారికృతనిరతసఖ్యంబ తెలుపు
రాజశేఖరుఁ డంచు రహిం నుతింపఁగ నేల, ద్విజరాజసుమనస్స్థితియ తెలుపు
గీ. నితఁడు కువలయహితుఁ డని యెన్న నేఁ, డంబుమీఱుక గ్రహణంబ తెలుపు
ననఁగ నొప్పె సంగరబలాయితాఖిలారి, పఙ్క్తిరథుఁ డగుచున్న యప్రతిరథుఁడు.

గీ. నిక్కముగ దస్యునిచయంబు నుక్కడంచి, నిక్కముగ దస్యునిచయంబు నుక్కడంచు
వేడ్క విబుధులపూజ గావించినతఁడు, వేడ్క విబుధులఁ బూజ గావించునతఁడు.

క. క్షుద్రుఁడు లేఁ డొకఁడైనన్, క్షుద్రుఁడు లేఁ డొక్కఁడైనఁ జూడం జూడన్
క్షుద్రుఁడు లేఁ డొకఁడైనన్, ఛిద్రంబుగ నాతఁ డేలు పట్టణ మందున్. 23

ఉ. ధారుణి లోకమెల్లఁ బ్రమదస్థితిఁ దన్గొనియాడ నీతి బా
ధారహితత్వమొందియును దప్పవువో యతివృష్టు లెందు నా
ధారము లేమి శత్రువసుధావరమానవతీక్షణంబునం
ధారలు గట్టు నద్దశరథక్షితినాయకు రాజ్యసంపదన్. 24

క. ఎంతయు సంతసమున మతి, మంతులు గొనియాడ నంశుమంతుని ప్రభ సా
మంతశిరోంతలతాంతని, తాంతమహోజ్జ్వలనత్వ గాంతియుఁ దగుచున్. 25

చ. రమణవివాహమయ్యెరుచిరప్రభఁ గోసలరాజకన్యన
గ్రమహిషిఁ గా నరేంద్రుఁడు కరగ్రహణంబొనరించెఁ దాఁ గ్రమ
క్రమమునఁ గేకయాత్మజ నగణ్యచరిత్రసుమిత్రనుం బరా
క్రమవిధిమై యరాతులనఁగ న్వినఁగంబడ కుండఁ గందగన్. 26

వ. ఇట్లు కౌసల్యాకైకాసుమిత్రలం బాణిగ్రహణంబొనరించి. 27

క. తద్దయు వేడుక మువ్వురు, ముద్దియలం గూడి భోగములు సల్పుచు నొం
డొద్దియును మఱచియుండం, బెద్దయుఁ గాలంబు చనెను మితమాత్రంబై. 28

గీ. ఈతి రహితంబు గాఁగ నీ రీతి సంత, తక్షమాన్వితుఁడై నిరతక్షమాను
పాలనంబున శత్రు విఘాలనమున, నొప్పిని స్సంతతికిఁ గడు నొప్పి గదుర. 29

క. సంతానము పితృవరులకు, సంతానము గాన నాకు సంతానములే
దెంతయుఁ బితృదేవులకున్, సంతోషము సేయలేని జన్మంబేలా. 30

ఉ. దానము లెన్ని యేనియును ధర్మములుం దగునట్లు సల్పితిం
దానముదంబులేదు విహితంబగు భోగములెన్ని యేని సం
తానసుఖంబువోలు నెఘనంబుగ నాకుఁ దదాప్తిఁ బ్రసం
తానసమర్చనాంచితవిధానముచే నగునంచు నెంచుచున్. 31

క. వెస నూహించి సుమంత్రా, దిసుమంత్రులతో నరుంధతీప్రియుఁ డనఁ దా
భ్యపితామ్నాయుఁడునగు న, వ్వసిష్ఠుఁ గురుఁ జేరి మ్రొక్కి వాంఛితమారన్. 32

క. హితుఁడవు నదిగాక పురో, హితుఁడవు నంచద్దయు సహితుఁడవు బాపా
హితుఁడవు నతిసుగుణగణమ, హితుఁడవు నీకీడుగలరె యెందు మునీంద్రుల్. 33

క. మిత్రుఁడవగు నీకరుణను, బాత్రుఁడనై యుండి దుర్లభస్థితి నాకుం
బుత్రరహితతిమిరవిహృతి, చిత్రము సేయుంగదా వసిష్ఠమునీంద్రా. 34

వ. అనిన నఖిల గుణగరిష్ఠుండును మునిశ్రేష్ఠుండు నగు వసిష్ఠుం డిట్లనియె. 35

ఉ. ఏధితకీర్తి నీకుఁ దగునే యిటు దీనతఁ గుందచిత్తప
స్సాధితశక్తిచే నిదె ప్రసాధితసద్గుణభూషుల న్మహో
బాధితశత్రుల న్సుతుల భవ్యులఁ గాంచి సుఖింతువింకని
ర్వ్యాధితచిత్తవృత్తి నొనరింపుము భంగతురంగ మేధమున్. 36

క. అనిపలుకఁ దనమనంబున, జనియించిన కోర్కెదియు సముమైనమనం
బునఁ బొంగుచు నెలమింద, జ్జననాయకుఁ డశ్వమేధ సవనోన్ముఖుఁడై. 37

మ. సరయంబారఁగ మంత్రులార వినుఁడీ శాస్త్రప్రకారంబున
న్సరయూపుణ్యనదీ సమీపమునఁ బ్రజ్ఞావంతులై మీరు భా
స్వరయూపంబులు నిల్పి శాలయు సంభారంబులంగూర్చి యా
శరయూధాధికవిఘ్నమేమఱకరక్షాతత్పరత్వంబునన్. 38

ఆ. మించియజ్ఞవాటు మంచితంబుగ నొన, రించి యశ్వవరము నెంచి సంభ్ర
మించి సద్విధి విడిపించి మౌనులఁ బిల్పించి యుండుఁ డని వచించి నృపుఁడు. 39

ఉ. వేచని కాంచెఁ గాంచన నివేశవినూత్న చిరత్న రత్నశో
భాచయరోచ మానమృదువస్త్రఘనస్థగితే ద్ధకుట్టిమాం
తోచితసుస్థితి ద్విషభిదోద్యమదక్షసుతా ప్తిహేతుధ
ర్మాచరణైకయత్నుల దురాత్మసపత్నుల ధర్మపత్నులన్. 40

గీ. కాంచి యిట్లునుఁబుత్రులఁ గాంచుకొఱకు, నిష్ఠయొనరింపఁ దీక్ష వహించినాఁడఁ
గాన మీరును వేడ్కఁ దీక్షను వహింపుఁ, డనిన ముదమంది దీక్షిత లైరి వారుఁ 41

గీ. కాంతలునుఁ దానునిట్టు లేకాంతదీక్ష, సంతసంబునఁ దాల్చి వసంతమునకు
నెదురుసూచుచునుండఁ గట్టెదుర భూమి, కాంతునకు నూతుఁడనియె నేకాంతముగను.

సీ. మహినాథవినుము వగ్రహబాధమున రోమ, పాదుదేశంబునఁ బాదుకొనిన
నయ్యంగపతిప్రజ లయ్యంగఁ గనుఁగొని, హితమంత్రిజనపురోహితులతోడ
మనవిషయమునకే మననిట్టిదురవస్థ, బాట్రిల్లెడిని నెప్పాటఁబాపి
కొనవచ్చుఁ జెప్పరే గొనకొని మీరిప్డు, డనవుడు వేగ నయ్యాప్తమతులు

గీ. దమమనంబుల నీతిబాధానిరాస,కంబు సేయుంగ జాలుమార్గంబుఁ జాలఁ
బోల నూహించి యమ్మహీపాలవర్యుఁ, డెంతయును సంతసింపఁగా నిట్టు లనిరి. 43

క. కశ్యపపౌత్రుఁడు శివసా,ధృశ్యుండు విభాండకాత్మదేహభవుం డై
వశ్యేంద్రియనిచయుం డై, ఋశ్యవిషాణుడు నా మునీంద్రుఁడు వెలయున్. 44

క. వనపూర్ణమహాతేజుఁడు, వినుసన్మార్గప్రచారి విమలాత్ముండున్
ఘనుఁ డఖిలభూతహితుఁ డా,తని నిట రప్పింపుము విబుధస్తుత వేడ్కన్. 45

క. ఆతఁ డిట కేగుదెంచిన, నాతతవర్షములఁ గురియు ననవుడు వారిం
బ్రీతిం గనుఁగొని యాతని, వేతే దక్షు లబలలని వినినకతమునన్. 46

క. భూవరుఁడు బిలువనంపినఁ, గైవారము సేయుచు సముఖమునకుఁ గన్యా
కై వారస్త్రీవారము, రా వారలఁ జూచి యంగరా జిట్లనియెన్. 47

చ. అనఘుఁడు ఋశ్యశృంగుఁడు మహాముని ఘోరతపంబు సేయుచు
న్వనమున నున్నవాఁ డతఁడు వారు లతాంగులు వీరు పూరుషు
ల్వన మిది పట్టణం బిది ధృవంబుగ నంచు నెఱుంగఁ డమ్మహా
త్ముని నిటఁ దోడితేవలయు మోద మెలర్పఁగ మీరు నావుడున్. 48

సీ. ముఖపంకజామోదమునకు మూఁగుచు నున్న, భ్రమరకంబులు భ్రమరకము లనఁగ
నడఁ గాంచి యంఘ్రుల వడిఁ బెనంగొనుహంస,కములు విస్ఫుటహంసకము లనంగ
శుకచంచుపుటనికృత్తకమహీపతితపల్లవములు జారుపల్లవము లనఁగ
నటనశ్రమోద్భూతపటుఘర్మబిందువి,సరములు ముత్తెంపుసరము లనఁగ

గీ. జిమ్మిరుపట్టెడు నెడఁ బైటఁ జిక్కు వ్రాల, చెండ్లు సిబ్బెపు గబ్బిపాలిండ్లనంగ
నిట్లు సేయ నిశ్శృంగార మింపు సేయ, మునివృషభుఁ జేర సురభులై ముదితలపుడు. 49

గీ. దంతకుట్మలములఁ బృథుస్తనగుళుచ్ఛ, ములును గరపల్లవంబులఁ బోలుపు మీఱ
సితనఖకుసుమంబులును బాహులతలఁ జెలఁగఁ, గొమ్మ లననొప్పి నడిచి రక్కొమ్మలపుడు

మ. పులినశ్రోణులు చక్రవాకకుచ లుత్ఫుల్లాబ్జపత్త్రాస్య లు
త్పలగంధు ల్వరకంబుకంఠులు లసత్పారీనదృగ్జాల లై
రొలమిం గశ్యపపౌత్రుఁ డుత్తమతపం బేవేళఁ గావింప ను
జ్జ్వలమౌ నవ్వనరాశికి న్నదులయోజం జేరి రప్భామినుల్. 51

శా. కీరంబు ల్పెలరేఁగి కూయ మునిసాంకేతంబునుం గూర్చి వి
స్తారోదారకుచోల్లసత్కచమహాభారావతస్వాంగలై
యారంబు ల్వడిఁ దూఱి డాగుచు మృగాహీనధ్వను ల్వించు శృం
గారం బొప్ప వరాభిసారిక లనంగా నేగి రచ్చెంతకున్. 52

క. శృంగారవతులు వేడుక, సంగీతరవంబు సెలఁగఁ జని కాంచిరి ని
స్సంగున్ భూతియుతాంగున్, శృంగారానంగు ఋశ్యశృంగు నభంగున్. 53

క. కని తాపసు లతికోపన, లనియును గినిసిన శపింతు రనియు నెఱిఁగియు
న్మునికడకు నశంకితలై, చని రబలలు దలఁప నధికసాహసలు గదా. 54

ఉ. ఈగతి నేగుదెంచిన మునీశ్వరుఁ డెంతయు సంతసించుచు
న్వాగమృతంబునం దనిపి వారికి నర్ఘ్యముఁ బాద్యము న్నస
ద్వేగముగా నొసంగి కడువింతతపస్వు లటంచు వారితో
నాగుణశాలి పల్కు వినయంబు నయంబు భయంబు మీఱఁగన్. 55

క. ఎక్కడివారలు మీ రీ చక్కటి కేతెంచుటం బ్రశస్తుఁడనైతి
న్నిక్కము నామతి మీపై జిక్కె న్మీతోడఁ గూడి చేయుదు నెల్లన్. 56

చ. అనుచుఁ గుచంబు లంటుఁ బొగరారు విషాణము లంచుఁ గామినీ
జనత సుమధ్యము ల్పణుకు సన్నము లంచుఁ దదాస్యగంధ మిం
పునెఱయుఁ గ్రోలు నెంతయు నపూర్వ మటంచును మించుఁ గ్రొమ్ముడు
ల్గాను నతివింత లంచుఁ జటిలుండు గడుం జతురుండపోలుచున్. 57

సీ. ఉన్నంత నతనితో నన్నెలంతలు ముని, నాథ మా పుణ్యావనంబునకును
జనుదెంతు గాక నీ వని మఱియును గొను, మని యాతనికి మనోహారములైన
యంబరంబులును భక్ష్యంబులు లేపన, మ్ములు నొసఁగినఁ గొని మునివరుండు
నిట్టివల్కలములు నిట్టిఫలంబులు, నిట్టివిభూతియు నెన్నఁ డెఱుఁగ

ఆ. అనుచు విస్మయాత్ముఁ డైనయామునిబాలుఁ, జేర నరిగి వారనారు లపుడు
వలసివచ్చినట్టి వనదేవత లనంగ, బలసి భూషణప్రభలు వెలుంగ. 58

చ. కుచము లురంబునం గదియఁ గ్రుమ్మి కవుంగిటఁ జేర్చి మోహపా
శచయమువోని వేణుల భృశంబుగఁ జుట్టుచుఁ బల్లవోల్లస
ద్రుచిరుచిరాధరంబుఁ గరతోయజము ల్దగఁ జాఁచి ముట్టుచు
న్విచలితధైర్యుఁ జేసి రరవిందనిభానన లీక్రియంబునన్. 59

వ. అంతం దమయందు బద్ధానురాగుం డగుట యుపలక్షించి యచ్చంచలాక్షులు మబ్బుం
జొచ్చు మించులంబోలె వంచనం దొలంగించి చనుటయు 60

ఉ. ఎప్పుడు వత్తురో యనుచు నెంతయు వారలు సన్నమార్గముం
దప్పనిచూడ్కిఁ జూచు చెడి తప్పనియెంచక యగ్నికార్యముం
దప్పని యమ్మహాత్ముఁడు మదంబునఁ దద్గుణకీర్తనంబులం
దప్ప నితఃపరంబు మదిఁ దార్పక యుండె ససంభ్రమంబునన్. 61

క. ఆత్మభవసదృశుఁ డమ్ముని, యాత్మభవవికారరహితుఁ డై యుండియుఁ దా
నాత్మభవారి విభాండకు, నాత్మభవుఁడు దస్సె విచలితాత్ముం డగుటన్. 62

క. మరునాఁడు చెలఁగుచును వేఁ, మరు నాడుచు వానికడకు మగువలు త్వరతో
నరుదెంచిరి యరుదెంచుట, యరుదెంచుట విమలఖరకరాన్వయముఖ్యా. 63

వ. ఇట్లు వచ్చుటయు.

క. నిధి గన్న పేదవోలెన్, బుధనుతుఁ డన్నియమివారిఁ బొడఁగాంచి యువ
ర్వృథతేజుఁ డిట్టులనుఁ ద,ద్గ్రథితమనోగ్రంథి యగుచు దైన్యము దోఁపన్. 65

చ. ననువిడనాడ న్యాయ మగు నా మిము నమ్మినవాఁడ నంచుఁ బ
ల్కిన నగుఁగాక ర మ్మనుచు లేనులు చిల్కను బంజరంబుఁ జే
ర్చిన క్రియ నమ్మహామహుఁ బ్రసిద్ధగుణాస్పదరోమపాదకుం
భినిపతి పట్టణోత్తమసమీపఘనోపవనోపకంఠమున్. 66

క. హర్షముగఁ జేర్ప నత్యు,త్కర్షముగా నెల్లయెడలఁ గరశాయుత పై
వర్షంబు దేవతానుమ,వర్షముతో నెనసి కురిసె వసుమతి యలరన్. 67

సీ. అంత రోమపాదుఁ డాప్తమంత్రిపురోహి,తాదిసుజనసహితుఁ డగుచు భక్తి
నెదురు సని విధి సువిహితపూజ లొనరించి, వేడుకలరఁ బురికిఁ దోడితెచ్చి. 68

ఆ. సంతసమున విప్రసంతర్పణ మొనర్చి, వరపురమున నుత్సవంబు చాటి
వారముఖ్యలకు నపారవిభూషణాం,బరము లొసఁగి వినయభరితుఁ డగుచు. 69

క. మునిపతికిం బెండ్లిసేసెం, దనరంగ సద్గుణనితాంతం దనసుతశాంతం
దనుగంధజితలతాంతం, జననివహాభినుతమహితశాంతస్వాంతన్. 70

వ. ఇట్లు పరిణయమహోత్సవంబు నిర్వర్తించి జామాతం దన యింట నునిచికొని యనావృష్ట్యాదిభయంబులు నిజరాష్ట్రంబునకుం గాకయుండ రోమపాదుండు సంతోషితుం డైయుండె నని చెప్పి సూతుండు వెండియు.

ఉ. స్పష్టగుణాకరుం డగువసిష్ఠుఁడు తో నరుదేర నెంతయుం
బ్రేష్ఠము గాఁగఁ బాండురవరిష్ఠయశోనిధి ఋశ్యశృంగు బం
హిష్ఠముగా నుతించి తగ నిక్కడకుం దోడితెచ్చి హెచ్చ సా
ధిష్ఠము గాఁగఁ దద్దయ విధిం దనయేష్టి యొనర్చి చెచ్చెరన్. 72

గీ. ఆత్మజాతుల నలువుర నతులబలుల నిర్జితారాతులం గని యూర్జితముగ
నలరెదవని సనత్సుజాతాగ్రజాతుఁ డనియె నని చెప్పుటయు దశస్యందనుండు.

గీ. సూతువాక్యామృతము దన శ్రుతిపుటములఁ, దనివిసనక నరేంద్రుఁ డెంతయును గ్రోల
హృదయకుహరంబు నిండి పై కెగయుచున్న, వంసుధాధార అనఁ బాష్పఝరులఁ దనరి.

సీ. హితమంత్రిజనపురోహితసహితంబుగాఁ, బటుతరోద్భటవీరభటులు గొలువ
మంగళరవము సెలంగ నుత్తుంగతురంగతరంగమతంగజాంగ
మకరనికరభీకరకరాసిదర్వీకరసుఖేటకమరవిభ్రాజితంబు
లైనవాహినులు దన్ననుసరింప రసాధినాథుండు సంగీతనాదముల న
గీ. గణ్యపుణ్యాగ్రజన్మాగ్రగణ్యవిహిత, సాదరాశీర్నినాదము ల్మెదురముగ
రోమపాదధరాధీశ్వరునిపురంబుఁ, జేర నయ్యంగపతి సవిశేషభక్తి. 75

క. మన్నించి మీరువచ్చుట, మన్నిలయము పూజ్య మయ్యె మహనీయగుణా
ధన్య న్నిన్నుం జూడఁగంటిఁ గడు న్నిర్మల మై తనర్చెడు న్మది నాకున్. 76

క. ఆగమచోదితధర్మవ, రాగమమూలానుకూలయతిధైర్యనువ
ర్ణాగమనోమోదము భవ, దాగమనంబునకు మూల మది యెయ్యదియో. 77

క. ఆనతియిం డాకార్యము, నానతరిపులోక దశరథాధీశ్వర స
న్మానముతో నొడఁగూర్తు, న్మానక యది యెంతయఘటమానం బైనన్. 78

క. నావుడు సత్యవ్రత విను, మీవంతటివాఁడ వగుట యే నెఱిఁగియుఁగా
దే వచ్చితి వినిపించెద, నావచ్చినకార్యసరణి నరనుతచరితా. 79

ఉ. భీతృణగానసావకుఁడు వేదవిధిజ్ఞుఁడు సాధితేద్ధవి
ద్యాత్పదతి[illegible]స్మృతి [illegible]హాంహృతిదూరుఁడు నిర్మలాత్ముఁడన్

ధాతృనిభుండుఁ గశ్యపవిధాతృసుతాత్మభవుండు నీరుజా
మాత్యుఁడు ఋశ్యశృంగుఁ డసమానుఁడు మానవవంశదీపకా. 80

క. అతనిఁ గొనిపోవుటకై, యేతెంచితి నమ్మహాత్ము నెలమిం దారా
న్వీతునిఁగా మత్పురమున, కాతతగుణ పనుపు మిది ప్రియం బగు నాకున్. 81

చ. అనవుఁడు సంతసించి తనయల్లునిఁ గన్గొని భక్తిఁ దద్విధం
బు నుడివి యాతఁ డిచ్చ్యకొన భూవరుఁ డెంతయు సన్నుతింప న
య్యనఘుని ఋశ్యశృంగుని నిరంతరవర్ష సమగ్రభూమిపం
కనిరసనార్థ మంపె ననఁగా నతఁ డంపె జగద్ధితంబుగన్. 82

క. శాంతాత్ము ఋశ్యశృంగుని, శాంతాసహితముగఁ దెచ్చి జననాయకుఁ డా
శాంతాపూరితయశుఁడు ని,శాంతము సొత్తెంచె సకలజనములు వొగడన్. 83

గీ. శాంత నంతఃపురమునకు సంతసమున, ననుప నమ్మునిపత్ని కయ్యధిపపత్ను
లెదురు సని మ్రొక్కి యయ్యమ కిష్టమెసఁగ, భక్తిసేయంగ నుండె నప్పరమసాధ్వి.

వ. దశరథుండును ఋశ్యశృంగసందర్శనసంభాషణంబుల సంభావితుండై యుండ. 85

ఉ. చాల ముదంబు సేసెను విశాలరసాలకిసాలలోలపై
శాలము వల్లరీస్థమధుపాళిభరానమితోల్లసల్లతా
జాలము సౌఖ్యమూల మురుసౌరభసంయుతమందమందవా
తూలము ప్రాణనుకూలము నుతుల్గొను మాధవకాల మంతటన్. 86

సీ. మాధవురాకకు మానితామోద యై, నవవనలక్ష్మి జీర్ణచ్ఛదములు
తగ వని నూత్నచ్ఛదము లోలి ధరియించి, హస్తము ల్సాఁచి రమ్మనుచుఁ బిల్చు
చున్నదో యన సుగంధోద్భాసి యై పండు, టాకు లూడిచి తలిరాకు లెలమిఁ
దనరఁ బికాళిబృందంబు లందందయా,నందంబు నొంది ధ్యానములు సేయ

గీ. నొనరె మతియును దత్సంగ ఘనసుఖమున, నొదవుపుల్కలచాలు నా నొప్పెనామె
నమలనిజరుచివిజితనీహారకేద్ధ,తారకము లగునభినవకోరకములు. 87

గీ. శ్యామ యల్పతరుస్కంధసాక్రమణము, గాదనుచు వేడ్క ఘనతరుస్కంధ మెంచు
ననఁగ నల్పతరుస్కంధసాక్రమణము, గాదనుచు శ్యామయును తరుస్కంధ మూనె.

క. కమ్మనితెమ్మెరలుం జుం, జుమ్మనుతుమ్మెదలు స్ఫుటవిశుద్ధతరమనో
జ్ఞమ్ము లగుకుసుమమ్ములు గడు, నెమ్మిలు గులుకఁగ వసంత మిమ్మెయిఁ దనరన్.

వ. దశరథుఁడు ఋష్యశృంగున కిట్లనియె. 90

ఉ. ఆయతకీర్తిశాలి ముదమార వసంతము డాసియొప్పె యీ
జ్ఞాకృతనంబున న్సకల మాయితమయ్యె మునీంద్ర యెల్లశి

ష్యాయుతసంఖ్యులై కడురయంబున వచ్చిరి రాజకోటి సే
నాయుతమై క్రతూత్సవఘనంబుఁ గనం బురినిండెఁ గావునన్. 91

క. నాయజ్ఞము నెఱవేర్పను, నాయజ్ఞానము సహించి నలువొందుదయన్
న్యాయజ్ఞ మునీశ్వర ప్రభు, నాయజ్ఞామాత్యులెల్ల నవహితబుద్ధిన్. 92

క. నీపుఁ బునేసి మెలఁగఁగ, జేపార వసిష్ఠమునియు నీరలుఁ దగు పు
త్రాపాదనహయమేధ, వ్యాపారముఁ జను మెలఁగవలయు నటంచున్. 93

క. మునిపతి వసిష్ఠు గుణధా, మునిపతితేంద్రియవికారముఖరుచిజితసో
మునిపతితాదితపఃకా, మునిపతి యిట్లనుచుఁ బలికె మోదమెలర్పన్. 94

ఉ. మేధ్యముగాఁగ నన్నుహయమేధమొనర్పఁగఁ బంచి శాత్రవా
సాధ్యుల సంతతప్రణుతసాధ్యులఁ బుత్త్రిల నిద్ధసద్గుణా
రాధ్యులఁ గాంచునట్లుగ వరంబుఁ గరంబు నొసంగుమంచు సా
న్నిధ్యమునందు వేఁడుధరణీపతిఁ గాంచి వసిష్ఠుఁ డాదృతిన్. 95

క. కాకుత్స్థాన్వయదీపక, నీకింతవిచార మేల నేఁగలుఁగఁగ సు
శ్లోకులఁ బుత్త్రిలఁ బడసెదు, ప్రాకటసరయూనదీవరతటంబునకున్. 96

క. విను నీవు నీదుభార్యల, జననాయక మంత్రిపౌరజానపదుల స
జ్జనుల మునుల విప్రులఁ దోడ్కొని చను మేఋశ్యశృంగుఁ గొని యేతెంతున్. 97

వ. అని పల్కుటయు. 98

గీ. రవిశిలీముఖచక్రవిభ్రాజితంబు, నై సమర్యాదగుల్మసమావృతంబు
నై హరిస్ఫురితంబు నై యలరుచుండిన సరయూవాహినిం జేరి నరవిభుండు. 99

వ. విబుధపరివృతుం డై మహేంద్రవిభవంబున విశిష్టగుణగరిష్ఠుం డగువసిష్ఠుండును, మంగళగుణానుషంగుం డగు ఋశ్యశృంగుండును, హర్షు లగుమహర్షులును, దపోనూను లగుమౌనులును, మహానుభావు లగుమహీదేవులును, సర్వజ్ఞు లగుదైవజ్ఞులును, సాధు లగుపౌరులును, జ్ఞానవిదు లగుజానపదులును, నిర్వర్తితరాజ్యతంత్రు లగు సుమంత్రాదిమంత్రులును, శాంత లగుపుణ్యకాంతలును, సువ్రతైకయత్న లగుధర్మపత్నులును, వినయనిధు లగువందిమాగధులును, శృంగారాధార లగువారనారులుం దోడరా ననురూపరూపయూపప్రపాసుందరంబును, స్పష్టాష్టపదేష్టికావిరచితవేదికాకుండమండితంబును, ప్రసిద్ధక్రతూత్సవాలోకనాగతచాతుర్వర్ణ్యతత్తదుచితనికాయ్యనికాయకాయమానసమావృతంబును, కుంభామనోహరంబును, ధనధాన్యశాలితండులఘృతతైలగుడసూపశాకతృణకాష్ఠజలప్రభూతవస్తుప్రశస్తంబును, విమలసరయూకమలానుకూలకూలలతాసాలజాలస్నానసుగంధవహగంధవాహసుప్రవేశంబును, దక్షి

ణానీతఘనాపీనసైచికీమణీగణసంభరితంబులు నై విచిత్రంబు లగుధవిత్రంబులును, పవిత్రంబు లగుసువర్ణపాత్రంబులును, నవంబు లగుసృక్స్రవంబులును, మంజులోల్బణ రత్నకంబళపుంజంబులును, మఱియుం దక్షిణావివిధోపకరణంబులునుం గలిగి యొప్పు నభినవసవనభవనంబుఁ బ్రవేశించి ధర్మపత్నీసహితుం డై. 100

గీ. శుభముహూర్తంబునను వసిష్ఠుఁడును ఋశ్యశృంగుఁడును మునివరులును సెలవొసంగ
నగ్నిముఖు లగ్నిముఖమునసలర నప్పు, డగ్నిముఖమొనరించెఁ గ్రత్వాదియందు.

వ. తదనంతరంబున. 102

శా. ధాయ్యాగర్ధితజాతవేదహితమధ్యప్రస్థితాపూతసా
న్నాయ్యప్రాహుతినిర్గమత్ప్రబలనానావర్ణధూమాభ్రసా
హాయ్యంబొప్పఁగ తత్క్రతుండు క్రతుభాగార్థంబు రా దక్షిణా
నాయ్యాధ్యగ్న్యలయాజ్ఞికోత్తములు ఛందోజ్ఞు ల్పవర్గ్యాదులన్. 103

గీ. సముచితంబుగ వేల్వ నశ్వముఖులసదు, సాకృతశమన మొప్పవసాప్రహోమ
విధుల నింద్రాదు లైనదివిజవరులకుఁ, దృప్తియొనరించె నజ్జగతీవిభుండు. 104

సీ. ఈక్రమంబునను సర్వక్రియాసంపూర్ణ, మై వివిధాన్నపానాదితర్పి
తాఖిలలోక మై యనవద్యదక్షిణాభ్రూమ మై కృతవసాధూమ మై వ
రం బయి విఘ్నదూరం బయి ఖచరభావ్యం బయి ద్విజదసహ్యంబు నై స
భాసదాహ్లాద మై బహుళసంస్తావపూతం బయి పాపశాదంబినీప్ర

గీ. భంజనం బయి వాద్యసంభరిత మై ధ, రామరాశీర్నినాదవీణానుకూల
నాదపుణ్యాంగనాగాననాదఘూర్ణమాన మై యశ్వమేధ మనూన మయిన. 105

చ. పుడమివిభుండుఁ దాపసవిభుండు విభాండకునాత్మజు న్నతిం
పుడు నతిహర్షుఁ డై కరుణఁ బుత్రకకామవరేష్టి సేయ న
ప్పుడ మితభాషి తన్మని ప్రభూతహితాహుతు లొప్ప వేల్చెన
ప్పుడమిజనంబు లెల్లఁ గడుఁబొంగి కనుంగొనుచుండ సద్విధిన్. 106

మంగళమహాశ్రీవృత్తము.

ఆసమయమందుఁ గమలాసనుని గన్గొనఁగ వాసవపురస్సరము గా సం
త్రాసు లగుచుం ద్రిదివవాసు లొగి డాసి నతిచేసిన దయామయుఁడు నావా
ణీసతినిఁ గూడి దరహాసము ముఖంబున వికాసమమర న్సురలతోను
ల్లాసమొదవం గరుణచేసి పలుకు న్వెతలఁ బాసి ముదమందుచు వినంగన్. 107

క. ఈకడకు మీరువచ్చిన, యీకార్యముఁ దీర్ప దక్షుఁ డీక్షితి వరయ
నైన్యవైకుంఠపురాధీశుఁడు, వైకుంఠుఁడు గాక యొరులు వలఁతులె యనుచున్. 108

గీ. శౌరిఁ దోడ్కొని యప్పు డవారితముగ, వారిజభవుండు పూర్వదేవారి యుండు
వారినిధి గాంచి యచట దేవారిహంతు, వారిహితుఁ గాంచి పొగడె నవారిగాఁగ 109

సీ. అచ్యుతసంకర్ష ణాదినామోత్కర్ష, పాలితామృతతర్ష పరమహర్ష
భక్తనేత్రోద్ధర్ష బహుసద్గుణాకర్ష, యమితప్రకర్ష సహస్రశీర్ష
సుజననిరామర్ష కుజనధుతాధర్ష, దానవసామర్ష మానితార్ష
వరకృపామృతవర్ష వాహనవిహగర్ష, భఘనాఘమర్ష సంభరితవర్ష

గీ. యాజిఘర్షితరిపుశీర్ష కామకర్ష, సంతతానందయోగి సత్సన్నికర్ష
కరుణ మామొఱ వినిపొమ్ము పరమపురుష, యధికతరదుఃఖరాశిసమాపకర్ష. 110

క. లోకంబులు గలిగింపను, లోకంబులు మనుప సర్వలోకంబులు వే
నేకార్ణవంబు సేయఁగ, నీక చనుం గమలనాభ నిరుపమశోభా. 111

క. లోకాధారుండ వఖిల, లోకాతీతుండ వార్యలోకహితదయా
లోకుండవు నసమానా, లోకుండవు సోమలోకలోచననేత్రా. 112

క. అభవుఁడ వైయుండియు దుష్టభయంకరరాక్షసప్రశమనంబునకై
ప్రభవించెద వొక్కొకతఱి, శుభచరితుల యుండ్ల భక్తసులభుఁడ వగుటన్. 113

చ. అనఘ త్వదీయదర్శకులయత్నవిహీనత శప్తులై జయుం
డును విజయుండు లోకము గడుం భయమందఁగ దైత్యులై జనిం
చినను వరాహరూపమునఁ జెన్నువహించి హిరణ్యనేత్రునిం
దునిమి నృసింహవిస్ఫురణఁ ద్రుంచితి వగ్రజు హేమభోజనున్. 114

క. ఆదన జాథము లఖిలన, రాదులు ఘటకర్ణరావణాహ్వయులచే
మేదిని జనించి దిక్పాలాదుల భర్జించుచుండి రతిబలు లగుటన్. 115

సీ. నిమిషమున్స్థితి లేదు నిర్జరవరులకు, నఖిలదిక్పతులు నిరాశులైరి
పాతాళమునకు నై పాఱిరి భుజగులు, కిన్నరుల్ గుహల డాఁగిరి భయమున
గ్రహములు నిర్వక్రగతిఁ దనర్చుట లేదు, సాధ్యుల కధికవిచార మయ్యె
బ్రాహ్మణోత్తములకు రాగహీనత ఘనతరల కాకులపాటు పరిఢవిల్లె

గీ. వరమఖంబులు కడు దుర్లభంబు లయ్యె, మునుల గర్వసమృద్ధి నిర్మూల మయ్యె
ఖచరకాంతాక్రమణమహోత్కంఠుఁ డైన, పఙ్క్తికంఠుఁడు సేయు నుపద్రవమున.

క. హేమనగశరాసనునకు, మేమనఁ గల దతఁడు లీలనెత్తంచో నిం
కేమనఁగ నెంత నిలిచెద, మేమనఁగల మే సురారిమీఁదికిఁ జనివన్. 117

క. రావణు సమస్తలోకవిద్రావణుఁ బరిమార్చి చెచ్చెరం దదనుజావిం
గావర మారించి మమ్ముం, గావ రమాధీశ నీవ కలవనియుటకున్. 118

వ. చనుదెంచినవార మని పలికి వెండియు. 119

క. భవదారితనామ మనో, భవదాహక మిత్రహిత విభవదాయక ధీ
భవదాలోకము కుంతీ, భవదాశరలోక మగు నభవదాంతనుతా. 120

క. అని కమలాసనముఖ్యులు, వినుతింపఁగ సంతసించి విశ్వమయుఁడు చ
య్యనఁ బ్రత్యక్షం బయ్యె, న్వనజోదరుఁ డపుడు భక్తవత్సలుఁడు గదా. 121

సీ. కాదంబినీసముద్గము లై చంచల, త్వంబు నొందనిశక్తి తండ మొక్కొ
శ్వేతపోదకళాశృంగారయుగపత్ప్ర, దీప్యత్సహస్రేందుదీప్తు లొక్కొ
యవనీభరవహశేషాద్యశేషవిశేష, ఫణిఫణామణిఘృణిప్రచయ మొక్కొ
యత్యయద్వాదశాదిత్యసంస్తుత్య ఘృ, ణాత్యంతరుచిరతీవ్రాంశు లొక్కొ
గీ. యనఁగ జాడ్యులు మిఱుమిట్లు గొనఁగఁ జల్లఁ, దనము మీఱఁగ నధికచిత్రంబు గాన
సహనదుస్సహముగ నొప్పు ఘహితదేహ, కాంతు లెల్లెడఁ బర్వ సాక్షాత్కరింప.

క. చతురాననుండు నిజఘన, చతురాననములను విష్ణుం జనవరిష్ణుం
జతురాగమములఁ బొగడెను, జతురత యొప్పంగ సంతసము నిండారన్. 123

గీ. అపుడు తద్దివ్యమూర్తి తేజోవలోక, నంబు సేయఁగ నధికముదంబు గదుర
నఁ శతక్రతుఁ డురుసహస్రాక్షుఁ డయ్యె, నమరవరు లెల్ల ననిమిషు లైరి మఱి. 124

సీ. అశ్వమేధశతఫలావాప్తిగోత్రభే, దికి సర్వభక్షునకు శుచిత్వ
మురుదండధరునకుఁ గురుధర్మదేవత్వ, మలరాక్షసునకుఁ బుణ్యజనఘనత
జడపతికిఁ బ్రచేతసత్వంబు లోకప్ర, భంజనునకు జగత్ప్రాణమహిమ
నరవాహనునకు ధనదమహోభిఖ్యయు, సర్వజ్ఞతసుధర్మశాస్త్రపునకుఁ
గీ. దనదు తేజోమయాత్మదర్శనము కతనఁ, గలుఁగఁ జేయుచు నందఱఁ గలయఁ జూచి
మేఘగంభీరములును నమోఘములును, మధురములు నైన వాక్యముల మధుహరుండు.

ఉ. భానుకులాగ్రగణ్యుఁ డగుపఙ్క్తిరథాత్మసతీత్రయంబునం
దేనుజతుర్వ్యాకృతుల నెంతయు వేడ్క జనించి రావణు
న్మానమదాతిరేకములు మాన్చి యమాత్యసహోదరాప్తసం
తానము మున్నుగా యమపదంబున కంపెదఁ జింత యేటికిన్. 125

క. మీకలని యనుగ్రహమున, మీవలనికి వచ్చితి నిటు మీఁద నరుఁడనై
మీవలసినటుల మెలఁగెద, రావణు మాత్రములు మీకు రావణు బాధల్. 126

ఆ. అజుని వరము లడుగు నప్పుడు నరవాన, రాలిఁ జావకుండ నడుగఁ డతఁడు
గాన నేను మర్త్యయోని జనించెదఁ, బుడమిఁ బ్లవగులగుచుఁ బుట్టుఁడీరు. 127

వ. అని యానతి యొసఁగి. 128

క. రోహిత నిధిశయనుఁడు పటు, రోహిత కరమహితదీప్తియుచిరుఁడు సురసా
రోహిత శోచిధిమణుఁ డా,రోహిత ఖగనాథుఁడై తిరోహితుఁడైనన్. 129

క. వనజజుఁడు జాంబవంతుని, ఘనయములు హరిహయులు వాలిసుగ్రీవుల న
శ్వినులల మైందద్వివిదుల, ఘనభల్లుకకీశపతులఁ గలిగించిరొగిన్. 130

క. అనలాత్ము నంశమున నం,జనయనుసాధ్వీమతల్లి సద్గర్భపయో
ధినిఁ దగఁ గపికులచంద్రుఁడు, హనుమంతుండుదయమయ్యె హరిదయ మతిరూఢిన్.

క. తమతమ యంశంబుల నా,త్తమతముల వలీముఖులను దఱుచుగ సురస
త్తము లిలఁ గలిగించిరి చి,త్తము లానందింప దైత్యదర్పచ్యుతులన్. 132

వ. ఇట్లు గలిగించిన దేవాంశసంభూతు లగు నాప్లవంగపుంగవులు. 133

ఉ. కొందఱు నీలుని న్నలుని గొందఱు గొందఱు మిత్రసంభవుం
గొందఱు గంధమాదనుని గొందఱు మైందుని గొంద ఱంగదుం
గొందఱు గేసరిం గజుని గొందఱుఁ గొందఱు వాయుపుత్రునీ
యందఱు నింద్రనందను నహర్నిశముం గొలువం దనర్చుచున్. 134

ఆ. పర్వతంబులెత్తి బంతులాడుచు గండ, శిలల నగ్గుగాఁగ జేఁజఱచుచు
ధరణి గ్రక్కదలఁగ దాఁటుచు నుండిరి, ఋశ్యమూకముఖగిరీంద్రములను. 135

క. అంతక మున్నక్కడ సుర, లెంతయు సంతసిల దశరథేశ్వరుఁ డఖిలా
శాంతవ్యాపితధూమా, త్యంతమనోహరసుతేష్టి యమరించు నెడన్. 136

తే. యజ్ఞకుండాంబునిధి ఋగ్యజాంగమాథ,వానుశాసనమున విబుధాధిపుండు
మంత్రమంథనగంబుచే మథనవిధియొ,నర్ప నమృతంబు దెచ్చు ధన్వంతరి యన. 137

ఉ. ఆయుత యజ్ఞకుండమహితాంతరము న్వెస నిర్గమించి శో
భాయుత దివ్యమూర్తి రఘువంశసుదీపకుమారసంభవో
పాయసపాయసుండయి నృపాలకృతాహుతిసద్విధానవి
స్ఫాయదనుగ్రహంబున విభావసుఁ డాత్తనిజస్వరూపుఁడై. 138

క. ఆక్షణమునఁ దనకుంబ్ర, త్యక్షంబయ్యె ననదివ్యుఁడగు నొకపురుషుం
దక్షిణ ప్రభ నొప్పఁ బ్ర,దక్షిణ మొనరించె విభుఁడు దయితాయుతుఁడై. 139

వ. ఇట్లు. 140

చ. తనకుఁ బ్రదక్షిణించి యుచితంబగు భక్తి నమస్కరించి యు
న్న నరవరేణ్యుఁ గాంచి మహినాథ తనూజులు నీకు నల్వు ర
త్యనుపమమూర్తు లిద్ధబలు లర్కకులాగ్రణు లుద్భవింతు రీ
ఘనతరపాయసంబుఁ గులకాంతలకు న్నొసఁగంగ నిచ్చినన్. 141

క. అనిచెప్పి మనోరథసిద్ధి నొసంగినభంగిం బుడు దివ్యపురుషుం డొ
య్యనఁ దత్పాయసపాత్రము, దినకరగోత్రున కొసఁగి యదృశ్యుం డైనన్. 142

క. పరమాత్మైశ్వర్యయుత మహీ,పరమాకర్షణపరుండు పఙ్క్తిరథుండు ద
త్పరమాన్నపాత్రఁ జేకొని, పరమాహ్లాదమున నపుడు పట్టణమునకున్. 143

సీ. చనుదెంచి యప్పాయసము రెండుభాగము, లొనరించి యొక్కభాగంబుఁ బెద్ద
భార్యకు రెండవభాగంబు రెండవ,భార్య కొసంగి భూభర్త పిదపఁ
గౌసల్యపాలిసగంబును గైకభా,గంబున సగము రాగంబు మీఱఁ
దెచ్చి సుమిత్ర కందిచ్చె భాగములు నా,ల్గింటిలో రెండు గ్రోల్గొంటిచిన్న

ఆ. భార్య కయ్యెఁ గడమ భాగద్వయంబు భా, ర్యాద్వయమున కయ్యె నధిక మైన
ప్రేమ పతికిఁ జిన్నపెండ్లాము నందును, దల్లికిఁ గడగొట్టుతన మునందు. 144

మ. పరమాన్నానుభవంబున న్సతులకున్ భావింపఁగా వృద్ధిఁ గాం
చె రహిం గోర్కులు నాస్యపాండిమములున్ శృంగారవక్షోజభూ
ధరము ల్జిట్టుములావులింత లరుచ్యంబు ల్మదంబు ల్విశే
షరుచు ల్మిన్నగ నందు మెయ్యెనడలు న్సహ్యామశాపేక్షలున్. 145

క. కటిసీమ నకనభాగలఘుం, బటుతర మగు మన్న గర్భభాగంబులతో
స్ఫుటభార గురుచిరమహో, త్కటరత్నాభరణగణము గనుధరమయ్యెన్. 146

గీ. అధికమధుపానమత్తత నబ్జవాంఛ, భ్రమరకంబులు చక్రవాకముల మీఁద
వ్రాలెననఁ గాంతలకు లిప్తవరకుచాగ్ర, నీలిమ దనర్చె నత్తొలిమూలువేళ. 147

సీ. ప్రియపుత్త్రదర్శన స్పృహ మించె నృపతికిఁ, గంబుకంఠులకు శ్రమంబు మించె
నాఱనికుతుకంబు మీఱె నరేంద్రున, కంబుజాస్యలకు నూఁగారు మీఱెఁ
బటుతరంబుగ మేను పాటకరించె మహీవిభున కంగనలకు లొప్పటకరించెఁ
దెలినవ్వు మొలకలెత్తె నిలాపతికిఁ జంద్రముఖులకుఁ దెలిడాలు మొలకలెత్తె

గీ. మానినత్తమవిహితకుమారకామ,సత్తరంతుప్రభవ పుత్త్రప్రవరస
మాత్తమాధుర్యపాయసాహారకలనఁ, బ్రాకటంబగు దౌహృదశ్రీకతమునఁ. 148

ఆ. సకల జనులకుఁ బరమహర్షంబు నిండ, దేవతాస్తుతి గవముల దివము నిండఁ
గలితజీవితకాలం బరులకు నిండ, నెలఁతలకు నంకఁ బంద్రెండునెలలు నిండ. 149

మ. మధుమాసాగతశుద్ధశుద్ధనవమీమధ్యాహ్నకాలంబునన్
బుధవారాదితితారఁ గర్కటకసత్పుణ్యోదయలగ్నంబునన్

న్విధుశేశేజ్యులుగూడఁగా విధిముఖు ల్వేడ్కం బ్రశంసింపఁ జ
క్రధరార్ధంబగు నొక్క పుత్త్రుఁ గనియెం గౌసల్య సాఫల్యయై. 150

సీ. ఘనతరు ల్వరుణోవికాసతఁ జెన్నొంద, భువనము ల్గల్మషంబుల దొఱంగ
విపులధర్మము లభివృద్ధిఁ బొందఁగఁ గళా,న్యూర్తి సంతసము విబుధుల కొదవ
సత్కార్గసహితరాజప్రగ త్రవముఁగా, ద్విజకులం బురుఫలా ప్తిని రహింపఁ
గువలయామోదంబు గుమ్మరింపఁగఁ బుణ్య,జనజాతమునకు వర్ధనము గాఁగఁ
గీ. బర్వదినశార్వరీనాథగర్వనిర్వ, పణముఖుండు ధరిత్రీసుపర్వవరుసు
పర్వసుముఖుండు లోచనపర్వయుతము, పర్వ నృపునగ్రసతికి సంప్రభవ మయ్యె. 151

గీ. విబుధవర్గంబుఁ గుకలయవికసనంబు, పుణ్యసు చకోరలోచనాపూర్ణ సంత
సప్రవృద్ధియుఁ బటుతమశ్శాంతి యయ్యె, ననఘమతి రామచంద్రుని జననవేళ. 152

క. గ్రహబాధ లాతనియను,గ్రహమాత్రంబున నపాయఁ గలవె వెడిసు ని
గ్రహజన్మలగ్న మహిత,గ్రహలగ్నము వింత గాదు రహిసూహింపన్. 153

క. సంతాన మధిపుఁ డొందఁగ, సంతానము గురిసె విరులసంతానంబు
ల్వంతలు దొఱఁగి రమరు లా,వంతలు లేకుండ సారవత్స్వాత్మకులై. 154

క. అగ్రసతీమణివలన ని,జాగ్రసుతోత్పత్తి విని నృపాగ్రణి గడుఁ బ్ర
త్యగ్రాగ్రహారములనది, యగ్రగణ్యుఁడై ద్విజావళి కొసఁగెన్. 155

సీ. విమలవాణీవ్యాదజ్జవృత్తికి సూతికా,గృహవృత్తి మనమున కెక్కఁబోలు
వరవాభ్యభిష్టుతుం డైయొప్పుప్రభునకుఁ, బుట్టువు పై నిచ్చ పుట్టఁబోలు
దుగ్ధాబ్ధి నోలాడుదొరకుఁ గౌసల్యాకు,చోరుదుగ్ధాపేక్ష యొదవఁబోలు
శారదమహతీస్వనము మెచ్చుమేటి కం,గవలజోలలభ్రమ గలుగఁగఁబోలు
గీ. శేషపైఁబండుకట్టి విశేషమతికిఁ, దూలతల్పంబు లధికమై తోఁపఁబోలు
ననఁగ నిందీవరశ్యాముఁ డఘుఁడరాముఁ, డమితగుణధాముఁ డుద్దాముఁ డవతరించె.

క దశదిగ్విశదముగ విప్రద్దశ దిగ్విభులెల్లఁ బాయఁ దశమీనమునం
దశమీగురువారమునన్, దశరథుసతి కైక గనియెఁ దనయున్భరతున్. 157

మ. కవివారోరగతారఁ గర్కటకలగ్నప్రాక్కమై కాదశిం
గవివారాభినుతు ల్సెలంగ జగదేకశ్లోకవిఖ్యాతులన్
సువివేకాత్ముల నిర్వురం గనియె నత్యుగ్రోరుచారిత్ర బాం
ధవసంస్తోత్ర సుమిత్ర మిత్రజనబృందం బాత్మ హర్షింపఁగన్. 158

వ. ఇట్లు. 159

క. నలగురురూపకళాఢ్యులు, నలుగురునుతు లుద్భవింప నలువుగ విరివా
నలు గురియ వేల్పుంజా,నలు గురుతరవాద్యముల నొసర్చిరి మింటన్. 160

క. పాపంబులు భక్తమన,స్తాపంబులుఁ బాపనోపు తద్బాలురస
ద్రూపంబులు పురుటిండ్లను, దీపంబులు గాఁ జెలంగె దీపితభంగిన్. 161

క. పురుషోత్తము లగుపుత్రకులఁ, బురుషార్థచతుష్టయంబుఁ బోలెం గని కా
పురుషామిత్రజనమదం, బురుసాసహితముగ నృపుఁడు బ్రుంగుడువఱచెన్. 162

వ. తదనంతరంబున. 163

సీ. పుణ్యాహవాచనపూర్వకజాతక,ర్మానంతరంబున మానవేంద్రుఁ
డతిభక్తిఁ గులగురుం డగువసిష్ఠునిఁ గాంచి, సతుఁ డయిసుతులకు నామకరణ
మొనరింపుఁ డనుడు నయోగ్యాగిముఖ్యుండుఁ గో,సలరాజకన్యకాసత్పుత్రునకుఁ
గైకపుత్త్రునకు మాగధరాజపుత్త్రికా,పుత్త్రులకును గ్రమంబున నొనర్చె

గీ. రాముఁ డని రాముఁడనుచు భరతుఁడు గాన,భరతుఁ డనిలక్ష్మణుఁడు గానఁ బరఁగలక్ష్మ
ణుండటంచును శత్రుఘ్నుఁ డింద్రుగాన,మహిమశత్రుఘ్నుఁడనుచు నామంబులపుడు.

చ. క్రమమున బాద్యపక్షమిహికాకిరణోరుకళోపమాను లై
సుమవిశిఖావరీణపటుసుందరు లై వినుతాంబుజాసనా
ద్యమరులు నై నరేశ్వరుఁడు నంబలు సంతస మంద మిత్రగో
త్రము వెలుఁగంగ రాట్సుతులు తద్దయు నొప్పిరి నాఁడునాఁటికిన్. 165

గీ. తల్లిదండ్రుల సంతోషవల్లి ప్రాఁకఁ, బ్రాఁక నేర్చిరి చిలుకలపలుకు లెలమిఁ
బలుక నేర్చిరి ధర్మము ల్ప్రబలినడువ, నడువ నేర్చిరి వెడవెడనడక లపుడు. 166

మ. కని మోదించిరి తల్లిదండ్రులు జగత్కల్యాణచారిత్రుల
న్వనజాతాయతనేత్రుల న్విమలశోభాగాత్రులం జారలో
చననీరేరుహమిత్రుల న్మధురభాషాచిత్రుల న్మిత్రకా
ననసచ్చైత్రులఁ గూఢజత్రులను నానాస్త్రోత్రులం బుత్రులన్. 167

వ. అని మనోల్లాసంబుగా నుపన్యసించి. 168

క. భండనరిపుఖండన ఖల,దండన గుణమండనానితాంతప్రణుతా
ఖండల మణికుండల భూ,మండలధర విధుదినేశమండలనేత్రా. 169

శా. జంభారాత్యభియాతిఖండనపటిష్ఠప్రోల్లసత్ఖడ్గదో
స్తంభాభిష్టుతభూరిభూరిమణిదృబ్ధప్రస్ఫుటోద్దామ దా
మాంభోధ్యాత్మభవాసమాశ్రితసువక్షా దీనరక్షాంచితా
రంభాదంభమహాభిలాష జగదారాధ్యాంఘ్రిపద్మద్వయా. 170

లయగ్రాహి.

సారఘనసారసువిసారసుమవారపటుహీరవరక్షీరధృతసీగ్సితతారో
దారఘనపారదపటీరహితశారదనిశారమణశారదశరీరమృదుముక్తా
హారమధుపూరసురవారణసమీరణకుమారవరహారవరహాసవిలసద్డిం
డీరబహుతాగకతుషారకలిశారమణకైరవమహోరగపచారుతరకీర్తీ.

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణపదాబ్జధ్యానపరాయణ భూమద్భాగ్య వినయ రామనార్యతనయ పండితసేవాసముచ్చయ కొత్తపల్లి లచ్చయప్రణీతం బైన దాశరథివిలాసం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీశారదాంబాయైనమోనమః.

# దాశరథివిలాసము.

## ద్వితీయాశ్వాసము.

శ్రీరమణీయవదన వర, రామాజనమదన సుందరరదన రిపుమహో
భీమకదన రుచిరసువర్ణామేయచ్ఛదన వేంకటాచలసదనా.

క. అవధరింపు మనంతరకథావిధానంబు భగవంతుండగు వల్మీకోద్భవుం డిట్లని చెప్పం దొడంగె. 2

క. తమ తలిదండ్రుల కానందమధిక మగుచుండ రాజతనయులు సుప్రా
ప్తమకృతదీవనులైరయు, త్తమవృత్తము పౌరులకు ముదం బొనరింపన్. 3

గీ. రామలక్ష్మణులు మనోభిరామలీల, భరతశత్రుఘ్ను లురుశుభభరితలీలఁ
గవలు గూడిరి జక్కవకవల కోఁడు, వేలుపులకూఁడ గూడు నవ్విధము గాఁగ. 4

శా. విద్యాభ్యాసి వసిష్ఠునొద్ద ననుజాన్వీతంబుగా నెంతయు
న్విద్యాభ్యాస మొనర్చి రాముఁడు మహావేదేద్ధవేదాంగము
ల్విద్యానాథుని యట్లు నేర్చి మఱియు న్వీరుండు ప్రోద్యద్ధను
ర్విద్యాపారగుఁ డయ్యె భీతి సమితోర్వీనాయకు ల్గుందఁగన్. 5

చ. గజిబిజి లేక వీఁకఁ దురగంబుల నెక్కి రణంబొనర్చుట
ల్గజముల నెక్కి పోరుట లిలాస్థితి జన్యము సేయుట ల్పతాం
గజలదయుక్తిఁ గాండపటుకాండపరంపరఁ జూపుట ల్వరాం
గజనిభమూర్తి రాముఁ డధికంబుగ నేర్చె సహోదరాత్తుఁడై. 6

వ. అంత. 7

క. దారకుల వృందితబృందారకులం దుష్టజనవిదారకుల మహో
దారకరుణావిశేషులఁ, దారకరాజనిభముఖులఁ దారకనఖులన్. 8

మ. కని రాజన్యుఁడు పుత్రరత్నములకుం గళ్యాణము ల్సేయఁ జ
క్కని రాజన్య సుకన్యల న్వెదకుచో గాధేయుఁ డామర్షశో

కనిరాకర్ణనుఁ డేగుదెంచుటయు వేగంబొప్ప నమాత్యాని రా
కనిజాధీశున కేగ్వరించిరి భటుల్ గౌతూహలోపేతులై. 9

క. భటులిటు లెఱిఁగించిన నృద్భటు సంతోషమున నెదురు పఱతెంచి శుభా
గ్భటు లెసఁగఁ దోడితెచ్చెన్, భటునిక్రియ నృమహితవినయభయభక్తుండై. 10

వ. ఇవ్విధంబునం జితేంద్రియామిత్రుండగు విశ్వామిత్రుం దోడితెచ్చి సుఖాసనంబున
నాసీనుం జేసి. 11

క. మునికౌశికుఁ డగుకౌశిక, మునికర్ఘ్యముఁ బాద్యమొసఁగి ముదమున రవిధా
ముని పాదశౌచవరజల, మునిజశిరంబున వహించి బుధులు నుతింపన్. 12

గీ. కాయము పవిత్రమయ్యెఁ ద్వదీయపూజ, నమున యుష్మత్పదాబ్జరజమున గృహము
నమితశోభనములకిర వయ్యె శిష్య, కోటికిని మీకుఁ గుశలమే కుశికవంశ. 13

క. ప్రాణతనుత్రాణధను, ర్బాణకృపాణంబులును గృపాపర యుష్మ
త్త్రాణపదస్త్రీణపదా, క్షీణతలును నీయవియ కుశికవంశమణీ. 14

క. పొచ్చెంబుగ నాడుట గా, దచ్చెరువుగ నిపుడ మీర లందఱుఁ జూడం
జిచ్చుఁ జొరుమన్నఁ జొచ్చెద, వచ్చిన పని యానతీయవయ్య మహాత్మా. 15

వ. అని యిట్లు మస్తకన్యస్తహస్తుండై యున్న దశరథునకు విశ్వామిత్రుం డిట్లనియె.

క. సత్యాధారకులోత్తమ, సత్యసమాధారరాజసత్తమభాషా
సత్యాశ్రయచిత్తమహా, సత్యాంచిత రూపవిను దశరథనృసింహా. 17

చ. కుశలమతి న్వసుంధర రఘుక్షితిపాలుని యట్టులన్నిరం
కుశగతి రత్నసల్ప దనఘుండవు ధర్మమతిం ద్విషద్గజాం
కుశ యరుణాంశువంశనృపకుంజర కావున మాకు సర్వముం
గుశలము ఱుంచు సాధుసుముఖుండు తపోమహితుండు వెండియున్. 18

క. ద్రోహులు గాధాన్వయన, స్నేహులు సందేహులతి నిషిద్ధాశ్రమిశ
ద్దేహులు ఖలమారీచసు, బాహులు చండతరదీర్ఘబాహులు వెలుచన్. 19

చ. తివిరియఖంబు సేయుటకు దీక్షవహించితి నేని వారు నీ
తివిడిచి యజ్ఞవస్తుతతిం బలుమాఱును రక్తవర్షము
ల్దివిని వసించి మించి పటుతీవ్రగతిం గురియించుచుండు ర
ద్దివిజవిరోధు లధ్వర ముదీర్ణతఁ బూర్ణము గాకయుండఁగన్. 20

ఉ. వారియహస్తవంశజనవల్లభ వారిటు లెన్నిచేసిన
న్వారి శపించుటం దప మవశ్యము లోపము నొందుఁ గాన దే

వారివిభేదనక్రమము నాత్మఁ గడుందలపోసి సత్కృపా
వారిధి వైన నీకడకు వచ్చితి మెచ్చితి నీదుభక్తికిన్. 21

శా. ఆపాపాత్ముల సంహరింపఁగ మదీయం బైనజన్మంబు సెం
తేపూర్ణంబుగ నిర్వహించి విలసత్కీర్తిం బ్రతిష్ఠింపఁగా
నీపుత్త్రు రఘురాముఁ బంపు మితఁ డానీరేజపత్త్రేక్షణుం
డీపృథ్వి న్నరుఁడై జనించె ఖలశిక్షేచ్ఛన్ ధరిత్రీశ్వరా. 22

ఉ. ఈతఁడు సర్వలోకగురుఁ డీతఁడు దానవలోకభీకరుం
డీతఁడు మాధవుండు మఱి యీతఁడు మాధవభావభావితుం
డీతఁడు సర్వభూతహితుఁ డీతఁడు భూతలధారి గావునం
భీతి యొకింతయేని మహిభృద్వర పొందకు పంపు మింపునన్. 23

వ. అని పల్కి శ్రీరాము నుద్దేశించి. 24

గీ. తానవారితలీల నిద్రానవారి, దానవారిఁ జంబుచం దాన వారి
ముఖకమలములు నిజశిలీముఖకరహతి, బ్రచ్చఁ గళ్యాణయుక్తుఁడై వచ్చు మఱల.

గీ. అనుచు నవ్వాక్యములు వినుచుగు ముఁ గర్ణ,రంధ్రములఁ బడి హృదయాంతరంబునిండఁ
బ్రజ్ఞ చెడి నవలగ్నంబు భగ్నమయ్యె, మేను బ్రూనయ్యెఁ బ్రాణం బురిణమయ్యె.

క. ఉల్లము జల్లుమనఁగ మో, మెల్లను వెల్లఁదన మూన నింద్రసఖుఁడు భూ
వల్లభుఁ డల్లన నమ్మని, తల్లజుఁ బలుకు న్మనంబు దల్లడ పడఁగన్. 27

క. తండ్రి విను రాముఁ డెక్కడ, క్రూరులు రాక్షసులు వారిఁ గైకొనక కడుం
దీండ్రించి నిలుచు టెక్కడ, వేంద్రము లీమాట లుడిగి విను నాపలుకుల్. 28

సీ. ముఖపద్మసౌరభోన్ముఖముఖరిశశిలీ,ముఖవిముఖుండు రాముండు గలహ
ముఖమునఁ బూర్వాగ్నిముఖశిలీముఖపరాఙ్ముఖుఁ డగు హరిదేవముఖసురప్ర
ముఖులు షణ్ముఖు గూడి మొగములేరానున్ముఖుల గాము దెస సుముఖుఁడవు గమ్ము
ముఖవిలోచనచతుర్ముఖపతిపాదాబ్జ, ముఖమునోస్థగిత దిఙ్ముఖ మునీంద్ర

గీ. ముఖ్యదండద్రుమసిద్ధ్యోముఖ మిటంచు, గరము ఖగకరవంశశేఖరుఁడు ధైర్య
ధనము ఖండితమగుడుఁ జిత్తము గలంగ, ముఖము దిగవైచె మానిసమ్ముఖమునందు.

చ. ఇటులు నధోముఖుం డయి దశేంద్రియవృత్తులు మాని మౌని రై
కిటుకిటులాడి కొంతవడికి న్మొగమెత్తి నరేంద్రచంద్రుఁ డ
జ్జటిలునితోడ నిట్లనియె జానుగ నే నట కేగుదెంచి ది
క్కటుసురకీర్తి నై మఖముఁ గాచెద నేఁ జెద దైత్యవర్గమున్. 30

క. పేర్చిబలంబుల వేసము, దూర్చికొని మహాత్మ మిమ్ముఁ గూర్చి ఖలవనిం
గార్చిచ్చేర్చుపగిదిఁ బో, కార్చి సవనము నెఱవేర్చి యరుదెంతు ననఘా. 31

క. మునిసింహుఁడు నృపకుంజరుఁ, గనుఁగొని నటులునిగుడంగఁ గనలుగదుర ది
గ్గన గద్దియడిగ్గి మఱికి, చనుదోయ్యగించి యద్దశరథునితోడనఘా. 32

మ. వినవర్హాంబులుగానివాక్యముల నీవేళం బ్రశంసించి నా
వినవంశంబునఁ బుట్టి సూనృతవచోహీనాంతరంగుండ వై
వినయంబు న్నయమున్ భయం బనయము న్విధ్వస్తముం జేసి తీ
వినవర్త్యు ల్నినుబోలె బొంకఁగల వారే పాతకాభీతులై. 33

క. జ్ఞానంబు విడిచి సూనృత, హీనమ్మున శోర్చినాఁడ వింతియచాలుం
గానిమ్ము పోయివచ్చెదఁ, బోని మ్మనునంతలోన భూపతితోడన్. 34

చ. కడఁగి వసిష్ఠుఁ డిట్లనియెఁ గంజహితాన్వయ వారిపాదముల్
గడిగి విశేషభక్తి నొకగద్దియనుంచి మునీంద్రచంద్ర నీ
కడిగిన వెల్లనిత్తు నని యాయనఁ బల్కి కుమారుఁ గోరనీ
కడఁగి నిజంబుఁ దప్పుట మహత్త్వమె మెత్తురె దీనిను త్తముల్. 35

ఉ. దాఁప సమస్తవస్తువు లుదాత్తత నిచ్చెద నంచుఁ బల్కియుం
దాపసనాథవృత్తి యుచితంబె కుమారుఁ గుమారధీయుతిం
దాపసనాథువెంట ను చితస్థితిఁ బంపు మితండు ధాత్రిలోఁ
దాపసమాన్యుఁ డీతనివిధం బెఱుఁగంగ నశక్య మేరికిన్. 36

క. ఈమునితజ్జ్ఞానికి సుతు, నీ మని మనమంత్రి మేని యితఁ డల్గినచో
నీమనికిఁ జెల్లనిచ్చునె, యీమునికిం జోడు గలరె పృథ్వీనాథా. 37

వ. అని చెప్పిన విని. 38

క. గురునిభుఁ డగుగురునాజ్ఞన్, గురుతర మని తల ధరించి గురునాజ్ఞమునన్
గురుఁ డాడుచున్న తన నలు, గురుపుత్త్రులఁ గాంచి కృపయిగురువెట్టంగన్.

క. బాలకుల నహితగజదం, బాలకుల వినీలనీలపరివాతరోలం
బాలకులను గైసేయఁగ, బాలకమలముఖుల నపుడు బనుచుట కూఁ దగన్. 40

ఉ. తజ్జగదీశునాజ్ఞ ముదితో ల్మదితాత్మకలై రయంబునం
గొజ్జఁగతేటనీట నృపకుంజరపుత్త్రులకుం గ్రమంబున
న్మజ్జనమాచరించి వదనంబులఁ గస్తురిరేఖ లుంచుచుం
గజ్జలముంచి రాట్పుతుల కన్నులఁ గన్నులపండువై చనన్. 41

సీ. అబ్జాస్యయొకతె శుభ్రాంశుకంబు లొసంగఁ, బుష్పంబు లొకతీవఁబోణి యొసఁగ
నొకశైలకుచ బంగరుకటుకంబు లొసంగ, గంధం బొకస్మరాశుగనిభ యొసఁగ
ఘనవేణియొకతె ముక్తావళు లొసఁగ భ్రూకటి యొకర్తు రత్నకంకణము లొసఁగ
నొకఘనరసవతి యూర్మిక లొసఁగ రంభోరువొకతె చంద్రహారముల నొ
గీ. సంగ నభ్యాలంకరణ సొంపెసంగుచుండ, నిట్లు గైసేసుఁ దల్లుల కెలమి మ్రొక్కి
రాజహంసల గతులనా రాజసుతులు, రాజహంసల గతుల విరాజులగుచు. 42

సీ. తమమందహాసజ్యోత్స్నపూర మచటిచంద్రోపలంబుల నీర మారఁజేయఁ
దమకచమేచకతమము భిత్తికలయం, దమహీరములను నీలములఁ జేయఁ
దమపదపల్లవోద్గమశోణ మచటఁగూర్చిన కెంపులజిగితోఁ జెలిమి సేయఁ
దమవిలోకనసుధాధావళ్య మచటి గృహములకుఁ దగువితానములఁ జేయఁ
గీ. దమతనూస్వర్ణరుచులవిస్తార మచటి, సకలజనులకుఁ బరమహర్షంబు సేయ
వచ్చి మ్రొక్కిరి మృదుతనూవల్లులకును, దల్లులకు సద్గుణవతీమతల్లులకును. 43

క. మ్రొక్కిన దీవన లెసఁగఁగ, నక్కొడుకుల నెత్తి ముద్దులాడుచు నెంతే
మక్కువఁ జుబుకము లంటుచు, గ్రక్కున నారాజవర్యు కడ కనుచుటయున్.

చ. నలువగురీతి వచ్చి మునినాథులకు న్నరలోకభర్తకు
న్నలువురు మ్రొక్కి నిల్చిన ఘనంబుగ దీవన లిచ్చి రంతన
న్నలువురిలోన నగ్రజు ఘనాఘనరాముని రాముఁ గాంచి య
న్నలువకుఁ దుల్యుఁడు న్నియమినాథుఁడు నైనవసిష్ఠుఁ డిట్లనున్. 45

చ. రవినిభ బాలమేల మన రాముసలక్ష్మణుఁ జేసి తాపస
ప్రవరుని వెంటఁ బంపుము శుభంబగు నీకును నీదు సాత్మసం
భవులకు నందుఁ బల్కుటయుఁ బార్థివుఁడు న్ముదముంది బాణతూ
ణవిహితపాణిహంసుల నొనర్చి తనర్చిన పుత్రమోహమున్. 46

క. ఒక్కింత సేపునకు దిగఁ, ద్రొక్కి యతీశ్వరునిఁ గాంచి తోడ్కొని చనుమీ
చక్కనిబాలుర నని ధృతి, నెక్కొనఁ గా మతివరు నమ్మునీశ్వరు తోడన్. 47

క. కంటి బహుకాలమున కీఁగంటి న్నిముకంటి వారికార్యార్థము మీ
కంటెఁ గృపాపరు లెవ్వరు, కంటికి ఱెప్పవలె నుతులఁ గాపాడవలెన్. 48

వ. అని చెప్పి యాక్షణంబున నాక్షోణీపతి యక్షీణక్షణంబునఁ గృతలక్షణులును, సకల
కళావిచక్షణులును, గిల్బిషారణ్యాశుశుక్షణులును, శిష్టసంరక్షణులును, దుష్టజన
శిక్షణులును, ధర్మాన్వీక్షణులును, వినుతలాంఛేక్షణులును, బద్మపత్త్రేక్షణులును,

సమాచరితగురుప్రదక్షిణులును, లక్ష్మణులునగు రామలక్ష్మణుల సమర్పించుటయు
నవ్విశ్వామిత్రుండు. 49

ఉ. ఆడెడు రామలక్ష్మణుల నాదరపూర్వము గాఁగఁ జూచి కొం
డాడెడు రాజుఁ జూచి యిటులాడకు భీతిని నేను వీరిఁ గా
పాడెడువాఁడ నే ధరణివంతయు దుర్జనులొందకుండఁ గా
పాడెడువారు వీరు దునుమాడరె దుష్టుల నన్నికృష్టులన్. 50

వ. అని యూఱడిల్లం బలికి. 51

మ. వెనకయ్యన్నరజన్ముఁ గూడి మహిమ న్వేంచేయు శంభున్వలె
న్వెనుకయ్యన్నయుఁ దమ్ముఁడుం గొలువఁగా వేంచేసె నమ్మౌని పా
వనభూతిర్లలితాంగముం ఘనజటాబంధం బుర న్నాకభూ
వనభూజాతసుమంబులోలిఁ గురియన్ భావంబునం బొంగుచున్. 52

క. కామక్రోధరహితు లరి, భీములు ధర్మావనులుఁ గృపీటుజనేత్రు
లున్నమునిఁ గొలుముఖంబుల,తో మునిపతి వెంట దశరథునిసుతు లరుగన్. 53

క. చల్లనిగాడుపు గడు వెద,చల్ల నికటభూరుహముల సత్సూనంబు
ల్లల్లని సేసలగుచుఁ బై, జల్లని రాలంగ సంతసమునఁ బొదలుచున్. 54

మ. గణజాతీతలసద్గుణాగ్రణులు రంగత్కాంచికాకింకిణీ
క్వణనాసేచనశోరువిగ్రహులు లోకాలోకధైర్యుల్సుధీ
జనదూరాయలు రామలక్ష్మణులు భాస్వద్వీక్షణు ల్స్వార్థయో
జనదూరంబు పయోజబాంధవునియోజ న్మించునమ్మౌనితోన్. 55

క. మది నానందించుచు నె,మ్మది నీగతి నేగి ఫేనమహిమ న్నగుచు
న్నదివోలెఁ బొలుచు సరయూ,నది గాంచిరి రామలక్ష్మణకుమారు లటన్. 56

సీ. పిఱుఁదులకెనయగు పృథుపులినంబులు, వాలసామ్యమగు శైవాలములును
స్తనసదృశంబులౌ చక్రవాకములు నే, త్రములకీడగు శఫులములగములు
బాహులవంటి శోభనబిసంబులు భ్రమ,రకసదృక్షములైన భ్రమరకములు
నాననశోభాసమానాంబుజంబులు, చెక్కులరీతి భాసిల్లుకస్తు

గీ. లమరుపాక్కిళ్ళఁ బోలిన యట్టిసుళ్ళు, వళులకెనయగు వీచికావళులు గలిగి
వారిలీలాసమాసక్తవారిజాన, నారుచిరవోలె మిగులఁ దనర్చు దాని. 57

మ. సరయూశైవలినీలలామఁ గని విశ్వామిత్రుఁ డా రాముతో
దరహిం బల్కుఁ గుమార యిత్తటినిఁ జూడం బంకజామోదయై

వరమహాకంకణహంసకోర్మికనుశోభాయుక్తయై కామినీ
స్ఫురణం బెసఁగ వహించెఁ జూచితివె యంచుం దత్సమీపంబునన్. 58

క. వనజాతతటమనోహర, వనజాత సుమప్రభూతవరగంధము లోఁ
గొని శీతవాతపోతముఁ, గొనియాడఁగ నిట్టు లలమికొనిన నలరుచున్. 59

ఆ. విశ్రమించి రామవిభు రామవిభుఁ గాంచి, వత్స యీజలముల వార్చి రమ్ము
సకలభయనివారణకర మహావిద్యోపదేశ మొసఁగువాఁడఁ దెలియ ననిన. 60

మ. తనపాదోద్భవ మైనగంగమహిమం బైత్రిలోక్యలోకాళిఁ బా
వనముం జేయుచు నుండఁ దాను సరయూవాఃపూరపూతాత్ముఁ డై
మునిసంఘంబులు దన్ను వార్చి ఘను లై మోదించుచుండంగ న
మ్మునియాజ్ఞ న్వెస వార్చి రాముఁ డనుజన్మంగూడి భక్తిన్నతిన్. 61

క. కరములు జోడించి జగద్గురుఁడుఁ గళాయుతుఁడుఁ గౌశికుని గురుఁ డనుడుం
గరము వినుతించె విద్యాపరిగ్రహముఁ గోరి నియమిభాగ్యం బసదే. 62

క. ఈపగిది నిభృతుఁ డైనమహీపకుమారకుని సంయమీశ్వరుఁ డభయ
ప్రాపకబలాతిబలవిద్యాపరిణతుఁ జేసి మఱియు నమ్ముని పలుకున్. 63

చ. సనకసనందనప్రముఖసన్మునిలీలమహనీయవిద్యలం
దనర బఠింతు రధ్వములఁ దానవబాధలు మానసీవ్యథ
లడఁకవు క్షుత్పిపాసలును దార్కొన వెంతయు సంతసం బగు
న్వినుము నృప యీవువిద్యలను వేడ్కఁ భజించిన యంతలోసనన్. 64

క. కొనియాడుచు విద్యలు చేకొనియాడుచు ననుజుఁ గూడికొని హర్షించెం
దిననాథుఁ డస్తగిరి వొందిన నాధరణీశసుతులు దృణతల్పములన్. 65

క. ఆరాత్రి నిద్రఁ జెందిరి, యారాత్సరయూతరంగజానిలములను
న్వారిరుహాయతనేత్రులు, వారిరువురు వేడ్క మౌనివర్యసహితు లై. 66

వ. ఇట్లు నిద్రించి విశ్వామిత్రప్రబోధితు లై కాలోచితకృత్యంబులు నిర్వర్తించి. 67

క. వేగంగ మనోముదమున, వేగంగ మనోన్ముఖులయి విద్విషుల మది
న్వేఁగంగ మానియుతు లై, రేఁగంగ బవిత్ర యగుచు నేగంగఁ దగున్. 68

గీ. అట్టిజాహ్నవిఁ గని ద్యుమణ్యన్వవాయమణులు రమణీరమణులు లక్ష్మణులు రామ
లక్ష్మణులు సంతసమున నేలాలతానుకూలకూలంబు నంత ద్రొక్కుచును జేరి. 69

చ. లలితతరంగరంగమునలాస్యము సల్పుచు నున్న రాజహం
సలు జలపానలోలుపలసద్విపయూథపపఙ్క్తి మేఘమం

జలము లటంచు భీతి గగనంబునకు న్వెసఁ బాఱి పాఱులై
యలరెను శారదాభ్రములయట్టులు చాతకభీతిఁ జేయుచున్. 70

చ. కమలవనీవిహారమునఁ గాముని రేణుసమావరుద్ధమై
యమరెఁ గనుంగొనంగ మధుపాళి సువర్ణత గాంచియుంకనె
ట్టిమలినులైనఁ జేరిన ఘటింపదె యోగ్యత యందుఁ గౌశికుం
డు మతి నియ్య వన్నెవినయమనోజ్ఞమహాత్మ్యముఁ దెల్పుచుండఁగన్. 71

క. అంగములు వొంగ రంగ,ద్భంగము మజ్జజ్జలాఘభంగము జలమా
తంగరథాంగము సరయూ,సంగముఁ దటకాననప్రసంగము సెనఁగన్. 72

వ. కనుంగొని రంతం దత్సమీపప్రదేశంబున. 73

సీ. తాలహింతాలరసాలసాలతమాల,కృతమాలసృనుసాలవితతిఘనము
మృదుకంఠనీలకంఠోత్కంఠకలకంఠ,కలకంఠనుతమనోజ్ఞప్రదంబు
సావిసావిస్తారసారసనార,సాధారకాసారకాన్వితంబు
రంగత్తరంగాభిమంగభృంగాంగనా,భంగసంగీతశోభాయుతంబు
గీ. గండభేరుండసమదవేదండకాండ,గండశోద్దండపుండరీకప్రచండ
జీవజాలావనము మునిజీవనంబుఁ, బావనం బగు నొక్కతపోవనంబు. 74

క. కని రాముఁ డెవరి యాశ్రమ, మని మునిపతి నడుగ నాతఁ డావరమున ని
ట్లనియె ఘనాఘనగర్జా,ధ్వని దశదిక్ప్రశవదశనధవళిమ మెఱయన్. 75

క. విను కామాశ్రమ మిది రా,మ నృపాలక తొల్లి మూర్తిమంతుండై పా
వననిష్ఠాం గందర్పుఁడు, ఘనతప మొనరించె నిందు గరళగళుండున్, 76

చ. పరమతపం బొనర్పఁ గని భర్గున కయ్యుమతోడి పొత్తుఁ గూ
ర్తు రహినటంచు దేవవితతుల్వినుతు ల్ఘటియింప నేగి చె
చ్చెర నాతని చిత్తముం గలఁగఁ జేసిన నాతఁ డెఱింగి మూఁడు భీ
కరనయనాగ్ని దగ్ధముఁ గా నొనరించె నిమేషమాత్రలోన్. 77

ఉ. కాముఁ డెఱుంగునే యుచితకాలగతు ల్గనుటిట్లు భీముఁడై
భీముఁడు చూడ దగ్ధుఁ డయి పృథ్విఁ జలింపఁగ వ్రాలె వ్రాలిన
ట్ఠాము తదంగసంగమున రాజిలు నివ్విషయంబునంగసం
జ్ఞానమహిమంబు వొందె నని గాధిసుతుం డెఱింగించి వెండియున్. 78

క. వినుమిది నృపాల యుభయసు,రిన్మధ్యము ఘనకలుషహరిత్రయ మిచ్చో
టు న్మన మీరిన శేషం,బు న్మఱి రేయి యిచటఁ గడపి ప్రొద్దు వొడిచినన్. 79

క. పూర్వాహ్ణమునందె తను: పొంత సమిద్ధించి కడచి పొల్పుగ మాగం
గాఁ తొలుచు వనము న్నను, చేతోముద మొదవ న్నృపతిసుతుల తోడన్. 80

చ. అనువుగ గౌశికాగమన మచ్చటి మౌనివరేణ్యు లాలకిం
చి నిభృతి నేఁగుదెంచి మునిసింహు నతిన్నుతు లాచరించి మిం
చినతఱి నర్ఘ్యపాద్యములచే వలరించి నుతించి యంతటన్
ఘను లగు రామలక్ష్మణులఁ గాంచి ముదంబున గారవించినన్. 81

వ. తదనంతరంబునఁ బరమతపఃపాథేయుండు గాధేయుండును వినయాధేయు లై
శిష్యులొసంగు వాత్సల్యమునకు శ్రీరాముండు నై శ్రావణుండు నై ఫలాహారా
ధారహిత మృగయూథసనాథంబును హోమధూమశ్యామలకోమలశ్యామలతావ
నోభిరామంబును మనోమానసమేదురవేదనాదభరితంబును నిరస్తసమస్తసముచితంబును
సుమనోమహితాలతావితానితనికేతనాటీకవల్లీముసికవాదానుకారిమ్లానముసికనావని
స్ఫురితంబును నవరసఫలభరితశాఖావిస్తృతశాఖి శిఖాముఖశుకపికముఖ
ఖగముఖనిర్గళితఫలాంతర్గత రసాహార సంభూతాల్పపరివృత్తిక శావ్యప్రవేశవిహార
మాణవాణమాణవకచంక్రమణచకితమృగపద్ధావన్యమృగాదృతచిత్తమునకాలోలల
తాలతాంతడోలికాసంస్థిత మిళిందబృందసముద్గీత ఝంకారసంగీతకేళిసమానందిత
ఫణిఫణామణిఘృణుల్యుత్కరశంకాభయకంపితాచ్ఛభల్లావనదేవీనవకృత్రిమై నవకో
కనదసరోవర విరాజితంబును, కాకలీకోకిలకూజితంబును, చమరీవాలవాలవీజితంబును,
విశాలపర్ణశాలాజాలానుకూలంబును, దుష్టనికృష్టనిశాచరప్రతికూలంబును, కుసుమిత
నీపంబును, పరయూథంగాసమీపంబును, నిరంతరశీతలచ్ఛాయాక్షీణీకృత పథికజనతా
శ్రమం బగునమ్మునులయాశ్రమంబుఁ బ్రవేశించి యగణ్యపుణ్యకథావినోదంబులం
బ్రొద్దుపుచ్చి రాత్రియగుటయుం గృతకాల్యకరణీయు లై యుండునంత విశ్వామిత్రు
ననుమతంబున రాముండు. 82

క. తను మౌనులు గొనియాడఁగ, నతనుచేతో మోదభరితతనుసాహుకుఁడై
తనువారినీలలసద్ద్యుతి, తృణతల్పము నావరింప ధృతి శయనించెన్. 83

ఉ. తమ్ముఁడుఁ దాను నిట్టు లుచితమ్మగు వర్తనలం బ్రసన్నచి
త్తమ్ముల నెంతయు న్సుచితమ్మగుచోఁ శయనించి వేఁ బ్రభా
తమ్మున హృష్టచిత్తుఁ డయి తమ్ముని మునీంద్రుఁడు మేలుకొల్ప భూ
తమ్ముల నేత్రపర్వముగఁ దమ్ములవిం దుదయాద్రిమీఁదికిన్. 84

క. చేరకమును మేల్కాని మం,జీరకటకకింకిణీనినాదము లమరన్
మారకమనీయతను లరి,మారకు లిరుకెలఁకుల రామమూర్తులు లంతన్. 85

క. సంధ్యాకాలికవిధు లన,సంధ్యగతిం దీర్చి జ్ఞానవారితనిజచి
త్తాంధ్యు లగువారు కౌశిక, వింధ్యాచలధైర్యుఁ గాంచి వినమితు లగుదుర్. 86

ఉత్సాహ. వారి నాదరించి మౌనివల్లభుండు జాహ్నవీ
వారి వేతరించి పోవ వాంఛచేసి పూజ ల
వ్వారిగాఘటించి మ్రొక్కి వచ్చుమౌనివర్యుల
న్వారియాశ్రమముల నుంచి భావ మంచితంబుగన్. 87

క. తరణి యుదయించుచుండఁగఁ, దరణికులాభరణు లన్నదమ్ములు గొలువం
దరణిన్ భవభయసాగర,తరణిన్ జాహ్నవిఁ దరింపఁ దా నుద్యతుఁడై. 88

గీ. యానపాత్రమహామనుధ్యాని మౌని, యానపాత్ర మధిష్ఠించి యరుగుచుండ
నతి గరము వొంగి హరిజగన్నాథుఁ దాల్చు,కతన భువనప్రసిద్ధి గాంచితి ననుచు.

గీ. పావనావనుధేశనందనులు రామ,లక్ష్మణులు లక్ష్మణలు పుణ్యలహరిఁ గడచు
నెడల నెడలనిరవముల నెలమినాల,కించి కించిజ్జదూరు నక్షీణపుణ్య. 90

ఉ. కౌశికుఁ జూచి మౌనిజనకౌశిక యిమ్మధురారవంబు లి
ట్లాకు గతిన్విమంబడియె నాకుగవృత్తి వశంబువంద యా
వేశత చిత్తవృత్తి వతివేడ్క నదభ్రమహాభ్రఘోషనీ
కాశఘనోత్కలం దెలియఁగా నెలవి మ్మని యంతఁ బుట్టెనో. 91

వ. అనుటయు. 92

క. సరయూగంగాసంగమ,తరంగసంఘుష్ట నాద్భుతప్రభవమహో
త్తరనినదము లివి మ్రొక్కుఁడు,కరము వినీతు లయి ఫాలఘటితాంజలులై. 93

వ. అని యానతిచ్చుటయు. 94

క. జలరాజుసోయగముఁ గ,ల్వలసేల్గన్నులును గలకవలవాంపుడ
వ్వలను గనుంగొని మ్రొక్కుచు, వలసినయవి యెల్ల మౌనివలనఁ దెలియుచున్.

క. కలమాదిసస్యములు విచి,కలమాలూరాదిలతలు క్ష్మాజాతంబు
ల్గలమానితతీరంబునఁ, గలమారాకుతులు డిగిరి కౌశికయుతులై. 96

క. వలిగాడు పెదిరికొన న,వ్వలియొడ్డున నిల్లునాక వదలి యరుగుచు
వ్వలిముఖులులాయశరభా,వలిఘేగవఘోరతరరవలి గలదానిన్. 97

గీ. భీకరం బగు దాని కమీకతింత్రి,ణీకకమ్యాకపటుతిక్తకాకకాక
పీలుకాశోకవితతశేఫాలికామ,ధూకబంధూకవటముఖానోకహములు 98

క. కలిగితమోదూషితమై, ఖలుంది త్తముపోలె దురవగాహంబై కా
కులపెనుమూఁకలచే సం,కుల మగు దాని నొకపెద్దకోనం గనిరొగిన్. 99

చ. కనుఁగొని యియ్యగమ్య మగుకానన మెవ్వరిదో మునీంద్రచం
ద్ర నుడువు మంచు వేఁడిన నతండు మహాదరణంబుమీఱ రా
మ నగవిభేది వృత్రుఁ బరిమార్చిన బ్రాహ్మణహత్య చుట్టుము
ట్టినఁ దగఁ దద్విశాళికు ఘటింపఁ దలంపమునీంద్రబృందముల్. 100

ఉ. మానులఁ గూడి పావనకమండలశీతలవారిసేచనా
నూనవిధానము ల్సలుప నుత్కటమౌ మలదుష్కరూశము
ల్మానవనాథపుత్త్రి విను మానగభేదితనుచ్యుతంబు లై
మానుగ నిర్మ్యోదం బడె నమర్త్యులు మానులు సంతసింపఁగన్. 101

క. ఇద్ధరణిపయింబడిన, న్వృద్ధశ్రవుఁ డంతటం బ్రహృష్టాత్ముం డై
శుద్ధతనుఁ డయ్యెఁ బిదపఁ బ్ర,సిద్ధముగా మలకరూశచిహ్నిత మగుటన్. 102

క. మలదకరూశము లనుచువి,మలదయ నామములు వెట్టె మానితదేశం
బులు ధనధాన్యసమృద్ధం,బులు రెం డొనరించె సురలు మునులుం బొగడన్. 103

ఉ. ఇందునిభాస్య రామ విను మీగతి సొం పెసలారుచున్న సం
క్రందననిర్మితంబులు పురంబులు చేరి దయావిహీన యై
సుందునిభార్య క్రౌర్యమునిశోషిణి తాటక చాలనార్తు లై
యుందలిమానవు ల్పొగడ నందఱ మ్రింగఁ గ్రమక్రమంబునన్. 104

క. మందుని సిరివలె మనుజుల, మందునకు న్లేకయుండ మదగునఁ దినె నే
మందు నరేశ్వర వరలే,ఖం దునుమాడంగ బలసమగ్రుఁడు లేమిన్. 105

క. తనకంటెన్ దలి తనయుఁడు, తనతనయుఁడు క్రూరుఁ డగుచుఁ దత్పౌరుల మ్రిం
గ నలరి యమ్మారీచుని, జననియు నధ్వసులఁ జంపు జనని యుతములన్. 106

క. అప్పటి నుండియు రాఘవ, యప్పట్టణయుగము శూన్య మయియుండుటఁ జే
నిప్పగిది మార్గములు కడు, నొప్పక దుర్గమము లగుచు నుండు నవయమున్. 107

మ. ఇటు తాటక యర్ధయోజనమున న్స్వేచ్ఛావిహారంబునం
దిటమొప్ప న్నివసించు దాని కెదు రై దేవేశుఁడుం బోవలేఁ
డటుగావ న్వెసదానిఁ జంపి యశ మత్యంతంబుఁ జేకొంటు క
చ్చొటకుం బోవఁగ నీకుఁ దక్కవశమే క్షోణీశ రొమ్వారికిన్. 108

వ. అని మఱియుం దజ్జన్మబలపరాక్రమప్రకారంబు లుపన్యసించుచుండం బాటితసవన
వాటిక యగుతాటక యున్నవనంబున కభిముఖు లై చనిచని 109

చ. మునివరు నాజ్ఞ దుష్టమృగము ల్బెగడొందఁగ సన్మునీశ్వరు
ల్వొని ముదమొంద రాముఁ డరవిందదళాక్షుఁడు దక్షుఁడై కరం

బున విలు ఖండరం బెసఁగఁ బూని భుజాబలసూచకంబుగా
నినకులసార్వభౌముఁడు మొరయించె దిగంతర దంతురంబుగన్. 110

గీ. అమ్మహాధ్వని నిజహృదయమ్ము గలఁపఁ, బోతరమున సుకేతునికూఁతు రంత
నఖిలజనములు బెగడంగ నార్చికొనుచుఁ, బండ్లు గొఱుకుచుఁ ద్రుళ్ళి పైఁ బాఱుదేర.

క. కని రతివిశాలకుక్షి, న్మనుజామిషభక్షిణిని సమగ్ర్యవిపక్షిన్
ఘనపవనకరేణుని బ్రహ్మణగుణహార్యక్షి లోహితాక్షిన్ యక్షిన్. 112

వ. కనుంగొని యాసమయంబునం బవిత్రచరిత్రుం డగువిశ్వామిత్రుండు దశరథాగ్రపుత్త్రున
కిట్లనియె. 113

క. మానిని యను ననుమానము, మాని నియమిహాఁత్రి దీని మడియింపుము రా
మా నిను యశంబు వొందెదు, మానియమితవృత్తి నీకు మానితము గదా. 114

సీ. అనుచు మహాప్రేమ నారామునకు మౌని, యానతి యిచ్చుచో నన్నిశాటి
కఠురజఃకలితన స్ఫురణినమ్ముర్వర, మించి రజోవృష్టి ముంచి ముంచి
దూషితం బగుతమోరూషిత వనితెల్పు,మాడ్కిని మాయాతమంబు నన్ని
హెమ్మసత్వము పొట్టవచ్చిన లేదు క,నుంగొనుఁ డనుభంగి నోరు తెఱచి.

గీ. చిత్తము శిలాయయం బని చెప్పునట్లు, పరుషపాషాణవిసరము ల్వాఱిపి పఱపి
వారిజాప్తేద్ధతేజుల వారి ద్రిమ్మఁగఁ, డాయఁ జనుదెంచెఁ గాలఁబు డాయుకతన.

వ. వెండియు నన్నక్తంచరి. 116

ఉ. మానక పైపయి న్వివిధమాయలు నన్నుచు దుష్టచేష్ట న
మ్మానవనాథనందనుల మానవమాత్రులఁగాఁ దలంచి దు
ర్మానమదాతిరేకమున మానసమంతయునంత కుబ్బ న
మ్మానవమాంసభోజి యనుమానము మాని పరాక్రమించినన్. 117

క. కని రాముఁడు తన్మాయా,వినివరితశరము వఱపి వితతకృపం దీ
నిని జంపుట యెట్టులు మా,నినిజంపుట దోష మండ్రు నిగమశ్చారుల్. 118

వ. అని దయాస్వరూపిగావునం బాపి నక్కామరూపిణి విరూపిణిం జేయనిరూపించు
సమయంబున సమీపించి విశ్వామిత్రుండు. 119

ఉత్సాహ. రామ సద్గుణాభిరామ రామ యంచుఁ గ్రవ్యభు
గ్రామ నిష్ఠ చంపకుండరాదు విన్ము తొల్లి ను
గ్రామవందితుండు చక్రధరుఁడు భృగునిభామ ను
ద్దామ దుష్టకామఁ జంపి దాన దోష మొందడే. 120

వ. కావున. 121

సీ. తాటకను వధించి తపసుల మెప్పించి, గహన మివ్వనము నిష్కంటకంబు
గావించి పుణ్యంబు గట్టికొ మ్మదియునుఁ, గాక మదాజ్ఞ నిక్కముగ రాశి
జంపిన నీకుఁ దోషం బగుఁ గాని దోషంబు గా దిదె ప్రమోదంబు దాయుఁ
జనుదెంచె నేని రజనిచరులకు బలఁ, బధికంబు గావునఁ బధిసు లలర
గీ. వృషభధ్వజాదులు మాదితేయు లెల్ల, వినుతి సేయంగ రక్కసు ల్వేగ నొంద
దీనిఁ జోనీకు మనుడు నమ్మౌని యాజ్ఞ, నంబుజాక్షుండు సంశయంబు మాని.
ఉ. పైపయిఁ బ్రస్తరంబులును బావకము ల్నిగుడించి మించి యే
పై పువఁ దాన యొకడలఁ బ్రజ్వరిగ నార్చుచు యుక్తి కుక్షి నా
క్షిపితపక్షిరాజ మనఁ జెన్నగుచున్న నృపత్కమేయుచున్
నైపక తత్సహస్రగజసత్త్వము వమ్మయి తూలి సోలుచున్. 123
క. ఆరాము యురంబున ని, ట్లా రామశరంబు పటుతరాగ్నిభ్రాంతిఁ దాఁకెన్
ఘోరం బగు తద్రూపము, నీరం బై తోరఁగాఁ దపసినికరం బలరన్. 124
క హాటకవర్ణుఁడు రిపుకర, హాటకకలహంసధైర్యహాటకగిరిని
ష్ఫాటకుఁ డనుజుఁడు మే లనఁ, దాటక మునియాజ్ఞ నసువు దాఁటుక కూల్చెన్.
క. మునిపతి కౌతూహలమున, మునిఁగి భుజాభ్రమణవిత్తముని సద్గుణధా
ముని రాముని నాతనిత, మ్మౌని శాస్త్రవజ్రైకక్రముని నగ్గించెన్. 126
వ తత్సమయంబున. 127
శా. రాముం బుణ్యగుణాభిరాము భువనత్రాణైకకాము న్మహో
ద్దాము న్విగ్రహకాముఁ జూమటుకు సుత్రాముండు బృందారక
స్తోమంబు ల్దనుఁగొల్వఁ గల్పసుమవృష్టు ల్మన్నగా వచ్చెఁ జే
తోమోదంబునఁ గౌశికుండు భయభక్తు ల్మీఱ నగ్గింపఁగన్. 128
వ. వచ్చి వృద్ధశ్రవుం డమ్మునివర నభివందించి ధామనిధ్యన్వవాయపయోనిధిసుధాధా
ముం డగు రాముం గనుంగొని విశ్వామిత్రున కిట్లనియె. 129
శా. అత్రాసంబునఁ దాటక న్వివిధమాయానాటకం దుర్మనో
కత్రాణైకపరాయణత్వమున లోకాలోకధైర్యాత్యయం డీ
పుత్రాగ్రేసరుఁ డాదివిష్ణుఁడు కృపన్ భూభారముం దీర్ప గా
మిత్రాఖ్యాన్వయవార్ధిచంద్రుఁ డయి జన్మించె న్మునీంద్రోత్తమా. 130
ఆ. మతియు నితఁడు దుష్టమార్గుల ఖండించి, శిష్టజనులఁ బ్రోది సేయుకొఱకు
మహితకరుణతోడ మానవాకారుఁ డై, యవని నవతరించె ననుమాఁ బలికి 131

క. శస్త్రాస్త్రము లీవ్విపుడం, చాస్త్రునకీ విమ్ము క్షత్రియకుమారునకు
న్వస్త్రాభరణంబులు గడు, శస్త్రాస్త్రము లట్లు సంతసముగా వినుచున్. 132

క. ధీకరతరకాళిక నా, నాకాళిక మగువనంబున న్మౌని వినుతుం
డాకాళికు వీడ్కొని చనె, నాకౌకసు లెల్లఁ గొలువ నాకౌశికుఁడున్. 133

మ. అకలంకం బగు నస్మదన్వయసముద్రాబ్జుండు రాముండు కౌ
శికు వెంటన్ జనకాజ్ఞ నేగి యట దోషిం గ్రూరఁ ద్రైలోక్యకం
టకి యాతాటకఁ దున్మెనంచుఁ దెలియ న్నాతాశిలోకంబు వా
రికిఁ దెల్పం జనుభంగి నప్యపరవార్ధిం గ్రుంకె మిత్రుం డాగిన్. 134

క. సమయకదంబకదంబక, మమరం బుష్పించి యతిశయం బగు నాశా
శమనెడుతటాకమున నొ, క్క మొగిం బువ్వారెల్చె నన్నగతి సంజయుంటన్. 135

క తత్సమయోచితకృత్యము, లుత్సాహపురస్సరముగ నొనరించి కడు
న్వాత్సల్యంబున వత్సల, నుత్సంగముఁ జేర్చి ప్రీతి నుపలాలించెన్. 136

వ. ఉపలాలించి. 137

క. పుణ్యజనరహితవింధ్యా,రణ్యంబున రాజపుత్రరత్నంబులతోఁ
బుణ్యస్థలమున సుగుణా,గణ్యుఁడు నిద్రించె నగ్రగణ్యులు వొగడన్. 138

ఉ. గ్రామణిసేవితుండు చతురత్వఘనుండు నిపాతితేంద్రియ
గ్రాముఁడు గాధినందనుఁడు కాశ్యపసారథి వేడ్కఁ బూర్వది
గ్రామ నలంకరించుటకుఁ గా జనుదేరకమున్న భీమసం
గ్రాముల రామలక్ష్మణుల గాఢదయామతి మేలుకొల్పెనన్. 139

క. లలి మేల్కని యానృపపుత్రులు కృతకృత్యు లయి శర్మదుం డగుమునియం
ఘ్రుల వ్రాలి నెత్తి ముదమున, నలఘుఁడు దీవించి శిరము లాఘ్రాణించెన్. 140

వ. ఇట్లు గాఢాలింగనపూర్వకంబుగా నాదరించి చారుమేఘశ్యాముం డగు రాముం గనుంగొని కామరూపంబు లగురోపంబు లొసంగెదం గొను మని పరిహాపితనిర్వక్రపారిభుజాదండచక్రం బగుదండచక్రంబును వినాశితనిశాచరచక్రంబును పాలితధర్మచక్రంబు నగుధర్మచక్రంబును విపక్షవ్యాధయశూలం బగుశూలంబును నిరాదృతకాలపాశం బగు కాలపాశంబును విభ్రమమాయావంతం బగుమాయావంతంబును దృఢశక్తి యగుశక్తియు దుష్టసంవర్తం బగుసంవర్తంబును బ్రహ్మాస్త్రబ్రహ్మశిరోస్త్రనారాయణాస్త్రంబులును నళినినిభంబు లగుపద్మనాభ మహానాభ సునాభసర్వనాభంబులును మఱియుం బేరుగల నానాముఖంబులగు శిలీముఖంబులును సంప్రయోగోపసంహారక్రమపూర్వకంబుగా నొసంగుటయు శుచీభూతుం డై పరిగ్రహించి య

ప్రాణంబుల నుద్దేశించి మిమ్ముం దలంచినప్పుడ రావలయునని నిర్దేశించి యనుజసమేతుం డై కౌశికు నాలోకించి పునఃప్రణామంబు లాచరించి యవ్వలం జనుచుండి సిద్ధి కృతప్రకాండకాండం బగునొక్కతరుషండంబుం గనుంగొని యివ్వనంబునఁ ఘనం బగుతపం బొనరించిన మహాత్ము లెవ్వరనుటయు నిది త్రివిక్రమదేవు పూర్వాశ్రమం బనియెఱింగించి విశ్వామిత్రుండు వెండియు నిట్లనియె. 141

ఉ. బలియను చక్రవర్తి గురుభార్గవశాసనవర్తి లోకము
ల్బలిమిఁ దనంతఁ జేర్చి సురపాలకు నోర్చి కడంక నిర్జరా
వలి వెసఁ దోలి వారల నివాసము లోలిఁ బరిగ్రహించి దై
త్యులఁ దగ నేలె జన్నము లనూనముగా నొనరింపుచుండఁగన్. 142

క. నాకౌకసులు వనౌకసు, లై కడుదుర్దశల నొంద నదితి వికతశో
కాకులితమానసాంబుజ, యై కశ్యపుఁ జేరి నిభృత యై యిట్లనియెన్. 143

క. నాపుత్త్రులు దితిపుత్త్రులు, రూపింపఁగ నీకు నొక్కరూప యయిన స
ద్వ్యాపారుల నేలుట దు, ర్వ్యాపారుల వాఁడు సేత న్యాయము కాదే. 144

వ. అని తన తనయులకుం దన సవతితనయులవలన నైన యుపద్రవం బెఱింగించి సురలకు శుభాపాదకం బగు దాని వానతీవే యంచు నుడుగక వెడలునశ్రుకణంబుల నతని పాదంబు లభిషేకించుచున్నం గనుంగొని తపోవిశేషంబున సర్వంబు నధిగతం బగుట నొక్కింత విచారించి కశ్యపుం డిట్లనియె 145

మ. తరుణీ యేటికి దుర్వివేకగతి సంతాపించె దుర్వ్యర్థయా
పరు సర్వేశ్వరు నాశ్రితార్తిహరణప్రావీణ్యు లక్ష్మీమనో
హరు భూతాత్మకుఁ బూజ సేయు మఖిలార్థావాప్తి చేకూరు శ్రీ
హరి సేవించినవారికిం గలవె దైన్యక్లేశసంతాపముల్. 146

ఉ. అని ప్రియమారఁ బల్కుచుఁ బ్రియాసహితంబుగ నివ్వనంబున
న్వినుతతపం బొనర్పఁ గని విశ్వమయుండు జనార్దనుండు స
జ్జనసులభుండు వారి దగు శాంత తపోవిభవంబు మెచ్చి మీ
తనయుఁడ నై బలిం జెఱచెద న్నాకలోకము వజ్రి కిచ్చెదన్. 147

క. అని యంతఁ దిరోహితుఁ డై, చని యమ్మునిదంపతులు ప్రశాంతి బగుసంతో
షనిమగ్నులుగా విష్ణుఁడు, జనియించెం గశ్యపాగ్రసతికి నదితికిన్. 148

క. వామనమూర్తిం గశ్యప, వామనయున కనిశవిబుధవానలుఁ గురిసెన్
రామమహేశ్వర వినుమా, వామనునకు నీకు భేదభావము గలదే. 149

క. ఉపమాతీతుఁడు హరి కశ్యపవనజాసను నాత్మసంభవుఁడై తా
నుపనీతుఁ డయ్యెఁ దగ నెఱిఁగి పఠింపక పొందె వేదగీర్వాణ మతనిన్. 150

ఉ. ఆతఁడు తల్లిదండ్రులకు నన్నలకుం బ్రియ మాచరింప దై
త్యాతత నైజ గంధము లయుం బొనరింపఁ దలంపు గల్గి ని
ర్ధూతదశేంద్రియుం డగుచు నిర్జనవనంబును జేరి యమ్మహా
దాత కడంగి శాస్త్రవిహిత మ్మగు నర్చన లెల్ల జేయుచున్. 151

మ. కులగోత్రంబులు చెప్పి ముక్కుటయు నక్కుబ్జుండు దీవించి యు
క్కులగోత్రాచలధైర్య దైత్యుఁ గని గర్జోనాథ వి న్నల్లది
క్కులగోత్రామరులం బ్రదాత వను నొండాడఁగా మూఁడె కు
గ్గులగోత్ర న్నిమ వేఁడవచ్చితి మరుద్గోత్రాటవీపావకా. 152

క. ఇమ్మాగనీనోసిన నా, కిమ్ము పదత్రయధరిత్రి నిది యిచ్చుటచే
సమ్మతివడి నీసర్వస్వ మ్మిద్ది నయంతసంతసమునఁ బొదలుదున్. 153

క. అను నెడ భార్గవుఁ డీవల, దనినుడిగిన నడుగకరయ ప్రియమున నొసఁగు దై
త్యునిఁ గొనియాడుచు దానమ్మును గొనియెం బాలుఁడు వటపూర్వము గాఁగన్.

వ. ఇట్లు విశ్వంభరా దానా దాన మానావన వామనుచేతం బరిప్రాప్తంబగుటయు సన్మ
నిజనంబులు మహామహుం డనియును, సర్వవ్యాపకుం డనియును, నాద్యంతరహితుం
డనియునుం బొగడుచుచనంబులు నెగడింప దలంచినచందంబునం బ్రహ్మాండకరం
డంబు నగల మిగులం బెరిఁగి యొక్కపాదంబున వసుంధరయు వేఱొక్కపదంబున
వియత్పథంబును సమాక్రమించి త్రివిక్రముఁడై యధికబలు బలి న్బాధించి కరుణార
సంబున రసాతలంబునకుం బుచ్చి పిష్టపాగ్రగణ్యాం బగు త్రివిష్టపంబు విష్ణుఁ గొసఁగి
కృతకృత్యుం డయ్యెం బ్రసిద్ధం బగు నీసిద్ధాశ్రమంబున వసేరులు సిద్ధిం బొందిరి గని
చెప్పిన మహానందభరితుం డై భరతాగ్రజుండు 155

క. కంటిమి పుణ్యాశ్రమములు, వింటిమి సత్కథలు మిగుల వేడుక ముమ్మఁగం
గంటిమి తీర్థంబులఁ గడు, మంటిమి నీకరుణ సుగుణమహితాభరణా 156

క. అని చాతుర్యంబుగఁ బల్కిన రాముని పల్కు లాలకించి ముని ముదం
బునఁ బొంగి రామ నీ వెఱుఁగనియర్థము గలదె ముజ్జగంబులయందున్. 157

వ. అని మఱియు నిట్లనియె. 158

సీ. విత్తాయుమగ నీపవిత్రాశ్రమమ్మున, సవన మొనర్ప నుత్సవముతోడ
దొరఁకొన మునులకు దొరకును గడుభీతి, గలిగించి కలఁగించి కలయఁ బన్ని

మదమున నధికసమ్మదమున నురుక్త్రపూర్వము ల్బాహాప్రాక్యకముగఁ
బాహ్వర్గ్యాగ్రజు లిట్లుపూర్వఘోరముగ వర్షించి చిత్రముల వర్షించి విఘ్న

ఆ. మాచరించి పోను రక్కసులు గాకుండ, సహజులవిరాజు సహాయుఁ గూడి
రాక్షసుల వధింపు రక్షింపుము మదధ్వరంబునకు నిరంతరాయముగను. 159

క. అని పవనోన్ముఖుఁడై పల్కిన రాముం డిట్టు లనియెఁ గౌశికపుత్రుండ వీ
వొనరించెడు నీ యాధ్వరమునకు విఘ్నంబు సేయఁ బురహరువశమే. 160

క. నీకరుణ గలిగెనేని యు, నేకానీకములు వచ్చెనేనియు వెసఁ బో
నీక వధియింతు యజ్ఞని, రాకరణాల రక్కసుల దిగం గుశికపుత్రా. 161

శా. అంచు న్రాముఁడు సానుజుండయి మహోత్సాహంబునం బల్కఁగా
వించు న్మౌని ముదించి మించుకొనితీరిం దద్వచంబుం బ్రవే
శించె న్సంచితపుణ్యు లందరిఁ గను శ్రేణించి పూజింపఁగాఁ
జంచచ్చాపకళాధరుల్ ప్రసన్నులు శ్రీమంతులై వెం డగన్. 162

క. వృతులతాపకీర్ణ రుతా, వ్రీక్షిత ముసత్కపనమున విశ్వామిత్రుం
డక్షీణతుణమునఁ గ్రతు, దీక్షితుండై యొప్పె రాఘవుని యాజ్ఞన్. 163

వ. మఱునాఁ డరుణోదయంబున 164

వ. కృతకవిదూరమానసుఁ డకిల్బిషుఁ డస్మని సత్త్వంబునం
గృతకరణీయుఁడై బహుమునీంద్రపురస్కృతుఁడై కదంబరి
వృతమగు భూతధాత్రిపయిఁ గేవల మౌనితనిష్ఠ కార్యమున్
గృతమతి నాచరింపఁ దొడఁగెం దపనాయతచక్షులాఖ్యుఁడై. 165

ఆ. అంత రాజపుత్రు లాయువనంబుల, నెత్తురుమున్ను మునులు దెలుపఁ దెలిసి
సవనవిఘ్నకరుల సమయించి కౌశికు, నిష్టమిల్ల దీక్ష నిచ్చసేసి. 166

ఉ. చాపము లెక్కువెట్టి మురుచాపలులోపలలేను లెప్పుడే
వైపునుండి వచ్చినను బ్రచ్ఛేద ముంచుఁ గడంగి ధీరులై
చూపులు ద్రిప్పకే దిశలు చూచుచు నిద్దుర నేఁచి తృప్తులై
రోపిక నట్లు కాచికొని యుండిరి దక్షిణ రాఘవులక్ష్మణుల్. 167

ఆ. అట్టు లయిదు దినము లైన నాఱవదిన, సవన నమితసంతసమున మౌని
వేలుచుండ మాయవిలతి యాగ్రంభంబున, నభ్రసమితి బట్టు లావరించె. 168

ఉ. మేచక హోమధూమ పతి మేదుర మై గగనంబు ముట్టినం
జూచి నిశాచరుల్ కనదసూయులు ధర్మవివర్జితక్రియా

నీచులు తన్మఖంబు మహనీయతఁ బూర్ణము గాకయుండునా
లోచనచేసి రేఁదురు ఖలు ల్పరధర్మవినాశ మెంచరే 169

శా. మారీచాదులు మానుషాశు లతినిర్మార్గస్వభావంబుల
న్మారీతు ల్బలపోయ కీతఁ డనుమానంబు న్విసర్జించి యి
ట్లారూఢిం గడు నాచరించు సవనవ్యాపారముం జూడఁగా
నైరింపం బని లేదటంచుఁ గురియ న్సాగించి రస్త్రాశ్మముల్. 170

గీ. విబుధహిత మగుధర్మంబు విపుల మగుచుఁ, బుణ్యజనులకు సమ్మతంబుగ నెసంగు
విబుధహిత మగుధర్మంబు విపుల మయ్యెఁ, బుణ్యజనుల కసమ్మతంబుగ నెసంగు.

ఉ. ఆగతి యజ్ఞవిఘ్నకృతి కాగత మైనసుబాహుముఖ్యర
క్షోగణవీక్షణం బధికకోప మొనర్పఁగ సానుజుండు ధై
ర్యాగము రామభద్రుఁడు శుభాయతలోచనపుండరీకము
ల్రాగముఁ జెంద వారలశిరంబు లిలం బడ నేయ నెంచుచున్. 172

క. సత్యాకరఁబున ననపయు,దివ్యం బగుధను వమర్చి దృఢశక్తి న్వా
యవ్యాస్త్రము సంధించి గ్రహావ్యాహతరీతిఁ దాటకాత్మజు నేయన్. 173

క. ఆశరమారుత మురవడి, నాశరు మారీచు నెత్తి యాతుణకు పయో
రాశిఁ బడవైచె వఱియుం, గాశరథి గడంగి భీషణం బగుదానిన్. 174

క. దమునోస్త్రము తమ నాదం,వమునం భంగింప నాత్మఁదలఁచి మహో
దమునఁ జెలంగు సుబాహు మ,దము నణఁపఁ దలంచి యద్భుతమున విసరుతున్.

ఉ. సాహసవృత్తి నీఁతి నిశాచరు లక్ష్యముగా నొనర్చి నా
సాహసిశీఘ్రచంపకుఁడు సారబలుఁడు వహ్నిమహోజ్జ్వల
ద్బాహుజవంశ్యవర్యుఁడు సుబాహుఁడు వైచి రోప మగ్రతం
బాహుజవంబు రూపఱ సుబాహుని గూల్చె నిమేషమాత్రలోన్. 176

గీ. ఆశుగతి నంత విహితాశుగాశుగమునఁ, దక్కునిశాచరుల నెల్లఁ దక్కనీక
యక్కజంబుగ నొక్కట నుక్కడంచెఁ, దమ్ముఁడును మునిపతులు ముదమ్ముగొంద.

ఉత్సాహము. అంతగాయ మెంచకుండ యాజ్ఞపూర్తి యైనచో
నంత రామమూర్తిఁ గాంచి యమ్మునీంద్రుఁ డనియె న
త్యంతరాగరసము మీఱ నఖిలసంయములను నీ
వంతరాత్మ వనఁగ నెగడు దవని యందు బుధులచేన్. 178

గీ. మఱియు నమ్మౌని రామలక్ష్మణులఁ గౌఁగిలించి నావెంట జంట నేతెంచి తాట
కాదుల వధించి జన్మంబు నరసిపోచి, ధరణిఁ గృతకృత్యు లైతిరి తమ్ములార. 179

క. వెనక వశము గాని మహీ,జనకతిముల రక్కసులను సాధించిరి మీ
జనకు నిదేశంబున నిం,క, జనకునిదేశంబునకును జనఁగావలయుఙ్. 180

క. తద్విషయము భావన సే,తద్విషయము వినుఁడు జనకధరణీవిభుఁ డం
చద్విధి సవనార్థము బెం,పద్విప్రసభయుగంబు యాగము బంధించి కడుఙ్. 181

క. భూత మగుచున్న హాలము, భూతలముం దున్నుచున్న భూతిసమున్నతుఙ్
భూతధృతికి సీతాసం,భూతం బగుమందసంబు పొడఁగనవచ్చెఙ్. 182

వ. ఇట్లు పెక్కుసంబునఁ బెక్కుబొక్కసంబు దోఁచుటయును. 183

గీ. రత్నగర్భ ప్రయత్నపూర్వకము గాఁజి, రత్నరత్నము లిట సుస్థిరంబు గాఁగఁ
బడిలపఱచెనో కాక నాపాలిలక్ష్మి, నను కృతార్థునిఁ జేయ దీనను గలుగునో.

క. అని తత్సమీపమునకుం, జని మనమున నమితసంతసము పొంగారఙ్
మునిజనులమతమున జనక,ముని యించుక వెఱచి గాని మూతఁ దెఱచుడున్.

చ. చలువపునిశ్ప్రయాణమును సంతతరాహువిరోధము న్వ్రాలా
హాలగళుఁ డగ్నిలోచనుఁడు నాజగరాన్వ్రతుఁ డైవభీము పెం
దలను నివాసముం గని సుధానిధి సైఁపక యిట్టు లొంటి ని
ర్మలుఁ డయి డాఁగెనో యనిసమాడ్కి ముఖంబు వెలుంగుచుండఁగఙ్. 186

సీ. మెఱపుఁ దీవలలోని మెఱుఁగు నేఱిచి తెచ్చి, నవక మై తగుకుందనంబుఁ దెచ్చి
పుష్పసంపదలోనిపొలుపు నంతయుఁ దెచ్చి, వెన్నెలలోనీటు వెదకి తెచ్చి
కాయంబు గా నబ్జగర్భుండు సవరింప, వలయు లేకున్న నీతళతళయును
కరమిమృదుత్వవైభవమును సౌరభం, బీప్రసన్నత ధర నెందుఁ గలుగ

గీ. దనుచు నుతియింప ననువగు తనువుతోడ, నక్కజంబుగ నుదయించె నొక్కబాల
జనకభూపాలుఁ డానందజలధిఁ దేలె, నీలవాల మనోజ్ఞలీలాలవాల. 187

వ. ఇవ్విధంబున నుదయించి. 1፥8

క. సన్నని యవలగ్నంబును, సన్నని సుస్వరముఁ గడుఁ బ్రసన్ననిటలముం
జిన్నతనంబునుఁ గలిగియుఁ, గన్నులు పెద్ద లయియుంట కరమరుదు గదా. 189

గీ. ప్రమదలమదం బడఁపఁగోరి పద్మభవుఁడు, పరమశృంగారముల నేర్చి భామ గూర్చి
వసుధ లజ్జావతులు తల ల్వంతు రనితలంచి పెట్టియుఁబెట్టి దాపించబోలు 190

చ. అని కొనియాడఁ బాత్ర మగునట్టికుమారిక నార్యమంత్రిస
జ్జనగురుసమ్మతంబునను సమ్మద మిమ్మడియై తనర్పఁ ద
జ్జనకుఁడు ప్రీతి నెత్తికొని చయ్యన నాత్మపురంబు సేరి పౌ
రనికర మెల్లఁ జూచి యవురా యని సంతస మందుచుండఁగఙ్. 191

క. అంతిపురమునకుఁ జని తన, యింతికిఁ జూపుచును శిశువు నెత్తికొని కడున్
సంతోషించెదు నామెకు, వింతగ బాలెంత రాలివిధములు దోఁచెన్. 192

ఆ. పురమువారు నంతిపురమువారును హర్ష, జలధిఁ దేలుచుండ జనకుధర్మ
పత్ని పుత్త్రిఁగాఁగ భావించి పెంచఁగఁ, బెరిఁగెఁ దండ్రి వేడ్క బెరుగుచుండ.

క. పేదకు ధనపాత్రమును మ, హోదాతకుఁ బాత్ర మడవి కలచైత్రము సం
పాదితి మగుచందంబున, నాదంపతులకుఁ గుమారి యట్టులు దగ్గెన్. 194

క. సీత యన హాలపథమునకు, ఖ్యాతిగ నామంబు గలుగు గావున మును ప
జ్ఞాత యగుట సీత యనుప్రతీతాహ్వయమున్ ధవాణి తనరియొప్పెన్. 195

చ. జనకునిచేతఁ బెంపడి జానకి నాఁగ బ్రసిద్ధ యై మహీ
జననముఁ గాంచి మించి మహిజాత యనం బొగడొంది కామినీ
జనమణి యైనసీత యిలజన్మని యై తనరారెఁ గుందనం
బునకును సౌరభంబు జత పొందినయట్లు క్రమక్రమంబునన్. 196

వ. సంప్రాప్తయౌవన యగుతనయం గనుంగొని తనయంతరంగంబున జనకుం డగు
జనకుండు. 197

సీ. పృథుకుసుమామోదినీ! తాతన్వి నే, ఘనతఁ గనకుఁ గూర్చి చనవలఁ గాంతు
నాభాగ్యదేవత నీభవ్యవద్మహ, స్త నిఁక నేపురుషోత్తమున కొసఁగుదు
నీసర్వమంగళ యాసతీతిలక నే, సర్వజ్ఞునకు బెండ్లిసలుపఁ గందు
మృదువాణి నీమనోహరహంసయాన నే, లోకేశునకు నింక లోనుపఱుతు

గీ. హంసకమహోగ్ర కాకంకణాభిరామ, రమణి నీఘనవేణి నేరసనిధికి నొ
సంగువాఁడనో యనుచు సజ్జనవిభుండు, ప్రమదమున నుండి తా నొకప్రతిన జేసె.

క. తమమందిరమునఁ జిరకా, లమునుండియుఁ బూజ్య మగుచు లలినొప్పెడు ను
త్తమసత్త్వం బగుగంగో, త్తమాంగు చాపంబు నధికతఃరూపంబున్. 199

ఉ. ఎవ్వరు బాహుసత్త్వమున నెక్కిడనోపుదు రట్టివారి కీ
జవ్వనిఁ బెండ్లిసేతు నని సర్వజనంబు లెఱుంగఁ బల్కఁగా
నివ్వసుమత్యధీశ్వరు లనేకులు తన్మహనీయచాపమున్
దవ్వులఁ గాంచి భీతిలి మదంబఱిపాఱుదు రేమిచెప్పఁగన్. 200

వ. అనిపలికి రాముం గనుంగొని. 201

ఉ. ఆవసుధేశుఁ డప్పుడు మహాధ్వరకర్మరుఁ డై మునీంద్రుల
న్వావిరి బిల్వఁగాఁ బనిచినాఁ డటుఁ గావున సత్వరంబునం

బోవుద మమ్మఖోత్తమవిభూతిఁ గనంగొనఁ గార్ముకాగ్ర్యమున్
దేవదలిర్ప నెక్కిడి కడిందిరుగంటిమిఁ జూపు మేపునన్. 203

గీ. కార్ముకగ్రావుసజ్జ్వల కార్ముకంబుఁ, బృథివి నేతుక్షత్రియులు నెక్కువెట్ట లేరు
దిట్టతనమున నీ వెక్కువెట్ట నేర్తు, వా యనకు నీకు భేద మింతైన లేమి. 204

క. హరువి ల్లెక్కిడి జగదీశ్వరులెల్లను సంతసించుపరణి నీ సీతా
తరుణిం బరిణయమై మీ పురి కరిగెదుగాక యనిఁ బొంగుచు నతఁడున్. 205

క. శిష్యులము యోషిద్ఘ్రిభు, జిష్యులము భవద్గ్రూవిశేషము కతనన్
దూష్యచరిత్రుల నాకపి, శిష్యులను వధించితిమి ప్రసిద్ధము గాఁగన్. 2°6

మ. భవదీయం బగునాజ్ఞ సేయుట మహాభద్రంబు తద్ధర్మనీ
ధవుఁ దక్షిణశమతుమానినతుఁ డ ద్యత్రప్రక్రియ న్నేయు నా
శివధర్మంబును సత్సరోగ్రపలాశిస్తోమభీమంబు నా
శివధర్మంబును గూడ నయ్యెడకు వేంచేయంగ నిమ్ము బనన్. 2 7

క. మునిరా జయ్యిద్దఱు వెను, కొని రా జనకావనీపనిఘర్మముఁ గ
న్గొని రాజును నప్పుడెది, ర్కొని రాజిరిలీల విన్నకోడు కలరింపన్. 2°8

సీ. కుశనాభుఁ డనురాజబుసిచరిత్రంబును, గాత్రికేయునిజన్మకారణంబు
గంగామహత్త్వంబు గంగావతరణంబు, గంగ జాహ్నవి యైన గతియును
క్షీరాబ్ధిమథనంబు క్ష్వేళాభిహరణంబు, నప్సరఃసంభవము దేవాసురాజి
సప్తమారుతముల సంభవక్రమమును, వరవిశాలాపురీవర్ణనంబు

గీ. గాధినందనుఁ డత్యంత గౌరవమునఁ, దెలియఁ జెప్పెడినుతవులఁ దృప్తు లగుచుఁ
గతిపయాదినంబులకు రాజసుతులు సేరి, రుచితపవనము మిథిలాపురోపవనము. 209

క. కలకలముగఁ బలికెడు, చిలుకల విచికల కుసుమవాటికల జింకల మూ
కల నలవూఁదేనియవా కల నటుఁగలసకలశారికలఁ గలయంగన్. 210

వ. కనుంగొని ఘనంబగు విస్మయంబు మనంబునం బెనంగొన. 211

చ. ఘనతరహర్మ్యసంగతపిశాచము మోములఁ దోఁప సింహాసఁ
హాసనులు రామతన్మణు లహర్పతితేజులు వాసియుత్త్రై
చని వని నాగరంగవటసాలరసాలవిశాలసాలచం
దనపటుసుందరంబుఁ బ్రకటం బగునొక్కతపోవనాశ్రమున్. 212

వ. సందర్శించి 213

శా. తన్నిలిప్తమున వం జరించు నెడఁ జిత్రన్యూహ్రి ర మోల్లస
త్పన్నిరేజరజోజవం బాకమహాపాషాణము న్నోఁకి వి

ద్వస్తాఘుం డరుదంద నాయి వశితాత్వంబుం దగం జెందె సం
యస్నారీమణికోడ లట్లు నిలిచెం భగ్నప్రతీతాంగియై 214

చ. కమలవరాస్యముం బులినకమ్రవిశాలకటీప్రదేశముం
గుముదసుగంధముం జలజకుట్మలయుగ్మనిభ స్తనంబులున్
స్సముచితమీననేత్రములు శైవలవేణియు ఫేనమందహా
సముఁ దగుకంబుకంఠముఁ బొసంగినయాసరసీలలామతోన్ 215

వ. రామచంద్రుం డిట్లనియె. 216

సీ. పుండరీకంబుల గండడంపఁగఁజాలి, గండుమీలఁ నగు వాల్గన్నుందోయి
చక్రవాకంబుల జతనమేలఁగఁ జాలి, జతనంగమగుమీఁగు జన్నుందోయి
తనరుబంభరముల ఘూత డింపఁగఁజాలి, ఘనతతి నిరసించు కచభరంబు
మహనీయవేదికామహిమ నొంపఁగఁజాలి, మహిమాడ్కిదగుకటి మండలంబు
ఆ. కంబుసోయగంబుఁ గలఁపఁజాలి కరంబుఁ, గలరవమున మించుగళము గలిగి
యొప్పుభామ వసుధ్య నిప్పాట జాయియై, నవయ నేమికారణంబు చెపుము. 217
క. నవయౌవనాంగి యీయతి నవకవలు గానరాక యుర్కాకృతితో
నవయంగ నేమిదీనివి, నవలయు మాకానతిమ్ము నవలాయనినన్. 218
గీ. వృషభవాహనతుల్యుండు ఋషిశ్రేష్ఠుఁ డుకలుండొక ద్విజోత్తముఁడు మహిగౌతముండు
ప్రియతముండు సదాశ్వవర్తవిపులర, జస్తమునందు శిఖండితాఁ వాస్తముండు. 219
మ. ప్రమదారత్నముగాఁ బయోజభవుఁ డొప్పన్ సృష్టించి స
ప్రమదస్వాంతముతో నహల్య యనుచుం బ్రఖ్యాతిమై నామధే
యము నాకుం బొనరించి గౌతమున కీయ న్మౌనియు న్నేను ను
త్తమలీల న్విహరింపుచుండితిమి తత్తత్పుణ్యశీలంబులన్. 220
ఉ. నీరసమీరభుక్తతతి నీరసపత్రము లన్నభుజించి సం
స్తారతుషారవార్షిక నిదాఘదినంబుల దీర్ఘ తాపయుక్
పూరశిలాతలోరుహుతభుఙ్ముఖమధ్యము లంద్రిలోకసం
చారులు దేవమానవభుజంగములెల్ల భీతిలన్. 221
క. గౌతముఁ డొనరించెడువి, ఖ్యాతతపముఁ గాంచి రౌర్వగాలేశ సము
జ్జ్వాలేర్ష్యుం డై శక్రజి, ఘాతం బొనరించి కలఁపఁగా నుద్యతుఁ డై. 222
చ. వడి నిటకేగుదెంచినను వాంఛ గనుంగొని మాయబారిఁ గి
ద్వడి సవకాంతరంగగతి వాసవుఁ డీనలినాక్షి కేమికై

వడిరమియింపఁ గాంతుమది వంతదొలంగఁగ నాకునిప్పుడే
వ్రేఁడిచట దీనిఁగూర్పఁగల బంధురటుంచుఁ దలంచివంచనన్. 223

గీ. ఘనుఁడని మెచ్చిగుణివరుఁ గను మొఱంగి, కృతక గౌతమవేషియై శతముఖుండు
నన్నుఁ బొందఁ గాంచితను దెల్పి నాత్రపంబు, భంగ మొనరించెనిఁక బహు భాషలేల. 224

క. నావలన సంతసింపుము, దేవేంద్రుఁడు సరభసమున దృఢచిత్తముతో
నావల జనుమనవ్వుడు మునిఁ, దేవేంద్రుఁడు గాంచి మిగుల ధృతివిరహితుఁడై 225

వ. భయపరిభ్రాంతుండగు నాఖండలుం గనుంగొని తమఃపిహిత చండభానుండునుంబోలె సటా సమావద్ధుండును సమిద్ధతపోబలప్రసిద్ధుండును గ్రుద్ధుండునగు గౌతముం డసహ్యాకారశరీరుండవు గమ్మని శపించిన. 226

మత్తకోకిల. ఏహ్యమెట్లు నసహ్యమింద్రుఁడు నెట్లులంచుసుగల్మను
ల్వాహ్యుఁ జేయుని యట్లు జూడుఁ గృపామయాయుని శోకదం
దహ్యమానహృద్యుఁడై కనుఁ దన్ను వేఁడెను బుద్ధ
ద్వాహ్యుఁ గన్గొని తాపసుండు సవాద యామతి గావునన్. 227

ఉ. ఖ్యాతిగ నిట్లుమ్రొనుఁగు కౌశిక నీతను వాసరించియా
రీతినిఁ దోఁచుచున్న విపరీతము నీకెసగాను భాగ్యగు
ద్యోతితపద్మనేత్రముల నొప్పునఁ జూచెడువారికిన్మదిఁ
ప్రీతియొనర్పునింక విలసిల్లుము మేరువు నీకుఁ బిట్టికిన్. 228

క. అనికరుణింపుము విడువన, వనతాననుఁడగుచు విబుధవంద్యుఁడు దివికిం
జనియెనొకప్పుడు విడనివ్య, సనము బ్బోందగు నెమ్మెన్ సన మెవ్వరికిన్. 229

వ. తదనంతరంబున నమ్మహాద్విజుండలుకమై నన్నుం గనుంగొని. 230

క. గతమతిఁ బరపూరుషసం, గతమతి పాపమునియెన్నఁ గాలేకపతి
వ్రతరహితవైతివి దేవీ, వ్రతరహిందంబుఁ గొను శాప వహ్ని తేల్చన్. 231

పంచచామరము. శిలాస్వరూపధారివై వశేష దుర్వ్యథన్మహా
బలోపహారివై లసత్ప్రభాకర శ్రితస్థవై
యిలాతలంబునం బ్రశస్తమింత లేకయుండు మీ
తపోదరీయుటం మనస్సు గ్రుంగ శేశపింపుమదున్. 232

చ. అబలలు మందబుద్ధులు మహాత్మ మొఱంగ మిఁదప్పు చేసితి
ప్రబలశమాంతరంగులు తపస్వులు లగ్గుటపాడి గాదని
న్నుబహుళదుఃఖవారిధి మునుంగఁగఁ జేయకుమంచు వేఁడవే
డఁబముగ శాపమోక్షము గుటు న్వివరించెదనంచు శాంతుఁడై. 233

వ. అహల్యాకౌసల్యానందనుండగు రాముండనుజసహితుండై విశ్వామిత్రు వెనువెంట నిర్వాణంబునకు రాఁగలం డమ్మహామహు నైర్మల్యాభిఘారాల్యకృతవై యహల్య మాంగల్యనిజరూపంబుఁ బ్రాపించి కల్యసాకల్యానందంబున నతనిం బూజించి శాప రహితాంగివగు నీవు కల్యవై జన్మసాఫల్యంబునొందెదని వాత్సల్యంబున నానతి యిచ్చి చనుటయు వాటంగోలె నిమ్మహాటవీవాటంబున నెచ్చోటికిం బోవ వాటం బులేక నిష్పాటవనయి యున్న నన్నుం గటాక్షించి శాపమోక్షంబు గావించి రక్షిం చుటకై ప్రత్యక్షంబుగఁ జనుదెంచిన మిమ్ము వీక్షించి కృతార్థనైతినని యనంతరం బనంతసంతోషితస్వాంతంబునఁ దనయుదంతమాద్యంతంబునుం దెల్పి. 234

క. మిత్రానందప్రదులన్, మిత్రకులప్రముఖతిమిరమిత్రుల విశ్వా
మిత్రాశ్రితులను రామను, మిత్రిసుతులను నుతించె మృదువాక్యములన్. 235

క. గౌతముఁడప్పుడె కుంభటు, గౌతూహలమెసఁగవచ్చి కనుఁగొని యాగః
ప్రేతుఁ రఘురాముఁ దారా, ప్రీతుండై పూజచేసె వివిధవిధులచేన్. 236

గీ. చెలఁగి యా శ్రీరాముఁ బూజించి పాప, రహితనుఃషితచరితఁ బవిత్ర నహల్య
తోడ రావమ్మునీ ద్రివందుండు గౌత, ముండు మునివేశాల యతుండు వేడ్కన్. 237

వ. తదనంతరంబున (రామలక్ష్మణ విశ్వామిత్రులు) మిథిలాపురోపవనైకాన్యభాగంబు నకుఁ జేరి. 238

మ. కనిరమ్మువ్వురు హోమధూమవితతాకాశావకాశంబు శో
చనిధబ్రాహ్మణమానవాధమునివేశంబుత్సరగ్గోల్లస
ద్ఘనవేదీజ్వలితాగ్ని హేతివిచయోద్దాగ్రప్రకాశంబు వి
ఘ్ననిరాసంబు విదేహధూరవుణుజన్నంపుఁ బ్రదేశంబొగిన్. 239

క. ఘనజాతరూపయూపా, న్యమపనుగు జనకనృపతి యజ్ఞాలయముం
గనుఁగొని యమ్ముప్వురు వేడ్కను గొని రాకుమురదనంతకమునకు సగన్. 240

క. నిత్యసమాచరితాధ్యా, హుత్యభినందితులు హుతవహులు తేజోగ్ను
ల్సత్యక్షమాన్వితులకుఁ బ్రత్యక్షంబైన యట్టిభంగిజనంగన్. 241

చ. మితహితభాషులన్ గుణసమృద్ధులఁ జాయచిగత్నరత్నని
ర్మితసువిభూషణోజ్జ్వలుల హృష్టమనస్కులబాలురందర
స్మితజితశీతభానులను మిత్రకులీనులఁ గాంచి చాలవి
స్మితమతులైసభాసదులు చిత్తములన్వినుతించిరయ్యెడన్. 242

సీ. ఆనందమునవహల్యానందనుండుశ, తానందుఁడర్ఘ్యపాద్యములు గొనుచుఁ
దోసరుదేరశతానంద నిభుఁడుశ, తానందుఁడమ్మిత్రి లాధినాథుఁ

దకలంకభక్తిఁ గౌశికునకు నెదురేఁగి, శాస్త్రోపదిష్టపూజావిధాన
ములనలరించియును మ్రొక్కులను బ్వరఁ, దోడ్తెచ్చి మునులసంతోషితులగుచు
గీ. సంచితాసనములనుంచి సమితివహ్ని, సమితివైపమితిలేని యాశ్చర్యమంది
ముండఁ బాత్రివృత్త్యపోవక గ్గోపమోదు, వాక్యములనిట్టులనియె భూవల్లభుండు 243
క. దూరీకృతాఘవారస, దూరీకృతవేగసార సుచితవిచారా
నీరాకమునఁ గరుణా, నీ రాకఁ శుభములొందఁగ నిజమెవ్వఁగిలెన్. 244
ఉ. రాజకులప్రభూతయతి రాజశిరోమణి గాధిపుత్త్రిగో
రాజముహోద్ధతులిద్ధ రాజమనోహరయానలగ్ని నీ
రాజలసత్త్రతాపులరి రాజసమిత్త్విత్త్ర్యాజులీ మహా
రాజకుమారులెవ్వరు పరాజితరాజకుమారసుందరుల్. 245
క. మారులురూపంబునను మారులు విక్రమమునను మారులుగత్తో
మారులు ఘనులీరాజకు,మారులెవరు విజితదుర్గమారులు తలఁపన్. 246
సీ. అనినవిశ్వామిత్రుఁ డమ్మహీశ్వరునకు, నంతయు వేరక నట్టులనియె
భానుకులప్రదీపకుఁ డనవెలసిన, పఙ్క్తిరథాత్మసంభవులు వీరు
తండ్రియాజ్ఞ జగత్త్రితయంబుగ నావెంటఁ, జనుదెంచి తాటక సంహరించి
మారీచుగర్వంబు మాయించి సజ్జన, ద్రోహుసుబాహునిఁ ద్రుంచివైచి
గీ. గౌతమాంగనాశాపంబుఁ గ్రమ్మఱించి, ధనువు చాపోత్తముని భవద్ధనసీమ
నుండుటయుఁ బ్రపులతోఁ జూడ నోమియుండ, వినికనుంగొనవచ్చిన ఘనులు మతిరుఁ. 247
చ. రహితవహీకంకణోత్తమశాసన మెక్కిడుమెట్టిపారికెన్
మహిమహితానురాగమున మానితశీలసమేతసీతనా
దుహితహితంబునన్ ఘనుడు తుల్యత దింపఁగఁ బెండ్లిసేయుదు
మహిమహిమాంశుపావకులు సాక్షిగ నీవు ప్రతిజ్ఞ సేయుటన్. 248
క. వినితద్వాపోత్తముఁడు, గని యుక్కడులావుత మకుఁ గలదనియెతెం
చినవారలీకుమారక,ులనవన్యులు రామలక్ష్మణాహ్వయులనుచున్. 249
క. మునిశ్వామిత్రుఁడు దె,ల్పినఁ దద్వృత్తాంతమెల్లఁ దెలిసి ప్రీతాత్ముండై
జనకుండబ్బాలురఁ, బద్మనిభాక్షుల్ నాదరించెఁ దదవసరమునన్. 250
శా. పాషాణాకృతిధర్మశాపశిఖిసంప్రాప్తోష్ణసంతప్తమై
మోహాపారత్న మహల్యకా ఆడనిచట్లుండం గటాక్షించి సం
తోషస్వాంతముతోడ నంఘ్రికమలాద్భూతోల్లసద్ధూళిచేఁ
బాషాణత్వము మాన్చి మన్చవనివిశ్వామిత్రుఁ డమాత్మనితోన్. 251

క. పలికినపలుకులు మేనం, బులకలెగయఁ దనదుకర్ణముల నమృతంబుం
జిలికినక్రియ వినికూటము, దలిరం గ్రాలకొదవెనని శతానందుఁ డనన్. 252
క. స్వస్థతలేమిం గతినా, వస్త్ర రహిం దొరంగియున్న వనిత బ్రతుకని
ట్లాస్థఁ గొని తెచ్చితివిక, లహాస్థైర్యుల రాజసుతుల నకృత్రిమముగన్. 253
వ. అనిమతియు విశ్వామిత్రుం బ్రశంసించి రామునం గనుంగొని. 254
క. కటికితనంబున మునియు, కృత్రికం బొకయింత లేక కనలి శపింపం
గటకట పాషాణత నై, కృత్రిమ నవయూ మనున్న యింతి కలువ మడంపన్. 255
శా. విశ్వామిత్రునివెంట సానుజుఁడవై వచ్చేసియున్నట్టిపూ
ర్ణశ్వేతాంశుయశోవిశాలసదదభ్ర ప్రాభవోపేతుని
న్విశ్వాత్ము న్సనకాదిభావితపదు న్విశ్వంభరాధారు న
ద్వైశ్వర్యాన్వితు భక్తియుక్తి నతిసేయ న్నాకు సామాన్యమే. 256
గీ. రామ నామాభిరామ ధరారమణ రామ రామలానందమునిపికారామ ఖలవి
రామ ప్రావృడ్జలదనిభ రామశౌర్య, రామచంద్రోజ్జ్వలత సుందరా! మహాత్మ. 257
మ. అని రాము న్వినుతించి కౌశికుని యన్యాఖ్యుండలుం జూపి నా
మునితో నీమునితో యజాతభవసామ్యుం డంచుఁ దజ్జన్మగ
ద్ఘనవైచిత్ర్యతపఃప్రభావసుమహత్వంబుల్ శతానందుఁ డిం
పునఁ గీర్తింపఁగ వాలకించి కడు సమ్మోదంబునం బొంగుచున్. 258
చ. అనుజసమేతుఁడై దశరథాత్మజుఁ డమ్మునిసాధువాక్యము
న్వినితగుభక్తిఁ గౌశికము నిప్రవరున్ జనకావనీశ్వరున్
ఘనుఁ బగు గౌతమాత్మజు ననణ్యతపోధనులం బ్రియంబున
న్వినతియొనర్చెఁ బ్రాతరనువింప దశాక్షుఁడనేక భంగులన్. 259
క. బోధాత్ముఁడు గాధేయుని, గాధల్విని మానలధిక కౌతుకమత్తై
రాధివ్యాధిహరుఁడు దిన, నాథుఁ డస్త్రాద్రిఁ జేరనడిచె నరుణుఁడై. 260
చ. అవిచగమాద్రిఁ జూచె వెలుఁగాచె ఖగాళిరవంబు మీచె నం బుజ
క్రవకవనిద్రఁ గూరె తిథిప్రకరంబొగి నూరుఁ జేరెను
ద్భవతుజకోరముల్ జతలు గోరె లపఙ్వమలాబ్జ నీమహా
త్సవములు సారెసారెకును జాచె దమంబును జేరఁ గోరఁగన్. 261
వ. తదనంతరంబున. 262
క. సలలితనిష్కుటములఁ బుట్టు ములఖగములగముల గొదలుమునుకొని గ్రామ
ము్లలమికుటములఁ గుక్కుటముల రవములు వెపఁ గదిశలు మోదంబందెన్. 263

వ. అంత. 264

క. అస్మద్వంశభవుఁడు పురఘస్మరువిల్లెత్తి సీతఁ గైకొనుటకడు
విస్మయము మాకుననుచు మది తస్మయుఁడయ్యెం జనకుఁడు ధరణిసుతుఁడో చెలఁగన్. 265

వ. ఇట్లు నిర్వర్తిత సర్వజగత్కార్యుండును బరిరక్షితార్యుండు నగు సూర్యుండుదయించుటయు. 266

క. కృతకృత్యులైనయచ్యుతులను లక్ష్మీసుతజిత సుందరుల దృఢ
వ్రతుఁడగు కౌశికుని సమంచితముగ జనకుండు పూజ చేసె నెలమిన్. 267

గీ. అహితగణభీమ సకలగుణాభిరాము విదితతాంచితధాము శ్రీరాముఁ జూపి
కౌశికమునీంద్రుఁడు జనకక్షితీశుతోడ నిట్లనిపల్కె సంతోషి యగుచు. 268

క. వసుధేశ్వరవిభవా, వనధంబునఁ గలపురారి వరచాపముని
వ్వసుధామాన్యుఁ డొనర్చుఁ బూన్కి, వసుధాశనభయదుఁ డనఁగ నవశ్యము గాఁగన్. 269

క. చూపు మదచ్చాపము, చాపము వెస నెక్కుఁ బెట్టి రోషముఁ గూర్చుం
దాపమునీశ్వరు లితనిప్రతాపముఁ గొనియాడ సత్యదగ్రస్థానన్. 270

వ. అనిన సద్ధర్మవర్తియగు జనకచక్రవర్తి యిట్లనియె. 271

క. మారమదహారుఁ డహారుఁడును, మారమణుఁడు నైత్రిపురమర్దనుఁడును ద
మ్మారమదన్వయపతిగు, మార మహాశక్తికిన్నమంచితమతిన్. 272

గీ. దేవరాతునకొసఁగెఁ దద్దివ్యధనువు, నాసనము నాఁటఁ గొలెసుదన్వయమున
నమితపూతశమిముఖులఁ బూజ్యముగను నిల్పి, పూజసేయుదు నేను నెప్పుడును దాని. 273

ఉ. తద్ధను వెక్కుఁ బెట్టు ముదమ్మున నాసుతనిత్తునంచు నే
తద్ధరణీతలాధిపవితాన మెఱుంగఁగఁ జాటఁ బంపఁగా
నిద్ధబలుల్ మహీధవులనేకులనేకచమూసమేతులై
యుద్ధతి నేగుదెంచిరి మహోజ్జ్వలదోర్గరిమానమానులై. 274

వ. ఇట్లు వచ్చి. 275

క. కదలింప దూరవుఁ గొమవీఁ గదలిగ్వఁగ నేగుదెంచి ఘనకార్ముకముం
గదలింపలేక భీతిం, గదలిచనిరి రాజవరులు గతమత్సరులై. 276

క. మఱి యెవరునోపరు పరాత్పరు చాపము నెక్కు వెట్ట బాలుండితఁడె
ప్పరుసున నెక్కిడుఁ జూపుఁ డలరుదొప్పఁగ సన్నుతించుచునట్లు మునీంద్రా. 277

వ. అనిపలికి విజ్ఞానజనకుండగు జనకుండు మఱియును. 278

ఉ. బాలకులంచు మీరిసుబంధంబుగఁ జూచుటపాడిగాదు లో
లాలకజాలక ప్రవిమలానన లంఘితదీర్ఘబాహులో

భాలలితుల్యచుస్సచువి భక్తశరీరులంధిరులున్మహా
శాలివిశాలవక్షులినచంద్ర సద్వృత్తులుదక్షులెంతయున్. 279

చ. అదియును గాక తాటక సమావృతకూటక సంహరించుట
న్పదపడితత్కుమారకు సుబాహుని గూల్చి తదగ్రజన్ముగు
ర్మదమడఁగించి గౌతము నిమానినిశాపము బ్రమ్మరించుట
న్మదిఁదలపోయ వీరలసమానభుజాబలులెట్లు గావునన్. 280

క. ఈయతిశీలసమేతుల, కాయతిసత్త్వసయామఖశరాసనముఁ గనం
జేయుటయుచితమయని గా, ధేయునితోఁ బల్కె యమ్మిథిలపతి యంతన్. 281

క. పవనాశనభూషణుఁడున్, భవనాశను డైన యభవు బాణాసనము
న్పవనాశనవినుతసభా, భవనమునకుఁ దేర్పఁబనిచె భటనివహంబులన్. 282

చ. పనిచిన నేగితద్భటులు భూతిఁ జేర్చిరితన్నిరాసము
న్వనజభవాద్యశేషసురవందితరూపము దైత్యలోకగు
ర్జనపరితాపము న్వినుతదైన్యమదప్రతిమోగ్రదీపమున్
జనకనృపాలకార్చిత సౌరభధూపము నీశుచాపమున్ 283

క. తెచ్చినధనుర్లలామము, వచ్చెరువడి సభికులెల్ల నాలోకింపన్
హెచ్చినముదమున మునితా, డిచ్చినృపసుతులఁ గాంచి ధృతినిట్లనియెన్. 284

గీ. రామలక్ష్మణులార సంగ్రామభీము, లారమణ్యఖదోర్బలులార వహిత
తారయాజనీత్యప్రప్రాయమైన విల్లు, నెక్కువెట్టుడ సన్మతి నెక్కుడట్లు. 285

వ. అనిపలికి రామచంద్రు నుద్దేశించి విశ్వామిత్రుండు వెండియు. 286

ఉ. ఈధను వెక్కువెట్టుము మహీధవులెవ్వరు నిన్నుఁబోలె స
త్త్వాధికులాశ్రితార్యజనులాత్త విహారుండవు నీవు నావుడన్
గాధితనూజుఁ డెంతయు వికాసము నొందఁ దనుం దిగందప
స్సాధనులంతనంతన విశల్పవికల్పకళంకలాసుఁడై. 287

క. దండఁగలనియమిపతులకు, దండములర్పించి యుద్ధతిఁ జూప్ప భుజా
దండంబు సాచి యాకో, దండము వేదండమిచ్చు దండము వోలెన్. 288

వ. వామకరంబునఁ దిగిచి. 289

క. మధ్యమతిరాముఁడమిత, సాధ్యుఁడుదగ నెక్కువెట్టి సవరింపధను
ర్మధ్యము సవితిగఁ దత్సా, న్నిధ్యంబున వారలెల్ల నివ్వెఱపడఁగన్. 290

క. హరుచాపమట్లు వితిగిన, హరుచాపము విఱిగినట్లు హరిదంతరముల్
గిరికోనిలొక్క వహాధ్వని, గిరిగుహాలం బ్రతిరవమ్ము గ్రిల్లుకొనుటయున్. 291

ఉ. ఆధ్వని సీత కెంతయుఁ బ్రియంబయి తోఁచె సభాసదాళికి
న్సాధ్వసమయ్యె సప్తకులశైలసరిజ్జలరాశ్యుపేతమై
పృథ్వి చలించె భూజములు వెల్లగిలెం గ్రహతారకంబులు
ద్వ్యత్యస్తములయ్యె సజ్జనుఁ డద్భుతమందె సమిత్రబంధుఁడై. 294

క. తదనంతరంబ రామునిఁ, దదనుజునిం జూపి జనకధరణీపతి ముద
మ్మొదవఁగఁ గౌశికు నత్యం, తదయామతిఁ గాంచి కడుహితంబుగ ననియెన్. 295

క. పుణ్యజనపోషణులు ఖల, పుణ్యజనద్వేషణులు సుభూషణులు గడుం
బుణ్యాత్ములు బుణ్యాత్ము, ల,గణ్యాత్ములు బాహుప్రాగణ్యులు మఱియున్. 296

క. ద్విజరాజాననులు లస, ద్విజరాజాననులు ద్రవిణవిజితమహోద్య
ద్విజరాజులు కుండలస, ద్విజరాజులు వీరి సన్నుతింపఁగ వశమే. 297

సీ. అనుపమశక్తిసమన్వితు లగు నీసు, మారులు దలఁపఁ గుమారసములు
భాసురసత్కళాపరిపూర్ణు లీమహా, రాజు లాలోకింప రాజనిభులు
చక్రసంరక్షణసన్మార్గు లీజగ, ద్బంధులు ఘనజగద్బంధుతుల్యు
లధికమహాబలప్రథితు లీసదా, గతులు గణ్గొన సదాగతిసదృశులు

గీ. పాదకటకాభిరాములై పరఁగు నీధ, రాధిపులు సన్నుతింప ధరాధిపులు ని
జమ్ముగ నటంచు రామలక్ష్మణుల గుణవి, చక్షణులలక్ష్మణుల నుతిసల్పి మఱియు.

ఉ. పెద్దలుమీరు మీకరుణ పెంపున రామున కీయఁగంటి నా
ముద్దులమూటవంటి సుత మున్నిటువంటి మహాబలాఢ్యులం
బెద్దలచేత వింటిమె శుభ్రసుధీరులఁ గంటి కన్నులం
దద్దయు వేడ్కమంటి నిఁకఁ దంగెటిజుంటి విధంబకోరుకుల్. 299

వ. అని యంత నిలువక. 300

శా. అత్యంతోత్కలికామిళద్ధృదయపుల్లాంభోజుఁడై యమ్మహీ
పత్యధ్యక్షుఁడు రామచంద్రునకు శుభ్రఖ్యాతికి న్సన్నుతా
సత్యాదిఃకృత్యముదరాత్మునకు నస్మత్పుత్రిక న్సీత సం
స్తుత్యప్రక్రియతో వివాహ మొనరింతు న్సత్యవాక్యుండనై. 301

శా. ఉత్సాహం బభివృద్ధినొందఁగఁ గుమారోద్వాహముం జేయ వి
ద్వత్సామంత పురోహితాప్త సచివవ్రాతాత్మజోపేతుఁడై
సత్సాంగత్యరతుండు పఙ్క్తిరథుఁ డాసాకేతనాథుండు సం
పత్సౌఖ్యం బిటువచ్చునట్లు గుణనామాత్యావళిం బుచ్చెదన్. 302

వ. అనిపలికి విశ్వామిత్రు ననుమతంబు వడసి. T. 2013. 303

ఉ. రాముఁడు లక్ష్మణుండు యతిరాజగు గాధితనూజు నాజ్ఞఁ బూ
ర్వామరపంక్తియుం జెదిమి యన్నియమిప్రభుసధ్వరంబు ను
ద్దామతనొందఁగాచి ప్రమదంబున దానిని గోతిఁ జేయఁగా
భూమికి లాక్షికోపరనమార్గమునం జనుదెంచి కొప్పుగన్. 304

వ. ఇట్లు తెరలించి చలుపు మాయింటి పాల్యకాలమునను బూజితంబగు కాలకాలు
చాపరాజంబుఁ గాలపగోపరుంబు, నేపుమీఱంగ మేమంతిఁ బాపుటయును.

మ. చతురంగాను లిఖ్యమతి మత్స్యదశాగ్రణులన్ మహోయశ
స్తత్పరుఁడైన లక్ష్మణుఁడుఁ దాపసనాథ వరేణ్య తేజసం
చత్వరమానురాగమున సన్నుతిసేయఁగ రామభద్రుఁడు
ద్యత్పురవైరికార్ముకము సత్రముఁడై తగ నెక్కువెట్టఁగన్. 306

క. సవరించి వంచుటయు వ్యాసవినుగ్గగ మయినబ్లిల్లు సనమునఁ జీనన్
సవినయమ త్రయసుహో, సవరింపఁగ నింక రామచంద్రునకు తగున్. 307

వ. కావున. 308

శా. తద్వైవాహికముం గనుంగొనఁగ నుద్యద్వైభవం బొప్పఁగా
పద్వస్మంత్రిసుహృద్భటార్యసచివాన్వీతుండ వై రమ్ము స
త్పక్షిపాంతరపూరితామలయశోధావళ్యసంగ్రామశా
మ్యద్వైరిద్విజగంధ పఙ్క్తిరథ నిత్యస్తూయమానప్రథా. 309

క. అని మద్వచనంబులుగా, జనవిభుఁడగు పఙ్క్తిరథుని సముఖమునఁ దగ
న్వినిపించి తోడితెండని, తనమంత్రుల ననిచి సమ్మదంబున నంతన్. 310

చ. అనఘులఁ బంకజాప్తకులశాస్వయముఖ్యసుజన్మరామల
క్ష్మణమునినాథుల న్సుగుణజాలసనాథుల నొక్కమందిరం
బున నివసింపఁజేసి కడుమోద మొనర్చుచుఁ బంధురాజులన్
జనకుఁడు పిల్వఁబంచెను భృశంబుగ జాంఘికసాంఘికంబులన్. 311

క. ముద మొప్ప వెండి విప్రసముదయమునం బిల్వ సుభటముఖ్యుల ననిచెం
దదనంతరంబ పౌరులు, దదనుమతిం బడసి వింత దళుకొత్తఁగన్. 312

సీ. కస్తురినీటిచేఁ గలయంపిచల్లించి, ముత్తియంబులఁ గ్రొత్తముగ్గుపెట్టి
విస్తారముగను రంభాస్తంభములు నిల్పి, విపణిమార్గంబులు విశదపఱచి
గుమగుమకలచు సంకుమదంబు వెదచల్లి, తఱుచు గోడలకుఁ జందనముఁ బూసి
గోపురమ్ముల శాతకుంభకుంభము లుంచి, రమణఁ బచ్చఁదోరణములు గట్టి

గీ. చంద్రరాజావర్తధూపముల్ సంఘటించి, ప్రతిగృహంబున రత్నదీపములమర్చి
యధికతరకంబళామల నంతిపురముఁ, బురముఁ గైసేసి రంత నబ్బురముగాఁగ.

క. సీతాకల్యాణము సంజాతప్రేమమునఁ జూడ సర్వామరులం
బ్రీతిఁ బురలక్ష్మి పిలిచెను, రీతి న్విరచించి రప్పురి కేతనముల్. 314

క. తనయావివాహవేళం, దనయల్లుని పాదపద్మధావనకై మే
దిని యిమ్మరకతపు బళ్లెర, మనఁగాఁ గల్యాణవేది నమరించిరొగిన్. 315

వ. ఇట్లు సకలసంపద్భరితంబగు నిజపురంబుఁ గనుంగొని జనకుండు హర్షోత్కర్షుండై వివాహోపకరణమంగళద్రవ్యంబులు సంఘటించి మహానఘుండును సఫలమనోరథుం డునగు నద్దశస్యందనురాక కెదురుసూచుచుండె నంతం దనచే నామంత్రితు లగుమం త్రులు. 316

శా. తూర్ణప్రక్రియ నేగుదెంచి కని రస్తోకాశ్వమత్తద్విపో
దీర్ణారామభటచ్ఛటాసుపరిఘానిష్యద్విటంకాంబుజా
కీర్ణార్ణఃపరిపూర్ణపుణ్యసరసీక్రీడాచలాంచత్ప్రపా
నిర్ణిక్తధ్వజసౌధగోపురరథాన్వీతంబు సాకేతమున్. 317

గీ. ఇట్లు గనుఁగొని తత్పురాహీనవైభవంబునకు సంతసింపుచు వచ్చి యచట
సమయ మగుటయు దశరథక్ష్మాతలేశ్వరుండు కొలువుండుకడ కేగి నిండువేడ్క.

సీ. ఇట్టుపల్కి రుర్వీశ్వర మీ పెద్దపట్టి లక్ష్మణు వెంటఁ బెట్టి గాధి
పట్టితో వంప నప్పట్టున నెట్టనఁ, బెట్టతాటకమిక్కుపట్టుఁ జేరి
దిట్టయై దానిఁ గన్పట్టి గట్టిగఁ జంపి, పట్టి యిట్టట్టనుఁ గొట్టి బిట్టు
పొట్టప్రయ్యఁగ జేసి కట్టెఁడిమారీచు, గట్టుమానిని వాగ్ధిట్టకనుచుఁ

గీ. బెట్టి యంతసుబాహునిఁ బొట్టి సోఁకు, తిట్టులను జిట్టులను నరికట్టి కాలు
పట్టణపుఁద్రోవ వెసఁబట్టునట్లు మట్టి, మట్టికునిజన్నముం దుదిముట్టఁ జేసి. 319

గీ. హేళికులవారి విమలపదధూళిఁ జేసి, హాళి నొకనాతిఁ గచవిజితాళిఁ జేసి
కేళిమిథిలకువచ్చి బుధాళినుత, పాళిఁ దంభోళిసమమిందుమౌళిధనువు. 320

క. వెసనెక్కువెట్ట దివిచిన, బసచెడి తత్కార్ముకంబుఁ బటికింప నిలిం
పసభాసదుల దరిపడం, బ్రసభంబున నట్టకమున భగ్నంబయ్యెన్. 321

గీ. రాజశేఖరికెక్కిడ రానికార్ముకంబు విఱిచిన రాముని కడిఁదివచ్చి
నాకుమారిక సీత ఘనంబుఁగా వివాహ మొనరింపఁ జాల నుత్సాహ మొదవె. 322

శా. తద్వైవాహికముం గనుంగొనఁగ నుద్యద్వైభవం బొప్పఁగా
విద్వన్మంత్రిపురోహితాశ్రితజనాన్వీతుండ వై రమ్ము స

ప్రద్యోపాంతరపూరితామలయశోధావళ్యసంగ్రామశా
మ్యద్వైరిగ్రజకంధప జ్జ్వరథ నిత్యస్తూ కుమారప్రధా. 323

క. అని జనకుండాడిన విధ,మని దశరథుతోడ వార లనుటయుఁ దెలియు
న్వని యన్నరపతి యంతిం.తని చెప్పఁగరాని సమ్మదంబున మునిఁగెన్. 324

వ. మఱియును. 325

చ. అమృతముఁ గ్రావుచప్పుడు బలారియుఁ నయ్యమృతంబుఁ దెచ్చుచో
నమృతమరీచిదీప్తి విహగాధిపుండు న్మదిసంతసించిన
ట్లమృతమయంబులైన పచివావళివాక్యము లాలకించి తా
నమితముదంబు నొందె మహితాత్ముఁడు బజ్జ్వరథుండునత్సభన్. 326

క. మతిహీను లైనతనయుల, మతమునకకరంబునలరు మహీంద్రులను ప
మ్మతి సుతులభినుతులైనన్, మతి జనకుఁడు సమ్మదాబ్ధిమగ్నుఁడు గాఁడే. 327

వ. తదనంతరంబున. 328

క. కాంతలకు నృణితియుండన,కాంతలకున్ గ్రథితచంద్రకాంతోజ్జ్వలకు
ద్ధాంతలకుందచ్ఛభవ్య,త్వాంతంబెతిఁగించి గాఢతరవాగ్ఘమునన్. 329

ఉ. తచ్ఛుభవార్తసెంతయు ముదంబునఁ జాటఁగఁ బంచిపట్నము
స్స్వచ్ఛగుళుచ్ఛపూర్ణకలశప్రకరధ్వజసాలభంజికో
ద్యచ్ఛవిమత్పటాసుల భటాలి యలంకరణంబు సేయ నూ
త్నచ్ఛదధూపణాసుల ఘనంబుగఁ దాను నలంకృతాఁగుడై. 330

సీ. శిష్టచరితులు వసిష్ఠాదిమునివరు,ల్సుహిపసుమంతాదిమంత్రివరులు
ప్రకటవైణికవైణవికనికరంబులు, వందిమాగధభటబృందములును
బుణ్యకాంతాజనమ్ములు విబుధోత్తము, లాప్తు లాశ్రితులు మహాత్ములును
బృథుసైంధవములు గంభీరవేదికులత్,ణాంచితప్రోన్నతహాసికములుఁ

గీ. గొడుగులునుఁ దోడరాఁ బెద్దకొడుకు పెండ్లి,కొడుకు గాఁగలఁడనుచు నెక్కుడుకుతూహ
లమున వారాంగనానటనములు సెలఁగ, రుచిరతుంగోల్లసద్రధారూఢుఁడగుచు. 331

క. ఘనఘనపటుహాటహాపటు, పనవోద్ధ్వకజర్ఝరాంకృబంధురభేరీ
ధ్వనుల వియత్పథ మవియన్, ఘనురథ్యస్వయుఁడు మందగమనము పేర్మిన్. 332

ఉ. బాహుజవంశ్యు లెల్లెదలఁ బ్రస్తుతి సేయ నృపాగ్రగణ్యుఁడు
త్సాహత నేగి కాంచె విలసత్పరిణాహవివాహమస్తపం
దోహవిశేషనిష్కుటమనోహరపుష్పరసప్రవాహని
ర్వ్యాహహరిద్వర్ణరత్నభరితోజ్జ్వలగేహ విదేహ నంతటన్. 333

క. కని తత్పురంబుఁ జేరం, జనుదెంచి వార్తించి జనకజననాథుఁ డెదు
ర్కొని తూర్యధ్వను లులియఁగఁ, గొని యాడుచుఁ బురికిఁ దోడికొనిపోయి వెసన్. 334

ఉ. ఉపకంఠంబున మాగధు ల్పొగడఁగా నుత్కంఠ దీపింప న
ష్ట్రపటీకపు నిట్టు లెచ్చి మహినాథేంద్రోపచారంబుల
త్యుపకారంబులు నాదరించి మణిపుంజవ్యాజభిత్తి ద్రాకమహా
మకుటాగ్ర్యంబుగ నుంచి యుల్లసితచిత్తోత్ఫుల్లనీరేజుఁడై. 335

తే. బంధురశ్రీల వినుజగద్బాంధువంశ, బంధురం బగునీదుసంబంధ మస్మ
దన్వయాబ్ధికిఁ జంద్రోదయంబు కరణిఁ, బెంపుఁ గావించె జనులు నుతింపుచుండ. 336

ఆ. అని విలంపజనకుఁ డాదరించెదుసప, ర్యావిశేషములకు సాత్మ నలరి
యాప్తమంత్రిబాంధవాత్మజోపేతుఁ డిట్లనియెఁ దెలియఁ దశరథాధిపుండు. 337

క. యత్నంబులఁ బడయుదగ్రశ్రీ, యత్నంబులు మాని తిరుగునట్టి తపస్వి
రత్నంబులు మీ చెలిమికి, యత్నము సేయుదురు పొగడ నలవియె మిమ్మున్. 338

తే. అట్టిమీరలు వేడ్కఁ మాయట్టివారి, బాంధవముఁ గొనియాడు టబ్రంబు గాదె
నాకుమారకపూర్వజన్మసుకృతంబుఁ, బొగడవశమె వారస్వయంభువులకైన. 339

వ. అని యిట్లొకరి నొకరు చతురవచనంబుల నగ్గించుచున్న సమయంబున. 340

క. రాముని లక్ష్మణుఁ గొనివి, శ్వామిత్రుం డేగుదెంచి వాసవహితుఁ డ
బ్భూమివిభుఁడు దశరథుఁ డెం,తో మోదముతోడ మ్రొక్క దీవన లెసఁగన్. 341

క. నాకౌకసులు పొగడఁగ, నాకార్యము నిర్వహించి నాకార్యజనా
నీకస్తుతులు ఘటించి పి,నాకశరాసనుశరాసనము విఱిచి తగన్. 342

క. భూతనయన్ భూతనయా న్వీత, న్వరియింపఁగోరు శీతాంశుముఖు
న్నీతనయుం రాము ననుజాన్వీతుం, గాఁదుము మహావినీతుం బ్రీతున్. 343

క. అని మునిపలికినపలుకులు, తనచెవులకు నెలమినమృతధారలు వోలెం
దనరఁగ తనయుని మ్రొక్కి నిలిచిన, తనయులఁ దీవించి పులకితశరీరుండై. 344

ఉ. భూమివిభుండు మోహమునఁ బుత్త్రులఁ గౌఁగిటఁ జేర్చి వారినె
మ్మోములు మోమునిల్పి శిరము ల్గడుమూర్కొని చెక్కుటద్దము
ల్ప్రేమయొసంగ ముద్దుఁగొని పెద్దయుఁబ్రొద్దు సుతోపగూహనో
ద్దామసుఖాతిరిక్తుఁ డయి దాపసవర్యునితోడ నిట్లనున్. 345

క. మునుగుణహీనులు గుణవం,తునిసంగతి గలిగి సద్గుణులగుదురు గదా
మును గుణహీనులు వినునా, తనయులు గుణవంతులైరి తగునీకరుణన్. 346

వ. అని మఱియు ననేకవిధంబుల నభినందించి నాదనసందర్శనంబునం దనివినొందనిపురం
దరవిభవుండగు దశరథునికడకు జనకనియంత్రితుండగు నొక్కమంత్రిపుంగవుండు

మఱి నా డరుదెంచి మిమ్ము నిజసభాభవనంబునకుఁ దోడ్కొనిరా నన్నుఁ బనిచె నని
చెప్పుటయు నాతఁడును. 347

సీ. పురుషోత్తమునిచతుర్భుజములు నాఁగను, లక్ష్మ సేవింప విద్వన్నుతుండు
ఘనుఁడు వసిష్ఠుండు గనుఁగొని తనకును, త్తమములాంగికమంగళములఁ దెలుపఁ
బుణ్యకాంతాజనంబులు సేస లాలుకంగ, బ్రాహ్మణోత్తముల దీవనలు సెలఁగ
స్తుతిపాఠకులు మాగధులు పండడింపఁగ, నాప్తమంత్రులు భటులనుసరింపఁ
గీ. తూర్యములు మ్రోయ నార్యులు స్తుతులు సేయ, గాయకులు వాడ నహికుల గర్వమూడ
సురభిసౌరభవిసరమారుతము విసర, మందగమనంబు గాల నమందలీల. 348

కనకజకుంభంబులఁ గల, ఘనవర్తిక్రవితతి వెలిఁగఁ గాన్పించెను నా
స్తనములఁ బ్రశస్తనవగో, స్తనులు మెఱయంగ వారసతులు నటింపన్. 349

వ. రాజవిభవంబున రాజమందిరద్వారంబుఁ జేరం జనునప్పుడు. 350

మ. మునుమున్నెన్న చనుదెంచెనొక్కసతి రామున్రాజమార్తాండమణిం
గనుసద్వాంఛఁ గుమారునెత్తికొని వేడ్కన్మించి రామోల్లస
త్తనులీలం గలధౌతభూధరమహోత్సేధాగ్రభాగప్రభ
ద్ధనితాంతోజ్జ్వలరత్నదీప్తిఁ దనపత్రాంతి న్విడంబింపుమన్. 351

ఆ. కాంతయొకతె చంద్రకాంతశిలాస్పర్ధ, వేదిఁ దలఁపుచాఁటువెట్టి చూచెఁ
దాపమొదవు మరునితూపులకలనిభ, యంబు నోర్వలేనియది యుఁబోలె. 3 2

క. భూవరుఁ గాంచె నుత్వర గన, లేవిధముఁ దాల్పకయుఁ గాంచి నిడివనుదెంచెం
భావజనిభుఁ గాంచినచో, నీ వెసడలునంచు నొక్క నెలఁత మెలఁకువన్. 353

ఉ. కాటుకల్యాలకయోర్తు రాముఁ గనువేడ్కం గింకిణీధ్వానయై
వాటం బైనకవాటయుగ్మము భుజద్వంద్వంబునం బూనియే
పీటన్లేఁడు భవాదృశుండనుచు మర్త్యస్వర్గలోకానులం
జాటం జిత్రపుఁబత్రయుగ్మమమర స్పందించెనో నాఁ దగన్. 354

క. బాలయొకతె నీలోత్పల, మాలిక యూదంగ సంభ్రమంబునఁ గాంచె
న్నీలతను నతని నతనుని కోలఁ, నిటమీఁద లెక్కఁగొననుభంగిన్. 355

వ. తత్సమయంబున. 356

గీ. పార్శ్వములనుండి చూచెదు పౌరబాలి, కావరేక్షణములునాసికలు దనర్చెఁ
బ్రకటనీలోత్పలాబ్జచంపకనుమములఁ గలుగ్రుచ్చినవనమాలికల విధమున. 357

వ. అట్టిమహోత్సాహజనకసమయంబునం బురంబునం గలపురంధ్రీజనంబులుదమలోన. 358

క. మనసీత కితఁడు దగునీ, తనికి న్మనసీత మిగులఁ దగుఁ దుల్యవయో
ఘనలావణ్యాదుల నని, కొనియాడిరి గుంపుగూడికొని బహుభంగిన్. 359

చ. అనితనపుత్త్రి రాముఁ గొనియాడెడు పౌరజనాళి వాక్యము
ల్విని చతురబ్ధిమధ్యపృథివీతలరాజ్యము దన్ను నొందిన
ట్లనుపమసమ్మదంబున మహాత్ముఁడు బఙ్క్తిరథుండు వొంగిత
జ్జనకుసభాప్రదేశము బ్రశస్తవిశేషమణిప్రకాశమున్. 360

వ. కనుంగొని యదంభశాతకుంభకుంభిత భద్రకుంభరంభాస్తంభోజ్జృంభితంబును నవనవ నవరత్నవిరచితోచితవేదికాకవాటసోపానతోరణభద్రాసనకుడ్యచిత్రకంబళ విచిత్రమణి పుత్త్రికా దీపదీపితంబును బటీరనీరతుషారవారప్రసిక్తంబును గృత్రిమరూపాతిరిక్తంబును బరిణయాలోకనాగత చాతుర్వర్ణ్యవ్యక్తతదుచితప్రదేశవిశాలంబును సమస్తవస్తుప్రశస్తంబును సకలజననయనాభిరామంబునగు జనకమునిచక్రవర్తి సభామంటపంబు దరియంజొచ్చు నవసరమ్మున. 361

ఆ. ఎదురులేనికడిమి నెసఁగుపఙ్క్తిరథక్షి, తీంద్రుజనకుఁ డప్పు డెదురుకొనియెఁ
దావులెల్లఁ గ్రోలి తగురీతివలిగాలి, యెలమిమీఱియున్న యెదురుకొనఁగ. 362

వ. ఇట్లెదిర్కొని. 363

ఉ. వేడుకగౌరవించి పృథివీవిభుఁ బఙ్క్తిరథు న్మహారథుం
దోడుకవచ్చి రాముని వధూజనకాముని కీర్తికాముని
జూడఁగ వేఁగుసేయు పరిశుద్ధమనోరమకాయు గేయుసా
మాద్రిదధికోపలక్షణు సురప్రతిపక్షభిదావిచక్షణున్. 364

క. సముచితరోపశమనసముసము, చితరూపప్రదీప్తు సౌమిత్రిఁ బరా
క్రమనిధుల భరతశత్రు, ఘ్నమహాత్ములను బొగడుచుఁ గడుహర్షమునన్. 365

క. అద్రికులీనుల నతిధై, ర్యాగ్రుల రాఘవుల శాత్రవాద్రిపవులకుం
భద్రత్న భద్రసముచిత, భద్రాసనముల వసింపఁ బంచి ముదమునన్. 366

క. భూవరుఁ డనంతరంబున, ధీవరుఁ డనఁదగు నరుంధతీవరు వాగ్ధీ
వీవరతుల్యు వసిష్ఠుని, దేవర్షిప్రణతుఁ బరమధృతిసంయుక్తున్. 367

గీ. త్రాసవిరహితు నుచితచిత్రాసనమున, సన్నుతింపుచు నతనినిషణ్ణుఁ జేసి
నతజనవిధేయు గాధేయు నతులభక్తి, విహితమగుచోటఁ దగనుపవిష్టుఁ జేసి. 368

వ. మఱియుం దగినవారి నుచితాసనాసీనులం జేసి తానుం దగినయెడ సుఖోపవిష్టుండై సర్వజనమనఃప్రమోదంబుగా సుప్రసంగంబు సేయుచుండి జనకుండు దశరథున కిట్లనియె. 369

క. జాతానందంబున భూ,జాతప్రాముఖునకుఁ దదనుజాత స్సుముఖా
బ్జాత న్మత్తనుజాతన జాతోపమనేత్ర మదనసాయకగాత్రా. 370

గీ. లలితపరిమళనూర్మిళ లక్ష్మణునకు, నొసఁగెదనటంచు మిగుల సొంపెసఁగఁ బలికి
మఱియు నిట్లను దశరథక్ష్మాతలేంద్రుఁ, డగ్గలంబైన సంతోషమతిశయింప. 371

క. అనఘోపఘ్నులకు న్మని జనశత్రుఘ్నులకు భరతశత్రుఘ్నులకున్
ఘనముగ నొసఁగెద హితులవు, వనఁగ మదనుజుని తనయల నలఘుతనయలన్. 372

వ. అని యిట్లు రామలక్ష్మణభరతశత్రుఘ్నులకు శ్రుతకీర్తులగు భూమిసుతోర్మిళామాం
డవీశ్రుతకీర్తుల నొసంగి వివాహంబులు సేయువాఁడుగా నిశ్చయించి పలికినవమ్మహీ
విభుండు మహానందంబునొందెం దక్కిన సభాసీనులును సమ్మదంబునందెలి యాసుచుం
జనకుం బ్రశంసించి రయ్యవసరంబున. 373

క. పరమమునీశ్వరచేత,స్సరోజవాసి యగు రామచంద్రుని కతనం
గరమొప్పెం దత్సభహిమ కరోదయావసరదుగ్ధకంధి విధమునన్. 374

వ. అంత. 375

క. తనకులజులకు వివాహము, లని రాగము మీఱ సమ్మదాంబునిధి మునిం
గినచందంబున నరుణుం, డనుపమరాగమునఁ బశ్చిమాంబుధి వ్రాలెన్. 376

మ. తనసాంగత్యము వాసి పద్మహితుఁ డంతర్ధాన మొందన్ స్వభో
వనజాతాయతహస్త పిల్పుక్రియ విప్రాతధ్వను ల్మించెనా
తని రేపోకకుఁ గ్రోధతామ్రగతి సంధ్యారాగముం దద్వియో
గనిదాఘాంబుకణప్రకారమున నక్షత్రంబులు వ్యాపిలెన్. 377

క. ఇనునికరస్పర్శము మా,నిన విరహము నొందు పద్మినీక్రమమున న
య్యినునికరస్పర్శము మా,నిన విరహము నొందు పద్మినీక్రమమ మరెన్. 378

చ. అహితుఁ డహీనతేజుఁ డగునప్పుడు డాఁగి తదంచితప్రభా
రహితుఁడుగా నెఱింగి పరరాష్ట్రము నాక్రమణం బొనర్చున
ట్లు హిమకరుండు తేజుఁ డగునప్పుడు డాఁగి తదంచితప్రభా
రహితుఁడుగా నెఱింగి తిమిరంబులు ముంచె ధరాకటాహమున్. 379

వ. ఇవ్విధంబున సూర్యాస్తమయం బగుటయు నద్దశరథుండు. 380

ఉ. పాపవిదూరుఁ డమ్మిథిలభర్త నుతింప సుతు ల్భజింప ఘం
టాపథ మొప్పఁజేయుచు ఘనప్రభ రాజగృహంబు జేరె ను
ద్దీపితరత్నదీపకరదీపకహస్రము లుల్లసిల్ల ధా
త్రీపతి తూర్యగానబధిరీకృతసర్వదిగంతరాళుఁడై. 381

క. ఆర్యులు వసిష్ఠకౌశికు, లార్యాపతిసముఖు సముచితాత్తశేషులు ని
ర్ధార్య లమాత్యశ్రేష్ఠులు, గార్యజ్ఞులు బొగడఁగ నుపకార్యం జొచ్చెన్. 382

వ. ఇవ్విధంబున భృత్యామాత్యపుత్త్రమిత్రసమేతుండై విడిదికిం జని యుచితవినోదంబులం దగిలి రోచులం జంద్రమరీచులం జులకనసేయు ధౌతకలధౌతశరనసౌధాగ్రభాగంబున గగనధునీవీచుల న్వీచులలితపవనం బోలయు వీణానాదంబు లులియ సుఖనిద్రం జెందియున్నంత. 383

సీ. పద్మిని మదనతాపంబునను గృశించెఁ, బద్మిని సంతోషభరిత యయ్యె
క్షీరతుషారసంసిక్తయై మహి యొప్పె, సరగఁ దుషారసంచయ మడంగెఁ
గువలయంబునకు నెక్కొనియె వికాసంబు, గువలయస్మయము సంకుచిత మయ్యెఁ
దతతారకాప్రభాతతి మందమై తోఁచె, నోలిఁ బ్రభాతవాయువులు వీచెఁ

గీ. దామ్రచూడధ్వను ల్మ్రోఁగెఁ దద్దతూర్పు, తామ్రమై యొప్పె నంత భక్తజనవృజిన
కర్తనుం డుదయించె వికర్తనుండు, భవతమోవిభావసుఁడు విభావసుండు 384

గీ మిహిరునుదయంబునకు మున్న మేలుకాంచి, కృత్యములు సల్పి దశరథనృపవరుండు
సగఁబుత్త్రచతుష్టయసహితుఁడగుచుఁ, గౌశికవసిష్ఠులకు మ్రొక్కి కడుముదమున.

క. కార్తాంతికదత్తేద్ధము, హూర్తంబునఁ దనయులకు మహోగ్రవదములకుం
ధూర్తాంతకులకు గురితవి, హర్తాంతికులకును బరిణయము లొనరింపన్. 386

వ. కృతోత్సాహుండై యంతవంత జనకుండు సుతల నలంకృతలంజేయుం బుణ్యసతుల
నియోగించుటయు నవనిజం గదిసి. 387

క. అమ్మానిను లిట్లని రో, యమ్మా నిను బెండ్లియాడునతఁడు ఘనుఁడు రా
వమ్మా విద్యుల్లతికా, సమ్మానితదేహ సుగుణసహితస్నేహా. 388

క. అని పలుకుటయు సజ్జావనతానన యైనసీత వనజాతనిభా
క్షి నజాతసామ్యఁ గొని మజ్జనశాలకు నేగి యుచితసంభ్రమలీలన్. 389

ఉ. ముద్దులగుమ్మ లందియలమ్రోఁత లెసంగఁగ డాసి క్రద్దనం
దద్దయు వేడ్క రత్నఖచితం బగునొక్క పసిండిగద్దియ
న్ముద్దియ నుంచి యాఘనమనోహరలోచన పద్మహస్తతో
నుద్ది యటుంచు నతేఁ దమయుల్లము లెంతయుఁ బల్లవింపఁగన్. 390

గీ. కమ్మనూనియఁ దలయంటి యొమ్ముగులుకఁ, గడిగి యుద్వర్తనమువర్ణకమునఁ జేసి
మజ్జనంబు ఘటించిరి మనము లలరఁ, బుష్కరాననలు మనోజ్ఞపుష్కరములఁ. 391

వ. ఇవ్విధంబునం బెండ్లిపాటలు పాడుచు మంగళస్నానంబు సమాచరించి. 392

క. ధారాధరములు ఘనము లపారద్యానములు నయ్యెఁ బ్రతినిధి యగు నే
యారామకురుల కనుచును, నీరారిచె నొక్కసతి వినీలత యొప్పన్. 393

క. అభ్రాళలగ్నమును విమలాభ్రాలక యైనసీత కానందమున
న్విభ్రాజితముగఁ గట్టెను, శుభ్రాంశుక మొకతె శుభ్రాంశుకముల్. 394

సీ. నిర్మలస్ఫటికవినిర్మితఫలకభాస్వన్మధ్య సముదితచ్ఛాయ యనఁగ
నమృతకళాపూరితాంతరితంబు దగు, శశిలోన మించులాంఛన మనంగఁ
దుహినహారోదయోత్ఫుల్లమనోహర,పద్మాంతరస్థబంభర మనంగఁ
బ్రకటసమ్మార్జితముకురబింబాంతర,నిహితసుందరహరినీల మనఁగ

గీ. నలకములు బాయఁగాఁ ద్రోచి యలికభాగ,ఫలకమునఁ గమ్మతావులు జిలుక సమ్మ
దంబునను సర్వజనులచిత్తంబు లలరఁ, దిలక మొనరించె నొకసతీతిలక కులుక.

గీ. ప్రకటసౌవర్ణసాలభంజికలలోన, మెలఁగుజనకతనూజాత తెలియరాద
టంచు నొకసతి యూదవా లుంచెననఁగ, జెక్కుటద్దంబునం దొక్కచుక్కఁ బెట్టె.

ఉ. పాటలకన్నుతోస్థ్రియును బాటలగంధియు నైనసీతకు
న్సాటిరవధూటి లేదనుచు సాటిచించెద నంచు మించుఁ బ
న్నీటఁ గుశేశయంబులన నీటుగుకన్నులు తోమి వాటమౌ
కాటుకఁ బెట్టె నొక్కసతి కాటుకపిట్టల గేలిసేయఁగన్. 397

క. సారపరిమళితఘనఘనసారమిళితగంధ గంధసారంబున వి
స్తారానందంబున నొక, సారసలోచన యొనర్చెఁ జర్చ మహిజకున్. 398

సీ. పువ్వుఁబోణికి మల్లెపువ్వులు దంతము, ల్జవ్వనివాసిక నువ్వుపువ్వు
తాపసంపెంగపువ్వు తనువు దిరిసెపుఁబువ్వు, మానినీమధ్యంబు మట్టిపువ్వు
పల్లవాధరనవ్వు తెల్లగుపువ్వులు, పాలుపారుపాక్కిలి పొన్నపువ్వు
మోము తామరపువ్వు మోవి నుంకెనపువ్వు, కన్నులు నల్లని కల్వపువ్వు

గీ. లేల నీపువ్వు లిఁకనని హేలనొక్క, కాంతకరవీరమందారకర్ణికార
మాలతీచాంపేయజాజీసుమావళుల నొ,సంగె సీతకుఁ గడుసొంపెసంగుచుండ. 399

వ. ఇవ్విధంబున నూర్మిళా మాండవీ శ్రుతకీర్తులకు ననుపమశృంగారంబు లొనరించి
యున్నంత నక్కడ. 400

ఉ. అంగన లంగజన్ముఁ డని యంగవిలాసము సన్నుతింపఁ బు
ణ్యాంగనలొప్పఁ బాడుచుఁ బ్రియంబున రాము నభంగమంగళా
భ్యంగన మాచరించి హృదయంగమవాణ్యు లలంకరించి రు
ప్పొంగుచు భూరికాంచనవిభూషణము ల్బరితోషణంబునన్. 401

గీ. తనరు కస్తురిబొట్టు లాంఛనము గాఁగ, మందహాసంబు చంద్రికామహిమ దనర
సరసవాక్యము లమృతరసంబు గాఁగఁ, జంద్రుకైవడి శ్రీరామచంద్రుఁ డొప్పె. 402

క. లలిఁ గాంతు జయంత వసంత లలితు లన నొప్పు లక్ష్మణ భరత శత్రు
ఘ్నుల శత్రుఘ్నులఁ గామిను, లలంకరించిరి విభూషణాంబరపటలిన్. 403

వ. తదనంతరంబున. 404

క. నయముల నవినయలం బరిణయయోగ్యులఁ బద్మపత్రనయనల నసమా
నయశోధన్యుల నాత్మల, నయులఁ గని జనకుఁ డతిఘనం బగు వేడ్కన్. 405

చ. చెలఁగి మహావ్రతనిశ్చయముఁ జేసి విదేహమహీధవుం డమా
త్యులఁ బిలిపించి యద్దశరథున్ సుతబంధుసమేతుఁ బంకజా
ప్తలలితవంశ్యుఁ దోడ్కొని ముదమ్మున రం డన వార లమ్మహో
జ్జ్వలుకడ కేగి యిట్లని రవారణ వాక్చతురత్వ మేర్పడన్. 406

మ. అవనీనాథ భవత్తనూజులకుఁ గల్యాణంబుల న్సేయ నీ
దివసం బుత్తమ మంచుఁ దెల్పఁ దని వైదేహుండు మమ్మంపెనాఁ
డవనీదేవసమావృతుండ వయి రమ్మాలస్య మింకేల బాం
ధవులెల్లం గొనియాడఁ బుత్రహితభృత్యశ్రేణితో నొప్పఁగన్. 407

గీ. అనిన ముదమంది యొసఁగె నయ్యంబరమణి, వంశమణి వారి కనవద్యమణులు
నమితతాంబూలజాంబూనదాంబరాది, మహితబహుమానములు బహుమానముగను.

వ. ఇట్లొసంగి. 409

చ. దశరథుఁ డంత బ్రాహ్మణవితానసమర్చ సమాచరించి స
త్యశరధు లైన మానులు ముదంబునఁ దోనరుదేర శత్రుదు
ర్దశరథసామజాశ్వభటవర్గసమేతముగా నరేశ్వరు
ల్వశులయి కొల్వఁ బౌరజనవారము సంతసమంది చూడఁగన్.

క. రాజముఖుల సేసలు నీ రాజనములుఁ గొనుచు నుచితరాజపథమునన్
రాజవిభవమున నఖిలధ, రాజనులు నుతింప బంధురాజసహితుఁడై. 411

వ. చనునవసరమ్మున. 412

చ. తెలియవు కామినీజనుల దీటుగుపాటలు వేణునాదము
ల్దెలియవు చల్లుసేసలును దేవత లొల్కెడుఁ బుష్పవర్షము
ల్దెలియవు పంకజాప్తకరదీధితులు న్మణిభూషణాంశులుం
గలసి వెలుంగుటం ధరణికాంతుఁడు పెండ్లికిఁ దర్లుచుండఁగన్. 413

క. అమరధునీవిమలాంభః, కమలవనీవిహరణంబు గాంచి మలయభూ
భ్రమరుత్కిశోరమధ్వ, శ్రమజనితనిదాఘబిందుసంచయ ముడుపన్. 414

వ. దశస్యందనుండు పురందరు చందంబునం బురంబువా రబ్బురంబంద నందనులం బురు
షప్రముఖులం బురస్కరించికొని యమంద మహానందకందకందళితహృదయారవిం
దుండై మందసుందరగమనంబున వందిమాగధులు సందడింపం జిందంబుల రొదలు గ్రందు
కొనం దరణికిరణంబులకుం దెఱపి యీని గొడుగులం దనివినొందుచు మాఁడదన కెలంకుల
నందఱు మంత్రులుం దగురీతి నడువం దఱుచుగ సుందరమకరందబిందువులు జిందు
మందారకుసుమసందోహంబులు బృందారకబృందంబు లందంద గురియింప ధరణీబృం
దారకు లాశీర్వదింపం గొందఱు సుందరులు గ్రంతలుగొని ముందఱ నడువ నందమ్ము
లగు నందియ లడుగుందమ్ములం దొడిగి చందనం బలంది యిందిందిరంబులం దెగడి
సంక్రందననీలంబులం గ్రిందుపఱచు కురులుం దొవలందిరస్కరించు కన్గవలపొం
దికలుం, గందుకంబులం ద్రిప్పు కుచద్వంద్వంబులుం, గుందనంబుడంబు డిందుపఱ
పందగు తనుచ్ఛాయలుం, దలిరాకు మోవులుం, దెలిచెక్కులును, దరస్మితంబులుం,
గుందరదనంబులుం గలిగి యువజనంబుల డెందంబులు గొందలంబందం జేయుచుం దన
మోసలం దండలాసకాది వివిధవిధానంబులం దాండవంబు సల్పుచు నెందఱేని పడు
పుందెఱపలరుగం జందనోదకంబునం దడిసి గందవడి నందంబగు రాజమందిరంబుం దరి
యుం జొచ్చు నవసరమ్మున నహల్యానందనుండగు శతానందనిభుండు శతానందుండు
తోడరా జనకుం డెదుర్కొని తోడ్కొని చని. 415

క. సముచితముగ నర్ఘ్యముఁ బాద్యము నొసఁగి యనంతరము ముదంబున మణిపీ
ఠములిడి జనకుఁడు పూజించె మహారథు దశరథుం బ్రసిద్ధుల మునులన్. 416

వ. ఇట్లు పూజించి సమస్తజన మునిజనకదంబానందజనకంబు లగువచనంబుల దశర
థున కిట్లనియె. 417

చ. బుధజనమాన్య పఙ్క్తిరథ భూనుతకీర్తికి రామమూర్తికి
న్మధితవిరోధిలక్ష్మణకుమారునకున్ భరతాభిధానమా
గధతనయాకుమారులకుఁ గావలయుం ద్వరలో వివాహము
ల్పృథివి శుభస్యశీఘ్ర మను పెద్దలవాక్యము లాలకింపమే. 418

వ. అనుటయు మహానందమగ్నుండగు దశరథుండు. 419

క. తదవసరంబున సుతులకు, సదమలులకు నలువురకుఁ బ్రశస్తంబగున
భ్యుదయార్థ మధిపుఁ డొసఁగె, న్మొదల న్విప్రులకుఁ బాఁడిమొదవులఁ బాదలన్.

క. విధివంతంబుగ జనకుఁడు, మిథిలానాయకుఁడు విప్రమిత్రసహితుఁడై
మధుపర్కంబులొసంగెను, మధుపసమానాలకులకు మనువంశ్యులకున్. 421

వ. తదనంతరంబున. 422

క. కలధౌతధౌతసుందర, కలశోదక మాత్మపత్ని గైకొని యొసఁగ
న్హలకులిశజలజరేఖా, కలితన్నృపకుమార పదయుగములు గడుగుచున్. 423

క. అర్హ్యములగు దానమ్ములు, కన్యాదానసదృశములు గావని యొసఁగెం
గన్యాదానంబులు జన,మాన్యులకు న్వెస దశరథమహీపతులకున్. 424

వ. అంత. 425

చ. చెలఁగి యరుంధతీపతి వసిష్ఠుఁడు రామకరంబుఁ బూని ని
ర్మలనవరత్నగుంభనవిరాజిత దివ్యవివాహవేదికో
జ్జ్వలకనకాసనంబున నిషణ్ణునిఁ జేసి సువాసినీజన
మ్ముల నియమించె నింపెనయ భూతనయం దగఁ దోడి తేరఁగన్.

క. సీరపథజాతకుఁ బ్రతి,సీరమఱుఁగు వెట్టి స్ఫుటకుశేశయముఖులా
శిరసులు సెలఁగ మునా,సీరనిభుఁడు రామచంద్రు చెంతనునిచినన్. 427

క. ఒకరినొకరు చూచెడు వేడుకలు కడునెమ్మలక లెత్తుడు వధూవరదృ
క్ప్రకరమ్ముగ విరినఁ దగె యవ,నిక యమునావిమలవాహినీభంగమనన్. 428

వ. అంత. 429

ఆ. తెఱవ లుచితరీతిఁ దెరవలువ మరల్ప, జనక భాగ్యరాశి జనకతనయ
తఱుఁగులేని వార్ధి తరగల నుదయించు, సిరివిధమునఁ దేజుసిరి వహించె. 430

గీ. లలితమాలా మనోహర గళయగుచుఁ ద,మాలసాలంబు సరసకేలాలత యన
నీలమేఘంబుచెంత శంపాలతయన, బాల తనరారె రామనృపాలుఁ బ్రోల. 431

ఉ. సీతకటాక్షవీక్షణము శ్రీరఘురాము ముఖప్రభాతకం
జాతవిచిత్రచిత్రకిత సారకురంగమదంబుఁ గా సము
ద్యోతితమయ్యె రాఘవ మహోజ్జ్వలదృఙ్నికరంబు మీఁ బెభూ
జాతకుఁ గజ్జలంబునఁ బొసంగనొనర్చిన చెక్కుచుక్కగన్. 432

వ. తదనంతరంబున. 433

మ. కులకాంతాతిలకావళీవలయిత క్షోణీకుమారీ పవి
త్రలసచ్ఛీర్షమున న్మునీంద్రజనమందారుండు రాముండు తాఁ
దలఁబ్రాల్దోయిటఁ బట్టి వేడుక భుజద్వంద్వంబుపై కెత్తియుం
చె లతాగ్రంబునఁ బుష్పగుచ్ఛమనఁ రంజిలం గులాచారతన్. 434

ఉ. మోమువికాసమంద భుజమూలరుచుల్ వెలుఁగొందఁ గంకణ
స్తోమఝణంఝణంకృతులు సొంపెసఁగం జిఱునవ్వు నవ్వుచుం
దానురసాక్షు లెంతయు ముదంబునఁ దోడయి హెచ్చరింపఁగా
రాముశిరంబు మీఁదఁ దలఁబ్రాలిడి చెంద గ భూమిజాతయున్.

ఆ. మఱియు వేడ్కచేత మహిజాత తా శ్వేత, మౌక్తికములు రాముమస్తకమున
నునుపఁబూన హస్తయుగము గదుర్చెఁ, జూచువారికెల్ల శుక్తి యనఁగ. 436

వ. తన్మహోత్సవ సమయంబున. 432

క. జనములుఁ గ్రిక్కిఱియ దమ, వనరామి నెఱిఁగి యుచితజాలపథములం
జని రాముని పరిణయమున, జనరంజితలీల మెలఁగ శ్వసనాంకురముల్. 438

క. గళదురుగండశిలాన, గ్గళభేరీధ్వనుల రిపులు గలవరమందం
గళమున బంగారపు మం, గళసూత్రము రాఘవుండు గట్టె మహిజకున్. 439

ఉ. భూజనకల్పభూజుఁ, డజపుత్త్రతనూజుఁడు రాముఁడంచితాం
భోజదళాక్షుఁ డిద్ధవిధి భూమిజఁగూడి మహాముదంబునన్
లాజల నాజ్యధారల దళంబునఁ దృప్తి నిగా నొనర్చె న
వ్యాజకురుప్రసాదుని నుతాగమనాదుని జాతవేదునిన్. 440

ఆ. సర్వసాక్షి కర్మసాక్షివంశజుఁ డగ్ని, సాక్షికముగ సీత సారసాక్షి
నఖిలలోకసమ్మతాక్షీణలావణ్యఁ, బ్రీతితోడ నిట్లు పెండ్లియాడె. 441

శా. శోభాగాత్రి కరుంధతీసతికి నత్యుద్రోరుచారిత్రకుం
బ్రాభాతామలపద్మనేత్రకు సతీప్రాతాంచితస్తోత్రకు
న్సౌభాగ్యం బభివృద్ధినొంద రఘువంశస్వామి రాముండు సీ
తాభామాసహితంబుఁగా నెరఁగె నత్యంతం బ్రజల్మెచ్చఁగన్.

క. జనుల కరుంధతి మఱిఁదలఁ, చినమాత్రన కల్గు సర్వసిద్ధులుఁ దన్మా
నినిఁ బ్రత్యక్షముఁ బూజిం, చిన సత్సౌభాగ్యసిద్ధి చేకుఱుటరుదే. 443

వ. మఱియుం బంచమహాశబ్దంబులు బ్రాహ్మణాశీర్వాదనాదంబులు ననూనపుణ్యాంగ
నాగానవాదంబులు నింగిముట్టం జెలంగుచుండ వసిష్ఠుండు లక్ష్మణ భరత శత్రుఘ్ను
లకు నూర్మిళామాండవీశ్రుతకీర్తులఁ బాణిగ్రహణంబులు క్రమంబున నడిపిన నిట్లన్న
దిమ్ములు నలువురు నేకకాలంబునం గృతోద్వాహులయి వధూసహితంబుగా జాత
వేదునకు నమస్కరించి వసిష్ఠ విశ్వామిత్ర శతానందప్రముఖ నిఖిల మునిప్రకరంబు
నకును దశరథజనకభూమీధవులకుం బ్రణమిల్లి స్వస్తివచనంబులు పరిగ్రహించి యు
న్నంత. 444

క. దానోత్తమమగు భోజన,దానంబున జనులఁ దనిపెఁ దజ్జనకుండుం
దానంబుల నురుభక్తి వి,ధానంబుల ద్విజులఁ దనిపెఁ దజ్జనకుండున్. 445

వ. అంత. 446

గీ. గంధసింధురయవనకంఖాణసుభట,రత్నధేనుసువర్ణవస్త్రప్రశస్త
దాసదాసీవిశేషశయ్యాసనంబు, లరణము లొసంగె వేర్వేఱ నల్లురకును. 447

క. విశ్వానందప్రదన,ప్తార్శ్వకులుల యుచితపరిణయంబులు గనియు
ర్వీశ్వరు దీవింపుచు న,వ్విశ్వామిత్రుం డభీష్టవృత్తిం జనుడున్. 448

ఉ. కూఁతులఁ జేరఁబిల్చి జనకుండు మహాదరణంబు మీఱ వి
ఖ్యాతపతివ్రతాత్వవిధితాంచితశీలము లెల్ల వారికిం
బ్రీతి నుపన్యసించి యలరించి విశేషవిభూషణాంబర
వ్రాతసువర్ణరత్ననికరంబు లొసంగె మనోముదంబుగన్. 449

క. హరియును సిరియును మానవ, శరీరములు దాల్చినట్టి చందమున వధూ
వరు లీసీతారాములు, గర మొప్పిరటంచు జనుల కలకల మెసఁగెన్. 450

క. అధికతరానందుఁడు దశ రథ,ధరణీవిభుఁడు దత్పురంబున మహిత
ప్రథఁ గొన్ని దినంబులు జన,కధరాధిప మాన్యుఁడై తగన్వసియించెన్. 451

వ. ఇట్లుండి యొక్కశుభదినంబున జనకునను మతంబు వడసి యపరిమితపరిచారికావ్ర
తలగు వధూరత్నంబులును మహానందయుతులగు సుతులును సమస్తబంధుమిత్రా
మాత్యులును సముచితవాహనంబు లధిష్ఠించి యనుగమింప రథారూఢుండై పుణ్యకా
మినీజనమ్ములు సేసలు చల్ల నమ్మిథిలాపురంబు వెలువడి తన్ననుపవచ్చు జనకచక్ర
వర్తి నధికధర్మమూర్తి సపరివారంబుగా నెట్టకేలకు మరల్చి యుచితయానంబున
సాకేతాభిముఖుండై 452

క. దారితశాత్రవనిచయుఁ డు, దారుఁడు పఙ్క్తిరథుఁ డేగు దారిభయదముల్
క్రూరతరమారుతంబులు, దారుణముగ వీచె నత్యుదగ్రస్ఫురణన్. 453

గీ. ఇట్టి దశ్శకునంబుల నెట్టిగట్టు, పుట్టునో యని కులగురువునకుఁ దెల్పి
తద్విధంబెల్ల నాత్మబోధమునఁ దెలిసి, కూర్తుఁ డాతని కిట్లనునంతలోన. 454

సీ. క్షత్త్రకారణ్యాగ్నిహోత్రమహోజ్జ్వల,త్కీలకుఠారంబు కేలఁ గ్రాలఁ
గాంచనాచలకటకవిశాలవక్షస్స్థలంబునఁ దెలిజన్నిదంబు మెఱయ
నఖిలమానవనివహభయంకరము లైన,దృష్టుల నంగారవృష్టి లొలుక
నధికప్రతిభ దెల్పు నరుణకాంతి వహించు, ముఖమునఁ గనుబొమ ల్ముడివడంగ

గీ. దశరథుం డిచ్చు పూజావిధానములఁ బరిగ్రహింపక యాగ్రహోదగ్రుఁ డగుచు
నిగ్రహానుగ్రహసమగ్రు నీరజాక్షు, రాముఁ జేరంగఁ జని భృగురాముఁ డలుక. 455

క. విశ్రాసస్థితిని గత, క్షత్రము గావించి తొల్లి కశ్యపునకు ని
ద్ధాత్రిసమస్తము నొసఁగిన, ధాత్రీసురముఖ్యు జామదగ్న్యు నెఱుఁగవే. 456

క. హరుజీర్ణచాప మెక్కిడి, పురుషోత్తముఁడ ననికొంచుఁ బొంగెదు పురభి
త్స్మరుచాప మచలమే నరవరుఁ డని నినుఁ బొగడి రెల్లవార లెఱుఁగమిన్. 457

క. నాచేతం బూజితమై, నాచేతం బొల్చు పద్మనాభు ధనువొగి
న్నీచేత నధిజ్యమగుడు, నీచేతలు చిత్రములని నెఱినమ్మనగుదున్. 458

క. ధృతి నాధను వెక్కిడిన, స్మృతి నిను భావింతు సత్త్వమహితునిఁ గాఁ గా
కతిమఱ్ఱిక మేనియు నింద్రితరాజసతామసములు నీకుం గలవే. 459

చ. అని తను జామదగ్న్యుఁ డనయంబులు వల్కఁగఁ గార్ముకమ్ములో
వ నతని సత్త్వముంగొని ఘనంబుగ నెక్కిడి రామచంద్రుఁ డా
తని వరపుణ్యలోకసుపథంబులు గూల్చి మదంబడంచి తం
డ్రిని నిజబంధుకోటిని నలరించె ననంత భుజాబలాఢ్యుఁడై 460

గీ. రాము బలగొని భార్గవరాముఁ డల మహేంద్ర పర్వతమునకు నై యిచ్చ జనియె
రామునటుఁ బిచ్చె దశరథరాముఁ డలమహేంద్ర విభవంబుతోఁ దండ్రికెలమి మ్రొక్కె.

క. రాజకులవరాళి రాము ప్రాజయమును నిజజయంబు రహిఁ నెఱిఁగింపన్
రాజాననుఁ డగు నగ్రత, నూజు న్సౌందర్యజితమనోజుం బొగడెన్ 462

వ. ఇట్లు పొగడి. 463

క. తనరవసిష్ఠుం డెఱిఁగిం, చినవిధమునఁ దొలఁత భయము జెంది జనముఁ గై
కొనఁ గల్గెనటుచుఁ దన మన, మున గురుల యమేయబోధమునకుం బొంగెన్. 464

వ. మఱియును రామభద్రు ధైర్యావార్యశౌర్యానార్యగాంభీర్యస్థైర్యాదిగుణంబు
లగ్గించుచుఁ దమరాకకు నలంకృతంబగు సాకేతంబుఁ గౌతుకంబునం గనుంగొని.

క. పురజనము లెదురుకొన రథ, కరితురగరథాపణమగు ఘంటాపథముం
దరిసి చనునవసరమ్మున, బురుషులుఁ దెఱవలును రాముఁ బొడఁగని రమలోన్. 466

సీ. జనకునియాజ్ఞ విశ్వామిత్రుతోఁ బోగి, తొలుదొల్తఁ గాటకఁ దున్మటయును
నీచమారీచు మున్నీట ముంచుటయును, బిదప సుబాహునిఁ జదుపుటయును
గౌశికుజన్నంబుఁ గాపాడుటయు నొక, గ్రావంబువంగనఁగా నొనర్చ
టక్కుపీటు జాటు కార్ముకము ద్రుంచుటయును, భ్రాతృయుక్తముగా వివాహమగుట

గీ. తండ్రిమదిలోని భయమెల్లఁ దలఁగఁ బరఁచు, రాము మార్గాని యతనిగర్వం బడంచి
చెలఁగి సాకేతమునకు విచ్చేయుటయును, జెప్పికొని చాల సంతసించిరి మఱియును.

చ. పురవరవర్ణ్ణను ల్వివిధభూషణభూషిత లై సువర్ణ్ణనూ
పురరవము ల్సెలంగఁ గదుఁ బొంగెడు రాగరసంబు పేర్మి గో
పురవరసౌధభాగములఁ బొందుగ నిల్చి నరేంద్రు రాము గో
పురవరు సౌరకామినులపోలికఁ జూచిరి సేస లొల్కుచున్. 467

వ. తత్సమయంబున. 468

సీ. అగణితసౌధయా నిగమాంబురాశికి, రాణించు తనరాక రాక గాఁగ
సమధికభయదరాక్షసచమూపకులకుఁ, దనదర్శనము సుదర్శనము గాఁగ
వీతవిద్వేషులౌ విబుధనాయకులకుఁ, దనచరిత్రములు చిత్రములు గాఁగ
నహితరాజన్యసైన్యములకుఁ దనప్రతాపంబు మిక్కుటపుఁదాపంబు గాఁగ

గీ. సత్యధర్మక్షమాదయాశౌచరత్న, సమితికిఁ దనగుణములు గుణములు గాఁగఁ
దమ్ములనుగూడి రామచంద్రప్రభుండు, వేడ్క విహరించె నప్పురవీథులందు. 469

వ. ఇట్లఖిలజననయనోత్సవంబుగా విహరించి. 470

క. తమ్ములు తరుణీయుతు లుచి, తమ్ముగఁ దనుఁ గొలువఁ జాన దైతాయుతుఁడై
తమ్ముఁగను వేడ్క నధికము, దమ్మందుము నున్న యట్టిసౌల్లల కేఁగన్. 471

వ. అంతఃపురమ్మునకుం జను నవసరమ్మున నవసరమ్ము లురమ్ములఁ గరమ్ము మెఱయఁ గరమ్ముల గంకణ నికరమ్ములు మొరయఁ గుచమ్ము లొరయఁ జతనమ్ముగ రతనమ్ములు చెక్కిన పసిండిపళ్ళెరమ్ముల ననురూపమ్ము లగుహిమవాలుకాదీపమ్ముల దీప్తులు తమతలప్రదీప్తులకుం దగ వనిక్రిందుపఱచుట తగవనిన చందమ్మునం గొమ్మలు బాహుబిసమ్ములు సాఁచి యొసంగు నీరాజనమ్ముల రాజిల్లుచు నెడ నెడ వినోదమ్ము లగువీణానాదమ్ములకు ముదమ్ము నొందుచు జనయిత్రులపంపున నెదుర్కొని పుణ్యకామినీజనమ్ము లొసంగు రక్షాకరణమ్ములకు సమ్మతించుచు నుభయపార్శ్వమ్ములనుండి యిభరాజగమనలు శుభాచారలాజమ్ములు చల్లుచు నాసేచనక మ్మగు నిజమూర్తివిలాసమ్ము, నాలోకనమ్ముఁ గావింప మనోహరరత్నకుంభనవిచిత్రభిత్తికానికాయంబులవలనను లసమానాసమానకాయమానంబులవలనను నిరుపమానమానినీబృందంబులవలనను రమణీయతరపదార్థంబులవలనను గరం బొప్పు మాతృగృహంబుఁ దరియం జని. 472

ఉ. తమ్ములఁగూడి రాఘవుఁడు తల్లులపాదతలమ్ము లాత్మయా
నమ్ములు సోఁక మ్రొక్కిన ముదమ్మున వీరి లిచ్చి ప్రేచ్చ ప్రే

మమ్ముఁ గౌఁగిలించికొని మక్కువ లెక్కువ లై తనర్చ నా
యమ్మలు ముద్దులాడిరి ప్రియమ్మున నిద్దపుఁజెక్కుటద్దముల్. 473

క. చన్నుల దుగ్ధంబులు వా,ల్గన్నుల నానందబాష్పకణములుఁ గలిగెం
గన్నులపండు వగుచు సుతు,ల న్నలువురఁ జూచుతల్లులకుఁ జిత్రముగన్. 474

వ. తదనంతరంబున. 475

సీ. అంబుజంబులమీఁది యళులవిధమ్మున, మోమున నలకలు ముసుఁగువడఁగ
నడుము లున్న దని తెల్పెడు భంగిఁ గాంచికా,కింకిణీక్వణనము కీలుకొనఁగ
నీలమేఘమ్ముల మేలమ్ములాడువి,ధమ్మునఁ జికురబంధమ్ము లమరఁ
బదతలమ్ముల కెంపు లాదవి మధ్యాంత,సోపానము లరుణచ్ఛాయ లొందఁ

గీ. జిలుఁగవు లానవములకుఁ జెన్నెసఁగ, వినయములు రూపములు చాల్చి ననుపుగాఁగ
ఘల్లుఘల్లన జనుదెంచి యాత్తలకును, మోదమునఁ గ్రొత్తకోడండ్రు మొక్కుటయును.

క. శ్రీవనితాచతురాకృతు, లీవనిత లటంచుఁ బ్రీతి నెత్తికొని కడుం
దీవింపుచు నెంతయు సం,భావించిరి మానసములు ప్రమదం బందన్. 477

క. శ్రీకరమూర్తులఁ బుత్రుల, నాకోడండ్రఁ గని యుబ్బి యాడిరి విమలా
స్తోకచరిత్రలు కౌసల్యాకైకామగధతనయ లానందమునన్. 478

క. వనితాయుతుల న్సుతులం, గని జననీజనకు లమితకౌతుకమతులై
రనిచెప్పి తనమనంబున, ననుపమ మగుహర్ష మంతకంతకుఁ బెరుఁగన్. 479

చ. పరమకృపారసానిలయభావితమౌనిశుచిత్తసారసా
నిరుపమసాహసావినుతనీరజగర్భకృపీటరేతసా
గురుతరదేహసారపరికుంఠితదుష్టనికృష్టరాక్షసా
భరితమహాప్రసాదహితభక్తజనావనసక్తమానసా. 48)

క. శరణాగతజనశరణా, శరనారదకీర్తిసనితసంకాశరణా
స్ఫురణోక్తిమదాశరథా,చరణా వేంకటమహారసాధరశరణా. 481

మాలినీ. ప్రణమదఖిలసూరీ భక్తలోకోపకారీ
ప్రణవఘునవిహారీ భాసురానందకారీ
రణవిజితమురారీ బ్రహ్మచంద్రానుకారీ
తృణకలుషవిదారీ సర్వదా నిర్వికారీ. 482

గద్య. ఇది శ్రీసూర్యనారాయణ పదాబ్జధ్యానపరాయణ భూమస్థైర్య
వినయ రామనార్యతనయ పండితసేవాసముచ్చాయ క్రొత్తపల్లి
లచ్చయ ప్రణీతం బైన దాశరథివిలాసం బను మహాప్రబం
ధంబునందు ద్వితీయాశ్వాసము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు

శ్రీశారదాంబాయైనమోనమః

# దాశరథివిలాసము.

## తృతీయాశ్వాసము.

శ్రీమద్వేంకటనామోద్ధామ ధరాధామ సుగుణధామ రవిసుధా
ధామ నయనవందితసుత్రామా రిపుభీమ సుందర విజితకామా. 1

వ. అవధరింపు మనంతరకథావిధానం బుం బ్రచేతసుం డగుప్రాచేతసుం డిట్లని చెప్పం
దొడంగె నట్లు సుప్రఖ్యాతమనోరథుం డగుదశరథుం డొక్కనాఁడు నిండుఁగొలు
వుండి యమాత్యులం గలయం గనుంగొని. 2

ఉ. సంతతి లేదు లే దనువిచారము దూరముఁ గాఁగ బుత్త్రిలన్
సంతసమందఁ గాంచితి ససాగ్ర్యబలాఢ్యులు నాగ వారికిన్
స్వాంతతతీర్థశీలుర కిసంగఁగ సన్నుతపుణ్యశాలినీ
సంతతు లైనకన్నియలఁ బెక్కురఁ బెండిలిచేసితిం గతిన్. 3

క. నాకులము గను వెలింగెన్, న్నాకులసత్కీర్తి యమ్మ్యో నాకుల మొప్పె
న్నాకులకాంతల మతులున్, నాకులములుగాఁ దనర్చె నామలకరుణన్. 4

వ. అని పలికి వెండియు. 5

క. బుద్ధివికల మగుదృష్టియు, వృద్ధం బగుబలము చెడునివేకం బుడుగున్
వృద్ధతఁ గదిరినజనునకు, సిద్ధం బగుఁ జింతయుం బ్రసిద్ధం బైనన్. 6

ఉ. అర్వాజనావనంబు విహితాహితసైన్యసుశాంతిశక్తితా
నిర్వారణంబు నంచితమనీషయు గోపవిశేషకోపని
ర్వర్ణనంబు రాజులకు సన్మతధర్మము లౌటఁ జూడఁగా
సర్వులు గారు రాజ్యమున కంధులు వృద్ధులు బుద్ధిహీనులున్. 7

వ. అని యిట్లు తనకృతార్థత్వంబును, వృద్ధత్వంబును, రాజ్యపాలనాసమర్థత్వంబును
దేటపడం బలికి మఱియును. 8

ఉ. నించెదఁ గీర్తి దిక్కుల ననిందితధాముని రాముని న్బ్రతి
ష్ఠించెదఁ బూజ్యరాజ్యమున శిష్టజనానుమతుండ నై యను

ష్ఠించెద సద్వ్రతంబులు విశేషధృతి న్స్వకరంబుగా నధి
ష్ఠించెద సంతసం బెసఁగ దివ్యసువర్ణసువర్ణహార్మ్యముల్. 9

వ. అనిన విని యద్దశరథునకుం దదీయమంత్రిపుంగవు లఖిలజనానుమతంబు వడసి యి
ట్లనిరి. 10

క. ధాతవు విద్యలకు న్నాం,ధాతవు విక్రమసమృద్ధి దాతవు శుభసం
ధాతవు జనముల కివ్వసు,ధాతల మేలితవు తొంటిధరణీపులక్రియన్. 11

వ. ఒక్కనాఁడు నీయందు గోరంతకొఱంతఁ గంటిమే యని పలికి మఱియును. 12

ఉ. నీవు మహానుభావుఁడవు నీతివివేకవిశారదుండవుం
గావున నిట్టిసత్సుతులఁ గాంచి సుఖింపఁగఁ గంటి వీరలుం
దేవసమాను లగ్రజుఁడు దీర్ఘభుజాబలుఁ డార్యలోకసం
భావితుఁ డీకుమారకునిఁ బట్టముఁ గట్టఁ దలంపు టొప్పగున్. 13

ఆ. పట్టభద్రు రామభద్రుఁ గనుంగొని, యుల్లసిల్లుచుఁ దదుత్సవమున
నఖిలజనులు నేము నలరుదు మీవు ను,జ్జ్వలుఁడ వగుదు వట్లు సలుపు మనఘ. 14

వ. అని తనమనంబున కనుకూలంబుగాఁ బల్కుటయు నమ్మహీవిభుండు. 15

గీ. చెలఁగి శ్రీరామపట్టాభిషేకమునకు, వలయుసంభారములు దెండు వలను మెఱసి
యేతదుత్సవ మెఱిఁగింపుఁ డెల్లవారలకు నొనర్పుఁడు పురము నలంకృతముగ. 16

వ. అని చెప్పి యంతఃపురంబునకుం జనుటయు నమాత్యులు. 17

శా. రంభాస్తంభము లెల్లచో నధికచిత్రస్ఫూర్తిఁ గల్పించి నూ
త్నాంభోజోత్పలమాలికల్ మెఱపి వేశ్యాలాస్యము ల్మెఱఁ బ్రో
జ్జృంభత్కాంచనభద్రకుంభతతి నక్షీణస్థితి న్నిల్పి గా
జంభారాతిపురావధీరణలసత్సౌందర్యయుక్తంబుగన్. 18

వ. మఱియుం బరమశోభనంబుఁ గావించి యప్పురవరంబు వినూతననికేతనకేతనం బై,
పూతానీతపుణ్యనదీతోయాన్వితం బయి విమల కమల కమలాకర కమనీయ కమలా
కరం బై యనూనోద్యాన వనఘనోపవన పవన మనోభిరామం బై దేవమానవతీ సమా
నమానినీమానితం బయి మధురమాగధగానంబులవలనను, మహోత్సవాలోకనాగత
జనపరస్పరాహ్వానధ్వానంబులవలనను, భేరీమృదంగాదిమంగళస్వానంబులవలనను,
జృంభితమదకరిబృంహితధ్వానంబులవలనను, బూర్ణిమాసుధాపూర్ణభానూదయ
సమయాఘూర్ణమానార్ణవం బన నిర్ణయింపం దగి యింపు దళుకొత్తుచుండె నంత
నొక్కశుభదినంబున. 19

గీ. గురునియోగతి రఘువంశ్యగురుఁడు రామచంద్రుఁ డతివేడ్కఁ జానకీసహితుఁ డగుచు
నలఘుతరనక్షత్రపూతాంబువులను గడుఁ బ్రియంబునను మంగళస్నాన మాచరించె.

క. తా నపుడు వొలిచె మానిని, ధాముఁడు కృతపుణ్యతరవిధానుఁడు శుభసం
ధానుఁడు ధౌతాంబరపరిధానుఁడు సౌమిత్రిసన్నిధానుఁడు మిగులన్. 21

వ. అయ్యవసరంబున మంథర యను దాది తనదొరసాని యగు కైకకడకుం జని ససంభ్ర
మంబుగా నిట్లనియె. 22

క. పతిఁ గార్యగతి నెఱుంగక, యతివా పతి నీకుఁ గూర్చు ననుచు మిగులన
మ్మితి పతిమతిహీనవు నను, సతి సవతిసుతుండ యేలు మహిమోజ్జ్వలుఁడై. 23

వ. అని పల్కి వెండియు. 24

మ. పతి కౌసల్యకుఁ గూర్చి తత్సుతునకుం బట్టంబు గట్టంగ ను
ద్యతుఁడై యుండుట తెల్లమయ్యె సపత్నీయత్నోద్భవం బుర్వరా
పతిగాఁ జూచెను వంత పెద్ద భరతుం బట్టానకుం బాపి దు
స్థితినొందించిన గుండుపుత్రుఁ గనన సీవారి రికంటెం జెలీ. 26

చ. వరములు తొల్లి నీకుఁ జనవల్లభుఁ డిచ్చెను రెండు వానిలో
భరతుని యూర్జ్యరాజ్యపదబంధురుఁ జేయుట యొండు కానలో
ర్వరఁ బదునాలుగేండ్లజినవల్కలము ల్ధరియించి జానకీ
శ్వరుఁడు చరించుటొం డివి ధ్రువంబుగ నొండు దొఱంగి వేఁడుమీ.

చ. అన విని కైక చిత్త మురియాడఁగ నిట్లను మంథరా ధరా
వనమున గర్భిపుత్రికు వశ్యముఁ బూన్పక మాన నేర్చునే
మనుజవరుండు నీ వనుక్రమంబున నేఁడుట నాకధర్మమై
నను ఒతిఁ జేసి యుద్విధమున నొక్క మోడక మాదలించెదన్. 27

వ. అని పల్కి దైవప్రేరితయగుటం జేసి ధర్మంబుఁ దలంపక. 28

సీ. ధవుఁ జేరి మేదినీధవ భవత్ప్రభా, న్యాసుతు శ్రీరాము నడవిలోఁ జ
తుర్దశాబ్దంబులు దుర్గతి నొందంగఁ, బంపి నాపుత్రకు భరతు నిఖిల
రాజ్యంబునకు నిద్ధరమణుని గావింపు, మీవు రెండు వరంబు లిచ్చినాఁడ
వెఱుఁగుము తొల్లి నీ విటుఁ జల్పి తగుకీర్తి, వడసి కృతప్రతిజ్ఞుఁడవు గమ్ము

ఆ. భానుకులులు రాజ్యహీనంబునకు నైన, దరము గాని యాపదలకు నైనఁ
బ్రాణభయద మైనప్రథనంబునకు నైన, వెఱవ రనృతమునకు వెఱచినట్లు. 29

వ. అని యడుగుటయు నప్పలుకులు ములుకులక్రియ నలుకువవెట్టుటయు వసుమతీపతి
యమ్మహీవిభుండు. 30

క. కైక వినుము రాముని లోఁ, గైకవినుతనామ నడవి కనుపు మనుచు నీ
కై కడఁగి యొరుల నెడనుడిఁ, గైకొనఁగాఁ దగునె కూర్మిరక్కమ్ము గాదే 31

మ. ధనము ల్వేఁడిన వేఁడగాఁ దగుసుతున్ ధాత్రీతలం బేలఁగో
రినఁ గోరందగు నీవు నీకు సుతుఁ బ్రీతి న్వనా ల్వేయఁజూ
చినఁ జూడందగుఁ గాక వారిజముఖీ చిత్తంబు భగ్నంబుగా
మునివృత్తి న్వనవాసిఁ గాఁగ రఘురామున్వేఁడ నీ కర్హమే. 32

క. మునివృత్తిం గానల రా, మునివర్తింపంగఁ బనిచి మునుకొని యిఁక నే
మనియెద తాల్మి నిలిపి యే, మని యెద నేమని యెదను రఘుశిరో నిన్నున్. 33

వ. అనుటయు నక్కైకయరాజనందన. 34

క. నేర్చిన యక్కార్యసత్యముఁ, గూర్చితి నీవనినయట్లు కొంకక యిడఁగా
నోర్చెద వని నమ్మితి నిను, జర్చింపఁగ నైతి మును వృథావచనిగాన్. 35

ఉ. అక్కట కోసలాత్మజకు నాపుడ వైనను దుఃఖవార్ధిలోఁ
ద్రొక్కఁదలంచు సాహసివి తోయజమిత్రకులీను లేక్రియు
న్నిక్కముఁ దప్పఁద్రొక్క రవనీశ్వర నీవొకరుండ దక్క నీ
వెక్కడ సత్యవాక్య మది యెక్కడ కొంచితి మానినీప్రియా. 36

క. అగ్రసుతు రాము విభవస, మగ్రుని గాంచి బ్రదుక మన సయ్యె నభ
స్యగ్రసితోగ్రమహోశ్వా, సాగ్రంధి నీకు నిక్క మది యిం పగునే. 37

క. అని తనుదూలెడుపలుకుల, తన పుత్రుఁ దూలుటయు విను మూతం బగునిష్టు
ల్కినిచినఁ జేష్టలు తప్పి నృప [illegible] భూ[illegible] లుడిగి ప్రాణపడియుండెన్. 38

వ. అంత నక్కడ రామచంద్రుం గనుంగొని వసిష్ఠుండు పట్టాభిషేకసమయం బాస
న్నం బయ్యె దశరథుం డేలతడసెనో యరిగి యతనిం దోడ్కొని రమ్మనుటయు నతండు.

ఉ. గారవ మొప్పఁ దండ్రి కెరఁగం దది యాజ్ఞఁ బరిగ్రహించు శృం
గారరసంబు దేహమునఁ గాంచి విచిత్రలసన్మనోహరా
గారముఁ జేరి యాందొరఁగా రతనంబులు గూర్చియున్న బం
గారపుఁ ద్రైవెఁ దనువు గాంచి యవెట్టిఁగ నందు భూపతిన్. 40

క. కనుఁగొని నటి కైకం గనుఁ, గొని జనయిత్రి యి దేమి ఘోరపుశోకం
బున భూపతి మునిఁగినవాఁ, డని యడిగినఁ గైక నిర్ఘృణమతి యగుచున్. 41

క. మనమున నించుకయేని దూ, నను మానము మాని పలికె నని కామఁడ వై
విను తనయా వినుతనయా, వినిచెద నేతద్విధము సవిస్తరఫణితిన్. 42

ఆ. నాకుఁ దొల్లి మీ జనకుఁ డిచ్చినవి రెండు వరము లందు భూమిభరము భరతుఁ
బూన్చు టొకటి నీవు పూని చతుర్దశాబ్దంబు లడవిఁ దిరిగివచ్చు టొకటి. 43
క. సమయం బగుడు వరద్వయము వేఁడిన నిలుఁడు నగపతి నై యీ క్రియ మౌ
నముఁ బూనియున్న వాఁ డని, దమశ్రుతి యొసంగఁ జెప్ప దయ్యాన మఱియున్. 44
క. శ్రీ దొరఁగి యొకట వనములకోఁ దిరుగుట నీకుఁ దొలిగలుగుట స్మిను బు
త్రా దివిజులు వొగడఁగఁ బితృదేశము సేయుటలయు నవకాముఁడ వై. 45
చ. అనవుడుఁ గైకఁ జూచి పరమాదరణంబున రాముచంద్రుఁ డి
ట్లను జననిత్రి నాకు జనకాజ్ఞ యొనర్చుట మేలు నాకుఁ ద
మ్ముని వసుధాభరంబునకు ముఖ్యునిఁ జేయుట యెంతకంటె మే
లనఁ దగుఁ గాన కాంతరవిహారము మూఁడవ మేలు మాడఁగన్. 46
వ. అని జనకుదెసఁ గనుంగొని. 47
చ. ఇతఁడు ప్రతిజ్ఞ దప్పిన మహీశ్వరుల పెల్ల వడంక దే సరి
త్పతి జల మింక దే గతవిభాస్థితిఁ బ్రొద్దిశఁ బ్రొద్దు గ్రుంక దే
మతి ననుమాన మించుక యుమాని చతుర్దశవర్షము ల్వన
క్షితి విహరించి మించి కృతకృత్యుఁడ నయ్యెదఁ బోయివచ్చెదన్. 48
వ. అని యంత నిలువక. 49
చ. జనకునిసత్యవాక్యము ప్రసన్నత మయ్యెడఁ గాంచు రత్నభూ
షణవసనస్రగాదికవిసర్జితుఁ డై యజినోత్తరీయము
ల్బనుపడఁ జేసి యంగమున భస్మముఁ బూసి జటావిభాసి యై
ఘనవనవాసివేషము వికారము లేనిమానసంబుతోన్. 50
ఆ. తాల్చి కైకఁ బిల్చి తల్లి యే బ్రహ్మచర్యవ్రతంబు మెఱయ నరణ్యభూమి
సమయసమము లొప్పఁ జరియించి వచ్చెద, నను మఁ బలికి వెసఁ దదాజ్ఞ వడసి. 51
క. అంతికమున వంత న్వ్వవ, శాంతఃకరణుఁ డగుజనకునంతికమునకు
న్నంతసమునఁ జని యమ్మహీకాంతుని వీడుకొని మ్రొక్కి కదలెను వెడలన్. 52
క. రాముని మునివేషముఁ గని, సౌమిత్రి విశేషరుట్కషాయితముఖుఁ డై
భూమీశు దెసకు నదర, శ్రీరాముఁడు వారించి యనుజునకు ని ట్లనియెన్. 53
చ. ఎటు తెగితయ్య లక్ష్మణ యహీనుఁడ వయ్యు విషాదు లాడఁగా
నిటుఁ దగునే కదా యనుచు నెంతయు శాంతునిఁ జేసి తమ్ముఁడా
యటవిఁ బితృప్రదిష్టసమయాబ్దములం ద్రుటికాలమట్లు నె
క్కటి విహరించవచ్చెద సకంపిత నావుడుఁ గంపితాత్ముఁ డై. 54

క. అన్నా నాయనుగమనం, బున్నీ వొడఁబడక, రాకు పొమ్మన్న విషం
బున్నమలి విడుతుఁ బ్రాణము, లన్న నతఁడు హృదయమాదరార్ద్రం బగుచున్. 55

గీ. రామచంద్రుండు సౌమిత్రి రాక కెట్టకేల కొడఁబడి యాతనికేలు గేలఁ
గీలుకొల్పి భయంబు నీకేల నిన్నుఁ, బాసి చరియింప నేర్తునే భరితవినయ. 56

వ. అని యూఱడిల్లం బలికిన నతండు సంతసిల్లె నయ్యవసరంబునఁ దద్వృత్తాంతం బంతయు
వినుటంజేసి. 57

చ. నడుము నసియాడ వేనలి ఘనం బయి వీపునఁ దూలియాడ మో
ముడుపతి మేలమాడ నధరోష్ఠము బింబముఁ బంతమాడ మె
చ్చొనఁగతిఁ గర్ణికారుచివిశేషము చెక్కులఁ జిందులాడఁ బే
రడుగుల వచ్చెఁ జిత్త మురియాడఁగ నీక మహీజ చెచ్చెరన్. 58

వ. ఇట్లు వచ్చిన ప్రేయసిం గటాక్షించి. 59

క. పితృవానతి సెల్లింపఁగ, సతివా విను పదియునాల్గు వర్షంబులు స
మ్మతి వనవాసముఁ దగ సల్పి తిరిగి యేతెంచెద విలపింపకు మబలా. 60

చ. అనుటయు సీత నీకుఁ బితృవానతి సేఁతయు నాకు భర్తృపా
వదలినసేవయుం బరమధర్మము లిట్లన రాదు నీవు నా
యనుగమనం బొడంబడని యప్పుడ మృత్యువు నొందినదైన నీ
యనుగమనంబుఁ దప్ప విప్రులాదిక భూతగణంబు సాక్షిగన్. 61

క. నాయనుగతి కొడఁబడుము వి, ధేయను గోపంబుఁ దక్కి తెలియుము విను తను
ఛాయను బోలిన జాయను, బాయను ధర్మంబె నీకుఁ బరమవివేకా. 62

క. అని వెచ్చనూర్చి మంచుఁగడిన నెంతయుఁ దేజమేది డిందువడినప
ద్మనిభం బగు మోమును వాడిన, మోవియుఁ గగ్గి తల్లడించుచు నుండెన్. 63

క. మగనికడ మెలఁగుమగువకు, నగపడ విల నెంతలేసియాపద లైనన్.
మగనిం బాసినమగువకుఁ, దగుసౌఖ్యము లెన్నియును వృథాగతి నుండున్. 64

వ. ఇవ్విధంబున. 65

ఉ. కన్నుల శోకవేగమునఁ గాలువగట్టెడు బాష్పధారలం
జన్నులకుంకుమం దడుపు జానకిఁ గన్గొని మానవేంద్రుఁ డో
యన్నులమిన్న నిన్ను విడనాడఁగ నాడుట కాదు కాన నా
పన్నత నొందఁజాల వనిపల్కుతి నింతులు వంత కోర్తురే. 66

క. అని పలికి సీతరాకకు, ననుకూలత దోఁపఁ బలికి యరిగి సుమిత్రా
తనయజనకతనయాయుతుఁ, డనఘుఁడు శ్రీరాఘవుండు నిజాంబికలనికిన్. 67

ఉ. క్షత్రియమిత్రగోత్రుఁడు ప్రశస్తచరిత్రుఁడు రామమూర్తి సౌ
మిత్రియు ధాత్రిపుత్రియును మేకొని రాఁ జని కాంచె నత్స్యర
స్వాత్రికఁ బ్రాణవాయుకృతశుద్ధయశోమగధావనీశస
త్పుత్రికఁ జేతనాత్తమణిపుత్రికఁ గోసలరాజపుత్రికన్. 68

వ. కనుంగొని నమస్కరించి. 69

చ. కరములు మోడ్చి తల్లి పినతైకకుఁ దోల్లి కరంబు నెయ్యఁడై
వరములు రెండొసంగె జనవల్లభుఁ డాయన యుప్పుడేఁడె రా
జ్యరమదొరంగి యే నడవిచక్కటి వర్రిల భూతధాత్రికిన్
దొర యనఁగాఁ బ్రభూతభరతుం భరతు న్నియమించునట్లుగన్. 70

క. వేఁడిన నమ్మాటలు చెవి, చూఁడినయట్లయిన నృపుఁడు సుడివడియెడు నా
తోఁ డాడినమాటకు నీ, రేడేఁడులు వనిఁ దిరిగి తిరిగి యేతెంతున్. 71

క. అమ్మా నెమ్మది నించుక, యుమ్మలికము మాని ధైర్య మూఁదు మనుఁడు వా
లమ్ము లగుచు నవ్వాక్యౌచ, యుమ్ములు నాటుటయు వివశయై యిట్లనియెన్. 72

ఉ. యోగ్యము గాఁగ నీవు మహిమోజ్జ్వలలీలఁ గృతాభిషేకసౌ
భాగ్యము నొందఁగాంచుటకు భాగ్యము గల్గనటంచు నున్నచో
యోగ్యమకూలవర్తనకు నోర్చి విశేషసుఖంబు లెల్లనై
రాగ్యము పెర్మి వీడి నగరం బిటు వెల్వడఁజూడఁ గల్గెనే. 73

క. సమ్మతిఁ దాప మ్ముడిపి క, రమ్ముల లాలించి సత్సరణి మెలఁగిన దో
షమ్మెటుఁగఁ డనుచు నెమ్మది, నమ్మంగా రాదు రాజనామమువాన్. 74

వ. అని పలికి కరంబులు విదుర్చుచు నిట్టూర్పు నిగిడించి కైక నుద్దేశించి. 75

కమలవిలసితవృత్తము.

అధిపతి తనవశుఁ డని తగునే ని, న్నధికభయద మగునడవికి నంపం
బ్రథితయశముఁ జెఱుపఁ దలఁచెనే దు, ర్విధివిలసిత మెటు వృథ యగుఁ బుత్రా.76

సీ. ధర్మనాశముఁ గ్రూరకర్మం బటంచుఁ గొంకక నెట్లు వరములు గైక వేఁడె
నాలిమాటలకు లోనై నీవు కానకుఁ, బోవంగ నె ట్లోర్చె భూవిభుండు
అడవికి నిను బంపు టన్యాయ మనియుత్తి, చెప్పంగ లేడె వసిష్ఠమౌని
సకలసౌఖ్యముల కాస్పద మైనలక్ష్మి వి, సర్జింప నీకేల సాహసంబు

గీ. అనుచు వెచ్చనూర్పు హా యని పలవించు, దైవమా యటంచుఁ దల్లడించుఁ
గరముఁ గోపగించుఁ గౌసల్య పుత్త్రవి, యోగశోకమునకు నోర్వలేక. 77

వ. మతియుం బ్రేమాతిరేకంబునం గుమారుం గనుంగొని. 78

క. రమ్మని చేరం జూడఁగ,నిమ్మని నెమ్మోము కైక కిదిదోసమగున్.
జుమ్మని నమ్మఁగ నయ్యెడఁ, బొమ్మనియెనె నిన్ను భూవిభుండు కుమారా. 79

ఉ. హారము లొత్తి కందు భవదంగము లిప్పుడు నిద్ర లేక నా
హారము మాని కాననవిహార మొనర్చిన నెట్టులోర్చు నా
హా రమణీమణీగణమహారమణీయవిలాస దైత్యసం
హారముఁ గోరి పోయెద వహర్పతితేజుఁడ వేమిసేయుదున్. 80

వ. అని ప్రలాపించుచు. 81

క. మ్రొక్కిన లక్ష్మణుఁ గనుఁగొని, యక్కునఁ గదియించి తమ్ముఁ డాయడవులయం
దొక్కరుఁడు మెలఁగలేఁ డని, నిక్కము మీయన్నతోఁడ నీవు నరిగెడీ. 82

క. లక్ష్మీవంతుఁడు రాముఁడు, లక్ష్మిం బెడఁబాసి కానకు నేగెడుచో
సూక్ష్మమతి నీవు నేగుట, లక్ష్మణ యిది భ్రాతృవత్సలత్వము గాదే. 83

చ. అనునెడ సీత మ్రొక్కి వినయంబు నయంబు భయంబు మీఱ నే
మనుపతితోడ నేగెద ననుజ్ఞ యొసంగు మటంచు వేఁడ నీ
జనకుఁడు గూఁతు రామునకు సమ్మతిఁ బెండిలిఁ జేసినాఁడ నే
నని ముదమందు మీరు మునులై యిటుఁబోవు టెఱుంగఁ డేకదా. 84

ఉ. వహ్నిశిఖాసదృక్ప్రథుగభస్తిచయాన్వితుఁడై నిదాఘము
ధ్యాహ్నములం బ్రతాపము నహర్పతి జూపఁగఁ జక్రవర్తినీ
చిహ్నము లింత లేక దృషఁ జేడ్పడి కంటక చక్రివర్తినీ
చిహ్నిత మైనమేనునఁ గృశించెదె నీపతి నిన్నుఁ జూడఁగన్. 85

వ. అని మఱియు ననేకవిధంబులం దల్లడించు కౌసల్యం గనుంగొని యుచితవచనంబుల
మనస్తాపోపశమనంబు గావించి. 86

క. తల్లడ మేల విధికృతికిఁ, దల్లీలలు చిత్రములు ముదంబులు ననుచుం
దల్లి నిటు వీడుకొని పిన్నతల్లిం గులకామినీమతల్లిం గనియెన్. 87

వ. ఇవ్విధంబునం బ్రియానుజప్రియాసహితుఁడై చని కాంచి నమస్కరించి రాజాజ్ఞ
యెఱింగించి కరకమలంబులు ముకుళించి వెండియు. 88

ఉ. మ్రొక్కినరామచంద్రుఁ గని మోదము దక్కి సుమిత్రపుత్రి నీ
వెక్కుడఁ బాసి కారడవి కేగిన మానసమూర్ఛఁ దల్లి నీ
దిక్కున నైనశోకమునఁ దీనత నొంది కృశింపకున్నె యే
దిక్కును లేక దావదగ్ధదిశేందుసమంచితాననా. 89

వ. అని మఱియును. 90

సీ. కువలయంబున శాంతిఁ గూర్చుచు నిజ విరోధునిఁగ భావింప రాజునకుఁ దగునె
యాడుమాటలఁ గంప మంది మహీభృద్వ్యూహ కిలఁ గడు చుల్కఁదనము తగునె
ప్రజలలో నగ్రసంభవు ముఖ్యునిఁగ నెఱుంగకయున్న దాతకుఁ గలదె కీర్తి
దానవారుల మించు దానకళాత్మకత్వము వహించుట సార్వభౌమునకును
గీ. దగునె యీదుర్విచారంబుఁ దలఁగఁ డేని, యీసుమంత్రుఁ సుమంత్రకుఁ డనఁగఁ దగునె
యీవు గుణరహితు నిట్లు నీసుమాలి, యీకరణి నిల్లు వెడలుట నీకుఁ దగునె. 91
వ. అనిపలికి యనంతరంబున లక్ష్మణుం గనుంగొని గాఢాలింగనపూర్వకంబుగా నాశీర్వ
దించుచు. 92
క. జనకసుత నన్నుఁగా మీ, జనకునిఁగా రామభద్రు సాకేతముగా
వనమును దలంపు మేగుము, మనమున నొకసంశయంబు మానుము పుత్రా! 93
శా. క్షుద్రాభీలమృగారవాన్వితము రక్షోభికృతం బాకుభు
క్ఛిద్రాకీర్ణముఁ జీర్ణపర్ణబలిభుక్ఛన్నం బరణ్యంబున
న్నిద్రాహారవిసర్జితుండ వగుచు న్వెల్లప్రొద్దు న్మహో
న్నిద్రారాధనతత్పరుండ వగుమీ నీయన్న హర్షింపఁగన్. 94
వ అని బోధించి కోడలిం గుసుమకోమలిం గనుంగొని. 95
క. దానవసంకులములు గజ,దానవసుధుపంకిలములు దుర్గహనము లు
ద్యానవనంబుల నుఱికెదు,దాన వెటుల సంచరించు దానవు సాధ్వీ. 96
క. విను మొకతతి వసుహీనతఁ, గనఁబడినను గువలయంబుఁ గారించువిక
ర్తనుఁ డైతాపము నొందించిన దైవము గాఁగ నిను భజింపఁగవలయున్. 97
వ. అని యుపదేశించి కాననగమనోచ్చణు లగుసీతారామలక్ష్మణులం గనుంగొని. 98
క. ఇంపగు రాజ్యసుఖంబులు, సంపదలును విడిచి యడవిఁ జని యందివురు
ల్దుంపలుఁ గాయలు నాకులుఁ, దెంపితినం డనుచు నొసఁగిరి స్నేల వెటా. 99
వ. ఇట్లు నెలవొసంగి వెచ్చనూర్చుజనయిత్రి సుమిత్రవీడ్కొని చిత్రచరిత్ర యగుధాత్రీ
పుత్రియు సౌమిత్రియుం దోడగా నమిత్రగోత్రలతాలవిత్రుండును, మిత్రగోత్రపవి
త్రుండును, గోత్రామరసుత్రామాద్యమరసంస్తోత్రపాత్రుండును నగు దశరథు నగ్ర
పుత్రుండు సుమంత్రసారథికం బగురథం బధిష్ఠించి చిత్రాసంబుగ నరణ్యయాత్ర
గావింప నుద్యోగించె నవసరమ్మున నున్నమ్మనఁ గల సమస్తజనమ్ములు నెట్టన
నొక్కపెట్టు నతనిం జుట్టుముట్టి పెట్టినసొమ్ములుం గట్టినపుట్టమ్ములు నెఱుంగక
బిట్టుమూర్ఛిల్లుచు, హాహా యింతపుట్టునే యనువారును, కైక రట్టడి కట్టాడిఁ గట్టునే
యనువారును, రాజు న కించుకయేని నక్కటికంబు వలదే యనువారును, నింతవింత

కలదే యనువారును, రాముం డింతసాహసుం డగునే యనువారును, వారింపక గురుం డుపేక్షింపఁ దగునే యనువారును, మోమోడెడువాఁడు గాఁడు లక్ష్మణుఁ డిట్లు పోవచ్చునే యనువారును, భరతుం డెఱుంగఁ డెఱింగిన నింత రానిచ్చునే యనువారును, దెఱవంగూడి తెర వెఱుంగని యడవుల నిడుములం బడుటయెంతయు మోసం బనువారును, మహానుభావుం డితనికి వనవాసం బనాయాసం బనువారును, జానకీసాధుచరితం బింతయొప్పునే యనువారును, దైవకృతంబు దప్పునే యనువారును, వీరలం గనుంగొన్నం బగవారికైన వగలు మిగులమన్నే యనువారును, సుమంత్రుం డీమర్మంత్రంబు వారింపమి చన్నే యనువారును, దెలియ దీతనియభిప్రాయం బనువారును, యశంబు శాశ్వతంబు ప్రాణంబు తృణప్రాయం బనువారును, ధరణిం బడి పొరలువారును, ధరణీశ్వరుం గెరలువారు నై యేము నీతోడ వార మిదె నిన్నుం గూడ నేతెంతుము గా కిప్పురంబున నుండ నేర్తుమే యని యందఱు నేక నిశ్చయంబున దాశరథి వెంబడించి రయ్యవసరంబున. 100

చ. దశదిశలన్ యశంబు విశదం బయి పర్వ వనంబునం జతు
ర్దశసమము ల్వసింపఁ బ్రియదారసహోదరసంయుతుండు గా
దశరథసూనుఁ డెంతయు ముదంబు ఘటిల్లఁగఁ బౌరు లెల్ల దు
ర్దశదురటిల్ల నిట్లు పురరాజము వెల్వడ నిర్గమించుచున్. 101

వ. దశరథుం డధర్మనిర్భీకం బైకం గనుంగొని. 102

ఉ. పాపము కట్టికొంటివి నృపాలశిఖామణి రాము నిక్కడం
బాపఁగ నూహచేసితివి భార్యవె మృత్యువ వీవు నాకు నీ
పాపఁడు గాఁడె యాతఁడు కృపాపరతంత్రుఁడు భక్తియుక్తుఁడుం
బాపవిదూరుఁ డింక నగపాటు కరంబు భరంబు మానినీ. 103

క. నముచిరిపుతుల్యు రాము న్వనమునకు ననిచితివి యాదినము మొదలుగ మో
సముఁ జేసిన నీదునివాసము చెంతకు రాను నే నసముచితచరితా. 104

మ. అని తద్గేహము నగ్నిలగ్న మగు గేహంబు న్విసర్జించు భీ
రునిచందంబునఁ బాసి పోవుత మహారోషంబునం జేసి కా
ననివాసంబుగఁ జేసి నన్నధికచింతాసాగరాంతర్నిమ
గ్ననిఁగాఁ జేసితె నీ సితేద్ధయశముం గుప్పించితే దిక్కులన్. 105

వ. అని మఱియు ననేకంబు లగువిధంబులం బలవించు. 106

చ. దశరథుఁ డడ్డు రాముని రథస్థునిఁ గన్గొని పుత్ర కామినీ
సహితుఁ డితఁ డంచు నన్ను నలుపఁదగునైనను ప్రాణధారణా

వశతఁ గృశించు తండ్రిఁ బితృవత్సల కావఁగ రాఁగదయ్య యా
ర్వీశ మదమాదిసద్గుణగరిష్ఠత నీసరి గారు మానవుల్. 107

క. భీకర మమితవినష్టప్రాకారము గరీంద్రహస్తశీకర ముఱుద
రీకరము కాననము ప్రాకారము మృగాకరము భరము చరియింపన్. 108

వ. మఱియును. 109

లయగ్రాహి.

ఘూకము సముచ్ఛ్రితమధూకము భయంకరశమీకము మహోద్ధృతదనేకము జలన్ని
ర్మోకము సమావృతవనౌకము ప్రభూతమతకోకము ద్వీపివ్రజసమీకము గరీంద్రో
ద్రేకము మహామదద్విపదనీకము భుజంగయుతరోకముఁ ప్రచంక్రమణకోకము విరహ్వా
లోకము రుకాననము నోకముగఁ జేసి యిటు శోకముల ముంచి జనలోకము గృశింపన్.

సీ. కటకటా కంటకోత్కటకుటోత్కరములు, పాదలు మవ్వంపుఁబూఁబోదలె నీకు
నుష్ణకరోష్ణకరోచ్ఛాదితాశ్మము, లబ్జమైన పఱుపులే పట్టె నీకు
ననువొందు మంగళహారతు లొసఁగఁడు, గోతులే కోఁతులు గుజ్జు నీకు
దుష్టచేష్టాప్రతికృష్ణాశరుల కోడిగములు సిద్ధపుటాడిగములె నీకుఁ

గీ. ఛాయఁడు తొలంగుఁ డని బరాబరులు సేయు, బంట్లె కటుదుండగపుటెల్లుబంట్లు నీకు
డంబుమీఱిన మణిఖచితంబులైన, గృహములే నిఁదితపుగొండగుహలు నీకు. 111

క. వినుతగుణ నీకుఁ దలఁపే, శ్మశానవాసముఁ గూర్చెఁ గడు నసాధ్యము గలదే
విను శర్కర మెసఁగిననోటను చేదు భుజింపఁజేయు టక్కటవిధికిన్. 112

సీ. ఘనశివాలాపము ల్విని సంతసిలు నీవు, ఘనశివాలాపము ల్వినియె దింక
మావుల నెక్కి క్రమ్మరుదు నీవు పండ్లకై, మావుల నెక్కి క్రమ్మరిచె దింక
గోపురంబులనీడఁ గూడియుండెడి నీవు, గోపురంబులనీడఁ గూడె దింక
స్వర్ణోటజంబులఁ జరియింపఁ దగు నీవు, పర్ణోటజముల పాల్పడియె దింక

గీ. వారల మొకించుకయు లేక రాకుమారు, లెలమి సేవింపఁ బెంపు వహించు నీవు
వారు లాగిరాల భయదప్రదారువార, మలమికొనఁ గంపము వహింతు వనభు యింక

ఉ. నీముఖచంద్రమండలవినిర్గతసుస్మితకాముకీరుచి
స్తోమము నీమృదూక్తిపరిశుద్ధతయున్ భవదంగకస్ఫుర
చ్ఛ్యామలయుం ద్వదీయజలజాతవిలోచనసౌష్ఠవంబు శ్రీ
రామ గుణంబు గొన్న మునిరాజియు మోహము నొందకుండునే. 114

క. వాత్సల్యమహిత నిను సాంవత్సరికులు దొల్లి చక్రవర్తి వగుదు సా
వత్సమున వై చతుర్దశవత్సరములు నడవిఁ దిరుగ వలసెనె నీకున్. 115

క. అన్న సుమిత్రాసుత మీ, యున్న ధరిత్రీసుతాసహాయత వనమం
దున్నయపు డేమఱక కొలు, వన్ని దరిగెదవు ధైర్యవంతుఁడ వగుటన్. 116

వ. అనిపలికి కోడలిం జేర్చి. 117

క. రాలచ్చి విడచి యేడుకు, రాలవజీరుఁడు గ్రాల ఱాలనునిప్పు
ల్రాలను విహరింపను జవ, రాలా నీ వేమి పేదరాలవె చెపుమా. 118

వ అని మఱియుం బరిభ్రమితాంతరంగుం డగు నమ్మహీకాంతుండు. 119

ఉ. వేగము గాఁగ నేగురఘువీరుని వీరగపాటు లేమిఁ జిం
తాగిలితాంతరంగగతిఁ దద్రథకేతనదీప్తిఁ గాంచుఁ ద
ర్చ్చి గనరామి వేదనను జెంది తదుద్ధతధూళిఁ గన్గొను
ద్రాగముమీఱఁ దద్రథపరాగము గానక వంతఁ జేద్వడున్. 120

గీ. మఱియుఁ బెక్కుగుగతుల నమ్మనుజనాథుఁ, డగ్రభార్యావరసతీసహాయుఁ డగుచుఁ
జిత్తమున నుత్తలము గదుఁ గ్రొత్తసేయు, నుల్లముడుకఁ బ్రలాపించుచుండునంత

మ. ఉమకుం డేత్రికిఁ జౌరులార వనవాసోద్యోగమంచుం గడు
న్నుడువ న్మానక వెంబడింపఁగ సుమంత్రుం డెంతయు న్వంతఁ బెం
పడరం జయ్యనఁ దేరు ద్రోల రఘువంశ్యస్వామి శ్రీరాముఁ డ
ప్పుడరణ్యంబున కేగె సానుజుఁడు భూపుత్రీసమేతంబుగన్. 122

చ. చనుచెనెడ సౌరభంబు వెదచల్లఁగఁ జల్లనిగాలి తెమ్మెరు
రొక్కవఁ గొనలేనివాగ్గమునకు న్నిలయుం బగుదాని మీనపా
కనిబిడపుండరీకజలకాకబలాకసమీకచంచరీ
కనినదకోకకోకనదక్రమతగం బగుదాని నెంతయున్. 123

ఉ. పావనచారుజీవనశుభం బగుదాని సమస్తజంతుసం
జీవన మైనదాని మునిసేవిత మైనతటంబుదాని రా
జీవనటున్మధువ్రతవిశేషరుతాకవితోల్లసద్ద్రుమీ
చీవృత మైనదాని సరసీమణి నత్తమసాతరంగిణిన్. 124

వ. కనుంగొని తత్తీరలతాకుంజపుంజంబు లవనిజకుం జూపుచు రాముండు వెండియు.

సీ. అవలోకనము సేయు కువలయానందంబు, లీవనతమసావనీవనములు
చూడు ప్రవాళసంశోభితంబులు దగు, నీవనతమసావనీవనములు
గనుఁగొను మెంతయుఁ గమలావనోక్షము, లీవనతమసావనీవనములు
సుదతి వీక్షింపుము సుస్వాదుఫలదంబు, లీవనతమసావనీవనములు

గీ. కుసుమసుకుమారగాత్రి విపులసారసహితములు, తెలియు మీవనతమసానదీవనమ్ము
లనుచుఁ గాంతకుఁ దెల్పుచు నచట విశ్రమించెఁ బౌరసుమంత్రసౌమిత్రు లల.

వ. అంత.

ఆ. కాంతతోన భయదకాంతారమున నిజాన్వయుఁడు తిరుగఁ జూడ వచ్చునెట్టు
లని యుద్విగ్నుఁ డయ్యె నన గ్రుంకెఁ బద్మినీకాంతుఁ డంశుమాలి కాంతిమాలి.

క. అట్టియెడఁ దమమనంబుల, ముట్టిపశోకాంధకారమునకు మెఱుంగు
ల్వెట్టి తమ మదరఁ జీఁకటి, చెట్టులక్రియఁ దోఁచెఁ దరువిశేషములెల్లన్. 129

వ. ఇట్లు నిశాసమయం బగుటయుం గృత్యంబులు దీర్చి తత్తరంగిణీపయఃపానం బుచేసి
బరమానందంబు నొందుచు లక్ష్మణసంకల్పితం బగుపర్ణపర్యంకంబున ...
[సీ]తాసహితుండై సుఖనిద్రితుం డయ్యె సుమంత్రుండును దక్షిణ పార్శ్వ ...
ద్గుణపాషాణపర్ణ నిజబాహుదండంబులు శయనోపధానంబులుగా ... నిద్రితు
న్నంత నంతరాత్రంబున నరేంద్రుండు మేల్కని సీతాలక్ష్మణసుమంత్రుల ప్రబో
ధించి వారలతో రహస్యవచనంబుల నిట్లనియె. 130

చ. మనము సమస్తపౌరజనమాన్యుల మై యడవి న్వసించిన
న్మనమున నొందు గాక నవమానము నొందెదు రైక గాన ని
ర్వనమున వీరి డించి పెనువంచన నేగుద మిందుఁ బోటు కీ
జనులు నయోధ్య కేగుదురు సత్వరులై మనచొప్పెఱుంగమిన్. 131

వ. అని తనమనోనిశ్చయంబు వారల కెఱింగించి యప్పుడ. 132

క. రీఢాదూరులు పౌరులు, గాఢతరసుషుప్తి నున్నకాలమున రథా
రూఢుఁ డయి రాఘవుండు ని, గూఢస్థితి నేగ నంతఁ గొంతటిలోఁ ... 133

చ. తొగరగు ఱేఁడు దమ్ములకుఁ దోడు నివంబులఁ దోలువాఁడుఁ ...
దొంగలకు నూడు జక్కవలదోయికి నెంతయు వింత నెయ్యపుం
బగ లొనరించువాఁడు గడుఁ బచ్చని తేజులవాఁడు వేడుకం
బగ లొనరించువాఁడుఁ గనుపట్టెను తూరుపుమెట్టపట్టునన్. 134

చ. పురజను లంత మేలుకని భూతనయాపతి లక్ష్మణాగ్రజుం
డరదముతో సుమంత్రయుతుఁడై తము వంచనఁ బాసిపోవుటం
బురపురఁ బొక్కి పంక్తిరథపుత్రుఁ డయోధ్యకుఁ బోయెనంచు నేఁ
బురమున కేగుదెంచిరి ప్రభూతఘనార్తరవంబు లిచ్చుచున్. 135

క. విపరీతస్థితి మెలఁగక, నపగతరోషుఁ డయి ప్రజల నందఱఁ ...
కృపఁ బ్రోచిన క్రియఁ గాచిననృపతిం బాయంగ నేర్తు రెట్లు జనంబుల్. 136

ఆ. ఇట్లు వచ్చి మిహిరహీనాంబరమువోలె, రామరహిత మగుపురంబు సొచ్చి
యేమిచేయుదింక నెవ్వరు మనకుది, క్కనుచు వగచుచుండి రంత నచట. 137

మ. నిజమాయాపిహితాంతరంగు లగుచు న్నిద్రాసమాసక్తిఁ బౌ
రజనంబు ల్శయనించియున్నతఱి శ్రీరాముండు గోత్రాసుతా
నుజసంయుక్తముగా రథస్థుఁ డయి మాన్యుం డాసుమంత్రుండు వా
యుజవస్ఫూర్తి హయంబులం దఱుము నయ్యుగ్రాటవిం బోవుచున్ 138

ఉ. అంతట నంశుమంతుఁ డుదయంబున సంతమసం బదృశ్యమై
సంతస మావహింప నృపచంద్రుఁడు రాముఁడు చారుసౌరభా
త్యంతలతాంతకాంతగహనాంతరచంచరికాళిపాళికా
క్రాంతసరస్సరోజనికరంబులు చూచుచు నేగి ముందఱన్. 139

మ. అవలోకంబులకుం బ్రియం బెసఁగు గోష్ఠాభీరపల్లీస్ఫుర
న్నవవల్లీగిరిపక్కణంబులు నరణ్యంబు ల్గనుంగొంచు సీ
త విలోకింపుము నీవటంచు విలసత్కంజాతసంజాతమో
దవతి న్వేదవతిం గనుంగొనియె నుత్కంఠం బకుంఠంబుగన్. 140

క. కని తత్స్రవంతి సత్త్వరనిరూఢలతాలతాంతరమణీయతకు
న్మనమునఁ బొంగుచు నటఁ గడచని సరయువు దాఁటి రామచంద్రుం డవలన్.

వ. అభంగరంగత్తరంగాధారం బగుగంగాతీరంబున విఖండితమృష్టమృగాస్పృక్కణం
బగు నొక్కపక్కణంబు గనుంగొని తత్సమీపంబునకుం జని. 142

క. బహునియమాయాసవహు, న్మహుఁ గ్రమహుఁగ్గతముద్రశుక్తానివహుం
గుహుఁ గని రచోచ్ఛిక్రమ, గుహు సద్గుణగణగుహు రఘుప్రవరు లోగిన్. 143

వ. ఇట్లు కనుంగొని రయ్యవసరంబున. 144

చ. రభసముతో నిషాదపతి రాము నెదుర్కొని సద్వినీతిభ
క్తిభరితమానసుం డగుచుఁ దివ్యనిమాటల నాదరించి త్వ
చ్ఛుభతరదర్శనంబున విశుద్ధమనస్కుఁడ నైతి నంచు వీ
తభయుఁ డొసంగ నర్ఘ్యసహితం బగుపాద్య మొసంగి వేడుకన్. 145

క. నీపదశౌచజలమునకు, నాపదలం బాపుహరజటాంతరపదసం
దీపితవర్తన యైనను, రాపగకును వేఱు గలదె యని తజ్జలమున్. 146

వ. శిరంబునం జల్లికొని వెండియు. 147

చ. గుహుఁడు నమస్కరించి నృపకుంజర కుంజరకుంజరవ్యమీ
గహనమునం బ్రియానుజులఁ గైకొని యిట్లు చరింపఁగా మహా

మహాత్ముఁడవు నీకుఁ జన్మ గుణయుండవ నావుకు వానికిఁ బ్రఘూ
ద్వహుఁడు నిజప్రవృత్తి విదితంబుగఁ దెల్పఁ సంతసింపుము మఱి. 148

తే. రామచంద్రున కాతఁ డా రాత్రి మధుర, వివిధ వన్యఫలముల విందొనర్చ
శరధనుర్ధరుఁ డగుచు సోదరుఁడు గొలువ, నధికకృప సీతతో నట నధివసించి 149

క. గుహుఁడును సుమంత్రుఁడును దను, బహువిధములఁ గొలువఁ బర్ణపర్యంకమున
బ్రహి నిదుర జెంది రాముఁడు, మిహిరోదయమునకు మున్న మేల్కొని పరఁగన్. 150

వ. సముచితకృత్యంబులు నిర్వర్తించి నిజసేవాపరతంత్రు సుమంత్రుం గనుంగొని.

క. సముచితము గాదు రథయానము మాకిటమీఁదఁ గావున మరల సాకే
తముఁ గొని చనుమీ యరదము నీ నరుటయు నతండు దప్రహ్వానయుఁడై.

చ. అటువిని మిన్నుముట్టి యుఱికారడి శూన్యరథంబుతోడ నే
నెటువలెఁ బోవువాఁడ సుతుశే గని పఙ్క్తిరథుండు సాగరో
త్కటహ్వానయుంబుతో నడుఁగఁ దత్పతి కేమని తెల్పువాఁడ నీ
కిటుగలెనాడ ధర్మ మగునే విడనాడకు మింద యుండెదన్. 153

చ. అనవుడు రాఘవుండు భవదగ్రసుతుండు సతీసహోదరు
లను గొలువంగ నెంతయు ముదంబున నిష్పురిఁ బోలెఁ గానసం
బున నొకయింతవింత యును బొందని డెందముతోడ నున్నవాఁ
డని వినిపించి మజ్జననినార్తి హరింపఁగ నీవు పోవనా. 154

గీ. అనిన నేమి యును నమటుకు ననవు లేమి, నామసుమంత్రుఁడు శ్రీరాము నపుడు వీడు
కొని యయోధ్యకు నేగె నెక్కొనినచింత, రథముతోడ విపులమనోరథముతోడ.

వ. తదనంతరంబున. 156

మ. విలసద్వేషులు వీతదోషులు జగద్విద్వేషవిద్వేషు ల
చ్చలసంతోషవిశేషభూషితమనీషాశ్లేషు లానందభా
షులు నిర్దోషులు ముఖ్యసత్త్వగుణసంహార్షు ల్జిగీషు ల్విహై
షులు సతోషులు రామలక్ష్మణులు సంతుష్ట్యాభిలాషు ల్గనన్. 157

వ. చని చని 158

మ. ఘనసౌగంధికగంధవాహచలితక్ష్మాభృల్లతావాలము
న్వనితాభంగతరంగశీకరసమావిర్భూతశైత్యోల్లస
న్మునిసంకల్పితపర్ణవేశ్మసవిధామోదైణశార్దూలముం
గని రస్తోకవిశాలము న్మహితగంగాహ్రాదినీకూలమున్. 159

క. కని జనకసుతాయుతు లై, చని మధుకరమధురనినదసంభృతవికచా
బ్జాటన్మరాళసితగరు,దనుపమధౌతపరిధాన యై తగు దానిన్. 160

క. ఖ్యాత మగు దాని గంగా,ఖ్యాతం బగు దానిఁ గుముదఘనకమలాసం
ఖ్యాత మగు దాని జనసం,ఖ్యాతతశీతలజలప్రియం బగు దానిన్. 161

సీ. తలఁచినయంతమాత్రన జన్మజన్మముల, కానందసంధాయి యైన దాని
బ్రహ్మహత్యాదిపాపంబులనైన భస్మంబు గావించెడు మహిమ దాని
హరుజటాస్థలినుండి యవతరించిన దాని, రమణీయబహుళతీరముల దాని
సగరవంశజులఁ బుణ్యగతి కన్పిన దానిఁ, బరమపవిత్ర నాఁ బరఁగు దాని

గీ. సర్వతోముఖ యనుట నిజంబు గాఁగ, నలినకులసమావృతము లగు నంబుజంబు
లలలలను సుగుణనడి మించు నలికములను, నొప్పు కులికెడు జాహ్నవి నొనరఁ గాంచి.

వ. తత్సవిధప్రవిధువిశేషంబులకు సంతోషంబు నొందుచున్న యవసరంబున రాముం
గనుంగొని లక్ష్మణుండు. 163

క. గంగాసరసి నిరంతగని, తుంగజలతరకుముదభంగ యై నుడివెడుఁ జ
ల్లం గడఁగి శిశిరతనువై, భృంగీకాంతలు పరాగరేణువు లనినన్. 164

క. నిజభావంబునఁ బొంగి మనుజనాయకుఁ డపుడు లక్ష్మణున కిట్లనియెం
ద్రిజగత్పావని యీ నది, కుజనుల కీచెంత నిలువఁ గొఱగాదు సుమీ. 165

వ. అని మఱియు ననేకవిధంబుల నన్నదిం బర్వికఁ జర్చింపుచుం జనకసుతాలక్ష్మణ సహితుం డై రఘునాయకుండు గుహుండు నావ నుంచుగా నోడ యెక్కి సితగుద్ద యత్సంభవంబు గాంచి బంధురకమలకైరవసుగంధం బాస్వాదించి తుంగతరంగఘట్టిన నించుక పొదవి శీతలశీకరంబుల యూతఁ గొని మందమందగమనంబున నెదురొ్క ను మరుత్కిశోరస్పర్శనంబున నానందంబు నొందుచుం దవనూతనతనూవిలసనంబు నిశాంతిరస్ఫారదాత్రిజీవలోకనదీక్షణంబుల నిరీక్షించుచుం దనివినసక తమ వెల్ల నయనంబులు గావించికొన్నవనున్ గండుగండకంబుపిండులమండితయగు భాగీరథి నతరించి పంచుటాకులను తోకలు బటిచి కేకికేకారవవ్యాజంబునం బిల్చుచున్న యశ్వాలియొద్దునం దరణిడిగి కొమ్మలను కొమ్మలు ముష్కరముష్కనం గ్రుమ్మరించు సుమముష్కలను నాచారలాజముష్కలకు సమ్మతించుచు గుహునిం బహుమానపూర్వకంబుగా వీడుకొని ఘాతూమూలంబులునఁ బుచ్ఛశిలాటుకంబులునుం బత్రపత్రంబులును ముఖకోరకంబులునుం గలిగి జంగమకింశుకంబు లనం గగనంబునం బాఱు లై పాలుకనికరంబుల నాలోకించుచు వికీర్ణజీర్ణపర్ణంబుల నించుకించుక గనుపించు పాషాణంబులకున్ పలకలు వెట్టుకొని నిదురించు కొండచిలువలకును విభేదంబు

పరిశోధించుచు గుసుమితానేకాశోకానోకహమండంబు దవదవసమావృతస్థలంబు గా
శంకించుచు మొట్టమొదళులం బుట్టలు దిట్టలుగ ద్రొక్కినం బట్టుపుట్టంబులు చుట్టు
గట్టికొన్నట్టు గన్పట్టు పిక్కటిల్లులతిట్టలకడ నిలువక దుస్తరంబు లగుకంటకప్రస్త
రంబులవలనను జాయసౌరభలతాంతలతావితానంబులవలనను భయంకర పుండ
రీక భల్లూక సమీకంబులవలనను సారకృష్ణసారకిశోరనానాభసలకిసలవిసరంబులవల
నను మనోభిరామభీమంబగుగహనకదంబగమనపరిశాంతయగునిజకాంత నుద్దే
శించి లక్ష్మణుం గనుంగొని. 166

చ. అడవి భయంకరోరగసమావృత మెంతయు సంకటంబు న
ర్యొడ విహరింపఁజాలవు చుమీ వలదంచుఁ గడుం బ్రవచించు నా
నుడి విన కిందు వచ్చి యాతన శ్రమపాల్పడి కంది కుందె వె
న్నడివిధి యేఁచ నేరికయినం దలమే దలఁగంపలంపఁగన్. 167

క. నడికెదుఁ జిత్తముతో నెన్నఁడెఱుంగని యట్టి యడవినడుమం ద్వరతో
నడుగులం జాలదు జానకి, నడు మల్లను గచభరం బనల్పం బగుటన్. 168

క. ఫుల్లాబ్జనేత్రపదముల, నల్లికొనిన తీవ లొప్పె నతివమృదుతనూ
వల్లికి నొడి కడుం బ్రేమ,మిల్లి పదద్వయము నట్టి మిడికెదు కరణిన్. 169

వ. అని పల్కి మఱియు నమ్మహారణ్యమార్గంబునం జనునవసరంబున. 170

సీ. క్రోడవిదారితక్షోణితలముఁ గనుంగొన్న నిషాదులు దున్నిరనుచు
శల్యకప్రఖనితస్థలములు గనుఁగొన్న, మునులు మంపలు త్రవ్వికొనిరటంచు
ద్విరదనిపాతితోర్వీజము లగ్గనుఁగొన్న, సురుఫలభారత నొరగెననుచుఁ
బొదలనిద్రించుబెబ్బులులశరీరంబు, లరసిన బర్హిబర్హంబులనుచుఁ

గీ. కలభములఁ గన్నఁ బెనగండశిలలటంచు, గుహలు గనుఁగొనఁ దపసులగృహములనుచు
నెఱుఁగకుండ వచించుఁ దా నెఱిఁగె నేని, సీత భయమందు నని మొగుడించితకతన.

వ. తదనంతరంబున నయ్యన్నదమ్ములు. 172

క. ఘనకలుషపిశాచనువ్యగ్ర్యనము నుదగ్రనమనం బ్రశస్తమగు సు
గ్గనతీర్థముఁ గని యచ్చట, ననఘులు నివసన మొనర్చి రారేయిఁ దగన్. 173

వ. మఱునాఁ డరుణోదయంబునం గృతకాల్యకరణీయులై సీతాసమేతంబుగా నయ్యి
సహోదరులు ధనుర్బాణంబులు సహాయంబులుగా నాఁడు మూఁడుయోజనంబు
లరిగి. 174

క. పటువిషమస్థభయదా,కటుమృగపురసాలతాలవటమాఘటదురసం
కటమగు నటవిం జని యొ,క్కటనము నల ప్రయాగవటముఁ గని దాశరథుల్. 175

ఉ. భూజనవంద్యుఁ బాపసవిభుం జతురాననసన్నిభుం భర
ద్వాజుని సంశ్రితాంగిరవివర్తితకల్పమహీజు నిందిత
వ్యాజుని ధిక్కృతేంద్రియమహారిసమాజుని భాస్కరోల్లస
త్తేజునిఁ గాంచి చేరఁ జనుదెంచి నతించి నమస్కరించినన్. 176

శా. వారి న్సాదరబుద్ధిమీఱఁగ భరద్వాజుండు మన్నించి త
ద్ఘోరారణ్యపటుప్రవర్తనకు హేతుత్వంబు నిత్యాత్మబో
ధారమ్యుండు దనంతటం గని సమాధానార్ఘ్యపాద్యాదిస
త్కారంబు ల్వచరించి మూలఫలశాకంబుల్ సమర్పించుడున్. 177

క. అవియున్నయది సవితన్వయు, లవిరళసంతోషు లగుచు నందికొని మనో
జ్ఞవచోరచనలఁ గను న, న్యవ్యవనీసురవర్యుఁ బొగడి యమ్మౌనిప్రతతిన్. 178

క. కలఁగడలు గాఁగఁ దమకరతలములు గావించి యొండొరుల పుడిగి వెం
దలచుగు దలకృతశయ్యాతలముల నిదురించి రాకృతలముని వొగడన్. 179

వ. అంత. 180

క. మిహిరాని కాయ మడుగుచు, మిహిరోదయ ముదయశిఖరి మెఱయు మనిస్వా
మిహితాదేశంబున నమ్మహితాత్మకు లరిగి యరిగి మార్గములోనన్. 181

చ. కని రలచిత్రకూటము నగాధరఘోరభయపార్శ్వరోధరూ
ఘనిబిడవల్లరీపటునటన్మధులిణ్మృదుగానభాసమా
ననవలతావితాన లలనాకృతిచారుతరోపగూహనో
జ్ఝితనిరంతరప్రమదసద్విటసద్విజచిత్రకూటమున్. 182

గీ. కాంచి యట పర్ణశాల నిర్మించి చిత్రకూటకూటమహోత్కటకుటునికటగు
హాగృహాపహారకిన్నరీహారితరసు, గానసాంగసముగ్రాకర్ణు లగుచు. 183

చ. కలసి సకందమూలరసవత్ఫలపుష్పరసప్రవాళము
ల్వ్యాలుఁ బుగ సంగ్రహించి మహిపుత్రి కొసంగుచు దుష్టదంష్ట్రిలం
బులులను దుర్వృకంబులను బొబ్బమెకంబులఁ బింగదృష్టులం
బులుఁగులఁ దోలుచు న్ముదముఁ బొందుచు నందు వసించియున్నెడన్. 184

క. రహితనయుఁ డొక్కదినమునాఁడు, మహితనయానయముఁ గాంచి మాక్షశివపుష్
స్వపియించి నిజనిశాతనఖహతిఁ గచాంతరముఁ జీరెఁ గాముకవృత్తిన్. 185

గీ. జీవితేశ్వరి నిటు చిరజీవి సేయు, దండగంబుల రామవిభుండు చూచి
కసలి మంత్రించి యొకయిషీకంబు వైవ, నది భయంకరతరశర మగుచు నిగిడె. 186

శా. మంటల్ మండుచు విస్ఫులింగములు పొడ్మం దక్కలంబంబు వె
న్వెంటం గ్రాటు శరణ్యశూన్య మగుచు న్విభ్రాంతహృద్గ్రంథి యై
మింటం బర్వులువాఱుచుం గహనవల్మీకంబులం దూఁగుచు
న్మంటిం జేరుచు నొచ్చె నిట్లు శ్రమక్రమ్మం గాకి యేకాకి యై. 187

క. దిక్కులు పదియును ద్రుమ్మరి, దిక్కెవ్వరు లేక రామదేవునిపదము
ల్దిక్కనుచుఁ దలఁచి యాతని,దిక్కె మొగం బగుచు నేకదృష్టి మరలుచున్. 188

క. ప్రేమనసి నిట్టు లలంచిన, వాయసముం గాంచి దీనవరదుఁడు రాముం
డాయెడఁ ద్వన్నయనము మ,త్సాయకమున కొసఁగు మిది ప్రశాంత మగుననన్.

గీ. నెమ్మనమ్మున హర్షమ్ము గ్రమ్మికొన ఘ,నమ్ముగానమ్మనకు నయన మ్మొసంగి
యత్యరిష్టంబు నొందుచు నరిగె నయ్య,రిష్ట మప్పు డరిష్టంబు రిష్టముగను 190

వ. తదనంతరంబున. 191

క. చక్షుశ్శ్రవవారణహ,ర్యక్షమహావిపక్షయక్షరక్షోగణము
ర్వృక్షశరప్లక్షుబుక్షత,రక్షుక్షుభిత మగునయ్యరణ్యక్షోణిన్. 192

వ. సీతారామలక్ష్మణులు నివసించి రంత నక్కడ. 193

ఉ. ధైర్యరసాశ్రయాననుఁ డధైర్యుఁడు నైనసుమంత్రుఁ డెంతయున్
శూన్యరథంబుఁ గొంచుఁ బురిఁజొచ్చిన వచ్చినవాఁడు లోకస
న్మాన్యుఁడు రామచంద్రుఁ డని నాగరికుల్గనుఁ జుట్టుముట్టి రా
జన్యునిలేమిఁ గాంచి సవిషాదము నొందుచుఁ దన్నుదూఱుచున్.

క. నగపున రామునివార్తల,డిగినం బ్రత్యుత్తరము లుడిగి లేచు వడిం
డిగి చెక్కులు గన్నీటఁగ,డిగి పౌరులెనురాజుఁ గని కడిందియలంతన్. 195

చ. దశరథమేదినీరమణ తావకపుత్త్రులు రామలక్ష్మణు
ల్వ్యాశదమనస్కులై విపినవీధి ధరాతనుజాసహాయులై
కుశలత నున్నవారు నృపకుంజర వారు వనంబునం జతు
ర్దశసమయాబ్దముల్ త్రుటివిధంబునఁ బుత్తురు వత్తు రొప్పుగన్. 196

వ. వారిం దలంచి విషాదంబు నొందం బనిలేదు. సుఖంబున నున్నవారని పల్కి వెండియు.

క. అవనీశ వినుము పదినా,ల్గవది యైనయేటికడపల న్నిజముగ ని
న్నవలోకించెద మనుచున్, భవదీయతనూజు లనినపల్కులు వింటే. 198

చ. అనవుడు గుండె ఝల్లుమన నన్నరనాయకుఁ డగ్రపుత్త్రుఁ బే
ర్కొని తరణీశవంశదరుఁ గూడి వనంబు మనంబునన్ ఘనం

వనితలపోని తండ్రి మృతుఁ డయ్యెను నాదెసనైన శోకవే
దనవని చింతసేయవుగదా తగదా దయ దానవాంతకా. 199

క. విను తనయ మునివినుతనయా, నినుఁ గనుభాగ్యంబ కాని నిరతము నుదగ
న్నినుఁ గనుభాగ్యము నోచన్, మునుఁ గను పాలైతి దుఃఖమున మునుఁగంగన్.

చ. నను విడనాడ నీకుఁ దగునా తగునా దగునా త్రిదీప్త నే
యనుపున నైన విన్ము తనయా తనయా తనయాత్మజన్ముచే
తనణఁచుదండ్రి నేయప సదాపసదాపసదాసకోటుల
న్వనిగనబోదు వీవు. సుమనస్సుమనస్సుమనర్తనాళివై. 201

వ. అని మఱియు ననేకవిధంబులం బలవించి వెండియు రామలక్ష్మణులం దలంచి.

చ. నిమురము తాళఁజాలఁగలనే కలనేనియుఁ గానరాదు దై
న్యమున వనిం జరింపనవునా నవునాననుఁ జూచుఁ గన్నదో
యియుద మొనర్పకున్న మెయి నెమెయి నేధరియింతుఁ బ్రాణమో
కమలదళాక్షులార మిముక న్నిముకందయరాదు మీమదిన్. 203

క. పాపాత్ముఁడు నిష్కారుణుఁడు, గాపురుషుండను ననుచు నగుమొగంబులు నాకుం
జూపర చూపఱు చూపఱు, నాపదలకు నోర్చి యడవి కరుగం జనునే. 204

వ. తదనంతరంబున గోడలిం దలంచి. 205

క. తరణికరతప్త మగువన,ధరణిస్నదువంగలేక తాపము మిగులం
తరుణీ తరుణీశలఁ గా,తరునింతియుఁబోలె మెలఁగెదవె విధిచెయిదిన్. 206

వ. అని పలవించి వెండియు. 207

ఉ. డాయనురా రిదేమిచెప్పుడా యనుఁ గానమె వాలు మీకుఁ దో
డా యనుఁ జొంగ్లు మీకుఁ బురుడా యను నావెతఁ దీర్చువాఁడు లేఁ
డా యను రామ నీకయిన నక్కట్రికం బొకయింత లేదు నూ
డా యనుఁ దమ్ముఁ డాయను మహాటవి కేగితె పుత్రుఁడా యటన్. 208

వ. అని మఱియుఁ బెక్కుభంగులఁ, దనయులఁ గోడలిం దలంచి దశరథుఁ డతిశో
కనిమగ్నుఁ డైనఁ గనుఁగొని, యనియుం గౌసల్య శోకసామగ్నమునన్. 209

ఉ. నీకు విచారమేల ధరణీవర మేలతలంచి నాఁడు వ
రైక్రమనంబు నొచ్చ నముఁ గన్గొన నీవిపు డిందువచ్చుట
న్నీకు విచార మీకరణి నీరుగఁ జేసెఁ గులంబు నెల్ల నా
హా! కరుణంబు దక్కి భవదగ్రసుతుం బెడబాయు టగ్గమే. 210

వ. కలలోఁ దోఁచుసమస్తవస్తువులు నిక్కంబుచు భావించు మూ
ర్ఖులు చందంబున రాజ్యభోగములు వేశ్యాస్త్రీమిత్ర పుత్రులు నీ
కలుగం ధర్మమె పుణ్యకర్మమె దురాత్మా యూఁగాగాసి న
క్కలపాల్పడినచందమయ్యె భవగాఢాగారవం బియ్యెడన్ 211

వ. అని యప్పుడు కులు ములుపుఁ గ్రియుం జవిమాకుట యు నప్పరమి తేఁడు 212

క. నాకడఁ బుత్రులు మెలఁగమి, నా కడలు విశేష మగుచు నాత్రికొనియె నా
హా కమలపత్రనేత్ర మ, హాకష్టం పుత్రశోక మన మును వినవే. 213

ఉ. ఆనగుమోముసొంపు మెఱుఁగారెడు చెక్కులపొంపు గంపుఁగా
లూనినమోవియింపు మధువొల్కెడు పల్కులతెంపు దీనసం
తానముపైఁ దలంపు సుఖదంబులపై నిటు లేవగింపు మ
త్సూనుని యందకాని మఱి యొకనియందు నెన్నఁడుం గల్గునే. 214

క. ఓరుగుద యనుశ్వసనము, నా మేన వసి ప జేయు నాకవళమగు
ప్రాణద్రోహికిఁ బ్రాణము, తో మనఁగా నెట్లువచ్చుఁ దోయజవదనా 215

గీ. హృదయము గలంగ నాముఖ మిపుడు జొచ్చె, శల్యదలపోయుఁ గానంపశల్యమయ్యె
గాయ మగ్గిఁబోఁగల్పిఁ నకరణి నయ్యె, నింతి బలవంత మగు పెనువంతకతన. 216

చ. అదియటులుండె వింశ్మ జలజానన నాదిననాఁడు వేశ్యనే
య దురితహేతుఘోరమృగయావ్యసనగ్రసనాత్ముఁడ నై
సదమలచారుశ్రీరతమసానది చెంత నెపంగు కానసం
బు దరిసి యొక్కకుంభన తమోవివహంబునకుం దలంకక౯ 217

ఉ. అంబుజపత్రనేత్ర శరభాదిమృగంబుల వేఁటలాడు కా
లంబున మటలాడక జలంబులకై యొకబాలకుఁడు వే
గంబున వచ్చి కుండ ముదకంబులు ముంపఁగ శబ్దభేదిబా
ణంబునఁ ద్రుంచి బాఁ గరివాఘుణం బని కూలనేసితి౯. 218

క. కటకట తలిదండ్రుల నగ్గ, కటు నిడికొని మోవితెచ్చి కడువంధుల కు
త్కటముగ నొడవిత్రుపఁ దీర్పుట కచ్చోటు కరుగుదెంచు చోఁ బ్రేనెఱుఁగ౯ 220

వ. ఇట్లు వచ్చి మద్బాణవినిహతుం డగు మునిసుతుండు.

గీ. బాణహతి నిప్డు వెడలువ ప్రాణములకు, వగవఁ గన్నులు గానక వార్ధకదశ
నున్న మాదగుపుత్రశోకోపహతిని, దలఁచి పొక్కెద నోతలిదండ్రులార. 221

క. అని వగచుచుఁ గూలినఁ దన్మునిజధ్వని కంతయును వ్రణం బవియఁగ నేఁ
జని కాంచితిఁ దత్తటమున, మునిసుతు మద్బాణనిహతు మోహావిరహితు౯. 222

వ. అని శీతలజలంబులం దన్నయనముఖప్రక్షాళనంబు గావించుటయు. 223

చ. ననుఁ గనువిచ్చి చూచి నరనాథ యెఱుంగమిఁ దప్పుచేసితి
నని మదిలోఁ గ్రహించినఁ గృపాపహితాత్మకులై రయంబున
న్నినుఁ బొలియ న్మదీయజననీజనకుల్ శపియింతు రిద్ధ నే
ర్పునఁ జని నీవు దేర్పుము తపోమహితవ్రతు లైనవారలన్. 224

వ. అని యిట్లు. 225

క. తనతలిదండ్రుల సంప్రార్థన మొనరింపు మని చెప్పి తత్తనయుఁడు వేఁ
దనువు విడచి చనియెఁ బురాతనజన్మకృతంబు లెట్లు తప్పింపనగున్. 226

వ. అంత. 227

క. దమ్మగు నాముదమ్ము ధృతి నమ్మను పెనుచింతతో జవమ్మున మద్భా
దమ్మున నుసురుసు రని కళదమ్ము గొనిపోవఁ బదనమ్ము విని వెసన్. 228

క. అమ్మునివృద్ధులు సుతుఁ డని, నెమ్మనములఁ దలఁచి పుత్ర నీవిటుఁ దడయం
గ్రమ్మిన దగ పెల్లన మీ, యమ్మయు నేమును భయంబు నందితిమి గదా. 229

చ. కడుముదుసళ్ళముం గనులు గానని వారము నైనమమ్ము ని
య్యెడవిడిచి విన్మ తనయా సలిలార్థము వోయి యెంతయు
న్నడుమ గతేని వారల వనంబున నొక్కెటడించి వచ్చితి
దడయఁగ రాదటంచును మనంబు చలింపక ధైర్యమొందె నే. 230

క. మాకన్నులు గణ్ణంబులు, మాకరచరణములు బుత్రి మాప్రాణంబు
ల్మాకుఁ గలసమస్తము నీ, వేకద నీవిట్లు మసలుదే నను రేయిన్. 231

ఉ. పాపఁడ దూపవాపుమని పల్కిన నుల్కి దయాత్ములార మీ
పాపఁడ గాను పాపినగు పత్త్రిరథుండను పేరి క్షత్రగో
త్రాపతిముండ దుష్టమృగయావ్యసనోగ్రుఁడ దగ్ధుఁ జేయుఁడీ
శాపశరాగ్ని నీదృశదశాపదలబ్ధికి మీర లర్హులే. 232

క. తమతమపూర్వకృతములు, తమతముఁలకు మాన వెట్లు తెమరులకునుఁగున్
తమసానదియొడ్డున సంభ్రమసంబున వేఁటలాడ తతి మీసుతుఁడున్. 233

గీ. దృఢనిరోధులార మీకృప దీర్చుటకును, గట్టికిచీఁకటి నెక్కటి నిటుకువచ్చి
యల్లనల్లన సంతస మగ్గలింప, నొనసి కలశంబు నీరిలో ముంచుటయును. 234

క. బుడబుడ యను చప్పుడు చప్పుడు వెడలిన సామజ మనుబుద్ధిం గరుణం
బుడిగి శరముఁ దొడిగి పడ, గుడుగడి నేసితిని నియతి గడువ శక్యమే. 235

చ. అని యిదె మీకుమారకుని మారయుఁ జే నపరాధి నంచుఁ దె
ల్పిన వదనంబు లెత్తి కలపించుచు హా సుత పల్కుమంచుఁ బు
త్రునిమృతదేహ మంటికొని తోఁచెడుశోకభరంబుపేర్మిఁ జ
చ్చిన క్రియ మూర్ఛనొందిరి కృశించి సధైర్యమున న్మహావ్రతుల్. 236

ఉ. ఎచ్చటికైన మోసికొని యేగెదనట్టిసుమారుఁ డొక్కఁడుం
జచ్చిన నట్టు వార్ధకదశ న్నయనంబులు లేనివారికిన్
హెచ్చదె శోక మా క్రియ మహింబడి కొండొకమూర్ఛ దేలిన
న్మెచ్చక క్రోధశోకములు మిక్కుటమై తము హెచ్చరింపఁగన్. 237

వ. నన్నుం గనుంగొని 238

క. అపరాధరహితు మత్సుతుఁ, గృప యింతయు లేక నట్లు గీటడఁచితి వి
ద్యపరాధంబునకు న్ని,న్నపగతజీవునిగఁ జేయుఁ టర్హము యౌనన్. 239

ఉ. కానమిఁ దప్పుచేసితివి కాన మితం బగుశాపవహ్నికి
న్మానవనాథ యర్హుఁడవు మానవనాథుల నేచుపాపము
ల్హానినొనర్చుఁ గాని యహహా! నినుఁ జూడఁగ రాదు పుత్రశో
కానలతప్తులే వినుము కానలఁ బాపసు లైనసాధువుల్. 240

క. అని కనలి పుత్రశోక,మ్మున మృత్యువుఁ జెందు మనుచుఁ బొల్పఱఁగ శపిం
చి నితాంతపుత్రవిరహ,మ్మునఁ జచ్చిరి వృద్ధమునియు మునిమానినియున్ 241

వ. ఇట్లు శపించుటయు 242

చ. అవికులవార్ధిచంద్రు లగునాత్మజు లుద్భవ మొందు టింతెచా
లు విధి దయాత్ముఁ డంచు మదిలో ముదమందుచు నుంటిఁ గాని పు
త్రవిరహ మాత్రిఁగూర్చునని తత్సమయంబునఁ దోఁపదయ్యె నిం
తవిషమమంచుఁ దోఁచినఁ బదంపడి ప్రాణము లప్డు వీడనే. 241

వ. అని తనకుఁ బూర్వంబునం గలమునిశాపంబు తెలియం గణింగించి. 244

క. రామాభిరామ భార్గవ,రామమహామదవిరామ రవివంశమహో
ద్దామ సుగుణధామా శ్రీ,రామా రామా యటంచుఁ బ్రాణము వీడెన్. 245

క. వసుధేశున కసుతతని, ట్లసుతతి వెడలుటయుఁ దన్ని రాలాపతగాం
చి సుదంతి కోసలాత్మజ,యును సుమిత్రయు నిద్ర గాఁగ నూహించి కడన్. 246

గీ. రాముఁ బుత్త్రిలఁ గోడలిఁ దలఁచి తలఁచి, నిండువేదనఁ గుత్తుక లెండ నెడ్చి
యుల్లములు దల్లడించుచు నుండ నపుడు, వెడవెడ సుషుప్తినొందిరి వేడ్కదక్కి 247

వ. అంత.

మ. కరవారంబులఁ బద్మినీరమణి కుత్కంఠంబు దీపింపఁ బె
న్వైరవారం గడుఁ గౌఁగిలించికొని పృథ్వీధ్వాంతవిచ్ఛేదమై
పురివారిం దగ మేలుకొల్పికొనుచుం బూర్వోదయం బైననా
గరవారాంధకవైరిమార్గధనుతా కౌసల్య లోకుక్కిమ్మడిక్. 249

వ ఇట్లు మహారోదనంబు గావించుచు. 250

ఉ. అంగవికార మారయుచు నంగన లంటిభ గూంతరంగ లై
పొంగదు పుత్రశోకమున భూమివిభుండు శరీరవాయువి
స్సంగతి నిట్లు దేవపరిషన్నరవత్వముఁ గాంచె దిక్కు మా
కుం గలదే యటంచు నృపకుంజరుపైఁ బడి యాగ్రనాదలై. 251

చ. ఇటు వినఁ మొక్కవింత విపులేశ్వరపుత్రవియోగశోక ము
త్కటమగుచుండ్ శరీరమునఁ దాల్చవు ప్రాణము లీవు మేము ము
క్కటమగు పుత్రశోకమునఁ గూరి భర్తృవియోగ మొందియుం
బటుగతి నున్నవారలము పాయము రూపములొందెనో యనన్. 252

క. వసుధా సుధాశనులు గొల్వన సుధర్మసభానివాసి వరవిబుధపతీ
వసుధారణశక్తిం గడు, నసహ్యుఁడ వైతి విట్టు లాశ్చర్యముగన్. 253

వ అన మతియుం బెక్కుభంగుల విలపించి రందుఁ గౌసల్య. 254

సీ. జననాథ నినుఁ బరుసంబులుపలికఁ, ఫల మిప్పు డనుభవింపంగఁ గలిగెఁ
గఠినని గ్లాతమఘూతంబునఁ దపించు, జనునకుఁ గౌఅవిచూఁడి యవిధమునఁ
బుత్రవియోగతఁ బొనయు మనుండఁగ, భర్తృవియోగసంప్రాప్త మయ్యె
వనవాసమున కేగుతనయునిఁ గాంచిన, మందభాగ్య నటంచు మదిజనించుఁ

ఆ. గోపమో మదీయ పాపవిశేషమో, యెట్టినోము ఫలమొ యే నెఱుంగ
నాగుణంబుఁ బిన్ననాఁటనుండియు నెఱింగియును బలుక వేమి కృపదలిర్ప. 255

వ. అని మతియుం బరిచారికాసహస్రంబులుం దానునుం బలవించు నెలుంగులు నింగి
ముట్టె నయ్యవసరంబున. 256

ఆ. పుత్రుఁ గుఱిచి భూమిభుండు లోకాంతరగ, వాసి యటఁ బని సువాసినీత్వ
హాని కోర్వలేక నడలుచుఁ బను దెంచె, భరితదురితజాత భరతమాత. 257

ఉ. నెవ్వగ నిట్లువచ్చి ధరణీపతిఁ గాంచి మనంబు నొవ్వఁగా
నెవ్వరు దన్నుమాటిన సహించి విలాసము సేయఁ జొచ్చెనా
జవ్వని హా దినేంద్రకులసాగరచంద్రము హేందురుల్య నీ
కివ్విధి నవ్విధాత లిఖియించెనె పాపపుఁజావు బావఁగన్. 258

ఉ. కోరినకోర్కు లెల్ల నొనఁగూర్చెద విప్రునకు మాటలాడఁ గాఁ
గోరిన నూరకున్కి నృపకుంజర ధర్మవు గాదు కైక పా
పోరుచరిత్రి గానఁ గృప యుల్లమునం జనియింప దాత్మలో
వాఁటతోడనైన గరువంబునఁ బల్కకయుండఁ జెల్లునే. 259

వ. అని యిట్లనేకవిధవిలాపంబుల నారాత్రిశేషంబుఁ గౌఁగిలించుకొని దుఃఖించు
చున్న యవసరంబున. 260

క. విప్రప్రతిమానుఁడు విప్రప్రభుఁ డప్రతిహతప్రభావుఁడు ప్రతిభ
త్నప్రముదవనానలుఁడు యాత్రిప్రముదప్రముఁ డరుంధతీప్రియుఁ డంతన్ 261

ఉ. కాలవిధిజ్ఞతన్ హృదయకంప మొకింతయు లేమిఁ బెక్కుగం
డాలఁ బరిభ్రమించు నృపదారలఁ గాంచి నయంబు వల్కి ని
ల్లేల విలాపము ల్వలుప నిన్నరనాథున కీక్రియంబునం
గా వశంబు నొంద మును గల్గినకర్మఫలంబు దప్పునే. 262

గీ. జన్మములు లనేకము లొనర్చి సత్సుతులను, గన్నవాఁ డనుకాలము మన్నవాఁడు
నహితరాజన్యసైన్యవనాగ్నిహోత్రిఁ, డవుని యాతనిమృతికి నింతవిలపింప 263

క. వగవఁ దేలవగ చెదరు వచ్చిన మృత్యువు లైనవారు వత్తురె యనుచుం
దగుసంభాషణముల నమ్మగువల నూరార్చి బోధమహితుఁడు మఱియున్. 264

గీ. తనయులిద్దఱ లేమి నిర్ధాత్రిపునకు, దహనకర్మము నడుపుట ధర్మ మగుట
భరతశత్రుఘ్నులనుఁ బిలువంగ నిపుడ, బంపవలయును శీఘ్రుఁ బ్రవరభటుల. 265

వ. అని పలికి సమస్తజనానుమతంబు వడసి దశరథుకళేబరంబుఁ దైలపక్వంబున నుగు
ప్తంబునుం గావించి. 266

సీ. పటుజవసత్త్వసంపన్నుల భటులఁ గన్గొని వసిష్ఠుం డిట్టులని మీరు
కృతమతి కేకయక్షితిపతిపురి నున్న, భరతశత్రుఘ్నులఁ బరితయశులఁ
గాంచి మి మ్మొకపనికార్యంబు గల్గి తోడ్కొని రం డటంచు మీకులగురుండు
మముఁ బంపె నని వాని మామ యనుమతి నొంది, వారును మీరును వడిగ నిటకుఁ

గీ. గదలిరం డనిపలుక నాక్షణమ యవ్వసిష్ఠునకు మ్రొక్కి వీడ్కొని చేరఁ జని
సప్తగాత్రంబులకు సువర్ణపరిధాని, రమణమగు దాని గేకయరాజధాని. 267

క. ఈక్రమణి వేగి లోపలి, శోకము వెలిఁ దోఁపనీక సుయశోధను న
క్కేకయభూపతిఁ గని మఱి, కైకానుతసోదరయుతుఁ గని నతులగుచున్. 268

క. చెడుకలలు గాంచి చింతిం, చెడుభరతుఁడు వారిముఖకుశేశయములఁ దోఁ
చెడుదైన్యముఁ గనుఁగొని నొ, చ్చెడుచిత్తముతోడ మిగులఁ జిడిముడిపడుచున్. 269

వ. అన్నంత నబ్బుధపుంగవుఁడు 270

ఉ. హృదయవికారము ల్దొలఁగఁజేసి యతం డాతనిఁ గాంచి కూర్మిగా
డగ్గఱి కౌఁగిలించుకొని దువ్వుచుఁ గా ధరణీశతనూజ మీఁగురుం
డు దమానతేజుఁ డార్యుఁడు గడు స్వైరుఁ దోడ్కొని రంతు శత్రువి
మర్దనవ్రతిచాతుకీర్తిపరిణాహకతుష్కరతు న్సహోదరుల్. 271

క. అని చెప్పి వాఁడు పని యిడి, యని చెప్పం దవ్వసిష్ఠుఁ డనిన విని భయం
బున మున చెవ్వారె, గ్గాఁరించిరో తండ్రి యెట్టులుండెనో యనుచున్. 272

ఉ. అనుచు వడి న సోదరసమేతుఁడు కేకయరాజపుత్త్రికా
యామయుఁడు దివ్యమూజనకచోపరిశోభితకీర్తిమూయుఁ డా
స్థానము సొచ్చి మామఁ గని తద్విధవుంతయుఁ దెల్పి బంధుసం
తానము సంభ్రమింప విశదస్థితి నిట్లనియె న్ప్రియంబునన్. 273

క. నామనవి పాలకింపుము, నామనము గలంగె నీక్షణంబ యయోధ్యా
నామనగరి కేగక తగు, నా మనవారలను జూడ నరిగెద నఘా. 274

క అని తనమామ యుధాజి జ్జననాయకు వీడుకొని లసద్వ్యసనుఁడ
స్తుతిశాయ మాతఁ డోసఁగిన, గొనిభరతుం డనుజుఁగూడికొని సరయమునన్. 2 5

క సముచితపరివారసమేతముగా సాకేతరాజధానికిఁ బురుషో
త్తముఁ డబ్బాంతుఁడు సనియె, గ్రమితహృదయుఁ డగుచు వేగిరపుబయనములన్ 276

వ. ఇట్లు చని. 277

గీ. రమణి లేనిగృహము నంబరమణి లేని, యహము శూన్యము నిస్తేజ మైనభంగి
నన్నపురి గాంచి పిప్రలోపణ్ణహృదయుఁ, డగుచు నిట్లని తలపోసె నాత్మలోన. 278

చ. తనపతి లేని మానినిక్రమంబునఁ జాలనమంగళంబునౌం
దినయది యిప్పురంబు గడు దీనమనస్కులు పౌరు లెవ్వరిం
గనినను మేలువల్కరనఘుం బగువేదనివాద మింతియు
న్వినఁబడ దేమికొక్కొ పృథివీపతి మేనఁ దొఱంగ నేమొకో. 279

వ. అని వితర్కించుచుం జని చని. 280

శా. సత్రాసస్థితినార్తి మూర్తినిఁ గరించంబోలునా నొప్పి వై
ధవ్యత్రాతావశహృత్ప్రవృత్తి యయి దైన్యస్తోమసంస్థాయు యై
శత్రుఘ్నుం డగుతమ్మునానుజుఁడు పశ్చాద్భాగసంవర్తిగా
నాత్రాగారముఁ జేరఁబోయి భరతుఁ డార్యాప్రతిన్. 281

ఉ. కేకయరాజనందన కకృత్రిమభంగి నమస్కరించి యా
క్కేకయరాజుసేమ మెఱిఁగించి యొకింతక తాల్మి లేమి న
శ్యాకరమూర్తి శోకరము గాఁ గత మేమి పురంబు నామదిన్
శోకము సేయఁజొచ్చెఁ గలచొప్పు సమస్త మెఱుంగఁ జెప్పుమా. 282

క. మనమున భయసంభ్రమములు, బెనఁగొన నిట్లడుగుచున్న ప్రియనందను మో
మునఁ జూడ్కి నిలిపి కేకయ, తనూజ యిట్లనియెఁ గాఢధైర్యస్ఫూర్తిన్. 283

ఉ. మీజనకుండు దొల్లి నను మెచ్చి వరద్వితయం బొసంగెఁ బు
త్రా జటులాని యగ్రవనితాసుతుఁ డబ్దచతుర్దశంబు న
వ్యాజము స్థితి స్వవిహార మొనర్పఁగ నీవు సర్వధా
త్రీజనమాన్యత న్వసుమతీపరిపాలన మాచరింపఁగన్. 284

క. అగ్రసతీసుతు విభవో, దగ్రునిఁ గావింప నాత్మఁ దలఁచు దురాశా
ప్రగ్రహనిబద్ధబుద్ధిన్, బాగ్రణి నడిగితిని సౌఖ్యముగుసుమయమునన్. 285

క. ఏ నరిగించిన వరయుగ, మీ నృపవరుఁడయి మానవేంద్రుఁడు మానం
బూనిన దత్తాజ్ఞాపఁ, బూనినడచె రాముఁ డడవిపాలములఁ దిరుగన్. 286

చ. తలఁపిరి యశుపుత్రుఁ డగ్రవనితాభవుఁ డాత్మసతీసహోదరు
ల్దెనుకొన బ్రహ్మచర్యమునివృత్తము లూని చతుర్దశాబ్దము
ల్వని నివసింపఁబోయిన భవజ్జనకుం డిటుఁ దద్వియోగసం
జనితపృథుస్వధాస్వధితసన్మనుఁడై మృతినొందెఁ గావునన్. 287

క. విక్రమసమృద్ధి ధరణీ, చక్రవన మాచరింప జనకుని పిత్రులో
కక్రియ లుపక్రమింప శ, త్రక్రతునిభతేజ నీవుఁ దగుపను లనినన్. 288

వ. భరతుండు వహింబడి మూర్ఛిల్లి కొండొకవడి కిందుక తెలిసి. 289

క. రాముని సద్గుణయుతుసు, త్రాముని లోకాభిరాముని నాత్మా
రాముని వనములఁ దిరుగఁగ, నేమని పొమ్మంటి బుద్ధిహీనతఁ దల్లీ. 290

క. క్షితిపతిఁ జంపితివి వన, క్షితిఁ గంపితి సుతుని రాముసివి గాక యనిం
దితకేకయాన్వవాయో, దిత యుచుగతి కింతదుష్కృతిస్వము గలదే. 291

శా. చేతోజాతసమాను రాము వనవాసిం జేయు దుశ్చింత త్వ
చ్చేతోజాత మొ రాతుసీతులితదాసీజ్ఞానమో కాక వా
క్షేత్రప్రేరితమో మదీయసుయశోనిర్వాపణాయాతమో
మాతా మత్పితృమృత్యుహేతు విధి సామాన్యంబు గా దారయన్. 292

సీ. నను రాజ్యకాంక్షిఁగాఁ దనమనంబున నవ్వ,సిష్టుఁడు గనునూహ సేయునొక్కొ
యతిర నీగర్భమునం దావిర్భవించుట, కకట నాపూర్వజన్మకృత మొక్కొ
మద్దులుగులుక్క రాముని ముఖాంభోజంబుఁ, గనుఁగొన నాకింకఁ గలుగదొక్కొ
మాత నీకపటంబు మనమున నిడికొని, కౌసల్య నన్నుఁగని కనలునొక్కొ
ఆ. యొక్కయునుగు నడువ నోపను జానకి, యెట్టు లడవి సంచరించునొక్కొ
జనులు భరతుఁ డమితసౌజన్యనిధి యని, పొగడుదు రింక నెన్నఁడొక్కొ 293
వ అని పలికి కినుకవోడమి. 294
ఆ నిన్నుఁ జూడరాదు నీతోడ భాషింపఁ, గాదు నిన్నుఁ జంపరాదు నాకు
నిచట నుండరా దహీనపాపమతీ యంటుఁ చు వెడలి భరతుఁ డనుజుఁ గూడి. 29
వ. అత్యంతచింతాక్రాంతాంతఃకరణుండై దీనమనస్క లగు కౌసల్యాసుమిత్రాదేవుల కడ
కుం జని నమస్కరించి కన్నీరు మున్నీరుగా నేడ్చుచున్నం గనుంగొని. 296
క. చిత్రంబుల నాత్తలములు, క్రొత్తలుగుడు వత్తరుణులు గొడుకుల దుఃఖా
యత్తుల నెత్తి పదంపడి మొత్తంబుగ నేడ్చి సొక్కి మొగి నభముద్రుపన్. 297
వ. మఱియు ననేకవిధంబులఁ బలవించునెడఁ గౌసల్య. 298
చ. భరతుఁడ రాముఁ డుగ్రవనవాసము సేయఁగఁ బోయె సర్వలో
భరతుఁడు రాజముఖ్యుఁడు భవజ్జనకుం డమరత్వ మొందె దు
ర్భరతరపుత్రశోకమునఁ బట్టణ మౌనె యరాజకంబు సం
భరితమనఃప్రమోది నిరపాయతఁ దాల్పుము పూజ్యరాజ్యమున్. 299
వ. అనుటయు సహింపక. 300
చ. చరితవ్రతజ్ఞుఁడై పురుషసత్తముఁ డబ్భరతుండు వెచ్చనూ
ర్చి కినుకఁ దక్కి నిన్ను తగఁ జెప్పిన నామది రాజ్యవాంఛతో
మికి ఘనపాదభూతములు మిత్రశశాంకులు సాక్షు లీవలు
గకటుల నొవ్వఁబల్కి దనకంపఁ దలంపవు కోసలాత్మజా 301
క. అన నిరతుఁడు రామభక్తుఁ, డనూనపుణ్యాత్ముఁ డిమ్మహాత్ముఁడు భరతుం
డనిన యది తథ్య మనుచుఁ గ,గనవాణి వచించెఁ దగ సకలజనులు వినన్. 302
వ. ఇట్లు వచించుటయు నెల్లజనంబులు నచ్చెరువుకొంది భరతుం బ్రశంసించి రంత. 303
క. భరతుని గాఢానురక్తవ్రతం గౌసల్య మెడలు వట్టుకొని విశే
షరవంబున నేడ్చెం దత్పరిచారిక లధికశోకభరమున నేడ్వన్. 304
వ. తదనంతరంబున భరతుం డనుజసహితుండై తైలద్రోణి నిమ్ముగా సంగ్రహించియున్న

పితృశవంబుఁ గనుంగొని యుల్లంబు జల్లన నొల్లంబోయి తల్లడంబు వెల్లివిరియ నల్లన
మృతుం డగు నబ్జాక్షల్లభతల్లజుం జేరంజని. 405

క. ప్రేమాస్పద విను మామా, తామసపురిఁ జూడఁ జని పదంపడి రా మా
తో మాటలాడ వేడ్కకి, రావద్రోహులము గాము గజవశంసా 306

క. పురి పాడరినయది భవత్పరిపాలన లేమిఁ జేసి పరిప థిశరః
పరిపాటన పండితత, త్పర పార్థివవంశముఖ్య పఙ్క్తిరథాఖ్యా. 307

క. నను( జూడవు కైకాసుతుఁ డనుతలఁపునఁ జేసి ఘోర మగుమూర్ఛ మునిం
గిన ప్రియపుత్రకు శత్రుఘ్నుని గాఢాదరత నెత్తికొన విది తగునే. 308

వ. అని మఱియుం దదీయగుణంబు లగ్గలించి పలికి సచివు లూఱడించినం దెలిసినొం
దక పితృమరణశోకానలసంతప్తచిత్తుం డగుభరతుం గనుంగొని సకలగుణోత్తరుం
డగుగురుం డిట్లనియె. 309

చ. శరనరనాథుల న్నిపులఁ జక్కఁడవై న్వికధాగమార్గసం
పదనఁ బ్రశస్తుఁ డాదరిశిబాంధవుఁడుం గడున్సద్గుణ్యక
గృతుఁడు మహీతలమ్ముగు సమ స్తముఁ దాల్చినభోగ యోగమిం
గెనపు వేదనం బనిట కార్యమె యిస్సరనాథమౌళికి. 310

సీ. ఒకయిల్లు వాసి యొకఁడొకయింటికేగిన, వాసిజీర్ణములగు వసనములను
రోసి నూత్నచ్ఛదోద్భాసి తైనట్టులు, గాదె దేహాంతరగమన మాత్మ
నకు జరామరణాదివికృతు లాతనికి లే, వనలుఁ దకుయుఁడు నవామయుండు
శాశ్వతుం డన నిరంజనుఁ డన వెలసిల్లు, నింతయెఱుంగక నితరజనులు
గీ. పంచభూతాత్మకంబు దుర్బలము రక్తమాంసమేదోవిద్ధమ్ము మలినమత్వ
రంబు నగు మేనిచేటునకుం బొగలుట, తలఁచిచూడ వివేకమతంబు గాదు. 311

క. బంధుర మగుజ్ఞానము సం, బంధము లేనిమనములఁ బ్రబంధక మగు స
ద్బంధుమరణశోకాంధభి, బాంధవునం గూలుదురు ధ్రువంబుగ జనముల్. 312

క. స్రష్టయును శాశ్వతుఁడుఁ బ్రో, త్కృష్టము లగుపర్వతములుఁ దెగుఁ గాలగతిం
దృష్టాంతము గాదే యాదృష్టాంతసృష్టి మను సుధీమధురోక్తుల్. 313

వ. అని పలికి నిశాంతిన సంబాల నించుక తెలివినొందిన యతనిం గనుంగొని. 314

ఆ. వశము గాని దైవవశమున కీగతి, వగవనేల యిఁక భవజ్జనకున
కగ్నికార్య మాహితాగ్నికిఁ బోలె విధ్యుక్తముగ నొనర్ప మానకుండు మిక్కిలి. 315

చ. అనవుడుఁ జింతదక్కి వసుధామరముఖ్యులు నవ్వసిష్ఠుఁడుం
దనసచివవ్రజంబుఁ జనతమ్ముఁడుఁ బౌరులుఁ గూడఁ జందనేం

ధనఘృతముఖ్యసౌరభపదార్థచయంబులు గూర్చి తండ్రికిం
దనరఁగ నగ్ని యిచ్చి విదితంబుగ నబ్భూతుండు సద్విధిన్. 316

వ. ఇట్లు పితృమేధంబు యథావిధిక్రియాకలాపంబుగా నిర్వర్తించి. 317

క. భూదానంబులు వస్త్రకన్యాదానంబులును గోసహస్రంబులు ను
ర్వీదేవతలకుఁ గడునే, ర్పు దశదివసంబునందు ఘనుఁ డొసఁగెన్. 318

వ. మఱియు నద్దశరథున కమరలోకనివాసప్రాప్తికరంబులును దమకు నశుచిత్వనిరాసకంబులు నగు క్రియాకలాపంబు లెన్ని యేని నడపి సమస్తజనంబులన్ భోజనదానంబులం దృప్తులం గావించి సుమంత్రప్రధానామాత్యబ్రాహ్మణపౌరజనపదనికరపరివృతుం డగుభరతుం గనుంగొని యరుంధతీప్రాణవల్లభుం డిట్లనియె 319

ఆ. సమయగతుఁడు రామచంద్రుఁ డిచ్చట లేమిఁ, బూజ్యరాజ్యభారముఁ బూను మిక్కఁ
గులలయంబు వేడ్కఁ గూరునే రాజు లేకున్న భరత సూనృతోక్తినిరత. 320

వ. అనుటయు విషాదమనస్కుఁడై. 321

క. నీ వఖిలమెఱిఁగియు న, న్నీవిధమున ననుట యెల్ల నేనెఱుఁగుదు మ
ద్భావము సమస్తజనసం, భావితముగ నిప్పు డెఱుక పఱుతుఁ గాదే. 322

మ. ఫలమూలాశనుఁడై కుశాసనుఁడు నై పర్ణోటజావాసి యై
బలవద్దైవకుశాసనుం డయి మహాపాషాణపర్యంకత
ల్పలచేలాన్వితుఁడై మదగ్రజుఁడు వల్కాసనం దపంబూనను
జ్జ్వలభోగాస్పదపట్టణంబునను నిల్వన్నాకు సద్ధర్మమే. 323

చ. పలుకులు వేయు నేల మది పాలన మే నొనరింపఁజాలఁ బె
న్మలుకులమీఁదఁ బోలెఁ బదముల్ దగ నిల్వవు నేల వామనం
బులుకుచుఁ దత్తరించెడు గ్వజోత్తమ యిప్పుడ పోయి మేనఁ గ్రొం
బులకలు గ్రమ్మఁ దీర రఘుపుంగవుఁ జూడక యుండ నేర్తునే. 324

క. అవనీరతుఁడనై రాఘవునిం బ్రార్థింతు నతఁడు రా దను నేని
బ్రవిమలశాచార్య మహో, గ్రవనీవిహరణము నాకుఁ గర్తవ్యమగున్. 325

వ. అని తనవిశ్చయంబుఁ దగ నందఱకు న్వినిపించి వారలె
ల్లఁ దనుఁ జుట్టిరా నపుడు లక్ష్మణపూర్వజుఁ డవ్వసిష్ఠుఁడుం
జననులు ముమ్మరు సచివసత్తములు హితులు నమహారథే
భనిఖిలసద్భటోద్భటజనప్రబలాశ్వములు సైన్యంబడన్. 326

వ. సహోదరుండై యయోధ్యాపురంబు వెలువడి వేగిరంపుఁ బయనంబులం జని చని. 327

ఉ. సాధునికాయసేవ్యఁ డమసాధునిఁ గాయము వొంగఁ గాంచి త
ద్రోధవిభాస్వదాతపనిరోధవిశాలరసాలభూరుహా
శ్లేషము వేడ్కఁ గూర్చె నృపశేఖరుఁ డాభరతుండు మూఁకసీ
వ్యాధినిరాసకంబులు దదంబువులం గొనియాడి మ్రొక్కుచున్. 328

క. అన్నది సద్భక్తిస్తుతిసుభియ,న్నది నటుఁ గడచి భరతుఁ డతిగయమునఁ దా
నన్నదిశకు గుహతోఁ దా, నన్నద్ధి మదినూది నడచె ననుజసహితుఁడై. 329

వ. ఇవ్విధంబునం జని యొకనెడ వినోదంబులగు నదీనదంబులు తుంగంబులగు గిరిశృంగంబులు విశాలంబులగు సాలంబులు నాలోకించుచు సరయూగంగాసంగంబు నుత్తరించి గంగాతీరంబునకుం జని యందు. 330

ఉత్సాహవృత్తము.

సాధునీతిఁ గనియె రాజసత్తముండ సత్తతా, సాధునీనిద ఘునఘుత్సాలితాత్మధాముని
వ్యాసుసీస్థు. దీనశత్రుసాధునిద్ధసన్మనీ,షానుగంధమున్ గుహాన్వి షానివాసమునిన్.

వ. ఇట్లు గాంచుటయు నగ్గుహుం డవ్వాదరపూర్వకంబుగా భరతున కిట్లనియె. 332

క. ఇలు వెలువరించి రాముని,కలిమిం గొని యంత నిలువక కలుషవత్తివై
బలిమి వెంట నతనిఁ దలపడఁ, దలఁచి యరిగెదొ త్సుతుఁ బ్రోతంపుఁదలఁపున్. 333

చ. అన నతఁ డోసి సాదవిను మట్లులు గాదు మదగ్రజన్ము న
జ్జనకసుతాసమేతు నృపసత్తము రాముని లక్ష్మణున్ జగ
జ్జననుతికీర్తి నైన ద్విపదసాధ్య కయోధ్యకుఁ దోడితే ముదం
బున నిటు పోక నీకగు నె పోకడమాలినపల్కు పల్కఁగన్. 334

చ. అనుటయు సంతసించి యతఁ డాతనికి న్విహితార్ఘ్యపాద్యము
ల్పనుపడఁగా నొసంగఁ దగు భంగిగ గంగఁ దరంగిణీమణిం
బొనరఁగ నుత్తరించి గుహుఁ బో వివరించి విరించికృత్యమె
వ్వరికి నలంఘనీయ మని వాక్యము నంచుఁ దలంచుచు న్వెసన్. 335

వ. భరద్వాజాశ్రమంబునకుం జని. 336

క. అమ్మునిపతికి నమస్కా,ర, మ్మొనరించుటయు నాదరమ్మున నిటు రా
రమ్మని భరతుని కరముఁ గ,రమ్మున గీలించి ముని కర మ్మనురక్తిన్. 337

క. మనమున వందక్కఁగము నీ,జనకుఁడు మృతిఁ బొందె విధివశమ్మున నిటు రా
మునిఁ గానఁ బోవు టెంతయు, ననకూలం బయిన కార్యమని పెంపొసఁగన్. 338

క. నలనొప్ప రాముఁ డరిగిన, వలను భరద్వాజమౌనివలనఁ దెలిసి య
వ్వలఁ జనియె భరతుఁ డెంతయు, వలనగు ల్వాడిఁ పులుఁగువలె నతిభయుఁడై 339

వ. ఇట్లరిగి విచిత్రకూటం బగుచిత్రకూటంబు సమీపంబునకుం జనునవసరమున 340

ఉ. ఎప్పుడు రామచంద్రముఖ మేర్పడఁ జూతుము కన్నులారఁ ని
క్కెప్పుడు రాముభాషణము లింపుగ వింటుము వీనులారఁ దా
నెప్పు డయోధ్యకు న్మనల నేలఁగ వచ్చును మిత్రులార యిం
కెప్పుడు వేడ్కఁ బౌరజను లారని రాగము లుప్పతిల్లఁగన్ 341

క. పలికెడు పలుకులు తురగమ్ముల హేషలు మత్తనాగముల బృంహితము
ల్గలసి బలిసి యుక్కొనఁ, గంభీరనంబులకు భీతి గలిగించుటయున్. 342

క. తద్రవమ్ముం బతిమ్మగో, పద్రవము సల్లక్షణుఁ డూహించి మొంద
గద్రుమము నెక్కి కనియెన్, భద్రముగ వచ్చుచున్న భరతుని సేనన్. 343

వ. కని ససంభ్రముండై రాముం గని 344

క. రామ వినుము భరతుఁ డేపట్టి, కో పమున కడకు వచ్చుచున్నాఁడు తనదు
న్స్వామిత్వ మనలఁ దోడ్కొని, పో మనమునఁ దలఁచి రాక పోదు నిక్కము సుమీ. 345

వ. అనిపలికి నయ్యవసరమ్మున. 346

చ. సరభసవృత్తి మామల విచారము వేడ్కయుఁ దోఁప నేగి యు
ద్భరతుఁడు దత్సహోదరుఁడు భ్రాతఁగఁ గాంచి రమానవేంద్రుని
న్నిరతశమాశ్రితైణఫణినిర్వృతినిగ్రహవాఁగ్ఖగంధుని
బరమపవిత్రతాపసకృపాగసపాంద్రుని రామచంద్రునిన్. 347

వ. ఇవ్విధంబున సందర్శించి. 348

క. పొరిఁబొరిఁ బులకాంకురములు, శిరమునఁ గ్రమ్మఁగ సరి మ్రొక్కిరి స
త్కరిచరణలలాటంబులు, నురములు భుజములును భూమిఁ బొలయునఁ బోరయున్. 349

మ. అటు తన్మ్రొక్కినమ్ముద్ధతమ్ములను సద్యఃప్రీతి సంపూర్ణలం
బటువాగ్వంబున రామచంద్రుఁ డవనీపశ్రేష్ఠుఁ డానందిఁ గాఁ
గిట నాశీర్వచనాళిపూర్వకముగాఁ గీలించియుం జేర్చి యు
త్కట మాచుండఁ దదీయమస్తకము లాఘ్రాణించి భావించియున్. 350

క. తనకరములఁ దమ్ములవ్వడు, తనువులు నిమిరియు నతం డతనుమోదమునం
దనియఁడు రాముఁడు ఘనచంద్రదనద్యుతులు గావె సహజదర్శనము లిలన్. 351

వ. అయ్యవసరంబున. 352

క. భూమ్యాత్మజకును ఫణిపతిసౌమ్యుండగు లక్ష్మణునకు సముచితముగ న
త్యక్రమ్మత మ్రొక్కెను రామస్వామ్యనుజుఁడు లక్ష్మణానుజన్మసహితుఁడై. 353

వ. ఇట్లు మ్రొక్కి కుశాసనంబుల నాసీనులై యున్నెడ రాముండు. 354

చ. అనుజులఁ గాంచి సేమమె కదా [illegible] కన్న నన్నతో
ననఘులు వార లొప్పిరె [illegible]తి భూపతి దా [illegible]తివ్యథా
జనితభవద్వియోగఘనసా[illegible] గిరిఁ దగఁ జేరె [illegible] నాతిలో
మునిఁగినవాఁడు దైవ[illegible] గుణ [illegible] నే. 355

చ. పరమకృపాకర[illegible] డాఁక[illegible]వేది కీర్తిత
త్వరమతి సూన్పుకవ్రిసుఁడు పాదసరోజ[illegible] నం
బరమణికంకణాగ్రహిమభానుఁడు బాహులు లాద్ధ[illegible] నూ
వరమణి నైమొ తండ్రి పితృవ్యులనె న్మనల న్మహేశ్వరా. 356

క. సమరమున సురాజేగుల, సమయింపఁగఁ జాలు నావసము కలపతి దా
సమసె నీ[illegible]గలువనవాసము నొం[illegible]దిన యేడవనమున మహాత్మా 357

చ. అనుటయు వారిపల్కులు మహాశనికల్పములైన మూలక
ర్తనిపాతసాలములవిధంబున నేలను వ్రాలె రాముఁ డా
తనికిరియు లక్ష్మణాంతవసుధ[illegible]ను స్వసుధాత్మనూజయుం
బెనఁపగు వంత నెంతయుఁ దపించుచు మూర్ఛమునింగి నంతటన్. 358

ఉ. ఇంచుక సేదదేఱి వసు[illegible]శు[illegible] చాలఁగ
ఖించెను తమ్ములం గని ప[illegible] బడు వా[illegible] కరిమ్మతి
న్మించి[illegible]ని మికేనియు మనోధృతి నాలమిఁ దండ్రిఁ గూర్చి శో
కించెను దండ్రి శోకమునకృష్ణితాపము నే[illegible]నే. 359

ఉ. వెడియు రామలక్ష్మణులు వే[illegible]విధంబులఁ దండ్రిఁ గూర్చి మా
ర్తాండకులేశ హా దశరథ[illegible] రాజ వే
దండసుతుండ దండధరదండ[illegible] నో
క్కెండఁగ నేడ్చి ర[illegible] నాయనా. 360

క. భీతాత్మ యగుచుఁ దనయిరు,[illegible] బిసిక్కొను [illegible] జీకిరుడిరడుమ
న్నీత వగచె ది[illegible] కేగితె. ధాత్రీతు[illegible]మాహా. 361

వ. అని మఱియుం బలవింపుచున్న సమ్మున. 362

శా. కైకానందనుఁ డన్నదిక్కులను భూకాంతాసుతం దాపకృ
చ్ఛోభా[illegible]స్తసమగ్రవా[illegible]సంశుద్ధాంబోధాతిశాం
తాకృష్టాత్ములఁ జేయుచు న్మహింగవంశ్యస్వామి గాఘుండు గం
గాకూలాంకముఁ జేరి యందు నిగమోక్తప్రక్రియం జన్యున్. 363

క. అనుజప్రియాసహితుఁడై, మనుజప్రవరుఁడు దివంబు మగ్నాత్ముండై
జనకునకుఁ దిలోదకవిధు, లొనరిచి కృతకృత్యుఁ డగుచు నటు జను సేరెన్. 364

ఆ. ఇట్లు వచ్చి రాముఁ డెరిఁగి యమునంబు, ననుజవరులఁ బట్టికొన మహోను
గ్రశుగవాతి వారిలె వానుగవాతిఁ గూలు, నగము నట్లు పుణ్యనగమునందు. 365

వ. ఇవ్విధంబునం బితృమరణశోకవ్యాకులితమానసుం డైన రామచంద్రుని భరతుం డూ
రార్చుచున్న యవసరంబున గురుండు కౌసల్యా కైకా సుమిత్రలం దోడ్కొనివచ్చి
సముచితంబుగాఁ దర్పణాదికంబు నడపుటయు రాముండు సీతాలక్ష్మణసమే
తుండై కన్నీరుఁ దదఁఘ్రిపుణ్యభాగంబులఁ బడుటయు నక్కాంత లక్కొండు
కలం గోడలం జీరించుచు నక్కలం గదియించి వెక్కి వెక్కి యొక్కుగుక్కదు
క్కులుపిక్కటిల్ల నేడ్చిరి మఱియును. 366

ఉ. ఎల్లజనంబులు న్వినఁగ నీల్గినప ట్రైఘం దలంచుచుం
దల్లితోరుసద్గుణవితానను నప్పును పేరుకొంచు నా
తల్లులుమువ్వురు న్సుతులు దారుణశోకభరంబు నొంది పెం
దల్లడ మంది యేడ్చినవిధం బది యెచ్చటనైనఁ గల్గునే. 367

క. పుత్రుఁ కాంతలు కోసలపుత్రియుఁ గైకయును మగధపుత్రియు నగతోఁ
బుత్రులకై ఘాత్రీ, పుత్రీదైన్యంబు గాంచి పొగిలిరి మిగులన్. 368

వ. అప్పుడు. 369

ఉ. నాకుఁ బోత్రి కేగిన జనప్రభు మామఁ దలఁచి చింతతో
నాకులహాలికాతిలక యైనధరాసుత యేడ్చె నేడ్వఁగా
నాకులపాటుఁ జెందెఁ గుసుమాక్షులఁ బువ్వగసాత్రి లోల్కుచు
న్నాకులు తద్విలాప మశమానము గాదె వడిం దలంపఁగన్. 370

వ. తదనంతరంబున వసిష్ఠభరతప్రయత్నంబునం గొంతవడికిం గౌసల్యానందనుండు దె
లివి నొందుటయుం దక్కనవారు నుపశమిల్లిరంతఁ బౌరజానపదబ్రాహ్మణగురు
బంధుభృత్యామాత్యప్రియానుజప్రియాసమువేతుండై పవిత్రసమస్థలసుఖాసీనుండై
రాముం డుచితవచనంబుల నానందంబు గావించుచు నుండె కొండొకసేపునకు భ
రతుఁ డానవంబునం బ్రసాదమహితం బగు మాడ్కి నిగిడించి పితృనిర్దిష్టదిష్టం బిట్టం
బుగ వనంబునం గడపి పురంబున కేమగుడి నచ్చునంతకుం గరుణ గలిగి ప్రజాపరిపా
లనం బొనర్ప నయోధ్య కరుగు మన్న యని సుప్రేమసాదరబహుళంబుగా నాడు
టయు భరతుండు విషాదంబు నొంది యున్నం గనుంగొని 371

ఉ. భూతలనాథనాథ రఘుపుంగవ క్రోధము దక్కి నన్ను నీ
శీతలదృష్టిఁ జూచుచు వచించెద రాజ్యభరంబు సర్వము
న్నాతఁడెఁ బెట్టఁ జూచెదవు నాతలఁ బట్టము గాదు నీవు ధా
త్రీతల మేలఁ గావలదే జగమెల్ల నుతించు చుండఁగన్. 372

క. ఇనవంశ్యవర్యుంబునఁ జక్రికొడుకు రాజు కరుణఁగని కులయుముం
జనవర పాలుపొందుం జ్యేష్ఠ రాజ్యము సేయుపొంటె నరుదె వ్యనఘా. 373

సీ. కేకయాత్మజ వడపిన కృత్యంబు, నించుకయు నెంచకుము భవద్వ్రతయుమందు
నత్యవాగ్రహమూర్తి వీ వఖిలభూభృగణ్య గహింయింప రమ్మ వరమ్మ నిమ్మ. 374

క. గర్ణిత్వా న్యాశ్రమములు, వర్ణాశ్రమధర్మములుచు వసమజనగు
వర్ణసువర్ణము లడఁగు, వర్ణితుఁ డగు రాజు లేని వసుమతిలోనన్. 375

ఉ. కావున నాగుపాదగముఁ గైకొని నీవు జగజ్జనంబులం
గావు నరాళిసత్కరుణఁ గాచినధర్మపుగో సమూనముల్
గావు నరేంద్రధర్మములు కారుణికత్వగుణోఘ పేవనా
గా వనభూమి నీకుఁ దిరుగంగను నే మదిగుంద నీక్రియన్. 376

శా. క్షోణీభారము నిర్వహింప నహితక్షోభంబుఁ గావింప న
క్షీణానందము భూజనాళి కొసఁగ శ్రీరామ రమ్మవన
క్షోణి న్నిల్చిన రాను పొమ్మనుచు నాకు న్నీవు దెల్పంగ మ
త్ప్రాణంబు ల్వికలంబులంచితి సుమీ ప్రాణోపవేశంబునన్. 377

క. చాల స్వగపురి వనమున, నేల నివాసంబు నేల నేల నరి మ్మేఁ
జాల భూపాలకవు నీ,పాలన వసియింతు వగ్నపాలకవరా. 378

వ. అనుటయు రాముండు మనస్వికుండగు దగ్గరదనా రమున్నై 379

ఉ. తమ్ముఁడ వెత్తినాఁడవు గదా తెలసి న్భవదీయధైర్య మే
నిమ్మెయి రాజ్యపాలనకు నియ్యకొనంగఁ దండ్రిపంపు భా
వమ్మున నిల్పి నాలు నవశ్యము గుర్వ్మతి వత్తు నీవు నా
ర్షమ్మున నాచరింపుము ప్రజాపరిపాలన మప్రమాదివై 380

క. మవలో కిరవార జనకుని, పనుపున వర్తింపకునికి పాడియె గుణమం
డన నీ వెఱుఁగవె ధర్మువు, ననుఁ గావింపకుము రాజనందన యింకన్. 381

క. పితృభక్తి నేమఱక దైవతపూజాపరుఁడ వగుచు వసుమతియులరన్
ధృతిమంతుఁడవై వత్సర,చతుర్దశము బోవుదాఁక ప్రజలఁ బ్రజలక్రియన్. 382

చ. అనుటయు నేమియుం దిరుగనాడక యుబ్బరమున్ రాముచం
  ద్రి నిఖిలభూధరంబు సుకరంబుగఁ దాల్చుట యుంకె నాకుఁ ద
  ప్పనిపనియేని నీ చరణపాదుక లొసఁగి యన్న్య తత్పదం
  బున ననుజాగ్రజుం బ్రియమానమున నెలయుంచు నెదమనన్. 383

క. అని తనుఁ బ్రార్థించెడు తమ్ముని నెమ్మోము చూచి యానంగి మోదంబున రా
  మనరేంద్రుఁడు గౌఁగిట నిడికొని సంభావించె నతఁడుఁ గుతుకము నొందన్. 384

గీ. భరతశత్రుఘ్ను లంత సంభరితసత్త్వహర్ష మగ్గాను లగుచుఁ దదంఘ్రి రూపము
  మస్తకంబులు సోఁక నమస్కరించి, మరుపు వీడ్కొని నెరి వనంతరమున. 385

వ. శ్రీరాముండు దమదేశ కమ్మలించు నవయ్యుఘ్యోగమ్మలకుం దాసోపశోభనంబు లగు
  భావణంబుల నానందంబు నొందించి యెక్కి వీడ్కొల్పి పౌరబ్రాహ్మణభృత్యా
  మాత్యజనంబులకు నమస్కారప్రణామాదరసంభావనాపూర్వకంబుగా సెలవొసగి
  వసిష్ఠానుజ్ఞాతుండై సీతాలక్ష్మణసమేతుండై మగిడి పర్ణశాలకుం జనుటయు. 386

గీ పాదుకలు భద్రకుంభినుంభస్థలమున, బాదుకొల్పి మొగంబున భరితముకులు
  భరతశత్రుఘ్ను లుభయపార్శ్వముల నిగుడ, చామరచ్ఛత్రములు పట్టి చనిరి సరగ 387

వ. ఇవ్విధంబున సమస్తబంధుజనపరిజనగురుపరివృతుండై చిత్రకూటంబు విడిచి భర
  ద్వాజాశ్రమంబుఁ గడచి గంగాతీరంబునకు నరిగి యట్టియెడ. 388

క. తత్కాలంబున నాపాలనమునకు గుహుఁ డొక్కెడ నిలిచి యుండుటను మసం
  పత్కలిత మగుచుఁ దగు కల్యాణుఁ డీరీతిని వచ్చెఁ నుతింపఁగన్. 389

క దర్శనమాత్రముననే సకలజనముల సంతరించి పరుగిడు తప్పుదనక
  స్పర్శనమును గనపడిన భక్తుని దర్శనము సేయగ నెంచుచున్. 390

గీ. ఎదురువచ్చిన గుహునకు నిట్లు మెచ్చఁగ, రాము వోయి యనకొంచుయి నిజను గనిని
  యతిని వైన సహోదరు నుంచి దాఁటి, గంగ యుదకంగఁ జనిరి గంగంగ. 391

వ. ఇట్లు సమస్తజనసమేతులై గంగాతీరము ఆచరించి గుహుండు వనుప ను
  చితపదముల నతనిం జని తన సాగరం బంగడచి సాకేతసామీప్యంబునకుం జని. 392

క. పల్లెవిరియు తల్లడము, దల్లుల నంగురిపి యాయ్యమ్మా పురముగాంచి
  పెల్లుగా పురిని మనం, బొల్లమి నప్పురము జేరక యుచితంపుమెయిన్. 393

క. స్వగ్రామము నజ్జనంబుల్ తన గ్రామము వదలి కడు యశఃపుంజంబుల్
  నిగ్రామల నప్పుడు నంది గ్రామమున వసించి నిష్ఠాపరులై. 394

వ. ఈ ధీతపరివారసమేతులై యుండి రంత నప్పురమునందు. 395

చ. సుఖమున ధారుణీజనులు సొంపు వహింప లసన్మఖక్రియా
న్ముఖమున ధారుణీసురసమూహము పెంపు దలిర్పఁ బాడుగా
ముఖమున రాజ్యకృత్యము ప్రమోదమున న్నడవంగ రాజధ
ర్మఖని యనన్ వసించె మతిమంతుఁడు రామనిరాకవారుచున్. 396

వ. ఇట్లయోధ్యాపురసమీపంబున నొక్క యూటుకూరిపల్లియను చితవర్తనంబుల నుండె
నని చెప్పి ప్రమదాతిరేకంబున. 397

శా. దైతేయప్రకటాటవీదహన భక్తత్రాణపారీణ సు
జ్ఞాతానాగతవర్తమాన గతదిష్టప్రక్రియాసన్మతి
ఖ్యాత ఖ్యాతికృపాకరప్రసన్నశాలాక్షాతిసంభావితా
జ్ఞాతావాస మునీంద్రమానసనివాసా తాపసాంచితా. 398

క. పంకజలోచన మునిజనపంకవిమోచన సిశేషభాసుర శ్రీవ
త్సాంక కరుణాంబుసేచన, పంకజనిభ కామినీపరిభావితవచనా. 399

మత్తకోకిల. పాలితాఖిలలోకనాయక భక్తసాఖ్యనిధాయకా
కాలభీకరసాంపరాయక కాలకాలనుతాయకా
కాలనీరదకాయనీరక కామజిత్ప్రియసాయకా
శీలయుక్తజనప్రదాయక శీలవేంకటనాయకా. 400

గద్య. ఇది శ్రీసూర్యనారాయణ పదాబ్జధ్యాన పరాయణ భూమవైశ్యకులయ
మనార్యతనయ పండితసేవాసముచ్చయ శ్రోత్రపల్లి లచ్చయ ప్రణీతం
బైన దాశరథివిలాసంబను మహాప్రబంధంబునందుఁ

తృతీయాశ్వాసము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీశారదాంబాయైనమోనమః

# దాశరథివిలాసము.

## చతుర్థాశ్వాసము.

శ్రీకాంతాననముఖశా-
లీకాంతరమహితఘనపవిత్రకృతిష్ఠా
నాగావాసా సహాసను
హాటకరిపుగ్యతి వేంకటాద్ర్యధ్యక్షా. 1

వ. దేవా తదనంతరంబ ధాంధానం బవధరింపు మట్లు రఘువంశుండు ధర్మవిరతుండై నందిగ్రా-
మంబున నివసించెనని చెప్పి యప్పట్టు ప్రట్టువుదపసి వెండియు నిట్లనియె. 2

ఉ. తమ్ముని గాంచి రాముడు సుధారసతుల్యము లైనవాక్కులన్
యమ్మల నిట్లు పల్కె మన మన్యవనంబున కేగ కీపుశా-
లమ్మగు పర్ణవేశ్మమున లక్ష్మణ నిల్చితిమేని దాపురా-
పమ్మగు టాత్మనెంచి మనపజ్జకు నచ్చెదరిందు క్రమ్మఱన్. 3

క. వచ్చుచు బోవుచు నున్న, స్వచ్చను విఘ్నంబు పిపీలవాసంబున కే
నచ్చుపడం దెల్పితి నిక, నచ్చో నుండం జన దకలి కేగిరయొప్పన్. 4

వ. అని పలికి సీతాలక్ష్మణసమేతుండై చిత్రకూటంబు వదలి చని ముందట. 5

సీ. ఘనలతాతన్వులు కౌంగిలించికొనమి, న్నందియొప్పెడు నటపాళిలయును
పాషాణకంటకబహుళంబులై కౌరపథయుంకరములైన వర్త్మములును
జీర్ణపర్ణములలోం జిటచిటధ్వనులతోం, గుమ్మడంబర్యాలు వాలుగోధికలును
దరుకోటరాంతరస్థఫణిఫణామణిప్రవాతఘృణాఖ్య ల్ముకకాజాతములును

గీ. సామజవ్యాఘ్రభల్లుకశరభములును, గలిగి భీకరమగు దానిం గని సమరశ
రణ్యమగు నొక్కదుర్గమారణ్యమంత, సన్నుతనుయూర్తి రామరాజన్యమూర్తి. 6

వ. ఇట్లు కనుంగొని. 7

శా. వన్యేభోగ్రలులాయసింహశరభవ్యాఘ్రాచ్ఛభల్లాదికా
ధ్వన్యాభీలమృగావలీభయదకృద్ధ్వన్యాధికాకంపితా
వన్యాత్తోద్భవసాధ్వసాపనయనవ్యాసంగుఁడై యాత్మశిం
జిన్యారావ మొనర్చె రాముఁడు పలాశిస్తోమభీతంబుగన్. 8

వ. నిజధనుష్టంకారఘోషంబున వనమృగంబు లెవ్వియుం దమ్ముఁ జేరక పాఱునట్లుగా
వించుచు వివిధఫలమధుర మధురసంబుల నవనిజకుం దృప్తి చేయుచు నయ్యయిలతా
కుంజపుంజంబులం జూపుచుం జనునవసరమ్మున లక్ష్మణుం డన్నం గనుంగొని. 9

ఉ. సారము లోననూఁదికొని చంచలభావ మొకింత లేక వి
స్తారశిఫాచ్ఛటల్ జటలచందము నొందఁగ వల్కలంబులం
జీరలు గాఁగ శాఖలు విశీర్ణత నొందఁగ రామచంద్ర దు
ర్వారతపోభరం బిటు లరణ్యము నిక్కియుఁ దాల్చెఁ జూచితే. 10

వ. అనుటయు మహానందంబు నొందుచుం జనిచని. 11

సీ. ఆఖుశాబకకేలిహానసామాజిక, వర్తితపటుతరగర్తములును
వాతాయమానసవ్రాతఘోరవ్యాఘ్ర, కులసమాకీర్ణనికుంజములును
మృగరిపుప్రకరగంధగజేంద్రసంఘాత, దంతురితగిరిగుహాంతరములు
భీతికృద్ధోతువారాతతశుకశారి, కాటదంచితతరుకోటరములు

గీ. శ్యేనబాలకపోతసంశ్రితమహావి, శాలమహనీయబాలరసాలములును
గలిగి విదళితఘనపథకనియజన, తాశ్రమం బగునొక తాపసాశ్రమంబు. 12

వ. కనుంగొని యమ్మహాశ్రమంబుఁ బ్రవేశించి యందు. 13

క. అనసూయాహృదయేశ్వరు, ననసూయాహృదయకమలు నత్రిమునీంద్రుం
గని తత్పదంబులకు వందన మొనరించుటయు నద్భుతప్రమదమునన్. 14

క. దీవించి రాముఁగని ముని, భావం బలరార నర్ఘ్యపాద్యంబుల సం
భావించి యనంతరమున, భావభవనిభు నసుమిత్రపట్టిని మిగులన్. 15

వ. సముచితసత్కారంబుల మనఃప్రియంబు గావించి రామలక్ష్మణులం బవిత్రకుశాస్త
రణంబుల నాసీనులం జేసి కుశలం బడిగి తానును సముచితాసీనుండై మధురసంభాష
ణమ్ములం దేల్చుచున్న యవసరంబున. 16

మ. అనసూయాచరణారవిందముల కత్యంతానురాగంబుగాఁ
దనసీమంతగతోల్లసద్ఘుసృణముం దాకించి చేదోయి నొ
య్యనజోడించి నమస్కరించుటయు నయ్యాత్రేయి ధాత్రీసుతా
వనజాతాయతనేత్ర నెత్తికొనియె న్వాత్సల్యసంపూర్ణయై. 17

వ. ఇట్లాశీర్వచనపూర్వకంబుగా నెత్తికొని నిజవిశాలపర్ణశాలామధ్యంబున సుఖాసీన సజ్జానకి నుద్దేశించి. 18

చ. సుఖములరోసి కాననవసుంధరయందిత్పనాజ్ఞ నేగుదెం
చి ఖరకరాతపంబునఁ గృశించెదు భర్తపిఱుందనవ్వన
న్సుఖముదలిర్పనుండెదవు ముక్తభయస్థితి వైపతివ్రతా
త్వఖనివినీవునీకుసరివత్తురె యుత్తమమత్తకాశినుల్. 19

వ. అని మఱియు ననేకవిధంబులం బొగడి. 20

గీ. అభిరామకమసుభగతాభివృద్ధి, యగు నిదిధరించువారల కని వచించి
కంబుకంఠికినంగరాగం బొసంగె, నత్తపస్విని యనురాగ మతిశయిల్ల. 21

ఉ. ఈకరణిన్మునీంద్రసతి యిచ్చినగంగగు నంగరాగముం
బ్రాకటలీలఁ దాల్చి కడుఁ బ్రార్థనసేయఁగ నామెతోడ ని
ర్భీకుఁడు రామమూర్తి దను బెండిలియైన చరిత్రమెల్ల సీ
తాకులకామినీమణి ముదంబునఁ దెల్పి యనంతరంబునన్. 22

సీ. అత్రిభార్యకు వినయంబునఁ బ్రణమిల్లి, కులసతీధర్మము లొక్కొక్క మిగుల
వినవాసచేసెద వినిపింపు మనవుడు, నయ్యవనీజాత కాదరమున
భర్తమాటకు మాఱుపల్కకుంట తలవాకిట మెలఁగుటయుఁ బాయసము నొకర్తు
సేవించుటయును నిషిద్ధమెబ్భర్తకు, రూపియైన హరిస్వరూపి గాఁగ

గీ. మదినిరూపింపమి కడు దుర్మార్గమగు మహాత్తరంబుగ నాత్మభయార్తయగుట
యత్తఁ బదరుట యశుచియై యుత్తవిల్లుటయును గూడని కార్యము లయనినిచె
నత్తపస్విని సత్కృపాయత్తయగుచు. 23

క. భూసురపూజాసిపయా, నాసక్తకలగుటయొప్ప దనిమఱియునసా
ధ్వీసాధుచరిత్రంబుల, భూసుతకెఱిఁగించె నత్తపోహితకరణిన్. 24

గీ. అట్లు దెల్పఁగ సీత ప్రహర్షయయ్యె, నంత శ్రీరామలక్ష్మణు లత్రిమౌని
కథితపుణ్యకథాసమాకర్ణనమునఁ, దృప్తులై మోదవారాశిఁ దేలుచుండి. 25

ఉ. అత్త్రిపురాంతకప్రతిముఁ డత్రిమునీశ్వరుఁ డాదరింపనా
రాత్రివసించి వేగినఁ గరంబులు మోడ్చి తదాజ్ఞనొంది సౌ
మిత్రిసమేతుఁ డత్రిసతి నెల్లనవీడ్కొనివచ్చియున్న భూ
పుత్రినిగూడి యేగె నృపపుంగవుఁ డారఘురాముఁ డాదటన్. 26

వ. చనుచనసగమ్మున లక్ష్మణుఁ డన్నం గనుంగొని. 27

చ. ఒకగణి కామతల్లి సుమనోజ్జ్వలమై మృదుపల్లవాళిఁ బా
యక విటపోపగూహనము నైయిదె సొంగెను రామ చూచు మా
నొకగణి కామతల్లి సుమనోజ్జ్వలమై మృదుపల్లవాళిఁ బా
యక విటపోపగూహనము నైయిటు సాగుట యుక్త మే మునీ. 28

వ. అనిపలికి. 29

క. ఆధరణీశ్వరుఁ డనుజ సహోదరముగఁ గాంచి మునుల నరిగి కనియెం బ
ర్ణాదుల మునివరులనప, ర్ణాహారతపసుల నత్యగణ్యుల నంతున్. 30

క. కనివారి యాశ్రమములకుఁ, జనివారలొసంగు ఫలరసంబులుఁ దేనె
ల్గొని యమ్మునీశ్వరుల వీ, డ్కొని రాముఁడు దివలల్లి కొనిసవన మునన్. 31

వ. జానకీలక్ష్మణ సమేతుండై పాపాంతకంటక సంస్పృశంబులై పావనంబులు గండు
చుం దొట్టివడ మందగమనంబునం జనునెడ. 32

ఉ. నిక్కి విరాధనామ రజనీచరుఁ డొక్కఁడు వచ్చి జానకిం
బ్రక్కనఁ బట్టి మూఁపునఁ దగంగ వహించి విశేషరోషుఁడై
మిక్కిలిఁ గొంచుఁబోయిన సమేయబలాఢ్యుఁడు రాముఁ డంతఁ బే
రుక్కునవాని కడ్డుపడి యుద్ధుఁడై యనుజుండు దోడుగన్. 33

వ. ఇట్లు రామలక్ష్మణులిరువురు నెదిరించి. 34

శా. క్రోధోద్రేక మనస్కులై రఘువరు ల్గాత్రాస్త్రజాలంబుల
న్వేధింపం దనుజాధముం డతిదురావేశుండు విస్తారమా
యాధారేయుఁడు సీతఁడించి వెసతో వారాముని న్లక్ష్మణు
న్బాధింపన్నుకట్టి పట్టుకొని యంసద్వంద్వమునం జేర్చినన్. 35

ఉ. వారలఁ గాంచి సీతవగవన్ జనకాత్మజఁ గాంచి వారలు
న్వారనిదీనతం బొరయ వాఁడు రయంబునఁ బోదలం ముకున్
శ్రీరఘురాముఁడుం బురుషసింహుఁడు లక్ష్మణుఁడుం బలాఢ్యు నే
పారఁగఁ బాఱనీ కదిమిపట్టిరి కంఠము రెండుప్రక్కలన్. 36

ఆ. అదిమిపట్టి వాని నల్పసత్త్వునిఁ గనె, జెంగి బుధులకందఱికి హితంబు
లైనవాక్యయముల నాళులుబోధించి, విమికమిశరోష వేగులను. 37

చ. తులువ భయంకరాస్త్రములఁ ద్రుంచుట యెంతయు నొప్పుఁ గాక నీ
తులు వలుకంగ నేలయని దుర్మతి నీలచేతికిచ్చి గం
తులవు నె పోషపోషముదె త్రుళ్ళఁడగించెద మంచు వానిచే
తు లవనిఁ గూల్చి కొక్కెమొగిఁ దో ఋజమిత్రకులాబ్ధిచంద్రముల్. 38

వ. తదనంతరంబున. 39

క. కంఠముఁ దెగనఱకుడు నతఁ, డుంఠితుఁడై వాఁడు నేలఁ గూలెను నెదసో
త్కంఠులు నిలువుటికిరి, కంఠీరవములిరిన్ డిగ్గుమటు దకరణిన్. 40

వ. ఇట్లు లంఘించి జానకిభయంబు వాపి యుల్లసిల్లి రంత. 41

గీ. రామబాణనిహతిఁ గంధంబు ద్రెస్సి, యతుణను రామలక్ష్మణు లబ్బురపడ
శాపమోక్షంబుఁ గాంచి నిశావరుండ, గర్వుఁడగు కుంబురాఖ్యగంధర్వుఁడగుచు. 42

సీ. చెంతకువచ్చి రామనృపశేఖరుఁ గాంచి నుతించుచు న్నిజో
దంతమునంతయుం దెలిపి తత్పతివీడ్కొని యాక్షణంబని
శ్చింతమనస్కుఁడై ఖచరసింహుండు వోయిన మానవేంద్రుఁ డ
త్యంత పవిస్మయాత్ములగు నట్టిధరాతన జానుజాత్తుఁడై. 43

క. అరిగిభయంకర వనములఁ, దిరిగితిరిగి యమితకీర్తి ధిక్కృతగంగా
శరభంగుని శరభంగుని, శరభంగరహితుఁడు రామచంద్రుఁడు గనియెన్. 44

క. కని తచ్ఛృగభంగపదా, బ్జనికటుకలఘుట్టితఫాల భాగుండై యా
మ్మునిపతివతి ప నతిఁడ, మ్మనుజేశ్వరు నెత్తిమిగుల మన్ననయొసఁగన్. 45

వ. గాఢానరపూర్వకంబుగాఁ గౌఁగిలించికొని యనంతరంబ మొగికొలిచియున్న
ధరిత్రీపుత్రీ సుమిత్రాపుత్రులం దగుభంగి సంభావించి యమ్మహామహులకు నర్ఘ్య
పాద్యంబు లొసంగి మధురంబులగు కందమూలఫలంబుల నాతిథ్యంబునడిపి సుఖో
పవిష్టుండగు శ్రీరాముంగనుంగొని శరభంగుండు. 56

చ. వను బఁ భేది నాకభువనంబునకుం బిలువంగవచ్చిన
న్నిను మటు వోకనిన్నుఁ గను వేడుకనిల్చితిఁ జూడఁగాంచితి
న్మనజవరేణ్య నీ వలరమాపతి వార్యజనాదరు దవ్వుగా
ఘుఃతనోసంగు నీకరుణ గాంచినవారికిఁ బ్రాతె సౌఖ్యముల్. 47

క. త్రిదశజగన్నివసనమజ, పదవాసంబును ద్వదీయపదదర్శనసం
పదకు సదృశంబులె తల, పదశంధతనూజభూమి పదయామూర్తీ. 48

వ. అని మటియుం బ్రస్తుతించి.

క. అలయుందేనెల ఫలముల, నలరుల నజినో త్తరీయకాదుల నలకా
నలరుచిరములగు తిలిరుల, నలరుల సద్ధ్రదయుఁడగుచు నమ్మునియొసఁగన్. 49

వ. పరితుష్టుండై యమ్మహాత్ము వీడ్కొని. 50

క. సాలంబులు వరుణరుచికి, సాలంబులుఁ గిరసంతసాలంబులు వా
ఛాలమ్ములకు పికమ్ముల, జాలమ్ము లగలిగి కనువిశాలమ్ములు మున్. 51

సీ. లలితారుణప్రవాళలతాకదంబంబు, స్తోకమై శారికులాకారమగుచు
శకభూమిశాఖలై యొప్పుచంద్రకిరణాళి, కూలమై సహితవిశాల మగుచు
మహానీయగండక మదజలమాత్రయై, భూమమై రాజీవధామ మగుచు
వరాశికెక్కుచు వనరాశిఁ గనుఁగొని, రాఘవుండనుజగోత్రాసుతాస
గీ. మేతుఁడై చని సద్గుణోపేతుఁ గనియె, నయ్యరణ్యాంతరంబున నధికనిష్ఠఁ
దపము సేయు మహాత్ముఁ గాంత విమలాత్ముఁ, దీక్షకరకోటిధాము సుతీక్ష్ణనాము. 52
గీ. కాంచి యాతని సన్నిధిఁ గాంచి సన్న, తించి యమ్ముని యాజ్ఞ వహించి మించి
తన్నుఁ బ్రాఙ్ముఖమునుల యుత్తమతపోవ, నంబులకు జూడఁబోయె నయ్యంబుమీఱ
వ. అరిగి ప్రియాసహితుండగు నారాఘవుండు. 54
సీ. మునికుమారులకుఁ గమ్మని ఫలంబులుదెచ్చి, యొసఁగి లాలించుచు నొక్కచోట
పాదికాంక్షుల తపోధనవాటికంబుల, నాటజముల్గట్టుచు నొక్కచోట
వాచంయమికథిత వరపుణ్యకరకథ, లూఁకొని యలరుచు నొక్కచోటఁ
దాపసులకు నుపద్రవములు గావించు, రక్కసులనడ్రుంచుచు నొక్కచోట
గీ. ఋషివరేణ్యుల కజినోత్తరీయకాము, లొసఁగి దీవెలనుగొంచు నొక్కచోట
నొప్పుమునిపల్లెలుగాంచు నొక్కచోట, రాముఁడు చరించె గుణాభిరతుఁడు మఱియు
క. మునిజనఘువిహితవర్తన, ముఁ గొన్నదినంబులచట మోదించుచు రా
మనరేంద్రుఁడు వారలవీడ్కొని తగుగతి సుదక్షిణముఖోత్కంపంబుల్. 56
వ. చని యగస్త్యాశ్రమసమీపంబు చేరు నవసరమున. 57
సీ. సితపీతకాంతులఁ జెన్నొందిపథికుల, కతిమాత్రకామోద మావహింప
శోకపై కాశ్రయశాఖాంతరాంతరస్థాయిమై వలపులు సందడింప
వృకశిఖాకర్బుర మేచకకేకాళి, నీలపింఛంబయి నెమ్మినింప
నిజసోల్లాసిత ద్విజసంపర బయి, యిప్పురిఁ జెలువుచు నొప్పరాను
గీ. వామహస్తాంబుజము సుమావళుల నేలు, బాలపవమాన మందంబు పజ్జకేగఁ
గాంతమాయూరనవనాటకంబుఁ గాంచుఁ, గొమ్మపండులుగోయు నశోకనయందు.
వ. ఇవ్విధంబున మందంబున నడచుచు, శ్రమంబుఁ గుదుము, తలంకుచు నడుచుచు నెడనెడ
నెడ నడగిను పుడమిపట్టిఁ గనుఁగొని రాముండు. 59
క. యాసము ఖరయవిసర మా, యాసము రానెల నలువ దడవిక నుచుఁ జా
యా సముచితముగ మున్నదె, యాసమధికవృత్తిఁ దెల్పు నది వినవుకటా! 60
క. లాయమ్ములు రిపుజనవిపు, లాయమ్ములు సంతతవిపులాయమ్ములు నా
లాయమ్ములు మనకిపుడు లు, లాయమ్ములు భయదఖరకులాయములయ్యెన్. 61

క. కాంతారమ్ముల నుఱుతఱ, కాంతారమ్ములఁ జరింపఁగా నోపుదె స
త్కాంతారమ్ముల నలికెను, కాంతా రమ్మనుచు విభుఁడు గౌఁగిటఁ జేర్చెన్. 62

వ. ఇట్లు బహువిధోపలాలనంబు లలరించుచు నక్కాంత యశ్రాంతదుర్గమారణ్య
మార్గంబుల బ్రమదులై చని చని యొక్కనాఁడు. 63

ఉ. రాముఁడు లక్ష్మణశ్రవణరాశిసుధాకరు లెంతయేని సం
త్రాసము నక్కవనశవనరాశిసుధాకరమైన కోన ధా
త్రీసుతఁగూడి చొచ్చి విహరించిరి రాముఁడు లక్ష్మణుండు న
జ్ఞాసకృత్య మేరితర వాసు గడ గి తోలంగఁబెట్టఁగన్. 64

వ. అది మఱియును బ్రసిద్ధాశ్వత్థప్రవృద్ధ కపిత్థవటాశోక పాడిమీతరు సంభృతంబును పారిజాతకామ్రామ్రాతక శ్లేష్మాతకపిచుమందతిభీతక కేతకీభల్లాతకీ జంబూ జంబీరౌదుంబర నింబ భూనింబకదంబ కదంబ భూమిజంబు కాశ్యపీ బక కాకోదుంబరి కాంబుజ భూమిజంబు కాముఖానోకహ సంకులంబును శితిసారక హరిమారక కుమారక కలికారక దంతమయూరక సాల రసాల తమాల కృతమాల తూల తాలహింతాల నారికేలభండీలాంకోలమద్దాలఁ కృతమాల సాలవిశాలంబునుం గలిగి త్రివిష్టపంబు వి ధంబున భాసురభ్యైరావత మందారేంద్ర సురసాకృతాన్వితంబై పృథ ధరాక్ర మంబుం దంభిస్యందనవీరతగుధనుర్బాణాంచిత బయు నభోమార్గంబు చందంబునఁ ద రణివనమనోహారంబయి నాధోభువనంబుకైవడి నవ తారశ్రీరంబయి సత్యలోకంబు ప్రకారంబునఁ బ్రహ్మణ్యశారదా గాయత్రీసముపేత బయి జటీసమూహంబునను వుంఁ జటీకాశిక శాండిల్యలోమశ కపిలానుకూలంబయి కైలాసంబు పోలిక పాశు పత హైమవతీ శివాధిక బయి, బలిసద్మంబునువుఁ, కితవపలాశ రాక్షసీ సంయుతం బయి యథమాధికంబయ్యను గుక్కురా లక్కభయానకంబయి బుక్షపున్నాగ మయూరారిష్ట వ్యాఘ్రముఖ సమన్వితంబయ్యు బుక్ష పున్నాగమయూరారిష్ట వ్యాఘ్రముఖ సమన్వితంబయి నాగవల్లీలవలీలతా బహుసుతాత్రివృతా ద్రాక్షాదిలతా బహులతాభిరామంబయి యొప్పునయ్యరణ్యంబునం దట్లు ప్రవేశించి పెట్టుల నెదుటఁ జెట్టికొని మెట్టుకొట్టుకొనలం బులులనిప్పి యాడు ట్టి నట్టుకపిట్టుకిట్టులం గాంచి హర్షోత్కర్షంబునొందుచు నొక్కొక్కపట్టునం బుట్టల నిక్కినిక్కి దిక్కు లుమాము గాంధేరంబులం బట్టికొన నుంకించు శబరశాబకులం జుట్టికొని ప్రోవులై పోవు సారమేయంబులకు దూరంబుగాఁ దొలంగుచు, బండి గురివిందతీవపప్పరం బులనీడలం బండి విశ్రమించుచుం బండినకంటకఫలంబు లుపయోగించుచు, ప్పంధాగ్రంబులను మున్నుగని తవనంతరంబున న్నినుపులకు నిజలాంగూలదండంబు

ఊఁతలుగా నొసంగి యెక్కించుకొని శాఖాగ్రంబులం దుముకు శాఖామృగంబుల సహాయం బపేక్షించుచు, నకులంబులు లేలిహానకులంబుల విదళించు నేర్పునకుం బొంగుచు, భుజంగసమాలింగితమ్ములగు ద్రుమమ్ముల కొమ్మలు భుజంగాలింగితలగు కొమ్మలం బోల్పఁ బట్టగు ప్రదేశంబులం దిరుగుచు, ననేకవిధ మార్జాలజాలంబుల నాలోకించుచు, సారంగంబులగు కృష్ణసారంబులవారంబు లీరంబులం బాఱు నారవంబు లాలించి, ఘోర క్రూర మృగంబులుగా శంకించి పరికించుచు, కమలాకర తీర మహీరుహాగ్రశకున నిపతితంబులగు ఫలంబులు జలంబుల బుడుంగు బుడుంగు మనుచుం బడు చప్పుళ్ళు మెప్పొదవ నాలకించుచు, నుత్తుంగంబులగు పర్వతశృంగం బులనుండి వెలువడి జలజలం బ్రవహించు సెలయేళ్ళనుకరించు పూఁదేనె వాఁకల సమీపంబుల నిలుచుచు, వింతలగు కమ్మతావులు వెదచల్లు కపురంపుటనంటి బోదియల నారసికొనిపోవుచు, రేపకడఁ మేల్కాంచి యెరలువెట్టి పిల్లల నెఱకల నిడికొని యొదిఁగి నిదురించు కారుకోడిపిట్టలం బిట్టులికించుచు, సర్పవృశ్చికంబులకు వెఱవక వెరవున వెలుతురుకై వత్తి నోటం గఱచి పట్టికొని యల్పవిశాలంబులగు గిరిబిలంబుల దూఱి చని యందు నిదురించు నేదుపందులం గడకాళ్ళు పట్టికొని వెనుక కీడ్చికొనివచ్చు నిషాదుల సాహసంబున కచ్చెరువునొందుచుఁ బథమ్మునఁ దమ్ముం గాంచి భయమ్ము గ్రమ్మికొన రయమ్మున బారులై పాఱు శశకాది క్షుద్రజంతునికరమ్ముఁ గరమ్ముగ నికరమ్మునం బోవిడుచుచు, మృగయాపరిక్షిప్తపసిహాక్త పృషత్కంబులు మనుఁబోతులం గ్రుచ్చికొని యుచ్చి చనిన వేగంబునం గాఁడినవాడిన జోకలగుమూపిమోకల నాలోకించి యూకులంబు నొందుచు మఱియుం గొన్ని సంకటస్థలంబుల బాదంబులం దీవలల్లికొనినం బోఁజాలక మిట్టిమిట్టిపడు కణఁతుల సమీపంబునకుం బోయి బంధమోక్షంబు గావించుచు నశ్రమంబులగు తాపసాశ్రమంబుల చెంతం గాసారంబుల తీరంబులం బర్ణశాలలు విశాలంబులుగా నిర్మించికొని వసించుచు, వల్మీకబిలంబులు వెలువడి దీర్ఘజిహ్వాపల్లవంబులుసాఁచి చిఱుచీమలంజవిచూచుచు నలుకువోడమినం జుట్టుచుట్టికొని వెలికింజిప్పల ప్రోవుగనప్పటిఁ గొంతవడికి భయంబుదీఱిన నెప్పటియట్లతిరుగ నారంభించు నాలువల నాలోకించుచు, వివిధమధుమధుర ఫలపలంబుల నాఁకలిపుచ్చుచుఁ, బువురాల్చిన తరుమండంబు తారకాగహితంబగు నాకాశంబు చందంబుగా వితర్కించుచుఁ గంఠీరవంబు లకుంఠితోత్కంఠం గుంభికుంభస్థలంబులు వగిలించిన నందలి క్రొమ్ముత్తియంబులు రాలుటగా నెఱుంగక బదరీఫలభ్రమ దట్టంబులగు పత్రపుట్టికలం బెట్టుచు, విటపాగ్రంబుల సమాఁసమ్మగు నెమ్మలు గనుఁగొని చిఱుతపులు లల్పమృగంబులం బట్టి

యుచటుఁబెట్టికొని భక్షించుటగా నూహించుచుఁ దరుశిఖరములాయపరినిక్షిప్త నిజాండ గ్రసనోద్ధితకృష్ణసర్ప సమాలోకన జనిత మహాశోకరోష వేగ పరిభ్రమిత పక్షికులార్త నాదంబులకుం గనికరించుచు, మచ్చికలచ్చుపడం బెచ్చునెఱిఁగి వచ్చి కవట్టులకువచ్చి మెచ్చివిచ్చలవిడి మేయుచున్న సారంగంబుల చేరమాంగంబు లధిష్ఠించి తత్ఖుర స్పర్శనంబున నీఁదికెగయు శలభవిసరంబుల సరభసంబునం బట్టికొని మ్రింగి క్రమ్మఱ నెప్పటియట్ల తేళ్ళ మూఁపులం బాదంబులు మోపి యుల్లసిల్లు భరద్వాజంబుల నభివీక్షించుచు, నిలువెల్లం జలిచీమలు గఱచి పట్టినం గాళ్ళఁజాలక తరులతాగుల్మంబులు సాల్పడం గొట్టికొను మెట్టపొట్టపింజరుల్ల యుపద్రవంబులు దప్పించికొని పోవుచు నార్ద్రప్రదేశంబుల విహారించియు బుప్పరసంబులు పుక్కిళులంబట్టియు వచ్చుచుంబోవుచున్న జంటీఁగలవెంటవెంటం దప్పకచని క్షుద్రపటలనిష్కృహమ్ములగు ననేకహమ్ములం గను గొని తన్నిమిత్త సమాయాతభల్లూక వ్రాతంబులందోలి తద్గర్భమ్ములఁ గరమ్ముఁ జొనుపుటకుఁ గరమ్ము నిఱికటమ్మెవశమ్ముగాకున్నం గొనగోళ్ళనవియించి కాఱుమధుధారలం దోయిళులంబట్టి క్రోలియుండనివిసనకటాఱిసెఱియలం జేతులు వఱపి మధుకోశంబులు దీసియొసంగినం బొట్లంబులు గట్టుసెడ నెఱుఁగక చిన్నిపూఁదేనె పొరలం బురువుల తుట్టెలని పాఱవైచు చిన్నవారలంజూచి నగుచు మరల నేరించు చెంచునాయకుల వింతమాటలకు సంతోషంబునొందుచు ఫణిఫణామణి తోరణ విశాలసాలసౌధాంతర జ్యోతిరింగణ దీపికాదీపితమ్ముదుగుళుచ్ఛ సుమలతాకాయమానమధ్యప్రదేశ మకరందపరిక్షాళిత శిలాతలాసీనభిల్లపల్లవాధరీ వినోదమధుర వేణునాదంబులకుఁ గరంగుచు నిజతంతు సంతానంబుల గుల్మాంతరమ్ములు నిరంతరమ్ములుగాఁ గర్పటాకారంబున నేర్చిన నల్లి దానిం దగుల్కొని చిక్కిన కీటకంబుల దంశంబు లుపదంశంబులుగా భక్షించు నూర్ణనాభంబుల యాలోచనంబులకుఁ దలయూఁచుచు మేఁపుల సందడిం జెదరిపోయిన సమయంబునఁ బొంచిచని క్రోల్పులులు సలుఁగులంబట్టికొని పాఱునెడ నిజశాబకంబు లొసరించు నార్తిందెలుపు ఘీంకారంబు లాలించి గ్రక్కునం గలసికొని వ్యాఘ్రంబులని గ్రహించి పిల్లలగుమిఁగఁబికొని పొదల సంతసంబునం బొదలుచు ఘుర్ఘుర ధ్వానంబులం బుడమి ప్రక్కలించికొని యొక్క ప్రోవుగా నిదురఁ జొక్కియున్న స్తబ్ధరోమంబులం దెలుపుచు శవ్యకఁకశనోర్వీ సంఘట్టనోద్భూత ప్రభూతవన హుతాశనజ్వాలాకలాపంబునకు సహాయంబైన మధ్యాహ్నసమయోష్ణ కిరణోష్ణా సహిష్ణువులై వడవడఁ బడి పొరలు సైరిభంబుల నిధంబులుగా నభివీక్షించుచు, మృతమృగకళేబర దుర్గంధ గర్తవర్తన ధూర్తమృగ ధూర్తసమఘాతంబులకు

గోరుచు, చమరీమృగ వాలవ్యజనవీజనోజ్జనిత మరుచ్చలల్లతాలతాంతడోలికా సంస్థితంబులగు మిళిందబృందఝంకారంబులకు వినోదంబు నొందుచు, వనశునకంబులు వెనుకొనం గనుకనింబాఱి యుబ్బారిం దోలంగఁ దమ్ముంజేరిన రురువారంబులం గటాక్షించి తద్విరోధంబులగు జంతువుల నదలించుచు, మనోహరవిపరీత భయానకంబులగుఁ దానకంబులగు ఖగమృగస్వనంబు లాకర్ణించుచు, నిరోధిత తరణికిరణ ప్రసరణతరులతాశిఖర పరిపక్వఫలప్రతిబింబిత తారకాకోరక ప్రకరంబునం బోని ఫణిఫణామణిప్రభాపటలి ధగద్ధగితంబున కచ్చెరువందుచు, వనేందిరాకిసలయహస్త ప్రస్త ముక్తాఫలక్రమాభివీక్షిత బాలతృణాంకురాగ్రమాలికా ప్రతిభాసిత హిమానీబిందుసందోహంబుఁ గొనియాడుచు నిండారం బండిన దొండపండులదండం దండిగఁ జెక్కుఁ జిగురుం గండెల దండోపతండంబులుగా బెండువడి పడిన పీలిపిట్టలం బట్టికొని మెచ్చువచ్చు కుచ్చులం బుచ్చుకొను శబరాంతకుల చెంతకుం బోవుచు దివాచర నిశాచర మృగపక్షి ప్రచరణంబులను గమల కైరవ వికసనోన్మీలనంబు వలనను ప్రభాకరోదయ కలాస్తమయ కాలనిరూపణంబు గావించుచు పెట్టయుడుతపిల్లలంబట్టి విడుచుచు శార్దూలంబులం దోలుచు తరక్షువుల శిక్షించుచు శరభంబుల సరిపెట్టుచు గవయంబులం గడతేర్చుచుఁ గణుఁజురులకుం దొలంగుచు వాఁడిగల ముండ్లుగాఁడినం దూఁగాడుచు నన్యోన్యవైర సంశోషణంబు లగు సంభాషణంబులాడుచు వర్షాతపహిమానీ నివారణంబుగా గుజ్జుమావులపజ్జకుం బోవుచు గుమురువిసరంబులేఱుచు నీరంబులం దూఱుచుఁ గొంతదూరంబు చనిచని యొక్కనాఁడొక్క పుణ్యాశ్రమంబుఁ గనుంగొని యందు. 65

మ. భవనారణ్యభవప్రతీతు సుగుణభ్రాజిష్ణు విద్యారిగు
ర్భవనాగారిఖగాధిపు న్నియమిసంభావ్యప్రభావాఢ్యునిన్
భువనారాధ్యుని మాత్రవచ్ఛలికితాంభోరాశి నవ్యాంభసం
భవనాథున్ జగదేకవంద్యుసుమలోపాముద్రప్రాణేశ్వరున్.

క. కని మ్రొక్కఁ సీతారాముని గ్రక్కునఁ గౌఁగిచ్చి యత్తిమునిమక్కువనె
క్కొనకునకునకుఁ గదియు, సుసు జెక్కులు నొక్కి కడుమనోమోదమునన్. 67

ఉ. అంబుజమిత్రగోత్రకలశాంబుధిసోముని రాముని బ్రమో
దంబునఁ గన్న పుత్త్రునివిధంబున సంతసమాదరమ్మురూ
పంబుగ హించినొయ్యఁ గృపన్ముని దెల్చె సుఖాసనార్ఘ్యపా
ద్యంబుల నిష్టవాక్ప్రనిచయమ్ముల నెల్లలరించి పెండియున్. 68

క. లక్ష్మణుఁ గృతలక్షణుఘను, లక్ష్మణు మన్నించి తనకులసతి ననిచెనా
లక్ష్మీసమానయగు జనకక్ష్మాధీశసుతఁ బూజఁ గావింపంగన్. 69

వ. నియోగించి రామలక్ష్మణుల నుచితాసనసమాసీనులం గావించి మధురవచనరచనల నలరించి రాముం గనుంగొని. 70

ఉ. కాయము వొంగ నిన్నుఁ బొడఁగాంచితి ధన్యుఁడనైతి నాదినా
రాయణమూర్తి వీవు మునిరక్షణకై యిటులుద్భవించినా
వా యనసీతనూజభవదంగనపంకరుహాక్షి లక్ష్మి సూ
నీయనుజుండు లక్ష్మణుఁడు నిక్కము శేషఫణీంద్రుఁ డారయన్. 71

చ. త్రిదశవిపద్దశాప్తి గుఱించి విరించి స్మరించినన్ ధరి
త్రిదశరథోర్వరావరసతీత్రయమందుఁ జతుర్విధాకృతు
ల్మదమునఁ దాల్చి పుట్టితివమోఘము విష్ణుఁడ వీవు తావక
ప్రదరనిపాతితంబులగు రాక్షససైన్యము లొక్క వ్రేల్మిడిన్. 72

వ అని యభినందించి మఱియుం బుణ్యకథావిశేషంబు లుపన్యసించుచు నిట్లుండ నగస్త్యుండొక్కనాఁడు రఘుపుంగవుం గనుంగొని నీ వింక నిందుండవలవదు గౌతమీతటంబున నుత్కటంబగు పంచవటంబుగలదచట నుటజంబు నిర్మించికొని జానకీలక్ష్మణసమేతుండవై యప్రమాదంబున నుండునది యని చెప్పి రాఘవున కమోఘశిలీముఖంబు లొసంగి యాదరాతిశయంబున. 73

క. హాస్త్యయుతతరుని శరణగ, భస్త్యస్వామివరుని రామభద్రునిఁ గరుణ
న్నస్త్యధికంబగునటుల న,గస్త్యుఁడు దీవించెఁ గౌతుకం బలరారన్. 74

వ. దీవించిన నం బరమానందంబు నొంది రామచంద్రుండు మునిచంద్రుం గనుంగొని. 75

క. వింధ్యము నణఁచితి బలపరి, పంధ్యభ్యర్థితుఁడవగుచుఁ బాణీతలముం
గంధ్యుదకమ్ముం ద్రావిత, వంధ్యతపోవిభవ పొగడ వశమే నిన్నున్. 76

వ. అని యిట్లు ప్రత్యభినందనపూర్వకంబుగా వీడ్కొని. 77

క. సాలరసాలపనసత, మాలవకుళపూగనక్తమాలసదమిసీ
తాలమగువనంబున సీ, తాలక్ష్మణసహితుఁడై ముదంబున నరిగెన్. 78

గీ. ఇవ్విధంబున నరిగి మదేభసింహ, శరభశార్దూలభల్లూకసైరిభతతి
గలిగి కాకఘూకారవాక్రాంతమగుమ హావనంబుల విహరించు నవసరమున. 79

సీ. వటముఖతరుశాఖాచ్ఛటలు గనుంగొని, యిఁక క్రూరసర్పంబు లేయటంచు
గుహలఁ బర్వులువాఱు క్రోడంబులను గనుఁగొని యిభగజములో యటంచు

వావిరిమెఱుఁగు శిఖావలంబులఁ గని, యివి పెనుభూతంబులే యటంచు
వీచికాసదృశతరీచికల్గనుఁగొని, యివిదీర్ఘదీర్ఘికలే యటంచుఁ
గీ. దళద్ద్రాక్షావల్లీవితానసంచ, యల్లలితపి ధమ్మిల్ల భిల్లపల్ల
వాధరులఁ గాంచి మునికన్యలాయటంచు నడుగునడుగునకుఁ దన్నుఁ బుడమిజాత.
వ. వెండియు. 81

చ. వికచసరోజగంధి పృథివీసుత రామునికేలుఁ బట్టి కం
టకతరుదుష్టసత్త్వనికటం బిచటం జరియింప నేలయొం
డొకభయశూన్యమై నడచ కొయ్యన సేగుట యుక్తమంచు మా
రకుధరపత్త్రికాఁ జూపుఁ గను రమ్యమునుం దలంచి ముగ్ధయై 82
వ. ఇట్టులు గర పల్కు జానకిం గనుంగొని కొండొకవిషాదంబు గదిరి నొక్కఁ బునం
దోఁపనీక మఱియు మాటల నిట్లనియె. 83
క. కాలవశతనివురించిన, గాలవశతముల నవేదక్కఁ గనుఁగొను వైదే
హీలతలు వోలిచె వైదే, హీలలితలతాంగి మాడు మిం పొందంగన్. 84

ఉత్సాహ.
కొమ్మకొమ్మటంచు నేర్చి కొమ్మకొమ్మ పంచులుం
గుమ్మరించు మరుచులమించు కొండచఱుల జున్నులు
న్నెమ్మిమీఱ నెమ్మి గులుకు నెమ్మిపురులకన్నులు
న్నమ్మతిగనొసంగు రామచంద్రుఁ డవ్వనంబునన్. 85
వ. ఇట్లొసంగుమ వనవాసం బశాయాసంబగు నట్లు సేయుచున్న యన్నం గనుంగొని
లక్ష్మణుండు తనమనంబున. 86

సీ. స్యందనంబు శతాంగమయ్యె భూజానికి, జివ్యాఁకుఁ బున్నాగ మయ్యెఁ బొన్న
జగతీశునకు నుటజంబు భవనమయ్యె, నవనీపతికిఁ జీర్ణమయ్యె రజము
అధిపవరాళికి మావులశ్వరత్నములయ్యెఁ, బంట్లయ్యె నృపునకు భల్లుకమ్ము
లధిపతికి ధవంబులయ్యెఁ బతిత్రంబులు, దరులయ్యె నిగమములు నరవరునకు
గీ. భద్రకలశంబులయ్యెఁ గుంభములు ప్రభున, కఖిలజనమాన్యునకు గోతులయ్యెఁ గపులు
ధరణిపలవంతమైఁ విధాతృకృత్య, మెవ్విధంబునఁ దలఁగుదు రెట్టివారు 87
క. మేలగు వీణారవముల, మేలుకనెడు రామవిభుఁడు మృదువిగ్రహుఁడై
కాఁలమున నృగాలంబుల, యూళల మేలుకొనఁజొచ్చె నుగ్రాటవులన్. 88
వ. అని వగచి జానకిం గనుంగొని. 89

గీ. కఠిన పాషాణకంటకాక్రాంత మిద్ది, నా తను సంచరింపఁగా నకట యెట్టు
లోర్చు మెత్తని మెత్తల నోర్వదయ్యెఁ, గిసలయనిభంబు జనకజాంఘ్రిద్వయంబు. 90

క. ధాత కిది తగునె కితవను, ధాతయు వసుధాతలములఁ దపసిచరింప
స్త్రీకి టు వ్రాసె మిగులను, బాతకియై సీత నేమిఫలమగుఁ దనకున్. 91

క అని ఘనదుఃఖంబు మునిఁగిన మనముం ద్రిప్పికొని యకృత్రిమభక్తిం
దనుఁగొలిచి నా నరేంద్రుఁడు, జనకసుతాసహితుఁ డగుచుఁ జనిచని యంతన్. 92

క. ఆ యటవీస్థలములఁ సీ, తాయువతీప్రియుఁడు భక్షితక్రూరఫణి
స్త్రాయువు జటాయువుం, ఖగాయుధహత్యాశిఖలనిశాచరాయువుఁ గనియెన్. 93

వ. కనుంగొని. 94

క. ఒక్కసపు రక్కసుఁడురియాల, మక్కలు గావింపఁ జాలు మక్కువ నెవరికిం
జిక్కని దిక్కని చక్కని, యక్కలుఁగల యుప్పలుగు శ్రేణి దెవఁడో కో. 95

మ. అని చర్చించుచుఁ దత్సమీపమున కయ్యార్యావ్యయోధ్యత్సుఁ డో
య్యనఁ జేరంజని యాతఁడాత్మనిధమాద్యాతంబునుం దెల్పఁ బ్రే
క్కి నతుల్ సేసిన దీవనల్ సలుపఁగఁ బక్షిశ్రేష్ఠుఁ డెక్కల్పి చ
యృ ధాత్రీశ తనూజులిద్దఱు నత్యంతానుమోదంబునన్. 96

వ కృతులతానుజపుజంబులం జెలంగు పక్షుల నీక్షించుచుం జనిచని. 97

క. ధీయుతుఁడు రాముఁ డనుజస, తీయుతుఁ డటఁ గనియెఁ బరమధృతియుతమునిపా
దేయము శశకనకుల గా, ధేయముఁ బంచవటపరమభిధేయము నెదుటన్. 98

వ. కని కొని లక్ష్మణుం గనుంగొని. 99

మ తప మత్యేనెడు సంయమీంద్రులకు శీతచ్ఛాయలం గూర్చునా
తపము ల్పంపారణం బొనర్చు ఫలసంతానంబులం గూర్చుఁ బా
దపము ల్పావితే ధర్మమెల్లను వనస్థానావళీ నిచ్చోఁ బరం
తపముఖ్యాంబుజగౌన్ని వాసరము లుద్యల్లీల వర్తింత మే. 100

వ. అని మతించును. 101

క. తమ్మునిఁ గనుఁగొని వాచిత్తమ్మధిక ప్రమదసంయుతమ్మయ్యెఁ బవి
త్రమ్ముగ నొనరింపుము పర్ణమ్ముల నొకభవనమిచట రమ్యము గాఁగన్. 102

సీ. అనుటయుం దటకటిలుం డాసుటిల్లానరించి, చూపిన నెంతయుఁ జోద్యమంది
యుచితవిశాలంబు నుజ్జ్వలత్పత్త్రల, తాకల్పితంబు వాతపటుపాక
వగభయాపేతవామంబు సమతలంబు రుటుకు మోదించి యావరమునఁ
దమ్మునిగాఢరాగమ్మునఁ గౌఁగిటు, లాలించి తత్కుశలతకు మెచ్చి

గీ. సీతతోఁ గూడ నందు వసించెదక్క, మీపయిన్ నొక్కచోట సౌమిత్రియుల్ల
మల్లసిల్లుచునుండ నల్లోపటజంబుఁ, గట్టికొని యుండె రామభూకాంతుఁ డలర. 103

వ. ఇవ్విధంబున నివసించి సమస్తోపచారంబులు లక్ష్మణుం డొనరింప సుఖంబుండి సమయ
సమంబులు పండ్రెండుగడపి యల్పావశిష్టంబగు నత్త్రయోదశవత్సరంబునం దొక్క
నాఁడు. 104

మ. ధరణీనందనకున్ స్థలంబులు సుమిత్రానందనా తెమ్ము పో
మ్ముగయంబారఁగ రమ్మటంచుఁ బనుప న్మోదంబు న్లక్ష్మణుం
డు రహింబూవులుఁ గాయలాకులును బండ్లున్ గోయ నక్కానవాం
తరసీమన్విహరించుచు డనతివిస్తారాద్భుతాపాదియై. 105

క. క్రతుభుగ్రిపునాశమును, గ్రతునసితో ద్వేషమొక్క కరవాల మవ
క్రతరంబైతోఁచె శత, క్రతుమాయాకలితమగుచు గగనతలమునన్. 106

వ. అంతరిక్షంబునం బఱతెంచి సమక్షంబున నిలిచిన యలక్షితకాంక్షకంబు నభివీక్షిం
చి లక్ష్మణుండు దక్షిణహస్తంబునం బరిగ్రహించి తత్తీక్ష్ణపరీక్షార్థంబు గా నప్పుడ.

క. ధారాధరనిభములగు మహీరుహముల నఱక మానులేతెంచి ధరి
త్రీరమణపుత్త్రి భయదసి, ధారాదళితములు సేయుదగునే తరులన్. 108

వ. అనిపలికి వారించి యమ్ముని యా రాజనందను నుద్దేశించి. 109

మ. ఫలసంఘంబులు లేవు రావుఖగము ల్పత్త్రంబులున్ భక్షణా
ర్హ్మాలసత్కాంతులు గావు కావున మహావ్యాళావళికిన్ రావు బూ
వులగుత్తుల్గనరావు మాత్రమునఁ దావు ల్లేవు రాజేంద్రనీ
వు లసద్బాహుబలుండవిమ్మొదునఁ బ్రోవుం గన్ని తూటాడుమీ. 110

చ. అనవుడు రాజనందనుఁ డహర్పతితేజుఁడు లక్ష్మణుండు చ
య్యనఁ దను హెచ్చరించెడు మహాత్ములకున్ మ్రొక్కి మెప్పు వాశర
ధన మొనరించి యందు రుధిరప్రవితీప్తకపోలునిం గృపా
ణనిహతసత్కపోలుని ఘనవ్రతశీలుని దైత్యబాలునిన్. 111

క. కని మునిపుత్త్రుఁ జంపితి, నని భయకంపితశరీరుఁడై కడు వేగం
జని తన యన్నం గనుఁగొని, వినిపించెం దనదు సర్వవృత్తాంతంబున్. 112

వ. వెండియు. 113

క. నరవర యెఱుఁగక గుల్మాంతరితుండై తపము సేయు తాపసవంశో
త్తరు నొకబాలకు భయదక్షురికాహతుఁ జేసినాఁడఁ జుమ్మని పలుకన్. 114

ఉ. ఏమ్మ సహోదరా దనుజవీరులఁ జంపి మునీంద్రరక్షసే
యా నన్నమిందు వచ్చి దురితాత్ములఁ జంపక యిట్లు సాధువృ
త్తి న్మునినై సమాధినిరతి న్మద మొందుచునున్న వానిబా
లు న్నొడ దెగ్వ్వైసి కడు లోపితకర్ములమైతి మక్కటా. 115

వ. అని యనేకవిధంబుల ననుజసహితుండై విచారంబు నొందుచున్న యన్నరేంద్ర
చంద్రు సమీపంబునకు మునీంద్రు లరుగుదెంచి భవదనుజభుజాసిధారాదళితమస్త
కుండగు నతండు దనుజుండు వీనిం దునుమాడుట యనఘంబని యతనికి మనస్తాపో
పశమనంబు లగు వాక్యంబులు దగుభంగి నుపన్యసించి యనంతరంబ సౌమిత్రిం జే
రొక్కని యిద్దురాత్ముండు విద్యుజ్జిహ్వుండను రావణసహోదరి యగు శూర్పణఖ
యం దుద్భవించినవాఁడని తదీయజన్మప్రకారంబుఁ దేటపడం బలికి మఱియును.

ఉ. జంబుకుమారుఁ జంపితి నిజంబు కుమారక దీన నీకు దో
సంబు తలంచిచూడ నవసంబును లేదు మదంబునొంది మా
ర్గంబడ నేల యాతని వధించితి నంచుఁ దపించు నవృత్తి స
ర్వంబును నీకెఱుంగఁగ ధృవంబుగ నిప్పుడు విన్నవింపమే. 117

క. అనిన మిషము సేయఁగఁ దన, జనకునిఁ జంపిన విరోధి సమయింపఁగ ని
ట్లొనరించెను తప మితనిం, దునుమాడిన దీన నీకు దోసము గలదే 118

వ. అదియునుం గాక మదీయప్రేరితుండవై యొనరించుటం జేసి పాపంబునకు సంశయిం
పం బని గలదే యని వాచంయమిప్రకరంబు నిజాశ్రమంబులకుం జనియె నిట్లు మహా
ముని ప్రబోధితులై రామలక్ష్మణులు నిర్విచారులై యుండి రంత నొక్కదినంబు.

క. శూర్పణఖ వచ్చి యటు పరిమార్పఁబడిన కొడుకు జూచి యాఱడిగఁ త
న్నేర్పఁగ నగ్రహాన మ్రుచ్చువ, వాపులు బొబ్బలు సెలంగ నాక్రందించెన్. 120

వ. ఇట్లరణ్యరోదనంబు సేయుచు మృతుండగు సుతుం దలఁచి. 121

శా. తండ్రిం జంపినవానిఁ జంప్రతుకు నుద్యన్నిష్ఠ నిచ్చో గడు
న్నేద్రంగంబైన తపంబు సేయు నిను నేవీరుండు హింసించెనో
తండ్రీ నామది శోకమాయె నె మహోదగ్రంబు సంధిల్లఁ జే
కొంద్రం జంపక యుంచు నద్విష్ణువ క్రూరపోరి నద్దంష్ట్రియై. 122

ఉ. వానరులఁ గాంచి పాసుతు నమానుష తేజు వధించి ట్టి దు
ర్మానిని జూపకున్న మిము ద్రుంచఁగ మోఁదెద నన్న వారల
మ్మానినిఁ గాంచి భీతియుతమానసులై తగ నిట్లు పల్కి రా
మ్మా నిజమాలించు మొక మర్త్యవరేణ్యుఁడు ద్రుంచె నాపుకున్. 123

ఉ. అంగన వానిఁ బట్టి పరిమార్పఁ దలంచి కడంగి ఘోరశా
లాంగనపోలె రోయుచు మహాటవి నొక్కెడఁ గాంచె సాధ్వి నా
త్మాంగనఁ గూడి సోదర సహాయమునం దగురీతిఁ బర్ణశా
లాంగణ మొప్పఁ జేయుచు మహాత్ముని రాముని గీర్తికాముని౯. 124

వ. ఇట్లు గాంచి. 125

ఉ. వామతరోల్లసద్ధళనవారవిభావపలాంశుజాలము౯
శ్యామలసద్గము౯ బటుదయారసవృష్టిముఁ గల్గి కానలో
నీ మెయినున్నవాఁడు ఘనుఁ డీతఁడు సంశయమింత లేదు నా
కీ మహనీయ తేజునెడ నెంతయు నగ్గలమయ్యెఁ గామము౯. 126

వ. అని మఱియు నతనిం దనివిసనక కనుంగొని. 127

సీ. ఇతని మోము రవింద మితని కన్నులయంద, మీ దీర్ఘరంబుల పొందుఁ దెగడు
నితని కటులు తిన్నె లితని మాటలు చిన్నె, లలసుధాధారానయంబుఁ దెగడు
నితని పాళ్కులిబాని యితని చెక్కులరీవి, యాలదర్పణముల సోయగముఁ దెగడు
నితని మోవి పగడంబునికరము డంబు, కంబుమానిశ సుందరంబుఁ దెగడు

గీ. నితని హస్తము లస్తము లితని వెడద, యురమురమ్ము మిస్మహాత్ము పొందొప్పఁ గాంచి
యెలమినొందని జన్మంబు వృథయటంచుఁ, జేరఁ జనుదెంచె రాక్షసస్త్రీ రయమున.

క. మునివర్యులకు నొమ్మహాము, జనియింపఁగఁ జేయు రామచంద్రుంగని కా
మినిదోషాచరి మోహించిన దనుటకు ధణి నేమి చిత్రము తలఁపఁగ౯. 129

క. కని రిపువంశ్యులు జేరం, జనుదెంచెడు దానిఁ గుసుమసాయకబాణ
ప్రనిహతవనోజ్జఘ, డన పటుతరతీక్ష్ణశూర్పణఖ శూర్పణఖ౯. 130

వ. అయ్యవసరంబున లక్ష్మణుడు నీ వెవ్వరిదాన విచ్చలనికిఁ గాఁ బ్రయోజనంబు నీకుం
గలుగ దేము దశరథరాజనందనుల మిద్దఱము విహారార్థంబు వనుదెంచితి మెడ
గలిగి పొమ్మనుడు నతని నాదరింపక యాన్నిశాచరి రామచంద్రుం గనుంగొని. 131

ఉ. అతతకీర్తి పూర్వవిబుధాధిప శేఖరుఁడైన రావణా
ఖ్యాతుని తోడఁబుట్టువ నకప్పికచిత్తముల స్వవశసం
జాతను నిన్నుఁ గాంచి సుమసాయకసాయకపీడితాంగనై
తీతను వేలరాదు వసుధేశ్వర నిన్ను వరింపనుండెద౯. 132

వ. అది యటుంగాక వినుమేను గామరూప ననేకవిధ సుందరాకారంబులు వహించి
ప్రీతుఁ జేయను వలసి చోటికి నిన్నెత్తికొని పోవను నేర్తు మదీయ నామధేయంబు

శూర్పణఖ యన్నుం గలసి భవత్ప్రియానుజప్రియాసహాయుం బపేక్షింపక కామోప
భోగంబు లనుభవింపు మని పల్కిన నవ్వుచు నతం డారక్కసిం గనుంగొని. 133

క. సుమతీ చంపక విడిచిఁ, భ్రమరంబుం బోంగి చనక ప్రత్యక్షులఁ గూ
టముఁ గోరెను నాతో రా, సుమతుండంక నెత్తికొనుమను భంగిన్. 1?4

క. అని పలుకుచుంత దానిం, గనితద్వికృతాకృతియును ఖరనిస్వనముం
దన కద్భుతమగుచు ధరాత్మజ యగియె నగినఁ గ్రోధతామ్రాననయై. 135

ఉ. ఆదనుజాంగనా ధరాత్మజఁ గన్గొని నిక్కి మ్రింగనం
గాదనువారు లేరనను గర్వముఁ దక్కువటంచు డాసి హ్రా
ద్భేద వాక్యసంతతులు ప్రేలిం రాముఁడు కర్ణనాసికా
చ్ఛేదన మాచరింపుమనఁ జెచ్చెరలక్ష్మణుఁ డట్లొనర్చెఁగన్. 136

క. ముక్కుం జెవులుం దెగిపోవుచు, నుక్కఱి రక్కసులు వెగడనురరవముం నా
టక్కఱి మిక్కిలియేడ్చుచు, నిక్కరణి న్యాయధర్మవే మీకనుచున్. 137

ఉ. వాలము ద్రొక్కినం గినియు వాయుభుగంగనభంగి నింగి వా
తూలరయంబునం బఱచి దుర్మతి యప్పిశితాశి యన్న పే
రోలగమున్న చోటు రుధిరోద్గమవైకృతకర్ణనాసికా
మూలము లెత్తియుం జలుప ముందఱ వ్రాలెఁ గరంబు దీనతన్. 138

వ. వ్రాలి మహారోదనంబు సేయుచున్న యన్నం గనుంగొని. 139

ఉ ఒక్కనియందు దారయు సహోదరుఁడుం దనుఁ గొల్వ రాజసం
బెక్క వసుక్షితిం దిరుగ నెక్కడివారలు మీరటంచు నే
నక్కడ కేగి వారివిధ మారయఁ గోరినఁ గర్ణయుగ్మము
న్ముక్కును గోసి చేనిడిరి మోసముగాఁగ ఖరాసురాగ్రణీ. 139

శా. నాసాకర్ణవిహీననైతి నని చింతం బొంద నింతేనియు
న్నీ సామర్థ్యము లెక్కసేయక స్మయాంధీభూతులై కావను
ల్లాసాధిక్యతనున్నవారని గడు న్లజ్జింతు నన్నీచులం
బ్రాసాసిక్షురికాదిసాధనముల న్భంగింపు మెచ్చింకులన్. 141

ఉ. వారని కిట్టి పరివారపలాశసమన్వితుండవై
వారణహస్తసన్నిభభవద్భుజవిక్రమమెక్క డేగి యు
వ్వారని సేయఁజాలక జరంబె పాటినఁ బాఱనీక వే
వారలఁ జంపకున్న మనవారలకుం గడుఁ గీడు మీఁదటన్. 142

చ. వినుమనఘ నవ్వె వారివెనువెంట వచ్చెను కాంత దానిచే
తనయుటులయ్యెనాకు వికృతాత్వము గావున నన్నుఁగూర్చి యు
మ్మనుజుల తేజమేని కురమర్దన దానిగుణించి యిక్కని
ద్దనుజులగోత్రమేని యెడు దగ్ధము సేన్నిజమింత తెల్పితిన్. 143

చ. అనుటయు దండతాడితమహాహిగతిన్ ఖరుఁ డల్లిసోదరి
గనుఁగొని చింతదక్కుమిదె కావన యున్నిఖిరేఖ్యభంగి న
మ్మనుజులఁ గాల్చి ప్రత్తు సమానముదక్కును చూడు మస్మదీ
యనిశితకోపము క్తవివిధాద్భుతబాణము లెట్టుసేయునో. 144

వ. అని ప్రగల్భవచనంబులాడి. 145

చ. అతనిభీకరవాక్యనివహంబులఁ జెంగట నున్న దూషణ
త్రిశిరులఁ గాంచి వేగఁ బఱతెండు బలంబులఁ గూర్చి సత్కృపా
ణశరముఖాహవోపకరణంబులు దెండని యెగడ నిగుడ
ప్పిశితభుగీశ్వరు ల్గడలు బీటులువాఱఁగ నార్చుచుం గడున్. 146

వ. సమరసన్నాహ సముత్సాహంబునం బొలిచి నిలిచినం గాంచి, 147

క. స్వస్థము రే ప్రవమా, స్థభస్థాభకకోటి మిగుల వద్దులుగాఁగ
ప్రస్థానభేరి చెలఁగ జనస్థానము వెడలి ఖరుఁడు నడిచెఁ గలంకన్. 148

క. ఖరుఁడు నిశాచరకులశే,ఖరుఁడు ఖరుండివ్వెనుక ఖరకరవంశో
త్తరు ధాముమ్మక్కుజనుమహ, త్తరు రాముం దొడరెడిగెఁ ద త్తఱపడుచున్. 149

వ. అమ్మహీపాలుం డమ్మనుజమ్మనాలోకించి. 150

మ. అనీభాగము సంచలింపఁగ భటాహంపూర్వి కానాస్త్ర
ధనహేషారవ మత్తసింధుర మహోద్యత్స్పంహితధ్వాన మే
ఘనిధూతాతతగంధవాహకపతాకస్యందనాఖిల నే
మినిరావంబులు మించె నెక్కువగ సౌమిత్రీకను గొంటివే. 151

చ. అదియునుగాక ధూమిగజ మద్దెస మిక్కుటమయ్యె నెన్నగో
కదన మొనర్ప రాక్షసనికాయముతోఁ జగడించుమన్నుగా
మదిఁగనవచ్చె నాఖలుల మాల్కొని కండలు చెక్కువైతు మీ
వదినను గాచి యుండు మొకవైపున భద్రముగాఁగఁ బుత్త్రికా. 152

క. కుసుమశరవిద్ధుఁ డగు రాక్షసి జానకి మ్రింగఁబోవ సమయుంచ కుపి
తుసలిపి వికృతాకృతిఁ జేసి సారిదివినువంగ నింతఁ జేసె నృపాజా, 153

ఉ. కావున సంశయింపఁ బనిగాదు ధరాసుత భీతినొందు నే
స్తావలిఁ గాంచి యట్లు కుటి నద్రిగుహాన్ని వసింపఁజేసి య
చ్చో విశిఖాసనాస్త్రపరిశోభితహస్తుఁడవై ముదంబునం
గావలియుండు మేను సురకంటకులం బరిమార్చునంతకున్. 154

వ. అని సీతారత్నంబును లక్ష్మణుం బదిలపఱిచి. 155

మ. కలభాలోకనచారుచంక్రమణవక్త్రశ్రీవసుస్ఫూర్తిభూ
తలయోద్ధత్యమహోష్టమూర్తి క్రియ రౌద్రప్రస్ఫురన్మూర్తియై
విలువమ్ముల్దగుతీఁ దాల్చి కని సవ్వీయుండు రాముండు ని
శ్చలుఁడై కాచరమాన్యము స్సదము వాంఛాసాధ్యము న్నైన్యమున్. 156

వ. అంత నబ్బలంబులు గండుమిగిలి. 157

ఉ. చేరఁగవచ్చి శూర్పణఖ చెప్పినవీరుఁ డితండె యంచుఁ గ
న్నారఁగఁ జూచి లేశము భయంబునలంపక యుద్ధ క్రోధమే
పారఁగఁ జుట్టుముట్టిన మహాబలుఁ డాతఁడు గన్నదోయి కెం
పారఁగ నబ్బలాటవి బయల్పడఁజేయుఁ దలంచి యుగ్రుఁడై. 158

శా. మధ్యాహ్నోష్ణసహస్రభానుక్రియ రామక్ష్మాధినాథుండు వా
ర్ధిధ్వానముతోఁ జమూవిసర మిర్వీభాగము న్నిండి సా
న్నిధ్యాకూతము గాఁగనుంగొని మహోన్నిద్రస్ఫురన్మూర్తియై
పథ్యాహీనము గాఁగ నించె నిషువ్ర్యాలీఢపాదస్థుఁడై 159

శా. శ్లాఘాలంఘ్యపునర్భవేద్ధగుది సత్స్వామినీజాలమున్
జ్యాఘాతస్తనితంబు దీర్ఘవిలసచ్చాపైంద్రచాపంబు న
వ్యాఘాతాంబకవృష్టియుం గలుగు రామాభ్రంబు రక్తప్రవా
హౌఘంబుల్ దగిలించె భూతవితతుల్ హర్షింప సైన్యాటవిన్ 160

వ. వెండియు రఘువరుండు కోపోద్దీపితుండై. 161

ఉ. కొందఱఁ గుత్తుకల్దునిమి కొందఱఁ జెక్కులుచెక్కి కొందఱం
గొందలమందఁజేసి వడికొందఱ మేనులు సించి కొందఱం
జిందఱవందలై పడఁ జేసి విశేషరయంబుపేర్మి న
య్యందఱఁ గూలనేసె కరుణాన్వయుఁ డందఱ కన్నిరూపులై. 162

ఉ. ఒక్కెడ నేనుఁగుల్పదియు నొక్కెడ నశ్వము లుక్కడంగు వే
ఱొక్కెడఁ గేతువుల్వెలుఁగు నొక్కెడఁ గాల్బలంబు గూలు నిం

కొక్కఁడ రథ్యములన్నలుఁగు నొక్కఁడ వ్రాలు శరాంగము ల్త్రెక్కఁదా
నొక్కఁడ రాముఁ డివ్విధిని నొకొ తొలగించెను బాణకోటులన్. 163

క. అని తను సుఁగలగ్గింపఁగ, ననితరసామాన్యవిక్రమాధికుఁడై రా
మనరేంద్రుఁ డివ్విధంబున, ఘనతరశస్త్రహతి రిపుల గాసియొనర్చెన్. 164

ఉ. అన్యులు సేయఁజాలక నిశాచరసైన్యము దైన్యమంది రా
జన్యుని దేఱిచూడక విషం బటువన్ఖరుఁ డడ్డమేగి యి
ట్లన్యశరణ్యశూన్యులక్రియం జూచుఁగఁదఁ దేనుగల్గ మే
దిన్యధినాథుఁ గూల్తునని త్రిప్పె నిశాచరకోటిఁ గ్రమ్మఱన్. 165

ఉ. క్రమ్మినవిక్రమమ్మున సగర్వుని శాత్రవుఁ జుట్టుముట్టి వా
లమ్ములు గ్రుమ్మరింతు సకలంకమనస్కుఁడనౌచు నంచు సై
న్యమ్ములఁ గ్రమ్మరించి ఖరనాముఁడు రాముని నెదిర్చి తత్సమ
త్కమ్మున నిల్చియిట్లనియెఁ గన్నుల గెంజిదనంబు తోఁపఁగన్. 166

ఉ. మక్కువ నిన్నుఁజూడఁగ సముత్సుకుఁ జేసిన మత్సహోదరి
న్మిక్కిను గర్వము ల్చిదిమి మోసమొనర్చితి వంతఁబోక నీ
త్రుక్కడిమూఁకఁ ద్రుంచి కడు మోదమునొందెద నీకు నీవ పే
రుక్కును దేజముంగల మహోద్ధతుఁడైన నరేంద్రుచాడ్పునన్. 167

వ. అని పలికి మఱియును. 168

క. స్వేచ్ఛావిహారపరుఁడ వి, శాఖాదితయాళుఁడఁ జూడు మఱిమఱిఁ జేతు
న్మచ్ఛితశరముల నీ కంఠచ్ఛేదము ఖరుఁ డన న్విడఁగ నను వినవే. 169

వ. అనిన విని రామచంద్రుండు మందస్మితసుందరముఖారవిందుండై యద్దనుజాధముం గని.

క. తనుదాన పొగడికొను టొప్పుని పనియని యార్యజనులు పలుకుదు రిపుడీ
పనిసేయక మాటలచే, తన జరగఁ దలఁచి తివ్విధంబుఁ దెలిసితిన్. 171

వ. అదియునుంగాక. 172

ఉ. భీరుల ముందఁ జెట్టికొని బింకములాడెదు పెక్కు సఖ్యమేఁ
గోరిన సస్మదీయకటు ఘోరతరాద్భుతమార్గణాగ్నికిం
బోరననొల్కు నీరుధిరపూరము సాజ్యముగా ఘటించి పెం
పారెదు ప్రాణవాయువుల నాహుతులియమి ధార్మికత్వమే. 173

చ. అన ఖరుఁ డల్గి దూషణుఁడు నత్త్రిశిరుండను తోడుగా నరేం
ద్రుని ఒటు బాణజాలముతో నెదిరించిన రావణభ్రాతృఁడుం

బనుపడి వానితోడఁ దలపడ్డఁ గరంబును బోర ఘోరమ
య్యెను గులపర్వతాళి నవియించెడు కార్ముకభీకరార్భటిన్. 174

వ. అట్టియెడ. 175

సీ. నక్తంచరధనుర్విముక్తనారాచపరంపరాసారంబు రాఘవాద్రి
ముంచిమించినఁ బెనుమంచుఁదుంపురుల నణంచు నుగ్రాంశుచంద్రమునను గ్ర
మూర్తియై రాముఁ డమోఘ శిలీముఖ, వ్యాపారమున వానితూపులడఁపి
నిశితబాణంబు లన్నిశిచరపతి మేన, గ్రుచ్చినఁ నొచ్చి ఖరుండు బీరు

గీ. వోనితాల్మి నరేంద్రునిపై ననేక, పరశుపట్టిసముద్గరప్రాసముసల
శూలకరవాల పటుభిండిపాలవితతి, విసర నడుమన నఱికి యవ్వీరవరుఁడు. 176

క. కేతనమువిఱిచి తురగ, వ్రాతంబులఁగూల్చి యర్కవంశ్యుఁడు వెసఁ ద
త్సూతుఁ దునుమ విరథుఁ డగు, నాతనికడ సొచ్చె దూషణాఖ్యుఁడు గడిమిన్. 177

వ. అప్పుడు దలకడచి కోపాటోపంబున. 178

చ. రయ మధికంబుగాఁ జని విరాధవిరోధి నెదిర్చి ఘోరదు
ర్జయపథవర్తులై త్రిశిరప్రముఖుల్ దగు తోడుగా మహా
భయదరణంబు సేయుఁ గని పార్థివుఁడుం గడుఁ బోరుచుండ నొ
క్కయురద మెక్కివచ్చి విశిఖంబుల ముంచె ఖరుండు రామునిన్. 179

ఉ. దూషణము ల్సెలంగ ఖరదూషణముఖ్యులు వెల్లురేఁగి య
ద్భూషణు నవ్యనిం దొడరి పోరుటఁ గాంచి బలంబులెల్ల సం
తోషము నొందిరొక్క మొగిఁ దోఁచినఁ గోపమునొంది రాక్షస
ద్వేషణుఁ డాతఁ డప్డు పరివేషగతుండగు భానుచాడ్పునన్. 180

వ. మండలీకృతకోదండుండై. 181

క. తుంగమదవుసొచ్చిన మాతంగవిభునిబోలి రామధరణీశ్వరుఁ డు
ప్పొంగుచుఁ జెచ్చెఱఁ దత్సేనాంగంబుల రూపుమాపి యలుక మలఁగమిన్. 182

సీ. శుష్కవంశాటవీశోభంబు గావింప, సవరోన్న వనహుతాశనునిభంగిఁ
బృథుబుభుక్షాపరిపీడితంబయి మృగవ్రజము గన్గొనిన సివంగిభంగిఁ
గన్నులఁ గప్పిన గవిసెనల్విడి గువ్వపదువుఁ జూచి వెనుపక్షిభంగి
సంవర్తసమయప్రజానాశమొనరింప, వర్తించు సమవర్తిభంగి

గీ. వెఱసి దైత్యకోటి నక్కఱ ఖండ, ఖండఖండాహతులఁ ద్రుంచుచుండఁ జండ
భానుఁడు వాఁడి దివిఁ జరుల వింతఁ గాంచి, యొక్కరొక్కరుఁ డద్భుతవ్యగ్రుఁ డగుచు.

ఉ. కేవలశూలుఁడై యున్నఁ గేలఁ గృపాణము గ్రాలఁగాఁ బృథు
గ్రీవము మీఁదికెత్తికొని కేకలు వేయుచుఁ దాఁకినం బృథు
గ్రీవుని ఫాలభాగమున శ్రీరఘురాముఁడు నించె సజ్జ్వల
త్పావకసన్నిభంబులగు బాణము లాతఁడుఁగూలె నేలపైన్. 184

గీ. ఇవ్విధమునఁ బృథుగ్రీవు నేపడంచి, యజ్ఞశత్రుని బరిమార్చి యంతఁ బోక
శ్యేనగామిని దునుమాడి వానితోడి, వారల ననేకదైత్యుల నిరుచేసి. 185

వ. అవష్టంభవిజృంభితుండగు రాముని సమీపించి. 186

ఉ. ఎక్కడఁ బోదు నా యెదుర నీవని దూషణుఁ డారఘూత్తముం
గ్రక్కునఁ దాఁకి తీక్ష్ణవిశిఖంబులు నాటిన వానినన్నిటిం
జెక్కులు సేసి రాజకులసింహుఁడు రంహుఁడు మేను వెచ్చి తా
నక్కఱినాత్మ విల్లునిమి యాతనిఁగూల్చె రథంబు మున్నుగన్. 187

క. దూషణుఁడు పడుటఁ గనుఁగొని, శేషించిన దైత్యబలము చెదరిపఱచిన
గ్రోధావేశంబున న, ద్దోషాచరుల న్మరల్చి దుర్గమలీలన్. 188

క. అశనినిభబాణవిద్యా, కుశలుండగు రామవిభుని గోపమున నిరం
కుశవృత్తినడచి యప్పుడు, త్రిశృంగగిరివోలెఁ దాఁకెఁ ద్రిశిరుం డంతన్. 189

వ. ఇట్లు తలపడి. 190

మ. ఖరుఁ డానందము నొందఁ భూతిచయమాకంపింప నారాజశే
ఖరుఁడాయాజని యస్మదుద్ధతి నెఱుంగ జాల వారాజశే
ఖరుఁ డాజి న్ననుమార్కొనన్ వ్రేయుము శక్యమా నీకిఁక మ
త్ఖరనారాచపరంపరాప్రణిహతిం గష్టంబువచ్చుం గటా. 191

వ. అనిపలికి. 192

గీ. వీఁక మెయిఁ దాఁకి మాయ ననేకములు ఘటించి నదు లబ్ధిఁ జేరి నశించు భంగి
మాయ లాతనిఁ జేరక మాయమైనఁ, గ్రోధమానసుఁడై రక్షసాధముండు. 193

ఆ. కనలి కనకపు ఖకనదంబకంబులు, రయము మెఱయ వైవ రాఘవుండు
వాని నడుమఁ దునిమి వానివక్షమునఁ గ్రొవ్వాఁడిశరము లేయ వాఁడు గనలి. 194

క. ఈడంబోక పెనఁగిన, వాఁడిమగఁడు రామవిభుఁడు వాలికతూపుం
గాఁడఁగ నేయ నతఁడు తూఁగాడుచు నిలఁగూలె దూషణాంతకుఁ డార్వన్. 195

వ. త్రిశిరుండు గళితశిరుండైనం గాంచి తక్కిన రక్కసిమూఁక లొక్కమొగిం జుట్టుము
ట్టుటయు. 196

క. కార్చిచ్చుపేర్చినటికిఁ, సార్చుల వన మేర్చుపగిది సద్గుణులఁ బో
కార్చి యవంతరమునఁ గృప, గూర్చిన మది ఖరునిగాంచి క్రూరరహితుఁడై. 197

చ. చెలియలిముక్కువోయె నను సిగ్గున కోర్వనివాఁడ విష్ణుత
మ్ములతల లూడఁ గాంచితివి మోసమగు దురహంక్రియాభిమా
నుల కిటు దైన్యహీనుని నిశం గనఁగోన్నఁ గరంబు జాలివు
ట్టై లఘుత కోర్చి యీచలము డింపుము నీబ్రదు కేను గోరితిన్. 198

క పలుకంగ వమ్ముఁ బలికిన, పలుకులు సెల్లి ప సెట్టిప్రాజ్ఞు కైకొం
దలమే చలమేటికి నీ, తలమీఁదను వచ్చెఁజావు దప్పఁ దొలఁగినన్. 199

వ. అనినం గవలుగదుర ఖరుండు. 200

క. నిను నస్మదీయబాణ, ప్రణిహతుఁ గావింపకున్నఁ బ్రజలు ననుఖరుం
డని వెఱతురె నను బరిమార్చిన దైవము నీవకావె సిద్ధము జగతిన్. 201

గీ. అని పెలుచనాడి నిజరథ మధిక చిత్ర, గతులను జరింప రాము నప్రతిహత ప్ర
భావు మార్కొని ఖరుఁ డిషుప్రకరముల దిగంతరముఁ గప్పి మార్చెబ్రహ్మాండమద్రువ

ఉ. ఆర్చిన రామచంద్రుఁడు దయామహితాత్మకుఁడయ్యు వీనిఁ బో
కార్చినఁగాని కాదని దురాత్ముఁడవై చెడుబాణకోటిఁ జ
ల్లార్చి నరాద నిన్నుఁ గని యుక్కటికంబుజనించి యిట్టులూ
రార్చినఁ గాన నజ్ఞుఁడు మహాత్ముల పల్కులు లెక్కసేయునే. 203

చ అని పలుఁ ద్రుంచినం గనలి యాఖరుఁ డొండొకచాప మెత్తిన
న్మనుజవరుండు వెండి తునుమాడిన నవ్యశరాసనంబు న
ద్దనుజుఁడు దాల్ప రాముఁడు పగంపడి దానిని ద్రుంచి వానితా
ల్చిన విశిఖాసనంబు లవలీల నరేంద్రుఁడు రూపుమాపుడున్. 204

ఉ. అన్యధనుర్గ్రహము రయంబునఁ బూని ఖరాసురుండు రా
జన్యుని పేరురమ్మునఁ బృషత్కవరమ్ములు దూర్చి సన్గనం
దైన్యము నొందఁజేసెదను దారుణకర్ముఁడ నే నటన్న న
మ్మాన్యుఁడు రాముఁ డుగ్రతరమార్గణవారము నించె మేనునన్. 205

వ. వెండియు. 206

క. మాయావి ఖరుఁడు బహువిధ, మాయలు గావింప దైత్యమాయాఘ్నులస
త్సాయకములఁ బురుపరఘు, నాయకుఁ డాతని శరాసనంబున ఱకినన్. 207

క. మండిపడి శక్తి వైచిన, ఖండించిన రాముఁ గాంచి ఘనభయదగదా
దండము వైచి నఱకను, ద్దండుఁ డతఁ డొండువిల్లు ధరియించు నెడన్. 208

ఉ. సారథిఁ గూల్చి రథ్యముల సారథికన్నను మున్న కూల్చి త
ద్ఘోరపతాక నన్నిటికిఁ దొల్తఁ గూల్చి యనంతరంబునం
గ్రూరతఁ జక్రరక్షకులఁ గూల్చి కడంకఁ దదీయమస్తమున్
బోరన రక్తపూరములు బొడ్మ వడిన్ ధరఁ డొల్లఁ జేసెఁగన్. 209

వ. వేలుపులు విరులవానలు గురియించి రివ్విధంబున. 210

గీ. ఖరునిఁ దునుమాడి యుద్ధసంగతిఁ బోడి, పాఱిపోయెడు నకంపనునివీడి
మునులు గొనియాడ జుట్టిరా మోదమందె, సుజనహితుఁ డంతఁ దన ప్రియానుజులఁ గూడి,

గీ. కడఁగి ఖరదూషణాది రాక్షసులఁ దునిమి, యాశ్రయుఁడు వక్తుతుఁడునై యట్లువచ్చి
భార్యయును దమ్ముఁడును దనుఁ బ్రస్తుతింప, మునులు దీవింపఁ బర్ణశాలను వసించె. 212

వ. తదనంతరంబున. 218

ఆ. కంపితాంగుఁడై యకంపనుఁ డంతయుఁ, బ్రాణభీతివట్లు పాఱి లంక
సొచ్చి యందుఁ గనియె సోత్కంఠ మనసుహ్యు, ద్బాంధవోపకంఠు దశకంఠు 214

వ. కని సవినయంబుగా నతని కిట్లనియె. 215

చ. మునిజనవైరి శూర్పణఖ ముక్కును నొప్పెను కర్ణయుగ్మము
న్మఱ ఖరదూషణాదుల సమస్తనిశాచర సైన్యయుక్తుల
న్మనుజుఁ డొకండు కేళిఁ దునుమాడి సతీసహజు ల్భజింపఁగా
వనమున నున్నవాఁడు మునివర్గము సేవలు సేయుచుండఁగన్. 216

క. అని రాముని వృత్తాంతము, వినిపించెనునంతలోన వినువీధి మహా
ధ్వని నేర్చు చను శూర్పణఖాంగన రావణుఁ జేరి శోకగద్గద యగుచున్. 217

ఆ. మనుజులిరువు రొక్కమగువతోఁ జనుదెంచి, బ్రహ్మచారులగుచుఁ బంచవటికి
నరుగుదెంచి యచట ననఘు నీవల్లుఁ దపోభిలాషుఁ జంబు హత మొనర్చె. 218

క. వానిమృతికిఁ జింతించెను, దాని న్నముట్టి క్రూరతగకలవాలా
నాసాశితధార నొక్కట, నానాసాకర్ణధారణము సేయుటయున్. 209

క. అలిగి జనస్థానంబునఁ, గలిగిన పదునాల్గువేల ఘనరాక్షసులం
గలహమునకు నడిపించుచు, వెడలె ఖరుండు దూషణాది వీరసహితుఁడై. 220

వ. వెడలి కదనంబునకుఁ గదియించుటయు. 221

ఉ. ఎక్కుడఁ జూచినం బుడమి యీనినకైవడి దైత్యకోటి పే
రుక్కునఁ జుట్టుముట్టిన మహోగ్రధనుర్చ్యుతమార్గణావలిం
జెక్కులు సేసె నేమనివచించెద రాముబలం బకంపనుం
డొక్కఁడు దక్క సైన్యపతు లుగ్రతదంబకవహ్నికీలలన్. 222

వ. శలభంబులంబోలె ద్రుంచి రదిగావున. 223

ఆ. వారిసంహరించి వార్త్రోవ వచ్చి, వారిజాక్షి నీవు వలచి తెచ్చి
హృదయమునఁ గనఁగ కృతకృత్యతనొందవ, యోరి నీబలంబు వృథయె కాదె. 224

వ. అనితవ్వృత్తాంతంబు సవిస్తరంబుగా నెఱింగించి వెండియు సద్గుణైకసూజ నూతన
తనూవిలసనంబుఁ గొంత దేటపఱుప దలంచి యిట్లనియె. 225

## సీతావర్ణన.

గీ. ఈవిధము ఖసాహ్యమునకు నేమొ సృజించె, బాలశశిబింబ మది పరిపడకయేమొ
పద్మముగఁ జేంచె నది మాపు వసటనేమొ, యుద్దమునదిద్దె వేలుపుఁ బెద్ద పెద్ద. 226

ఉ. చంచలనేత్రకన్నెకును సాటియొనర్పను సారసాళి నీ
రము విద్విజాస్యుఁడను నంబుజసూతికిఁ దెల్పుఁడంచు రా
యంచలపాదపద్మముల నంటు సరోజము లైనఁ దీరునే
సంచితపంకలగ్నమగు జన్మముగల్గినవానిపంతముల్. 227

చ. ప్రబలెడు తన్ముఖాబ్జమకరందముఁ గ్రోలియు నక్కఱంగటు
న్సొబగగునాసగంధఫలిసొంపునకొప్పెడు వజ్రపువ్వరీ
తిఁ బరఁగెనంచు విభ్రమగతిం గడుఁ బాయుమఁ జేయుచు న్నటిం
చుఁ బాలబంభరంబులన్ శోభిలు నక్కనకాంగిముంగురుల్. 228

గీ. కంఠమునిమొనవట్టిశశిఖరము జెక్కులనెను ముత్తియపుఁజిప్పలందులోని
దంతములు మౌక్తికములుగాఁ దనరఁబోలుఁ, గాంతలావణ్యపూర్ణసాగరమునందు 229

సీ. భూరిసర్పకంబు వొందక భూరి వికారాగ్ని నీరుగాఁ గ్రాఁగవలదె
మించుబింబంబుపమింపఁ గానేరక, కడుఁ బండి బద్దలుగాఁగవలదె
కాంచనంబు సమంబుఁ గాంచక వెనుగాఁ, మరుతపోభారంబు నూనవలదె
శక్రాశ్మజాలంబు సవతుగొందక సాఁ, దఱిగిపోవుముగ్ధిఁ గఱవవలదె
గీ. దినము గాలేక బిసములు తేటిమాత, రాకడాఁగంగవలదె కర్దమమునందుఁ
దరుణివృత్తనుచ్ఛాయకధరమునకును, బరిమళమునకుఁ గురులకు బాహులకును.

ఉ. నాకు వశంబుగాదు సతినాభి నుతింపఁగ నైనఁ దెల్పెద
న్నాకుపటించు దైత్యకులనాథ వచింపఁగవచ్చు హెచ్చు వ
ల్మీకము కాకయున్నవట మీఁదఁ దనర్చెడు రోమరాజియు
న్బ్రాకటకృష్ణసర్పపతిరమ్యత నందుదయింత వేట్రికిఁ. 231

మ. జలజాక్షీస్తనముంజయింపు ఘుటకునై సర్వ స్వాంతం జేయుతో
కిలకుం భత్యుమలయ్యె శేఁఖిగురు లంఘిద్వేషకం దద్భవం

బులు భక్షించి యుం నీశుగా క తపస్వార్తిం గడు న్మానియై
తలమూపన్వేఱచె న్విచారమునఁ బత్త్రిశ్రేణియుం డొల్లఁగన్. 231

చ. కవఁదనరారు నాపెరు చక ముకరీతి నెసఁగఁగోరి జ
క్కృవకవ రంధ్రములం దమరుఁ గల్గు వియోగము నాత్మనెంచి యా
పవలున నూహచేసికొని బంధము వేసికొనంగ నేమొ చం
చువుల బిసాంతరంబులఁ సాపుగఁ జీఱెడుఁ దంతుసంతతుల్. 232

గీ. తారలను గేరుగోరల తీరు నాగ, సౌరు సంపెఁగ మీఱు నూఁగారు దారు
చెవులు శ్రీకాంతములతోడఁ జెలిమిఁగోరు, గేలపదిరాఱు గాంచిత కీరులేరు. 233

ఉ. చెప్పక తప్ప దప్పుడతి చెల్వు నుతింప సహస్రశీర్షము
ల్మెప్పునఁ దాల్చి సత్కృతికి మించుట యుక్తి ద్విసహస్రజిహ్వక
ల్గొప్పడకొందియుం దనుశిసొంపు నుతింప వశంబు గాక తా
నప్పుడ ధోజగత్పతికి డయ్యె ఫణీంద్రుఁడు మాటలేత్తికిన్. 234

గీ. పెసరకాయలు వ్రేసులు పెదవి చెఱకు, రసము పిక్కలు కలమగర్భములు నూవుఁ
బూవునాసికి వరి మల్లెఁ బోల్చు చన్య, మవనిజము సస్యముల యనయము లయ్యె.

సీ. దాడిమీబీజసంతతులు దంతములు గా, సంపెఁగపూవు నాసాగ్రముగను
బోలు పుమీఱెడుపాన్న పువ్వు పాళికలి గాఁగ, దలిరుటాకులు కరద్వయముఁ గాఁగ
దివిజప్రాఁకెను నెలదీవ యొడలు గాఁగ, పరసలకు పదములు చనులు గాఁగ
ననఁటికంబములు చక్కని పెందొడలు గాఁగ, బువ్వులెల్లను జిలునవ్వు గాఁగ

గీ. బింబ మధురంబుగా మరువంబు సౌరభంబు గాఁగ శిరీష మంగము మూర్త
వంబుగా వనలక్ష్మి రూపంబుఁ దాల్చె, నఁగఁ దగుఁ గాక గోత్ర భ్రాత యువనిజాత

వ. వచియుండు 237

సీ. ముదిత కరంబుల మ్రోవల వట్టిన, వి యురి చెఱుట్లు గాఁగ
గొమ్మ ప్రాణేశు రారమ్మని పిలిచినఁ, కోలఁ గ్వన ము గాఁ గొమరుమిగుల
బాలదృగ్జాల మేలాలతాదుల వ్రాలి, సుగుణీ బంధ క్రమము గాఁగ
భాసుర ధగబింబ పక్కన నవ్వన, నంతెల్ల బాగి నవ్వు గాఁగ

గీ. నతివపల్లవములు పంకటాకుఁదుటుముఁ, దనికలుక చందముపుటనిక్పత్తనవిపతిత
పల్లవంబుల రీతిని బట్టుకొలుప, నంగన యాకాలమధుమాస మాకహించు. 238

తే. నళినదళనేత్రి మందయానంబు గాంచి, వనరి తలలూఁచి ముఖములు మూయుచును గరు
లాస్యములు జేవుతింప రాయంచ కదుప్ప, వెల్లనై యుండు నెప్డు నుర్వీసురారి. 239

క. వెన్నెలయనఁగను నగు సతికి, న్నెలవగుఁ గప్పుఁగొప్పు గెల్లవయొప్పుం
దిన్నెలఁ దెగడు పిఱుఁదులు నన్నెలఁతక యొప్పుఁగాక యన్యుల కగునే. 210

సీ. కర రాత్రులందు జక్కవలఁ బాపినయట్టు, పసిఁడికి దావిఁ గూర్పని యవసడి
పవలు వికసనముఁ దొరలఁ కీందిసంతు, చివురుల నివురంగఁ జేసినసడి
నెల నొకతీరుగా నిలువనీయనిరవ్వ, లేదూండ్ల నసటుఁ గూల్చినకొలంత
వెన్నెలఁ జుక్కల వెలుఁగనీని యగడా, రిపుకతిన్నెల నెగయించురోయి
గీ. పాపికొనంబోలు నింతిగుబ్బలను మేను, గద్దరయుఁ గెలుదోయిఁ జొక్కంపుమోము
బుజములును గోరులును నిద్దపుంబిఱుఁదులు, దనరొనర్పంగఁ జాలి నెత్తమ్మిమాలి.

క. శయమా పరిస్ఫుటకు శ్రీ,శయమా లసదలికులాతిశయమా సుబిలే
శయమా జన నాభిజలా, శయమా సతి కీకులేమి సరి సంశయమా. 242

వ. అని యివ్విధంబున సీతాసతీసౌందర్యంబు సంక్షేపరూపంబున. 243

క. నీచచరిత యగు నాఁడు,నీచరి తెల్పుటయుఁ దగవిని మన మలరఁగా
నాచెనఁటిరక్కసుండా, లోచనఁ గావించెఁ బద్మలోచనఁ బట్టన్. 244

గీ. రమణిఁ దేనిట్టు లూహించి రాముఁ డలఘు,రాదుల నరాదులను బట్టి కాననుక్క
డంచె ననుమాట నిజహృదయమునఁ గలఁప, కపటమానసుఁ డగుదశకంఠుఁ డంత

క. ఏచినవిరహానలమునఁ, దోఁచక నొక్కరుఁడ వెడలి త్రోఁచినతాల్మి
న్నీచన నొంబుజుఁ డగుమా, రీచుం దనపూర్వమంత్రి బుధభయదకరున్. 246

క. చూచి మనోభీష్టంబు తెఱఁగు సమస్తంబు నెఱిఁగించి లోకవిద్రావణుం డగు
రావణుం డిట్లనియె. 247

ఉ. కొంచక మాయలేడి వయి గొబ్బన రాముని లక్ష్మణుం దొలం
గించుము పర్ణశాలకు నొకించుక దూరము నంతలోనఁ బె
న్వంచన రామదేవిఁ గొనివచ్చెద మెచ్చెద నీప్రతాప మ
గ్గించెద నెల్లకాలము సఖిత్వనిధీ యటుసేయు మింపునన్. 248

చ. అనవుడు దీని కియ్యకొన కద్దశ. పల్కెనఁ బ్రాణగొడ్డపుం
బని యగు వీనిచేత నొడఁబడ్డ నరేంద్రునిదొడ్డనాగసం
బునిగుడు మీఁదబడ్డ శరము న్మడిఁబడ్డశరంబు వోవునే
యని యడిఁకడ్డపల్కుక్రియ నాతని కిట్లనియె న్నయంబునన్. 249

ఉ. దీపము గాంచి మ్రింగఁబఱతెంచి నశించినపుర్వుభంగి ను
ద్దీపితవిక్రమాఢ్యుని సతీహరణంబునఁ జావువచ్చుఁ గా

దీపని రాఘవేంద్రమునిపయి న్మన మేగుట మీలు త్రొవ్వి దా
మేఘున నేటిగట్టుపయి కెక్కినయట్లుగ దా తలంపఁగన్. 250

ఆ. చిన్నవాఁ డతఁడు నన్నలుంగున నెత్తి, నూఱుయోజనములు వాఱి దవ్వ
జలధివిసరివైవ వెలలితిఁ జావక, నతనిదివ్యలీల లద్భుతములు. 251

క. శైశవమున నతఁడు ధనుః, కౌశలి కాకుండియుండు విఖండనఁ జేసెం
గౌశికునాజ్ఞ సుబాహు, గౌశికనిర్ముక్తతాటక న్మునుగాఁగన్. 252

క. అని రామునిబల మెఱిఁగి, చిననాతఁడు వినక కినుకఁ జెందుట మదిలోఁ
గని మారీచుఁడు శ్రీరా, మునిచేఁ జచ్చుటయు పరమమోక్షం బనుచున్. 253

ఉ. క్రూరుఁడు తాటకాత్మజుఁడు కోమలకైతవకృష్ణసారసా
కారత నెంతయు న్సొబగుగం దనరె న్వెలిచుక్కచాలుచే
ధారుణిసంచరింపఁగ సుధానిధిలాంఛనమైనయట్టి త
చ్చారుసుధాసుబిందువిలసద్వపువొప్పఁగ వచ్చెనోయనన్. 254

క. అంగము బంగారముఁ గన్నుంగవ పృథునీలతరమణులుఁ బొడవగుప
చ్ఛృంగములుఁ గుఱుచవాలము, నంగల్గి కురంగమై మనోవేగమునన్. 255

ఉ. రాముఁడు లక్ష్మణుండును ధరాసుతయుం దలిరాకుటింటఁ జే
తోముద మొప్ప నుండి తదదూరమునం బరిఫుల్లమల్లికా
క్రామితగుల్మమధ్యలతికాపృథుభాసితపుష్పడోలికా
స్తోమలనిలభాకలితబంభరనాదము లాలకించుచున్. 256

క. ఉన్నయెడ వాయువువ్వారు, నున్నయెడకు నేగి జిహ్వ కద్దియగునో కా
కున్నోయని చూచుగతి నన, లన్నాలుక సాఁచి తినుచు లఘువ మొప్పన్. 257

వ. కురంగంబు కుఱంగటు మెలంగుటఁ గనుంగొని కురంగలోచనయగుసీతాంగన రాముని
కరాంగుళిఁ బట్టికొని. 258

చ. కనుఁగొను మింతచక్కనిమృగంబు జనించుట యద్భుతంబు నా
మనమున దీనిఁ బెంచుటకు మక్కువ మిక్కుటమయ్యెఁ బట్టితె
మ్మనఁ బ్రభుఁ డప్పరిగ్రహసమాహితవర్తనుఁ డై కడంగ రా
మనరవరేణ్యుఁ డంగనలమాటలకుం బతు లుత్సహింపరే. 259

వ. ఉత్సహించి సౌమిత్రి నాలోకించి. 260

క. ఈ వచ్చెను సారంగము, నే విధమున నైనఁ బట్టి యిచ్చుటకు న్నే
వేవచ్చెదునంతదనుక, మీవదినెను గాచియుండుమని నీరనుడున్. 261

చ. కపటమృగాకృతిం జనులఁ గాచికొనంబెట్టఁ దలంచి మానవా
ధిప దనుజాధమాధములు ద్రిమ్మరుచుందురు కాననంబుల
న్వ్యపగతనీతు లావిధరూపవాఁడ యితం డిది మాయలేడి, కా
దిపుడు వన ప్రఘూత్తమ మదీయవచస్సరణిం గ్రహింపుమా. 262

వ. అని పలికి వెండియు. 263

క. ఈకసుగతి నీవ సుమతి, వీకెఱుఁగని దోకట్టిగలుగునే మారీచుం
డీవచ్చెను రాజీవా, క్షీ వచ్చెడుగు వెన వెంట నేగందగునే. 264

క. హితమతి నీగతి నతిమా, నితదివ్యజ్ఞానబోధనిధి లక్ష్మణుఁ డం
చితముగఁ దెలిపి మాయా, మృగుఁ డా రాఘవుఁడు సర్వవిదుఁ డిట్లనియెన్. 265

క. ఇది నిక్కపుసారంగపుఁ, గొదమ యయిన వేగఁ బట్టికొని వచ్చెదఁ గా
కది మాయలేడియేనిం, బ్రదరంబుల దానియురము వ్రక్కలు సేతున్. 266

క. వదలక భక్తిపైయి స్మృదినెను గాచికొనియుండు వాతాయువుఁ దె
చ్చెదనని యుటజంబునఁ దన, ముదిత నునిచి రాఘవుం డమోఘాంబకుఁడై. 267

ఉ. ఆజినమాఱకుఁ డనఁ జుఁ డంటకము ధరియించి పర్ణశా
లాజిరవర్తి గాఁగఁ దనయంగము పొంగ నరేంద్రుఁ డేగ ఘో
రాజినయోనిఁ బట్టుటకు నట్టియెడం గగనంబు మాసె ఘో
రాజి నయో నిశాచరులయస్వయ మీగతి మాయనోయనన్. 268

క. వటియు నగదశ్వసనములు, కెఱవక నక్లోగి పురువవృషభుఁడు గనియెం
దెఱకరు మఃప్రియఁబుగ, మెఱయుచు నిమిరచునట్టిమృగముఁ జరగన్. 269

వ. అవలోకించి. 270

క. ఇంచుకయును సద్దు సేయక, వంచనకాయంబుతోడ నసుధేశుఁడు దాఁ
బొంచి చని పట్టఁబోఁ గుప్పించి యెగసి మాయలేడి బెదరినకరణిన్. 271

చ. ముఖ మెగయించి చూచుఁ దృణముం దగమూర్కొను వస్తకంబు గోఁ
కు ఖురపుటంబులం బ్రథనికుంజముల న్వడిఁ దూఱి డాఁగు వా
ముఖ న మొప్పఁజేయుఁ బలుగొమ్ముల నిట్టటుఁ గొట్టుఁ బొట్టితోఁ
క ఖురకరాగ్రయమందు సరగం దనుఁ బట్టఁదలంచి వెంబడిన్. 272

చ. రవికులవార్ధిచంద్రుఁడు కురంగముఁ బట్టఁగ నెద్దినంత నో
జవముఁ బుట్టలుం బొదలు జంగునఁ దాఁటుచుఁ దూలు లేడియుం
దవిలి దూప వృక్షసవిశంబుల రాముఁడు దేరనిల్చి యా
జవమతిఁ ట్లు వాలుకను సాఁచి వగర్చుచు నిల్చి నిట్టియున్. 273

క. సారంగధరుఁడు మున్గ్రీతు,సారంగము వెనుదవిలిన చందంబున నా
సారంగసదృశదృష్టిన్,సారంగము వెనుక రామచంద్రుఁ డరుగుచున్. 274

చ. శిరమున మేనునన్ దనలుచిక్కఁగఁ జేర్చికొను న్లతాగృహాం
తరములఁ జొంది పొంచినను దారికి నడ్డమువోయి దట్టపుం
దరువులమాటునన్ నిలుచుఁ దత్పరతం దృణముష్టిఁ జూపు భూ
వరకులనాథుఁ డాహరణగర్వముఁ జట్టున పాయ శాలిదై. 275

వ. అత్యవసరంబున. 276

గీ. తృణము గఱచుట పంచలగ్నప్తి గనుట, భయము నొందుట వెన్నిచ్చి పాఱుటయును
జూడఁగా నప్పు డమ్మాయలేడి సమరభారమున నోడి పాఱెడిపందవోలె. 277

వ. మఱియును. 278

సీ. దాఁటుచోఁ బూర్వపాదద్వంద్వ మొక్కెడఁ, గదియించు టంజక్రమముగాఁగ
లిఁబాఱుచోఁ ఖురంబులు నెఱయలఁడి, ద్రొగ్గుట యొప్పగు ద్రొక్కఁగాఁగ
నురుతరక్రమమున నుఱుగక వెడలు నిద్రాఘోపకంబు పాద్యంబుగాఁగ
దిసనెడ రాలి తృణలేశ మతిపవిత్ర మ్మగుదర్భాసనమ్ముగాఁగ

గీ. జేరి యెదురేగు టాత్మోపహారము గను, గామ నొప్పించె మాయామృగంగ మప్పుడు
పరమపురుషుఁడు హరిసమర్పణముగాఁగ, ముక్తిఁ గోరి యొసంగెడు మునియుఁబోలె.

వ. వెండియుఁ గృష్ణసారశాబకం బగంబులనక నగంబులనక రయంబునం బాఱుచు మాయావిగాన రామునిపై శరప్రయోగంబుఁ గురిసెడుదానిం బోలె జరవఖురపుటాగ్రంబుల ధరణీపరాగంబు మీటుచు రాతుసవంశతుయం బగుసల్కాపాతంబునుం బోలె మిట్టిపడుచు మృత్యుముఖగహ్వరంబునం దొరఁబాఱుకరణి గుహాముఖంబులం దూఱుచు బ్రాణాత్యయావసరంబునం బోలె భ్రమించుచుఁ బూరుషుని సంపదయుం బోలెఁ దంతఁ దోఁచి యదృశ్యం బగుచు దరిద్రునిం బోలె దీనాననంబుఁ జూపుచు సమీరంబునకుగిది నలక్షితవేగంబై గరుడనిరోధంబునఁ గర్వరాంగభాసురంబై తాపురుషునికవుసం గుటిలమార్గగామియై నరకంబున కోర్వనిదానిం బోలె నసిపత్రవనంబులకుఁ దొలంగుచు ఘోరదుర్గమారణ్యమార్గంబున బహుదూరంబుగా నెలయించికొని చనుటయు రాఘవుండు నిజాంతర్గతంబున. 280

క. తమ్ముఁ డిదిమాయలేడి మన్నమ్మన నమ్మఁదగ దని కవచ్చితి మో
సమ్మయ్యె దీని నుగ్రశరమ్మునఁ గూల్తునని భయదరంహస్తరుఁడై. 281

ఉ. తూణములోనిబాణ మతితూర్ణముగాఁ గొని నారిఁగూర్చి యా
క్షీణమదంబున న్వ్రపతిసింహుఁడు రాముఁడు తూఱనేసె ని

స్త్రాణము దుర్విషాణము విరాజితశోణము సత్క్రసాలయా
ఘ్రాణము ఘూసఖాణ మఘకర్మధురీణముఁ గాతవైణముక్. 282

వ. తిచ్ఛరం బుఁ బు నాటుటయు. 283

చ. స్మయరహితుండు నిర్దళితసత్వుఁడు నై తనతొంటిరూపు వి
స్మయముగఁ దాల్చి రాక్షసుఁడు చచ్చెనెడ న్వెస లక్ష్మణా హతో
స్మి యనుచుఁ బేరెలుంగున నరచి ముఖంబున నెత్తురొల్కఁ గ
న్బయఁ దగురామబాణహతి నాతఁడు ప్రాణము వీడె ధన్యుఁడై. 284

క. ఇవ్విధమున మారీచుని, క్రొవ్వు చెఱిచి యుల్కుచును రఘుప్రవరుఁడు పెం
దవ్వరుదెంచితి నని వెస, నవ్వనము బాసి వచ్చె నంతటిలోనన్. 285

మ. అనుజా లక్ష్మణ చేరరావె యనుదీనాలాప మారాముఁ డా
డెఁ జండంబునఁ దాటకాత్మజుఁడు నూటెంబల్కె టాలిచి హా
యని ధాత్రీసుత విచ్చనూర్చి పెనదై న్యంబు బాకృతిం దాల్చెనో
యన సౌమిత్రిముఖంబుఁ గాంచి యిటులెమ్మా యంచు భీతాత్మయై 286

క. ఓయన్న సుమిత్రాసుత, మీయన్న వనంబులోన మిగిలిన నగ రా
వో యన్నఁ బలుకవేమిటి, కో యన్నఁడు లేనిభీతిఁ గూడె మనంబున్. 287

గీ అసురవరులును సురలుఁ దన్నుఁ గిరెని, భయముఁ జెందనిశూరుఁ డిప్పగిదిఁ దమ్ముఁ
డా యనుచుఁ జీఁ బిల్చెను డాయఁబోఁగ, దయ్యె తడవేలనయ్య పుణ్యముగదయ్య.

ఉ. అంజలిసేతు రాముని రయంబుగ నిప్పుడ కూడఁబోయి నా
సంజెలి దీర్పుమంచు ధరణీసుత వేఁడిన లక్ష్మణుండు బ
ద్ధాంజలియై తదీయచరణంబుల మస్తము మోపి యేల భీ
తిం జలనంబునొందఁగ సతీమ ఖరుండు మనూల్లసత్ప్రదా. 289

క. లలన పదునాల్గుభువన, మ్ములభారము మీఁదఁబడిన మోయఁబలంతి త
ద్బల మీవు నెనెఱుంగమె, చలింపవల దింక రామచంద్రునికొఱకున్. 290

క. క్రించఁదనంబున రాముని, వంచింపం బెట్టఁగి దనుజవంశాధము లూ
హించి విడమాయలను ప్రచరించి చెడుదు రగ్గినడిన క్రిములవడువునన్. 291

వ. అనిపలికి మఱి యును మదగ్రజుండు హరిణపరిగ్రహార్థం బరుగునవసరంబున. 292

క. వదలక భక్తిమెయి న్నీ, కదినెను గాచికొనియుండు వాతోయువుఁ బ
ట్టెద ననియరిగెం జెప్పుచుఁ, దదీయవచనంబు లెట్లు దాఁటుదుఁ జెప్రమా. 293

చ. అనవుడు రామచంద్రుఁడు మహాపద నొందె సహోదరా రయ
మ్మునఁ జనుదెమ్మటంచుఁ గడుఁ బొమ్ముచుఁ జీరిన నంచుఁబోక న

న్ననుచితమార్గవర్తి దయాపరిహీనమనస్కుఁ గాచితి
న్నను ఫలమేమి యన్నను వెసం గనఁబోవఁగదన్న ముక్కుఁడన్. 294

క. అనుటయు నధోముఖుండై, ఘనచింతాక్రాంతుఁడును వికళితాత్ముఁడును ద
త్తరియుత్తరుండు గుహ్యాతనిఁ గన్గొని సీత క్రోధతామ్రాక్షియై. 295

మ. ఇదె మీయన్న మహార్తుఁడై పిలిచెఁ బోమీ యన్నఁ బో వేమి నీ
మదినూహింతొ కాక కాన నొగుల న్మాతోడ నే తేరఁ బూ
న్గదయామార్గివె యంచు నిష్ఠురము లన్యాయంబుగా లక్ష్మణు
న్నవనీరత్నము దూఱినాడె సదసద్భావజ్ఞ గాఁ దుఃఖితల్. 296

వ. ఇట్లాడి దుఃఖాతిరేకంబున. 297

క. నాచిత్తము నిమ్మ బోఁట్లను, గోచరమే యన్న చావుఁ గోరి నను మది
న్వేచితివిగు టిపుఁడెటి గతి, నీచ సుమిత్రాసుత దురాత్మ నిహతవివేకా. 298

క. నాటుం బలుకునమ్మనటుల, నాటుము కడ నిలువ నీకు వల దనవుకు స
మ్మాటలు తన హృదయంబున, కీఁటెలపోటులయి నాటు నిట్టనిపలికెన్. 299

ఉ. ఆరఘురాముఁ డాత్రిపడఁ డక్కట యిట్టి మహోగ్రగాత్మసు
గ్రామము నిన్నుఁ బాసి చనఁగూడదు నాకని యొత్తిచెప్ప ని
ష్కారణనిష్ఠురోక్తుల ననఘుం బని మాడఁ బలెక్కుఁ డిట్లు నీ
వాంఛకు నన్న మత్సృహగసుస్థితి రాముఁ డెఱుంగకుండునే 300

క. అని పలికి రామచంద్రుఁడు, చనినపథముఁ బట్టి చనియె సౌమిత్రియు నో
ప్పనివ్వనమ్మంబు రావణుఁ, డనుకూలం బైన సమయ మని ముద మొదవన్. 301

క. అన్యాయుఁడు ఖలుఁడు విఫలి, తాన్యాయుఁడు ఘోరరూపుఁ డంతట మాయా
సన్న్యసి యయ్యె నారా, జన్యునిసతిఁ బట్టు దుర్విచారముతోడన్. 302

గీ. ఇట్లు కర్మందియై తను వెల్లఁ బూది, పూఁతఁ దనరార నొకజలపూర్ణకలశి
మమరఁ ధరియించి హరహరా యనుచు వచ్చి, పర్ణశాలముఁ గడుసమీపమున నిలిచి.

క. దేహిభవగుఁ డాతఁడు వై, దేహి భరితవినయఁ గాంచి దేవి భిక్షాం
దేహి యనుడు నానకి సం, దేహింపక యెదురు వోయి ధృతిదళ్కొత్తన్. 304

వ. అర్ఘ్యపాద్యంబు లొసంగి నిర్వృత్తయై యిట్లనియె. 305

ఉ. ఇంచుక విశ్రమింపుము యతీశ్వర మాపతి వచ్చి మిమ్ముఁ బూ
జించు నతండు పొన్నొడలిజింక తపోవనులన్ నిందు వచ్చిన
న్త్రించిన దానిఁ బట్టికొని తెమ్మని వేఁడుకమీఱ నేను బ్రా
ర్థించినఁ దన్నిమిత్తమున దివ్యధనుర్ధరుఁడై సహోదరున్. 306

క. పుత్త్రసహాయ సుమిత్త్రా,పుత్త్రకు నుపమాను సుగుణభూషణు ఘను న
క్షత్త్రాణపరాయణుఁడై, ధాత్త్రీపతి కాఁపు వెట్టి దాఁచి పిలుచుందక్. 3 7

గీ. అరిగి తడవయ్యె హా లక్ష్మణా యటంచు, దైన్యమునఁ జీర నాతనితమ్ము నతఁడు
నతనిఁ గవఁబోయె నుల్కుచు నడవి నొంటి, నున్న నానఁ బరివ్రాజకోత్తముండు.

వ. అని చెప్పి. 309

క. కుశలంతే వసుధ నేలిన దశరథునకోడలవు రామధరణిప్రభార్యవు
దశదిశల న్విశదంబగు, యశమునఁ జెన్నొందుజనకునాత్మజ వనిన్. 310

క. అతివా నీ వాకుచను,తత్ప్రతివాక్యంబులకు నాకుత్సాహ మలరె నీ
గతి వానల నెండల నీ,యతివామాంగంబు వసట కాపవ యయ్యోక్. 311

చ. వెలఁ బుగడించు మోము మహనీయతరం బగుచున్నదోయి నె
న్నెలవడదాఁకు దేహము ననీయతరం బగుమధ్యభాగముం
గలుగఁగఁ జేసి భాగ్యనిధి కాంత నొనర్చక నిన్నుఁ జేనకు
న్నెలఁతగఁ జేసె నేరుపఁగ నేర్తు విధాతృఁడు దుర్విదగ్ధుఁడై. 312

క. నవనీరజగంధివి కదా, నవని రజోగంధి యగుట యన్యాయము దే
వవిలాసినీకదంబము, నవధీరణ సేయఁజాలునందము గలుగన్. 313

గీ. అని మఱియు నుద్ధతాత్ముఁ డయ్యవనిజాత, దన్నుఁ జూడఁ జేసి నీదుసౌందర్యమునకు
సర్వభువనంబు లేలెడు సార్వభౌము,పత్ని వగు టెంతయును లెస్స పద్మగంధి 314

చ. అనుటయు వానిఁ గాంచి వినయం బొకయించుక లేక సీత న
న్నుచితరీతి నీతి విడి యాడెదు దుష్టనికృష్టపద్ధతిన్
మనమున నస్థలాంగనలు మానక సన్నుతి సేతు రిట్లు న
చ్చొచెను బరికించిచూడఁ బరిశుద్ధునోటను శుద్ధవాక్యముల్. 315

క. నానాథు శౌర్య మదిత, నా నాథుని కార్య నీవ నాథుని గాఁ హీ
నా నాతోఁ బల్కెదు తగు, నా నానాలోక వాశవముఁ గోరి కటా. 316

క. పితృనాజ్ఞతఁ బురముఁ దృణప్రతిమానముఁ గాఁ దలంచి భవదఘునవన
స్థితి కోర్చెఁ గాక లోకత్రితయము నేలంగ వలఁతి దృఢభుజశక్తిన్. 317

వ. అనిన నయ్యతివ్యాజపరివ్రాజకుం డయ్యవనిజ కిట్లనియె. 318

క. నిన్నను నీనాథుం గనె, నెన్నికొనెను గాని నిగ్రహేశ్వరుఁ జెఱసా
ల న్నిలిపి రాక్షసులచే, సన్నుతిఁ గనిపట్టి నన్నుఁ జల్పింప వరో. 319

ఉ. నీవిటు విన్మ సీత మహనీయుఁడు తాత పులస్త్యుఁ డప్ప వి
శ్రావసుఁ డన్న యక్షపతి వానిజయించి తదీయపుష్పక

శ్రీవిభవంబు లెల్లఁ గొని జీవముతోడుతఁ బోవనిచ్చితి
రావణనాయకుఁడవై భయదరాక్షసనాథుఁడవై లంక నేలుదుగాక. 320

క. లోకములెల్ల జయించి, లోకభయదశక్రుఁడగుఁ దలోదరి భవనా
లోకమ్ములఁ జిక్కితి వనుఁ, గైకొను మిష్టోపభోగగతి వడయుటకున్. 321

వ. అని వెండియు. 322

ఉ. ప్రాయము కల్మి నింపెసఁగ రాక్షసనాథుఁడ నైన నాకు భీ
ప్రాయముఁ దీర్పుమా యనుచు రావణుఁ డాడిన నాథులుం దృణ
ప్రాయముగాఁగఁ జూచి నృపభామిని జానకి పల్కె ధర్మవి
ప్రాయముఁ జూడ నీకు మదిఁ బట్టెనె నెమ్మదినుండ కింతటన్. 323

ఉ. సారపుబ్రహ్మవంశమున జన్మము నొందితివంటి నీకు నా
చారపుమాట లాడుట యసంగత మేను బతివ్రతన్ వృథా
నీరయిపోఁ దలంచితివి నిశ్చయ మింతకు నిన్ను నాతత
క్రూరము లాఘూర్తమునిరోపము లిప్పుడు రూపుమాపవే. 324

గీ. రామలక్ష్మణు లిచ్చోట లేమి చెంతఁ గి,వచ్చుటన తెల్లమయ్యె నీవారి విజిత
విక్రమము నీమసత్కీర్తి విశదమయ్యె, నిన్ను నన్ను జయించితివన్న విన్న. 325

క. చెడుగ చెడుకాలమైనన్, వెడఁగు నుడుగు లాడె దిట్లు వేయేటికి నీ
వెడఁగలిగి పొమ్ము నృపుఁడే, య్యెడమం జయదేకమున్న యమ్యోకైనన్. 326

చ. అనవుడు నంగజాతశరానలతాపవిభిన్నచిత్తుఁ డ
వ్వనజదళాక్షి వేగమ భవద్వచనామృతవృష్టిఁ దేల్పకు
న్నను మరణంబు నీకతన నాకగు నిశ్చయ మంత నన్నుఁబో
లి మగవార లెవ్వరును లేమిఁ గాంతలు వంత నొందఁగన్ 327

క. గోభూభుజగజస్థిత,భూభృత్కుచ లెల్ల వలసి పొందుదురు నగం
గోభూభూశక్రాహుండ, నీభాగ్యము గాదె పొలఁతి నిన్ను వలచితిన్. 328

ఉ. ఎక్కడి నాముఁ డింక నతఁ డెక్కడ నెక్కడవచ్చుఁ గానలో
నెక్కడవోయెనో యనుజుఁ డెక్కడవోయెనొ రాక్షసాళి చే
నెక్కడఁద్రుంచెనో మృగము లెక్కడఁద్రుంచెనొ వానిమీఁద నీ
కెక్కడిప్రేమ రమ్మ నను మేకొన మిద్దఱము ప్రియంబునన్. 329

సీ. అప్సరోవనితల నవధీరణము సేయు, రాక్షసాంగనలు పోరతు లొసంగఁ
గ్రీడాభవనకుడ్యకీలితవిమలనిశ్చలదీప్తిమణిదీపికలు వెలుంగ

ఘనశైత్యకారకఘనసారమిశ్రిత,పృథులచందనచర్చ హృదయము మలర
నతిశయితవివిధవనోత్పాదకల్పిత, పరిమళాగరుధూపములు మలయ
గీ. మెచ్చి బలమున నేఁ జెఱదెచ్చినట్టి, ఖచరకాంతలు తమనూడిగములు సేయ
బాలకైలాసమును శయనాస్పదముగను, జేసి యాదేవుఁ దశకంఠుఁ జేరఁదగదె. 380

వ. అనిపలికి యాక్షణంబ. 381

క. శశివదన ఖర ఖరబర్బరాస్యముఖ,శతపత్రేక్షణల బందెసాలలు నిడుఁగ
ప్రభరక్షింపు మనుచు విం,శతికరములు దశశిరములు సమహాకృతి యుండెన్. 382

గీ. మెఱయు నూడలు గలవత్తి తెఱఁగుఁ దోఁప, నెదురనిల్చిన జానకి హృదయ మదర
నేమిసేయుదు నిటుకు మాయామృగం బ,దేల చనుదెంచెఁ బొమ్మంటి నేల విభుని.

వ. అని తలంచి నిగుడుభయాతిరేకంబున. 384

క. ధరణీసుత ధరణింబడి, పరమంబగుమూర్ఛ మునుఁగఁ బట్టుకొని నిజే
ద్ధగధ బున నిడికొని సృగ్వరుఁడై రావణుఁడు పోవఁ దదవసరమునన్. 385

ఉ. ఇంచుక తేఱిమాది మొగమెత్తి దిశ ల్వరికించి తన్ను నో
క్కించుకభీతి లేక కొనియేగను నాధరనాయకుం బ్రతీ
క్షించి కరంబు బెగ్గడిలి చిత్తము తత్తఱపడ సీత దుః
ఖించెఁ దపింకశోక మెఱిఁగింపఁగ బ్రహ్మకునైనఁ దీఱునే. 386

వ. దుఃఖించుచుఁ దవమనంబున. 387

క. పుణ్యవతిమఱఁదిమాట లఁ,గణ్యములు గణింపనైతిఁ గల్గెను ఘోరా
రణ్యమున నిక నాకు శ, రణ్యమనుచుఁ జింతమిగుల రాముఁ దలఁచుచున్. 388

క. క్రోధాత్ముండై తొల్లిని,రాఘుం డెత్తికొనిపోవ రక్షించితి త
ద్బాధయుడిపి యిప్పుడు రఘు,నాథ కృప రావిదేమి నను జెఱఁ దలఁగన్. 389

ఉ. నే యనుజన్ముఁగూడి రఘువీర దురాత్మకు వీనిఁ ద్రుంపరా
నే యను లక్ష్మణా కరుణ వివేకవిహీనత నిన్నుఁ గొన్నియ
న్యాయము లాడితప్పులము నందితి నిప్పుడ యన్నఁ దోడితే
నే యను వీనిఁబట్టి పడవేయను వేయనేల బ్రోచుకొంటన్. 340

క. రావణుఁడు నన్నుఁ జెఱఁగొని, పోవుచును న్నాఁడు వీనిఁ బోకార్చి నమం
గావఁగ నియ్యెడ రఘువర, వేవచ్చినఁగాక కీర్తివికలత గాదే. 341

వ. అని మఱియు ననేకవిధంబులం బలవించుచు. 342

చ. ఎక్కడఁజొత్తు నేఁడితెఱ వెవ్వఁడిది క్కిఁక నేమిబుద్ధి న
న్నెక్కటిఁ దాత్ముఁ డెత్తికొని యేగను నిప్పుడ మిట్టుముట్టి మ

తెక్కినవీనికంఠములు గొంతయు మేదినిఁ గూలఁ దాఁచి నర్
జక్కఁగఁ బ్రోవరయ్య సురసాధ్యవిద్యాచ్చరకిన్నరోత్తముల్. 343

క. పరమపతివ్రతసీత, న్నరగుడ్డ గొనిపోవ రాక్షసాధముని వీనిం
దెరువున నాఁగరు మీరుం, దరుగుల్మలతాదులార దయలేమిఁ గటా. 344

సీ. దనుజుండు ననుఁబట్టి వినువీధిఁ గొనిపోవఁ, గానరా విదియేమి గంధవాహ
దానవు నాఁగి నిద్రయొనర్పఁ దనివేఁడ, మాటలాడ విదేమి మానవులార
యరసిరక్షింపుమా యమ్మ యనుచుఁ బిల్వ, కృప యిట్లు గుణ్ణ వసుమతి నీకుఁ
గనలి యాతనిశిరఃకాంతార మేర్చ్య, తరులఁ డాఁగెద వేమి దావవహ్ని

గీ. కరుణ ననుఁ గాచుటకు నిజకాండములను, రావణుని బట్టి ముంచు గోదావరి యట
వడిగఁ బారెడు నదియేమి జడతనొందె, ననుచు బలవించు నలుదిక్కు లాలకించు.

క. అవనిజ యిట్లు పొగిలెడు, నవసరమున సంచలించె నగములు దా
మవనిజము లగుటఁ గలఁప, నవని న్నహజగుణ మిట్టులెఁ విడుచునే. 346

వ. అయ్యవసరంబున. 347

మ. మదయూకారముఁ దాల్చి రాఘవుల నమ్మారీచుఁ డాపంపనం
గొనిపోవన్ దనుజాధముం డిచట నీక్షోణీసుతం బట్టె నే
మని యానిద్రఁ దొలంగఁద్రోతు మిఁక నాహా చచ్చినం గాని పో
దనియో లేచెలు జేరెనుం గురవకాంతంబుల్ దవాగ్నిభ్రమన్. 348

గీ. ధరణిజాక్రందనోద్గతధ్వానఘూర్ణ,మాన కానన మ్మగ్నపక్షిమండలంబు
పలుమ ఱేతయుఁ దనదారిఁ బట్టికట్టు,మా యని శ్రీరాముననుఁ దెల్పునో యనంగ.

సీ. కన్నులెఱ్ఱఁగఁ జేసెఁ గలకంఠబృందంబు, బుసకొట్టుచును ఫణుల్ వ్యసనముఁ జిలికెఁ
గటము లదర నిల్చె గంధసింధురములు, ప్లవగజాలంబులు పండ్లు గొఱికె
మొగములు జేవుఱింపఁగ శుకంబులు గూసె, నోలిఁ గపోతము లూంకరించె
ఘూకము లిఱిగెఁ గ్రుడ్లు ద్రిప్పఁగఁ జొచ్చెఁ, గేకిసంఘంబులు కేక లిడియె

గీ. నఖిలభూతహితుం డగు నట్టి రాము,వనిత బలవంతమునఁ జెఱ బట్టి గగన
వీథి వడిఁ గొనిపోయెడువేళ దుష్టదనుజుఁ గన్గొని కినుకఁ జెందిన ట్లనంగ. 350

వ. అంత నజ్జనకనందన. 351

ఉ. ఏ మిథిలాధినాథసుత సిద్ధమునీంద్ర సురాముభార్యఁ బాం
డోమునులార యక్షవిహగోత్తములార ఫణీంద్రులార నే
నామెఱ యాలకించి కులపాపకు వీనితలన్ ద్రుంచి పో
తే మహనీయులార మదధీశునకున్ మిము గరంబు మెచ్చఁగన్. 352

క. అని ఘోరగృధ్ర మరుపడిఁ, గొనిపోయెడు సర్వవనితకు న్యాయ మగుచున్
జనకజ యేడ్పుటయుం దద్ధ్వని విని కరుణారసప్రధానుం డగుచున్. 353

క. నాకపతికి వెఱవక మై, నాకము రావణు నెదుర్ప నలిరేఁగుచుఁ దా
నాకడలి వెడలి కడువడి, నాకపథంబున వచ్చె నని సుర లెంచన్. 354

ఉ. పాతకశాత్రవుండు నరపక్షిబలుండు జటాయు వల్లసం
పాతిసహోదరుండు నృపభామిని శోకము సత్వరానుకం
పాతిశయంబున న్విని మహాబలు రావణు నాఁగె మున్న కం
పాతతదేవదైత్యగుణపాంసను దృష్టిపథంబు నాఁగఁగన్. 355

వ. అమ్మహాబలుం డడ్డుపడి 356

క. కంఠీరవమధ్యను దశకంఠ విడువవేని నీదు కంఠములు మహో
త్కుంఠ దునిమి సమవర్తి ప్రకంఠమునకు నుత్తు నగచకంఠు నెయిదిన్. 357

క. అనవద్యుఁడు సతిఁ దాతని కిట్లనఁ బలుకఁగా నన్ను గెలువఁగ నున్నే నిన్నె
ట్టున జంపుదే టిట్టుగ నీవనుచుఁ దలపడిరి పోరు ఘోరం బయ్యెన్. 358

చ. ఖగదనుజాన్వయోత్తములు లప్రతిమానులు కామరూపు ల
త్యగణితసత్త్వ లూర్జిత యశస్వులు లౌకికవేదు లుగ్రప
క్షగమనజాళనల్ మిథిలనాథసుతాప్రియతాపకారకుల్
దగిన నఖాస్త్రసాధనలు దార్కొని వీఁక జటాయురావణుల్. 359

వ. ఒండొరుల నఖశిఖంబుల వ్రేటులాడు సమయంబున. 360

గీ. అతిగతుఁ డగు రాత్రిసాధ్యతుఁ డుగ్రపక్షినాథుఁ గతుకతవతుఁ డయ్యె
నాతఁడంతట రాత్రిసాధ్యతుచేతఁ, బక్షినాథుఁడును విశీర్ణపక్షుఁ డయ్యె 361

ఉ. నొచ్చియు నీడఁబోవక వనోద్ధృతి రావణుఁ గాంచి వంచనం
దెచ్చితి రాఘవేంద్రసతిని మగపంతము గాదు నీకుఁ బా
టచ్చరవృత్తి గాని యిఁక దక్కులు సెల్లవు మన్న ఖాపహాతిం
జచ్చిన మేలు నీకనుచు సాహసవృత్తిఁ గడంగి యాతనిన్. 362

గీ వదనములు చీలఁగ నురముల్ చిదుమఁగోరు, నెనసి వడిఁ బోరు నభమున కెగసి పాఱుఁ
గ్రమ్మఱను జేరుఁ జాకిఁ గాళ్ళఁ జిక్కఁగూరుఁ బలుమాఱు మిఱు నూరుకుతుఁడు.

వ. మఱియు నద్దండిఁ దద్దయు నడ్డిలేనికడిమిం గ్రద్దరించుచు గ్రద్దతోడఁ బెద్దయుం
బ్రొద్దు ప్రద్ధుకోలవు సాహిత్యుద్దియుల నదనుజుం దాఁకి పోరి పోరి పెద్దవాఁడు
గావున. 364

క. పక్షములు దనుజకరవా,లక్షతులం దెగుడుఁ గడుఁ జలంబతి పడియుం
బక్షిశ్రేష్ఠుఁడు పవిభ,గ్నక్షోణీభృచ్ఛిఖరగతికగణికఁ దగణికన్. 365

క. సీతం గైకొని రథమున, ఖాతకుఁ డగురక్కసుండు పఱచెడ ననిదుః
ఖాతిశయంబున వ్రాలిన,రీతిం గూలుటయు నతివ ప్రిదిలితాల్మిన్. 366

వ. కంఠగతప్రాణవాయు వగుజటాయువు నుద్దేశించి. 367

చ. అసురవిరోధిఁ ద్రుంచి నను వారసి ప్రోవఁ దలంచి భీషణా
సమర మొనర్చి వైరిశితసాయకభగ్నగరుద్వయుండ వై
శ్రమముఁ నిర్వ్యథంబుగ ధరం బడఁ జూడఁగనైతి నీకుఁ బు
ణ్యమునకుఁ బోవఁ బాప మెదు రయ్యెఁ గదయ్య ఖగప్రభూత్తమా. 368

గీ. అసురవరుఁడును ఖలుఁడు నన్యాయుఁడు దధముఁడై నను జఱచు మమరనొసఁగి
పరమపుణ్యాత్ము నిన్నిట్లు పడఁగఁ జేసె, ధాత నీయెడఁ గడుఁ బక్షపాతి యగుచు

వ. అని వగచియు నక్కృశోదర్య యగు నవనీకన్య తనమనంబునన్. 370

చ. అరయఁ బరోపకారపరుఁ డై యితఁ డీల్గెను బుణ్యలోకసు
స్థిరుఁ డగుఁగాక యంచు వగఁ జెందుధరాసుతఁ గొంచు రావణుం
డరిగె నరిత్సరోవరమహావనపావనయోగికాశ్రమో
త్కరగిరిబరాలయాదులను దాఁటుచు లోకభయంకరాకృతిన్. 371

క. తటతట హృదయము వదర నంతట జనకజ యొక్కశైలతటమునఁ గనియెం
దటుమగ విహరించెడుమర్కటవర్యుల నివ్విధమునఁ గాంచి వెనుకన్. 372

క. పార్థివునకు వార్తకథ,నార్థం బర్థం బొసంగి యగచరులను సం
ప్రార్థనఁ జేసెడుగతి వస్త్రార్ధంబున నగలు ముడిచి యవనిన్ విడిచెన్. 373

గీ. ఎట్టికాలమునకుఁ బుట్టినింటికేగు, తాను మనుగోలసొమ్ములఁ దగఁగ నెరవు
దీర్చఁగతి నొప్పె రాఘవుదేవి సుమణి,ఖచితభూషణములు రత్నగర్భ నిడిన. 374

క. ఇగముఁ నివ్విధమునఁ దన,నగలు మిగులఁ బైటచెఱఁగునను ముడిచి వడి
న్నగచరులయొద్ద విడువఁగ,నగన యనుచు మొఱయిడుమను ఘనధ్వని యొడియెన్. 375

వ. ఇవ్విధంబున నాక్రోశ్రయు నంతప్తయు నగుజానకీపరిత్యక్త ప్రతప్తకాంచనమయ
భూషణంబుల నయ్యగచరశ్రేష్ఠుం డగుసప్తార్ద్వుఁ డనుగాడ్పులం బనిచి సురుస్తం
బుఁ గావించె నంత. 376

సీ. మానసీఘనశిరోమణిఁ గాక రత్నక,లాపకలాపము లూర్చపతితముఁ
గావించి హా నాథ కావరావే యంచు, దిగులొందుజానకివగపుఁ గాంచి

కవలి లోనుడుకుచుఁ గలఁగుచుఁ గూపార,తీరంబుఁ జేరి యత్త్రిదశవైరి
మాయావిహారి దుర్మార్గుండు రావణుఁ, డంత సన్నద్ధుఁడై యుద్భటత
గీ. వంశవంశాటవికిఁ దెచ్చువహ్ని యనఁగ, జలధి గని భీతినొందుదసాతనూజ
సీత సకలంకఁ గొని కడు శీఘ్రముగను, లంక సకలంకఁ జేర నిశ్శంకుఁ డగుచు. 377

వ. లంకకుం జని జనకనందనం దనయుంపవనాశోకవనమధ్యంబునం బదిలపఱిచి యద్దుష్టుం డిచ్చో ధరణీపరాగపరిచ్ఛన్నశరీర వై నవయ నేల మదీయాంతఃపురప్రవేశంబుఁ గావించి సమాపభోగంబులం బొందు మనుటయుఁ జగన్మాత యగుసీత యిట్లనియె. 378

మ. గతితప్పక్ రవి సంచరించినను లోకాలోక మూటాడినం
గతి శ్రీరాముఁడె నాకు సాధ్వి జగత్కళ్యాణ కైన్యసం
గతి కాసింతునె హంసి కాకము నెవం గామించునే ఘోరదు
ర్గతిపాలై చెడ నిట్టులాడెదు నిసుం గాలంబు చేరం గటా. 379

వ. అనుటయుం. 380

క. కను లెఱ్ఱవార మిగులం, గనలుచు రావణుఁడు పలుకుఁ గఠినత దనుజాం
గనలార వేచియుండుం, డని జానకిఁ జూపి చనియె నంతట నిచటన్. 381

క. ఒకమృగముఁ జంపి నిజశా, ర్ఙ్గకాగ్రమునఁ దగఁ దగిల్చి మోదమ్మునఁ బ
ర్ణకటీరమునకు వచ్చెఁ, బటుటిలుఁడా రాముఁ డెమ్ముగ ననుజుం గనియెన్. 382

చ. కనుఁగొని గుండె జల్లుమనఁగా శుభగాననఁ గానలోన సీ
త నొకత డించివచ్చితివి కదా మదదానవదానవమత్కరిం
ప్రదనిబిడ మిత్యరణ్య మిటు రానవురా దవురా పదద్వయం
బనయము సంచలించెను సుమా లసమానసమానసస్థితీ. 383

ఉ. ఈమృగశాబముం జనకజేచ్ఛకునై తగఁ బట్టి తెత్తు మా
యామృగమేని గూలిచి రయంబున నిప్పుడ తత్త్వఁ గాలో
నీమృగనేత్ర నేమరకు మీ వని యెంతయు నొత్తి చెప్ప నా
నామృగసంకులం బగువనంబున నొక్కతె డించి వత్తురే. 384

వ. అదియునుం గాక. 385

చ. వినుమిది మాయలేడి వెనువెంటఁ జనన్వల దంచుఁ దొల్లి నీ
వనుపముబుద్ధివై తెలియ వాడితి విప్పు డరణ్యభూమి సీ
త నొకత డించివచ్చితి పదంపడి రాక్షసబాధ నొందునో
యని తలపోయవైతి వకటా వికటం బగుధాత్రిప్పునన్. 386

వ. అనిన విని యుల్కిపడి సవినయంబుగా లక్ష్మణుం డన్న కిట్లనియె. 387

క. నీ వాడినచందంబున, నా వారిజనేత్ర సీత నారసి యుండన్
నీ వాడినచందంబున, రావే లక్ష్మణ యటంచు రాక్షసుఁ డనినన్. 388

ఉ. సారసనేత్ర నన్నుఁ గని చయ్యన నిన్నఁ బొమ్మటంచు వి
స్తారముగా గ్రహ్యై పలుక సమ్మతి నయ్యెనతోడ రాముఁడే
వారికి లోను గాఁ డని భరమ్ముజగత్రయ మేమి నెఱిఁగి నీ
వూరకు నుండమఁ దెల్పిన మహోగ్రదవానలతీక్ష్ణనేత్రుఁడై. 389

క. వినరానిమాట లాడినఁ, జనదెంచినవాఁడఁ దప్పు నైపు మముడు మ
న్ననము బలము నెఱిఁగియు న, న్ననాఁడ వటంచు రాజశేఖరుఁ డనుజున్. 390

క. పద పద పోవుద మే మ్మా,పద వొందెనొ జనకతనయ భయమున ననుచుం
బదములు తొట్రిల దీనా,స్యముఁడై రాముఁడు నివాసపదమున కా ర్తిన్. 391

వ. నానావిధంబు లగుదుర్నిమిత్తంబులకుఁ జిత్తంబు తల్లడపడ వచ్చి సోదరున కభి
ముఖుండై 392

సీ. రాజీవనేత్ర నారాక తా నాలించి, యెదురుగా వచ్చు నేఁ డేల రాదు
హరిణశాబకముఁ బట్టి ద్వారకెపై దెచ్చితి, నా కని యుపు డేల యనురాదు
కొమ్మను జేరి పలుకులు నేర్చికొనుకీర,పటలంబు నేఁ డేల పాడవనియె
వాటికసీతమల్లికాభిరామం బగు,నటజంబు నేఁ డేల యొప్పుదప్పెఁ
గీ. గలికికరచరణాద్యంగకములఁ గలుగు, శాలిభూషణశింజితం బేల వినఁగఁ
బడదు నేఁ డుగ్రరాక్షసాపహృత యయ్యెఁ, సీత నిశ్చయ మిది సుమిత్రాతనూజ.

క. అని పలికి పర్ణశాలఁ, గని జానకిఁ గానకయున్నఁ గడువడి హా చం
ద్రనిభ యెందుఁ బోయితి, వని మూర్ఛాపరవశాత్ముఁడై మహిఁ బడియెన్. 394

ఆ. పడిన నన్న నెత్తి పట్టి యోర్చుచు సుమిత్రాసుతుండు వల్కెఁ దగునె యిట్లు
ధైర్యమంద రామధరణీశ విడుపన, మిన్న వారి నంతరము నిండు నందు. 395

క. అని కటకటఁ బడి శ్రీరామునిఁ గని నూరార్చి యంతు మున మిసి వెతకెన్
జనకజనుఁ బల్లవాగారనికటకుల్యాంతములఁ రామసహితుండై 396

సీ. ఈరీతి శోధించి యెందును గనరాక, యన్న శ్రీరాముఁ డోహో యటంచు
గొంతెత్తి పిల్చుచుఁ గొమ్మ డాఁగితె యంచు, మెకములు మ్రింగెనో యనకి యటంచుఁ
బర్ణశాలాసమీపంబున రోయుచుఁ, బూవులు గోయఁగఁ బోయె ననుచు
వనజాక్షి రోసి కన్గొనుట కష్టం బంచు, హా యేమిసేతుఁ గాంతా యటంచుఁ

గీ. గావ మనకింకఁ దోడెవరు గలరటంచు, డాయురా వేమి ననుఁ దమ్ముఁడా యటంచు
బాల కారగ్గిపాలు గాఁగోలు ననుచుఁ, బాహులుఁ బ్రసరించి యుంచుచుఁ బలవరించు.

సీ. ఇందీవరాక్షి నన్నిందు రమ్మనిపిల్చె, నని కోకిలస్వరం బాలకించు
నదె చంపకామోదహస్తశాఖం బని, వామలతాపల్లవంబు గాంచు
నదె గంధగజయానయరుణాధరం బంచు, నిండు బండిదొండపండుఁ గాంచు
నదె తత్కనకాంగిహోగవల్లు లంచుఁ, గమనీయతరకోరకములఁ గాంచు

గీ. డంబు మీఱు మృగాక్షిదంతంబు లనుచు, దాడిమీవృతబీజసంతతులు గాంచుఁ
గొమ్మ పాల్పారుచెక్కుటద్దమ్ము లనుచు, లలితపాండురకదళీదళములఁ గాంచు.

వ. మఱియును. 399

చ. గజములఁ గాంచి గంధకరిగామిని యంచుఁ గలంగు మిమ్మనం
బుజములఁ గాంచి పద్మముఖి పోయితె యంచుఁ దలంచు బంభర
వ్రజముల గాంచి భృంగచికురా యని చేడ్పుచు నాకుజొంపము
లుజ్జములఁ గాంచి పల్లవసుకోమలహస్త యటంచు వంతగన్. 400

వ. వెండియుఁ బ్రేయసి నుద్దేశించి. 401

క. రమ్మా యను బల్కవు మా,రమ్మా యను డాఁగు టిది వరమ్మా యను నై
రమ్మా యను విడకుట భా,రమ్మా యను గడు ననాదరమ్మా యనుచున్. 402

ఉ. మానను జెందనేల చెపుమా యనుఁ బల్కవి దేమి ముద్దుగు
మ్మా యనుఁ దాళఁజాల వినుమా యను నా వెత దీర్పఁబొన్నికొ
మ్మా యనుఁ గష్టమాయెను జుమా యను నాపయి నింతనిష్ఠుర
మ్మా యనుఁ బంతమా యను సమానగమా యన దైవమా యనున్. 403

క. బాల విప్రలబ్ధకణజం, బాల సదాచరదురోజబాహ్లీక వచుం
బాలశశివదన వగవం, బాలయితివె ధాత మిగులఁ బాలసుఁ డగుటన్. 404

సీ. వనిత నీ వావటించి కందమూలంబు, లనుపమానరుచిభక్ష్యములు నాకు
భక్తి నీవొసఁగిన ఫలరసంబులు లసదమృతోపమానంబు లతివ నాకుఁ
బటుపూతముగ నీవు పఱచిన కుశములు, రమణీయ తూలతల్పములు నాకు
నబల నీ వేటినయుడనిమ్మల్లెలు కల్ప,కప్రసూనంబులు కలికి నాకుఁ

గీ. దివిరి నామేన నీ వలందిన పరాగ, మమితశీతల మగుచల మజను నాకు
రమణి నీవున్న పొదలు సౌధములు నాకు, సుదతి నీతోడి గహన మయోధ్య నాకు.

వ. అని యిట్లనేకవిధవిలాపంబులు పలుకుచు వగచుచున్న యన్నం గనుంగొని యవికళవాత్సల్యభావపూరితనిజకపోలయుగళుం డగుచు సుమిత్రాపుత్రుం డను తగు రీతి నూరార్చుచుండె నంత నక్కావ్యదమ్ములు. 406

సీ. సారసారససారసారసమధురసా,సారంబులైన కాసారములను
అంగీకృతాభంగభృంగీసుసంగీత,సంగతరంగత్తుంగములను
సంతతాక్రాంతాప్రకాశాంతగాఢధ్వాంత,దంతురితాద్రిగృహాంతరముల
నాగతుండపరాగభోగిభోగాభోగ,భాగత్యుపత్యకాభోగములను

గీ. ప్రాంతరంబుల నాశ్రమోపాంతములను, గోటివిధఖచరాంగనాకూటకూట
కూటకోటుల మసలక కొమ్మ వెదకి, సీతఁ గనరామి కెంతయుఁ జింత నొంది. 407

క. ధూర్తమృగధూర్తపటుతర,గర్తంబులఁ బర్వతముల గహనంబుల నా
త్యార్తులయి వెదకి రొక్కఁడు,హూర్తంబును నున్నచోట నుండక సీతన్. 408

వ. ఇట్లు పరిశోధించి మగుడం బర్ణశాలాసమీపంబునకు రుగుదెంచి యెందునుం జనక
నందన సందర్శింపనేరకున్న యవసరమ్మున రాముండు సహజున్ నాలోకించి.

సీ. కొమ్మ యీకొమ్మఁ జేకొని నిల్చెఁగాఁబోలు, నిచట నీక్రొమ్మావి యింపు నొందెఁ
జిలుకల కిచటఁ బలుకులు నేర్పెఁగాఁబోలుఁ,జుమ్మ యీకర్ణికారమ్ము ప్రక్కలె
దిగులున దీని సరిటఁ బట్టెఁగాఁబోలుఁ, నిచట నికురువకం బిగురులెత్తెఁ
దిలకినీతిలకంబుఁ దేటిమాడఁగఁబోలు, నిచట నీతిలక మిపైలమి గాంచె

గీ. నిచటఁ గడువేఁడినిట్టూర్పు లియ్యఁబోలు, నింతి యీసింధువార మత్యంత మమరె
నాతి యిచ్చోట వెడనవ్వు నవ్వఁబోలు, మిగులఁ బువ్వులతో నీనమేరు వొప్పె.

వ. అని పలికి. 411

క. తస్కరముల నమృతం బిడి, వినుతలతలం బెనుచుపాలవెల్లినిసువునాఁ
జనుజనకసయసఫల మిపు, డనయముఁ గృశియింపదే యినారాద్గతయై. 412

చ. కరు లుపపింగదృష్టు లురగంబులు గోకము లచ్ఛభల్లము
ల్పరభయులు సృగాలములు సైరిభము ల్ఫలు లీతరక్షువు
ల్సరసిజనేత్ర నేఁచుటకు సంశయమే శుకపుండరీకబం
భరపికశారికాదు లిటు మానక నీగతి నన్న నేఁచఁగన్. 413

సీ. బిసబాహు వని హంసపిండు వేధించెనో, వేధించునే మేఘసాధువేణిఁ
గవలానన యటంచుఁ గరియూథ మేఁచెనో, యేఁచునే ఘనపింగదృష్టివధ్యఁ
గిసపాణి యటంచుఁ గోకిల లెంచెయటె నో, యలమునే మిఱుర మాభిరామ
నవకోవలి యటంచు భ్రమరమల్ మూఁగెనో, మూఁగునే చంపకకోదదేహ

గీ. కటిఫలధరి యని శకప్రజ వదట్లు, మిడిసికించెనో పసికించు నెట్లు
వాసనల నొప్పగలుల్క జవాదిపూఁత, యనుచు నెంచియ భ్రమనెందు నాత్మయందు.

వ. మఱియును. 415

సీ. జనకజాతఁ గజాతసమనేత్రఁ గానరే, జంబూవిశాలభూజంబులార
మధుపరాగపరాగమృదుగంధిఁ గానరే, లలితరసాలసాలంబులార
జలదమాలతమాలసమవాలఁ గానరే, మహితమాలూరభూరుహములార
ఘనలతాంతలతాంత కమనీయఁ గానరే, పటుజటోత్కట వటకుటములార

గీ. మధురబంధూకబంధుకప్రాధరోష్ఠిఁ, గానరే గురువుచ మీరు కానరేఁగు
లార యని విభ్రమాక్రాంతుఁడై నరేంద్రుఁ, డచట నచ్చటఁ దిరుగుచు నడలి యడలి 416

క. గములార నతిభుజఘననా, గములారా ఘోరపన్నగములారా సిం
గములార మృగములార వి, హగములారా నగములార కానరె సీతన్. 417

వ. అని యివ్విధంబున యుక్తాయుక్తవివేకవిహీనునిం బోలె దృగ్గోచరంబు లగు పదా
ర్థంబుల నెల్ల జనకనందన నడుగుచుం జని చని లక్ష్మణుం గనుంగొని. 418

క. అనుజా మనమిరువురము, న్నిను జానకియొద్ద లేనివేళఁ గుపితుఁడై
దనుజాధముఁ డొకఁడు ధరా, తనుజాతం గొనుటు నిశ్చితం బూహింపన్. 419

క. జనకజ నిర్యోధఁ గాంచితి, మని తెల్పెడుభంగి భల్లుకావలి మొఱసె
న్నిను పవనిజ వెదకెడుగతి, ఘనవృక్షాగ్రములఁ గపినికరమును మెఱసెన్. 420

వ. అని పలికి శోకాతిరేకంబున నోడ లెఱుంగక లక్ష్మణుం గనుంగొని. 421

ఉ. ఎవ్వఁడ నేను రాముఁడ విహీనబలాఢ్యుఁడ కా నెఱుంగు దీ
వెవ్వఁడ వేవు లక్ష్మణుఁడ నేటికి వచ్చితి మిట్టికానకుం
జవ్వని సీత రోయుటకు జానకి యెక్కడ వోయె లక్ష్మణుం
డివ్విధి నున్నవాఁ డనుచు నేడ్చుఁ బరిభ్రమితాంతరంగుఁడై. 422

చ. జనకజ నిందుఁ గాన ముటజం బిది కాదొకో రామచంద్రుఁ డా
జనకజఁ బాసి యొక్కనిముసంబును దాళఁగఁజాలఁ డేనురా
మనరవరుండఁ గానొ యనుమానము గల్గెడు నంచుఁ గ్రమ్మఱిం
జని యుటజంబు న్వేదకి జానకిఁ గానక వంత గ్రమ్మఁగన్. 428

చ. మనము వనమ్ము నన్వేదకి మానిని సీతనుఁ గానకున్న నె
మ్మనము కలఁగె నాకు వినుమా. వినుమానిక మీఁద చిచ్చు వె
న్నున నిడుకన్న నున్నవిఁ గనుంగొనఁజాలుదు రెండునున్నఁ జ
య్యన సతి నాకుఁ జూపరు దయాపరివర్జితచిత్తవృత్తులై. 424

వ. అని విరాళిఁ జాలిమితూలిం దాళఁజాలక యాలిం దలంచి. 425

ఉ. పాంథమనోధనాపహృతిఁ బ్రాభవుఁ డైనశిఖావళుల్ డిప్ద పు
వ్వంథయళిజనీకలితసారబలంబు గుతుంటువింటి ద
ర్పాంధత సూనమార్గణచయంబుల నోడక గ్రుచ్చి నాగుహ
ద్గ్రంధి నలంచె గావున సుకంఠి భవద్వచనామృతంబునన్. 426

వ. అని వగచి. 427

క. క్రమ్మఱ నిట్లను బృహచ్ఛోకమ్మున హా జనకతనయ కడుగడి నన్నుం
గ్రమ్మినతాపము దీఱునె, కమ్మనికెమ్మోవిపానకము మ్రొక్కున్నన్. 428

వ. అని పలికి యలుక వోడమ నమ్మహీసుతాప్రియుండు 429

క. సాధుచరిత్ర యానందగు, మైథిలి నొప్పింపకున్న మహి నిప్పుడ సం
బాధింతు నస్మదీయక్రోధోద్రేకంబు వెలయఁ గ్రూరాస్త్రములన్. 430

క. నను రాజమాత్రుఁ గాఁ దలఁచిన సురగంధర్వయక్షసిద్ధాసురులఁ ద్రుం
చినఁ గాని తీఱ దిదె కన్గొను మనరామునకు లక్ష్మణుం డిట్లనియెన్. 431

గీ. అంబుజాసననిర్మితం బైన కరంబుఁ, బోలుపు నొందుజరాచరభూతకోటి
నీవు గాపాడువాఁడవు నీవు సేయు, టుగ్రకర్మము తలపోయ నుడుకుదక్క. 432

గీ. ఏల తాలిమిఁ దూల సీతాలతాంగి, నిచ్చోట నచ్చోట వెదకుద మెట్టులైన
నేను గొనివత్తు సంశయ మిఁక వలవ, దగ్గిరి యున్న నదిమధ్యమున నున్న. 433

వ. అని పలుకుచు రామచంద్రుం డుపశమితపరితాపుండై క్రోశమాత్రంబు ధరణీ
కుమారిక వెదకుచుం జని మార్గమధ్యంబున. 434

ఉ. ఖండితపక్షుఁ డై మిగులఁ గాఱునసృక్పరిషిక్తవక్షుఁ డై
తుండము ధాత్రి నూఁదికొని ఘోరపుమూర్ఛ మునిఁగి జీవుఁ డుం
గొండవిధంబునం ధరణిఁ గూలినపక్షివరేణ్యుఁ గాంచి మా
ర్తాండవరాన్వవాయకలశాంబుధిసోముఁడు రాముఁ డుగ్రుఁ డై. 435

వ. రాక్షసుం డనుతలంపున. 436

క. నీ చమటి సీత నీరజనీచరుఁడు గ్రసించి యిట్లు నిక్కపుటుక్కిరం
జూచితె లక్ష్మణ మంటలం జూచి తెరవుల నిలువఁ ద్రుంచ్చుటఁ బడియెన్.

క. కావునఁ గడుఘోరం బగు, నీవనమున సంచరించు నిక్కపటాత్ముం
జీవనము గొనెద వెస వి,ల్లీవన యనునంతలోన నిట్లనె నతఁడున్. 438

సీ. ఘనులార రామలక్ష్మణులార యేను రాక్షసుఁడను గాను మీజనకుఁ డగుద
శరథభూమీధవసఖుఁడ జటాయువ, న్వాఁడె రావణుఁడను దానవవిభుండు

జానకిఁ గొని యాకసంబునఁ బఱచుచో, నాపె దీనాలాప మాలకించి
వాని నెదిర్చి దుర్వారతఁ దాఁకి, పాత్రంబునఁ బ్రభగ్నపక్షయుగ్మ
గీ. కుండనై సీతవార్త మీకుం దెలుపఁగ, వలసి నిలిపితిఁ బ్రాణము ల్విలువ విపుడ
తొలఁగెద నటంచుఁ దంతలఁ దోర్చుకొనుచు, విహగవిభుఁ డంతఁ బ్రాణంబు
వీడుటయును. 439

ఉ. పక్షికులాగ్రిమాగ్రగ్రహీనుభానుఁడ మాయిటు గూర్మినీఱ మా
పక్షము వచ్చి నీవిటుల ప్రాణము వీడితి విప్ప నిన్నుఁ బ్ర
త్యక్షముగాఁగఁ జూచి కడు నారని శోకము మించె మానవా
ధ్యక్షుఁడు తండ్రి పఙ్క్తిరథుఁ డంతమునొందు టెఱుంగ మిత్రయుక్. 440

ఉ. ఏటికి రాముదేవిఁ గొని యేగెడు రాక్షస నీ వటంచు మి
న్నేటికి నడ్డమేగిన మహీభృదధీశు విధంగి నాఁగి త
త్పాటితపక్షుఁడై వయి ప్రాణము వీడితి నయ్యొ దైవ మె
చ్చోట నదృష్టహీనుఁ గృపఁ జూచినవానిక చేటు గూర్చెడిన్. 441

క. అని వగచి వగచి తగునిం,ధనములు సొద వేర్చి పక్షినాయకుఁ బయిఁ జే
ర్చి నిబిడశోకులగుచు న,హ్ని నొసఁగి రయ్యన్నదమ్ము లిరువురు సువిధిన్. 442

వ. తదనంతరంబున. 443

క. నరనాథులు ఖగనాథుఁ, కఱచేసిన పుణ్యలోక మనుచుం గోదా
వరి నాడి మృగామిషమున, నురుపిండముఁ బెట్టి రొగిఁ దిలోదక మొప్పన్. 444

వ. ఇట్లు జటాయువుం బుణ్యలోకచిరనివాసిం గావించి. 445

సీ. ఓషధీశ్వరుని బీయూషరసంబు ప్రార్థింపఁ బోయినభంగిఁ దీవ లోక
సంబు ముట్టిన యరణ్యంబు రామలక్ష్మణులు దురంతశోకప్రభగ్న
హృద్వృత్తు లగుచు మహీసుత వరయుచుఁ, జని చని మించు క్రౌంచవతిఁ గ్రౌంచ
వతిఁ బ్రవేశించి యావలఁ దపసాంద్రిఁ, గన్గొని తత్త్రికాననమున

గీ. నతనుబాణాతనుప్రణిపాతమనోంబు,జాతయై లక్ష్మణునిఁ జెయిసాఁచి పట్టి
కొనినదాని నయోముఖిఁ గ్రూరఁ గామ,రూపిణి రక్కసిని వే విరూపిఁ జేసి 446

సీ. పటుదీర్ఘబాహులబ్ధప్రాణిసంఘుగ్ర,సనశీలి యగు కబంధుని భుజాంత
రంబునఁ జిక్కి ఘోరం బగు తద్వక్త్ర,తాకార మీక్షించి యద్భుతాంత
రంగులై వానికరంబులు ఖండించి, రామలక్ష్మణు లుగ్రరాహుముఖని
ర్గతచంద్రార్కనిభానుల నొప్ప, రాక్షసంబున శాపమోక్ష మంది

గీ. వారలకుఁ దనవృత్తి సర్వంబు నెఱుఁగఁ, జెప్పి చేదోయి నంత మోడ్చి వినయమున
నాకబంధుఁడు దాను దివ్యపురుషుండు, గానఁ దనతొంటిరూపంబుఁ గలుగ నిలిచి.

క. భూపవరులార యిదె మచ్ఛాపవిమోక్షంబుఁ బూర్వజన్మకృతమహా
పాపవినాశము నయ్యెన్, మీపదదర్శనముకతన మిగుల వెలిఁగితిన్. 448

చ. అని వినుతించి వారు జనకాత్మజ యున్నెడ వేఁడినన్ మహీ
జనవరులార మీరలు వెసం జని మంత్రులఁగూడి ఋశ్యమూ
కనగనగంబులం దిరుగు కంజహితాత్మతనూజు వాలియ
న్వనచరనాథుసోదరు సువశ్యముఁ జూడఁగఁబొందు డీరలై. 449

క. ఆసుగ్రీవునితో సహవాసము గావింపుఁ డతఁడు వనచరుల మహో
ల్లాసమునఁ బిలువనంపి ధరాసుత వెదకింపఁజాలు రభసత ననుచున్. 450

క. ఈవిధమునఁ దనునాముఁడ, నావిలమతి నెఱుఁగఁ జెప్పి యరిగిన వారివి
శ్వావిద్భల్లుకహరిశరభావనవనభాగమందు నరుగుచు నెదురన్. 451

ఉ. ఆశ్రమము న్లతాంతసులతాంతముఁ గూజితశోకపైకభృం
గాశ్రయము న్రసాలపనసార్జునభూరుహసంకులంబు వారస
మ్యాశ్రమము న్వన్యపేతభయమేదురగుల్మయుతంబు నొక్కపు
ణ్యాశ్రమముం గనుంగొని రహర్పతితేజులు రామలక్ష్మణుల్. 452

వ. కనుంగొని. 453

క. వెసఁ జొచ్చి యందుఁ గన్గొని, రసమానవ్రతసమాగతాయాసభరి
న్సురిత్రపస్వాంతపిశంగసటాపటలప్రకలితకబరి న్శబరిన్. 54

క. కని తచ్ఛబరాంగన భక్తిని వే నర్ఘ్యాదివిహితకృత్యము లొనరిం
చిన సంతసించి నగవరు, లనవద్యులు ఘనులు దశశతాంగతనూజుల్. 455

వ. పరమపవిత్రకుశాస్తరణంబుల సుఖాసీనులైరంత. 456

చ. పొసఁగి భక్తిఁ దచ్ఛబరి భూనుతకీర్తికి రామమూర్తికి
న్బొసఁగి కందమూలమధురోరుఫలంబులు తృప్తిదీరఁగా
మెసఁగి నరేశ్వరుండు హితమేదురవాక్ప్రకరంబు దానితో
నెసఁగ రచించుచు న్మిగుల హృన్ముద మొప్ప వసించె నయ్యెడన్. 457

చ. తనదుహితప్రవృత్తి విదితంబుగ రామునకు న్వచించి యా
తని వినుతించి రాఘవపదంబుల నొదల మోపి మ్రొక్కి వే

తనవుఁ దొఱంగి తత్క్షణమ తచ్ఛబరాంగన వొందె సత్తపో
ధనులకు నందరానిసుపదంబులు భక్తికి యోగ మెక్కుడే. 458

క. తనివిసనక యీవిధి నా,తనివినతు లార్చి శబరి తనవుఁ దొఱఁగినం
గని యబ్బురపడుసోదరుఁ, గని యప్పుడు పలికెఁ గౌతుకస్ఫురణ మెయిన్. 459

ఉ. నూత్నమయు భక్తియోగము విశుద్ధమనస్కులు కానిపూరుషు
ల్లక్ష్మణ సంగువారు పదిలక్షలు వెట్టి సంతసింతు నే
లక్ష్మికి బాహ్యులయ్యును ఫలప్రదము నన్ను నెఱింగి మానవు
ల్లక్ష్మణ భక్తి నెంగిలిఫలంబులు వెట్టి నుల్లసిల్లుమన్. 460

గీ. అని పలికి రాముఁ డనుజసహాయుఁ డగుచు, నాశ్రమంబున కవ్వల నరిగి కాంచె
నధికతరవారికేళీసమాగతాప్స,రోవరం బగు పంపాసరోవరంబు 461

వ. మాధి మంజులతాకుంజపు జరంజితం బగు తత్తీరంబుఁ జేరం బోవు వసరమ్మున.

చ. అరివిలయుండు లక్ష్మణుఁ డహర్పతితేజున కిట్లనున్
నరవర చూచితే మును మృణాలముఖంబునఁ దాను గొన్న శం
బరముల సన్మకరందఘునెపంబునఁ గ్రమ్మఱ నొల్కెడున్ మనో
హరతరపంకజాతనిచయంబులు ప్రత్యుపకార మొప్పదే. 463

ఉ. సారసగంధియు న్వికలశైవలవాలయు నుత్పలాక్షియుం
జారురథాంగపీవరకుచద్వయ యుం గలహంసయానయు
న్సారమృణాళబాహువుఁ గుశభ్రమనాభియు నైనదర్చి
శ్రీరఘురామ చూడు సరసీమణి దాసరసీమణి క్రియన్. 464

క. తీరస్థితంబు లగుధా,త్రీరుహములు ప్రతిఫలించెఁ దెలియము నది ను
ర్వీరమణ వనాంబుజహ,స్తారమణీ ప్రకల్పితముకుర మొకో. 465

చ. నరవర తన్ను నాడిఁ జనంబులపంక మధోగతంబు సే
యురుచిరమూర్తి యున్నది పయోరుహజాత పరాగయోగని
ర్హరిత మదద్విరేఫ మవిశాధిక యాటఁ దలంపఁ జిత్రమే
యరయ గజప్రదాత యగు నాతఁడు తోత్ర మొసంగకుండునే. 466

క. అని పలుక రాముఁ డాఁదిఁ, గనుఁగొని తన్మధ్యకమలకైరవవిచర
ద్ఘనభృంగములం గని క్రన్నన సీతావిరహవేదనాహతమతియై. 467

వ. తమ్ముని వీక్షించి. 468

చ. వనమున రాతిసాపహృతభార్యుఁడనై వగనొందు నన్నుఁ గ
న్గొని తనయింతి దానవులు కోరిహరించెద రంచు భీతిచే
ననిశముఁ బెట్టిఁ బాయదురథాంగము చూచితివే వనాంతర
మ్మగ గజపర్ణశాల ననుఁబోలునభాగ్యులు లేరు చూడఁగన్. 469

క. మరుఁ డైదవశరముల న, న్నురవడి నేసెడిని గాకయున్న న్సరసీ
వరతీరంబున నాకు, న్నరదశమావస్థ నిట్లు మఱుఁగఁగ నేలా. 470

మ. తగ నిన్నద్యుదకస్ఫురత్కుముదపద్మస్తోమగంధంబుఁ దీ
రగతాశోకరసాలకుందసుమసౌరభ్యంబునుం గ్రోలి యా
శుగ ముగ్రత్వము దాల్చి నాకు హృదయక్షోభంబు వెంచె న్మరా
శుగపంచాహతి వోలె లక్ష్మణ బుధస్తుత్యోల్లసల్లక్షణా. 471

ఆ. తాపహారియున్నదీపవనంబు సం, తాపకారి యయ్యెఁ దరుణిఁ బాసి
యున్నవాఁడ నగుట నురుభుజ నాకు సీ, తాపహారిఁ జూపు మే పడంతు. 472

వ. అని రోషావేశుండై పలుకుటయు సహోదరుండు సాంత్వనవచనంబుల ననునయిం
చెనంత. 473

ఉ. శోకముఁ దక్కి రాముఁడు విశుద్ధమతిం జని కాంచెఁ బుష్పితా
శోకముఖద్రుమాగ్రపరిశోభితబర్హిశిఖండినీకులా
స్తోకముఁ గూటకోటిపరిశుద్ధనిశాపతికాంతవేదికా
నేకము సానుసంచరదహీంచమూకము ఋశ్యమూకమున్. 474

వ. కని తదుపాంతకాంతారాంతరంబున ననుజసహితుండై రాముండు ధనుర్బాణతూ
ణంబులు సహాయంబులుగా నుండె నని చెప్పి మహానందంబున. 475

ఆశ్వాసాంతము.

ఉ. మిత్రామిత్రవిభేదశూన్య బుధసన్మిత్రాఖిలామిత్ర భ
క్తత్రాణైకపరాయణా నిరతవృత్రఘ్నార్చితాంఘ్రిద్వయా
సత్ర్యధ్వత్రుహపాదయా సుహృదయాబ్జా వేంకటాఖ్యోల్లస
ద్గోత్రాభృచ్ఛిలయా సునాహిమలయా క్రూరోగ్రయామ్యాలయా. 476

క. అధివ్యాధిహరణ భక్తాధీనాంతఃకరణ కారుణపరణా
సాధుజనావనచణ భవపాథోనిధ్యుత్తరణ కృపాభ్రాభరణా. 477

కవిరాజవిరాజితము.

పరసిరుహోదర సన్నుతపాదరజఃపరిపూతరసాతలయా
పరమకృపాకర పామరభీకర భానుసుధాకరకోటివిభా
తరుణశుభాంగ మహీహృదయంగమతార్క్ష్యతురంగమ దీనదయా
పర మధుసూదన ప్రణుతసుధోదన భవ్యవినోద నరాదహరీ. 478

గద్య. ఇది శ్రీసూర్యనారాయణ పదాబ్జధ్యానపరాయణ భూమధైర్య
వినయ రామశాస్త్రితనయ పండితసేవాసముచ్చయ కొత్తపల్లి
లచ్చయ ప్రణీతం బైన దాశరథివిలాసం బను మహా
ప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీశారదాంబాయైనమోనమః

# దాశరథివిలాసము.

## పంచమాశ్వాసము.

శ్రీవనితాయుతవక్షు సు
ధీవ మాధవసద్వృతు దితిజవిపక్షా
పావనమునిపక్షా భ
క్తావనకృతదీక్షు వేంకటాద్ర్యధ్యక్షా.

వ. తదనంతరకథావిధానం బవధరింపు మట్లు రామలక్ష్మణులు ఋశ్యమూకోపాంత కాంతారంబున విహరించుచుండి రని చెప్పి వాల్మీకి వెండియు నిట్లు చెప్పందొడం గె నట్లున్న సమయంబున. 2

చ. హరితనయుండు కన్గొనియె నాదట భీతము లైచూపుల
న్సురుచిరరూపుల న్ఘనవిశుద్ధగుణౌఘులసత్కృపాలాపులం
బరమరసప్రతాపులను మర్దితదీనజనానుతాపులం
గరధృతచాపుల న్నియమికర్మకలాపుల వీతపాపులన్. 3

క. కని తననిజాప్తులం గనుంగొని యవ్వా రకులాబ్ధికువలయహితులం
గొని చని తగ వారల క్రమ్మనుజాధీశ్వరులం జూపి మనము గలంగన్. 4

క. మునిధర్మపరాయణులయ్యును ధర్మధురీణులగుచు నున్నారలు ధ
ర్మనిరతు లెవ్వారల పంపున వచ్చిరో మీరు దెలియం బోలునె చెప్పుండా. 5

వ. అని వాలిపంపున వచ్చినవా రని వానినిభయంబున నడంగి యడిగిననింతయు నభి
ప్రాయంబు గ్రహించి సుజనవిధేయుండగు నాంజనేయుండు రచనంబులగు వచనం
బుల నిట్లనియె. 6

క. వీరలఁ జేరినవారలు, వీరలు మహనీయు లిట్టివీరల నొరు లె
వ్వారలు వ్రపఁగఁ జాలెదు,వారలు తముదామ యిటకు స్వచ్ఛందగతిన్. 7

వ. వచ్చినవార లని తెలంతు నని పలికి మఱియు నిట్లనియె. 8

మ. హితవాచంయమివేషధారులఁ గృపాదృష్టాలురన్ క్షత్రియా
కృతు లీవీరలు వాలి నెపడఁచి కిష్కింధాధిపత్యంబు స
మ్మతి నీ కిచ్చెద మేము లొప్పఁగ రమామాన్యార్కవంశంబు స
ద్గతి నెంతెంచెను దాంబ్చరి జగత్కల్యాణచారిత్రకుల్. 9

ఉ. వారివిధంబు సర్వము బ్రధురఁ బుగ నారసి వచ్చి వేడ్క ని
న్వారికి నీకు సఖ్యము ననశ్యముఁ గూర్చెద నట్టులైన నే
వారికి లోనుగాని బలవంతుఁడ వయ్యెడ వెట్టివైరులం
జీరికిఁ గొందువే ప్లవగసింహుని వాలిని గీలి నేర్పవే. 10

క. అని వారిసమీపమునకుఁ, జని మాయాభిక్షుకత్వసంభృతుఁ డగుచు
న్వ మెల్లఁ ద తనూనూత్నత్వో సన మొప్పఁజేయఁ దిగిరియుడుఁనిభృతిన్. 11

ఉ. చేతులు దోయిలించి కపిసింహుఁడు వాయుసుతుండు మ్రొక్కి ని
ర్భీతులు సద్వినీతులు సుపేశలనీతులఁ బూతులుం జగ
త్త్రాతలు మీరు మానుషవిధంబున ఘోరవనాంతసీమ యా
యాతులు గాఁగ నేటికి దయామతులార యెఱుంగఁ జెప్పరే. 12

వ. అని యడిగి వెండియు. 13

క. చక్రీశసదృశబాహులుఁ, జక్రధరోపములుఁ జక్రచక్రాననులుం
జక్రహితరిపుంభులు సువక్రవిక్రమపేశలులు సుకటిచక్రులు మీరల్. 14

క. మహి నెవ్వారలు వీరలు, బహుసుగుణావహులు నియమిభావహులు లనా
గ్రహులు మహోమహు లెయ్యెడ, నహిశయనునిద్వ్యాకృతు లన నలరెద రనినన్. 15

ఉ. ప్రాణసతీసువార్తఁ గొని రాఁగ ధీరునిగా నెఱింగియో
స్థాణువరంబునం బరమసాధ్వికి నంజనకుం దగం జగ
త్ప్రాణునిచేఁ బ్రజాతుఁ డగుధార్మికుఁ డంచుఁ దలంచియో పరి
క్షీణవిచారుఁడై ముదముఁ జెందెను రాముఁడు తన్మహోక్తులన్. 16

వ. ఇట్లు సంతసించి సహోదరుం గనుంగొని. 19

క. మనవృత్తము సర్వము లక్ష్మణ యితని కెఱుంగఁ జెప్పుమా యనవుడు స
జ్జనమణి సౌమిత్రి నరేంద్రుని యానతి మిగుల నతిగతో నిట్లనియెన్. 18

## పంచమాశ్వాసము.

ఉ. భానుకులాబ్ధిపూర్ణహిమభానుఁడు పఙ్క్తిరథాధిపుండు త
త్సూనుల మీఁదఁ దగ్రజుఁడు సువ్రతచర్యుఁడు రామనాముఁ డా
త్మానుజుఁ డన్న లక్ష్మణసమాఖ్యుని గూడి కడంగి భార్యయుం
దానును వేడ్కఁ బంచవటిఁ దాఁత వచస్థితి నున్న యంతటన్. 19

క. ఈసున్లోకనిసతి సీతాసతి యేమిగుపురమును దొదవ్వల స
త్రాసవనస్థితి మెలఁగెడు, నాసమయమునందు రాక్షసాహృత యైన్. 20

క. తత్కాంతారత్నము నే, తత్కాంతారస్థలముఁ గంటి మను చరీ
గోత్కలిక వెదకి విపులా, పత్కలితుల మొక్కచోఁ గబంధు మహాంధున్. 21

క. కని వాని వానిశాపం, బును దగ్ధముగా నొనర్చి పొలుపుగ నపు డా
ధనునామునిచే సుగ్రీ, వుని విని తత్సఖ్యమున నవు బను లెల్లన్. 22

మ. అని తన్మర్కటనాథదర్శనసమీహాబద్ధహృద్గ్రంథియై
విను మిచ్చో నివసించినాఁ డురుజగద్విఖ్యాతమూర్ధన్యమూ
ర్ధన్యనితాంతస్ఫుటదీప్తివకాళిఘాటనాత్యంతప్రశస్తాంఘ్రిప
ద్మున కీరామున కబ్జజుం డగచరేంద్రుం గొల్వ వ్రాసెం గటా. 23

వ. అని పలికి యున్న దెసకు ఖిన్నుఁడై కన్నీరు మున్నీరుగా వగచుచున్న యన్నరవరున
కుత్తరచరవరుం డిట్లనియె. 24

క. ఏపగిది నవార్యములగు, నాపదలకు ద  బోఁగల రార్యులు శోక
స్థాపితహృద్వ్యత్రములకుఁ, బైపయి నాప  వోఁదముఁ బలముఁ దొలంగున్. 25

వ. కావున సుస్థిరుండ వగు మని యనునయిం  నంతరంబున రామలక్ష్మణులం గని 26

క. బంటు నిటు వినుఁడు శోకం, బంటనిహృన్నామములతోఁడ నజ్జనకసుతం
బంటువెలఁదిమోములు దగు, పంట వెదకి కాంచునట్టిపని నాదిమఁడీ 27

వ. అని యిట్లు. 28

క. తగఁగ నవికులుల నవికలు, లగుఁదని లగుదానిద మగు తీక్ష్ణతరం
బగువాలముఁ ద్రిప్పుచు న, య్యాగచరుఁ డిట్లనియె నైజమగుగతిఁ దెలియన్. 29

క. అంజనకుఁ బ్రభంజనునిద, యం జననము నొందినాఁడ హనుమద్విఖ్యా
తిం జను లెన్నఁగ ఖలులఁ బ్ర, భంజన మొనరించుసత్ప్రభం జనువాఁడన్. 30

క. సుగ్రీవాగ్రసచివుఁడ ను, దగ్రాగ్రవాసి నై మిముఁ గని భూ
పాగ్రణులు భవత్సఖ్యస, మగ్రాప్తి నెదఁ గోరి యతఁ డిటకు నమన్. 31

ఉత్సాహ. పంప వచ్చివాఁడ నతనివం పలంఘునీయు మా
పంప దాఁటి మీర లిందు బాణతూణధారులై
తెంపునం జరింపఁ గాంచి తెంపు లేనిభీతిచేఁ
ద్రెపికొనియె ధైర్యవల్లిఁ దిగ్మభానుసూనుఁడున్. 32

చ. వినఁ దగఁ దన్న దప్పరిగవింది సతీవిధనంబులెల్లఁ గై
కొనుచుఁ దదీయసత్తమువకుం బ్రతిసత్తము లేమి నాతనిం
జెనకఁ దలంకి యీగిరి వసించినవాఁ డగుట స్ఫురత్ప్రహా
యనిశితఖడ్గధార మరుమాసెఁ దలంచె విరోధిపాలమున్. 33

క. ఘనతలార యతనిమిత్రత, కనుకూలత నొందుఁ డనుచు నట్లోఁ దగ
వ్యామ మాడఁబోవ్రతీక్ష్మము, ననుపించినట్లు కాదె చయ్యన మాకున్. 34

క. స్నానరహిత నీవు చని నిశ్చయముగ సుగ్రీవుతోడిసఖ్యము మాకున్
దయఁ గూర్చిన నోర్వక ప్రియకార్యుల మగుచు నుం కపిప్రభుఁ డాత్మన్. 35

గీ. పొంగి తగుభంగి నాప్లవపుంగవులకు, బూర్ణకరుణాంతరంగులఁ దూర్ణముగను
దోడుకొని ఋశ్యమూకంబుఁ దొలుతఁ గదచి, యధికసారథుమనిలయముమలయము.

క. కని రాముని రాముని రాముని తమ్ముని నమ్ముని నిప్పు ముదము సుగ్రీ
వుఁ సుగ్రీవునిఁ గని యిట్లని గొనకొనఁగ రానివాఁడై యిట్లనియెన్. 37

ఉ. రవి సన్నం దనఋశ్యమూకధరప్రాంతారకాంతారవా
రపహారస్థితు లైన నాకోమరులం బ్రావీణ్యము వ్యాప్తి నై
నవిధా యాగతు లంచు నెంచుచు భయభ్రాంతుండ నైతిట్లు వా
రవివంశప్రథవు ల్జగత్ప్రభువు లత్యంతప్రసన్నాత్ముల్ గాక్. 38

వ. తదీయమహానుభావ బభిజ్ఞనీయుం బని పలికి మఱియు నిట్లనియె.

క. విఖ్యాతిమీఱ నీదగు, సఖ్యాతిశయంబుఁ గోరి చనుదెంచితిరి ప్ర
త్యాఖ్యాతివైరు లత్యమ,లాఖ్యాతులు వారిఁ బొగడ నలవియె నాకున్. 40

తే. అనుచు వారియువంత మాన్యంత మగచ, రేంద్రు కుఁ దెల్పి వెండి యు నిట్టు లనియె
నీదపాపఁడు వెలది గట్టెక్క నేల, యిప్పుడ నీకష్టమెల్లఁ గట్టెక్కనున్నది. 41

ఉ. ఆచలినట్టుపట్టి నెగరారఁ గవుంగిటఁ బట్టి చిన్నవాఁ
డాచలికంటుఁ బం డనుచు నాఁకట ద్రిమ్మఁగఁ బోయి పట్టి నీ
నాచలిగట్టుఁ బిట్టువడ కాడఁగ మెట్టెకుఁదిట్టు విట్టివో
నాచెలి కాఁడవైతి విక వామఁ గొఱంత ఘుట్టిల్ల దొక్కఁడున్. 42

వ. అని ప్రశంసించి. 43

క. హృష్టమతిం బురపార్ధ్వచ,తుష్టయము మనందగుసచివచతుష్టయము మొప్పం
దుష్టయము భువనపూర్ణో,త్కృష్టయశుఁ బ్రాముఁ జూడఁ దివిరెను మదితోన్. 44

క. నిటలతటసుఘటితాంజలి,పుటుఁడై మర్కటవిభుండు పులకపటలము
ల్పటుగతి మేన నలమికొన, నటు చని రాము న్మహాత్ము ననుజాన్వితున్. 45

సీ. కని పేద పెన్నిధిఁ గనినచందంబున, నత్యంతసంతోషి యై తదీయ
చరణారవిందసంస్పర్శితనిజఫాల, భాగుఁడై యానందబాష్పసలిల
పూరితాక్షుం డగుసౌరి సమీక్షించి, రాముండు గరుణాభిరాముఁ డగుచు
ప్రుచ్చి కౌఁగిటఁ జేర్చికొనియె ననంతరంబున సుమిత్రానందనునకు మ్రొక్కి
గీ. యగనిమన్నన వడసె నయ్యవసరమున, రాముఁ డనుజన్ముఁగూడి తోరమగునొక్క
చోట నాసీనుఁ డయ్యె ననాటఁ దొక్క, వలనఁ గూర్చుండెఁ దనసచివవరు లలర.

క. తగ నెల్లవారుఁ దమఁ గొలు,వఁగఁ గొలువలరించు రామవల్లభుఁ డపు
డయ్యగచరులు గొలువ నగమున, వగపున గూర్చుండె దైవవంచన నకటా. 47

వ. అయ్యవసరంబున సౌమిత్రి నుద్దేశించి రాముండు సౌరి కిట్లనియె.

క. ఈతనికతమున భవదీ,యాతతవర్తనము లెల్ల మయ్యెను మారుం
బూతాస్మచ్చరితంబును, వీతాఘుం డితనివలన వింటివి నీవున్. 49

వ. కావున. 50

గీ. మిత్రసత్పుత్రఖండితామిత్ర నీకు,మైత్రి గానిమ్మెదును నయానపాత్రమునను
నిశ్చయంబుగ విపదంబునిధిఁ దరింపఁ, గోరినావము దగ నియ్యకొనుము దీని. 51

చ. అనవుడు సంతసించి తగ నట్టులు సేయుడు మీరు నేను న
ఖ్యానిరతి నున్నవారము ప్రియంబునఁ బొందొదవఁగూడుచున్నఁ జ
క్కఁగ గుసుమస్తకార్యములఁ గంజహితాన్వయులార వేఱ వే
యనఁ బని యేల రాల నుదకాగ్రముల న్నిలుపంగఁ జాలమే. 52

వ. అని పలికి మహేంద్రుం డై రామచంద్రుం గనుంగొని. 53

క. తనుజాతబుద్ధియై భూ,తనుజాతహరించి మూర్ఖతను జరగినయ
ద్దనుజాతతజవసైన్యా,తనుజాత మడంచి మహిసుత న్వెసఁ దెత్తున్.

క. అని సుగ్రీవుఁడు పలికిన, విని సుగ్రీవునకు రామవిభుఁ డప్పుడ యా
తనిచేఁ దనచే నిడె నా,తనిచేఁ దనచే నిడె న్నుదం బలరారన్. 55

వ. ఇట్లన్యోన్యంబును జేతం జేయి వట్టి సఖ్యంబు గావించి మఱియు నగ్నిసాక్షికంబుగా నర్కకర్మసాక్షినందనుతోడ సర్వసాక్షి యగు శ్రీరాముండు మిత్రత్వంబు సంఘటించె నంత. 56

క. లీనగతిం దొల్లి నీ యూ,లీనగ లీనగమున రుచు లీనంగ వైచె
న్నానువిభా యని జనకసుతానిక్షిప్తాలంకృతంబులు చూపెన్ 57

క. ఆపోవని మూడ్పుకలంపు, డాపూపా వ్యయువయుంబు నాభూషణము
ల్చేపట్టి లక్ష్మణునకుం, జూపెట్టుచు రాముం డధికశోకాతురుం డై. 58

వ. మహీతలంబునం బరమమూర్ఛాపరవశుండై పడి కొంతవడికిం గొండొక తెలిసి నిజచరణసమీపంబున దుఃఖాతిశయంబునం బొరలుచున్న సౌమిత్రిం గనుంగొని. 59

క. ధరణీతనయామధురా,ధరసంపర్కగతఘు సుధాబిందులు నాం
గరయుం దగరాదె నీయుం, గలయు త్రియములను జూడంగా సౌమిత్రీ. 60

క. వనగజకుంభంబులం బు,ట్టిన సతికుచకుంభముల నటించిన నీహా
రని కాయంబున కిటు వల,సెను జిక్కు వడంగ నెలవుం జెడ ఘన మగునే. 61

గీ. తగి తాటంకములధగద్ధగలు మాసెం, గాంచికాకింకిణీక్వణక్వణన మడంగ
లలితమంజీరపటుఝుళంఝుళలు డొంకెం, దరుణి నెడంబాసియున్న కతమునం గాదె.

క. ధృతి నగ లేంతిం దాల్తుం, బతిం బాసితి ననుచు భూమిపతితమి సేయుం
గతిమాలి భూమ లిడె నా,గతి వైరాగ్యంబుం దాల్చెం గాంచితె వత్సా. 63

వ. అని యనేకవిధంబుల వగచి వగచి పుడమిఁ బట్టి నప్పుడ యొడంబాసినట్లుం జిత్తంబుల మత్తలంబు గొత్తసేయం బవమానతుండు ప్రియవచనంబుల ననునయింప నూఱడిల్లె నిట్లు సుగ్రీవునితోడం బద్ధసఖ్యుండై యావ్యానరేశ్వరు నుద్దేశించి ప్రమదాతిరేకంబున. 64

ఉ. మిత్రతనూజ పాత్ర మగు మిత్రుండ నైతి పవిత్రగోత్రగో
త్రత్రుటనాస్వయప్రకటితప్రబలాస్మదమోఘపత్రుల
న్శత్రులు నీకుం గల్గిన వెసం దునుమాడెద నన్నం బుణ్యచా
రిత్రుని రాముం గన్గొని హరిప్రియపుత్రుం డనంతతోషియై. 65

వ. సకరుణంబుగా నిట్లనియె. 66

క. నా కగ్రజుండు వాలి య,నాకౌగ్రేసరుండు బలిమి నాయాలి రుమం
గైకొని వెడలంగ నడిచిన, నాకీగ్రావమున వేదనం బడరల సెన్. 67

క. నయ మొక్కింతయుఁ దలఁపక, నయమును బాధింప రామ నరవర యిచ్చో
నయమును జెడి తిరిగెద వే, నయమునుం జూడంగ వాలి ననుపుము శక్తిన్. 68

వ. అని పలికి యంత నిలువక. 69

శా. నిష్కారుణ్యుఁ డగారిదారహరుఁ డుర న్నిశ్శేషవిక్రముఁ డశ్శో
చిష్కుండ ననం దనర్చి వెస భస్మీభూతుఁ గావించి ధా
నుష్కాగ్రేసర ఘనవిక్రాంతులను నన్నుం బ్రీతి వీక్షించి నం
గిష్కింధాధిపతిత్వ మొందెదఁ గడుం గీర్తి ప్రకాశింపఁగన్. 70

క. తనయాలి విడుచుఁ దఁడుం, దనయాలి న్విడుచు నతఁడు దశరథభూభృ
త్తనయా లేశంబును వే, తన యాలిక నుందురు గదా తలపోయన్. 71

వ. అని పలికి మఱియు నవ్వాలి ధైర్యస్థైర్యాదిగుణంబు లగ్గింపం దలంచి యిట్లనియె 72

స్రగ్ధరావృత్తము

మాయావిం దన్ని చీఱె న్మదవదుఁ బ్రబలోన్మాదుఁడై తన్నుఁ జేర
న్మాయావిం దుందుభి న్నామము డఁచి మడిపె న్మానశన్నన్న నిత్య
మ్మాయావిశ్వ ధరాభృద్వ్యసననిరతుఁగా హాక్రియం దోలె శ్రీరా
మా యావీరాధివీరు న్మఘవసుతుని సామర్థ్య మెన్న న్వశంబే. 73

వ. మఱియు నబ్బలాధికుండు. 74

క. దుందుభి నడఁచి దివి సుర,దుందుభులు సెలంగ శక్తితో నప్పుడ త
న్మందరనిభకుణపంబు న, మందరథనుఁ డగుచు వీచె మహిమాధికుఁడై. 75

వ. ఇట్లు ఋశ్యమూకాచలాగ్రంబునకు. 76

క. జోటుజోటు నెత్తు రురుల వీ, చుటయుం దప మాచరించుచుఁ జట్టిలుఁ డొకఁ డ
చ్చోటునుండి కటువు లదరఁ, బటుపటు వికటగతిఁ దంతపటలి గొఱుకుచున్. 77

ఉ. క్రొవ్వున నిన్నగాగ్రమునకుం గుణపం బిటువట్టివైచె నేఁ
డెవ్వఁ డతండు వారిజభవేశ్వరు లడ్డిన నైనఁ జచ్చుఁ బో
యివ్విపులాధరాగ్రమున కెక్కినయంతన యంచు శాపమీ
నవ్విపులోగ్రవాక్యనిచయంబులు వింటిమి నేను వాలియున్. 78

వ. ఇవ్విధంబున మతంగమహాముని క్రుద్ధుండు శపించుటం జేసి యీనగంబున నున్న నన్ను
మాయన్న వెన్నడింప వెఱచియున్నవాఁ డని పలికి యతనికిం దనకుం గలపూర్వ
వైరకారణంబు సవిస్తరంబుగా నెఱింగించి విషాదవేదనాదోదూయమానమానసుం
డగు భానుసూను ననునయించి మేఘగర్జితసంకాశంబు లగు భాషణంబులఁ బావ
కులభూషణుం డిట్లనియె. 79

క. ఆలింపుము రవిసుత నీ, వాలిం గూడెదవు నిశ్చయంబుగ నిఁక లే
దాలస్యము జవవచ్ఛర,కీలిం గీలించి వాలి గీలిం గాల్తున్. 80

క. నేలఁ బడఁగూల్తు హరిసుతు, నేలఁ బడఁజాలి వానరేశ్వర నీచే
నేలఁబడం దప్పద మిఁక, నేలపడఁ దిరుగుఁడు వెదక నీపని సుమ్మా. 81

వ. అని నమ్మకదోఁప నాడుటయు సుగ్రీవుండు జడస్వభావంబుగా నిట్లనియె. 82

క. మాయన్న మున్ను దుందుభి,కాయ మ్మొకయప్పఁ జేసి మడపిన కాయం
బోయన్న కదల్చినఁ జూ,మ్మా యెన్నఁగవచ్చు వాలి నణఁచెద వనుచున్. 83

చ. అన విని నవ్వి రాముఁడు మహామహుఁ డందఱుఁ గూడి వాసవి
ప్రణిహతదుందుభిప్రకటరాక్షసకాయము హేయముం గనుఁ
గొని చరణాంగుళిన్ మొనయఁ గోటన మీటినఁ దచ్ఛవంబు యో
జన మగుదూరదేశమున శైలమన న్వడిఁ గూలెఁ గూలినన్. 84

క. కని విస్మయంబు మనమునఁ, బెనఁగొన వానరులు రాముఁ బ్రహుహర్షముఁ
గొనియాడి రంత నారవి,తనయుం డిట్లనియె నద్భుతప్రమదమునన్. 85

ఉ. వాలి జవంబున న్విసరివైచినకాయ మితండు గాలిపైఁ
బ్రేలునఁ దూలమీటెఁ గడుఁ బెంతయుఁ జన దిప్పుడెండుటం
జాలిక యయ్యె నాతని వధింప సమర్థుఁడవేని పూని యీ
తాళము లొక్కకోల వసుధం బడఁ గూల్చినఁ జాల నమ్ముదున్. 86

క. అని తాళసప్తకముఁ జూ,పిన దశరథనామకాశ్యపీనాథసుతా
గ్రణియుఁ గపీశుఁడుఁ దను మెచ్చఁ గల బాణంబు వింట సంధించి కడున్. 87

చ. లలి విడువం గలంబ మవిలంబగతిం ద్రుణరాజసప్తకం
బిలబొక పెట్టఁ గూలి పడ నేసి ధర న్వెస దూసి ధారుణీ
తలమును దాసి భోగుల పదంబు క్షణంబున డాసి రాముఁ
తూణ్ములపాదిఁ జొచ్చె నెల్లరుఁ బ్రభూతభయాస్పదులై కనుంగొనన్. 88

క. తాళములఁ గూల్చి వెసఁ బా,తాళముఁ గని బాణ మత్యుదగ్రత వెడలం
దాళక భూతంబులు బే,తాళంబులు భీతి నొందెఁ దత్క్షణమాత్రన్. 89

క. తాళ్ళు దెగ నింక దనుజుల,యాళ్ళయొడళ్ళఁ గల మంగళాభరణములం
ద్రాళ్ళు మనకాళ్ళసంకెల,త్రాళ్ళను దెగు ననుచు దివిజతతి దివి నలరన్. 90

క. అప్పుడు తాళము లొఱఁగెడు,చప్పుడు కకుభముల నిండ సకలశుభంబు
లొప్పెడువాలిం దునుమక, తప్పఁ డితం డనుచుఁ దరణితనయుఁడు వొంగెన్.

వ. మఱియుం దక్షిణంబున నపరిమితానందంబు నొందె నయ్యవసరంబున. 92

శా. బంధూకారుణభానుసూనుఁ గని భూపాలుండు సుగ్రీవ కిం
ష్కింధాద్వారముఁ జేరి వాలి ననికిం గీల్కొల్పు మే నంతట
న్ధాభార్గవుఁ డీతఁ డంచు జను లెంచ న్నించుబాణంబున
న్నస్కంధాంతరితప్రవృత్తి వాలి నెగుతుం గ్రౌర్యం బవార్యంబుగన్. 93

క. అని సుగ్రీవుం బురికొల్పి నరేశ్వరుఁ డనుజుఁడును గలిసి ఖచముఖ్యు
ల్దనుఁ గొలువ నేగి తత్సవిధవనాంతరమున వసించె ధానుష్కుండై. 94

ఉ. వాలి నెదిర్చి పోరుబలవంతులు లే రనుచుం గడంగి దే
వాలినుతు ల్వెలుంగఁ గడు సర్వ తపత్రమరోజ్జ్వలద్యుశ
శ్యాలి నొనర్చనో తరులచాటున డాఁగెను వారిఁ గూల్పఁగా
కాలములోన రామునకు బద్ధమె వాలియు గూలి గీలియున్. 95

వ. అంత ననంతసంతోషితస్వాంతుండగు [illegible]తమణిసంతతి కిష్కింధానగరద్వారంబుఁ
జేరి మఱి. 96

ఉ. ఏ సుగ్రీవుఁడ వాహవోన్ముఖుఁడ నై యేతెంచితి న్నిన్ను నీ
తా సుగ్రీవునొనర్తుంచుభయదాహ్వానంబుఁ గావింపఁ దా
రా సౌందర్యరతిమనోహరవచఃప్రాగల్భ్యతాకర్ణ
వ్యాస గుం డమరేంద్రనందనుఁడు దుర్వారుండు దర్పోద్ధతిన్. 97

గీ. క్రాలి విలయకాలకాలకాలుఁడు కేలి,శూల మొక్కమూలపాలు చేసి
వాలివచ్చుచున్న వాఁ డన నవ్వాలి, తాఁ కెఁ దనయమిత్రుఁ దరణిపుత్రు. 98

వ ఇట్లు. 99

క. తలపడ నినతనయుఁడు నుత్తలపడనిమనంబుతోడఁ దాఁ కెఁ గరుణముం
దలఁపఁ డనివార్యుఁ డీతని,తలఁబడ నేయు మన దశరథసుతుండనుచున్. 100

క. అబ్బలియు లబ్బరంబుగఁ, బొబ్బలిడుచు బొబ్బమోకము బొబ్బమోకంబుల్
బెబ్బులియున్ బెబ్బులి యున్, గుబ్బలి గుబ్బలియుఁ జలముకొని కవియుంగతిన్. 101

క. దంతంబులఁ గఱచుచు నఖ,కుంతంబులఁ జీఱుచుం బ్రకోపు లగుచుఁ బ
ల్వంతంబులు వలుకుచుఁ దదు,పాంతఁబులశిలలు నలఁగఁ బదపాతము లెసఁగన్. 102

ఉ. ఫాలము లెత్తి వాలి గిరిభ్రమిదారణకారణాహవా
స్ఫాలితబాహులై రిపువిఫాలనతత్పరులై కరంబుల
న్వాలము లెత్తి త్రిప్పుచు నవారణ వారణయుగ్మకంబునాఁ
బోలి పెనఁగి రాప్లవగపుంగవు లింద్రదినేంద్రనందనుల్. 103

వ. మఱియు నన్యోన్యమర్మవిదారణకారణంబు లగుసంభాషణంబు లాడుచుం బోరాడుచున్న సమయంబున. 104

క. అద్రిగరుద్భిత్సూనుఁ, డద్రితనూజుండు భేద మారయ లేమి
న్విద్రావితారివారుఁడు, భద్రాయితమూర్తి రామభద్రుఁడు శంకన్. 105

క. వదనంబులు రదనంబులు, బదము లుదరములు నురములు బాహులు నఖము
ల్పెదవు లొకరూప వాలికిఁ, దదనుజునకు నై ట్టితరణితనయునకు కరయున్. 106

గీ. కానలెస్సఁగ సుగ్రీవు నానవాలు, వట్టియ నిరర్థకం బగుటఁ బట్టి యుస్మ
దీయబాణంబునను వాలి నేయవలయు, ననుచు నెంతయుఁ దలపోయ నవసరమున.

శా. శౌనాసీరికి సౌరి పాఱె రఘువంశస్వామినిం జేరి యి
ట్లౌనా వాలి నెదిర్చి పోరు మని నన్నాజ్ఞాపితుం జేసి వే
వానిం ద్రుంచ కుపేక్ష సల్పితివి విశ్వాసంబుఁ బోఁద్రోఁచి నా
దేహం గూల్పవె చూడు జర్జరిత మయ్యెం గాయమెల్లం గడున్. 108

క. వాలి నను జంపఁ బిదప, న్వాలిం జంప ఫల మేమి వసుధేశ్వర న
న్నాలిం గొనఁ జేసెదె జను,లాలిం గొనఁ జేసితివి మహాత్ముఁడ వయ్యున్. 109

మ. అన నారాముఁడు నొచ్చి యిట్లనియె నీ కావాలికి న్రూపయౌ
వనసత్త్వాదుల భేద మేమిఁ గని దుర్వారస్మదీయాస్త్రమో
చనముం జేయనితప్పు నైఁపు మెడఁద న్సందేహము న్మాను మి
ప్పని కే నొప్పరికించి మానెదనె భ్రష్టప్రతిజ్ఞుండనై. 110

క. సమరూపాతిశయులు మీ, రమరమున మీ రాచరించుసమయంబున మో
సమగు న్వరమిం దెవ్వరి, సమయించునొ యనుచు విడువఁజాలఁగ నైతిన్. 111

వ. కావున సాక్షిజ్ఞానుండ వై రణంబు సేయు మన్నన్. 112

క. కంటికి నొప్ప యగుచు ముక్కంటి యరుగుదెంచి వాలిఁ గాచిన వినుమీ
కంటెల్లఁ దీఱ నీవాల్గంటిఁ గొని వానిఁ బట్టి కండలొనర్తున్. 113

వ. అని పలికి పవనపుత్త్రుం గనుంగొని. 114

గీ. వాలితోఁ బోరునెడ నానవాలితండు, మాలి య్యైన నీవంశమాలికనయు
నలితి నొకయెత్తుఁ దగులుపు మరుగు మట్టు,లేని కీర్తిఁ గూర్తు నే నద్ధునేనికడిమి.

వ. అనవుడుయుం దత్క్షణంబున. 116

ఉ. జ్ఞానినుతుండు సంగరవిశారదుఁడు న్మహనీయకీర్తి ప్ర
జ్ఞానిధి యపమూర్తిముఖుఁ డంబు వాయుతనూభవుం డధి

జ్ఞానము గాఁగ నెంతయుఁ బ్రయత్నమున స్మరించి తెచ్చి స
న్మానముతోడ నుంచె సుమమాలిక నేలికకంఠపాలికన్. 117

వ. అంత. 118

క. కంధరధృతమాలికు ఘన,కంధరనిభదేహు రవిజుఁ గని రాముఁడు ద
ర్పాంధు భవదగ్రజన్ము సు,ధాంధఃపతిపుత్త్రు బిల్వు మాహవమునకున్. 119

చ. అనవుడు సంశయంబు హృదయంబునఁ దోఁప నడంచికొంచు వే
చని విబుధేంద్రనందనుని సాహస మొప్పఁగఁ జీరెఁ బేరెలుం
గున సమరంబు సేయ నిదిగోఁ జనుదెంచినవాఁడ నంచు ద
ధ్వని విని వాలి పంకజహితప్రభవు న్వధియింప నుగ్రుఁడై. 120

వ. చనుదెంచునెడ నెడసొచ్చి నఖనిజితతార యగుతార యిట్లనియె. 121

క. ఇను బలవంతుని నెనుబ్రాఁ,పునఁ బచ్చినవాఁడు తపనపుత్త్రుఁడు కాకు
న్నను బోరి పాటి మగలం, జనుదెంచునె కలని కిది విచారింపు మెదన్. 122

క. హృదయేశ నామదిం గడు, బెదరొందెడి నది యుంగాక ప్రియ కుడిదెస నా
కదరుచున్నది పోఁగూడ దనుడు దుర్వచనములు పెడచెవులఁ బెట్టెన్. 123

వ. ఇట్లనాదరించి హితోపదేశిని యగు నమ్మత్తకాశినిం గనుంగొని. 124

క. తరుణి నను జయింపఁగ న,త్తరణిసుతుఁడు గాఁడు నిశ్చితంబుగ విను మి
ద్ధరణిఁ బ్రయత్నంబున నవ,శరణము నొందఁగ వలదె దైన్యం బైనన్. 125

క. బోటీ నీమాటలు నా,బోఁటిమహావీరు లెడలఁ బొసఁగ వను మదిం గో
పాటోపమానసుండు న,నాటనిభుం డరుగుదెంచె సర్గ్రజుఁ డాఁకన్. 126

వ. ఇట్లు వచ్చి. 127

క. కోపరసం బొడలూనెనొ,కో పరికింపంగ ననఁగ గుముదరిపుజతో
నోపంద మద్భుజాహతి, నోపం దరవారి తలఁగు మోటమి నమ్మన్. 128

చ. అని వెస వాడి సౌరి నొకవాస్తమునం గుదియించి యొంటికే
ల నతనిమస్తకంబునఁ బలం బెసలారఁగ గ్రుద్దినం గడుం
దసరెను బావటించెఁగి తనతమ్ముని గొంగిటం జేర్చి స్వాధికా
రనిఖిలభార మాతనిశిరంబునఁ బెట్టె నొకొ యనం బరుల్. 129

వ. ఇవ్విధంబున. 130

క. గ్రుద్దిన నీడం బోవక, ప్రొద్దునిసువు వాలియురముఁ బొడువ నిరువురుం
దద్దయు నద్దవిడిం జెన్నొద్దు లగుచు బ్రేటులాడుచున్నట్టి తఱిన్. 131

క. సుగ్రీవుఁడు మాలాసక్తగ్రీవుం డగుట వాలి నెఱుఁగుడు దెలిసి భూ
పాగ్రణి సమగ్రదోఃప్రబలోగ్రుఁ డగుచు వాలిఁ దునుమ నూహించె మదిన్. 132

ఉ. రాముఁడు ధార్మికుం డురుశరంబు గుణంబునఁ గూర్చి భానుజుం
డీ మొనరించి యాతని వడిం గొనివచ్చెఁ యట్టి వాలి శా
ఖామృగశాలి పేరురముఁ గాఁడఁగ నేసెఁ గలంబముం దశు
స్తోమముచాటున న్నిలిచి నూట్కిదలిర్పఁగఁ గాలవేదితన్. 133

వ. ఇట్లు దృష్టిముష్టిసౌష్ఠవంబు వెలయం దేగవాపుటయును. 134

ఉ. తాళము లేమఁ గూల్చి వసుధాధరముం బెకలించి మించి పా
తాళముఁ జొచ్చి వచ్చినకదంబము వాలి యురంబు దూసిపోఁ
జాలఁ నిల్చుటెంతయును జానెసఁగె న్వెస వానిప్రాణవా
తూలము బీల్చుచున్న దనఁ దోయజమిత్రతనూజుఁ డార్వఁగన్. 135

వ అంత. 136

చ. సరభసవృత్తి రామువిప్రపత్కమురంబున గాఁడినం దివీ
శ్వరతనయుండు హా యని దివాకరనందను వీడి ధారుణీ
ధర మురుభీకరస్వనహతం బయి కూలిన భంగి వాలి గం
పారిధిగఁ గ్రుంగఁ గ్రవాలి తదనంతర మాన్యపుఁ గాంచి దీనుఁడై 137

ఉ. తార హితంబుఁ దెల్ప నతిధార్మికుఁ డారఘురామమూర్తి ని
ష్కారణ మేల నాపయిఁ బ్రపత్కము నేయ నటంచుఁ దద్వచ
స్సారము నీవు చేసి పరమక్రియ నచ్చి కృవీయకైతవ
స్ఫారతి నిట్లు పొలయింతిఁ జావఁగ నీ కిది పౌరుషం బొకో. 138

క మించిన ధార్మికుఁడవు కడుఁ, వంచన గావించి వృక్షవారమునఁ దుముం
బొంచి నను గూలిచితి వెవ్వరించి నమం గెల్వ నవ్విరించికి వశమే. 139

వ. అది యట్లుండనిమ్ము. 140

సీ. ననుఁ జేరఁబిల్చి తమ్ముని రాజ్యమున కేల, పాపివాఁడ వటంచుఁ బల్కవైతి
నతనికి నీకుఁ బోరిత మెట్టు లయ్యెను, న్నని తెలియంగ నన్నడుగవైతి
వతని కీహారిరాజ్య మంత యూ నొసఁగిపొ, మ్మనవలి కీ వనుచు న న్నాదవైతి
వినజునితో వైర మేల నీ కని సన్నుతింప సఖ్యము సంఘటింపవైతి

గీ వింత యేటికి న న్నాదరించి పోరఁ, గ్రూరనారాచమునఁ బడఁగూల్పవైతి
నకట రాజ్యసముద్ధుఁడ వయ్యుఁ బొంచి, ప్రమందఁ జేసితి విప్పు దేమందు నిన్ను. 141

క. అంధునకుఁ జాత్యంధుఁడు, పంథానము సూపలేనిపగిది న్పాతసతీ
బంధుఁ డగుట్టి వారిజబంధుసుతుం డెట్లు నీకు భార్యం గూర్చున్. 142

క. పసుల కహితం బొనర్పక, తరుల గిరులఁ దిరుగుకపి వృథాపాలియుఁ బ
న్నరవర నీ కర్హమె న, న్నవఘలుగఁ జేసి వాఁడ వన్యాయముగన్. 143

క. విను సత్త్వహీనుపదం, బుఁ దరునికరంబునడుమఁ బొంచి మదమున
న్నను గపటంబుఁ బరిమార్చి వాఁడవు నీవు మానిసివె కలపోయుఁ. 144

వ. అని యిట్లు. 145

చ. అలసత వాలి రోషపరుషాక్షరగు భీకవాక్యసంతతు
ల్పలుక రఘూత్తముం డవనిపాలశిఖామణి రామభద్రుఁ డ
ప్పలికుఖుతోడ నీ కిటులఁ బ్రాణము వీడఁగ ధాత్రవాతముం
గలుగఁగఁ దప్పు నెట్లు లెఱుగన్వరె మానె పురాకృతంబులన్. 146

వ అదియునుం గాక. 147

క. నిను నెవ్విధముఁ బరిమార్చిన నాకుఁ బాతకంబు సిద్ధింపదు త
మ్ముని భార్య రుమం జెఱపిన పెనదోషివి సిగ్గు లేక ప్రేలెద వనుచున్. 148

క. వాలి దనదూఱునుడువుల, కోలి సహు త్తము లిమ్చుమన్నియెడలఁ దా
నాలించి కపికులాధిప, నా లింపుకతాల్మి లేక యువిశతిఁగొంమన్. 149

మ గళితస్రూనకదారా నై పిగతముక్తాహారపిస్తారనై
చలదగ్ల్పవనావేగ్న యయి విస్రస్తాసితాభుగ్నకుం
తల నై హస్తశిలప్రతాడనవిధూతప్రోల్లసత్ఫాలభా
గలసత్కుంకుమచిత్రకప్రరుచి నై యత్యంతదీనాక్షి నై 150

క. చన దెంచి జీవితేశు, గనఁబోయిను జీవితేశుఁ గని తార మహా
ధ్వని రామచంద్రునకు న, య్యినజునకుం గరుణ మానహింపఁగ నేడ్చెన్. 151

వ. ఏడ్చి రామరాజ్యకరీరవకేలీముఖ ఖవిభిన్నం డగు నాఘాతంపగడు జగుం గనుం
గొని 152

క. వానరనాయక యిపుడీ, వానరనాయకనిబాణహాతి నీగతి నె
న్నొందుయుఁ బొరల నకను, న్నొందు వలోకింపవలసె నే మన్నేర్తున్. 153

క. శైలశరాసునినాసము, గైలాసముఁ దొల్లి బంతిగా నెత్తిన యు
ప్పౌలస్త్యని వాలమ్మునఁ, గీలించినదిట్ట యిట్టి గిట్టితె కట్టా. 154

క. దారం బారను విధవో, దారకు దారకని హరిపదంబు విడిచి బృం
దారకలోకమునకు బృం, దారకరాజసుత పోవఁ దలఁచితివె మదిన్, 155

వ. అని మఱియు నతనిసాహసాదిగుణంబు లగ్గించి విలపించుచు. 156

క. ధరణిం బడి పొరలెను తరు,చరవరు శిర మంకసీమ సంధించి తదీ
యరమణి నిజాశ్రుకణసం,భరితాస్యను జేసి మిగులఁ బరితాపముగన్. 157

చ. నను గనువిచ్చి యొప్పుగ వాఢ కనుంగొను మేను దార బా
రను నను జూడ నీకు మదిరాదు వి పుష్టసుభాగ్య నాట నీ
తనయుఁ డనంగదర్పవిజితస్ఫురదంగవిలాసుఁ డశ్రుసా
స్యనికరభంగదు న్మణిమయాంగదు నంగదుఁ డిందు మఱ్ఱిలిన్ 158

క. కను విచ్చి నన్నుఁ గనుంగొను, మని యడలుచు నంగదుఁడు పదాంతికభూమి
న్వినఁ బొరలుట యువరాజ్యం,బు నకు నను బూన్పు మను మ్రొక్కుటయె పతీ.

క. ఇక్ష్వాకుఁడు సుగ్రీవుఁడు నా,కును జూడ దక్క యతని వైభవావాప్తి సేయ
న్నను జూచి నే జూవవలసెఁ, జను నీ యెవ్వరికి సహజశత్రుత్వంబుల్. 160

వ. అని ధర్మంబుఁ దొలఁప నాడి. 161

గీ. మఱియు శోకాంబురాశినిర్మగ్నుఁ డగుచు, హా సుధాకర్మక ముక్త నిజము సకంబు
మోఁదికొనుచు నుదరతోడమీఁద నున్న, ధవునితల డించి తార రాఘవునిఁ గాంచి.

క. ఒకతోఁ బోరకు వారక, నురుతరమండంబులోన నొదిఁగి యొదిఁగి సం
గరధర్మకోవిదుండవు, ధరణింబడఁ గూల్చితివి విధాత్రుని చెయిదిన్. 163

ఉ. నీసతి సీత నెత్తికొని నిగ్గి జెలంగుచు నేగ రావణుం
డాసురవృత్తి వాసుకి గదారి వధింపక నీవు వాలిఖుం
జేసితి కాలగోచరుఁగఁ జెప్పెడి దేమి యొకండు నేరమిం
జేసి కతం వేటాకనిఁ జేసితి సామ్యము చెప్పినట్టుగన్. 164

క. మిత్రతనూజుఁడు ఘనుఁ డగు, మిత్రునిఁ గా నెంచికొని యమిత్రత్వంబుం
గోత్రరిపుసుతునిపై నో,ధాత్రీశ్వర మాపు టధిక ధర్మము గాదే. 165

వ. అని పలికి యంత నిలువక. 166

క. పాలకునిరీతి నోభూ,పాలక భార్యాసుతులఁ బాపితి విపుడీ
వాలినిఁ జెప్పెడి దేమీ, వాలిని బిడ్డలను గూడి యుదురుదె సుఖిపై. 167

వ. అని పలికి వెండియు ననేకవిధంబులం బలవించుచుండె నయ్యవసరంబున. 168

చ. అదరుచు వాలి యాలిఁ బ్లవగావళి మేదిని వ్రాలి యున్న యం
గదుని మనోహరాంగదుని గన్గొని వేదనఁ పేర్మి గాఢగ
ద్గదిక నెలుంగు రాలుపడఁగా ననియె న్వినఁ జేల చాలన
గదదురపిల్ల నెల్లరకుఁ గాలముమూఁడెఁ జేటు తప్పునే. 169

క. ఇకఁ బుత్త్రసత్కళత్రాదికబంధుసహోదరప్రభృతులవర మగుచుం
దిక నాకుఁ గడచనియెం గుం,దక ధైర్యము నూఁదుఁడీ మనుష్యుల మీరల్. 170

వ. అని పలికి తనవారి నెల్లం గలయం గనుంగొని. 171

ఆ. మున్ను నన్నుఁ గొల్చియున్నచందంబునఁ, దపనపుత్త్రుఁ గొల్చి తదనువర్తు
లగుచు మెలఁగుఁ డతఁడు దగవరి యనుచు నిందించి కాదె చావుఁ దెచ్చికొంటి 172

వ. అని పశ్చాత్తాపపరవశుండై. 173

క. దారం దారను నఖజిత,తార స్మితకాంతిదంతతార స్మణిమం
జీరం జేరం జీరి గ,భీరోక్తుల వగపు మాన్చి ప్రియ మిగులొత్తన్. 174

మ. కొడుకుం గౌఁగిట జేర్చి మోహమునఁ జెక్కుల్ నొక్కి ముద్దాడి యొ
క్కుడుమోహంబున వాలి యిట్లనియె నీకు న్వేడుకం దండ్రి నెం
దోడవై వాడటు తీఱె నిన్నుఁ గనుసంతోషంబు నా కింకటుం
గడతేఱెం గలగాల మెవ్వరికి నేకాకారతం జెల్లునే. 175

క. అని మతిఁ దూఁ దయు నుచితవ,చనముల నూరార్చి బాష్పసలిలోద్గముఁడై
తనయుదుర మిగుల వగ నొం,దు నలి హితసుతున కంగదుం జూపి దయన్. 176

చ. అనుజుఁడ చింతఁ దక్కి పరమాదరణంబున నాదువాక్యము
ల్వినుము మును దుర్వివేకి నయి వేయువిధంబుల నిన్ను బాధవె
ట్టినఫల మీవిధంబున ఘటించె నటుంచుము దాని వీని నా
తనయునిఁ బూర్వమత్కృతవిధంబుఁ దలంపక ప్రోవుమీ దయన్. 177

వ. అని తనయునకుం దగినవచనంబులు వెండియు నుపన్యసించి యొప్పగించి తమ్ముఁ
డా నీకు నగ్రంబునకు రాముఁడ కలం డని నిశ్చలాంతఃకరణంబున రామచంద్రున
కభిముఖుండై. 178

క. కలలో నెవ్వనిపదములుఁ, దలఁచిన నఘచేతి వగుచుఁ దనరుచు నుండుం
గలలోకము లప్పదములు, గలలోకైకనుతు నిన్నుఁ గంటి న్మంటిన్. 179

మ. అని తద్దివ్యపదాంబుజద్వయమరందాసక్తహృద్భృంగవ
ర్తనుఁడై తృష్ణ నిరాకరించి భవహర్తా రామ శ్రీరామ రా
మ యనుచు న్సత్కరుణాకటాక్షమున సన్మానింపు మంచుం దొరం
గె నొగిం బ్రాణము లేనఁ బోర్లుచున సుగ్రీవాగ్రజుం డొక్కటన్. 180

వ. ఇవ్విధంబున సకలసద్గుణశరధి యగు దాశరథిశరపాతపాతితపాతకుం డగునంతటను.

సీ. ఫలము లాకులు దిని దిగంబరతఁ దిరుగు, నట్టివాఁ డారు లేగాడు ట్టిగతికి
ఫలము లాకులు దిని దిగంబరతఁ దిరుగు, పట్టినాచారి యయ్యెఁ దా నపుడు చనియె

వ. ఇట్లు ద్విజరాజనందనుండు ద్విజరాజరాజధానిం బ్రవేశించుటయుం బ్లవంగాం
గనలు నింగి వగుల వగలం బొగిలి రందుఁ దార శతారాయుధఁ దనుం దలంచి. 183

క. భిదురనిభం బగు రామ, ప్రదరం బుదరంబుఁ గాడి పడిపోయితివా
పద రవిసుతుఁ జూర్వఁగ నా, మది నపగతశూర ఘూర్ణమణి యని తలఁతున్. 184

క. ఆహార మెడలి కడు ము, క్తాహారత నివ్వెఱమున నలఁగితె యిచ్చో
నాహా నా బాహాబల, మాహవమునఁ గనటుఁ జిత మయ్యె నకటా. 185

వ. అని మఱియు నతని గుణంబు లగ్గించి పొగడుచున్న సమయంబు. 186

ఉ. రామునియాజ్ఞ లక్ష్మణుఁ డరాతిభయంకరుఁ డాంజనేయుఁ డు
ద్దాముఁ బురస్కరించుకొని తారను దారకుమారకుం గపి
స్తోమము వర్ణన దనని సొం పగుమాటల నూఱడింప సు
త్రామతనూభవున్ హితవిధానముచే దహియించుపూనికిన్. 187

వ. సుగ్రీవుం డంగదుం బురస్కరించుకొని సమస్తవానరసమూహసమేతుండై సము
త్పాటితరామసాయకుం డగు వానరనాయకుం దగ్గఱి దగ్గుత్తికఁ బట్టి యేడ్చుచు
నొకింతసేపునకు ధైర్యంబు చిక్కంబట్టి యమ్ముణపంబుఁ బవిత్రజలపరిప్లుతంబుఁ
గావించి గంధమాల్యాద్యలంకరణశోభితంబుఁగా నొనర్చి చిత్రవాహనంబు నిడి బల
వంతు లగు బలీముఖప్రకరంబు మోచికొనిరాఁ బ్రేతభూపరిసరకాననంబునకుం జని
యుక్తక్రమంబున శిబిక డించి చందనాదికసౌరభపదార్థసంచయంబుఁ గూర్చి
పేర్చి శోకంబునం జిలి పేర్చి యప్పాదపాసై వాలికళేబరంబుఁ జేర్చి యప్రదక్షిణం
బుగాఁ దిరిగివచ్చి శిరఃప్రదేశంబున నంగదప్రయుక్తయుక్త బగు సప్తార్చిఁ బ్రవృ
ద్ధార్చిఁ గావించి విరక్తియుక్తు లాడుచు నవిచిత్రక్రమంబున నగ్నికార్యంబు దప్పె
నంత వానరవధూవిలాపంబు లొక్కమొగిం దిక్కులు ద్రువం బిక్కటిల్లె నందుఁ దార
మనోవల్లభు నుద్దేశించి. 188

ఆ. అతులసుందరాంగయుతుండ వగుచుఁ దార, రతిఁ గరంచి సంగరంబునందు
మారకుమార భస్మ మయిపోయితివె యక్క, టకట రాజమౌళిరుంబకాన్న. 189

క. అని మఱియుఁ బెక్కుదెఱఁగుల, ననిమిషపతి సుతునిఁ గూర్చి యార్చెడు తారం
గొని పంపాతీరమునకుఁ, జని సుస్నాతు లయి రద్రిచరవరు లెల్లన్. 190

వ. ఇట్లు పవిత్రస్నానంబులు గావించి. 191

క. వలయుఁదిలోదకములు ని, శ్చలభక్తి నొసంగి షోడశమహాదానం
బుల నన్నదానములఁ దృ, ప్తులఁ జేసిరి బ్రాహ్మణులఁ గపులఁ దగురీతిన్. 192

వ. మఱియు నవ్వానర ప్రముఖ కుమార ప్రలోక స్థితినివాసకరంబు లగు కరణీయంబు లెన్నియేని నడిపి యనుదిత్యాపన్నోద్ధారం బప్పుణ్యవీథీరంబునఁ గొన్ని దినంబు లున్న యనంతరంబున రవినందనుండు రఘునందన చరణారవింద సందర్శన కందళిత హృదయానందుండై చని. 193

క. అంగదునింగూర్చి ప్లవంగాంగనలం బురికి ననిపి యంగము పొంగా
రం గుముదరిపుసుతుఁడు సర్వాంగాలింగితవసు ధర వలయుం డై. 194

భుజంగప్రయాతము. ప్రణామంబుఁ గావింప రాముండు చంచ
ద్ఘృణామందహాస ప్రకీర్ణాననుండై
గుణాఢ్యుం బవిత్రాత్మ ను న్భానుసూనున్
మృణాళోరుబాహుద్వయిం బ్రక్కఁ జేర్చెన్. 195

వ. ఇట్లు గాఢాదరపూర్వకంబుగాఁ గారవించి కరుణారససముద్రుం డగు రామభద్రుండు పవనతనయానుజులం గనుంగొని. 196

ఆ. వాలిచేతనున్న పాలితంబగు కపి, రాజ్యమునకు నినజుఁ బూజ్యలీల
నావరింపఁ బట్టాభిషేచనశోభనం, బొకండడవు సేయ నేల మనకు. 197

క. అనవిని సౌమిత్రిపవన, తనయు లలఘుతరములజనితనయుండును ద
క్షిణకపియూథపులుం జయ్యన నాతనిఁ జుట్టుముట్టి యతులితలీలన్. 198

ఉ. బాంధవ మొప్పఁ గూడికొని బంధురతూర్యరవంబు లుప్పటి
క్సింధురకర్ణగోళములఁ జిందఱవందఱసేయ నిద్ధగ
ర్వాంధత వానరుల్దమ నల్లనఁ దోడ్కొనివచ్చి రప్పు కి
ష్కింధకు దేహశోభలరుచిప్రతిభానుని భానుసూనునిన్. 199

వ. ఇట్లు దోడ్కొనివచ్చి

క. శ్రద్ధం బ్లవగాంగనలు సమిద్ధగతి నివాళులియ నినజుఁడు సొచ్చె
న్నృద్ధాంతఃకరణుఁ డగుచు, శుద్ధాంతారద్ధసిద్ధశుద్ధాంతంబున్. 200

వ. ఇట్లంతఃపురప్రవేశంబుఁ గావించె నంతకమున్న పౌరులు. 201

ఉ. కట్టిరి తోరణంబు లెసఁగ న్మను మట్టిఁ దోరణంబులం
బెట్టిరి పూర్ణకుంభములు మేదురలీల మృదంగకాహళ
ల్గొట్టిరి పద్మమాలికలు గుమ్మనఁ దావులు గ్రుమ్మరింపఁగాఁ
జుట్టిరి ద్వారదేశముల సూర్యతనూభవుఁ డుల్లసిల్లఁగన్. 202

క. ఫలయుతరంభాక్రముకంబుల నెల్లెడఁ బొందుపఱిచి పునుఁగు జవాదిం
గలయంపిఁ జిలికి కస్తురి, నలికి యుడిరి యాణిముత్తియపు మ్రుగ్గుల్. 203

వ. కిష్కింధయుం బరమశోభనంబుఁ గావించి రథ్యావర్గంబు సమస్త సంభార సంభరితం
బును వారాంగనా నృత్తగీత విచిత్రంబును మంగళ తూర్యరవ సంగతంబును సకల
జననయనానంద కరంబునై కరంబు విలసిల్లుటయు. 204

ఉ. అంతన నంతసంతసమ్మదంబున నంబుజమిత్రపుత్త్రు న
త్యంతమనోహరాంబరనవాభరణాన్వితుఁ బుష్పమాలికా
క్రాంతగళప్రదేశు నొడికంబుగఁ దోడ్కొనివచ్చి తత్సభా
భ్యంతరసీమ పీఠమున నాతనిఁ గూర్చి రమాత్యు లొప్పుగన్. 205

క. చామరము లిడిరి వేల్పుం, జామల కెనవచ్చు ప్లవగచంద్రముఖులు ని
స్సీమాభిరామభూషా, స్తోమ ఝుళంఝుళలు సన్నుతులు సేయంగన్. 206

గీ. తా రాఘవుఁడు కృతప్రతిజ్ఞుఁడయ్యెఁ, గాన నీవును బ్రత్యుపకారపరుఁడ
వగుమనుచుఁ బత్త్రిఁ దెల్పన రుగుదెంచె, మిత్రుఁడా నొప్పెఁ గనితచ్ఛత్రమంత.

వ. పట్టాభిషేకసమయం బాసన్నం బగుడు హనుమజ్జాంబవదాదు లవనీసురసహాయు
లై పుణ్యాహవాచనపూర్వకంబుగా హోమవిధి యథావిధి నిర్వర్తితంబు గావించి.

చ. కలువహారంబు లంబువులు గల్గి భూరిసువర్ణకాంచనో
జ్జ్వలకలశంబు లంటికొని వానరరాజ్యవరాభిషేచనం
బలరఁగ నాచరించిరి మహాగుణశాలికిఁ బ్రొద్దుమాలిక
యష్యౌఘులు రామచంద్రుని దయామృతముం జిలికించునట్లుగన్. 209

క. అమరనవరాజతతికి, సమ్యగ్వరు లవనినాథునిఁ గ్రహాధిక్యతికి న
ర్హము మున్నభిషేకించిన, క్రమమున సుగ్రీవు నఖిలకపిపదమునకున్. 210

క. అభిషేకం బొనరింపఁగ, నభినీతుఁడయ్యె భాస్కరాత్మజుఁడు కపి
ప్రభుఁడగుచుఁ దారకామృధ్యభాగభాగ్యవృతికిరణు నాకృతి నంతన్. 211

గీ. సకలవానరులకు రామచంద్రునకు ముదముగాఁగ నప్పుడ యంగదునకు
విదితమగు యౌవరాజ్యసంపదకు నర్హుఁ, జేసి పట్టాభిషేకంబు సేసెఁ గరుణ 212

వ. ఇవ్విధంబునం గోత్రశత్రుపుత్రునకుం బూజ్యయౌవరాజ్యపట్టాభిషేచనం బాచరిం
చి ప్రాజ్యసామ్రాజ్యంబు వడసి మార్తాండనందనుండు రెండవ చండకిరణుం డనం
బ్రజ్వరిల్లి. 213

ఉ. అత్తతి వానరాంగనలు హారతులీ సచివప్రయుక్తుఁడై
పత్తనపెల్ల వెల్లన సభాగ్యుఁడై ప్రచరించి రాజ్యసం
పత్తిఁ గరంబు రంగిలి నృపాలతనూభవదివ్యదర్శనా
యత్తహృదబ్జుఁ డబ్జహితాత్మతనూభవుఁ డుల్లసంబునన్. 214

క. వినిబద్ధాంజలిపుటితా, ననుఁ డున్నయవినయాభయవినమితశిరస్కుం
డును నగుచు రామచంద్రుం, గని మ్రొక్కె నతండు ప్రీతిఁ గౌఁగిటఁ జేర్చెన్.

వ. అపరిమితానందభరితాంతఃకరణుం డగుచు నతని కిట్లనియె. 216

క. ప్రతినచెల్లించితివి నీవు, ప్రతిహతబలశాలివగుట బ్రతికితిఁ గృపనన్
ప్రతిపాలింపుము ప్లవగ, ప్రతతిఁ బెంపొంతు నీవు ప్రమదస్వాదకన్. 217

చ. అనవినిసంతసించి వలినాత్మజనూనవుఁ గాంచి రాముఁ డి
ట్లను బురికిబ్బొమ్ము శరదాగమనమ్మున నమ్మ ధారుణీ
తనయను వార్తఁ దెమ్ము విదితమ్ముగ నిప్పను వాన కాలమం
దఘ వసింతు సోదరసహాయత నిగ్గిరిగహ్వరంబులన్. 218

క. కర్ణకజనదయనయనో, త్కర్షము వర్షములు వరుసఁ గాఁ గపిసేనా
ఘర్షితభూభాగుఁడవై, హర్షమ్మున రమ్ము కార్తికాగమనమునన్. 219

చ. అనుచుఁ దదాజ్ఞ వానరసహస్రసమేతయుగా మహాముదం
బునఁ బురికేగుదెంచి కపిముఖ్యుఁడు భాస్కరనందనుండు త
జ్జనకసుతాగవేషణకుఁ జాలినమర్కటకోటిఁ బిల్వఁ బం
చి నిఖిలమిత్రపుంగవవిశిష్టసహాయము పెక్కు నొందెయున్. 220

క. రమణీమణియగు తారా, రమణిఁ బ్రియుండగుచు భాస్కరసుతుఁడు మెఱసె
న్రమము నధికభూషణ మనో, రమఁ గూడి ప్లవంగరాజ్యరమ నధికృతుఁడై. 221

వ. ఇట్లు సంప్రాప్తమనోరథుండై మహాసుఖంబు లనుభవించుచుండె నంత నక్కడ
రాముండు సౌమిత్రీద్వితీయుండయి ప్రవర్షణగిరిబిలంబుల సీతావియోగసాగరం
బు నిస్తరింప నుపాయంబు గానక సంతప్తచిత్తుండై యుండు నంత. 222

క. కాలమునఁ దోఁచెఁ దొలకరి, కాలము నిబిడీసకాళికాకాలము భే
కాల మతిరిక్తశైత్యము, నూలము పాంథజనములకు శూలంబగుచున్. 223

క. ప్రాఙ్మార్గగతబహుళము జల, ముఙ్మాలాపిహిత ముగతమోమయము చతు
ర్దిఙ్మాలిన్యము చరదహి, భుఙ్మార్గము వర్షబునువు పాలుప్రవహించెన్. 224

చ. ప్రబలివలాహకంబులు నభంబున ఘూర్ణిలుచుం దటిల్లతా
ప్రబలత లోక మెల్లఁ దిమిరస్థగితంబుగఁ బల్చుచున్ బ్రదే
శబలభిదుగ్రచాపవిలసత్స్థితియొప్పఁగ వృష్టిఁ గల్గఁజే
సె బహులభూమికోటులఁ గృశింపఁగఁ జేసినతాప మాఱఁగన్. 225

క. పెనుమిత్త్రిది పల్లంబిసె, యనిజనముల కేర్పరి ప నవశింబుగ వృ
ష్టి నిరంతరధారాపాతమున భువనంబు భూమ్యవకము యను మ్యెన్. 226

గీ. పాంథకలహంసహృదయనిర్బంధకంబు, సమితనాగకుమారభయప్రదంబుఁ
గాఁగ నెంతయుఁ గేకికేకారవంబు, గల్గె నెల్లెడఁ బర్వతాగ్రంబులందు. 227

వ. అట్టియవసరంబున

చ. అతులితరీతి గోత్రికి హర్షము వృద్ధి నొసఁగుచుండఁగా
సతి రమణీయబాలతృణ మంతట నంతయు నొప్పుమీఱె సం
తతకనకాభ్రవర్ష వితతస్ఫురదంబులసత్ప్రవాహసం
గతముగ భూతధాత్రి కురుఁగాత్రికి ప్రాఁకుడువట్టెనో యనన్. 228

క. కమలాకరములు నిండియుఁ, గమలంబులు దెలిపెఁదూలి కమరెఁ గమలినీ
రమణుఁడు తిమిరపిహితుఁడై, సముదం బెడలి లోకశోకం బద్వోరన్. 229

గీ. వసుమతెల్లను గిల్లికావనములయ్యె, భువనమెల్లను సంపూర్ణభువనమయ్యె
నభ్ర మభ్రమయంబయ్యె బ్రమయగను, శిఖివారిదప్రావృడాగమమునను. 230

శా. ప్రాచీనవ్యాంబకదీప్తి గర్జితరథాంగారావతుం బ్రస్ఫుర
ద్వ్యాదశ్శోణిత మింద్రగోపధనుద్ద్యోతాస్త్రకుండలం బస
చ్ఛ్వాదోమేదము వర్షబిందు లసదస్థిం బభ్రమాతంగము
న్నొక్కనీభూత సమస్తభూతముఁ బతన్మౌక్తాసిలేశంబునై
శోధింప బడె వానకాలము రణక్షోణీశుఁ బ్రక్రీడతన్. 231

ఆ. అఖిలభూతకోటి కాహ్యాయనంబగు, నట్టివానకాల మగుడఁ బుడమి
పట్టియగఁడు రామభద్రుండు జనకాలి, దగుపి రాలెఁదూలి తాల్మిమాలి 232

వ. తమ్మునిఁ గనుఁగొని.

గీ. లక్ష్మణ తటిత్ప్రభాప్రభాలక్షితంబు, మేఘనిర్ఘోషఘోషసమ్మిశ్రితంబు
నతులరుచిరుచిమీర సమాశ్రితంబు, నైన యీకాల మధికభయంబుగాదె. 233

క. పగిపిడుగులజడికంటెఁ, గడు బెడిదము లిమ్మెయూర కంఠధ్వానముల్
విర్విడి విసదారులు మెసపన, వడిశిసుదిసెంగనె యెట్టిరంతలఁ బడినన్. 234

క. అని వటియు స్వామి మనుజుఁడ, పెనఁగితిఁ బ్రావృట్ప్రయోదపిహితములగుచు
దిక్కుల దుర్దినములుగా, కనఁగా సుదినంబులెట్టులగుఁ బాంథులకున్. 235

క. అతఁగము నాకుస్మరపు, చాతకనినాదమరలెఁ జాపమధికముఁ జేసెం
గ్లేశవినాశని జనక, క్ష్మాశసుతం బాసియుండి కృపణుఁడ నగుటన్. 236

వ. అని మఱియుం దద్వియోగకృశానుయోగసంతప్తమానసంబగు మానసంబుచు స్వామి
శ్రీహిఠకఛనరచనామృతంబునం దనుపు మంచునంతం గతిపయదినంబులకు. 237

సీ. ద్యోధునీనిర్మలపాథోంతరస్ఫురితఫుల్లపుండరీకషండంబులనఁగ
వ్యోమకేశునిజటాభ్యాసభాగంబులం బూసిన వెలిబూది పూఁతలనఁగ
ఖచరులు దడివోవఁగా నాకసంబున నారఁగట్టిన తెలిచీరలనఁగ
దొలుకరిఁ జీవనలమానసముఁ బాసి పఱతెంచు రాయంచ బాలలనఁగ
గీ. మాఁచుపగవాని గర్భీకరించినట్టి, నింగిజవరాలిగండపాండిమములనఁగ
జకితవాతఃజాతసంజాతపాండు, రాభ్రములు మించెఁ దచ్ఛరదాగమమున. 238
గీ. భూసతీ స్తనగిరులము న్బూసికొన్న, లలితకస్తూరికాదంబు దొలఁచిఘనని
తాభ్రయోజితచంద్రంబు దలఁచెననఁగ, నలరెను సితాభ్రము ల్పూర్వతామ్రములను. 239
క. అడఁగె న్భేకంబుల రొద, లడఁగె న్మేచకంబు లంచ లబ్బవనములం
గడఁగె న్విఘుండు శరములు, గడఁగె స్మరుఁడేచి విరహిగణముల నెఱుకన్. 240
చ. కలువతేఁ దొల్లితీరములఁ గాచి భూయుతకోటిఁ గూల్చి త
త్కలుషతనిట్టులయ్యెనని గాసదు తెంతయు నిర్మలంబులై
వెలవెలఁబాఱఁజొచ్చె నది వింతయు నంజన దెట్లుఁ గాంచనో
ర్వులుగలవారికిన్ ఘనతయొప్పునెట్టులొ గర్వఁ బాడియే. 241
వ. అంత. 242
ఉ. దక్షిణగాములైన జలదంబుల కొక్కెడ ధారావరుంబు ప్ర
త్యక్షముగాఁగ స్రుక్కెడుఁ బ్రభూతము మాసినవో యనఁగఁ బ్రా
గ్దక్షిణభాగమందున నగస్త్యమహోదయమైన మేఘమా
లాక్షయమయ్యె నంబర మహార్నిశమొప్పె శరత్సమాదృతిన్. 243
సీ. మఱియుఁ దచ్ఛరదాగమంబున నంతరిక్షము వోలె రాజహంసలఁ బెనంగి
పక్షిరాడ్ధ్వజభూరివక్షఃస్థలము వోలె లాలితకమలాకూలమగుచు
ధర్మాభిరతసభాస్థానంబు వోలె నలక్షితపంకకలంకమగుచుఁ
బ్రమథనాయకునిశిరఃప్రదేశము వోలె విమలభాసురనదీవిహితమగుచు
గీ. డంబుమీఱెడు చంద్రమండలము వోలె, నధికతరచారుకువలయహర్షమగుచు
నట్టిజలదాంతసమయసమాగతప్రపంచిత్రతరపాత్రశారదరాత్రులందు 244
క. వెగవరి లోకేశుఁడు త, స్కరజారవ్రజములనెల్ల చలిచీకులపై
నురుగతిఁ జల్లినమ్ముగ్గను, కరణిఁ గువలయానుమోది కౌముది ప్రబలెన్. 245
ఉ. అట్టిశరన్నిశన్ హిమకరాతప మాత్మకు నార్తిగూర్పఁ దోఁ
బుట్టువు కేలువట్టి రఘుపుంగవుఁ డాలి విరాళిఁ దూలి న

స్ఫుట్టులికింపఁ జొచ్చెఁ దిఖికరు లిస్మరవారిజారులై
పట్టుఁగ బ్రాణముల్వెడుతుఁ బ్రాణము లేటికి నీకఁ బాసితిన్. 246

వ. అనిపలికి. చంద్రోపాలంభనపరుఁడయి లక్ష్మణుం గనుంగొని 247

క. ఇతఁ డమృతకిరణుఁడే కాఁ, డతివిషముఁడు గాకయున్న నను జూఁడ దారా
యుతుఁ గానిన్నఁ దారా, న్వితుఁ డేఁచం దగునె రామినీచరవృత్తిన్. 248

క. తగ నెందుం గువలయహితుఁ, డగు రాజుకళాప్రపూర్ణుఁ డగుఁ గాక కడుం
దెగనిర్భ్రకళ్ళ మ్ముల విబుధ, గురుగ్రీష్మి కగుఁ గాని తప్పక నెచెపుమా. 249

క. అకలంకుఁడ సన్మార్గుఁడ సకుటిలుఁడనటంచుఁ బొంగు నమవసఁ గ్రుంగు
న్నకలంకుఁ డసన్మార్గుఁడు, సకుటిలుఁడుం గాక్షగఁ డితని దండనెలుఁగమే. 250

వ. చీనిరాకపోకలు జనంబులెఱుఁ గరే యని వెండియు. 251

ఉ. ఈతఁడు చోరకోటికి ననిష్టుఁడటందురు కొంద తీతఁడే
ఘాతయొనర్చెఁ బాంథుల నకారణ విమ్మిహిరాంశుఁ డెంతయు
ద్యోతకుఁడంచు లోకములు దూఱఁగ నించుక సిగ్గునొందఁడా
పాతలపోయఁగార్య్యఁడగు నాతఁడు లజ్జ నెఱుంగఁడేకదా. 252

వ అని యివ్విధంబున. 253

క. వనజారిదూఱి మీఱిన, జనకసుతావిరహవహ్ని సమసిద్ధృతి న
మ్మనుజేంద్రుఁ డంతఁ గఁదన్నుని గూర్చి విశేషరోషపూరితముఖుఁడై. 254

క తుంటరులఁ జిలుకతేజియు, నంటినఁ గుసుమంబుపూవుటమ్ము లెవరికిం
గంటఁబడని సచివుఁడు మఱి, కొంటె నుతాటికంటిమంటఁ గ్రాఁగిననీకున్. 255

క. అట్టివిలుకాఁడ వీవే, నట్టుల విరహిజనహృదయపాటనమునకుం
దిట్టవయితి వూహింపఁగ, నిట్టిని గాదే విధాతృకృతచిత్రంబుల్. 256

చ. కటకటపూపుబాణములఁ గమ్మని విల్లునఁ దాల్చి యిట్టు లే
రటనిటుఁ ద్రిప్పుమి స్మరి సహోయత నెంతయు దర్పకుండవై
చటుల దపంబొనర్చుచు ధరత్మజుఁ బాసిన రాజవాళిపైఁ
బటుగతి నేలపోయెదవు భస్మముగాఁగల కంబకాగ్నిచేన్. 257

వ అని పలికి నట్టూర్పునిగుడించి. 258

క. తమ్ములశోకమ్ములుఁ గుం, దమ్ములు నంపమ్ములగుచుఁ దనరారెడుచూ
తమ్ములనేయుట నసుఁ గుము, దమ్ములనేటుం మటులైనఁ దనువుఁ దొఱఁగుదుకన్.

క. అనిపలికియు నివ్విధంబున, వనజారిన్ దూఱిదూఱి వసుధేశుఁడు మె
ల్లనిచల్లని గాడ్పుఁ జొ, ల్లఁ దాఁకున కోమపకఁ జెఱంబుటిపలుకున్. 260

చ. అనిలుఁడ విన్ము నిన్ను హరవాంబు ననంతుఁడు పట్టి క్రింగ నా
తనిజఠరాగ్ని నించుకయు దగ్ధము గాక తదాస్యనిష్ఠ్యుగ
ద్ఘృణవిషవహ్ని తోడువడఁగా విగహిప్రజకుప్రకాననం
బనయాతనేర్చి పేర్చెదు దయాపరిహీనుఁడ వుగ్రమూర్తివై. 261

సీ. ఘనజాలములనెల్ల గాసి సేయుచు ర్చెద వొకచోటఁ గాదు నీయునికిపట్టు
జనులెల్ల నిను గ్రభంజనుఁడని పలుకుదు రెట్టివారలనైన నెదిరికొందు
వంతకుదెసనుండి యరుగుదెంచెదు చలపట్టి రహస్యంబు బైటనిడుదు
వుగ్గులకడుపలనుండి వచ్చెదు వరతరుఫలంబుల నరులఁద్రోతు

గీ. వాతిపోయెదు విపులాగ్ని వాఁడనీవు, బీదవారలఁ గనుఁగొన్న బిట్టునేతు
వట్టినిన్నఁ బ్రాణుఁ డనిరంక, బాసనుండేమి చతురాస్యుఁ డరసిచూడ. 262

వ. అని వెండియు బహువిధప్రలాపంబులు గావించుచుఁ బురోభాగవిశాలారుణకిసాలర
సాలసాలాగ్రంబునం గండుమీఱెడు కీరకిశోరంబు నవలోకించి సంభ్రమితాంతఃకర
ణ యగుచు నిట్లనియె 263

చ. అలరు ఫలోపభోగము నహోయనవరతము దనర్చు ను
జ్జ్వలనిగమాంతవాస మహాస్తకలాయత నొందిరాముని
గలుగుట ప్రాణిహింసనము మానుట యిట్లఖిలార్య మెంతయుం
గలిగినయోశుకద్విజ ముఖ్యబున రాగముఁ బూను ట్యాగమే. 264

చ. అనుచు విరలిందూలి తనయాలికచాలివినీలిమంబువో
లినవధలిట్ట్రలంబు లుఱలీలసుగనము విస్తరించుచుఁ
ఘనతిరాలతాంతపద్దుకల్పితడోలికల న్నమీరణుం
డనుచెలియాంచనాఁగఁగని యాఁకఁడు సీతఁ దలంచి యార్తుఁడై. 265

క. సీతాయుష్మద్వ్యాహారో జ్జాతనలవెట్టు నాకుఁ జల్లాటుభవ
చ్ఛీతానపమారుచి, స్ఫీత కటాక్షేక్షణాభిషేకము లేవిక. 266

క. అళుకొందుక మరుఁడు కైదువ, జళిపి చెడనట్లు నీ సాలక్ సాలం
బలికెడుచిలుకను నీయం, గళవళమందెక్ మనంబు కావందగదే. 267

క. అంచారె నెయ్యమనో, లలనా యొక నిముసమున దలంపక మఱవం
గలనా కుకవరకల, కలనా దిమకిపుడు వచ్చెము గలుపఁగఁదోచెక్. 268

వ. అని పలికియుం దదీయవియోగంబు సహింపక. 269

ఉ. తావులు గ్రుమ్మరించెడు లతాభవనంబులఁ దూఱి వచ్చు గ్రొ
మ్మావుల నీడకేఁగు నట మానికొలంకులఁ జేరఁబోవు న
చ్చోఁ జొచ్చి వెడలుం బరిస్ఫురితసూనరజంబు గలందు మేను సీ
తావిరహార్తి రాముఁ డొక తావునఁ గాల్నిలువంగ నేరమిన్. 270

వ. పరితాపంబు వొందుచుఁ బరిభ్రమించుచుఁ బరవశత్వంబు నొందుచున్న నుచితవచన
శిశిరోపచారంబులం గొంత సేదదేర్చె లక్ష్మణుండు. 271

ఉ. ఏల పరిభ్రమించెదు మహీశ మహాశనికల్పతావకా
భీలశరావలీజ్వలనభీమశిఖోష్ణసహిష్ణు లెవ్వరి
ల్లాలువు సత్యరోషగిరిపాలురు గా రటులైన సాధ్వి
బ్బాలలనావధూమణి నృపపుంగవ ముందఱ దెచ్చియుంచరే. 272

ఆ. అంతయేల యినజుఁ డాంజనేయాంగద, జాంబవత్ప్రముఖ సారువాచర
భల్లుకోత్తములను బటుగతిఁ బిలిపించి, సీతవెదుక నాజ్ఞ సేయుమన్న. 273

చ. అనుటయుఁ గ్రోధశోకవివశాత్ముఁడు రాముఁడు లక్ష్మణుం గనుం
గొని కనుఁగొంటివే ప్లవగకుంజరు వాలి వధించి తన్మహా
ఘనవిభవంబు లిచ్చుటయుఁ గైకొని దుర్మదమెక్కి నింతయుం
న్మతిలఁ దలంపఁడయ్యెను రమాపతి గోఁతుల నమ్మఁ జెల్లునే. 274

క. అనిపలికి మఱియు నతఁ డిట్లనుఁ గిష్కింధాపురమున కరిగి యతఁడు భూ
తనయాన్వయఁ బూనుట మదిఁ, గని సైఁపము నకయూన్న ఖండింపవలెన్. 275

మ. అని యిట్లాడినయా రయంబున సుమిత్రాత్మభవుండు వేగి కాం
చె నభోల్లేఖితశాఖిశాఖిఫలరసస్వీకారసమ్మోద
త్తరశాఖామృగజాలకోత్కరయుతాక్రాంతోరుకాంతారము
న్ఘృణిస్ఫారజితాంధకారమును గిష్కింధాపురీద్వారమున్. 276

వ. కని చేరంబోవు నవసరమ్మున నచ్చటి ప్లవంగపుంగవులు లోన. 277

మ. అహిమాంశుండు మహానురాగముఁ బుత్త్రాలోకనాపేక్ష ని
మ్మహిఁ గేతెంచెననంగ నొప్పెడు జగన్మాన్యుం డనంతాభరో
ద్వహశౌర్య తసమర్థుఁ డీతఁడని తత్సౌందర్యగాంభీర్యస
న్మహిమాలోకనదర్శనంబులను సంభ్రాంతాత్ములై చెచ్చెరన్. 278

క. చని సుగ్రీవుం దారా, వనితాప్రియుఁ గాంచి మ్రొక్కి వానరవరు లి
ట్లని రోదినవాయకమణి, వినుమొకవిన్నపము విన్నవించెదము తెలియన్. 279

ఉ. వాసవతుల్యుఁడు న్విబుధవంద్యుఁడు శక్రధనుఃప్రకాండబా
ణాసనపాణి గోపురసమాగతు నొక్కనిఁ గాంచి యెంతయుం
ద్రాసము నొంది యాతనివిధంబు సమస్తము నీకుఁ దెల్ప వ
చ్చేసినవాఁడ మానసముఁ బ్రసిద్ధప్రశాంతముగాఁ దాయెగా. 280

వ. అని పలికి రందుఁ గొందఱు. 281

క. వినుము మును మనవాలి దుర్వినయమున మహేంద్రసుతున నీ యమిత్రకులధ్వాం
సమూర్తికి వేఁడుఁగలుగ, దనఘు యతనికం బెంక్రోధ మధిక మితనికిన్. 282

క. అన విని సుగ్రీవుఁడు శివ, మను మనలక్ష్మణుఁ జేత దమ మనుజేంద్రుఁడు తం
పిన రానోపున్న నే, మనమున యునును ససంభ్రమాయత్తుండై. 283

వ. తారాసమేతంబుగా నెదురు వోయి భయభక్తియుక్తిం బ్రణామంబుఁ గావించి
యుచితరీతి సమకట్టిన యర్ఘ్యపాద్యంబులం బరిగ్రహింప నొల్లక రఘునందనుండు
రవినందనున కిట్లనియె. 284

చ. అడవి మెకంబు లెల్లను సహాయముగాఁగ రఘుప్రవీరుఁ డ
య్యెడ విపులార్తిభారము వహించుటఁ దాలిమి దూలియుండ ని
య్యెడ విభవాతిరేకమున నీవు దలంపఁగ వైతి మమ్ము ని
య్యెడ విపినాటు యూస్కఁ దమ కిష్టుఁడు నాఁ జనదెట్టు లేకికన్. 285

క మా యన్న దుర్గమునం డగు, మీ యన్న వధించి రాజ్య మీఁగొని జనత
న్మాయన్నఁ దలఁపవైతివి, మీ యన్నం గూడ బుద్ధి మిగిలెనె నీకున్. 286

క. అని యిట్లు పలికి తారావనితాప్రియవచనరచనవత్సలుఁ డగు న
మ్మనుజేంద్రనందనున కిట్లనియె సుగ్రీవుఁ డుచితమగు వినయమునన్. 288

ఉ. ఇంతకుమున్న వానరుల కెల్లను నాజ్ఞ యొనర్చినాఁడ వా
రింతకు నంతకుం బుడమి యీనినకైవడి నేఁగుదెంతు ర
త్యంతకుతూహలంబు మది కయ్యెడు నూరక మాకు మండఁగా
వంతకృతఘ్నవర్తనుఁడ నయ్య తలంపును డింపు మగ్రతన్. 289

క. ఏ వచ్చి మిమ్ముఁ జూడం, గా వేడుకనందుచుండఁగా నియ్యెడను
న్నీవ యరుదెంచినాఁడవు, కావునఁ బోవుదము కృపనిక డెరువుగమున్. 290

వ. అని తత్తఱంబుగా నుత్తరం బిచ్చి యత్తరణికులాధిపుని చిత్తంబు మెత్తపడం జేసి
యుత్తలంబు దక్కి యత్తరుచరోత్తముండు వెండియు. 291

క. ఏనైన వచ్చెదు ప్రణ్యాము, గాన నటులుగాన నుచితగతి నెంతయు స
న్మానంబుదోఁప నాకు, న్మానవపతికి న్సమాగమంబు నడపుమీ. 292

చ. అని పదివాలిఁ దోడ్కొని యహర్పతినందనుఁ డావమారుతోఁ
జనియెను రాముని బ్రథితశాత్రవగోత్రవిరామునిం గనుం
గొని యటు లేగి రాఘవునకుఁ హృదయంబునఁ గ్రోధశాంతికై
మును మును లక్ష్మణుం గనిచి మోదముతో నతిఁ దట్టొనర్పఁగన్. 293

వ. మోడ్పుఁగేలు ఫాలంబునం గీలించి. 294

క. పదపడి నెపకుతుకము తత్పదపద్మంబులకు మ్రొక్కి ప్రస్తుతి సేయఁగ
సమ్మది యుదరు మండ నప్పుడు, దయ్యాదిత్యసమానముఖుఁ డొయ్యనఁ బలికెన్. 295

క. శాంతగుణాకర చతురా, శాంతంబుల నున్న యాద్రిచరముఖ్యుల నే
నింతకుమును పిలిపించితి, సంతోషము నొందు మిపుడ చనుదెంతు రనన్. 296

వ. సీతాదయాళుం డగు రఘునందనుండు మహాసంతోషంబునం దపవనందనుం దదమాత్యులం
గనుంగొని కనుఁగొనలఁ గరుణారసంబు జాలువాఱ వారలం గలపికొనియుండె
నంతం గతిపయదినంబులకు. 297

శా. లాంగూలోచ్చలనోదితశ్వపనలీలాధూతధారాధరో
త్తుంగుల్లాంగలవీక్షుదప్పురి లధికోద్యుక్తు ల్లసింహప్రసహో
ద్భీలాంగు ల్నఖరాయుధోద్ధతులు నిర్భీతు ల్చతుర్దిక్పథో
లాంగూలోత్తము లేగుదెంచిరి మనోల్లాసంబు సంధిల్లఁగన్. 298

వ. మఱియును. 299

క. దాశరథులకుం గిష్కింధేశునకు న్సాంతపం బహింతనొందం
గీశులు సనుదెంచిరి నానాకేశసమానబలు లవని యానిశరణిన్. 300

క. గిరినిభుఁడు గధమాదనుఁ, డరిపంకజమిత్రకుంభి యనుగ్గజుఁడు
న్హారిక్రముండు కేసరి, యరుదెంచిరి ప్లవగసైన్యులై వేర్వేఱన్. 301

సీ. అపరిమితాద్రిచరానీకములు గొల్వ, నరుదెంచెఁ గుముదాఖ్యుఁ డనునతండు
కొలఁదివెట్టఁగరాని కోఁతియూఁకలతోడ, నరుగుదెంచెఁ గవాఖ్యుఁ డనునతండు
గణుతింపరాని వృత్తుచరభటాలిఁ దోడ్కొనివచ్చెను శరభుం డనునతండు
లెక్కయిడఁగఁజాలలేని వానరులతోఁ, జనుదెంచె వడిఁ దారుఁ డనునతండు
గీ. లలి వసుఖ్యాకకీశబలసహితముగ, నర్థి నేతెంచెఁ గుంజరుం డనునతండు
నరయ నంతింత యనరాని తరుచరాళి, తవరఁ గనుపట్టెను పనసుం డనునతండు. 302

క. వివిధవిపినాటసైన్యపరివృతులు నరిమథనులు నపరిమితబలులు వ
చ్చి విడిసిరి వినతమైంద, ద్వివిదులు నలనీలగంధదధిముఖప్రముఖుల్. 303

చ. అతిబలు లుగ్రవేగులు మహాశనికర్కశదీర్ఘబాహు లు
ద్ధతతను లన్యసైన్యవిపినశ్వసనాకృతు లిద్ధకేసరీ
శతబలులైన వృక్షచరసైనికు లెంతయుఁ దన్నుఁ గొల్వఁగా
శతబలి వచ్చెఁ బద్మహితసంభవు పంపిన పంపొనర్పఁగన్. 304

క. నల్లనిమేనులు నెంతయుఁ, దెల్లనిమోరలును గల్గి దిశ లెల్లను భే
దిల్లఁగ బొబ్బలు వెట్టుచు, భల్లుకములతోడ జాంబవంతుఁడు దోఁచెన్. 305

క. మానవనాయక భాస్కరసూనులకు స్సంతసంబు సొంపువహింపం
గా నేగుదెంచెఁ దరుచరసేనలు దనుఁజుట్టిరా సుషేణుఁడు కడిమిన్. 306

క. అద్రులఁ గనకాద్రిసురల, రుద్రుఁడు తారకల హిమకరుండును బోలె
న్భద్రం బగుగపిసుభటసముద్రంబునఁ బవనసుతుఁడు ముఖ్యుం డయ్యెన్. 307

క. లలితవర్ష బిందుతారాతతికిం బరమాణు సైకతలవంబులకు
న్మితివెట్టుఁగాక నక్కపివితతి న్లెక్కింప విధి యధిఁబడరున్నన్. 308

వ. ఇవ్విధంబునం గట్టాయితం బగువనచరచమూసమూహంబు సముద్రజలంబులం బుడిసిలింపను, బ్రహ్మాండభాండంబు వగులింపను గులాచలంబులు విసరివేయనుం జాలి కయ్యంబునకుఁ గాలు ద్రవ్వుచుండె నటియును. 309

క. అనుపమతరవారిసేనావననిధి ఘననీలగజగవయశరభనిశా
తనఖరకేసరివేష్టనమునఁ బనసతరక్షశ్సుతుఁ బొలిచెన్. 310

వ. భుజబలాంగదుం డగు నంగదుండును విపులకపిసేనాసమేతుండై సేనాముఖంబునకుఁ గన్నాకై నిలిచె నట్టియెడ. 311

ఉ. అక్షులకుం బ్రియం బొదవ నుద్ధతిప్లవంగమసేనఁ గాంచి రా
మక్షితినాథుఁ డాదరసమగ్రుఁడు భాస్కరపుత్రుఁ గాంచి ప్రా
గ్దక్షిణపశ్చిమోత్తరపథంబుల జానకి రోయ నెంతయుం
దక్షుల ఋక్షవానరులఁ దప్పక యిప్పుడె పంపు మిప్పుడున్. 312

క. అనవుడు నవప్రసాదం, బనఘ యటులుచేయువాఁడ నని కపిసేనం
గని పొంగి జనకజావిచయాంతిత్వరచిత్తవృత్తి నర్కజుఁ డంతన్. 313

క. వినతు స్వనతాసుతజవ,వినుతుం గని నీవు నూఱువేలప్లవగులం
గొని నేర్పునఁ దూర్పుదెసం, జని జనకజ వెదకిరమ్ము చయ్యన నెలకున్. 314

మ. అని దిగ్దిక్కల భూరిభూభృదురగోష్ఠారామవల్లీగుహా
ఘనగంభీరసరిత్ప్రవాహములు వేర్కొం దేటతెల్లంబుగా

నిజముం దాశరథి యీ కెఱింగి వింతుం డేగ స్వడిం బూర్వది
గ్వనితాకర్ణపుటప్రపాట విరావాపూర్ణసైన్యాఘుృఁడై. 315

వ. తదనంతరంబున. 316

చ. అనిలసమానవేగు ననిలాత్మజు నాత్మజసన్నిభుం గనం
గొని రఘువంశశేఖరులకుం దగ నాతనిఁ జూపి వారి కి
ట్లనియె దృఢవ్రతుండు జతురాగమ వేదియుఁ గామరూపకుం
డనిలసమానవిక్రమవిహారి మహారివిహారి యారయన్. 317

సీ. కనకాద్రి మెచ్చ దీతని ధైర్యరమ మించు జడదారిదొరకుఁ జేపడియె ననుచుఁ
దపనుని మెచ్చ దీతని తేజ మెక్కుల మొకరీతిగా నుండ నోపు ననుచు
నుదధిని సరకు సేయదు వీనిగాంభీర్య మలవడఁ దనకయు చేఁ గలఁగె ననుచు
నీమహామహుఁ డవం బీఁదఁ గా దను ది యుదువ నోరయుమున గోప దనుచు

గీ. నీకటునితాల్మి భూతధాత్రీవనిజను, గేలిఁ గావించుఁ జతుర్ప్రకృష్టభార
శమన మొదఁ గోరి యొక్కొకసారి బ్రహ్మ, విష్ణురుద్రాదులకు మొఱవెట్టుననుచు.

క. అంతియకా దీతఁడు తనకాంతి మనంబుల జయించెఁ గంతుని గోరి
కాంతునకు యగు నీహనుమంతుఁడు ధృతిమంతుఁ డంశుమంతుఁడు కాంతన్. 319

ఉ. చాలు నితండొకండ కలశేంద్రుగ్రహవంబులం దిశా
పాలపురంబులు న్వెదకి భామిని సీత నెఱింగి రా యశ
శ్శాలి మహాత్ము నీతని వెస న్నియమించు నవార్యగంధిస
త్తూలవహీంద్రభూరివాహినీకుంజముల స్మహీపుత్రి రోయఁగన్. 320

వ. అని పలికి కరపలిగా దిలిపట్టి గౌఁగిటం బట్టి సస్నేహంబును, సబాంధవంబును,
సగౌరవంబును, సవినయంబును సాదరంబును గా నతని కిట్లనియె. 321

క. అతిబలకపిసేనా పరివృతుఁడ వగుచు యూవ్యాదిశకు వే చని ధద్దీ
క్షితధరణి వెదకి రమ్మా నహితనూజ న్నీవ పరమ హితుఁడవు నాకున్. 322

చ. అనవుడుఁ బొంగి నింగి నొరయుం దనవాలము వెంచి భానుజ
న్మునకు సరేంద్రసూనులకు మ్రొక్కి మహామతి యద్ధ వారి కి
ట్లను ననిలాత్మజుండు జనకాత్మజఁ గన్గొని వచ్చువాఁడ నం
బునిధిఁ గడాచియైనను జము న్వదలించియు నైనఁ దెచ్చెదన్. 323

అని పలి. 324

ఇత్తఱిణము దక్షిణమునకుఁ దరలనన్న, వానరుఁ గన్గొని రాముఁ డత్యంతహృష్ట
చిత్తుఁడై నిజకార్యసంసిద్ధి యతని, వలన నగునని తలఁచి యాఘునుసతించె. 325

క. మాసక వెండియు నప్పర, మాసనుతుం బొగడి రామమహీనాథుఁడు ప్ర
జ్ఞానిధి జనకజకుం బ్రత్యజ్ఞానార్థం బంగుళీయకం బొసఁగుటయున్. 326

వ. స్వామికార్యధురంధరుం డగు గంధవహనందనుండు గంధగజంబు తరుణకిసలయంబుఁ బరిగ్రహించు చందంబున నయ్యంగుళీయకంబుఁ గరంబు రాగంబుమీఱం దత్క్షణంబ దక్షిణకరంబు సాఁచి. 327

క. కొని వారివాక్యముల నూఁ, కొని వానరసమితిఁ గూడికొని వారల వీ
డ్కొని దక్షిణపథముం గై, కొని యేగె నొక్కెడ మలమికొని హెచ్చింపన్. 328

వ. ఇట్లనిలనందనుం డనంతసత్త్వసంపన్నులగు నల నీల గజ గవయ గవాక్ష గంధమాదన దధిముఖాంగద జాంబవదాదిమహావీరపరివృతుండై యెల్లవిధంబులం బుడమిపట్టిం గనిపట్టి వచ్చుటకై ప్రతిన వట్టి చనియె నంత. 329

ఉ. ఆదట నున్న యున్నతమహామహిభృత్పరిసరంబు ల
త్యాదర మొప్పఁ దెల్లముగ నాతనికిఁ జూపించి భీమసం
పాదిప్లవంగసైన్యము నపారముఁ దోడ్పడఁ బంపె నాప్రతీ
చీదిశ సీతఁ జూడఁగ సుషేణుని వైరివనీకృశానునిన్. 330

క. అతనికి నొకమాసంబు, న్మితివెట్టి తదనంతరమున మిహిరసుతుఁడు ద
గ్గతపర్వతగహనాదులు, వితతమతిం దెలిపి రామవిభుఁడు నుతింపన్. 331

క. ఒక్కొకఁడ చాలి నాలుగు, దిక్కులు వెదకంగఁ జాలు ధీరులఁ గపులం
బెక్కండ్రఁ దోడుచేసియు, దక్కుత్తరంబునకు వా శతబలిం బుచ్చెన్. 332

వ. అతండు నొక్కమాసంబునం జనకతనయాన్వేషణంబుఁ గావించి మరలివాఁడై చనియె నిట్లు. 333

క. కాష్ఠామాత్రమునఁ జతుః, కాష్ఠావిచయనసమర్థగతులు కపివరుల్
స్పష్టాహంకృతు లెసఁగఁ గ, రిష్ఠాత్ములు చనిరి గహ్వరీసుత నరయన్. 334

వ. ఇట్లరిగి. 335

క. తరుచరవర్యులు మునుముగఁ, దరుణిం ధరణీతనూజఁ దడవిరి మిగులన్
దరుల నదీనదంబుల, దరులం దిమిరప్రగాఢతరులం జరులన్. 336

సర్వలఘుసీసము.

వెదకియుఁ దరుచరులు మసలక యవనిజ వెదకఁగఁ దొడఁగిరి వివిధగతుల
బిలములు మొకములు మెలఁగెడు సెలవులు బలుఁగులరుతములఁ బొదలుపొదలు
నురువులఁ బొరువులు పలలును శిలలును బొలములఁ గొలఁకులఁ బులినములును
బురములు నుపవనములు నిలుకటములు నహులవివరములు గహనములును

గీ. మనుజులు దపములుగలిసెడువనములను శబరులయునికులఁ దలిరుఁబరఁగులతలు
నటజములు నవటములు బహుళశిఖరము, లపరమితభయదకరము లగుతలములు. 337

వ. ఇట్లరయుచు వెండియు. 338

ఉ. భానుసహస్రచారుతరభానుపరిస్ఫుటధాత్రి నీఁగ కా
లూనిన యంతవట్టయిన నూనముఁనోఁదక యుండునట్లుగా
జానకి సర్వరత్నయు జానుగఁ గోని యెఱుంగలేక యా
వానరు లెల్లఁగూడికొని వచ్చిరి క్రమ్మఱ దైన్యచిత్తులై. 339

వ. దక్షిణదిశాపరిశోధనార్థం బరిగిన యాశోధనులగు హనుమదాదులు తక్కం దక్కిన
యక్కపులెల్ల నొక్కమొగిం దిక్కులఁ దిరుగుచు జనుదెంచి రాజపుత్రరవిపుత్రులం
గాంచి నమస్కరించి తమపోయివచ్చినచందం బెఱింగించువారై యిట్లనిరి. 340

మ. సితకీర్తి ప్రియులార యేమఁ బ్రతీచీప్రాగుదీచీదిశ
స్థితశృంగోన్నతపర్వతంబులఁ బయస్సింధూపగాతీరవి
స్తృతకాంతారములం గుహాంగముల ధాత్రీపుత్రి శోధించి వ
చ్చితి మెచ్చోటను వార్తయైన మాసితానిమిత్తంబుగన్. 341

క. ఇఁక నెందు వెదకువారము, పెఁకలింతుమొ భూతధాత్రిఁ బెల్లగిలన్న
ప్తకులాద్రులఁ ద్రోతుమొ వా, సుకికోటలు వెదకుదుమొ యశోధనులారా. 342

గీ. అజ్ఞ యొసఁగుఁడు మాకనిరంత రామలక్ష్మణులు వినజాలుదును దక్షిణంబు
వెదకఁబోయిన యమ్మహావీరవరులు మీఁదఁ బ్రాణంబు లిడియుండి రాదరమున.

వ. అంత నక్కడ దక్షిణంబునకుం జనినవానరు లాలస్యంబుఁ దక్కి యెక్కినగ్రామంబు
లు మరల నెక్కి వీక్షించుచుఁ, దడవిన ప్రదేశంబులు వెండియుం దడవుచు, నేను
నేమ జనకజం బొడగాంతుమని ప్రతినలు పట్టుచు రాఘవుండు మహానుభావుండు
తదీయకార్యనిర్వాహకుండ సర్వతత్ప్రష్టుం డని యాడుచు హనుమంతుం గొని
యాడుచుం జని చని. 344

సీ. కోనలు శోధించి కోనల లేకున్నఁ, గోనలు బురదగాఁ గలఁచివైచి
పొదరిండ్లు పరికించి పొదరిండ్ల లేకున్నఁ, బొదరిండ్లు బయలుగాఁ జిదిమివైచి
తరువులు శోధించి తరువుల లేకున్నఁ, దరువులు వ్రేళ్ళతో నురులఁద్రోచి
నగములు గనుఁగొని నగముల లేకున్న, నగములు బిట్టు పెల్లగిలఁజేసి

గీ. గుహలు దగఁగాంచి సీత గుహల లేమి, గుహలు నగ్గోలుసలిపి యుక్కుతులిట్లు
తిరులుగిరులు బొదలు బొదలు కోనలు, గుహలు శోధించి యమ్మహామహులు వెదకి.

వ. సీతాన్వేషణంబు గావించుచు. 346

చ. ఫలములు గాంచిరేనిఁ దనుపార భుజింపరుఁ బువ్వుఁదేనియల్
గ్రోలఁగలుఁ గాంచి గ్రోలఁ దమకింపరుఁ బెద్దవరించియెంచి నే
మలసతనొందివారు మన మాఁకలిదప్పిను లెక్కసేయరుం
గలఁగరు వాన కెండకును గాలికిఁ గార్యధురంబుఁ బెంపునన్. 347

సీ. అచ్చోట జనకజ వరయుండు మనిపోను, నచ్చోట లేకున్న దైన్యము వహించు
రాకడ సీత నాలోకింతు మనిపోదు, రాకడ లేకున్న నలసు లగుదు
రాచక్కి మహిపుత్రిఁ జూచెద మనిపోదు, రాచక్కి లేకున్న నలఁగఁబడుదు
రందు రాఘవుదేవిఁ గందుమనుచుఁ బోదు, రందు లేకున్నను గుందుచుందు
గీ. రంతుదత్పతిఁ గన్గొందు మందు రకట, కడచనియె మాస మందురు కపులు మనసు
నార్తిఁ బవనేల తమ్ముఁ బవార్తవిందు, మంతు రొకకొందఱీగతి నందు మఱియు.

సీ. రామునిఁ బల్కు కీరరమణి సీతఁగా, నూహించి నిలిచెద రొక్కమాటు
దాతచ్ఛద యుగులతాతన్వి జానకి, యోయని చూచెద రొక్కమాటు
ఘనకలాపమహీం గలకరి భూపుత్రి, యొక్కొయని తలఁతు రొక్కమాటు
నటునిశాచరవిద్ధ పద్మిని రఘురాము, నవిదఁగా భావింతు రొక్కమాటు
గీ. పోతుఁ బాసితపించు కపోతి మహిజ, యున్నదని చేరఁబోవుదు రొక్కమాటు
శాఖ్యవృత్తుల మై గవిసూనుఁ జేరఁ, జంపు వనభీతిఁ గొందఱు శైలచరులు. 349

ఆ. మఱియు వివిధగతుల వసలక జనకజ, యున్నచో టెఱుంగకున్నతంబు
లైనపర్వతములు నగములు శోధించి, యలసి సొలసి యున్న యవసరమున. 350

చ. అభయగతిం బిలంబు నొకఁ డారసి తారసిలంగ దగ్న్యయాం
ప్రభగుహఁజొచ్చి గాఢతిమిరంబుఁ గ్రమించుచుఁ బోయి యాత్మనీ
ప్రభరితసన్నకృత్య నొకతెం గని భక్తి నమస్కరించి త
చ్ఛుభకరుణార్ద్రదృష్టి గుహ సొంపుగ వెల్వడి రొక్కపెట్టునన్. 351

వ. ఇట్లు మహాయాసంబునం బెక్కుదినంబులు సొచ్చిన యాబిలంబు ననాయాసంబున
నొక్కక్షణంబున వెల్వడి ప్రభావతీప్రభావంబున కచ్చెరువు నందుచు నిరాకృత
క్షుత్పిపాసాశ్రములై యుండి యన్యోన్యముఖావలోకనంబు సేయుచు నిట్లనిరి. 352

మ. ఇఁక సేయంగలకార్య మెద్ది మన కయ్యష్టావధిశ్రోత్రయుం
డకలంకుండగు రామభార్యఁ గనలేమై చెల్లచో ట్లింత ద
క్క కశోధించితి మెందునుం గనము శోకధ్వాంతవిచ్ఛేదకం
బకటా చంద్రముఖీసువార్తనగుఁ గాకన్యంబులం దీయునే. 353

క. అని రంత నంగదుం డిట్లనియె న్వానరులఁ జాల మననిజ నెటకుం
బనిగలదే పోవఁగ మన, కనవరతుఁ బ్రాయోపవేశ మందుట కరయన్. 354

సీ. అనుచు గద్గదకంఠుఁడై యెల్లవారల నీక్షించి మఱియుఁ దా నిట్టులనియె
నవనిజఁ గనుఁగొన మని యటువోయినఁ జంపు: గాని యనుగ్రహింపఁ డక్క
నందఱం దాటు రానందుల కిచ్చోటఁ బుచ్చెగ నసువులు పొందు మీర
లెల్ల మీమనముల కిమ్ముగ నెలవుల కనుచు మోమున దైన్య మాక్రమింప
ఆ. నశ్రు లురులనున్న యంగదుఁ గనుఁగొని, యఖిలవానరులు మహార్తిఁ దూలి
నిశ్చయముగ నేము నీతోడివారము, గాక మాకుఁ బోవఁ గలదె మఱియు. 355

చ. సమరము రామచంద్రునకు సమ్మతిగా నొనరించి పుణ్యలో
కముల జటాయు వెంతయు సుఖమ్మునఁ బొందినయట్లు రామకా
ర్యమున నసుప్రపంచముఁ దిరంబుగ వీడితిమేనిఁ బుణ్యలో
క మెమరు వచ్చువంచుఁ బ్లవగప్రభు లాతనిఁ జుట్టి యేడ్చిరన్. 356

వ. ధైర్యహిమవంతుం డగుహనుమంతుండు వారల కిట్లనియె. 357

క. మనము పరిమార్పఁ దగు రా, వణుని మనముం బడయలేనిమార్గుల మని యా
య్యవనిజుఁడు నిజవారణవం, దనిపీడ్యలఁ జేయుఁ జచ్చినం బాయునన్. 358

ఉ. కావున ధైర్యము న్విడి యకారణ మిగ్గిరిగహ్వరంబులం
జాకఁగ నేల యప్పురమసాధ్వి నిలానుజఁ గాంచి పోయి ధా
త్రీవరుమన్ననం బడసి తేజము నొందఁదలంపుఁ డిట్లసం
భావితచిత్తవృత్తు లగుపాలకులట్ల తలంక నేటికిన్. 359

వ. అని పెండియు నుచితవచనంబులం దేర్చె. 360

క. కడఁగుండు సీతవెదకం, గడుగుండు ముఖంబు లశ్రుకలితంబులు న
న్నడుగుండు కార్య మనునెడ, నడగుండు పగిది విహంగనాథుఁడొకఁ డొగిన్.

వ. సంపాతి యనువాఁడు. 362

ఉత్సాహము. అచటనుండి వారిఁ గ్రింగ నరుగుదెంచువాఁడు త
ద్వచనసరణిఁ దనదుమద్దుఁదమ్ముఁ డీల్గుటరసి వృ
త్తిచరనాథ వరులఁ జేరఁ జనుచునపుడు కాంచి వా
నిచరితం బెఱుంగలేక నిఖిలకపులు భీతులై. 363

ఉ. కాలిపపర్వతంబుక్రియఁ గల్గినమేనునఁ గూటమౌ యనం
గ్రాలుఁగళంబు నెత్తికొని క్రచ్చఱవచ్చెను నొక్కభూత మ

కాలుని ప్రేరణంబునఁ దగ నశనేచ్ఛ వహించియున్న కీ
శాలిఁ గ్రసింప దీనిపనినా మనకెల్ల మనోరథంబులున్. 364

క. అని మనల గ్రుంగుకును బ్రాహ్మని నిర్ఘతాత్ములగుచు నఖిలకపులుఁ బా
నిన చూచుచుండఁ జేరం జనుదెంచి విషాదమెసఁగ సంపాతి యనున్. 365

క. ఎక్కడి జటాయు వతఁ డే, చక్కటి సమరంబు సేసి సమసె విదప మీ
రక్కరణి నెల్లెఱింగితి, రక్కటు చెప్పఁ డేను వానియగ్రజుఁడఁ జుండీ. 366

క. వానికిఁ గోపంబున నె, వ్వానితో రణము సేర్చె వానికిఁ బోరం
గారణము మీదురాకయుఁ, గారణముం జెప్పుఁ డీయ గారవమెసఁగన్. 367

వ. అని యడిగి చింతాపరిక్రాంతుండై. 368

క. కలుషలగ్నోత్రంబు లె, క్కల గాలి విదిచ్చవేయఁగలఁడు కృపణుఁడై
కలఁగఁ బడవలసె మనము వికలమయ్యె జెప్పుఁడ తత్సకలవృత్తంబున్. 369

వ. అనిన నప్పతంగపుంగవుఁ గాప్లవంగపుంగవు లిట్లనిరి. 370

సీ. దశరథసుతుఁడు సీతానాథుఁ డనుజన్మసహితుఁడై పితృనాజ్ఞ నప్రవాసంబుఁ
బూని పంచవటీంబుపాంతఁ బర్ణకుటీర మొనరించి నియతి నుండఁ బజ్క్తి
కంఠుండు రామలక్ష్మణుల వంచించి జానకిఁ గొనిపోవు సమయమున జ
టాయువు రావణునాఁగి మహాహవం బొనరించి యోడి యున్నాఁడక్క

గీ. దనుజచంద్రహాసదళితపక్షుఁడై, ధరణిఁ ద్రెళ్లెఁ గొంత దైత్యనాథుఁ
డెక్కడేఁగె జనియె నక్కడ రాఘవు, లవనితనయ లేమి నలమటించి. 371

వ. తదన్వేషణార్థం బరణ్యంబునం బరిభ్రమించుచు వారు రెండవ పర్వతోపమానుండై పడి యున్న జటాయువువలన నత్తవృత్తాంతంబు విని యనంతరంబున బ్రాణపక్షిణుండగు నప్పక్షివరేణ్యు దశరథక్షితినాథునిపోలె దహించి తిలోదకంబు లొసంగి శబర్యాశ్రమంబును బంపాతీరంబును గడచి ఋశ్యమూకంబున వనచరేశ్వరుం డగు సుగ్రీవునితోడం బద్ధసఖ్యులై తద్ధితంబుగా వాలిం దునిమి తత్పదంబొసంగినం గొని పుష్పమింగల ప్లవగపుంగవుల నంపించి సీతాన్వేషణనిమిత్తంబుగా నెల్ల దిక్కులకుం బుచ్చిన నేమి దక్షిణంబుకుం జనుదెంచి యెందునుం జనకనందన సందర్శింపనేరక యూరకపోఁ దీరక ప్రాయోపవేశంబునం బ్రాణంబులు విడువ నున్నవార మని చెప్పి యప్పులుఁగు తేనికి వెండియు నిట్లనిరి. 372

క. పక్షివర నీవు నీగతిఁ, బక్షవిహీనం బగుట, విపక్షకృతమొ శా
పాక్షరసంకలితమొ మా, కీక్షణమునఁ దెలియఁబల్కుమీ నీవనుచున్. 373

ఉ. దేవరమొలర్చ భానుమును జేరఁగ నోపుదు నేవ నేనయం
బావిపులాద్రికాయుఁడు జటాయువు నేనును బన్నిదంబునం
బోవఁగ సూర్యరశ్మిమును బో దిగ నమ్మహనీయుఁ వేగికి
న్లావులలావులెల్ల వికలత్వము నొందుచువచ్చెఁ జెచ్చెరన్. 374

ఉ. తమ్ముని పక్షయుగ్మకము దగ్ధము గొంచుట కోర్వలేక శీ
ఘ్రమ్మున నడ్డియు మూర్ఛిలి ధరాపతనోన్ముఖుఁడైన వానిమా
ర్గమ్మున నాత్మపక్షములఁ గప్పిన నప్పుడు కాలె నా పత
త్రమ్ములు గాలె వాఁడు సురక్షితుఁ డయ్యె మదాత్మ పొంగఁగన్. 375

వ. ఇట్లు చండకిరణప్రచండకిరణదగ్ధగరుద్వయుండనై 376

క. ఇక్కుధరంబునఁ బడి కదలఁ జిక్కని నాకుఁ దగుసేవ సేయుచు నిచటం
బెక్కుదినములుండి యతం డొక్కఁడ కేని చనె యథేచ్ఛాపరుఁడై. 317

వ. నాఁటంగోలె నాకుమారుండు సుపార్శ్వుండను సుపార్శ్వుండు నిత్యంబు నాహార
వర్గంబు నిర్వర్తించుచుండం బడి జటాయువు ముని స్థానంబగు జనస్థానంబు
నంస్థానంబుగా నున్నవాఁ డనియింటి యొక్కసమయంబున మదీయపూర్వసంపాదిత
పుణ్యకర్మవశంబున బాలఖిల్యుండగు నొక్కతపోధనుం గనుంగొని సభక్తిక
సాష్టాంగ దండప్రణామంబు లాచరించి ప్రార్థించిన నస్మద్దీనదశాకారణంబుఁ
దనదివ్యతపోమహిమభావంబున నెఱింగి నావలన వేఁడియుం దెలిసి యక్కరుణా
కరుండు నాకుం గరుణించి పతత్రివరా ధరాసుతాన్వేషణంబు నెపంబున వనచరులు
రామాజ్ఞ నెన్నఁడే నివ్వనంబునకు నరుగుదెంతు రమ్మహాత్ములకు సీతావృత్తాంతంబు
దేటపడం దెల్పి లబ్ధపక్షుండవు గమ్మని దీవించి వెంచేసియుంటయు నాఁటంబట్టి మీ
రాకఁ గనిపెట్టి ప్రాణంబులు చిక్కంబట్టియున్నవాఁడఁ గృతార్థుడ నైతి నని పలికి
తమ్మునిం గూర్చి యార్చి పేర్చిన శోకం బుడిపికొని యవ్వానరోత్తముల సహాయంబు
నం బుణ్యనదీస్నానంబు గావించి జటాయువునకుం దిలోదకపిండప్రదానంబు వెట్టి
పవిత్రుండై వారలం గనుంగొని. 378

చ. నగచరులార యింక మఱణవ్యవసాయము మానుఁ డిప్డు సీ
తఁ గనువిధంబు మీకు విదితంబుగఁ దెల్పెద దూరదృష్టి మా
కుఁ గలదు లంకనున్నది యకుంఠితసద్వ్రత రాముదేవి యి
మ్మగ శతయోజనంబులు సముద్రముఁ దాఁటుఁడు కానవచ్చెడున్. 379

క. అని మఱియుఁ బెక్కుభంగుల, వనచరులకుఁ దెల్పి పక్షివర్యుఁడు సంపా
తి నిజపతత్రమ్ములు గల్గిన సంతసమంది వారికిం దగ ననియెన్. 380

ఉ. అక్కట నాకు నత్తవిని కేనికృపం బ్రభవించె సత్త్వమిం
పెక్కు పతివ్రతామణి వహీసుత వీఁపునఁ బెట్టి లంకతో
నిక్కడఁ దెత్తునో కడు వహీనజవాంధ్యు మదీయపుత్రకుం
జక్కఁగఁ దోడ్కొనందునొ ప్రశస్తగుణాస్పదులార చెప్పరే. 381

చ. అనవుడు సంతసించి శకునాధిప జానకియుండె లంకలో
నని తెలియంగఁ జెప్పితి సహాయము గాదొకొ నీవు నీసుతుం
డును జనఁ డిట్టవత్తఁ గడుం బలుపైన సముద్ర మెవ్విధం
బునవయినం దరించి మహీపుత్రిఁ గనుంగొన నేముచాలమే. 382

క. అని పులుఁగుఁ డేనిఁ బోవఁ, బనిచి కపిప్రభులు నెఱఁగుబంటిదొరలు ను
బ్బున నాడుచుఁ బాడుచుఁ జని, చని దక్షిణవార్ధితీరశైలోత్తమమున్. 383

చ. మలయగిరిం బ్రదక్షిణనమస్కృతు లొప్పఁగ నెక్కి వానరా
వలి గనియె న్సముద్రము నభంగతరంగరవాతిరౌద్రము
న్గలితనిజోరుఫేనరుచిలజ్జితనిర్మలతప్తశూద్రము
న్జలచరభద్రము న్మహితసాంద్రప్రవాళలతావిసద్రమున్. 384

క. కని తత్తరంగశీకర, జనితపరమశైత్యముం బ్రసన్నతలీలం
గొని మలయసమీర మెదుర్కొని తమమార్గశ్రమంబు గొంచెపఱుపఁగన్. 385

క. ననఁ బ్లవగు లెట్లు కడచెద, రని నవ్యోరుభంగి ఫేన మడరం బోని
త్తునె వీఁగల నాఁగక నన, ననువున భంగంబు లంతకంతకుఁ బెరుఁగన్. 386

వ. ఘూర్ణిల్లుచున్న వారాకరంబుఁ గనుంగొని భయభ్రాంతు లగువారును మూర్ఛాపరవశ
త్వంబు నొందువారును మహానందంబు నొందువారును తరుగుల్మలతాగ్రంబులనుండి
వీక్షించువారును విస్మితులగువారును, సరకుసేయక తత్తరంగంబుల నోలలాడువారు
నై రతి సంగదుండు తమవారిదెసఁ గలయం గనుంగొని. 387

క. ఎవ రెన్నియోజనంబులు, జవమున జలరాశి దాఁటఁ జాలుదు రనిన
న్నవదశయోజనములు దాఁ,క వచించిరి ప్లవగభల్లుకప్రభుముఖ్యుల్. 388

గీ. ఇట్లు తమతమకొలఁదుల నేర్పఱించి, యఖిలవనచరులును దెల్ప వాలిసూతి
యింద్రనందననందనుం డిట్టు లనియె, వారలెల్లను సంతోషమవనధిఁ దేల. 389

చ. అసదృశవేగి వాలి కెన యానతియుండగుఁ గాని తక్కఁగాఁ
డసమున నీతఁ డంచుఁ గపులందఱు సంస్తుతిసేయ వారిరా
శి సురభసంబునం గడచి సీతఁ గనుంగొని లంక నగ్రకే
లిసలిపి మామనంబు లమలీమసవృత్తిఁ దలిర్ప వచ్చెదన్. 390

వ. అని తాను శతయోజనంబు లవలీల దాఁటనోపుట యుగ్గడించి యొక్కింత విచారించి
మఱియు నత్తరుచరులతో నతండు. 391

క. తరుచరు లానందింపఁగ, శరనిధి వెస నుత్తరించి జనకజఁ గని త
త్పురిఁ గాలఁ జమరి క్రమ్మఱి, యరుదెంచుట నాకు శక్య మౌనో కాదో. 392

వ. సంశయంబు గలదని పలికి ధైర్యాతిరిక్తంబున మఱియును. 393

చ. అది యటులుండనిండు మదమారఁగ నియ్యెడ నుండుఁ డేను బో
యెద నిదె పల్వలాకృతి వహింపఁ బయోనిధి దాఁటి నాఁగ నం
గదుఁ గని వారలెల్లను సగౌరవ మొప్పఁగ నాడి రీవు చా
లు దుదధి దాఁటి యెల్లపనులు న్సవరించి మమ్ముఁ బ్రోవఁగన్. 394

క. అయినను నీ వేగినఁ బ్రదుటి, యయినను నే మోర్వఁ జాల మనయంబున మా
నయనములు చల్లఁగా నీ, దయిన శుభాంగంబు గాంచి యలరుదు మెపుడున్. 395

క. ఈకడలి కడలి తగనవనీకన్యం జూచి రాఁగ నీ వోపుదు నీ
పోక కపివరులయసువుల, పోక సుమీ కలమె నిన్నుఁ బొమ్మని పలుకన్. 396

సీ. పసితనంబున ఫలభ్రాంతి నుక్కఱ బాలభాను నెవ్వాఁడు చేపట్టి విడిచె
దుష్టవర్తనుల దైత్యులఁ బట్టి పొలార్చి మునులచే నెవఁడు దీవనలు వడసె
దివ్యాస్త్రముల కసాధ్యుఁడగా బ్రహ్మాదిసురలచే నెవ్వాఁడు వరములందె
నితనిచే మనపనియెల్లఁ దీఱుటంచు మద్రి కవ్వనికి రాముం డొసంగె
గీ. నెల్లవిధముల జానకీ నేఁకాంతుఁ, బ్రకటగతి ననియె వ్వాఁడు ప్రతినవట్టె
నట్టివానవంతుఁ దత్రశాంతుఁ దరికృతాంతుఁ, డుండ మనకేల యోయంగదుఁ డనఁగన.

వ. అని యివ్విధంబున నాంజనేయుండు వినుచుండం బలికి మఱియు నమ్మహావీరు
జన్మబలపరాక్రమప్రకారంబు లుగ్గడించి యయ్యంగదుం బురస్కరించికొని జాంబ
వదాదులు హనుమంతుం బ్రశంసావచనంబుల నగ్గించుచు నగ్గలి. 398

శా. ఖద్యోతద్యుతినిర్జితాత్మరుచి లోకప్రాణసత్పుత్ర నీ
వుద్యచ్ఛృంఖ్రమగతిం బయోధితరణోద్యోగంబు గావించి యా
పద్యుక్తం బగు వానరావళిఁ బ్రబద్ధప్రాణవాతంబుగా
విద్యుజ్జీవ కడంగుమా జనకజాన్వేషార్థ మర్థించుచున్. 399

క. వనచరు లిట్లనరాఁగ, గని భీతల్లెదరు తమకుఁ గడవఁ గొండిగా
దని పురుషోత్తమ నీకి, న్వనధి నవలఁ దాఁటు టెంతభరమూహింపన్. 400

క. గురుఁడగు వారియమ భవద్గురుఁడగు వారియము బక్షిఘోటకుఁడు జగ
దుఁడగ [illegible] వారియమున నీగురుయమున కెట్లు లెయగు న్నరవర్యా. 401

వ. అదియునుంగాక. 402

చ. ఒకనిముసంబునం బహుళయోజనములను బ్రౌఢ్ధతేరితో
నొకనిముసమ్మునం బాయక తదుష్ణము నోర్చి నభఃప్రచారివై
సకలకలావిభూతి రవిసత్కృప నేర్చినయట్టినీకుఁ జో
టొకడలి దాఁటు టేపని కటా యిటు లొప్పరికించి మాటదే 403

వ. అని మఱియుం బెక్కుభంగులం బ్రార్థించి యగ్గించుటయు వానరేశ్వరుఁడు వారి
దైనదైన్యంబు వాయం బొంగుచు నిట్లనియె. 404

మ. రయతం బిచ్చుకగుటఁ గేసరికిశోరం బెట్టులంఘించు సా
గ్రియఁ బాథోధిఁ గడాచి యరుదుఁ జని పక్షిగ్రీవు లంకాపురీ
తటయసౌధోపవనోపకంఠముల నాక్ష్మాపుత్రి నీక్షించి యా
ర యనస్ముద్రిక నిత్తుఁ దెత్తు ముదమారం బ్రత్యభిజ్ఞానముల్. 405

క. అని పలికి వారలెల్ల, దనమోమునఁ జూడ్కు లునిచి తద్దయుమోదం
బునఁ జూచుచుండ నపుడు పవనజుం డొప్పారె హైమవతసింహగతిన్. 406

వ. మఱియును.

చ. అతులితపర్వతాగ్రమున నాహనుమంతుఁడు వొల్చెఁ బూర్వప
ర్వతశిఖరోదితోజ్జ్వలదివాకరబింబసదృశుఁడై సమా
వృతకపివక్త్రపద్మములు విస్ఫురితంబులు గా నిజాననో
ద్ధితరుచిభాను లొప్పఁగ మహీచరఖేచరకోటి యుబ్బఁగన్. 407

క. ఇప్పగిది నొప్పి యెల్లరుఁ, దప్పక దీవింప నిజపదద్వంద్వంబుం
గుప్పించి యుప్పరంబునఁ, గప్పుడెగసెఁ బర్వతాగ్ర మవని సమముగాన్. 408

వ. ఇట్లు లీలావాలోచ్చాలనంబుఁ గావించి నిఖిలవానరమనోనయనానందకరుండును
రామకార్యపరాయత్తచిత్తుండు నగు నప్పవనప్రియనందనుండు దక్షిణాభిముఖుండై
సముద్రలంఘనంబు గావించి. 409

క. గిరిచాపవినిర్గతమై, యురుజవమున నిగుడు శరముకో యన లంకా
పురదహనార్థ మడరె నం,బరచరులకు విస్మయంబు మల్లడిగొనఁగన్. 410

వ. వెండియు నత్తరుచరసత్తముండు. 411

క. ఖేటకమురీతి వాలముఁ, బాటవమునఁ ద్రిప్పికొనుచుఁ బటురభసమునన్
ఖేటములఁ బట్టికొన నా,ఖేటమునకుఁ జనినయట్లు కీత్రిగుఁ దయ్యెన్. 412

వ. అంత. 413

గీ. ఘనమనోరయవాయువేగగరుడజవ, శరశరభసంబులను మించి చనుచున్న
హనుమఘనదేహ మంతయు నంతకక్షి, గోచరము గామిఁ బ్లవగులు చూచు టుడిగి. 414

వ. మోముల విన్నందనంబు గదుర నమ్మహాత్ము రాక వార్చి తత్తీరసికతాతలంబులం
బ్రాణంబులు చిక్కంబట్టియుండి రంత. 415

క. ఆ కార్యపరత్వము నిర్భీకత్వము దృఢరయంబు బీర మరసి య
ట్లాకాశంబున నేగుమహాకాయుం గాంచి పొగడి రంబరచరులున్. 416

గీ. ఇట్లు ఖచరాభినుతగతి నేగు నమ్మహాత్ము కాయోద్ధతశ్వసనాహతాబ్ధి
పాఱయిచ్చుటయొప్పె నప్పరమసాధ్వి, నందు వెదకుచుఁ జనియెనో యనిన కరణి.

వ. ఇవ్విధంబునం బరమసాహసంబున నేకచరుండై ఖచరసంస్తూయమానగమనంబు
నం జను నయ్యనేకచరవర్యు నుద్దేశించి నిజకుక్షిసురక్షితంబగు మైనాకక్షితిధరంబున
కంబుధి యిట్లనియె. 418

ఉ. ఇమ్మహిరుట్పవిత్రముఁ దహీనజవాఢ్యుఁడయైన నిట్టులో
ర్కమ్మడి సాహసించి శతయోజనము ల్చన దప్పి పుట్టుఁబో
మ్మమ్మహనీయవేగు భవదగ్రమున న్నిలుపంగ రామకా
ర్యమ్ముఁ గొవ్వరేనియు సహాయము సేయుక మాన నేర్తురే. 419

క. ఈకడలి వెడలి పత్రిపగు, మీ కార్యముఁ దీర్చనోపు దీవట్లును మే
నాకాక్షిఁ బుట్టినాఁడవు, నాకుక్షినవృద్ధిఁ బొందినాఁడవు గానన్. 420

ఆ. అనుడు నట్లొనర్తునని శింశుమారక, ర్కటకశాఖులొప్ప ఘనవిశుద్ధ
పాదశోభి యగుచుఁ బాధోధిమిత్రత, బయలు మిఱియ వెడలెఁ బర్వతంబు. 421

వ. ఇట్లు కడలి వెడలి హనుమంతున కభిముఖుండై. 422

ఉ. ఓకపివంశసాగరపయోరుహశాత్రవ వాయుపుత్ర మై
నాకుఁడ వార్ధిపంపున ఘనత్వరితంబున వచ్చినాఁడ సౌ
మ్యాకృతి గొంతసేపు నిలు వమ్మదురూన్నతకూటకోటి ని
ష్టోకరయంబునం జనఁగ నేల శ్రమంబు జనింపఁ దెంపునన్. 423

వ. అని పలికి వెండియు. 424

క. హాలసదృశనఖర కోలా, హాలబహుశం బిప్పయోధియం దునికి హాలా
హాలగళుఁడు బావ కోలా, హలుఁ డన్న పిమాద్రి కన్నయాతఁడు నాకున్. 425

చ. అనవుడు నమ్మహాకపి యహస్తము సాఁచి ధరేంద్ర వార్ధిబం
ధనఁ జనుచెంచితంటి కడుఁ బ్రీతము, నుర్విడ నైతి జానకిం

కనుఁగొని కాక విశ్రమమునఁ గాంచుట మేలె తలంప నూఱుయో
జనములమాత్ర దాఁటుట యసాధ్యమె పొమ్మని వీడుకొల్పెడున్. 426

వ. అగ్గిరి మును నచ్చెరువందుచు నమ్మైనాకుండు సనుటయు మున్నీటి మిన్న దటిసి
పోవుచు నబ్బల్లిముఁడు. 417

క. సురకన్నెవరగంధర్వోత్కరవిస్మయకామరూపధరణము పేర్మిన్
సురసమ్మతి నేతెంచిన, సురస మ్మతివొంగ ననిచి సుస్థిరుఁ డవలన్. 428

శా. ఛాయాగ్రాహిణి తన్ను నాఁగిన నవష్టంభంబునం బేర్చి త
న్మాయాజాలము లెల్ల మాన్చి వెస నవ్యక్రందరీప్రోజ్జ్వల
త్కాయంబు న్నిజవాలపాశమునఁ జిక్కంగట్టి యంభోధివి
స్ఫారాభ్యంగనిమగ్నఁ జేసి విలపింపం జంపి తా నేగుచున్. 429

క. వే లవణాబ్ధిఁ గడచి యా, వేలం బవమాత్మజుండు వీక్షించె మహో
ద్వేలశతయోజనాంబుధి, వేలఁ గుసుమసౌరభాతివేల సువేలన్. 430

క. దండిమగఁ డిట్లుకనియె, నద్దండగ దాదండవాలపండ మెసఁగ న
కొండపయి న్వాళ్లాకడ, గొండపగిది వ్రాలెఁ బిట్టు కుతలము గ్రుంగన్. 431

ఉ. వానమంతుండు సువేలమీఁద డిగి శైత్యాపాదిమందానిలం
బనుకూలం బగుచుండఁ గన్గొని యెదుం గాంచద్విటంకాకరి
న్ఘనసౌధస్థితదగ్వణాంశులహరీఖద్యోతశాకాకరిన్
దనుజాహ్వానగజేంద్రబృంహితమహాధ్వానోగ్రలంకాపురిన్. 432

వ. కనుంగొని నిజాంతర్గతంబున. 433

క. గోపుర వలరాజునకుం, గాఁపుర మలకాపురంబు గనుఁగొన నీలం
కాపురమున కెన యగునే, కాపురమయ్యె న్నిశాటగణభరితంబై 434

క. ఈవీటు సురభయంకర, రావణపాలిత మగుటఁ గరంబొప్పదు నా
మ్యాకృతియైన విభీషణు, చే వెలయు నటంచుఁ దలఁచెఁ జిత్తములోనన్. 435

ఉ. ఈగతి నెంచి తత్పురి మహీసుతరోయఁ దలంచి భూరిహే
మాగసదృక్షుకర్కశనిజాంగముఁ గుంచి సమీరనందనుం
డాగిరి డిగ్గి డిగ్గి ఘలనందము లైన పురోపకంఠభూ
భాగములం దలిర్చువిరిపందిళులం గని యాత్మ మెచ్చుచున్. 436

సీ. నవరత్నఖచిత సుందరవేదికాకుడ్యలసితఁబులైన యాలయవరములఁ
గల్హారచక్రచక్రమరాళశైవలస్ఫారంబులైన కాసారములను

మకరందబిందు సమార్ద్రిత మేదినీ భాగంబులైన యుపవనములను
రత్నకాంచన మహారజత సింహాసన స్థానంబులైన యాస్థానములను
గీ. జవలనంటి వెలింగెడు సౌధములను, నతిపవిత్రతరమహేశ్వరాలయములఁ
గామరూపధరుండగు కపివరుండు, వెదకి జానకిఁ గనలేక విహ్వలించి. 437

గీ. మఱియు నశ్వశాలలు మందురలును, నాయుధాగారములుఁ గృతకాచలములుఁ
బ్రాకటశిరోగృహంబులుఁ బ్రబలు బ్రపలు, నంతిపురములు నరసి యనంతరమున.

ఆ. అనిలసుతుఁడు రావణాంతఃపురంబున, నవనితనయ నరయ నరుగువాఁడు
లంక బింకమింక లంకిణి నిశ్శంకఁ, బిలుకుమార్చెఁ గడిఁది బీరమొప్ప. 439

ఉ. వంచనఁ దత్పురంబుఁ జొరవచ్చిన వారి నెఱింగిపట్టి బా
ధించు నిశాటి తన్ను నవధీరణ సేయుచు వచ్చి చంపనూ
హించిన నివ్విధంబున మహింబడ మెట్టునఁ గాఁచు నిట్లు నా
పించుచుఁ గూలె లంక యరిబృందముచే పరువంచుఁ దెల్పుచుక్. 440

క. లంకాస్వరూప యగు నా, లంకిణి గూలుటయు నిష్కళంకుండు నిరా
తంకుండు నగుచు మనిప, ల్యంకము సరపెట్టి కానిలపితం బగుచుక్ 441

వ. అనేకవిధాలంకరణ శోభితంబగు లంకాధ్యక్షు శుద్ధాంతంబున శుద్ధాంతఃకరణుం
డగు వృక్షచరాధ్యక్షుండు మానవాధ్యక్షు శుద్ధాంతంబు నరయుచుం జని చని కాం
త విధుకాంత శిలాస్థగిత విశాలరమణీయతరంబగు నొక్క ప్రదేశంబున. 442

సీ. మణిమద్యపుత్రికా మహిత నిజప్రతి బింబభేదముఁ జలకంబుకతన
వీణావిరావతన్వీవాక్ప్రకర విభాగము దగు దాళమానము కతమున
రమణీయ దీపికా రత్నదీప ప్రభాన్యూనదము నొందు నాణ్ణము కతమున
చంద్రికాపాండురసౌధదీప్తిచ్ఛటాంతరము చకోరమోదంబు కతనఁ
గీ. దగ నెఱింగి యహర్నిశాతారతమ్య, మళిసవిద్రా విహారభోగాదికములఁ
దెలిసి భావగతంబుఁ జూపులన తెలిసి, సకల కార్యాంబులకు వసపరము దెలిసి 413

క. స్వస్త్రీ సమానలగు గ, తస్త్రీ నివహంబులు పరిచర్యలోనర్పఁగ్
వస్త్రాభరణంబులఁ గుసు, మాస్త్రశరప్రతిమ దేహయష్టి వెలుంగక్. 444

క. ఈమేనిముద్దిగాఁ దగ, దామేలిక డాయి దీని కనుమానములే
దేమేనిఁ బసిండికిఁగల, దేమేలగు తావి యనుమతికిఁ బాత్రంబై. 445

వ. ఒప్పు మెఱయుచున్న 446

గీ. కాంచనాభోద దేహ ముక్తాఫలప్ర, వాళరదన రదచ్ఛద వారణపతి
యానలసమానయసమాన మానగుణభరితఁ గృశోదరి మందోదరీసమాఖ్య. 447

క. దబ్బాటునఁగని జనకజ, నబ్బాగఁగఁగంటి నని మహోజ్జ్వలుఁ డెవలో
నబ్బా కీడు దలంచితి, నబ్బాలిక వేడ్క సల్పు నాయిబ్బంగిన్ 448

క. పతిఁబాసిన కతమున స, మ్మతిలేమిం దాల్మిఁదూలి మగువ రఘువరు
న్మతిఁదలఁచుచు మేనుఁ గను, మతిరజము వర్వ వగల మఱుఁగక యున్నే. 449

వ. అని తెప్పరిలంపుచేసి మఱియును రావణనివాసస్థానంబు లగు నయ్యాయి ప్రదేశంబులఁ బరమపవిత్రచరిత్ర యగు జనకపుత్రీసమన్వేషణపరుం డై యెందునుం గా డనూపరుష్న హనుమంతుండు నిజాంతర్గతంబున 450

సీ. కడుఁ బ్రయత్నమున లంకాపురి శోధించి, కాంతాతిలకమును గందునొక్కొ
కని రామచంద్రుఁ డిచ్చిన యభిజ్ఞానమే, యిక్కడు వేయక సీతచే నిడుమనొక్కొ
యిడ ప్రత్యభిజ్ఞాన మెలమిఁ గైకొని కపుల్గ్రీరింప వసధి లంఘింతునొక్కొ
లంఘించి శ్రీరామలక్ష్మణ సుగ్రీవులకు శుభవార్తఁ దెల్పఁగలనొక్కొ

గీ. తెల్పి జలరాశిదాఁటి పృథ్వీవధూటి, పుత్రిఁగని కపులుబ్బ నబ్బోటిపాటి
మగల రాఘవులకుఁ దెల్పి మారుతియను, పొగడునకుఁ బాత్రభూతుఁడనగుదునొక్కొ

క. అని తలఁచి యనిలతనయుం, డవిలజవుం డంత నొక్క హర్మ్యము నెమరం
గనుఁగొని తదగ్రమున కొ, య్యన నగమున కెగయు హరిక్రియం దాఁటితగన్. 452

క. రామరమణియగు సీతా, రామామణి నరయునంత రహీనచ్చింత
న్రామాగ్రపూగబహుళా, రామ మొకండుఁ గాంచె నంతరంగము వొంగన్. 453

చ. ఫలదళబంధురప్రసవబంధనచారుశలాటుమంజరీ
లలితలతామహీరుహవిలక్షితనిష్కుటము మ్మొగాంచి య
వ్వలనికిఁ జేరఁబోయి హరివర్యుఁడు గృహాంతరంబునం
గలయఁ జరించి భాగ్యమునఁ గామినినొక్కతె రాత్రుసీవృతన్. 454

సీ. మంచుబొట్టులఁ బసమించని తమ్మికైవడి మోము కన్నీటఁ బాడుదోపఁ
దామరతూఁడ్లు బెండడి డిందువడు మాడ్కిఁ బుజములు దుమ్మున బ్రుంగుసుపడ
గొండచే వొగిలిన యిపురు నా వేఁడి నిట్టూర్పుచే వాతెఱ యొప్పుఁదప్పఁ
బాగచుట్టికొనదిప్ప జిగివట్టిన గతి మాపునఁ బుట్టమున మేని పొలుపు తూలఁ

గీ. దడి మకిలవొందినట్టి యద్దముల కరణిఁ, జెక్కులుఁ గ్రమ్మఁ జెమటుచేఁ జెన్ను దొరఁగ
మానినియలంత నొక పెనఁ ద్రమానినీడ, నుల్లముడుకఁ బ్రలాపించుచున్న దాని. 455

సీ. అపయశంబునకుఁ జోటైతి నాహాయని, విన్ననిమోముతో నున్నదాని
బతిభక్తి సతుల కాపద్ధారియని రాము, నడుగకఁ దలఁచుచు నున్నదాని
మనుజాదులు గ్రసింతురని భీతి సంగంబు, చెన్నఱ వడఁకుచు నున్నదాని
సాధుఁ జూడఁగల్గునా యనుతలపోత, నల్లంబు మఱుగుచు నున్నదాని

గీ. దుష్టచేష్టానురీసమావేష్టనముఁ, సిద్ధనఖకేసరిప్రతిరుద్ధబాల
మృగియనఁగ నెంతయుం దనహృదయమదర, నుసురు విడువంగఁ గమకించుచుండె దాని

క. అనళనతాంతం జింతా, వనతవదన పిహిత కృత్తవస్త్రాంత స్త్రీ
హానుమంతుఁ డంతనంతం, గనె దుఃఖాక్రాంత రామకాంత ప్రాంతన్. 457

క. కని మునికన్యయగుట భూ, తనయయగుటఁ దెల్ప నవ్విధంబున జడల
ల్లిన కేశపాశమున మ్మన్నునఁ బొరలెడు జానకిం గనుంగొని వంతన్. 458

చ. తగునె విధాత కిట్టియువిదం బతిఁబాయఁగఁ జేఁత సీతయు
ప్పగిది నెసంగుచున్న పతిభక్తి విశేషముచేత నొప్పెడుం
దగనియలంత హోముపెలిదమ్మి దుమారయున న్మనంగ హీ
నగతి మలీమసార్ధవసస్థితి నెంతయు నొప్పకుండియున్. 459

క. క్రిక్కిఱిసియు రక్కసులలో, నిక్కంజదళాక్షియొప్ప దించుకయును బ
ల్రక్కసుల నాగవల్లిక, చిక్కి క్రియ యయ్యెనేమి సేయఁగవచ్చున్. 460

క. మతిచెడి రాక్షసుచేనవ, మతినొందితి నిట్లు దిక్కుమాలి మిగులదు
ర్మతినంచు దూఱుకొంచుం, బతివ్రతాతిలక మిఁక పడునె కటకటా. 461

గీ. మధుకరవ్యాప్తి సుపరాగ మహిత పంకజాతమునుఁబోలె నిమ్మహీజాత మోము
చూర్ణకుంతలభృంగసంకీర్ణమగుచు, భూపరాగపరాగసంపూర్ణమగుచు. 462

వ. అని వెండియు ననేకప్రకారంబుల శోకించుచు జానకీసమాశ్రయాశోకానోకహ
శాఖోపశాఖావిలీనుండై తదీయలక్షణంబు లిమ్ముగ విమర్శించుచుండె నంత. 463

చ. బలిమిఁ గుబేరునిం గెలిచి పంతమెలర్పఁగఁ దెచ్చికొన్నయు
జ్జ్వలరుచి పుష్పకం బసురవారిజనేత్రలు గొల్వనెక్కియ
క్కలనికివచ్చి సీత నతిఖిన్నఁ గనుంగొని మానినీ కరం
బలమట మాని నీహృదయంబున నన్గయికొన్నఁ గూడదే. 464

క. నిముఁ గాననివగ రాముఁడు, ననుజన్ముఁడుఁ జాకదొన్న నంబుధిఁ గడువం
జనునే కడచిన మనుజాదనుల గెలుచుటెట్లు వారిఁ దలఁచు టుడుగుమీ. 465

సీ. జగదీశ్వరుండగు శర్వావాసంబుఁ గైలాసంబు బంతిగాఁ జేసినాఁడ
శక్రునంతటివాని సాధించికట్టితే వలతియా పుత్త్రుండు గలుగువాఁడ
నలకాధిపతి నన్న యనక మానంబుతోఁ గొఱలు విమానంబుఁ గొన్నవాఁడ
దేవతలకునైనఁ దేఱిచూడఁగరాని పట్టణంబు జలధిఁ బడసినాఁడ

గీ. బ్రహ్మ చంపకుమని నను బ్రస్తుతించి, విభవమున జము ముందల విడచినాఁడ
నట్టి నన్నొల్లదమెయిసర్చి యధికభోగ, భాగనుత్తమ వీక్రమ వదటమేలె. 466

క. పతివిరహితయగుచు నన్యుఁ బతిఁ, బతియుఁ దివస్పతియుఁ బ్రేతపతియును నంభః
పతియును గొలువంగ మఱిఁ బతి, పతి యని పలవింతువో యని భామ నరునిన్. 467

ఆ. పద్మహస్త కరుణఁ బట్టి కైకొనవు మన్మథుండఁ గాన జారనారులకును
దలఁపు దీర్చి నన్ను దౌవారికునిఁ గాఁగఁ, జేసి యేల రాదె చెప్పనేల 468

వ. అని మఱియుఁ గామోపహతుండు గావున నవివేకభాషణంబు లాడుటయుం
జలించి, 469

క. పరపురుషులఁ జూడని యప్పరమపతివ్రత తృణంబు బరికించుచుఁ దాఁ
బరుషవచనుఁ డసురుం డిప్పగిదిన వాకుటయు నొవ్వఁబడి యిట్లనియెన్. 470

శా. సారాచారవిదూర క్రోవ్విసమతిన్ శార్దూలి గామించునా
సారంగంబును బెంటిసింగమును వాంఛం జేర నూహించునా
సారంగంబును శాతతన్నఖరవిస్తారాహతిం గూలు న
ట్లాయూడి న్నను సాధ్వి నాసపడి చా వంతఃకృతిం దోఁచెనే. 471

క. ప్రభుతిలకుండగు రామప్రభు భార్య న్నన్ను నాసపడితివేని వహ్ని
ప్రభఁ గాంచి చేఁబోవు శలభవృత్తి యకాదె నీ చలం బూహింపన్. 472

క. నను గారింపక దశముఖాంగకులకు నాజ్ఞాపనంబుఁ గావింపుము భూ
తనయ గ్రహింపుఁడనుము వీ, తనయుక్త నిర్లాపకము వృథావచనంబుల్. 473

క. భోగేచ్ఛ లేదు ప్రాణ, త్యాగేచ్ఛయె కాని నాకు దనుజాధమ ని
ర్భోగేచ్ఛ నన్నుఁ గోరక, భోగేచ్ఛుఁడ వైతి గానఁ బొమ్ము రఘుపతిన్. 474

వ. అని పలికి తన్ను నుద్దేశించి. 475

ఆ. కలుషమార్గఁ గామిఁ గామిఁ గామికి నీవు, నెట్లు తెలియవచ్చు నిపుడు రామ
చంద్రు సాంపరాయసాయసాయకముల, నవని నొఱిగిపొరలునపుడు గాక. 476

వ. అని యధోవదనయు నవిరళబాష్పజలపూరితకపోలయు నేకాకినియై చెక్కిటఁ
జేయిఁ జేర్చి తలయూఁచుచు దైవంబుఁ దిట్టుచు నిట్టూర్పు నిగిడించుచు నూర
కుండుటయుఁ బఙ్క్తిగ్రీవుండు సీతం గాచికొనియున్న రాక్షసీరేజేక్షణల నిరీ
క్షించి రూక్షాక్షరవచనంబుల నిట్లనియె. 477

క. ఈకరణిఁ దపింపక సౌమ్యాకరణము రెండు నెలలకయినఁ గలుగు న
శ్లోకరణి నేని దీనిఁ, బ్రాకరణ నొసర్పుఁడనుచుఁ జెప్పుచుఁ జనినన్. 478

వ. పోలదిండిపోలంతులుం బుడమిపట్టిం జుట్టుముట్టి రావణుం జెట్టపట్టు ఘని బిట్టు బాధ
లం బెట్టి పెట్టి రొక్క యవసరమ్మున. 479

క. కావలివారలు జనకజ, కావలిదెస నిద్రఁబొంద నపుడేతెంగి యశో
కావనిరుహంబు డిగియెం, గావని ఖేదమునఁ బరపుపావనిఁ జూడన్. 480

వ. యిట్లు డిగి. 481

మ. వినయంబొప్పఁ గపిస్వరూపమున నావిర్భావమైనట్టి చా
ద్భుత సామీరి నతోత్తమాంగుఁడయి మోడ్పుంగేలు ఫాలప్రదే
శనిబద్ధంబొనరించి భక్తి మెసఁగన్ క్ష్మాజాతకుం జేరఁ బ్రమొ
క్కినవిభ్రాంతభయాంతరంగ యగుచుం గీశున్ నిరీక్షించుచున్. 482

క. ఇతఁడెవ్వఁడొక్కొ ప్లవగా, కృతివాఁడుం దోఁచె రక్కసేశ్వర మాయా
కృతి నేతెంచినయట్టి సుకృతియె నిం బట్టి మ్రింగఁడే యెనలరన్. 483

వ. అని బహుప్రకార విచారంబులకుం జొచ్చి తలంకుచున్నంత శాంతస్వాంతుండు
హనుమంతుండు సాంత్వనస్వనంబున నక్కాంత కిట్లనియె. 484

క. మాయమ్మ రాముదూత సుమా యుమ్మలికంబు వాయుమా పదలెల్ల
న్మాయమ్మగు నీయలుక సుమా, యమ్మగు నింక రావణాసురపతికిన్. 485

చ. అనఘుఁడు భానుసూనుఁడు మహాత్ముఁడు రాముఁడు సంతసింపఁగా
జనకజ నిన్నుఁ జూడఁగఁ బ్రశస్తుల వానరుల న్విధించ వా
రరిగి యెల్లదిక్కులను రోయఁగ మత్సుకృతంబు పేర్మి ద
క్షిణమున కేను వచ్చి కృతకృత్యత నొందితి నిన్నుఁ గాంచితిన్. 486

క. హనుమంతుండనువాఁడఁ బవనపుత్రుఁడ నేకలోకవంద్యుఁడ జగతీ
తనయఁ బొడఁగంటి నని రామునకు న్వినుపింపఁ గనుట ముదితాలకా. 487

క. విను మారీచుని మాయ,న్మునిఁగి శ్రీరామలక్ష్మణులు నినుఁ గోల్పో
యినవారలగుట లజ్జా,వనతవదనులగుచు వగయువా రొక్కయెడన్. 488

ఉ. ఆయటవీస్థలంబున జటాయువుఁ గాంచి త్వదీయవర్తనం
బాయనఘుండు దెల్పి తదనంతర మాత్మఁ బరిత్యజింప శో
కాయతవృత్తిఁ బఙ్క్తిరథునాపుత్రుఁడు న్విలపించి తత్పిత
న్న్యాయతనగ్ని సంస్కృతి నొనర్చిరి నాకజగన్నివాసిగాన్. 48

వ. తదనంతరంబున భవన్నిమిత్తంబుగా మహారణ్యపథంబులం బరిభ్రమించువారు. 490

గీ. బంధురహితానుబంధుఁ గబంధు శాప, మోక్షితునిఁగా నొనర్చి లోలాక్షి శఫరి
శబరిభక్తినొసంగు పూజలుగ్రహించి, పాకపర్వతశంప నప్పంపఁ గడచి. 491

వ. ఋక్షవానరచయాకంబగు ఋశ్యమూకంబునకు వచ్చి భక్తినతగ్రీవుండగు సుగ్రీవు
తోడ నగ్నిసాక్షికంబుగా మత్సన్నిధిం జెలిమిఁ గావించి. 492

క. తరణిసుతుఁ డోలి నాతని, తరుణిం గైకొన్న వాలిఁ దనుచరశాలిం
దరణికులుఁడు శ్రీరాముఁడు, ధరణింబడఁ గూల్చి తత్పదం బొసఁగఁదయన్. 493

క. పేర్చినధృతి వాలిం బరిమార్చి యతనివైభవంబు లన్నియుఁ దన్నుం
జేర్చిన వానరుల న్సముకూర్చి యనిచె నాల్గుదెసలకు న్నినకులోయున్. 494

వ. ఇవ్విధంబునం బ్రత్యుపకారపరాయత్తచిత్తుండగు మిత్రపుత్రునకు 495

ఉ. పంపినవానరోత్తము లపారబలాఢ్యులు మారుతత్వరం
బుంపులుగట్టి యుద్దెసలకుం జనఁ గొందఱ మేము యామ్యది
క్సంపరిశీలనార్థము వెసంజనుదెంచి కనంగలేక పెం
దెంపునఁ బ్రాణము ల్జలధితీరమున న్వాకువందలంచుడున్. 496

క. చావఁ గలదె మీరు గడుం, జేవగలిగి జలధి దాఁటి సీతఁగనుఁడు ల
జ్జావనతవదన యగుచుం, జావఁ దివిరియుండె లంక జానకి యనుచున్. 497

క. ఖగపతి యొకండు దెల్పిన, విగతత్రాసోపవేశవృత్తులమై వా
ర్ధి గనుంగొని నన్నుఁబొమ్మని, నగచరు లనుపఁగ దాఁటితినాఁడే పయోధిన్. 498

వ. ప్లవంగసంప్రార్థితుండనగు నేను బూర్ణశతయోజనవిస్తీర్ణఘూర్ణమానమహార్ణవావ
తీర్ణుండనై సమయానురూపరూపంబున లంకాపురం బంతయుం బరిశోధించి రావ
ణుండు సీతోడ దుర్భాషణంబు లాడునప్పు డవసరజ్ఞుండనై వానిపయిం దెంపు
సేయక యిత్త్యశోకానోకహాగ్రంబున నొదిఁగియుండి యద్దురాత్ముండు పోయినం
బొడకట్టితి నని పలికి యెల్లవానరుల నుద్దేశించి వర్ణియు న్వరవర్ణిని కిట్లనియె. 499

ఉ. ఆదఱు భూమధైర్యకనకాచలు లందఱుఁ గామరూపు ల
త్యాదఱు సారవేగవాసితాశుకు లందఱు శూరులైనవా
రందఱు నిన్నుఁ గాంచి చరితార్థత నిమ్మెయి నొందియున్న వ
న్నందరు పుణ్యకీర్తుల నవం దరుచారికి బ్రహ్మచారికిన్. 500

ఉ. అన్నలినాక్షి యిట్లనియె నన్న భవద్వచనోద్గమత్సుధా
క్లిన్నమనస్కుఁ డయ్యె నిటుఁ గృత్రిమవానరరూపమూని మా
యన్ననఁ గాటియాంబఱుప నారయ రక్కసుఁగాఁగ సంశయా
పన్నహృదబ్జనై యొకఁడు పల్కెడ నేర్పడ విన్నవించెదే. 501

క. రాముని దూతననుచు నాతో మోనలంబల్కెదివి కుశలుండవు నాకు
న్నీమోముఁ జూచుటం జే, తోమోదంబయ్యెఁ బల్కెదు న్నీతోడన్, 502

ఉ. రాముఁ డరణ్యభూములకు రాఁబనియేమి తదీయ భీమసం
గ్రామములోన నెవ్వరు పరాజితులై రతఁడే వ్రతంబుపైఁ

ప్రేమ వహించి యుండు మహిభృన్మణి యేక్రియ మేని వాఁడు త
త్స్వామి యుఁ దమ్ముఁడుంగనుఁ బ్రసన్న మనస్థితినున్న వారలే! 503

క. సౌమిత్రి యిట్టివాఁ డా, రామునకు ప్రవిజ్ఞానయుఁ జిరంబగు సఖ్యం
బేమియుఁ గల్గె బయోనిధి, నేమియు వాఁటితివి తెల్పు మేర్పడ నాకున్. 504

చ. అనవుడు నమ్మనిట్లనియె నమ్మ భరత్పతి కైక వాంఛకై
కనలక వచ్చెఁ గానలకుఁ గయ్యమునేయఁగ నోడె భార్గవుం
డనితరసాధ్యుఁ డాన్నృపతి తాతనిచే మృతినొందె నట్టి వా
రవరులు తాటకాదులు ఖరాదులు ఘోరవనాదు లంగనా. 505

వ. మఱియు నమ్మహాధనుర్ధరుచే మారీచాదు లనేకులు పంచత్వంబునొంది రది యట్లుం
డనిమ్ము. 506

క. వాలమునఁ గ్రూరరావణుఁ, గీలించి చతుఃపయోధికీలాలములం
దేలించిన యవ్వాలిం, గూలించె నరేంద్రుఁ డొక్కకోల న్నిలన్. :07

క. సుత్రత రామునకేది ప్రియ, మత్రత మని తొలుత నడిగి తాలింపుము స
త్సువ్రత మదియొకఁడేల పతివ్రత ప్రియమేకమునసత్రతముఁ గదున్. 5C8

క. రాముఁడు మేచకజలద, శ్యాముఁ డతఁడు దమ్ముఁడుం బ్రసన్నస్వాంతుండై
కామిని యెట్లుందురు నీ, లేమినిఁ గడు జిత్తములు చలించు మనుండెన్. 5^9

తే. లక్ష్మణుఁడు లక్ష్మణుఁడు కృతలక్షణుండు, తప్తకాంచన భాసురధామదేహుఁ
డన్నయెడఁ భక్తిగలఁడు నిన్నాత్మఁ దలఁచి, తలఁచి వగనొందు హాతల్లి తల్లి యనుచు.

క. నీవు ధరాపతిత్రుంబులు, గావించిన భూషణములు గాన్పించిన సు
గ్రీవునితో బద్ధస్నేహా, వేశితబుద్ధి యయ్యె నధిపతి మిగులన్. 511

వ. రామలక్ష్మణులకు నానివయుంబునంగల యనుకంపావిశేషంబును మజ్జనకుఁడగు
జగత్ప్రాణుని ప్రసాదంబు కలిమిం గడలిఁ గడచి వచ్చితి మదీయాగమనంబున
కెదురు చూచుచున్న కపినికరంబు కరంబు నానందంబునొంద న్భవదనుగ్రహం బు
నం బయోరాశి మరల న్నక్రమంబునం దాఁటిపోవంగలవాఁడ నని పలికి వెండియు

క. భూవిభుఁ డనంతుఁ డనఁదగు, నావిభుతమ్ముఁడు ననంతుఁ డతులితబుద్ధి
న్నీవు వసంతవు తమముకు, న్నావుడు వంతటును జనకనందన ప్రీతిన్. 513

చ. వెడవెడ నమ్మి యిట్లనియె వీరవరా మదధీశునాజ్ఞ ని
జ్జడధిఁ గ్రమించి వచ్చినయసాధ్యబలాఢ్యుఁడ వౌదు రామభ
ద్రుఁ డిటకు వచ్చి దానవులఁ ద్రుంచి బలం బెసలార నన్ను నె
వ్వుడు గొనిపోక గల్గు నను బోటికి దుఃఖము పారమొందునే. 514

చ. అనిపదనంబువంచి విపులాశ్రుసమార్ద్రకపోలయుగ్మయై
జనకజ యూరకున్నఁ గపిచంద్రుఁడు తత్సతి కిట్లు వల్కె నీ
మనమునఁ జింతఁజక్కుము క్రమంబున రాఘవుఁడింతు వచ్చి దై
త్యనికరము న్వధించి ముదమార నినుం గొనిపోవునంగనా. 515

వ. అంతియేల నీవనుమతింపవు గాక వీఁక నియ్యశోకవృక్షవాటికాసహితంబుగా నిన్నెత్తికొనిపోయి రామలక్ష్మణులసన్నిధిం బెట్టఁజాలనే యని పలికి వెండియు,

ద్వ్యక్షరకందము. మానము నీమనమున నను, మానము నను నమ్ము మిన్నమనుమని నినిన
మానిని నీ మేనున్నన, నూన మమానమును నెమ్మి నూనుము నమ్మక్. 517

చ. అనుటయు సంతసించి జనకాత్మజ యంగ్గొని మన్నిజాకృతిం
గనవలతేనిఁ జూపెద నగంబులు వాదగు కాలిపెద్దవే
లిఁ జిగుపుంగఁజాలి బలిష్ఠుఁడఁనంచుఁ గడంగి మేను వెం
చెనతఁడు విశ్వరూపముఁ బ్రసిద్ధముగా హరి వాల్చు కై వడిన్. 518

క. చుక్కలు తలపువ్వులుగా, నక్కంజవిరోధిశనకు నవతంసముగా
దిక్కులు వసనంబులుగా, నక్కపి సర్వజ్ఞుఁడొప్పె నతిపూర్ణుండై 519

ఉ. ఈగతి మేను వెంచిన కపీశ్వరుఁ గాంచి మహీజ చాలఁ జా
లీగతి నద్భుతాకృతి వహింపఁగ నేరికివచ్చు నీవు ము
న్నేగతినుండి యట్ల ధరియింపుము సూక్ష్మశరీరము న్నభో
భాగము భూమియుం దెసలు బ్రద్దలగున్ దమ వింకఁ బెంచినన్. 520

క. కడు నమ్మితి నీరూపం,బుడుపతికిమించెఁ బెంచుటుడుగుమిఁక నా
వుడు విరళదేహుఁడై యు,క్కుడు మోదము జనకకన్యకుం బొనరించెన్. 521

వ. ఇట్లెప్పటియట్ల సూక్ష్మశరీరుండై యమ్మహీతనయకుం బునఃపునర్వందనంబులు గావించి తత్సుందరీడెందంబు మహానందంబు నొందందగు భాషణంబులాడి యొక్క యవసరమ్మున. 522

క. హనుమ ప్రయత్నంబున డాఁచినరాముని యుంగరంబు సీతకుఁ గాన్పిం
చినఁ జూచి యాఁడుడీఁ గై,కొని యొడ లంతంతకుం గగుర్పొడువంగన్. 523

ఉ. కన్నుల నద్దుచు న్మనమునం గుబుసఁ జేర్చుచు ముద్దువెట్టుచుం
గన్నుల నమ్మదాంబువులు గ్రాలుచుఁ గాఁగఁ గపీంద్రు నెంతయుం
బ్రస్సన సేయుచు న్మగనిమాటలు దెల్పుచుటుంచు నూర్మికం
బ్రన్న వేఁడుచు న్నృపతిఁ గాంచినయట్లు సంతసించుచున్. 524

సీ. ఇందాఁక నను గాసి యెందుండితి వటంచు, విభుఁ గూర్చి వచ్చితివే యటంచుఁ
గడలి నెవ్విధమునఁ గడచి వచ్చితి వంచు, నీ వెట్లు పాసితి నృపతి నంచు
నీవున్నఁ దెమ్మనే రావణుం డనుచును, రాముండు నను జూడ రాఁడె యనుచు
రామలక్ష్మణులకు క్షేమమే యనుచు నన్నెంత పాపపుజన్మ మో త్రికనుచుఁ
గీ. చేతు మోదమున శిరమునఁ జేర్చికొనుచు, భర్తసన్నిధి వడసిన పగిది నధిక
మోహమందుచు మఱియు నమ్ముద్రికాళి, వీక్షణ మొనర్చి పల్కెఁ బృథ్వీతనూజ.

క. మేనికిఁ బ్రాణముఁ దెచ్చెను, దానవు మద్ధితమునకు నిదానవు గానం
దానవుఁ గూల్ప నరేంద్రుం, దేనవు నవుఁ బాటుగల్గదె తేజన్నా. 526

క. నీవిట వచ్చినపుడు నీతో విభుఁ డేచునియె నన్నుఁ దోడ్కొనిపోవం
గా వచ్చితివే యని యా, పావనిమూర్తికి నిటుల్చుఁ బొంగుఁ జెలంగెన్. 527

వ. ఇవ్విధంబున నతిరిక్తహర్షపరాయత్తచిత్త యగు నమ్మత్తకాశిని యత్తరుచరోత్తమున కిట్లనియె. 528

క. నీవసమానుండవు నే, నేవిధమున నీఋణంబు నీఁగుదుఁ ముని సం
భావిత నీకతనఁ బునర్జీవిత నైతిం గదుం బ్రసిద్ధము గాఁగన్. 529

ఉ. నాపకుపాటు లెల్లఁ బవన ప్రియనందన చూచినాఁడవ
బ్బూపతితోడఁ దెల్పి రఘుపుంగవుఁ దోడ్కొనివచ్చి రావణు
న్నూపణఁ జూపరు ల్వొగడ రూఢి వధింప నొనర్చి నన్నుసం
ప్రాపితధైర్యఁ జేయుము కృపాపర మ్రొక్కెద వేయునేటికిన్. 530

వ. అనుటయు నప్పవనతనయుం డమ్మలికమ్ము గ్రమ్ముదేఱ నయ్యమ్మకు నెయ్యమ్ముగా నిట్లనియె. 531

క. ఖరనఖరంబుల నరహరి, హిరణ్యకశిపున్వధించు కైవడి నదోఁప
స్వరనఖరంబుల రాముఁడు, దురాత్ము రావణువధించు దురమునఁ దరుణీ. 532

ఉ. సుందరి యోపల రాముఁ డనుజన్మసమేతముగాఁ బ్లవంగపు
ల్బృందడిసేయ నెట్లయిన సాగరము న్వెస నిగ్రమించి దై
త్యుం దును మాడి యంతఁ బరితుష్టమనస్కత నొందియాతఁడో
సుందరి నిన్నుఁ గైకొను విశుద్ధచరిత్రవు శోకమేటికిన్. 533

వ. అని పెండియుం దగిన వచనంబుల నూఱడించి. 534

క. వారాశి కెదురు సూచుచు, నీరాకకై రఘురాము నిలుతురు ప్లవగు
ల్వారా కపివర్య యనుచు, నీరాకాచంద్రవదన యొసఁగుము సెలవున్. 535

క. నావైపఁ బ్రాణములిడి రఘు,భూపతియుం దదనుజుండుఁ బూవనుతుండుం
జాపులు దీపులఁ బట్టఁగ, భూపుత్త్రీ మాతు విపుడు పోవఁగవలయున్. 536

ఉ. జానకిఁ గాంచివచ్చితి నసాధ్యజవోన్నతి లంకనంచు భూ
జానికిఁ దెల్పఁగం గను నిజమ్ముగ నమ్మఁగనిమ్ము ప్రత్యభి
జ్ఞానము నావుడుం జనకకన్యక సంతసమంది యమ్మరు
త్సూను మొగంబు గాంచి పరిశుద్ధపరిస్ఫుటభాషణంబులన్. 537

ఉ. భాసురచిత్రకూటకృతపర్ణకుటీరమున న్వసింపఁ గా
కాసురుఁ డేఁగుదెంచి నను వారియొనర్ప నరేశ్వరుండు ని
ష్ప్రాసితుఁ జేసె వాని నొకకన్ను వగిల్చి యెఱుంగ రెవ్వరుం
బ్రాసవిదూర యివ్విధము రాఘవు లిద్దరు నేనుఁ దక్కఁగన్. 538

క. కావున నీ కెఱిఁగించిన, యీవిధము నరేశ్వరునకు నేర్పతెలిపి చో
నీవు ననుఁ గాంచి వచ్చుట, భావింపంగాఁ దెలియుఁ బలికి ముదమునన్. 539

క. వీఁడు ధరానందనఁ గన, వాఁడని రాముండు మిగుల నమ్మఁడుకుఁ సతీ
చూడామణి యొసఁగె న్నిజ, చూడామణి బ్రహ్మచారిచూడామణికిన్. 540

ఉ. నూత్నసరోజగంధి సువనోః తమూర్తికి నివ్విధి న్నిజో
రత్న మొసంగినం గొని శిరంబునఁ జేర్చుచు నమ్మణి న్మహా
యత్నముతోడఁ దాఁచి పవనాత్మజుఁ డంతయు వేడ్క మానినీ
రత్నము వీడుకోల్వడసి రాత్రిచరేశపురిక్షయార్థియై. 541

క. దుర్భరపరుషాకృతియుత, దుర్భవులు జనకకన్యతో రాఁగా దు
ర్భార్భటి నాడిన ట్లనుట, దుర్భేద్యక్రోధవహ్ని వివశాత్ముండై. 542

వ. సహింపక హనుమంతుండు లంకాపురాభిముఖుండై కేళీవనోద్యానంబునకుం జొచ్చి. 543

క. తోఁటలుఁ బూఁదోఁటలు నంటి, తోఁటలు ననఁదమలపాకుఁదోఁటలు నగలు
న్వాటములు వాజిశాల, వాటము లురువేదికాసువాటములు లూడ్చెన్. 544

వ. వెండియు. 545

సీ. విస్తారఫలతరువిస్తారములు రాల్చి సాలము ల్సాలము ల్నేలఁగలపు
సారము ల్గైన కాసారమ్ములు గలఁచి గొమ్మలు గొమ్మలుఁ గూలఁద్రోయు
గోపురస్పర్ధులు గోపురమ్ములు వ్రాఁకు ఖగముల ఖగముల కడకుఁద్రోలుఁ
బోటుల గుండుల పోటులఁ బెదరించు ధామము ల్ధామము ల్నామమడఁచుఁ

గీ. దావలమ్ముగ భద్రదంతావలమ్ము, లున్న శాలలు నురుమాడు నగ్రవాల
జనితవాతూలవిభ్రమజ్జలదశకల, సంభవుం డగు పవమానసంభవుండు. 546

క. వారనికింక స్థలం బొద్వార మధిష్ఠించి దైత్యవారము దన్నుం
దూరమునఁ గాంచి సింహకిశోర మనుమ మిగుల భీతిఁ జొచ్చి కలంగన్. 547

క. విహరించుచుఁ బ్రాణంబు లపహరించుచునున్న ప్లవగపతిఁ గాంచి భయా
వహమగుచుఁ బారెఁ దనుజని, వహము పులిం గాంచి కదుపు వాలుపడువునన్.

ఉ. అంతం గొందఱు మానవాదనులు రక్షోధ్యక్షునిం గాంచి యు
ద్వృత్తంబు స్ఖలితాపివ్యాలాత్ములగుచున్ హాహాధ్వను ల్మీఱ ని
స్స్వోత్సాహంబుగ నిట్లు పల్కిరి దశాస్యా పట్టనద్వార మా
క్రాంతం బయ్యెఁ జుమీ యొకానొక ప్లవంగస్వామిచే నెంతయున్. 549

చ. కటకట యిట్టి యద్భుత మొకప్పుడుఁ గానము బ్రహ్మచారి య
గ్గుటుఁ డొకఁ డీవు దెచ్చిన ధరాసుతకుం దగు మాటలాడి యు
ద్భటగతి నిందు వచ్చి మనపట్టణతోరణ మెక్కి క్రవ్యభు
గ్భటకమలాకరంబుఁ గలపన్ దొడఁగెం గరివోలె నుగ్రుఁడై. 550

క. ఉపవనములు పవనహతి, స్వపత్రలాపతితంబులై విధముగ మిగుల
న్విపులతరద్ధితవాలవి,నిపాతితములయ్యె నొక్కనిముసములోనన్. 551

క. కపిమాత్రుండు గాఁడు నృపా, కపిమాత్రుఁడు గాని లోకకంటకవాని
న్నిపుణత దెత్తు రయొ సర్వకపుఁ జూ చితివేని జాలఁ గీడగు మనకున్. 552

వ. అనవుడు. 553

ఉ. కన్నుల నిప్పులొల్క దశకంఠుఁ డఖండితబాహుసత్త్వసం
పన్నులఁ గావరూపుల నపారజవాఢ్యులఁ బల్వుర న్నిరా
పన్నుల దైత్యులం గని కృపారహితుని వక్కణించుని
న్నన్నదె కల్పరందు మిము మన్నన సేయుదు నంచుఁ బల్కినన్. 554

క. ధృతిగతి తత్సేనా, చతురంగములను వ్యూహంగ శంఖారవముల్
చతురత్వాభ్యుదితముగ, జతురత నడిపించి రసురసైన్యాధిపతుల్. 555

వ. ఇట్లు సైన్యంబులు నడిపించుచు. 556

ఉ. దుందుభులుం భజింద్రిపు లుదగ్రభవిశేష ఉన్నేరు లమ్మరు
త్సంఘపుఁ జుట్టుముట్టి నిశితప్రదరంబుల నొంపఁ దోరణ
స్తంభనిజ్జృంభితుం డమితసత్త్వుఁడు వాయుకుమారుఁ డాహవా
రంభుఁడు పేర్చి కృత్యనికరమ్ముఁ గరమ్ములఁ బట్టి వైచుచున్. 557

చ. దనుజులు వాఁడిమ్ములఁ దఖంబునఁ బైపయి బాణవర్షము
న్ననిచినఁ గొండకైవడి విశిఖ్ఖులవృష్టి వహించి వాలసం

జనితమహోద్ధతిం దనుజసంఘము నుద్ధతి మాన్చి వెండియున్
మొనసిన నుగ్రుఁ డిట్లు కపిమూర్తి వహించె ననంగ గరాళుఁడై. 558

క. పదవాలకరనఖరములఁ, గదిమి విసర్రేసి వచ్చి యశ్వాళిన్
మదగజతురగస్యందన, పదాతులం బరిమార్చెఁ బవనభవుఁ డొకమాత్రన్. 559

వ. ఇవ్విధంబునం జతురంగంబులం బరిసమరి. 560

ఉ. రూఢధృతి న్విరోధుల శిరోధుల వాలము చుట్టి తోరణా
రూఢుఁడు వాయునందనుఁడు రోదసి పిక్కటిలంగ నార్చుచుం
గాఢజవంబునం జలధిఁ గల్పుచుఁ బేర్చుచు నివ్విధి న్ననిన్
త్రొవ్వధిప ఖేచరాలి దనుఁ బ్రస్తుతిసేయఁ జెలంగి యాడుచున్. 561

ఉ. వారక వెండియుం దనుజవారము దన్నెదిరింప నయ్యెడ
ద్వారముఁ జేరఁబిల్చుచు నవార్యబలోద్ధతిమై తగ న్బహి
ర్ద్వారముఁ జేరి నిల్వఁ దనవారల చావు గనంబుఁ బందలో
వారలచే నెఱింగి పరివారముఁ గాంచి దశాస్యుఁ డార్తుఁడై. 562

ఉ. ఘోర విచిత్ర మొక్కప్లవగాధముఁ డిందఱ గాత్మసోత్తమా
చారుల సచ్చివారుల విచారవిమూఢులఁ జంపె నద్దురా
చారునిఁ గూల్చి రండని ససంభ్రమత న్నియమించెఁ బాపవి
స్తారచరిత్రులన్ దివిజశత్రుల నేడ్వురమంత్రిపుత్రులన్. 563

ఉ. తప్తహృదబ్జుఁడై విభుఁడు దమ్మిటు పంపఁగ సత్వరంబున
వ్సప్తహయోగ్రమంత్రిసుతసప్తక మెంతయు నుబ్బిమీఱ ను
త్తప్తభుజుల్ నిశాచరులు దారుణరావము గూడి కొల్వ సం
తప్తసువర్ణభాసురరథద్విరదాశ్వచమూసమేతమై. 564

క. చని పవనతనూజుం గనుఁగొని పొదువుం దేయుఁ దనుచుఁ గోల్తుసేయన్
హనుమంతుఁడు తవమనముఁ, గనుమాన మొకింత లేక యతిమాత్రుండై. 565

క. గొదకొని మదకరిపదములఁ, జెదఁ జదిపి నభంగి శుక్రశిష్యబలంబుం
జిదురుపలు సేసి మదమెసఁగ దనుజమంత్రిసుతసప్తకముఁ గిట్టి వేసన్. 566

క. వాలము కరవాలముగా, శాలము గావించి మర్కటాధ్యక్షుం డా
భీలముగా దనుజులకుం, గాలముగా నప్పు డిటుపగాలం బరుమన్. 567

గీ. ఇట్లు పోరాడి యిరువుర నెత్తి కేలఁ, బట్టి శిరముల నొండొండఁ బగులవేసి
దానవామాత్యపుత్రసప్తకము నొక్క, పెట్టఁ బంచత్వ మొసరించి పేర్చి యార్చి.

క. పంచత్వం బొనరించె న్యంచద్గర్వంబఁ బంచభూపహేతులం ద
త్ప్రాచకము మంత్రిపుత్రక, పంచత్వం బెఱిఁగి దనుజపతి మది నొవఁగన్. 569

క. ప్రాప్తసువాలభ్రమణ, వ్యాప్తజగత్త్రాణఘనసహాయత వాతుమ
ద్దీప్తాగ్ని మంత్రిపుత్రక, సప్తకవన మిట్టులేచ్చ సాభసవృత్తిన్. 570

వ. క్రమ్మఱ నెప్పటి యట్ల తోరణస్తంభాధిరూఢుండై విజృంభించుచుండె. 571

క. హతశేషులచేఁ దనమంత్రితనూజులు దెగుటవిని యధికకోపమున
న్వ్రేతుండగు రావణు నాకతి, నతనిసుతుఁడు వెడలె నక్షయబలుండగుచున్. 572

సీ. కాలకింకరసదృశాకారదేహంబులు గ్రాల పార్శ్వముల రాక్షసులు నడువ
రథనేమిహయఖురసింధురఖురపదోద్ధితరజము నాకధునిఁ గర్దమము సేయ
నింతవిక్రమశాలి నీకఁ జూడమని తండ్రి తనలోన నమితమోదంబు నొంద
నక్షయుం డితఁడు ఘోరాక్షునకుఁడు పత్త్యసమృద్ధి నని సురావళి వడంక

గీ. నధికరాక్షసవంశకుమారుఁ డెల్ల, వికతమునఁ బక్షులపసవ్యగతులఁ దిరుగ
నరదమునఁ డెక్కియున గ్రద్దలాకుచుండ, నెలమి రావణనందనుం డిట్లు వెడలె.

క. అక్షయుఁ డీక్షించె న్సహస్రాక్షసదృక్షు న్సపక్షగక్షాదక్షు
న్పృక్షుచరాధ్యక్షు నసత్రక్షశ్శిక్షావిచక్షు రాజీవాక్షున్. 574

వ. కనుంగొని. 575

క. తలపడి తకకంటె న్మును, దలపడి పోరాడి పరతనయుని బాహా
బలజలధిమగ్నమగు నిజ, బలజలధిం గాంచి రోషభరితుం డగుచున్. 576

క. కోలలు గురియఁ డేయ న్వారి, గోలల్ గ్రియు హనుమ లెక్కగొనక బలువిడి
న్వాలములు గురియ నసుర కీ, లాలంబులభంగి వానిఁ జక్కడఁచె వెసన్. 577

ఉ. వెండియుఁ జండకాండములు వ్రేసినవాని యాజ్యముఁ గ్రుమ్మరింపఁగా
మండెడు నగ్నివోలె హనుమంతుఁడు పేర్చి దశాననాత్మపు
త్రుం దరచాపుచావ నొక దొడ్డశిలం దలవ్రేయ నొచ్చి యా
తం డవశత్వమొందియుఁ బరంపడి విక్రమదోహలంబునన్. 578

చ. మనుజవిరోధి తన్న వెడమాయలు వన్నినఁ గోపమెత్తి య
ద్దనుజవిరోధి యక్షయకృతప్రకృతు ల్దగవొందనీక యా
తని మెడ వాత్మవాలకలితమ్ముగఁ జేసి ధరిత్రి వేయుడుం
గనుఁగవ నశ్రుధార లొలుక న్విలపించుచుఁ గూలె సోలుచున్. 579

క. తుయరహితుఁ డనిలసుతుఁ డక్షయు రహితప్రాణుఁ జేయఁ గ్రమ్మఱి దనుజు
ల్భయవృత్తిం బుత్రపరిక్షయ మెఱిఁగించుటయుఁ బఙ్క్తికంఠుఁ డార్తిన్. 580

క. అక్షయుఁడు దెగినయపుడ క్షులక్షణగర్వోన్నతిక వేయుంతఁ బరిగిన
న్వ్యాత్మవగాథ్యక్షు బ్రతి, శిక్షింపఁగ లేరటంచుఁ జింతయు నంగన్. 581

చ. అశనిసమానుఁ డక్షయుని నగ్రజుఁ డింద్రజిదాహ్వయుండు దం
డ్రిపలుఁపు దీర్తు నేనని వడిం జతురంగచమూసమేతుఁడై
వితతరథప్రబద్ధహయవేగముఁ జూపఁగ నిచ్చెఁ దోరణ
స్థితు హనుమంతు నిం దొడరు ధీరత వెల్వడి యొండు రుద్ధతిన్. 582

ఆ. అట్లు వెడలి యక్షయాంతకు నరసి, పవనజుఁ గాంచి పరమసాహసమునఁ
జేరఁజరిగి జంభజిజ్జైత్రుఁ డిట్లని, పలికెఁ గనుంగొనిప్పు లొలుకఁ జూడ. 583

ఉ. ఇక్కడవచ్చి కొందఱ విహీనపరాక్రముల న్వధించి నీ
వెక్కుడు శూరతాశాలివని యెంతయుఁ బొంగెదు మచ్చరాహతిం
జిక్కవయేని యేటికి వసాన్యుఁడవంచుఁ దలంపవమ్చ నం
చక్కటి నాకుఁ దాక్కి చతురంగములం బరికొల్ప నుగ్రుఁడై. 584

సీ. కంధానసింహగఘననహూంధము బ్రాఘ్నంఁ గేసరికిశోరంబు వరుసఁ
బటుతరోన్నటనిగభటవిమర్దకేళి నర్తింపు సలయుగ్రమూర్తి యనఁగ
రథరథిసారథి ధ్యాకోటుల నీవలావలఁ గావించు హరియనంగఁ
బక్కిరాకుంతు దైత్యపతిని దోఁక బిగించి వనధిఁ గ్రోఁబడఁ ద్రుంచు వాలియనఁగ

గీ. నట్లు సంగరకేళీవిహారమగ్న, లింపఁ దవ్వు నిలింపు లగ్గింప మెఱయు
చున్న పవనతనూజాతు నురుభుజాని, జృంభణము సైఁపకయ్యింద్రజిత్తుఁ డలిగి. 585

మ. తనపై సాలవయంబు వైన వదియుం తంతన్ని వర్తించి యా
తనిపైఁ దీక్ష్ణశరంబు లేయుటయు దైత్యాళి భీతిల్ల న
క్కపి కాయము బింబముగ్వ నెంతయు సరోషస్ఫూర్తి నవ్వానరేం
ద్రుని టాలాంబుజము స్ఫలీకు ఖుములం దూటించి పెల్లార్చెనన్. 586

ఉ. వానరుఁ డొక్కగండశిల వైచినఁ జాగ్గ ముర్చి యెంతయుం
బూనికవైమదివ్యశరము ల్లనుపంతుఁడు పొల్లుసేయ న
ద్దానవుఁ డంబుజాననకదంబము దేవకదంబమెల్ల నా
హానినదంబు సేయఁగ రయంబెసఁగం దెగ వాపియేయుటున్. 587

క. మతుసమావేశితు హనుమంతుం జుట్టికొని బ్రాహ్మ్యమగు నయ్యస్త్రం
బాతఁ బ్రబంధించెం గను, బాతంబులు ప్రోయ గగన మల్లలనాడన్. 588

స్రగ్ధరావృత్తము. భీమబ్రహ్మాస్త్రపాశాపిహితు హరిసుతుం భీషణాటోపభర్మి
ష్మస్మామేఘప్రకాశు న్పృథగచరితు నక్షోభ్యవత్మ్రుమద్య
ద్గ్రీష్మార్కప్రతాపు న్ప్రథుసహితసుశోర్ధ్ని న్మహాబాహు దీర్ఘా
యుష్మంతుం బాపఁ డద్దైత్యుఁడు గని యధిశోష్యక్షుఁడై చేరియుంతన్.

క. పట్టికొని నిజరథంబునఁ, బెట్టికొని యేఁగానియితఁ డభేద్యుఁ డెవరికిం
బట్టువడఁ డివ్విధంబునఁ, బట్టువడుటు లీలయనుచు భావింపఁ డెదన్. 590

వ. ఇట్లు సురభిమానంబున నవ్వనచరేంద్రు నిజరథంబునం బెట్టికట్టి మహానందంబున శంఖ
భేరీ మృదంగ ప్రముఖ నిఖిల జయధ్వానంబులు నింగి ముట్టఁ గదలి. 591

చ. పురమునకెల్లవారుఁ దను బోరనఁ గీర్తనసేయ వాయుజుం
డ్బురముఁ జేల నిట్లు కపిపుంగవుఁ డోడక వచ్చి రాక్షసే
శ్వరునకు మ్రొక్కి చూడుము నిశాచరనాయక కట్టితెచ్చితిం
దరుచరునం చుఁ జూపిన ముదంబునఁ బుత్రకుఁ గౌఁగిలించుమున్. 592

ఉ. తోరణమెక్కి రక్కసులఁ ద్రుంచుచు నక్షకుని న్వధించి యా
ఘోరణముఖ్యులం జగిపి దోర్బలనిర్జితశక్రజిద్వైనసీ
తోరణమాచరించుటకుఁ దోఁచినవాఁనిఁ బట్టితెచ్చితో
రా రణమా నిన్నుఁ గొనియాడఁగ నేరితరంబు చెప్పుమా. 593

వ. అని మఱియుఁ బ్రియనందను నపరిమితమధురవచనంబుల నగ్గించి రక్షోధ్యక్షుండు
వృక్షచరాధ్యక్షు నిరీక్షించి రూక్షాక్షరపరుషవచనంబుల నాక్షేపించి. 594

క. ఎవ్వఁడ వెవ్వఁడు పుత్తునీ, వివ్వనరాశిఁ దరించి యేతెంచితి ని
న్నెవ్వఁ డిటఁ బంపెఁ జెపుము, నవ్వనచరుఁ డసురుతో ననియెడరంగన్. 595

ఉ. రాముని యాజ్ఞఁ దెచ్చితి ధరాసుతఁ గన్గొన వారిధిం గ్రఘు
స్వామియనుగ్రహంబున జవంబున దాఁటితి వాయుపుత్రుఁడ
న్నీవది నొవ్వ దైత్యుల ననేకులఁ బట్టి వధించితిం గపి
స్తోమము సంతసింప నినుఁ జూచి భవత్పురిఁ గాల్చి పోయెదన్. 596

వ. అని పలికి వెండియు. 597

క. అవినీతిపరుఁడ వగుని, న్నవనీపతి సంహరించి యవనీతనయా
వనజాక్షిపెఁ గొనిచను, నవశ్యమున రాక్షసేంద్రుఁ డాగ్రహుఁడగుచున్. 598

క. ఈతని చరవరుఁ గపటా, న్వీతు వధింపఁ దగ దని విభీషణుఁ డనుచు
ధూతాఘుఁడు వారించెం, దూత యవధ్యుఁ డని పలుకుదురు బుధులనుచున్. 599

క. ఈకరణి నివారింప మహాకోపము నొంది రావణాసురుఁ డసురా
నీకములఁ గాంచి యీకపిఁ, దోఁకకు నగ్గిఁ దవిలించి త్రోలుం డనినన్. 600

మ. దనుజుల్ తైలవిలిప్తవస్త్రవితతిం దద్వానరాధీశవా
లనిబద్ధం బొనరించి ఘోరగతిఁ గీలాప్రస్ఫురద్దవ్యవా
హనుఁ గీలించి సురేంద్రజిద్విహితబ్రహ్మాస్త్రప్రబంధప్రమో
చనవాతాత్మజుఁ బొమ్ము పొమ్మనిరి హాస్యంబు లర్పింగించుచున్. 601

ఆ. ఇట్లు సోఁకుమూఁక లెలమి నవ్వుచుఁ దమ, జిహ్వసంతసింపఁ జేరివాని
తోఁక రవులఁ బెట్టి తొలఁగి పొమ్మనుటయుఁ, గాలిచూలి మిగులఁ గసరువొడము

క. కీలిప్రకలితనిజఘన, వాలాలాతభ్రమణవివర్ధితవహ్ని
జ్వాలాజాలుండై యాగ్గోలాంగూలోత్తముఁడు సకోపుం డగుచున్. 603

క. పురమునఁ గల బంధురసుందరమందిరవారణాయుధస్థలగర్భా
సురుచిరలసత్ప్రాసాదవరథంబుల కెక్కి పెట్టె దహనము వెట్టెన్. 604

క. పొగ వెడలి యెల్లదిక్కుల, బుగబుగ మనుచుంట లెగయఁ బొరిబొరిఁ దనుజా
ల్యగణొంది పక్షికులధరఁ, దెగ జెరి సతిపీత నేల తెచ్చెనటంచున్. 605

వ. అంతం గ్రమక్రమంబున నప్పావకుండు ప్రవృద్ధార్చియై పేర్చె. 606

క. దళమగు వహ్నిజ్వాలలఁ, జెళచెళయని చిటిలి సౌధబృందము వడఁగా
గళగళ మందుము హాహాధ్వని, కుళికయములుగా వగచి మిగుల భయపడి రసురుల్. 607

గీ. రాముకోపాగ్ని యిట్లు చుర్రుటుకుచేర, దాని లంకాపురము నేర్పు చున్నదనఁగ
వాయుతనయుండు గొంటు నైవడి నజోరు, వాలదండంబు ద్రిప్పుచు వర్తిలంగ. 608

సీ. ధామము ల్నిర్ధూమధామముల్ చేసి జోకమరుపూఁదోఁటలు గమలఁజేసి
వస్త్రంబులను గృష్ణవస్త్రంబు లొనరించి భూరిశాంతయును విభూతిఁ జేసి
కలశాలలెల్ల నింగలశాల లొనరించి జాలంబులను శిఖాజాలముంచి
యవరోధ మధికధూమావరోధముఁ జేసి పటురూపములు విరూపము లొనర్చి

గీ. మండపంబులు మండెను మంటఁగలిపి, గుమ్మములనెల్ల నిప్పులఁ గుమ్మరించి
కాయమానంబులు దగ్ధగాయమాన, ములుగ నొనరించె హరికాలకలితవహ్ని. 609

వ. ఇట్లాత్మవాలాఖిలవహ్నిజ్వాలాజాలంబుల వాతూలతనూజుండు లంకాపురభేదనం
బు భస్మంబుఁ గావించుచుండె నట్టియెడ. 610

ఆ. కంటిమంటఁ దోఁక కంటించికొనివచ్చి, క్రాలుచున్న కాలకాలుఁ డనఁగ
నీతఁ డొప్పెననుచు హృదయంబులఁ జలించు, చుండ నసురు లున్న యూర్వశేశ

చ. కొలఁకులఁ జేరువారుఁ దమకుం బొగచుట్టిన నశ్రువారిక
న్గొలుకులఁ గాఱువారుఁ గపికుంజరుఁ గాంచి భయాతిరేకులై
కేలుఁగేలఁ బాఱువారుఁ గడుఁ గేకలు వెట్టెడువారు నెంతయు
న్వాలు వెలంబాఱువారు నయి విహ్వలమందిరి రాక్షసాధముల్. 612

సీ. బడబాగ్ని జలనిధి వెడలి లంకాపురి, నేర్చుచున్నదని యూహించువారు
నదె విభీషణుఁడు పుణ్యాత్ముఁ డాతనియిల్లుఁ, జేరదగ్గి యని వీక్షించువారు
నీకపి లయరుద్రుఁ డిదె ప్రళయంబుగా, నితరంబు గాదని యెంచువారుఁ
గొని తెచ్చికొనినట్లు క్రోఁతితోఁకకు నగ్గిఁ, బెట్టె నీలఁదూఱుచుఁ దిట్టువారుఁ
గీ. పూర్ణమై మంటకును హుతభుక్శిఖాక, లాపముల ద్రుందువారు విలాపమొందు
వారు బంధుల బేర్కొనువారుఁ బెల్లు, వారునైరి రక్కసులు గడవగలఁబొగులు. 613

క. వాయుసుతుం డెసకొల్పఁగ, వాయుసఖుఁడు పేర్చి ఘనమువారణ నేర్చె
న్వాయుజవాశ్వనుదేభర, థాయతకేతననికేతనాదుల నోడక్. 614

గీ. కపికులాధీశ్వరుఁడు దాపికాఁడుగాఁగఁ, బొదలు ఘూకతము బుసఁ బురము సొచ్చి
ముఖ్యధనధాన్యపరిధానములు హరించె, గాలిచెలికాఁడు జిహ్వమకన్న గాఁడు. 615

ఆ. సమనివార్యభావిసాగరబంధన, సాధనోపకరణసవరణలకు
నధికయత్నమొప్ప నంగారములు గాల్చి, చందమొందె బవననందనుండు. 616

వ. తదనంతరంబున నిజలాంగూల భ్రమణాగ్ణిమథన సముద్భూత పావనీయాగ్నిం బూర్వసుధాశనరుధిరాజ్యధారాచ్ఛటాసేకంబునం బ్రవృద్ధంబు గావించి మంత్రసుత సప్తశాత్రుయకుమారాది పశువిశసనంబు గావించి వేల్చి పురందరాది బృందారక సందోహంబు సంతోషంబునొంద రక్షఃస్త్రీశాప మంత్రంబుతో లంకాపురంబుఁ బూర్ణాహుతిఁ గావించి తద్ధూమఘ్రాణంబున ఖచరకిన్నరీ కాంతాసంతానంబులు మొదల నాంజనేయ సోమయాజి యాజిలీలామఖంబు నిర్విఘ్నంబుగా నానందసాగరావభృథస్నానంబు గావించి కాంతిం బొందివరలె వాఁ డైతినమనంబునన్. 617

క. వాలాగ్నికీల మరుదై, వాలగతిం జల్లనగుట నసుధాతిశయో
జ్జ్వలకరుణాసుధారస, మూలంబని తలఁచికొని ప్రమోదభరితుఁడై. 618

క. తనసేమము గోరెడు భూ, తనయకుఁ బ్రణమిల్లి పోయెదనని తదాజ్ఞం
బడిదాంచె వారిరాశిం, జనితపరమశైత్యలబ్ధిజతాక్లేశన్. 619

ఆ. కనిన వనచరులు చెంచి కాకేళిజ్యాఖ్యుఁ, డగుచుఁ గడలిఁ దాఁటె నగ్రమునఁ
దన్ను నెదురుసూచు తరుచరవర్యుల, ప్రాణవాయువనఁగ పవనసుతుఁడు. 620

వ. ఇట్లు మహాబలులు నిజవిక్రమకర్కశలాంగూలవిక్షేపప్రసూతప్రభూతమహాబలంబున సముద్రంబు పాయవడం జేయుచు వచ్చుచుండె నంత నయ్యంబున నవలివలి ముఖులు దను లోన. 621

మ. చనుదెంచుం బవనాత్మజుం డదె ఘుమ్మఘుమారావతారావమో
యనవీతెంచెడుఁ దద్రవోదితరవం బంబుప్రతీక్షించుచుం
డ నభోభాగము భూమియుం దెసలు నిండం బర్వ తేజంబుతో
ఘనుఁ డాకీశవిభుండు వచ్చెఁ బ్లవగోత్కంఠం బఱుంతంబుగన్. 622

ఉ. దక్షిణవార్ధితీరము ముదంబెసలారఁగ నిట్లుచేగ వ
చ్చ్యాత్తుచరోత్తమం గని ప్రహృష్టమనస్కత వానరాళి ప్ర
త్యక్షసమీరణుం డితఁడటంచు నుతించి కవుంగలించి తా
రాక్షితిపుత్రివార్తఁ గని యాతఁడు నమ్మ చెప్పెంగ యుక్కుమన్. 623

ఉ. గంతులు వైచి రంతఁ బ్లవగప్రభు లంగదముఖ్యు లప్పుడు
త్సంతతిఁ జుట్టి ముట్టి కడు సంతసమందుచుఁ బల్కి రీవుస
త్సంతతి సన్నుతింపఁగఁ బసం జలరాశిఁ దరించి ధారుణీ
సంతతిఁ జూచి వచ్చితి వసాధ్యబలుం డవటంచు నెంతయున్. 624

క. వేయువిధంబుల సన్నుతి, సేయ న్మనమున వేడ్కసేయం దగన
వ్వాయుతనూజుండు పుష్కు, నాయతగర్జాధ్వనిప్రహాసితధ్వనితోన్. 625

గీ. జలనిధిఁ దరించి క్రమ్మఱ సాగరంబు, దాఁటివచ్చుట మొదలుఁ దుదయగునట్లుగాఁగఁ
గలుగువృత్తాంత మెల్ల నక్కపివరులకుఁ, దెల్పె నెడ యీఁ బంక్తిరథుండు. 626

క. సతి రాజవరాళిఁ బాసిన, గతిఁ బ్రాణముఁ జిక్కఁబట్టి గతిలేమి నసం
గతి నిలుగుమిగుల సీతా, సతి యున్నది రాజవరాళి సన్నిధిలేమిన్. 627

క. కావున వేవేగ న్మన, మీవిధ మురఘూత్తమునకు నెఱిఁగింపుటకుం
బోవుద మనవుడు విని సం, భావనమెసఁగం గపిప్రవరులు ముదమునన్. 628

క. ఆడుదురుఁ బాడుదురు గుమి, గూడుదురు సమీరజన్ముఁ గొనియాడుదురే
ట్లాడుదు రోడుదు రుత్సర, మాడుదురు మనంబు లధికహర్షంబులుగాన్. 629

వ. తదనంతరంబున. 630

ఉ. అంగదజాంబవద్ధనుమదాదు లతిత్వర నమ్మహోదధి
స్సంగతతీరము న్విడిచి శైలశిలామహిరుట్లతామహో
త్తుంగనదీవిశాలమగు తోరపుమార్గముపట్టి యంత న
ష్టాంగుమ భల్లుకప్లవగపుంగవు లెంతయు హెచ్చరింపఁగన్.

వ. నిరంతరప్రయాణంబులం జని చని కిష్కింధాపురసమీపగతమధువనంబుఁ గనుంగొని

క. ఉల్లంబుల వెల్లివిరియ, నల్లాసలసల్లపారిక నోలాడి కపు
ల్లుల్లుకరరు లక్కాననముం, బల్లన నాలువంకఁజొచ్చి భయవిరహితులై. 634

సీ. ఫలములనెల్ల నిష్ఫలములుగా రాల్చి యాకులఁబ్రోవుఁ జీకాకుపఱిచి
విరిపిండిఁగొని వావిరిపిండి గావించి లతములు గాఁగఁ బల్లవములూడ్చి
మూలంబులెల్ల నున్మూలము గ్గావించి యూడల వ్రేలాడి యూడఁదీసి
కలకంఠములనొప్పు కలకంఠములఁజోపి గములయి తేఁటి భృంగములఁదోలి

గీ. ఘనలతాతతియములు బరిక్షయ మొనర్చి, కపివరులు వనమెల్లనుఁ గాసిచేసి
రవనిజావార్తఁ దెచ్చిన యట్టివార, లగుట నించుకయేని భయంబులేక. 635

క. మధుపానం బొనరించుచు, మధుపాన మొనర్చినట్లు మత్తులగుచు న
మ్మధువనముఁ గాచువారల, విధువనముం జేసి రసమవిక్రమవృత్తిన్. 636

క. జనకజఁ గనుఁగొనఁ జనమున్, వనరాశియు దాఁటి యొద్దవచ్చె ననుచు న
వ్వనరాశిఁ గాసిచేసిరి, వనచరు లనివార్యశౌర్యవర్తను లగుచున్. 637

ఉ. తద్వనరక్షు లాత్మజను తాపసఁ గాంచి నమస్కరించి భా
స్వద్వగపుత్రచిత్ర మొకవార్త వినందగు నంగదాదు లు
ద్యద్విరదంబులో యన భయంబణుమాత్రము లేక వీఁకయు
న్మద్వనమెల్లఁ గెల్లఁగిల సాల్వడఁజేసి రొకింత లోపలన్. 638

క. త్రిప్రగతినేము చని ప్లవగప్రభులం గాంచి యుడుపఁగా నడుగక వా
రప్రతిహతప్రభావు ల, గ్రప్రతిములు నగుచు నవనిఁ గలిపిరి వనమున్. 639

క. ఇందిందిరములు కుసుమ మ,రందముఁ గ్రోలునెడ కుస్థిత సంగ్రహములు మో
పందలఁ దునట్టి మధువన, మందఱు నగచరులుఁ గలఁచి యాడిరి స్వేచ్ఛన్. 640

చ. అని వనముం గలంచిరని యాడినమాటకుఁ బొంగి జానకిం
గనుఁగొని వచ్చి రట్లగుటఁ గాదె భయం బొకయింత లేక మ
ద్వనమున సంచరింతు రనివార్యపరాక్రము లంచు రామచం
ద్రుని కనుజన్ముఁ డయ్యుత్తమకుఁ దోయజమిత్రకులీనుఁ డిట్లనన్. 641

క. మన హనుమన్ముఖ్యులు రా,మునకేగి సంతసంబు మల్లడిగొనఁగా
జనుదెంచి యిపుడు మన్మధు, వనముఁగలఁచి యాడుచున్నవా రట వింటే 642

క. కృతకార్యసిద్ధి నరుదెంచితిరని సంతోషభరితచిత్తు లగుచు వా
రతిలోకపరాక్రము లీ,గతి వర్తింతురని మదిఁ గానఁగ వచ్చెన్. 643

ఆ. అనిన రామచంద్రుఁ డనుజన్మసహితుఁ డత్యంతహృష్టమానసాబ్జుఁ డగుచు
నిజము స్వామికార్యనిర్వాహకుల కిట్టి, చవు దగును గాదె యనిలతనూజ. 644

వ. అని పల్కునంత ధాత్రీపుత్రీకళత్రసుమిత్రాపుత్రులు తదాలోకన సీతానువార్తా
ర్థశ్రవణపరాయణచిత్తవృత్తులై యుండి రయ్యపరక్షణంబున. 645

క. ఆవన మిష్వాధమున వీ,తావన మొనరించి పృథురయంబు మెఱయ న
ప్పావని మున్నిడికొని ప్లవ,గావలి సనుదెంచె ధరణి యంతయు నద్రువన్. 646

ఉ. ఆత్మజవాపహాసితరయంబు బెసలారఁగ నిట్లు రా సమీ
రాత్మజుఁ డాత్మజన్మవిజితాత్ముఁడు జాంబవదంగదాదిపూ
తాత్ములఁ గూడి హర్షవినయంబుల ప్రోవన నేగి కాంచె శు
ద్ధాత్ముల రామలక్ష్మణుల మొంతకవ్రతుల సచ్ఛరిత్రులన్. 647

ఆ. కని నమస్కరించి కరములు జోడించి, తనముఖంబుఁ గాంచి తరుణి ధరణి
తనయ నితఁడు గాంచి చనుదెంచె నని రాముఁ, డాత్మఁ బొంగ నిట్టులనియె నతఁడు.

మ. కనఁగొంటి న్నతిసీత నశ్రుకణముక్తాదామసంవీత నే
కనికృత్తాంబరవృత ఘర్మసలిలాక్రాంతాననాబ్జాతఁ బా
వనసౌశీల్యసమేత భ్రమ్యదసురీవ్యాహారసంభీత నా
త్మనిబద్ధోగ్రఘనద్వియోగపటభూత న్ఘోరలంకారికన్. 649

సీ. అతిభయదోల్కాసహస్రంబులోపల నొక్కట రోహిణి యున్నయట్లు
శాలకంటకలతాప్రాంతరంబున నొకకలకలికిల్లి యున్నయట్లు
ప్రసవితేహామృగప్రకరమధ్యంబున నొక్కట సారంగి యున్నయట్లు
బహువిధశ్యేననివహసమీపంబున నొక్కెడ బాలకపోతి యున్నయట్లు
గీ. ప్రబలమార్జారికాకదంబములోన, నొంటిమెయిఁ గీరి కణకాచు నున్నయట్లు
క్రుద్ధదైత్యాంగనాప్రతిరుద్ధ యగుచు, నున్నయది సీత సన్నుతాపన్నజాత.

వ. అని విన్నవించి ధీమంతుం డగుహనుమంతుండు. 651

క. ఏ మరిగి యావ్యదిగ్గత, భూమీధరతరునికుంజపుంజంబుల న
బ్భూమిజ వెదకి కానక, యేమనిపోదుమని వికలహృదయుల మగుచున్. 652

ఉ. వెండి కడంగి రోయుచుఁ గుభృద్వివరంబు నొకం డెముఁ గాంచి మా
ర్తాండమరీచికావిరహితంబగు నగ్గుహ సొచ్చి యందు నిం
దుండన కెల్లునాననతోఁ దప మొప్ప ఘటించుచున్న యు
ద్దండమహానుభావ నొకతం గని భక్తి నమస్కరించుచున్. 653

వ. నిజప్రభాపటలతిరోహితకుహూతిమిర యగు నాస్వయంప్రభ మఱియు నాశీర్వచన సముచితాతిథేయంబులం బ్రియంబు నొందించి యమ్మహాబిలంబు వెలువరించినం దదుపాంతకాంతారాంతరంబున భరతాగ్రజకాంతామార్గణార్థ చింతాక్రాంతుల మగు మేము తరశిరస్కుల మగుచుం బ్రాయోపవేశంబు సేయం గుశాస్తరణంబుల శయనించియుంటిమి మయ్యవసరంబున. 654

క. మృత్యుర్థుల మగు మాకొఱ, కత్యర్థస్వాదువాదుఁ డగునొక్కఁడు సం
పాత్యభిధానుఁడు గోత్రా,పత్యస్థితిఁ దెలిపి చనియెఁ బ్రముదితుఁ డగుచున్. 655

ఉ. ఆఖగేంద్రుఁ డిట్లు నెఱరాగ మహోదధిమధ్యమంబున
న్రావణపట్టణంబున ధరాసుత యుండుటఁ దెల్పి పోవ నే
మావనరాశిఁ జూచితి మనతర మెంతయు వానరాళి సం
భావనసేయ వార్ధి సులభంబునఁ దాఁటితి దద్దయున్ దృతిన్. 656

ఆ. ఇట్లు కడలి గడచి యుడసెడ పిక్కువంబు, లెన్ని యేని గలుగ నేను గలఁగ
కప్పురంబు సొచ్చి యచటి లంకిణి గ్రచ్చి, తిరిగితిరిగి యొక్క తరువునీడ.

మ. కనుఁగొంటి న్నతి సీత సశ్రుకణముక్తాదామసంవీత నే
త్రనికృత్తాంబరపూత ఘర్మసలిలాక్రాంతాంగవాణ్యాకృతిం బా
వనసాశీల్యసమేత భ్రాంత్యద్భుతవ్యాహారసంభీత నా
త్మనిబద్ధోగ్రభవద్వియోగజవిభూతి న్ఘోరలంకాపురిన్. 658

క. కని వినయంబునఁ జేరఁ, జనునప్పుడ రావణుఁడు సనుదెంచి జగ
జ్జననియగు సీత బరుషవచనముల నొప్పించి యతఁడు చనియెం దెలుపన్. 659

శా. రక్షోధ్యక్షుఁ డిట్లు పోవుటయుఁ జక్రక్షాత్మలై భీమక
ద్రక్షుగ్రామిను లాతఁ డంబునను గర్జారావము ల్మీఱఁ బ
ద్ధ్యక్షీ రావణుఁ జెట్టపట్టుమని రూక్షాకారలై బిట్టుఁ ద
న్నాక్షేపించ ధరాకుమారి చటులదైన్యాక్రాంతయై మూర్ఛిలెన్. 660

క. నీకు శుభంబుగ నసుర, నీకుశుభకరము గాఁగ నేఁ గలఁగంటి
న్శోకింప నేల యని సీతకుఁ దెల్పెఁ ద్రిజట తగువాక్యములన్. 661

వ. తత్సమయంబున. 662

క. మాయమ్మ రామదూత సుమా యమ్మలికంబు వాయు మాపద లెల్ల
న్మాయమ్మగు నీయపకృతి సుమా యమ్మగు నింక రావణాసురపతికిన్. 663

క. అనుచు నసీతుఁడనై యుల్లసమ్మోదుఁడు నన్ను నక్కులసతీమణి న
మ్మనహృదయంబునఁ బో పొమ్మని పల్కిన నేను నీహితార్థుఁడ నగుచున్. 664

క. మన్నిజరూపముతోన ద్యుగన్నుతభవదంగుళీయకముఁ జూపిన వే
డ్కన్నన్నమ్మి మిగులఁ బ్రసన్నహృదయ యగుచుఁ జనకబాల ప్రియమునన్.

వ. భగవదీయసుందరచరణారవిందంబులు డెందంబునం దలంచి వందనంబులు గావించి సుమిత్రాపుత్రు సేమం బడిగి మీకుం బ్రత్యభిజ్ఞానార్థంబుగాఁ జిత్రకూటచిత్రకూట కృతకకృతకకాకాసురకథాకథనంబు నడిపి యప్పతివ్రతాశిరోమణి శిరోమణి యొసఁగి సెల వొసంగినం బ్రణామంబు గావించి నామగిడివచ్చునప్పుడు లంకాపురాభిముఖుండనై యెదిరికొనిన దనుజమంత్రిగుణసప్తకంబుఁ బంచత్వంబు నొందించి యక్షయుం బరిక్షయంబు గావించి తదనంతరంబున నింద్రజిద్విసృష్టనాగశిలీముఖపాశప్రబద్ధుఁడనై నగుమదీయవాలాగ్రంబున నద్దనుజపతి యగ్గి ముట్టించిన నయ్యనలం బప్పుత్రోత్కృష్టోద్రేకవాయువశంబునం బేర్చి కరంబు దన్నగరంబు భస్మీభూతంబుగా విడిచిన కౌతుకుండనై తరుచరవమూసాగరమ్మున నానందంబుఁ బ్రమ్మరం బ్రమ్మఱ సాగరమ్ము గడచి యేతద్వృత్తాంతంబు నీకెఱిఁగింపం గంటిం గృతార్థుండనై యుంటి నని పలికి సీత నుద్దేశించి వెండియు నిట్లనియె. 666

క. కన్నీ రుపరంబునఁ బడి, సన్నగిలుంగాని కాల్వ సాఁగుట లేదే
మన్న విను జనకతనయా, త్వన్నయనతటిక్తహృదయతాపము పేర్మిన్. 667

చ. అదియొకఁ డేమిగాంత వినుమన్నలినాయతనేత్ర వంత వ
ట్పదములు గాఁచి ఘమ్మరసపాన మొనర్పవు గండుఁగోవెల
ల్లినుమవు పల్లవంబులు ద్విజిహ్వులు వాయువుఁ గ్రోల వేమిచె
ప్పఁ దరు లిగుర్ప వాగ్రఫంభతుణ సేయవు పత్తు లవ్వనిన్. 668

తే. హెచ్చి దశకంధరుఁడు చెఱదెచ్చి పెట్టి, ఖచరకాంతలు దమపంతఁ గట్టిపెట్టి
యంతఁ గరంబుల మహిజాకాంతఁ గూర్చి, చింతనొందుదు రెకవేఱ చెప్పనేల. 669

వ. అని పలికి రామచంద్రుం గనుంగొని. 670

క. జగతీసుత సంతోషాభిగమ యగుచు నీకుఁ బ్రత్యభిజ్ఞానార్థం
బుగఁ జూడామణి యొసఁగెన్, జగదీశ్వర చూడుమని పొసఁగఁ జేనిడినన్. 671

క. మణిఁ గాంచి జనకకన్యామణిఁ గాంచినయట్లు పొంగి మహివిభుఁడు నభో
మణివంశజుఁడు సద్గుణమణి లక్ష్మణుఁ గాంచి మధురమందమృదూక్తిన్. 672

గీ. రత్నగర్భాతనయ శిరోరత్న మిట్లు, పంపు టరయంగ నిజభార్య పరమదుఃఖ
భరితయై యుండనోర్చి తెప్పగిదిఁ గఠినహృదయుఁడవటంచు ననుఁ దూఱుటే యొనర్చె.

వ. అని పలికి కన్నీరొలుక నూరకున్న యన్నం గనుంగొని సుమిత్రాపుత్రుఁడు విషాదం బెదర నిట్లనియె. 674

క. అవనిజ యమ్మత్త్యాంగత్యవిహీనతఁ జెంది దూలు టది సూచించెన్
భవదంగుళీపలాలిత్యమవు నిమ్మణి తొంటిపట్ల నలఁగమిఁ గంటే. 975

క. పద్మభవుఁ జెయిది రక్షస్సద్మపరిసరోపవాససంస్థితిఁ బలసెం
బద్మాలయోపమకు నస్మత్స్మృతి కిట్టు లనఁదచాడ్పునఁ గట్టా. 676

క. అని వగచుచున్న తమ్ముని, గనుఁగొని రాముండు శోకగద్గదకంఠం
బున నేడ్చె ధరణిసుతఁ జేర్కొని తరణిసుతుండుఁ గూడికొని శోకింపన్. 617

వ. తదనంతరంబున హనుమంతుని పలికిన శాంతవచనంబుల నందఱుఁ దెలివొంది రమ్మ
హీభుఁడు పవనపుత్రుం బ్రియవచనంబుల నభినందించి. 678

మ. బహునక్రోద్భటతుంగభంగవిచలత్పాథోధి లంఘించి దు
ర్వ్యహగర్వస్థితి నక్షయాదిదనుజవ్రాతంబు ఖండించి త
ద్గృహసౌధాదిక మాత్మవాలకలితాగ్నిజ్వాలఁ జక్కాడి యు
ర్విమహీపుత్రికిభవార్తఁ దెచ్చితివి సామాన్యుండవే పావనీ. 679

క. క్షోణీసుతవార్తఁ బరిక్షీణీకృతమయ్యె ననుచుఁ జింతించెడు మ
త్ప్రాణము నిలిపితివి జగత్ప్రాణాత్మజ వశమె నిన్నుఁ బ్రస్తుతిసేయన్. 680

క. అని మఱియుఁ బవనతనయునిఁ, గొనియాడె రామవిభుఁడు గుణుఁడరిపుజుఁడుం
గొనియాడె లక్ష్మణుండుం, గొనియాడెం బ్లవగతతియుఁ గొనియాడెఁ గడున్. 681

మ. తను నిట్లందఱు సన్నుతింపఁగ జగత్ప్రాణాత్మజన్ముండు రా
మనరేంద్రాదులఁ గాంచి యిట్లనియె న్క్ష్మాపుత్రి లంకాపురి
న్ఘనదుఃఖాబ్ధి మునింగియుండెఁ గనుపేక్షావృత్తి గాదింక నూ
ల్కొనకం డంభోధి దరింప రణుఁ గుశీలుం బట్టి పాలార్పఁగన్. 682

క. అని యిట్లనిలతనయుఁడు చెప్పినపని కనుకూలు రగుచుఁ బ్రభుహర్షాబ్ధి
మ్మనిగి రని చెప్పి వెండియు, ననుమోదరసార్ద్రహృదయుఁడై యిట్లనియెన్. 688

మత్తేభకందగర్భితసీసపద్యము.

సు-జలమేఘాకృతి సాధుపోషణరతీ సామాగమోద్యత్స్మృతీ మహేశ
సు-లలితానందద సారసాంచితపదా లాక్షణ్యనాభినవాక్షితఫర
ప్ర-బలదైత్యోత్కర పర్వతాశనికరా పాపాఘదర్వీకరా పరేశ
య-ఖిలబాధాపహారి సద్గుణగుహా కీశోరుసౌఖ్యావహా శశిముఖ
విమలయశ పండితావన। సమరవిజయా, చక్రహస్త సర్వాత్మక సా। రమకుట
గరుడతురగ వి। శ్వవహిత పురవస్ప్రభ, విభవవిహితవర్తి మునివినుతయుక్తి. 684

చతుర్విధకందము.

హంసశశినేత్ర దైవవ్రతంసా। శంసితచరిత్ర। దైత్యధ్వ। శంసా।
హంసహాయువంద్యసారశు, భాంసా హంసనుత నిర్దయావిధ్వంసా. 68

మాలిని. నిగమనిగమవాసా నిస్తులస్వర్ణవాసా, వినతవినతదోషా వేదవిందాబ్జదోషా
సుగుణసుగుణరుద్ధా శుద్ధపాపీరుద్ధా, జగతిజగతిగోళా ఛత్రవత్కృత్తగోళా.

గద్య. ఇది శ్రీసూర్యనారాయణ పదాబ్జధ్యానపరాయణభూరిధైర్యవినయ రామనార్య తనయ పండితసేవాసముచ్చాయ కొత్తపల్లి లచ్చయప్రణీతం బైన దాశరథివిలా సంబను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము

శ్రీరామ.

# దా శ ర థి వి లా స ము.

## ష ష్ఠా శ్వా స ము.

క. శ్రీమానినీమనోజ్ఞశ్రీల, తామరసమరందపానతాత్పర్యమిళిం
దా మేరుతుల్యవేంకట, ధామమహామధ్యదళిందధామముకుంభా. 1

గీ. అవధరింపు మధికహర్షి వాల్మీకిమహర్షి యిట్టు లనియె నట్లుసంత
సాబ్ధి మునిఁగి రాముఁ డర్కనందనుఁ గాంచి, యిట్టు లనియెఁ బ్రేమ మెసఁగ మెసఁగ.

క. ప్రాణంబులు మనకు జగ, త్ప్రాణాత్మజుఁ కరుణఁ జేసి క్రమ్మఱఁ గలిగెం
బ్రాణము లాలింపక మ, త్ప్రాణేశ్వరి వెదకె నితఁ డుదధిమధ్యమునన్. 3

చ. ఇతని నుతింప నాకు వశమే యది యట్టుల యుండె నిమ్మహీ
పతులబలాఢ్యు లైనప్లవగాధిపుల న్సమకూర్చు మబ్ధి ను
చ్ఛ్రితఘనభంగలబ్ధిఁ దరించి దశాస్యు హరించి మించి మ
త్పతి సతి సీతఁ జూడక యసాధ్యము సంపరితాప మాఱునే. 4

సీ. శశికాంతవేదికాస్థలవిరచితసుశయ్యాతలంబుఁ జెంద నార్ద్ర
దేహ లై సౌరభోద్గీర్ణకారణతాళవృంతానిలాశ్లిష్టవిపులమార్గ
కుంతల లై మహత్కాంతాపదృక్పరిచారికాశతసహస్రములు గన్న
నైన నాడికములు నల్ల మద్బాహుతస్సోపలాలిత లై సుగోష్ఠ్య సౌఖ్య
లీల మెలఁగుచుట్టిలేమను భువనాంతరమునఁ గటకటా నేల రాక్షసీమ
హోగ్రతర్జనముల నొక్కట వణఁకుచు, నుండవలసెఁ జిత్ర మొకఁడు గాదె. 5

క అని మఱియును వగచు రాముం, గనుఁగొని సుగ్రీవుఁ డేను గలుగ విచారం
బున కెడయీకుము ధరణీతనయాపహారువధ సలుపుదము మొదలన్. 6

వ. అని యిట్లారాధనసాధనపోషణంబు లగుభాషణంబు లాడి యప్పుడు. 7

క. అవనిఁ గలప్లవంగమపుంగవులన్ జతగూర్చి తెచ్చి కనుఁగొంటె మహా
హవకర్కశాంగు లియ్యుర్వీధవ వీరల కడ్డమె విరోధిదైత్యబలంబుల్. 8

ఉ. సంభరియింపఁ జాలునె యసాధ్యతరం బగుమద్భుజంబు వి
శ్వంభర యంచు నీ ప్లవగసైన్యము దాఁటెను నభ్రవీథికిన్

దంభ మొకింత లేదు వసుధాధవ చూడుము నావుడుం బ్రభో
జ్జ్వలభీకరాస్త్రుఁ డర్కకులతిలకుండు సంతస మందె యిట్లనున్. 9

క. కడు సంతస మందితి నీకుఁ దడ, వేటికి నబ్ధిఁ జేరఁ దరుచరబలము
న్నడిపింపు మనుడు సూర్యసుతుఁడు సంభ్రమ మెసఁగ సమరదోహలుఁ డగుచున్.

క. హనుమద్గజగవయగవాక్షనలాంగదపనసదధిముఖప్రముఖకపీం
ద్రనికాంతానక మగు, సైన్యనికాయము నాహవంబునకు నూల్కొలుపన్. 11

సీ. కుంభినీధరముల గ్రద్దిఁ బద్దలు సేయఁ జాలినహస్తముల్ చాఁచికొనుచు
ఖచరకాంతాప్రమ్లోకంబులు సుడివడి తిరుగ వాలంబులు ద్రిప్పికొనుచు
దిఙ్మదదంతిశ్రుతిస్ఫుటితంబుగా సింహనాదంబులు చేసికొనుచు
వెలయ డెబ్బదిరెండు వెల్లువల్గలకపిసేన వేవ్వేగ వీక్షించి రామ
చంద్రుఁ డధికహర్షసాంద్రుఁడై యప్పుడు, సేంద్రనందనాంజనేయజాంబ
వత్ప్రముఖవనాటవల్లభప్రవరులఁ, గాంచి యిట్టు లనియె గారవమున. 12

క. భద్రముగాఁగ నపూర్వసముద్ర మనం గండమిగిలి మొన వెడలెడు ని
ర్నిద్రగతి నింక శాత్రవ, విద్రావణకేళి కిపుడ వెడలుద మనుచున్. 13

శా. తద్వాహిన్యధినాథు లెంతయు మహోద్యజ్జైత్రయాత్రాప్రశం
సద్వాక్యామృతగుణప్రయత్నభరితోత్సాహంబునం బొంగి మ
ద్యద్వేదండశరత్కఠీరణభుజద్వంద్వంబు లుప్పొంగఁ గా
నుద్వాహోద్వహనార్థులట్టులు సమీకోద్యోగులై రంతటన్. 14

క. ఉదయగిరిశిఖరిస్ఫురితసదినేంద్రేంద్రగు లన దశరథసుతు లనిలజాం
గదభుజశిరఃప్రదేశస్థులఁ దనర్చిరి మామకవారలకు ముద మెసవన్. 15

వ. ఇవ్విధంబున వాహినీధు లగు దాశరథుల కీశరథులై పొలిచి నడచి రంత వనచర
సమూహంబును భాస్కరసుతప్రేరితంబై పుడమి వడవడ వడంకఁ గదువడి న్నడు
కం దొడంగె నట్టియెడ. 16

క. తతవానరసైన్యసముద్ధితభూమీరజము వొలిచె దివిపద్గంగా
స్థితరత్నసరోరుహసంతతికిఁ బరాగ మయి యద్భుతస్థితి దోఁపన్. 17

క. పొన్నిఁ బెలగతి వాలము, లన్నిటి దివి నొరయఁ ద్రిప్పి యాడుచు వసతో
మిన్నేటిఁ గూడఁ బొంగెడు, మన్నీటికిఁ జేర నడిచె మొన యలఘుగతిన్. 18

చ. ముదమున నిట్లు రెండవసముద్ర మనం గపిసైన్య మేగి త
త్సదమలతీరపావనవిశాలలసత్పులినప్రదేశమున్

గదిసె నవంతరంబ పొడగాంచిరి రాఘవభానుసూను లా
పదపథసన్నిరుద్ధఘనపథ గవినిద్రము నాసముద్రముక్. 19

క. కని యంత రామలక్ష్మణు, లనఘులు పవనతనయాంగదాంసతలంబుల్
ఘనరుతులం డిగిరి గిరియుగ, మునఁ డిగు హైమరథసింహములజంటు యనన్. 20

వ. ఇట్లు కల్పకతరుస్కంధంబులంబోని తరుచరస్కంధంబు లవతరించి చమూనాథపరి
వేష్టితులై సమవిశాలచంద్రికాధవళశిలాతలాసీనులై సముద్రతరణోపాయం
బుఁ జింతించుచుండి రంత సర్వనదరజలంబులను దత్తీరపర్వతగహనంబుల విడి
చె నయ్యవసరంబున లంకాపురంబున దశకంధరుండు. 21

క. ఈలీల రామలక్ష్మణు, లాలయునకు వచ్చి విడియుటాలించుట నొ
డ్డోలగమున మంత్రులఁ గా, ర్యాలోచన మడుగుచున్న యప్పు డతినిభృతిన్. 22

మ. దశకంఠానుజుఁ డవ్విభీషణుఁడు భ్రాతం జేరి కేల్మోడ్చి వీ
తశరుం డిట్లనిపల్కె నిష్ఠుఁడ యమర్త్యశ్రేణి ప్రార్థింప భూ
రిశరాసాయుధధారి వైరికుల మూర్విం గూల్ప నీలీల మ
ర్త్యశరీరంబు ధరించె రాముఁ డన సీతావ్యాజసంహారియై. 23

క. అని నారదాదిమునివరు, లన విందుము గాక యిన్నరులమీఁద
న్ననకాలు చనదె తుర చెప్పినపని గాంచునే కపిప్రకరంబుల్. 24

చ. ఒకకపి మున్న రమణిసరోరుహనేత్ర జలరాశి దాఁటి జా
నకిఁ గని యూఱడించి తదనంతర మొక్కుట మంత్రిపుత్రస
ప్తకము వధించి యక్షయకుమారుని శౌర్యమదం బడంచి తా
నిఁ పురి గాల్చి పోవఁడె భవత్పరివారము మాచుచుండఁగన్. 25

క. వాలి నిముఁ గొన్న హైహయుఁ, దూలించి భార్గవు న్విధూనముఁ జేసె
న్వాలిం గూల్చుట నీ, వాలించితి చలము విడువు మా పతిపయిన్. 26

వ. అని పలికె వెండియు. 27

క. ఎట్టిఁ దమ్ముని మాటల, నదిరెద వ్రేగ్గడలనేలుడికి నెడఁదం
గదియెడ నీదయ, స్పృదయు విడిచి బ్రదుకఁగలరు పిన్నలుఁ బెద్దల్. 28

క. కనరాక మనకు నెవ్విధ, మున దఁ చెడ దని యెంపఁబోకుము మది న
[illegible] 29

క. [illegible]
[illegible] 30

చ. కనకరథంబునన్ జనకకన్యక నుంచి పరేంద్రమహాని క
ప్పన మొనరించి కావుము కృపాంబుధి యంచు త్రికప్పు సైఁచి కో
పనుఁడవు గావు నీ వనుచుఁ బ్రాంజలివై ప్రణమిల్లుదేని యే
మని యనువాఁడు గాఁడు శరణార్థు నిజం గరుణించు నర్మిలిన్. 81

క. కొలము నొన్నరించితి వాకొలము న్నిల్పు మని నృపవరుం బ్రణమిల్లం
దలపకుట యూఁ కృశమూ, నలఁపఁ దటు గాన యిపుడ గను నిటు సేయన్. 82

చ. వననిధి దాఁటి వారిటుల వచ్చుటను సమ్మతిగాఁగ జానకిం
గొని చని రామలక్ష్మణుల నృపరణం బని సంధి చేయుటో
ప్పు నను నెల్లభంగులను బోఁడిమి నెంతును నీవు సీఁక దె
చ్చినదినమున్ దొడంగి శకఁ జేయును సౌమ్యత రాజమౌళికిన్. 83

వ. అని మఱియును ననేకభంగుల నుపన్యసించుచు. 84

ఆ. ఏ దోషరహితుఁ డవ్విభీషణుం డిట్లను, నిక నొంచు కలఁపు లెల్ల మాని
సీత నిచ్చి రాముఁ జేరి ప్రార్థింపుటకంటె బ్రతుకుఁ దెరువు వొకండు లేదు. 85

చ. అన విని క్రోధతామ్రనయనాబ్జుఁ డిట్లనియెన్ సహోదరుం
గనుఁగొని చాలుఁ జాలఁ దెగి కయ్యము చేయఁగఁ జాల వేని క్రే
వనొదిఁగి యుండ కిట్లు బలవంతుల మానవులం దెలుపుచు
న్మనుజభుగాళికిం బితికిమాటలు దెల్పఁగ నేల చెప్పవే. 86

ఉ. యక్షులమీఁద దాడి చనునప్పుడు నుగ్రవిడిం ద్రివిష్టపా
ధ్యక్షులఁ ద్రోలునప్పుడు భయం బొకయింతయు లేని రాక్షసా
ధ్యక్షుఁడ నొక్క మర్త్యునకు భయం బని వేఁడుట మెట్లు విద్విష
త్పక్షముఁ బూని నాకు నహితం బొనరింపఁ దలంచి తాత్మలోన్. 87

సీ. తపమున మెప్పి ధాత వరంబులీయ రానెంచి యక్షేంద్రు మాసించినావు
బుద్ధి చెప్పుటకునై యుద్ధనాధీశుఁ డ పిన్నదూతఁ జంపింప మిడినావు
బలిమిమై నిర్జరభామలఁ జెఱదెచ్చునప్పుడు వలదని చెప్పినావు
అలనాఁడు వారుఁ బిలువుమా ప్రేగనీక మించినపురముఁ గాల్పించినావు
నిందుకోలంపు మనుజుల యండఁజేరి, కొలిచి బ్రతుకు మటంచు వాక్రుచ్చినావు
వేఁడబంటుగఁ దలపోసిచూడ నీవు, మొదలనుండియు నరుణమ్మలకు తావు. 88

వ. అని తనమనంబున నితండు మదీయవైభవబలపరాక్రమంబులకు నసూయాగ్రస్తుండై
పలుకువాఁడు గాకేమి యని నిశ్చయించుకొని. 89

మ. వికటభ్రూకుటిదుర్నిరీక్ష్యుఁడగుచు న్వాఁ డంధ గాఢోద్ధతిన్
రికటుప్ప దన మాచరించి ప్రబలార్చిష్మచ్ఛిఖాజాలవ
త్ప్రకటక్రోధకషాయితాక్షుఁ డగుచుం బాదంబునం దన్ని మ
న్నికటంబు న్వెసఁ బాసిపొమ్మనియె న్నిష్కారణాహంక్రియన్. 40

ఉ. పొమ్మని తన్నినం సుగుణభూషణుఁడైన విభీషణుండు మహో
గ్రమ్మగు మూర్ఛఁ జెంది దశకంఠుఁ డఖండితలీలఁ జంద్రహా
సమ్మున వ్రేయఁ బూనుడు ససంభ్రముఁడై పఱతెంచి మాను ఘో
రమ్మని యాఁగ నయ్యెడఁ బ్రహస్తుఁడు హస్తము సాఁచి వారణన్. 41

క. తన్నివ్విధమునఁ గనలుచుఁ, దన్ని వెడలు మనుచు శోకతాపితుఁ డగుచుం
దన్నికృతి నోర్వక భ్రాతన్నిష్ఠురవచనముల నతం డిట్లనియెన్. 42

ఉ. ఇల్లములోన నీ చెడుట కోర్వక యింతయు నొత్తి చెప్పిన
న్నొల్లవు ప్రాణమానితము నొల్లనివానిక్రమంబున న్మహీ
వల్లభుఁ గానఁ బోయెద నవశ్యము నిన్నుఁ దొఱంగి సజ్జనుల్
డెల్లెడ నెట్టియాప్తుఁ డగు నేని త్యజింపుట నీతిధర్మమున్. 43

క. అని పలికి మ్రొక్కి వీడ్కొని, చనుదెంచి భక్తిపూర్వసాష్టాంగంబున్
జననిఁ గొనరించి యాపెకు, వినిచె నిజాగ్రజుఁడు పరిభవించుటఁ దెలియన్. 44

చ. ఇటు వినిపించి రావణునకే నభిమానిగ నైతిఁ దల్లి నీ
విటు విను మింక రాఘవమహీశ్వరునిం గొలువంగఁ బోయి త
త్స్ఫుటకరుణాకటాక్షపరివర్ధితవర్తన నొంది యుండెదం
గటకటపాటు మాని గజగామిని వే సెలవిమ్ము పోయెదన్. 45

క. అనవుడు భయమందుచుఁ దజ్జనని కుమారకునిఁ గాంచి స్వాంతములోన
న్మను పాడిన నిజభర్తృవచనములు దలపోసి వీతసంభ్రమ యగుచున్. 46

శా. సంతోషంబు సుపుత్ర నీ కనుచు వాత్సల్యంబునం బల్కి యా
త్యంతప్రీతిఁ గుమారుఁ గౌఁగిటికిఁ దీయం బొంగి యాశ్వస్తక
శ్రాంతారణ్యము వీడకో ల్వహసి రక్షఃప్రాణవాతాహిభూ
కాంతు న్రాము సలక్ష్మణుం గనుమపేక్షస్వాంతభ్రమాతుఁడై. 47

మ. కరమర్థిం జని యాత్మకార పరమం గాఢోల్లసన్మందహా
సరమ న్వీడ్కొని రాఘవేశ్వరపదాబ్జద్వంద్వసందర్శన
స్థిరబుద్ధి న్నిజమంత్రులెంతయుఁ బ్రవృత్తిస్నవ్యూహం గొల్వఁగా
వరపుణ్యుండు విభీషణుండు జలధివ్యాకీర్ణ మా తత్పురిన్. 48

చ. వెలుఁగడి యంతరిక్షపథవిస్తవణోదధి సంక్రమింపుమనో
నలువురతో మ్రుక్కు శిబిరంబున దను, గొల్వఁగఁ గొల్వఁగోరి పలుకన్
బలుకడి యున్నత స్ఫురితవం బొనరింపుముఁ జెప్పుమింక గు
ల్బలువుర గొల్వ మున్న నరపాలకు పాలికిఁ బోవు నంతటన్. 49

క. అంచిత మగుతద్రక్షః, పంచకము దనర్చు మిగులఁ బాతిఁ గనుమ
న్నందించి రావణానుజుఁ, పంచప్రాణములు వెడలి పాఱు భంగిన్. 50

వ. ఇట్లు చని. 51

క. రోధనిరోధము నీరవి, రోధముఁ జతి తాను రావణరోధ మధికసం
బాధముఁ బ్రభులాంగూలో, గ్రసనముఁ గపియూధ ముసురశేఖరు లెఱుఁగన్. 52

చ. కనుఁగొని విస్మయంబున బ్రకంపము హర్షముఁ గ్రమ్మఁ గీశవా
హిని దరిఁ జేరి రాఘవమహీపతి నారయుచున్న వేళ న
ద్దనుజకులాధినాథుల దితస్వవిరోధుల సాధులన్ జగ
జ్జనుత వాదులన్ హ్యాతవిపాదుల వారి విభీషణాదులన్. 53

క. రావణు వేగులవారలు, గావలయు నటంచు వచ్చి కపులెల్లను ద
ద్భావము తెలియఁ మి వారల, నేవురఁ బట్టికొని చనిరి నృపుసన్నిధికిన్. 54

వ. తోడ్కొని చని తారకానికరమధ్యభాగభాసితుం డగు ప్రాలేయమయూఖుండునుం బోలె సమస్తవానరసైనికాంతరంబునం బ్రజ్వరిల్లుచున్న యన్నరేంద్రుం గనుంగొని సభక్తిసాష్టాంగదండప్రణామంబు లాచరించి రాక్షసోత్తములం గానిపించి మహాత్మా వీర లస్మత్స్వామిద్రోహ్యనన్యవార్తంబు పరిభ్రమించు రావణచారులు వారలు గానోపుదు రిప్పుడు చకంబుఁ బాదర్వగ నొందింతు మే యని పలుకు నిజానుగాధుల వాక్యంబు లాలకించి కరుణారససాంద్రుండగు రామచంద్రుండు తద్గుణి వారించి వారిం గాంచి 55

క. ఎవ్వరు పంపిన వచ్చితి, రెవ్వరు మీ రేమి పనికి నేతెంచితిరో
యెవ్వీటు మనికి నిక్కము, నివ్వాటిలం దెప్పుడే యనిముసస్మితుఁడై 56

తే. నగుమొగముతోడఁ గారుణ్యమిగుల వాసవ, రాముఁ డీరీతి నడిగినఁ బ్రణతుఁ డగుచు
భక్తిఁ గేల్మోడ్చి యిట్లని పల్కె నొక్కఁ, డప్పుడు గుణాకరానుజుండు విభీషణుండు.

చ. కవినుతకీర్తి రామ దశకంధరుసోదరుఁడ ... ఘయుం
త్రివరులు వీరు నీ రనుమతింప భవచ్ఛరణంబు వేఁడి నీ
దవుదయ సిద్ధపుణ్యజనవాంఛితభూతి గడుం దలిర్పఁగా
నవు నని యున్నఁ బోని ఖగదంష్ట్రులు గొంగ వీరు వచ్చితిన్. 58

క. రామునితో నెదిరిచి సం,గ్రామము సేయఁ దైవఁ జేయఁ గాలేఁడు రఘు
గ్రామణి శరణుపాయము సీ,తామణి నొసఁగి యని శరణు హితంబుగు నెప్పన్. 59

ఉ. బుద్ధులు సెప్ప నెవ్వఁడవు పొమ్ము మహాత్మ యొకండుగ కిట్లు సం
బద్ధపుమాట లాడెదవు ప్రాణము లైనఁ ద్యజింతుఁ గాని యా
త్మోద్ధతి తూల మర్త్యునిసముస్నతి సేయుట యెట్లు రావణుం
డిద్ధబలాఢ్యుఁ డేల యొకహీనను శరణంబు వేఁడెడున్. 60

క. అని పెలుచనాడి పరిభవ, మొనరించిన నతనియొద్ద నుండక నిన్నుం
గని కొలిచి బ్రతుక వచ్చితి, వనసుమతీ యీ విభీషణాఖ్యానుండన్. 61

తే. మాతులుఁడు నెల్ల నోర్చు మామాట మింత, లేక యాతని బ్రతుకుకు నక్కడంగి
యొత్తి చెప్పఁగ నీరకు మెత్తి బిట్టు, కాల దన్న నెవ్వఁడ పెట్టు కాలదన్న! 62

వ. అని సకరుణంబుగా వాక్ప్రవృత్తి సమస్తము నెఱింగించి భగవద్భృత్యకోటిం
గలిపికొని రక్షింపు మని ప్రార్థించినఁ రాముం డతనిం గటాక్షించి కపులదెస నిరీక్షిం
చుటయు. 63

క. పగవానితమ్ముఁ డితఁడుం, బగవాఁ డగుఁగాక యెట్లు మైత్రి యొనర్పం
దగువాఁ డగుఁ గను నిక్కృతిఁ, దగువాఁ డగుఁగాక యనిరి తగవరు లెల్లన్. 64

తే. అంత హనుమంతుఁ డితఁ డతిశాంతుఁ డింద్ర, జిద్విధాతాస్త్రనివహాతిఁ జిక్కియున్న
సమయమున రావణునిచేత సమయకుండ, నితఁడ కాఁడె నన్నిడిపించె నిద్ధబుద్ధి. 65

క. జాతి నితఁ డసురుఁ డేని, నీతాత్ముం డెవ్విధమున నిందాహ్వుఁ డగున్
జాతిగరిక ము విహీనుని,చేత మిగుల వలచు నిది ప్రసిద్ధము యనుకున్. 67

క. అనిలసుతుఁడు నుడివినవిధ, లనుకూలము లగుడు రాముఁ డయ్యనుగమనుం
గముఁగొని యభయం బొసఁగితి, ననుమానం బేల డాయ నపుదె మ్మనఘా. 67

చ. అని నెవరాఁగఁ బల్కి యతఁ డానతుఁ డైన గవు గిలించుచు
న్వ్యమము విరోధికమ్ముఁడవు ని న్గుణించుట విఁత గాదు న
న్గని శరణంబు వేఁడిన జగత్త్రితయావాసులు మెచ్చ రావణుం
డనుమక తక్కుఁడు న్మిగుల దుర్మతికి న్శరణార్థి వధ్యుఁడే. 68

వ. అని యివ్విధంబున నభయం బొసంగి కృపాతిశయంబున. 69

క. కలుషకలుషితాత్ముఁడు మొ,క్కలుఁ డగుభరద్రగజన్మ రాయము నలిము
క్కలు సేసి యతనిపదవి క,కలుషమతీ నిన్ను విభునిఁ గావింతు దయన్. 70

క. అని యతనిఁ గలిపికొని మా,తనిమంత్రుల గారవించి తన్ముఖమున శ
త్రుని బలపరాక్రమాదులు, వినుచు ముదము నొందుచున్న వేళ నిభృతుఁడై. 71

వ. పొగడుచుండెం డిట్లనియె. 72

చ. కరము దుర మ్మొనర్చి దశకంఠుని కంఠము లూడ్చి తత్సహో
దరుఁడగు వానియే లెడుపదం బొనగూర్చుట యెంత పెద్ద నీ
కరయ విధాతఁ గాదని తదంచిత శాశ్వతసత్యలోకసు
స్థిరవిభవంబు లాశ్రితులఁ జేర్పఁగ నోపుదు వాత్మ మెచ్చినన్. 73

క. అన విని భవత్సహాయాంబున వారిం గడఁగి తీర్పఁ బోలని కార్యం
బనఘా యొకఁడుం గల్గునె, యని యతని న్మెచ్చి రాముఁ డభినందించెన్. 74

వ. తదనంతరంబున సుగ్రీవాదులు రామచంద్రుఁ గరుణాసాంద్రుం దనిపొగడిరి విభీష
ణుండును మంత్రిచతుష్టయసహితంబుగా సంతోషించె నంత రాముండు నిజాంత
ర్గతంబున. 75

క. అంభోరాశి గభీరము, గుంభితనక్రాదిజంతుఘోరము విపులో
జ్జృంభితకపివాహినికి దుర్గంభస్థితి దీని నెట్లు దాఁటఁగ నగునో. 76

వ. అని కించిన్నిమీలితలోచనాలోచనుండై. 77

క. తుష్టి నుదధిఁ గొల్చి తదుపదిష్టసరణి గపికులాంబుధి న్గడిపి వనో
ద్దిష్టముఁ బడసెద ననుచఁ బ్రహృష్టహృదయుఁ డగుచుఁ దలఁపు లిగురొత్తంగన్.

క. ఆరాముఁడు శుచియై దర్భారచితపత్త్రాసనాసీనత నా
హారాంచద్వ్యవహారవిహారంబులు మాని జలధి నారాధించెన్. 79

ఆ. మఱియు భక్తియుక్తిమానసంబునఁ బయోరాశిఁ గుదురుపఱిచి రామవిభుఁడు
భావమేకముఖము గాఁ బెంచి సదధికప్రౌఢి మెఱయ నిట్లు ప్రస్తుతించె. 80

క. సరిదోఘంబెల్లను దమి సొంపుడగు నిన్నుఁ జేరి సమ్మోదించున్
ధరణీస్థితి భవదీయాధరణంబునఁ గాదె నిలిచెఁ దలపోయంగన్. 81

వ. నీవు సుగుణరత్నాకరుండవు గంభీరుండవు కవిశ్లాఘనీయుండవు నపారుండవు భువన
ప్రశస్తుండవు వని మఱియు ననేకవిధంబులఁ బ్రస్తుతించి కరకమలంబులు ముకుళించి.

మ. మతి నాపైఁ గరుణించి యీ క్షణము సన్మార్గంబు దోఁప న్సరి
త్పతి నాపైనము నిర్వహింపు మనుచుం బల్మాఱుఁ గీర్తించి యా
సతుఁ డైనం గరుణించి రాముని జగన్మాన్యుం గనం బోఁ డపాం
పతి నిర్గంధుఁడె యాతఁ డంచు విబుధుల్ పైపై ప్రసంగింపఁగన్. 82

క. ఇటు పొగడి జలధి నారసి, దటుకున సాక్షాత్కరింపఁ దలఁపఁ డనుచు సు
త్కటరోషదీప్తుఁ డగుచుం గటుకుఁ డదర గిల్చి ఘోరకార్ముకధరుఁడై. 83

శా. క్రోధోద్రేకవనోంబుజాతుఁ డగుచున్ ఘోరాస్త్రముం బూని య
ప్పాథోరాశి హరింప నిష్ఠురకృశప్రారంభుఁడైన న్నభో
వీథి వ్యాపె నినుండుఁ దారకలు పృథ్వింగూలె ముల్లోకము
ల్వ్యాఘం జెందెఁ గులాచలంబు లొరగెన్ బ్రస్నం జతుర్దిక్తటుల్. 84

శా. తద్బాణంబున కట్టు పుట్టుటయుఁ బాథస్స్వామి భీతిం గడు
స్సన్మానంబున రామచంద్రపదదీక్షాకాంతుకాయత్తస
ద్ధ్యానాశ్వస్థితి నొందెఁ గాని పటుభక్తిన్ వేఁడుచున్నాఁడటం
చు నన్నాజ్ఞాపేఁగఁ బోవఁ డయ్యె జడరాను ల్వానుల న్నేత్రురే. 85

వ. ఇవ్విధంబునఁ బొడము భయాతిరేకంబున. 86

క. బడబాగ్ని వేఁడికి న్నడి,వడి మొదునే నిపుడు రామబాణాగ్నిఁ గడు
జెడనె యని యతనిఁ జూడ, న్వెతలె జడధి మాంసంబు వేగిరపడఁగన్. 87

తే. వెడలి తగురీతి మూర్తిభవించి జహ్ను,కన్యకాగౌతమీముఖ్యమాన్యనదులు
మూర్తిమంతంబులై తన్ను మొనసి కొలువ, నబ్ధిసారానుకంపరసాబ్ధిఁ జేరె 89

క. వెలవెలఁ బోవుచుఁ జనిరా, ముల సచ్ఛరణయుగమునకు ప్రమొక్కి వినీతిన్
జలనిధి వచించె నృపవర, పలు వనివారలము కలఁగఁబడమె యలిగినన్. 0

క. ఏ దెలియు నెంతవాఁడ మ,హీమహితృపరా భవన్మహిమ బ్రహ్మసురేం
ద్రాదులు నెఱుఁగరు శత్రువి,భేది మదపరాధ మాత్మఁ బెట్టకు మింకన్. 91

క. ఈ యుదధి నెట్లు దాఁటుదు,నో యని తలపోసెదే యనీవు బుధవిబుధ
ధ్యేయుఁడ వమేయుఁడవు నా,రాయణుఁడవు నీవు మార్గ మడుగఁగలయునే. 92

క. కట్టా యూరక నాపైఁ, గట్టులుక వహింపనేల గట్టుం జెట్టుం
గట్టి యొకఁడు కట్టక పొడ,కట్టును మార్గంబు నన్నుఁ గడవఁగ మీరున్. 93

ఉ. సేతువు గట్టి రక్కసులఁ జీల్చి వధింపఁగ నేతోడ నీ
వీతటి నేగు మంచు వచియించి సముద్రుఁడు దృశ్యుఁడైన ను
జ్జ్వలకుతూహలంబున నిశాచరజాతుల నిర్ధిధక్షిసం
జాతుల గూల జేసె మును సాగరవేయఁగఁ బూను కోఁచేన్. 94

వ. అయ్యమోఘబాణుండు తదనంతరంబున నిజసైనికుల నాలోకించి కార్యదశానిరూప
ణంబుగా నిట్లనియె. 95

ఉ. గట్టులఁ జెట్టులం దెచ్చి కంధిఁ బడవైచి యడ్డుగాఁ
గట్టె రొకండు గట్టిన సుఖంబున లంకకుఁ బోయి రావణుం

పట్టికధింపవచ్చు నని పల్కిన రాముని భాషణంబులం
బుట్టినపంతసంబునఁ గపు ల్చెలరేఁగుచు నాడి రీగతిన్. 96

క. ఒకకట్టు గాదు జలనిధి, సకలంబును బర్వతముల సంపీహితము చేఁ
తరుఁ జాలునట్లు గాఁగం, బెకలించుచు మందరాదిపృథ్వీధరముల్. 97

క. అని పలికి మతిరయ నిట్లని, రఘుకుల నీ యానతిచ్చి కట్టులు సేయం
జనుఁ గాదె సేతుబంధన, మెనరింత మటంచు సంభ్రమోత్సాహమునన్. 98

క. బలిముఖు లర్ణవనిధికి, న్బలిందు ల్లానరించి విష్ణుపతి కెఱఁగి కడున్
బలిమి మెఱయ నందఱు గిరు,ల్బలులం బెకలించి తే నృపాలకునాజ్ఞన్. 99

వ. నలుదెసలకుం జని రట్టిసమయంబున. 100

సీ. లవణవారాశిఁ గాలువచేసి యిసుమూఱు దాఁటినపవమానతనయుఁ డొకఁడు
తాతకంటెను బలాతిశుఁ డీతం డని పొగడంగఁ దగువాలిపుత్త్రుఁ డొకఁడు
నుత్తరాశాపార మొక క్షణంబునఁ జూచి వడిరావలెతి శతబలి యొకండు
మును శైలకూటంబు మునులకై మోఁకాలఁ బగులఁజేసినఋక్షపతి యొకండు
దధిముఖుఁడొకండు గంధమాదనుఁడొకండు, నీలుఁడొకఁడు సుషేణుఁడన్వయుఁడొకఁడు
పనసగజగవయగవాక్షవినతతార,కేసరిప్రముఖులును దక్కినకపులును 101

మ. విపులాభోగము సంచలింప విబుధుల్ వీక్షించి హర్షింపఁగా
విపులాద్రుల్ పెకలించి తే నలుఁడు పృథ్వీనాథునాజ్ఞాపిత
క్కపులారీతిని దెచ్చి పెట్టు కుధరగ్రావాళిఁ జేసంది ని
క్కపయోరాశిని వైచి కట్టఁ దొడఁగెం గట్టన్ మహోజ్జృంభతన్. 102

క. తానే మేని సముద్రుని, పైనంచిన ముంపఁ దగుటఁ బటుకుధరంబు
ల్పైనందిన లుఁడు సేతువు, ధానోన్ముఖుఁ డయ్యెఁ గడు నిదానము గాఁగన్. 103

వ. అప్పుడు. 104

క. ఒకతరుచరుండు పదిగిరు, లొకగిరిఁ బదుగురువనాటు లొకవృక్షచరుం
డొకగిరిగా నిర్వహమునఁ, బెకలించి తెచ్చి రతితుంగపృథ్వీధరముల్. 105

చ. కతకొని వాలపాశములఁ గట్టి మహీధ్రచయంబుఁ గీశుల
ప్పుడు గొని తెచ్చు టొప్పె మును పూర్వసుధాశనులు న్సుధాశను
ల్గడఁగి పయోధిఁ ద్రచ్చి రది గాదని ఘోరసముద్ర మొక్కఁడో
క్కఁడ తరువంగఁ బూని రనువైవడి నెంతయు నద్భుతంబుగన్. 106

క. మన్నిటజలముఁ బీల్ప వర,దన్నాయతమ సేఁడి తరుచరులు జలదములం
ద్రగ్నఁ దడొక్కని కమ్ముచు, నన్నారఁ ద్రవ్వి తెత్తు రొగి ఘనగిరులన్. 107

వ. తత్సమయంబున. 108

క. అంగస్ఫూర్త్యాంచితయాజ్ఞాంగఫలప్రక్రియాబ్జజాండంబులచే
తంగోటులు విశ్వమూర్తిక్రియం గాలికొడుకు దనర్చె నధికార్దులచేన్. 109

సీ. ఏఁ గుంభకారుండ నిదె కుంభము లటంచు నిరుగేలఁ గొండ లొక్కరుఁడు దెచ్చె
నేఁ దంతువాయుండ నిదె యంశుకము లంచుఁ గఱకుటాఁబలక లొక్కరుఁడు దెచ్చె
నేఁ గృషీవలుఁడ నిల్లిదె హలంబు లటంచుఁ బఱపైనఱ్ఱాఁకు లొక్కరుఁడు దెచ్చె
నే రథకారుండ నిదె రథంబు లటంచు గిరిశిఖరంబు లొక్కరుఁడు దెచ్చె
నొకరొకరిఁ జూచి మెచ్చక యుబ్బుమీఱ, నవ్వులాడుచు శతయోజనప్రమాణ
సేతుబంధనిబద్ధప్రసిద్ధహృదయ, వరనస్ఫూర్తు లగుకపిమూర్తు లంత. 110

తే. లంకలో నన్నఘోరసాలంబు లిట్లు, కలుతు మనరీతి సాలము ల్విఱిచి తెత్తు
రసురగోత్రభవను మిట్లు రాచరింపఁ, దీఱు నని గోత్రముల్ త్రవ్వి తెత్తు రొప్ప. 111

క. తమకెదురువచ్చుప్లవగో, త్తమాంగముల మున్న వేడ్కఁ దమతెచ్చునగో
త్తమ లిడి నిలిచెద రధిక, ప్రమోదమున భారవహనభర మడుగంగన్. 112

ఉ. భూవనితాకుచాద్రులనుబోలు ధురీదకచందనాద్రిగో
త్రావలిఁ బట్టి యాడినకతంబున సంభవమైనయట్టి పం
కావహవృత్తి లేక విమలాత్మత నొందఁగ నేమొ తత్ప్లవం
గావలి యుబ్బుమీఱ ననయంబు మహోదధి నీఁదులాడుటల్. 113

తే. సేతుబంధనదీక్షాప్రసితవనోఁబు, జాతు లగుకపులకు భాస్కరాతపంబు
గలుగకుండఁగ నీరఁ ద్రిగతిఁ దనర్చెఁ, బ్రబలఖచరవైమానికపంక్తి చదల. 114

వ. ఇవ్విధంబున నద్రిజాలను లగు నమ్మహాబలు లగనగోన్మూలనంబుఁ గావించుట వింత
గాక యుండె నట్లు దేజోవలం దగు లలుఁడు భుజనరదితంబుగా నఘటించిన
తత్సేతుబంధనం బనిమిషోల్లాసకరంబు గాకుండియు ననిమిషోల్లాసకరంబై వనచర
గమనానుకూలంబు గాకుండియు వనచరగమనానుకూలంబై పుణ్యజనత్రాసకరంబు
గాకుండియుం బుణ్యజనత్రాసకరంబై సమచ్ఛాదికభంగంబు గాకుండియు సమా
చ్ఛాదికభంగంబై రమాకృష్ణాస్తోభిరామంబు గాకుండియు రమాకృష్ణానసో
భిరామంబై పంచదిసపరికమాప్తం బగుటయు. 115

క. గద్దలులుఁ బలెఁ దెలెన్, జెడ్డకరిణి నిలిపిలి కృతిస్వఁగలదే
నల్లగొలుకుకళ్ళు లీలిల్లి, గడ్లగదకె యనచు లిసిబగరాము నతిలన్. 116

ఉ. నరవరుఁ డాత్మ మెచ్చి వసుప్రియనందన వాలిపుత్ర భా
స్కరసుతముఖ్యులం దగఁ బ్రసాదమృదుస్నిగ్ధదృష్టిఁ జూచి దు

ష్కరయుగ నప్పయోధి నొకకట్ట యొనర్చితి రీయశంబు ను
స్థిర మయి యుజ్జగంబులఁ బ్రసిద్ధికి నెక్కదె సర్వకాలముల్ 117

క. అనఁ గపులు భవదనుగ్రహ,మునఁ గాక కడు న్సముద్రమున సేతు వొన
ర్పను మావశమె నీమన,మునఁ దలఁచినకార్య మది యమోఘము గాదే. 117

వ. అని సన్నుతించి రంత నంతవృత్తాంతంబు దశముఖుండు విని కలంగి శుకసార
ణాదిమంత్రులతో మంత్రాలోచనంబు గావించి లంకాపురంబు సురక్షితంబు గా
వించికొని యుండె నద్దినసావసానంబున. 119

క. నూత్నమతి న్వనరాశిఁ బ్రయత్నంబున దాఁటికొన్న యాతనిఁ బోలె
న్రత్నాకరయంతు నంబరరత్నము లోఁగొనియె ననఁగ రవి గ్రుంకెఁ దగన్. 120

వ. ఇట్లు కువలయవ్యథాకరకరగ్రహణంబు చాలించి యినుండు శాంతుం డగుటయును.

## —: సాయంకాలాదివర్ణనము :—

సీ. పడమటిదొరసానిఫాలభాగంబున నమరించు కాశ్మీరజన్మ మనఁగ
సంఫుల్లలోహితకసానుసముచితాస్తమహీధ్రగైరికధాతు వనఁగ
రవిరథపతనకారణవిభాజితపరస్వర్మధ్యవాడబవహ్ని యనఁగ
బ్రాహ్మణార్ఘ్యోదకబాణప్రభిన్నమందేహదేహోత్థశోణిత మనంగఁ
గోకనదపద్మరాగబంధూకబింబ,శుకముఖాశోకతామ్రకింశుకలసత్ప్ర
వాళసురగోపజతుచక్రవాకపక్ష,కాంతి నిరసించి సాంధ్యరాగము రహించె. 122

తే. సాంధ్యరాగపృథుచ్ఛవి సాగరోద,కంబు కీలాలపద్ధతి గానిపింపఁ
జెలఁగి యసురులు తద్రక్తసేవ సేయఁ, దోఁచి రన నొప్పె నియమ ప్రదోషవేళ. 123

చ. అనుపమదుఃఖపంకమలినాంగలతాఽపరిశుద్ధయై నవా
నవవనజంబు వాడఁ గరివ స్తనచక్రము లుబ్బువీడఁ బ
ద్మిని విషసంగ్రహం బనుభవించె మనోజశిలీముఖాహతు
లనికిన నొక్కతే కవుఁగవా యినుఁ బాసినదోషహేతువుల్. 124

తే. విష్ణుపద మనువిఖ్యాతి వెలయుచుండుఁ, గాన నయ్యెడఁ దోఁచు నఖంబు లనఁగఁ
గ్రమతరపద్మరాగప్రకాశమాన,తారకంబులు నభమున బూనటిల్లె. 125

వ. అంత నొక్కింతసేపునకు. 126

తే. రాజు చనుదెంచుచున్న వార్త విని ప్రమదరాంగన నిజాననాంబుజ మలమికొనిన
భ్రమరకంబుల నెగయించి ప్రబలెననఁగఁ, జీకటులు వాసిప్రాగ్దిశ చెన్నుమీఱె.

క. పవలు కువలయము రవిచే, నవయుట విని యమృతసేచనము సేయ సుధా
నవకలశ మెంతయు న్సముదవిధాతృం డెత్తె నన హిమాంశుఁడు పొడిచెన్. 128

క. త్రిజగత్సృష్టివిశద మగు తద్ద్విజరాజోదయము మనుము నధికరాజీవ
వ్రజము ముడింగె భువనముల, భుజంగవిలసన మడంగెఁ జో భువనములన్. 129

తే. ఇట్లు చంద్రోదయం బైన నెల్లదిశల, వెన్నెలలు పిండి చల్లినవిధముగాఁగ
దెలిపుడుంగులు కలదిన తీరు దోఁప, నిండికొనఁ గప్పు లెంతయు గండుమీఱె. 130

చ. హిమకరదీధితుల్ దరికి హేమమయంబయి తోఁచు వార్ధితో
యమునపయిసీచు వీచులసహాయమునం జనుదెంచు మించుకై
త్యములయమామతంబు మలయంబులినంబుల సేతుబంధన
శ్రేయ ముడుగంగ భావిసమరస్థితు లాడుచు నిద్రఁ జొక్కఁగన్. 131

వ. హనుమదాదులును రామలక్ష్మణులమహాయశంబునుం బోని యప్పండువెన్నెలబైట
నారాజశేఖరుం బరివేష్టించి నిద్రాసుఖం బనుభవించి రంత.

క. ద్విజసత్ఫలాప్తిఁ జెటిచిన, వృజినము పచ్చక్రవిరతివేకాపటుహే
తుజనితదోషము రాజు ప్రథఁ జెటిచె నని యిందుఁ డల్పభానుం డయ్యెన్. 133

వ. తదనంతరంబున. 134

సీ. తారాపథాంగన దాల్చుతారావళిఁ గనుపట్టు నాయకమణి యనంగ
జారచోరవికారకారియై పాంథుల నటునిటు నడిపించునావధి మన
నాకమహీరుహప్రాకటపూర్వదిశాశాఖఁ దగు గుళుచ్ఛం బనంగఁ
గమలారికరబిసకాండము ల్మెసవెడి యభ్రధునీచరద్ధంస యనఁగ
మిత్రుఁ డరుదెంచుట సహస్రపత్రములకుఁ, బత్మభవుఁ డెటిఁగింపఁగఁ బంపిట్టె
ధర్మలేఖ యనంగఁ బ్రాగ్భాగమునను, వెలసె నెంతయుఁ దెలువెక్కు వేగుఁజుక్క

మ. అవనీజాగ్రము వార్ధి గట్టితిరి లెం డాలస్య మింకేల యో
యవనీజాతకులార! యంచు నవనీజాళు ల్వడి న్లేపుచు
న్నవనం గోకిలకేకికీరముఖనానాపక్షిసంఘాత మొ
క్కవిధి న్మ్రోసె విశాలతుంగపటుశాఖాశాఖికాగ్రంబులన్. 136

వ. అంత. 137

క. ఉదయగిరి మండె నవఁ గెం, పొదవిన ప్రాగ్దిశ వికస్వదుదయము రక్త
చ్ఛదమై ప్రతాప మాకృతి నొదవి యరుగుదెంచుచున్నదో యన మెఱసెన్. 138

వ. ఇట్లు లోకచక్షురాహ్లాదకరుం డై భువనచక్షుం డుదయించుటయు. 139

ఉ. అంతకమున్న రాముఁడు సహానుజుఁ డక్కటికోటిలోన ని
ద్రాంతము నొంది కృత్యముల నన్నిటిఁ దీర్చి దినేంద్రపుత్రజు

భ్రాంతకవాయుపుత్రులను భల్లుకనాథుసుషేణముఖ్యవి
క్రాంతుల సేతుకృద్ధిముఖ్యాదులఁ గాంచి యిట్లనున్. 140

క. దేవాసురవరు లెక్కి,భావంబున నైన నిట్టి పని యొనరింపం
గా వలఁతురె యుదధి మహా,గ్రావంబుల నిల్ప మీరు కపులే తలపన్. 141

వ. అని మఱియు ననేకవిధమధురవచనంబుల నగ్గించి కార్యవచనంబులు ప్రసంగించి 142

శా. గర్జాభీమపలాశివాగ్విహితలంకాద్వీపము న్మింప వి
స్ఫూర్జద్బాహుతరంగవానరబలాంభోరాశి దుర్విస్వివ
న్నిర్జేయస్థితి నేఁడు గట్టులు మది న్వీక్షింపుఁడీ రంచు స
ద్వ్యాక్జీమూతవపుర్విలాసుఁ డగుగోత్రానాథుఁ డామోదుఁడై. 143

చ. అనవుడుఁ బావనిప్రముఖు లాశనితో భరవీరు సేనపై
దనుజులమీఁది గాలిముసు దాఁకఁగ నేర్చిన యుద్ధయాత్ర కీ
యనుమతి చేసినప్పుడ జయావహమైనమహాత్ర మట్లు గా
వున నెడసేయ కిప్పుడ తపుం జన లంకపయి న్మహీశ్వరా. 144

వ. అని పలికి యమ్మహాయోధు లాయోధనంబునకు నూల్కొలుపుటయు నక్కపి
యూథంబు యూథనాథసనాథంబై విబుధవరూథినీవిధానంబున గండుమిగిలి
రాకానిశాకరోదయంబునకుం బొంగు నీరాకరము ననుకరించి పొలిచి వెసలు
నట్యుత్పరంబునం బరస్పరాహ్వాననినదంబును దేవదుందుభిధ్వానంబును జలధితరంగ
విరావంబును నేకీభవించి దిక్కులు పిక్కటిల్లె నంత రామలక్ష్మణులు వనచర
స్కంధస్యందనాధిరూఢులై సప్తజిహ్వుండును ద్విముఖంబులు దాల్చినచందంబునఁ
బ్రతాపం బిక్షమే నైనవిధంబున సేనాముఖ్యం బలంకరించి మహాకపివీరపరివృతులై
వంశకరుం డగుఖరకరునకుం గరంబులు జోడించి యంబుధిం బూజించి ప్రార్థించి
యాంగికంబు లగుశుభనిమిత్తంబులకుఁ జిత్తంబులు హర్షపరాయత్తంబు లగు
చుండ విభీషణుండు మంత్రిచతుష్టయసహితుండై యంతరిక్షమార్గంబునం బఱతేర
సేతుమార్గంబున లంకాపురాభిముఖులై నడువం దొడంగి రయ్యెడ. 145

క. మీఁకెదురువచ్చు దనుజానీకంబుల యంగ్ర్యంబ విరియ నిజ మిట్లునన
ట్లాకడలిఁ దరంగంబు లనేకంబులు వెసలి విఱుగు నెదురఁ గపులకున్. 146

సీ. అంబుధి నుభయపార్శ్వంబులఁ గనుఁగొని నడికి కట్టనడుమ నడుచువారు
మేరమీఱి జగంబు మ్రింగక పాథోధి నిలుచు టబ్రం బని తలఁచువారు
జలనిధికుక్షి నిశాచరు లెట్లు వసించిరో యనుచు నూహించువారు
మేటికడలి యబ్ధిమేఖలామేఖలాకృతిగ హించె నని తర్కించువారు

దర మొకింతయు లేక సాగరములోన, నీదులాడుచు సేతువు నెక్కువారు
మించి చనువారుఁ జాల హర్షించువారు, నైకపు లాహవాపేక్ష నరుగునపుడు.
వ. ఇవ్విధంబునం గపిచమూసాగరంబు సాగరంబుపై నడరవడించి చనునప్పుడు. 148
క. వారిధితరంగశీకర,వారంబుల లెక్కవెట్టవచ్చు ధరణి నె
వ్వారికిఁ బ్లవగచమూవి,స్తారమ్ము గణింపవచ్చుఁ జాతుర్యమునన్. 149
చ. అని ఖచరు ల్నుతింపఁ బ్లవగౌఘ మమోఘరయంబు మీఱఁగాఁ
జనిచని వార్ధితీరము నిశాచరహేయము లంక దవ్వులం
గనుఁగొని క్రోధఘూర్ణితముఖం బగుచున్ దరిఁ జేరి రాక్షస
ధ్వని విని యంత నిల్చెఁ బ్రవిదారణకేళికి నుత్సహించుచున్. 150
చ. నిలిచినసేనఁ గాంచి తరణిప్రియపుత్త్రుఁడు చేయి వీచి పే
రెలుఁగున లంకచుట్టు దిగుఁ డింక భయం బొకయింతలేదు మా
బలిముఖు లన్నిశాటకులపాలకుప్రోలికిఁ బోవ నొక్కట
న్వెలువడి యెక్కి రున్నతనువేలము సద్విటపీవిశాలమున్. 151
వ. ఎక్కుటయును నక్కుధరగహనంబు ధరాసమం బయ్యెను నప్పర్వతంబు సాంద్ర
కాననసంయుతంబునుం బోలె నయ్యవసరంబునఁ గపులు. 152
సీ. అరివినిర్భేద్యసుస్థిరతరామోఘమయద్వారబంధకవాటతతులు గలిగి
పృథులోగ్రదంభోళిభిన్నతుంగోరుదృఢత్రపుస్థగితకుడ్యములు గలిగి
దనుజసంరక్షితనారుపాషాణయంత్రప్రకల్పితగోపురములు గలిగి
శిఖరసంస్థాపితాసితమురిశాఖరశాచళకలసాలగణము గలిగి
యుగ్రబాణబాణాసనయోధవీర,బృందధనధాన్యఘాసరసేధ్మకలిల
కఠినబహువిధయంత్రసంగ్రహనిశాచ,రప్రమూషితఘోరదుర్గములు గలిగి. 153
క. భృంగాకర్షితమదమా,తంగపవనజవపరీవాసితసుగంధరో
త్తుంగరథవీరభటసే,నాంగచతుష్టయము గలిగి యతులితభంగిన్. 154
క. ఒప్పారుచున్న లంకాపుర, మప్పుడు వీక్షించి ప్లవగు లధికౌత్సుక్యం
బుప్పతిల దానిచుట్టుం, గప్పికొనిరి ఘోరవార్ధికైవడి నంతన్. 155
చ. విడిసినసేనయున్ దనుజభీషణహుంకరణంబు మీఱఁగా
విడిసెడుసేనయున్ స్వదియ వేరుక నొందెడుసేన సేతువు
న్నడిచెడుసేన పొంగెడుమనస్థితిలో వెసఁగట్టు నెక్కఁగా
నడరెడుసేన యయ్యె రఘువీరున కెంతయు సంతసంబుగన్. 156

వ. ఇట్లు లంకాపురంబునకు దెసలం బుడమి యానిక్రమమ్ముగం గ్రమ్ముకొనిన యత్తరుచ
రవాహినీవిస్తారంబు. 157

క. నాపుత్త్రికవ్యాధయుపరితాపము వాయు నని తలఁచి ధరణీసతి వా
ర్ధాపరిమిత గా మేనను, గాపట్టెను పులకపటలశోభం దనరెన్. 158

ఆ. వె. అట్లు లంకయును మహోలతాభవనంబు, నలమికొనిన వనహాలతాళన మన
నున్న సేనఁ గాంచి యుల్లంబునం దోష,మగ్న మగుచు నుండె మనుజవిభుఁడు. 159

వ. సోదరసహితంబుగా వనచరబృందనావతరణంబు గావించి త్రికూటప్రాంతసమ
విశాలరమణీయప్రదేశంబున యోధవీరసహితంబుగా సమాసీనుం డై విభీషణుం
డయ్యాయిప్రదేశంబులు వేఱువేఱ నిరూపించి చూపుచున్న యవసరంబున. 160

క. శోపాయణలోచనుఁ డై, భూపాలవరుండు లంకఁ బొడగనె టొప్పెం
దూపుల నేప్పక తత్పురిఁ, జూపుల నేర్తు నను భంగి శోభిల్లంగన్. 161

క. అంత దశాస్యుఁడు తద్వృత్తాంతము విని చింతనొందు తదవసరమున
స్వంతోషము పెరుఁగఁగఁ దత్సంతతి యగు శక్రజిత్తు తా నిట్లనియెన్. 162

ఉ. ఏఁ గలుగ న్విచార మది యేటికి మర్త్యుల నాప్లవంగుల
న్నేఁగఁగాఁచి బెబ్బులి చలింపఁగఁ జేసి వధించునట్టు లా
భోగుల నుగ్రుఁ డై ఖగవిభుండు హరించినట్లు ద్రుంతు వా
రీఁగలు గంధసింధురము నేను ననుం జెనకంగ నేర్తురే. 163

చ. అను నెడ ఖడ్గహస్తుఁడు ప్రహస్తుఁడు రావణతోడ నీకుమా
రున కెదు రెవ్వ రక్కపివరూథిని నొక్కఁడ ద్రుంగఁ జాలుఁ ద
క్కకపిశితాశులుం గడఁగి కీశుల నాశము సేయ నేర్తు రీ
వనితరసాధ్యవిక్రముఁడ వార్తకు విచారము సేయ నేటికిన్. 164

వ. అని బిరుదసంబు సేసి పల్కినంత నతికాయ మహాకాయ మహాపార్శ్వ సుపార్శ్వా
దులును ప్రధనసముత్సాహపోషణంబు లగుభాషణంబు లాడుచుండ నద్ద
శాననుండు గండుమిగిలి ధండనంబునకు రెండు లెండ దనుడు సద్దండు లగు దండ
నాయకులు తత్క్షణంబ. 165

సీ. కాలజీమూతసంకాశదేహంబులఁ గ్రాలు రక్కసులఁ జక్కంద్రఁ గూర్చి
కాటుకకొండలకై వడి నిరసించు కరుల మొత్తము లనేకముల గూర్చి
పృథుల నేమ్యాగ్రవసుధరిక్షతదిగిభకర్ణంబు లగు తేరిగముల గూర్చి
పవమానవేగంబుఁ బరిహాస మొనరించు నశ్వరత్నము లసంఖ్యములు గూర్చి

భూరికాహళభేరికాఘోషనినద, మాకసము దీటుకొనఁ జతురంగబలము
నిర్విఘ్నంబున సమకూర్చ నేపు రేఁగి, యవనియానినక్కైఁబడి నతిశయిల్లె. 166

క. ఝంకారరహితస్థితి భట,హుంకారమ్ములును మదమహోత్కటగజకృ
ద్ఘీంకారము లనురథచ,త్కృంకారములుం జెలంగ సైన్యములోనన్. 167

వ. ఇట్లు కట్టాయితంబై రాక్షసబలంబు కయ్యంబునకుఁ గాలు ద్రువ్వుచుండె నటఁ
యెడ. 168

క. రాముఁడు సాధుపికైకా,రాముఁడు పరిహాసితశశిరాముఁడు సీతా
రాముఁడు దర్పితశత్రువి,రాముఁడు కరుణారసాభిరాముం డగుచున్. 169

— ( అంగదుని రాయబారము )—

క. వాలిసుతుఁ గుమారుం, బోలఁ బలశాలిఁ గాంచి భూమివిభుఁ డిదన్
జాలి మిగుల నిట్లనియెను, వాలముడిగి రాయబారం బంపెడు బుద్ధిన్. 170

క. వృత్రారిపుత్రపుత్ర జగత్త్రాసకశత్రుఁ డగు పఙ్క్తికంధరు దుశ్చా
రిత్రుఁ గని నీవు వాగ్వైచిత్రి మెఱయఁ బలుకు మేము చెప్పినభంగిన్. 171

ఉ. వాయుసుతుండు నేను గహనంబునఁ గ్రుమ్మరువేళ జానకిం
దోయజనేత్రఁ దెచ్చితివి దొంగతనంబున దానఁ గోపమ
త్యాయతమైన వానరబలాంబుధితో జలరాశి దాఁటి యిం
పోయెదు నిన్నుఁ గూల్పఁగ మహోగ్రత నీపురి కేగుదెంచితిన్. 172

చ. మతిఁ గరుణోద్భవం బగు ధరాసుతఁ దోడ్కొని వచ్చి తప్పు సే
సితిఁ గరుణింపు మంచు ననుఁ జేరినఁ బ్రాణముతోడఁ గాతు న
ద్ధతిఁ దొడరం దలంచిన విధాత్రుని జొచ్చినయేని మచ్ఛరా
పాతి మరణంబు సిద్ధము కటా! తగునే బలవద్విరోధముల్. 173

వ. అని తోయధినిచంద్రంబున నేర్పడం బలుకు మని చెప్పి మఱియుం దగినవచనంబు
లుపన్యసించి. 174

క. లంక విభీషణునకు నక,లంకధృతికి నొసఁగి నిశ్చలనమతి నాకుం
బంకజముఖి సీత నొసఁగి, శంక విడిచి బ్రతుకు మనుము సారవిచారా. 175

చ. అనవుడు నంగదుండు భవదస్త్రహతిం గడునొచ్చి భీతి ని
న్నని శరణంబు వేఁడుటకుఁ గా దశకంఠుఁడ యుండు వచ్చు నీ
వనుపమ సత్కృపానిరత మైనమనఃస్థితి వానరాధిపుం
గన నదుఁ బంపె నేఁడు సముఖంబున కేయు రాయబారమే. 176

క. అని నీపనుపున కేఁగుదు, నని సత్యప్రతిజ్ఞమింపు నని వడిం దక్షిణ ను
ద్వనచరుఁడు లంకపైకుటిఁ కెనుగి వాలకరధూమకేతువు నాఁగన్. 177

ఆ. వె. వినయ మెసఁగ రామవిభునకుఁ బ్రణమిల్లి, యతనియాజ్ఞఁ గొని రయంబు మెఱయ
లంక మీఁది కిట్లు లంఘించి పంక్తికంధరుసభాంతరంబుఁ దఱియ నరిగి. 178

ఉ. ఇంచుకయేని భీతిని వహింపనిచిత్తముతోడ రావణుం
గాంచి నయంబు మీఱ దశకంధర! రాముఁడు రాయబార మ
ర్థించి భవత్సమీపమునకుం దేటపడం దగుమాట లాడఁ బు
త్తెంచిన దూత నౌటఁ జనుదెంచితి నప్పని నిర్వహింపఁగన్. 179

క. అంగదుఁడ భూతముల కహీ, తాంగదుఁడం బటుభుజాబలాంగదుఁడను నీ
వంగద నోడక తెలియ వి, నంగదవయ్యా మదీయ హితవచనంబుల్. 180

ఉ. రాముఁ డమోఘగోచరుఁ డరాతిభయంకరుఁ డమ్మహాత్ముతో
సామ మొనర్చి బ్రహ్మకు నసాధ్యుఁడ వైన మనుటొప్పుఁ గాక, సం
గ్రామము సేయువాఁడ సుముఖస్థితి రామున కేను భూమిపు
త్రీమణి నీ నటంచుఁ గుమతీ చెడనొప్పునె దుర్వివేకి వై. 181

తే. గీ. లంక నీతమ్మునకు నకలంకమతి వి, భీషణున కిచ్చి రఘుకులభూషణునకు
జనకజాత సమర్పించి శరణుసొచ్చి, కంటె బ్రదుకుదెరువొకఁ డెందుఁ గంటె చెపుమ.

వ. అని తెగనాడి రాముండు తానాడినచందంబున నాడుమని యానతిచ్చినవాక్యంబు
లన్నియు నుగ్గడించి వెండియుం దగిన వచనంబులు ప్రసంగించి యంగదుండు: 183

క. సింధువు దాఁటియుఁ గరుణా, సింధు వగుచు నీగతి న్వచింపఁ బనిచె ద
ర్పాంధత చన రామునితో, సంధి యొనర్చు మిది మేలు సకలంబునకున్. 184

క. మహిపుత్రి నొసఁగి రాము, న్మహితాత్ము శరణు సొచ్చి మనుట కడుఁ దగు
న్బహుపుత్రమిత్రవారల, మహాహో వైరింప నెట్టు లగుఁ గలహమునన్. 185

క. కడు సంధి గోరి బలవంతుఁడు దూతం బనుప వానిఁ ద్రోచిన మిగులం
జెడుట నిజము ఘనవైదుష్యని, గడపినరోగిక్రియఁ బంక్తికంధర వింటే. 186

ఉ. నావుడు నవ్వి క్రొవ్వి కపివాట నిశాటకులాధినాథు వ
న్నీవిధి నొవ్వఁ బల్కె దతిహీనులు మర్త్యులదెంత మున్నచ
ర్త్యాకలిఁ దోలియాడిన మహాబలశాలికి నాకు లంకయన్
దావదవంబు వానరపతంగముల న్వడి ప్రింగ కుండునే. 187

తే. గీ. బుద్ధి చెప్ప నిటకుఁ బత్తెంచితనికి, బుద్ధి వచ్చు నినుఁ బాలియఁ జేయ
నని దురుద్ధతిన్ దశాననుఁ డంగదుఁ, డిట్టి చెలువు మఱియు నిటులఁ దోడ. 188

ఉ. అట్టియెడ న్మహోగ్రబలుఁ డంగదుఁ డింద్రుని మన్మఁడట్లు ద
న్పట్టఁగవచ్చు రక్కసులఁ బట్టి నఖంబులఁ దన్ముఖంబులన్
జిట్టు వగిల్చి వాలమున జెట్టు నొగిల్చియు మెట్టిమెట్టి య
ట్టిట్టు విదిర్చియున్ వడి ననేకులఁ జంపె విలాసశాలి యై. 189

క. ఇటులు పాలియించి రోషోత్కటుఁ డగుచున్ దశముఖుండు గనుఁగొనుచుండం
బటురక్తసిక్తనఖుఁడై, తటుకున రామావనీంద్రు దరికిం జనియెన్. 190

ఆ. వె. చని నమస్కరించి సకలంబు వినిపించి, రఘుకులాబ్ధిచంద్ర రాఘవేంద్ర
చేటుమూఁడెఁ బంక్తిశిరునకు నతఁ డేల, యాలకించుఁ బథ్యమైనదాని. 191

వ. కావున ననుమానంబు మాని భవదీయదివ్యచిత్తంబున నవధరించినతెఱంగున మాకు
నాజ్ఞాపింపుం డని కపులం గనుంగొని పలికిన మందస్మితసుందరవదనారవిందుండై.

క. రశ్మినిభదీర్ఘవాలుర, నశ్మసదృక్కర్కశాయతాంగులనతినూ
త్నశ్మశ్రువిలాసుఁడు ఖర, రశ్మికులజనాథుఁ డాదరము నిండాఁగన్. 193

చ. రవిసుతముఖ్యభూరుహచరప్రభుసత్తములార మీర లా
హవమునకుం దిరం బగు ప్రయత్నము సేయుఁ డనంగఁ బొంగి నిం
గివగుల వాలదండములు గేల నమర్చి విదిర్చుచు రఘు
ప్రవరుని యానతిన్ క్షితిధరద్రుమహస్తసముగ్రపాణులై. 194

ఉ. వృద్ధులు బాహువిక్రమసమృద్ధులు వానరు లంత యుద్ధస
న్నద్ధులు గాఁగఁ గాంచి నరనాథుఁడు రాముఁడు లక్ష్మణుండు ను
ద్యద్ధనురుద్ధహస్తులు ముదంబున నిల్చిరి వెన్న దన్న య
ట్లుద్ధతి మోహరించిన మహోగ్రబలు ల్కపు లుక్కుపెంపునన్. 195

## —॥ యుద్ధారంభము ॥—

శా. పాషాణంబులు వైచి కూటములఁ దీవ్రప్రక్రియన్ ఱువ్వి వి
ద్వేషంబు న్నపతిల న్మహీరుహము లుద్వృత్తిం బ్రయోగించి దీ
ర్ఘాశ్రకర్కశవాలసంహతిఁ గనత్కేతువ్రజం బూడ్చి య
ట్లీమద్భృతులు గాక లంకపయి నవ్వ్రాతంబు లాటోపతన్. 196

సీ. సాలము లున్నవిస్తారంబుచే రిల్చి కూటము ల్గూటపంక్తులఁ బగిల్చి
నఖములచే హస్తినఖములు గోరాడి వరగోపురముల గోపురము లడఁచి
వాటంబు లైనకవాటము ల్వ్రీదళించి గనులచే వెడలురక్కసులఁ గూల్చి
యశ్మశాలలఁ గండశిలలను ల్చెండించి దంతావళముల దంతములు గొలికి

స్యందనమ్ముల నురుతరస్యందనముల, ద్రుంచెఁ గడుమోపి దానవముదిరాళ
క్రోధవ్యాదముఖక్రోధవిఘ్నోష్ఠు లరిజిగీషు లత్యుగ్రరోషులు కీశులెల్లు. 197

వ. చలము సాధించుటయు నప్పట్టునం బువం గలవా గాఢులకుం బొంది పెంపారఁ గారంబు
లొనర్చి రంత. 198

క. మండిపడి దళావనుండు, ద్దాములఁ దఱుమ నున్న దండాధిపుల
స్యందనమునకు వరూథిని, గంతుమిగుల నడుపుఁ దని సగర్వస్ఫూర్తిన్. 199

క. విక్రములు వెఱికి శరశా,లాప్రముఖాలయములం గలఁచి యాడిరి ప్ర
క్షిప్రప్రక్రియఁ దఱుమను, లప్రతిహతవిక్రమాఢ్యు లగుచుం జెలువన్. 200

క. తరసము మొసమెను మీాశాం,శరసము గడు మేలుగాను తలపోయంగా
తరసమ్మత మది కలహం, తరసముఖులఁ దఱుమరులను దఱుముఁ దురవడిన్. 201

వ. అనుటయుం జేర్చి చతురంగసైన్యంబులం దత్సైన్యాధిపకులు జన్యంబునకు నాయి
త్తులగుటయు. 202

చ. నరభుజులాహవోపకరణంబులతో రణభేరికోరుభాం
కరణముతో మదేభతురగంబులతో రథరథ్యకోటితో
నురవడి గర్జితాభ్రములలోకోయఁ గోయని యార్చి తాఁకి ర
క్తరుచరవర్యులం బగమదారుణచర్యుల దైత్యధుర్యులన్. 203

వ. ఇవ్విధంబునం దలపడుటయు నంతకుమున్న కట్టాయితం బైయున్న యన్యోదర
బలంబునుం బొంగి నింగివగులు సింహనాదంబుతోడం దాఁకుటయు. 204

చ. శరశరకోటుల న్నఖరదారుణకుంతములన్ ధరేంద్రము
ద్గరముల వాలఖడ్గముల దంతకుఠారములన్ ద్రుమద్రుమం
కరపరిఘంబుల న్నగనికాయము గ్రన్నన పొంగఁ గ్రుంగ న
క్తచరమానుషాదు లతిదర్పితులై సమరంబొనర్పఁగన్. 205

ఉ. మేదక్ష్వాదము లస్థితీగము లిషుర్మికంబులున్ ఛత్రస
ద్భ్రాద్రదంబంబులు ఖేటకూర్మములుఁ జక్రగ్రాహసంకీర్ణము
లోక్రదండాహులు రక్తవాహినులు రక్షోరణ్యసంభూతము
ల్యాదోనాథునిఁ జేరె మస్తకశిలావ్యాప్తంబులై యత్తఱిన్. 206

లయగ్రాహి.

విచ్చి చనదొచ్చియును యచ్చరులు మెచ్చఁగమహోచ్చవగముల్వోలెడి తెచ్చియసురాళిన్
ద్రమ్చరులముమ్చలను దొచ్చికడుమచ్చగము పెచ్చుపెనుఁగన్మిగులఁద్రచ్చికొనితి

బుచ్చి బలము చ్చుపడ విచ్చుకురియ లనవు లచ్చిచన గ్రుచ్చిపడి చచ్చినశవంబుల్
పుచ్చుకొని హెచ్చిపయిన చ్చెడ తమత్సరసముచ్చయము తూపులనువచ్చెదవొసర్చెన్.

క వాలంబులు విసరుచు వా,తూలసుతాదులు గడఁగి తోలుడు బలముల్
తూలశకలములభంగిం, దూలి పటచె వాల్గుదెస లద్రువ నొంచు లికుచున్. 208

వ ఇట్లు రాక్షససైన్యంబు దైన్యంబు నొంది జన్యంబునకుఁ దొలంగుటయు, నన్య
సైన్యవిజృంభణంబు సహింపక వాహిన్యధినాథులు. 209

క. క్రమ్మఱ భీకరసంగ్రామమ్మునకుం గొల్పుటయును మహిమహాచరు లు
గ్రమ్ముగఁ గ్రమ్మిక్రొమ్మనుచుఁ గో, క్రొమ్మని తాఁకొటయుఁ బోరుఘోరమ్మయ్యెన్.

వ. అట్టి సందడికయ్యం బటపోలెను మత్తదంతావళంబులును సోలెనువాజులునును గయ్యంబునకుఁ గాలుద్రవ్వెను వనచరులును గలహంబుమానెను పదాతులును నోహటించినవారి నిలునిలుండని యడ్డెను సేనానాయకులును బాహుప్రహారణంబులఁ బూర్వపాదంబులురుంచెడు రథ్యంబులును బుట్టెనుభ్రశయంబులును ద్రవెలెను కరంబులును స్వేద మూరెను దేహంబులును బాలెను రథంబులును సురియుం గోసెను శాల్వకులును గుప్పెను నగంబులును బట్టెను ఖంగంబులును దట్టెనుకరంబులును గుతారంబులు వీచెడుసాదులును శరాసనంబు లెత్తెను రథికులును సాంపరాయికాగ్రమడిగెడు యోధులును మడిఁగెడు సారథులును నొకనికంటె నొకఁడు పదిమడుంగు లెక్కుడుగా విక్రమించువారును బెక్కుచుమంగులుగాఁ బ్రవహించు రక్తపానం బొనరించు భూతబేతాళంబులును భైరవుంగులు వోవుట లెక్క సేయక యుక్కు మిగులువారును రక్కలగు ప్రక్కలును ముక్కలగునక్కలును దుండంబు లగు తుండంబులును బిండియగుతనుపిండియు శాదంబు లగు మేదంబులును నిపాతనంబు లగు కేతనంబులును బ్రోన్మూలంబులగు వాలంబులును దూలంబు లగుసాలంబులును శక్రంబు లగు చక్రంబులును బ్రోవులగు ప్రేవులును శకలంబులగు సకలంబునుం గలిగి వాలశైవాలంబును హస్తిశవపర్వతంబును జామరఫేనంబును గీకసమీనంబును రక్తకీలాలంబునై యపూర్వనీరాకరంబు ననుకరించె నట్టియెడ దనుజవానరసైనికోత్తములు.

సీ. ఆతతవాయుఖురోద్ధూత సంజాతమహా క్షోణీరజంబు బగ్గుండిగాఁగ
గరికుంభవిదళనోద్గతసాంద్రతరరక్తధారాచ్ఛటలు వసంతంబు గాఁగ
నస్థిమార్గంబుచే నత్తిన మెదడు చంద్రప్రయోజిత సుగంధంబు గాఁగ
జలజాతనిభకంఠవలయిత దారుణతుతయులు మాలికాక్రమము గాఁగ
నుబ్బిలాడెడు భూతసమూత్కారంబు, చారుతరమగు నాగవాసంబు గాఁగ
నాహవోద్యానమంధపాథ్యంతరమునఁ, బెండ్లిపెద్దలభంగి నొప్పి రప్పుడెవి. 212

మ. హనుమంతుం డొకకొండఁ జేకొని మహాహంకారహుంకారుఁడై
దనుజస్యందనవాజివారణభటవ్రాతంబుఁ గాలింపఁ జొ
చ్చిన భీతిన్ హతశేషు లాహవనిరాశీభూతచేతస్కులై
చని పంక్తిస్యబాహు మూర్ధకలనా సందేహు ముక్కోణహుంకృతిన్. 213

క. కనిభీతిఁ బలికిరవ్వా, ర్తను లై చతురంగబలవితానము వవనీ
జనిచరులు కలఁచి చూచుట, వినిపించిన దశముఖుండు విని మన మదియన్. 214

క. నరతరసాముల నరవా, నరులు దొడరు టెఱిఁగి కనువినాశము లంకా
పురవరనిలయుల కగుట, కరుకరుణాసనము దప్పెఁ గాఁబోలుననన్. 215

క. ఫలభోజను లిద్దఱు ఘన, ఫలభోజనులం దొడరి విఫలు లగుట మహా
ఫలములపైఁ బడి గండో, పలములు వలఁగొనుట యెన్నఁ బోల్కిం బొసఁగన్. 216

క. అని వగచు నతనిఁ గీర్తిమనంబున మానుఁగాఁ గాలుఁడు నిర్వాహి యు నరు
ల్పవచరులు నెంత మనుష్యు, లనుచు ప్రహస్తుఁ దొట్టి మంత్రివరేణ్యుల్. 217

చ. పలికిన మీరు పోయి నరపాలుర వానరపాలురం బ్లవం
గులఁ బొలియించి రండని సకోపమున న్వెలువీఁ బ్రహస్తము
ఖ్యులు రథవాజివారణసముత్కరముం గొని సింహనాద కా
హళకులరావంబులు విహాయసము బగిలింప నుద్ధతిన్. 218

క. హలుకృతులం గలసి ధనుష్టంకృతులు చెలంగ రాక్షసబలంబు మహా
హంకృతి నడిపె మదముఁ గరిఘీంకృతి నేమీరవంబుఁ గ్రిందుపడం బేగన్. 219

క. వడి నడిచి కడుఁ గడలికిన్, గడిఁ బొంగెడు నాప్లవంగవాహినిమీఁదం
గడుకొని రథములనియెను, మనుపంబుల నోలి తాఁకి యదుర్కుడలిర్పన్. 220

క. ఈకరణిఁ దాఁకుటయుఁ బ్లవంగతి చలమున మెఱయు నుద్ధతిన్ గృతచరా
నీకమనేకవిధోగ్రస్రు మీకం బొనరించెఁ గుతలగోకసుకోటిన్. 221

వ. ఉభయబలంబులు భయంకరభంగిం దలపడి యన్యోన్యవిజయవాంఛాపరాయత్త
వృత్తి నిర్మర్యాదంబుగా సందడి కదనం బొనరించు నయ్యవసరంబున. 222

ఉ. దంతిముఖుండు చండభుజదండుఁడు మండెము నగ్నినాగదా
దండము ద్రిప్పివైచుటయు దాని ఁ జేకొని త్రిప్పి వాలిపు
త్రుండు దశాస్యసూతి విరథుండుగఁ జేసి నొంచె నంతఁ దు
ద్దండత నింద్రజిత్తు పరితాపము నొందకపోయె నవ్వుచున్. 223

క. సంపాతిఁ గలిసి యమునకర, సంపాత మొనర్చు ప్రజాంఘుఁడు మొనసి
స్సంపుల్లాశోకోత్కర, సంపీడితుం జేసె దనుజజంఘుఁడు విజయన్. 224

ఉ. అంతట జంబుమాలి వినయంబు నయంబు భయంబు మాలి తా
నంతట నిండ నార్చి గొనయంబున నారి నమర్చి తూపుల
త్యంతరయంబున న్విపుల సద్గుణజాలయుఁ దోఁకఁ జుట్టి కా
లాంతకుఁడో యనంగఁ బవనాత్మజుఁ డుద్ధతి వీచె నబ్ధికిన్. 225

క. విఘ్నప్రియకార్యుఁడు మిత్రఘ్నుఁడు మిత్రఘ్నుఁ డసురి దశముఖసహజో
పఘ్నము దొరయుఁడు నతనిఁ గృతఘ్ను వెఁడుపలిచె నతఁడు దారుణశక్తిన్. 226

వ. విభీషణుండు మిత్రఘ్ను పేరుగాంబు వగుచు నయ్యెడ. 227

క. నలతపనుల నలతపనుల,గోలఁదిం బోరాడఁగని నికుంభుఁడు నీలుం
దలపడ నయ్యిరువురుఁ గొం, దలపడక నగంబు లవఁగఁ దార్కొనిరనికిన్. 228

ఉ. దేవరిపుప్లవంగబలధృశ్యమకూలవిరావు లుల్లస
ద్గ్రీవులు దీర్ఘబాహు పరికీలితఘోరశరాసనోగ్రజ్వాల
గ్గ్రీవులు రక్తలోచనశరావులు తీవ్రగతిం బ్రహస్తసు
గ్రీవులు వృత్రవాసవులఁ గేలి యొనర్పఁగఁ దాఁకి రార్చుచున్. 229

ఉ. అతులఁ గెంపు దోఁప నిశితాస్త్రపరంపర ప్రేయుచు న్విరూ
పాక్షుఁడు లక్ష్మణుం గవియ నాగఘుపత్యనుజన్ముఁడు న్విరూ
పాక్షుఁ డనంగఁ బన్నితశరాసన మెక్కిడి యొక్కకోల నా
రాక్షసు మూర్ఛవుచ్చెఁ గపిరాజి మొదంబున మిచ్చి యాడఁగన్. 230

క. నలువురు దనుజాధీశ్వరు, లలుక శరాసారఘోరులై రామాగ్నిన్
శలభప్రక్రియఁ జుట్టిన, బలిమి వెలయ నృపుఁ డధిజ్యబాణాసనుఁ డై. 231

ఆ. అగ్నికేతు మార్గణాగ్ని కాహుతి చేసి, రశ్మికేతు బాణరశ్మిఁ గూల్చి
కోపమెక్క యజ్ఞకోపసుప్తఘ్నులఁ, గూలనేసె జంటకోలలేసి. 232

ఉత్సాహ. వజ్రముష్టి మైందుపై నవక్రవిక్రమంబునన్
వజ్రసన్నిభంబు లైన వాఁడియమ్ము లేయుచున్
వజ్రవల్లిమీఁద బండి వాటినట్లు పోయివే
వజ్రముష్టి దేహయష్టి వ్రచ్చెఁ గ్రోఁతు లుబ్బఁగన్. 233

క. ద్వివిదుఁడు పై నశనిప్రభుఁ, డవిరళశరవృష్టి గురిసి యార్చుడు వానిం
గవిసి యశనిప్రభుని శిర, మవియ నెగిచె ఘోరభూరుహప్రకరములన్. 234

క. ప్రతపనుఁ డంగదుఁడు మహోద్ధతు లిరువురుఁ బోరునెడలఁ దరువరతరుసం
హతిహతి విగళితధైర్యస్థితిఁ గూలఁగ దనుజుఁ డవనిఁ దెలిసెమితోన్. 235

క. దర మింతయు లేక మహో,దరుఁడు శితప్రదరముల నుదరకొంప నిరా
దరుఁడై సుషేణుఁడు కృశో,దరునిం గావించె దైత్యదర్పమ్ము వోఁగాన్. 236

క. ఋక్షాధ్యక్షునిపై మక,రాక్షుఁడు రూక్షగతిఁ గవియ నళినితనయుఁ డా
రాక్షసు నృక్షచయంబుగ్ర, వక్షము నగల్చెన్ స్వపక్షవానరు లలరన్. 237

క. జృంభితవిక్రములు దిశా,సంభరితవిరావు లగునిశాటవనాటుల్
కుంభుఁడును ధూమ్రుఁడును మద,కుంభులక్రీడఁ బోరి రమితకోపంబులతోన్. 238

క. అంతకసన్నిభులైన న,రాంతక దేవాంతకుల రయం బుడిపిరి కా
లాంతకనిభుఁ డగు పనసుఁ డ,నంతభుజావిక్రముఁడు గవాక్షుఁడును ధృతిన్. 239

చ. త్రిశిరుఁడు ఘోరబాణవితతిం గపిసేన వడంకఁజేసి యు
ద్రిశిఖరసన్నిభుండు నతిధీరుఁడు వానరపుంగవుండు నై
నశిరభుఁ గ్రూరమార్గణగణంబుల నొంచిన సంచలింప క
ప్పిశితభుజుం ద్రియూలకటుపి న్నొప్పినాటుఁడు నొంచె నవ్వుచున్. 240

క. కుముదాకంపనుఁ గశిర,పముదాయంబుల దురంబు చలుపునెడం జే
జము గాడి విడిచి యసురుఁడు, జముదాడికి వెఱచి పఱచు చాడ్పునఁ బాఱెన్. 241

క. ఇషుపంచకమున వానర,వృషభున్ వృషభుం జలింపఁ వేసిన దేవ
ద్విషుసారణు నోఁకరిలక, దృషదాసారమున ననికిఁ దెరలఁగఁ జేసెన్. 242

సీ. అతికాయుఁ డతికాయుఁడై చలంబున దంభవినతుల వేర్వేఱ విశిఖపంచ
కంబున నొంప సొలఁబుల ద్దశకంఠపుత్రుబలంబు కుంఠితంబు
గాఁ జేసి యార్చి రక్కపివరు లలుక ధూమ్రాక్షుఁడు బలువిడి వక్షమవియఁ
బిడికిటఁ బొడిచిన బెదరక కేసరి కేసరిప్రతిముండు కీశులార్వ
దూలముల నన్నిశాచరుఁ దూలనేసె. నమితమాయావి యగుచుఁ దన్నాక్రమింప
విక్రమించిన దనుజులు వెగడుగుడువ, శశునిఁ బడనేసె వేగదర్శి కడుఁజలిగి. 243

వ. పార్శ్వచరులు తన్ను వినుతించురీతిని వాని పార్శ్వస్థులు వలఁగ గంధమాదను
మహాపార్శ్వుఁడు వేసిన నాతనిఁ దరునికాయవినిపాతిం జేసి యాతండు నొప్పించె.

క. ఉజ్జ్వలితప్రమదుఁడు వి,ద్యుజ్జిహ్వుఁడు శతబలిన్మహోగ్రతఁ గవియ
న్నజ్జవిడిచి పాఱ నతని, వజ్జా! మహితాగముల విమర్దితుఁ జేసెన్. 245

వ. ఇవ్విధంబునం దలపడి యమ్మహావీరులసమసమరకాళలంబున విజృంభించుచుండిరి
తక్కినరక్కసులు సుక్కుమిగుల నక్కపిబలంబు నెక్కడెక్క డని మార్కొనిన
నబ్బలద్వయంబున కద్భుతం బగువిగ్రహంబు మహోగ్రంబుగఁ జెల్లుచుండ. 246

క. పాదువుఁ డెయ్యెడుండు కదియఁడు, చదురుఁడు పోనీకుఁ డడ్డు చనుఁడు రిపులకుం
బెదరకుఁడు చెదరకుం డను, మొదలగునుడు లుభయసైన్యములఁ గడు నిండెన్. 247

సీ. కత్తులచేత మర్కటశరీరంబులు గోసి క్రొన్నెత్తురు గ్రోలువారుఁ
గుంభినీధరములఁ గుంభికుంభంబులు పగిలించి మీఁదికి నెగయువారు
కల్పమహోర్వీరుహములై క్రోఁతుల విచ్చుకత్తులఁ దలల్ ద్రచ్చువారు
స్యందనంబులఁ బృథుస్యందనంబులఁ బిండి గావించి రథికులఁ గలచువారు
ఘోరవారాచముల గుది గ్రుచ్చువారుఁ, గ్రూరపాలాశనికరంబు ద్రొబ్బువారుఁ
గ్రొవ్వుఁ జీరెడువారు దాల్ ఱువ్వువారు, నైరి యుభయబలంబుల నసురకపులు.

వ. తత్సమయంబున. 149

క. అమితప్రవాహినులు శోణ్యమహోత్కటమాంసకర్దమాయుతశవమీ
నమదేభనక్రములునై, యమరె నుభయసైన్యాగ్రగమారణ్యములన్. 250

క. అంతట రాఘవుఁడు దిశాదంతిశ్రుతిపాటుప్రదక్షశరాసా
త్యంతరణుండై దనుజుల, కంతకు నంతకు లయాంతకాంతకుఁ డగుచున్. 251

సీ. మండలీకృత మహోద్దండ కోదండుఁడై చండకాండముల వేదండతుండ
కాండముల్ ఖండించి కాండప్రకాండ పిచండముల్ చెండించి దండి దనుజ
కుండలమండితగండము ల్నెఁడు దోర్దండము లుత్తుండి మార్తాండభీమ
మండలసదృశుఁడై పుండరీకభవాండ భాండంబు లవియఁ గోదండ రవము
ఖండమై నిండ రథపిండి పిండిగాఁగ, భండనంబున మొండెము ల్తాండవింప
మండలపముండు రాముండు గండుమిగులు, మొండె మండెడు గాండ జమ్మండనంగ. 252

క. అంగము వెరఁగంగ నుఖా, పాంగము లెఱ్ఱవడఁ బొదివె నాసురభటు లా
తంగతురంగశతాంగబ, లాంగమ్ముల నృపుఁడు మార్గణాగ్నిజ్వాలన్. 253

క. మన్నిగొను మహాయంబులు పడి, తన్నిరోనుగజంబు లొరఁగి తతిఁగాడి తేరుల్
మన్నుగొను శవంబులు న, య్యున్నిష్ఠురబాణుఁ డగు మహీశుమనుమున్. 254

సీ. మదనిశాటవరూథకవాటములపై రయమార నిముపనారసము లెగుచు
విశ్రుతాసిపల్లవ విమతాశ్వకారణ్యభాగంబుపైఁ గదంబములు నినుచుఁ
బ్రకటమాయాజాల రథోర్థికముఖాంబుజములపై శిలీముఖము లేయు
నానాస్వరూపదానవఘోరనాభీలదమ్ముల శరసముదయము నించు
నిది విరుద్ధవనరథమదేభమేఘ, వారణముల మీఁద నాళుగవ్యాప్తి నెఱపు
నారయటుకఁటి ధన్వ యర్కాన్వయంబు, నందనుఁడెడు శేఁడని యమరు లెన్న.

సీ. కుప్పలుగా నేఁ గూలిన రథకేతు దండంబు లురుధవిత్రములు గాఁగ
నుడుగక మడుఁగులై కడువడి వెడలెడు కీలాలధారలు ఘృతము గాఁగఁ
దఱచుగా నెల్లెడఁ దొరఁగినసముద్గరశకలములు సమిధలు గాఁగఁ
బోరిఁబోరి వెడలెడు భూతబేతాళము ల్వదము నొందెడుసభాసదులు గాఁగ
మార్గణాలి ఖలాక్రమమ్ము గాఁగ, నాగ్రహాహవనీయాగ్ని వాఁ గురుభట
పశువిశసనంబు గావించి ప్రబలి వేల్చె, బుధహితకరుండు రామధార్మికవరుండు.

సీ. శూలప్రతీకాశసునిశితాస్త్రము లేయు నొకమాటు రాజవరాళి కడువలిగి
చక్రసంకాశపృషత్కౌఘము నిగుడ్చుఁ బురుషోత్తముం డొకపరి కడంగి
బ్రహ్మశిరస్సదృగ్బాణజాలము లువ్వ నొకవేళ లోకేశుఁ డుగ్రశక్తి
వజ్రనీకాశ దుర్వారేషువులు చిమ్ము నొకతూరి విబుధేంద్రుఁ డుక్కుమిగిలి
కాలదండసదృక్షోగ్రకాండచయము, ముంచు నొకసారి యక్కాలమూర్తి కనలి
వ్రాలి యొకపుడు వీరనర్తన మొనర్చె, రాముఁడు శరాసనరణాభిరాముఁ డగుచు.

వ. ఇట్లు రౌద్రరసరుద్రుండునుం బోలెఁ బరాక్రమించు నమ్మహాధనుర్ధరు విజృంభణంబు సహింపక శుకసారణమహోకాయమహాపార్శ్వాకంపనాదిదానవలోకం బలోకసామాన్యగతిం బరవసంబు చేసి యత్తఱిఁ దశరథి యగు దాశరథిం దొడరుటయుం దచ్ఛరంబులు లోఁగొని భగ్నంబుల నందిమటకుఁ నయ్యామినీచరసమూహంబు పొడవడంగ నంతఁ దత్సమయసాంధ్యరాగారుణప్రభాభాసితం బగు నభోభాగంబు నపహసించుచున్నదో యన భూదేవియు సాంద్రతరరక్తధారాపరిషిక్తయై యొప్పె నట్టియెడ సౌమిత్రియు ననేకచతురంగజాతంబులం గృశీభూతంబులం గావించి మించెం గుంభినీధరంబులం గుంభికుంభంబులు పగిలించు నాంజనేయుండు నానాశేయంబుల నశ్వతతినికరంబుల నశ్మతరునికరంబుల నశ్వారంబులు గావించె నంగదుండును బరువపాషాణప్రహారణంబున నింద్రజిత్తు నంగదు నొంచిచుటయు నతం డతనిం గికురించి సమరంబునకుం దొలంగెం దక్కిన యక్కపినికరంబును రక్కసులం జెక్కుం ద్రొక్కి మొగి నుక్కుమిగుల ద్రుక్కించుచుండె నట్లంగదుం గెడించి భండనపరాఙ్ముఖుండై దశాననందనుండు దురాలోచనంబున. 257

సీ. అగ్నిసంభవమగు నరదంబు శరశరాసనకవచంబులు సంగ్రహించి
ప్రబలెడునంధకారమునకు మాయాతమంబుతోడ్పడఁగ రయంబు మెఱయ
నుఱిమెడుజలద మోఁగో యన మేఘనాదుం డగమ్యస్వపథుండు గడఁగి
దళపదనాంతర్గత శబ్దశల్యంబు విఱుతుఁబో నేఁ డని విన్నఁ ద్రాఁకి

రాఘవులను వానరప్రకరముల భల్లూకనాయకుల ననేకవివిధ
ఘోరసాయకములఁ గొదగొని పుంఖాను పుంఖములుగ వీచెఁ బుడమినిండ. 258

క. ఒకదెస వెసవార్చు న్మఱి, యొకవైపుననుండి వీచు నుగ్రాస్త్రము లిం
కొకకడఁ గడుఁ బేర్చుఁ గనా, పికలై కపిసేన యెుడుఁగ భీషణవృత్తిన్. 259

సీ. ఒకమాఱు పదినూఱులు కటారు లరుదారు గతివైచుఁ గపుండొక్కలు సిరుంగ
నొకనిముసమ్ము మహోగ్రమ్ముగాఁ జిమ్ముఁ గఱకుదు మ్మహితుల కనులవోవ
నొకవేళ శరజాల మురులీలఁ బటుసాలచరులపై సేయు వక్షములు వగుల
నొకమాటు వగకోటు లొగిమీటు నిపినాటుల శిరంబులు ఫలంబులగతి నలఁగ
బాపురే కొంతసేపు సమీపుఁ డగుచుఁ, జూపు నిజరూపుఁ బ్లవగులయేపుమీఱ
రూపుఁడై మాపు నరవడిఁ జోపు మేఘ,నాముఁ డెంతయు మాయావినోదియగుచు.

గీ. దారుణరణంబు మేఘనాదంబు గాఁగ, దేహఘ దీప్తి విద్యుత్ప్రదీప్తి గాఁగఁ
గలితశరవృష్టి వర్షంబు గాఁగ నొప్పె, జన్యమున శక్రజిత్తు పర్జన్యకరణి. 261

వ. ఇట్టియెడ నయ్యింద్రజిత్తుండు శాంబరికుండు గావున భండనంబునం గంతు మిగిలి ఝంఝూసమీరణం బరణ్యంబునుం బోలె వానరసేనాకాననంబు నిజాశుగపరంపరా భంజనంబునం బడల్పడం జేయుచున్నం గనుంగొని హనుమదాదులుం దద్రక్షోరణం బుపలక్షించి పృథక్పృథక్క్షోణీధరక్షేపంబు గావించి విఫలప్రయత్నులై యతిప్రయత్నంబున నిజసైన్యంబు దైన్యంబు నొందకుండం దన్మాయాప్రతిబద్ధుండుగాని విభీషణుండు తోడ్పడ నోపి రక్షించుచు నచ్చెరువందుచు భరంబు నొందుచు నిషాకరణంబ రణంబునం గూలువారలకు విషాదంబు నొందుచుం బరిభ్రమించుచున్నంత రాముండు సక్రోధుండై. 262

క. వీఁకం బ్లవగానీకము, డీకొని పోనీక కడవడిం బోరెను ఘో
రాకారాశరదనుజా, నీకముఁ బోకార్చి క్రోధ మిమ్మడి గాఁగన్. 263

ఉ. రావణి యేయు మార్గణపరంపర వానరసేన దీఁతం
బోవక యుండ భూరిశరము ల్నిగిడించి తదీయబాణవి
ద్రావణకేళి నున్నరుడ రాముని రామునితమ్మునిం దశ
గ్రీవతనూజుఁ డేసె విపరీతరయాకృతచాపనైపుణిన్. 264

గీ. ఏసి గోగోచరుఁడుగాక యెల్లదెసల, నాటుకొని యుల్మకభ్రమణం బొనర్చి
నట్లు మెఱయుడు నైఁపకయునుజుఁ గాంచి,హృదయముతుకంగ రాఘవుఁడిట్టులనియె.

క. వింటివె లక్ష్మణ మాయ, న్వింటి కెగసి కపిబలంబు విఱుచుచుఁ దనచే
విఁటిబలుగ్నాకొడు వగ,కఁటఁ బడక యిట్లు కబఢకఁడుకఁడు కడిన్. 265

ఉ. కావున సంశయింపఁ బనిగాదు విరించిశరంబు వీనిపైఁ
జేవిడఁ గర్జ మన్న రఘువీరుని గన్గొని లక్ష్మణుండు దు
ర్భావుఁడు వీనిపై నెరుకఁ బాడియె బ్రాహ్మము నస్త్ర మస్త్రజా
లావళి వీని ధూర్తుఁ బరిమార్తము మార్తర కాత్రి పూత్రికన్. 267

వ. బ్రహ్మాస్త్రం బల్పులపై నుంపఁ బ్రయుక్తం బై త్రిజగత్సంహారంబు గావించు నీవు కోపంబుఁ దక్కు మే నేవిధంబున నేని వీనిఁ బరిమార్పక తక్కుదునే యని పలికిన శాంతుం డై. 268

—। నాగపాశబంధన కథ ।—

క. మాయాతమిస్ర మెంతయు, మాయం బగునట్లు రామమహీకాంతుఁడు ఘో
రాయతమూర్తి ప్రభాకర, సాయక మేయం దలంచు సమయము లోనన్. 269

శా. నాళీకప్రభవప్రదత్తవరగంధర్వార్తి నుద్యత్సమి
ద్వేలాబంధురవిక్రముండు హరిజిహ్వాఖ్యం దత్రస్థిత
జ్వాలానేకముఖోగ్రదంతభయకృజ్జిహ్వానికాయోజ్జ్వల
ద్వ్యాళోగ్రప్రగ్రహాబంధపీడితులఁ జేయం జూచె భూపాలురన్. 270

వ. రామలక్ష్మణుల నాశీవిషపాశంబుల నాశంబు నొందింతు నని తలంచి యత్తులువ రక్కసుండు 271

చ. శరదస్త్రం బరివోసి యేయుటయు నక్కజోదరాస్త్రప్రసం
జనితాహిప్రకరంబు గ్రోఁజుచు మహాశ్చర్యంబు సంధిల్లఁగాఁ
జని యుద్యద్గతి రామలక్ష్మణులఁ బంచత్వార్యమోపేతులన్
దినకృద్వంశ్యుల నన్నదమ్ములఁ బ్రబంధించె న్మహోగ్రాకృతిన్. 272

క. బంధించిన నురుతరశర, సంధానాకర్ష ణాది సామర్థ్యము లే
మి, ధాత్రి బడిరి యూఁక, గంధ మిడలి పడిరి నృపు లగంబుల భంగిన్. 273

వ. ఇట్లు నాగపాశప్రబంధబంధితు లగు రామలక్ష్మణులు మేరుమందరంబు లొరఁగిన చందంబునఁ గపిబృందంబున హాహాకారంబు లెగయ వ్రాలి రట్లు వ్రాలిన రాజరత్న ద్వయంబునఁ. 274

క. నిద్రావినిద్రుఁ డగు లక్ష్మ,ణుని క్రియ నోరఁగఁబడిన రూఢశ్రీగం
ధద్రుమము భంగి నహివృత, భద్రాజీవుఁడు రామభద్రుం డొప్పెన్. 275

గీ. చిల్వత్రాటికట్లఁ జెన్ను దొరంగిన, రాజసుతుల దివిజరాజసుతులఁ
జూచి దోర్దరన్మన్మ సోఁకమూఁకలతోని, ఫల్గుఁ డంత్సరమునఁ బురికిఁబోయె. 276

శా. చెంతం దైత్యులు హెచ్చరించుచు నతు ల్సేయ న్మహాభీతి న
త్యంతంబున్ ఖచరాళి సన్నుతులు సేయం బర్వతాభీలది
గ్దంతిశ్రుత్యభిపాటనక్షమజయధ్వానంబు మీఱంగ ని
శ్చింతం బ్రోలికి నిట్లు పోయి ప్రతివీక్షించెన్ దశాస్యుం డిటన్. 277

క. కరి మ్రొక్కి కపులు విఱిగిరి, వినిహతులై రహితు లేల వెఱచెద రతిఘ దం
బుగఁ దేలు మింద్రజిత్తుం, డనయము విగాఁ గనియు నేఁ దలఁక మనమునన్. 278

వ. అనిన విని యవ్విశ్రవోనందనుండు మందోదరీనందనుం గనుంగొని మహోత్సుకుఁడై.

క. ఏఁచిన శత్రుల సమయం, బాఁచితివి మదీయహృదయశోకతమంబుం
బాచితి విలువిద్యన్నీ, నేచిన క్రియఁ దొల్లి యొరులు నేర్చిరె యెందున్. 280

గీ. రణములోన వింటిరణము మెంచఁగొన బ్రహ్మదారకులు దలంక దారకుండ
సహితశాస్త్రకోటి సహిత వానరకోటి, గొట్టి వెట్టి తేమి కొఱఁత నాకు. 281

క. అని మఱియుఁ బెక్కుభంగులఁ, దనయుం గొనియాడి జనకతనయామణికి
న్వినుచుఁ దురగాస్త్రపాళి, ప్రణిహతులై పడిరి చెడిరి రాఘవు లనుచున్. 282

వ. అని సగర్వంబుగా నాడి. 283

చ. భుజదళకద్వయుం దగుగవుంగవుఁ దాప్తులఁ గాంచి మాతుర
స్వజగకరోగ్రపాశములఁ బొల్పు హరించితి మింక నింద్రజి
ద్విజయము వీటఁ జాటుఁ డని తెల్పుచు నంతిపురంబులోని కా
త్రిజగదభీష్టఘాతుకుఁ డతిప్రమదంబునఁ బోయె నవ్వుచున్. 284

వ. తదనంతరంబున మత్తుండగు నింద్రజిత్తుండును నధికవిలాసం బగు నిజనివాసంబునకుం బోయె నంతఁ గాపురంబున రక్కసులకుఁ గాఁపురంబు నగులంకాపురంబున విజయఘోషంబు విశేషం బయ్యె నయ్యెడ పెక్కను లగు రక్కసులుం బుష్పితానోకహానేకఘనం బగునశోకవనంబునకుం జని ధూళిధూసరితాలకజాలవదనకజాతయగు జనకజాతం గాంచి యిట్లనిరి. 285

ఉ. పావని పావనిప్రముఖపాదపచారుల నెల్లఁ గూల్చి మా
రావణి సర్పమార్గణపరంపరఁ ద్వత్పతిఁ దత్సహోదరుం
బోవనికిన్క నేసి పొరిపుచ్చె నిజంబుగ నాత్మలోన రా
మాగనిజానిఁ గూర్చి వగ నందకు మింక శుభంబు నీ కగున్. 286

క. ఈవని వఁలం బొగిలెద, వీ వని యోదార్ప మమ్ము నిచట్టికిఁ బంపెన్
రావణుఁ డఖిలజగన్నిద్రావణుఁ డేఁక వగవనేల రాజనిభాస్యా. 287

చ. అనుపలుకుల్ విశేషములు గుట్టుగ నుం జెవియూర్చ నొంది యు
త్తమతరమధ్య సీత విపదత్కవళీకృతమగ్నగాఁగ ద్రా
లిన దన మాట గాపాడిఁ జలించెఁ గదు స్సురాజస్థితిన్ దనుం
దనరె వినిశ్చలత్వము సుదగ్రవిచారము గల్గియుండుటన్. 288

చ. అనయము తమ్ము నొందినధరాత్మభవ న్నిజవాక్సుధాభిషే
చనమునఁ దేల్చి పుణ్యజనజాతముఖుల్ చనుదట్టి పుష్పకం
బునఁ ద్రిజటాభిధాన కొనిపోయి రహస్యవిధిన్ స్వపుల్లసీ
వనులుగ నున్న వారని ధ్రువంబుగఁ దెల్పి మఱల్చె యానమున్. 289

క. ఈవిధమున నన్నృపతుల, చావని యెఱిఁగించి యాత్రిజట పుష్పకమున్
వేవెడలించి యశోక మ,హావృక్షముక్రింద నద్ధరాత్మజ డించెన్. 290

క. నిక్కము చింతింపరు మీ,రక్కటుముఁ దలరు వశమె రాముపుల నని
ద్రొక్కఁజేయుఁగ నిటువిరు, మెక్కడినక్క సురలోక మెక్కడ నక్క. 291

వ. అని మఱియుం దగిన వచనంబుల నప్పరమపతివ్రతకుఁ బుణ్యాత్మురాలు మనస్తాప
పశమనంబు గావించుచుండె నంత నక్కడ. 292

క. దర్వీకరపాశంబుల, దోర్వీర్యము మాలి నరపతులు చిక్కిన ని
గ్గర్వులగుచు నచటఁ గదల, నుర్వీరుహచరులు తగచుచుండెను వేళన్. 293

సీ. నిజరంజుల కాపద జరించె వాంతమ చని చనుదెంచు నర్యముఁ డనంగ
దనయంతవారు వేశన నొందిరని మాత నరుదెంచు ఖండేందుధరుఁ డనంగ
దివిజపక్షుల దప్పి దీర్చుట కిఁద్రుపంపున నరుదెంచు నమృతంపుబుద్ధ యనఁగ
విశదత మూర్తిభవించి రాముని కొల్వ నరుదెంచుచుండెడి హరిభక్తి యనఁగ
ఘనుల లీలామనుష్యవిగ్రహుల రామలక్ష్మణులఁ జేరవచ్చెఁ గల్మషవిరహిత
నాళవహితాశనుండు రణాశనుండు, నారదుం డారజస్సస్యనారదుండు. 294

క. వచ్చి నిజకాంతి నగచయ, లచ్చెగపడిమాడ నజగరాస్త్రప్రహతి
నొచ్చిన రాముం గని వా, పుచ్చి వినతిసుతుఁ డిట్లు పొగడం దొడఁగెన్. 295

దండకము.

శ్రీమన్మహాభానువంశాబ్ధిసోమా రిపుస్తోమభీమా గుణస్తోమధామా ప్రభాధామ ధామా జగద్గీతనామా మహోద్దామ రామాభిరామా సురాంచత్త్రికాకారామసీమా సమా కామకామా మునిస్వాంతరామా క్షమా రామ దంచ క్షమా కామ నీలాంబుదశ్యామ సుత్రా మగోత్రామరస్తేమ సంగ్రామసోమా కృతక్షేమ సద్వాల్కలక్షేమ గామా థవోద్బోధ

రిం దశవిధప్రకారంబు లగ్గింపనెవ్వానికిం దీఱ దేనంత నీవాది విష్ణుండవు వాద్యంత
శూన్యుండ వంచత్ప్రపంచస్వరూపుండ వీభూతజాలంబుల వ్యాపకమూలంబువ న్నిండి
యున్నాఁడ వేతత్ప్రపంచప్రవృత్తంబు సర్వంబు నర్కేందునేత్రంబులం జూతు వూ
హింపఁగా శత్రులు న్మిత్రులు న్నీకు లేరైన దుష్టాసురధ్వంసశిష్టావనార్థంబు నర్థించు
చుం జన్మకర్మంబులం బొంది వర్తింతు వాదిన్మహామీనకూర్మక్రోడ ఘోణిన్నృసింహోరు
మాయావటుర్భార్గవాకారముల్దాల్చి వేదాపహు న్సోమకాఖ్యు న్మహేంద్రారిముఖ్యు
న్విదారించి మంథానపృథ్వీధరం బెత్తి దక్షుండ హిరణ్యాక్షు ఖండించి తత్పూర్వజుం
జంపి వాలిం బలింబట్టి బంధించి ముయ్యేడుమాఱుల్ ఖలావన్యధీశావలిం గూల్చి వేశ్క
న్విరించామరోర్వీపతీదైత్యపుత్రేంద్ర భూదేవులం బ్రోచి తీలీల లీలామనుష్యుండవై దేవ
తిర్యఙ్మనుష్యాదుల న్బాధనొందించు దుష్టున్మనుష్యాను లోకత్రయీరావణు న్రావణుం
బుత్రమిత్రాదిసంఘంబుతోఁ గూల్తు సందేహమున్లేదు నీవింకను న్రామకృష్ణావతారంబు
లన్ బుద్ధకల్క్యాదిరూపంబులం దాల్పనున్నాఁడ వావార్తిం గరీంద్రుండు రావే కటాక్షిం
చి రక్షింపవే యంచు మున్వేడఁబం బొప్ప నిర్వేగఁగాఁ బోషితాశేషభూచక్రముం
జక్రము న్విక్రమం బొప్పఁగాఁ బైచి యానక్రముం గూల్చి తీవింక నెన్నేనియుం జేసి
తట్టుండని మేన్మహాబ్రహ్మేద్రుఁ డీవాదుం పుత్రుండు నీపంక్తికంఠానుజన్ముండు నీభక్తసం
ఘంబులో వారమేకాక యేవార మేభారము న్లేక కైవారము న్నిన్నుఁ గావించు నా
వారమే వార మాప్రొద్దు లేప్రొద్దు లావేళ లేవేళ లాత్మన్మహాత్ము ల్భవత్పూజ గావింతు
రశ్రాంతము న్నిన్ను వర్ణింపఁ గాలేని యాకాలము ల్గాలము ల్నీకు దాస్యం బవశ్యంబు
శుద్ధాత్మతం జేయఁ గాలేని యాకాయముల్గాయముల్నీసమారాధనాహీనము ల్భోగముల్భోగ
ముల్నీకుఁ గానర్హ యర్ఘం బనర్ఘంబు నీప్రక్రహారాధన ల్లేని చంచత్కుటుంబుల్ కుటుంబు
ల్గను న్నీకృపాపాత్రముల్గాకలాభించునాయుష్యముల్గాయుష్యముల్లే నిన్నవం జాలకున్నట్టి యేవా
ములుం బాములే బ్రహ్మవున్నీవ రుద్రుండవున్నీవ విష్ణుండవున్నీవ జిష్ణుండవున్నీవ
కాలుండవున్నీవ నక్షత్రము ల్నీవ భూమ్యాదిభూతంబులు న్నీవ దిక్పాలురున్నీవ
యాచార్యుఁడుం శిష్యుఁడుం గర్తయుం భోక్తయుం గార్యముం గారణంబున్ సరిద్వా
ర్ధులున్ వేదశాస్త్రంబులు న్నీవ సర్వంబును న్నీవ లోకంబుఁ గల్పించి రక్షించి శిక్షించు
టల్నీవ పుంస్త్వంబునున్ స్త్రీత్వమండత్వముల్ సౌఖ్యదుఃఖంబులున్ జన్మకర్మంబు
లు న్నామరూపంబులు న్బాల్యవృద్ధత్వము ల్నీకు లేవెందు నీకార్యముం దావకీనాంత
రంగస్థమే యైన నీనొక్క విజ్ఞాపనం బిప్డు గావింపఁగా వచ్చితి న్సర్వసామర్థ్యకంతుండవై
యుండియుం గానిచందంబున న్మాకుల న్సేఁకుల న్లోకులన్ ఘోరసంసారసంబద్ధులం
జేయు నీవీగతి న్నాగపాశప్రబద్ధుండవై చిక్కు టత్యంతముం జిత్ర మిద్ధాత్రి సౌమిత్రి

ధాత్రీరజచ్ఛన్నుఁడై చెన్నుఁ బొల్పెదఁ గాఁ బేదగా నన్నవాఁ డెన్న విప్పన్నగవ్యా
ప్తి నిట్టున్న నీబన్నముం గన్నులం గన్న విన్నన్మహాపన్నకృత్తిన్నరుల్కిన్నరుల్మన్నన
న్మిన్నునన్ ఖిన్నతం గన్నవారేక దా వీఁక దాఁకొన్న రక్షోవిపక్షోగ్రశాతాస్త్రజాత
ప్రభూతప్రభూతప్రశాంతుండవై యుంటయు న్నీకు లీలావిశేషంబ కాఁబోలుఁ గా
కున్నఁ జీకాకునం గాకులంబోలె నీమూఁకలం బోవఁగాఁ జాతువే చూడు నీనూరెల
న్వారె లంకాపురిం గాఁపురం బున్న రాకాసులం గోసి వీతానులం జేయఁగాఁ జాలియు
న్నోలియున్నావు నీవంచు వాతాత్మజాదుల్విచారించి కన్నీరు మున్నీరుగా నించు
చున్నారు కన్నారుగా రీవిపన్నిష్ఠ ఘోరాగ్నవోత్తీర్ణ దక్షప్రకారంబుఁ గ్రూరంబుగాఁ
జెల్లు సైన్యంబు జన్యంబు హైన్యంబుగా నాపదైన్యంబు వాటిల్లె వేయేల నీదాస
కోటిం గడుం జెట్టిదైన్యంబునుం గరుత్మంతుఁ జింతింపు మాత్మ న్సభద్వాహనావాహ
నం జేసి యాశీవిషగ్రాహంబుల్ గ్రహాధీశుఁ గన్గొన్న ప్రాలేయజాలంబులింబోలె
దూరంబులౌ నన్మహాకాయుఁడౌ వైనతేయుండు గాకెవ్వఁడుం జాలరీ యార్తి దీర్పంగ
నేఁబోయెద న్నాభిభాభాంపు భావింప ధర్మార్థకామంబులు న్మోక్షము న్సత్త్వము న్రాజ
సంబుం దమంబున్ దయాసత్యశౌచంబులు న్శాంతియు న్దాంతియు న్నీకటాక్షోపలబ్ధం
బులైతైన నీకున్న వేరైన యర్థంబులే దిజశక్యంబు నీకేల యర్థింపఁ గాటా నమత్పాద
కంజాతకంజాత సంజాతసంజాతి కంజాతనాభీనదామానివాగ్ప్రదాయీ సదాయాశ్రి
యన్నిన్ను వర్ణించువారెంతవున్యాత్ములో విశ్వమూర్తీ నమో రామమూర్తీ చిదా
నందమూర్తీ జగద్దీప్తకీర్తీ సుకీర్తిస్ఫూర్తీ లోకానుకీర్తీ నమస్తే నమస్తే నమః 296

క. అని నారదుండు వినుతించిన దివ్యజ్ఞానబోధశీలుం డగుచు
మునినాథుఁ బొగడి వీడ్కొలిపిన రేంద్రుఁడు మానసమునఁ బ్రియ మిగురొత్తన్.

శా. పాకారిప్రముఖామరుల్ద్రింన తింపన్ బ్రహ్మపుత్రోక్తిని
శ్శోకవ్యాకులత న్సమాహితమనస్కుండై తలంచెన్ భదా
స్తోకోజ్జ్వాతమరుద్విఘాతహిమవంతున్ ధైర్యవంతుం బ్రభీ
మాకారాహికృతాంతుఁ బాలితగరుత్మంతున్ గరుత్మంతునిన్. 298

చ. తలఁచుడుఁ దక్షణంబ వసుధాధరకాయుఁడు వైనతేయుఁ డు
త్పలహిత కాంతినిర్జితపత్రనికాయుఁడు నిర్వ్యపాయుఁ డు
జ్జ్వలనఖసాంపరాయుఁ డురుసాధువిధేయుఁడు గాఢగాఢపా
త్కులభయదాభిధేయుఁడు రఘుప్రవరుం గనవచ్చెఁ జెచ్చెరన్. 299

ఉ. వచ్చుఖగేద్రరుద్రప్రభవవాతము వేతము సోఁకినంతనే
హెచ్చు దొలంగి పాములు విహీనధృతి న్నృపబంధనక్రియా

ద్వ్యచ్ఛతురత్వ మేది సమయస్థితి మాయును నొందె గాలిచే
నెచ్చట నైన సర్పములు హింత నొందునె యంచుఁ జూడఁగన్.

క. కాళప్రకాశుఁడై యా, కాశంబున వచ్చు గరుడు గతి విని భీతి
న్నాశనము నొందె నప్పడ, నాశనబంధములు ప్లవగనాయకు లలరన్. 301

క. గరుడపతంగోదయమున, నురగతమోబంధనంబు లుక్కడఁగెఁ గడుం
దరుచరముఖాంబుజంబులు, పొరిఁబొరి వికసిల్లె లోకముం దెలివొందెన్. 302

క. మరుదారమణీయగరు, న్మరుదారవ మెసఁగ వచ్చి మది యలరించె
న్మరుదారఁ గసరు సోఁకఁగ, మరుదారఁగ నమరు భూసుతాధీశునకున్. 303

వ. వచ్చి నమస్కరించి నిలిచిన సువర్ణవర్ణ సుపర్ణుం డగు సుపర్ణుఁ గనుంగొని విగతశోకదరహాసాభిరాముం డగు రాముం డనుజసహితుండై యమ్మహోపకారుం బ్రత్యభినందనపూర్వకంబుగా సంభావించి 304

ఉ. నీ విట వచ్చుటం గడు వినిర్మల మయ్యె మనంబు నాగపా
శావహవృత్తి మాన్చి మము నక్కటికన్ దరిఁజేర్చి తెట్లు సం
భావన సేయనేర్తు నిను వద్దుగమూర్తి పతంగవంశసం
జీవన యంచు సన్నుతులు చేసినఁ బొంగి ఖగేంద్రుఁ డిట్లనున్. 305

వ. దేవా నీ వాదిపురుషుండవు పురుషోత్తముండవు కాలస్వరూపుండవు నగుదువు. భవదీయసంకల్పవికల్పంబులం జేసి యీత్రిప్రపంచప్రవృత్తినివృత్తులు సెల్లుచుండు నట్టి బ్రహ్మాదిసురప్రార్థితజన్ముండ వైన నీకుఁ బలాశవాతాశనబాణపాశనాశనంబు వింత గాదు రావణకుంభకర్ణమేఘనాదాదిదనుజవధవిధోపాయంబు నశ్రమసాధ్యంబ యని పలికి వెండియు సహస్రనామతుల్యంబును భవభయతారకంబు నగు భవదీయపవిత్రనామస్మరణంబున జనంబులు గలికల్మషంబులం దొలంగుదు రని చెప్పి వానరహృదయభయశోకాతంకంబులతోడ నంతర్హితుం డగుటయు రామలక్ష్మణులు మహానందంబునం బొదలి రయ్యవసరంబున. 306

క. తతనాగపాశబంధచ్యుతులం బంక్తిరథరాజసుతుల న్మహిమో
న్నతులం గని కపు లధికోద్ధతులై భయదావహప్రదీపితు లగుదన్. 307

క. క్రూరోరగబంధచ్యుతు, లైరఘువు లద్రిచరుల నాహవమునకుం
బ్రేరేపించుట దనుజుఁడు, చారులచేఁ దెలిసి కడు విచారించె నెదన్. 308

వ. చింతించి యద్దశవదనుండు సువిస్మయంబును సవిషాదంబును సభయంబునుగా నిజసైనికులం గనుంగొని. 309

ఉ. శాతమహాహిపాశములఁ జాఁకక రాముఁడు లక్ష్మణుండు ను
జ్జాతమహోత్సవంబున స్వసైన్యము సంగరకేళికి న్సమూ
యాతముఁ జేసి పేర్చుట మహాద్భుత మక్కపిసేనయు న్సము
ద్యోతితపూర్ణిమాహిమకరోదయవార్ధి తెఱంగు దోఁచెనన్. 310

చ. పృథివిని వానరు ల్నరులు భేదము నొందమి వింత రాలు వా
రిధిపయిఁ దేలియుంట విపరీతము మర్త్యులు నాగపాశసం
శిథిలులు గామి యెంతయు విచిత్రము దానవులార యింతవ
న్విధి చతురాస్యుఁ డేమిటికి విస్మయ మందఁ గడంగుఁ డాజికిన్. 311

చ. అనవుడు ఘోరమస్త్రములు భయంకరహస్తులు హస్తివాజివా
హనులు మహారథస్థులు ప్రహస్తముఖాసుర లేమ మేము భం
డనమునఁ బేరువాఁడి నెగడం గల మంచుఁ గడు న్విడంబులం
బనివడి గ్రద్దలాడ దిగిభశ్రుతిదారణకారణార్భటిన్. 312

క. లంకాపురంబు వెలువడి, శంకాతంకంబు లేక జలజహితకులా
లంకారుసైన్యము న్సా, హంకారతఁ గవిసి యార్చి రారూఢధృతిన్. 313

ఉ. తాఁకినఁ బోరుపోరఁ దని తార్క్ష్యుని కేకలువెట్టి వానరా
నీకము వీఁక డీకొని యనేకవిధంబులఁ దింత్రిణీక శ
మ్యాకమధూకభూరుహచయంబులవైచిన దేవదానవా
నీకము ఛందమొంది తదనీకినులట్లు పెనంగునయ్యెడన్. 314

సీ. శంఖాణరింఖావిశృంఖలసంఘాతధరణీరజంబు రక్తంబువలన
భూరికాహళఘోరభేరికాహవజయధ్వను లుగ్రబృంహితధ్వనులవలన
బంధురసింధురసైంధవసుభటకబంధము ల్బేతాళపటలివలన
వాలధ్వజనిరంతరాళప్రజనితాంధకారంబు కరవాలకాంతివలన
శ్రమము లాహవవిజయవాంఛలవలనను, జెమటుబొట్టులు చిందగ్గిసికలవలనఁ
బ్రాణభీతి పరాక్రమక్రమము వలన, డిందుఁగడ నొప్పె నపు డక్కడిందిపోరు. 315

వ. అట్లుభయబలంబులు నాహవదోహలంబునం బేరువాఁడిఁ బోరాడుచున్న సమయం
బున. 316

క. అక్షిగళద్రక్తుఁడు హృతతతి, తక్షుఁ బృథుక్షోణిభృత్సదృక్షుఁ డసక్షున్
రక్షశ్శిక్షాదక్షున, పక్షయసక్షయవిపక్షుఁ బ్లవగాధ్యక్షున్. 317

మ. పరమాస్త్రప్రియమాణవుఁ గదిసి కోపస్ఫూర్తి వినస్ఫారగర్జ
ప్రవరేష్వాసఘోరటంకృతి నభోభాగంబు గ్రయ్యన్ ధరి

త్రిపదంకన్ని శితాశుగంబుల విరోధి త్రోసి నొప్పించె దై
త్యవరూధిన్యనుకూలవృత్తి యగు ధూమ్రాక్షుండు తామ్రాక్షుఁడై. 318

క. నొంచిన దైత్యాధముఁ గోపించి నభస్వత్సుతుండు పృథుసాలముల
న్మించినఁ దద్ద్రుమములు దూలించి నరాదుండు గళవళింపనిమదితోన్. 319

క. శాతాస్త్ర నిహతి వనచర, జాతున్నొప్పింప నద్రిచరసత్తముఁ డు
ఙ్జాతక్రోధమున ధ్వజ, పాతం బొనరించెఁ బ్లవగబలము చెలంగన్. 320

క. కేతనముతోడ నాతని, సూతునిఁ బడవైచి హరుల ద్రుక్కించి కపి
వ్రాతము తన్గొనియాడ వి,భీతకమున యాతుధానుఁ బ్రిదులఁగ నేయన్. 321

చ. విపతితసూతకేతనుఁడు వీతరథాశ్వుఁడు నయ్యుఁ బావని౦
గుపితమనస్కుఁడై గదల ఘోరశరంబుల నొంచి యార్వ న
క్కపికులశేఖరుండు పరిఘాయితదోర్యుగళుండు గానవుం
గృప యొకయింత లేక కొకమహీధరకూటము వైచెఁ బిండిగన్. 322

క. ధూమ్రాక్షిభయదుఁ డగున ధూమ్రాక్షుం బిండిచేసి తొడరినకినుకం
దామ్రాక్షుండై దనుజుల, నామ్రతశోణీరుహముల హత మొనరించెన్. 323

క. తెంపున ధూమ్రాక్షు బలముఁ, జంపెడు నద్రిచరనాథు సైరింపక ని
ష్కంపితవృత్తుఁ డగుచుఁ బ్రకంపనసుతుమీఁద నయ్యకంపనుఁ డడరెన్. 324

మ. అమరాకంపనుఁ డయ్యకంపనుఁడు ధూమ్రాక్షాంతకుం జుట్టుము
ట్టి మహాకార్ముక మెక్కువెట్టి శరవృష్టి న్ముంప మున్భీతిచే
సమరారంభము మానియున్న యసురు ల్సంరంభులై వానరో
త్తమసేనం దొడర న్విరుద్ధమగు యుద్ధం బయ్యె నప్పట్టునన్. 325

క. అప్రదుపదాతిపదాహత, విపులధరారేణువులు రవిప్రభ నాఁగం
గప్రులుం దైత్యులు సమ్మర్దపుఁ గయ్య మొనర్చి రద్భుతస్థితి వెలయన్. 326

క. బలులగు నకంపనమహో, బలనుతులబలమున దైత్యబలకపిబలము
ల్బలువిడి దుర మొనరించెం, బలలమునకుఁ బోరు దేగపదువులు వోలెన్.

వ. తదనంతరంబున నభయసేనాశ్రస్రావితరక్తధారాచ్ఛటాపరిషిక్తంబై సర్వసర్వం
సహారజోంధకారం బడంగుటయు నక్కపిబలంబు.

సీ. కుంభంబుల మదేభకుంభంబులు వగిల్చి కుంభులఁ గుంభులఁ గూలనేసి
యశ్వకర్ణములచే నశ్వకర్ణము లూడ్చి నశ్వాలి నశ్వత్థహతి వధించి
యతుంబుల భయంకరాతుంబుల విదిర్చి లలిరథంబుల రథంబులను నుల్చి
స్కంధము లక్కక్క కస్కంధంబుల నగిల్చి వీరతరులఘోరవీరతరుల

నలఁపి వైజయంతికల వైజయంతికా, పాతుల నవనిఁ గూల్చి యసురసైన్య
మాపలమున మిగులఁ జీకాకుపడఁజేసి, యమితవిక్రమమున నడచుచుండెను.

క. నిజసైన్యము ప్లవగులచేఁ, గజిబిజి యగుటెల్లఁ గని యకంపనధూమ
ధ్వజ మస్త్రశిఖల నహిత, వ్రజవన్యాగ్నిగ మగుచు నవార్యస్ఫురణన్. 329

చ. ఘననిభుఁ డాంజనేయుఁ డురుకాయుఁ డకంపను తేరి కడ్డము
జని తరుదగ్రశాతశరజర్జరితాంగుల సంగదాముల
స్వామికుఁ బ్రోచి వాలమున వ్రేసిన దానవుఁ డొల్లఁబోక యా
తనిపయిఁ జేసెఁ గ్రూరనిశితప్రదరంబు లనేకసంఖ్యలన్. 330

ఉ. వ్రేసిన వాయుపుత్త్రుఁడు పవిత్రుఁడు కొండరథంబు గుండగాఁ
జేసిన నొండు తేరి కతిశీఘ్రగతిం బఱతేర శాఖులం
డాసి నరాదను ల్పుడివడం గుధరాహతిఁ గాలగోచరుం
జేసి నభంబు నిండికొన సింహరవం బొనరించె మించఁగన్. 331

క. అవ్యాహతబలుఁ డపరిమి,తవ్యూహప్రచరణాతిదక్షుఁ డసురసం
భావ్యచరిత్రుఁ డమిత్రమ,నోవ్యాధినిభుం డకంపనుఁడు మృతినొందెన్. 332

క. శోకవ్యాకులమున హా, హాకారము సైన దానవానీకము ను
ద్రేకంబునఁ బురికొల్పి మ,హాకాయుం డాహవమున కాయిత మయ్యెన్. 333

క. అంగదముఖ్యులు వారిప, యుంగవిసిన సైన్య ముత్సహించి యసురసే
నాంగముల రూపుమాపఁ దొ,డంగిన దనుజుండు ధనువు టంకృతి మెఱయన్. 334

చ. కపులఁ గదంబవృష్టి ముంచఁగన్ దనుజాధముఁ డేయ నేయ న
క్కపులుఁ గదంబవృష్టి మునుఁగన్ దనుజాధము నేయ మాయచే
విపులరణంబొనర్చి యను విచ్చినసైన్యముఁ గ్రమ్మఱింప న
క్కపులకు దైత్యనాథులకుఁ గయ్యము చయ్యన నయ్యె నయ్యెడన్. 335

క. ముక్కులముక్కలుఁ బక్కల,రక్కలుఁ గిక్కిఱిసి పడిన వదనరదనముల్
చెక్కులచెక్కలు నక్కడ, నక్కడ నక్కజ మొనర్చె నక్కదనమునన్. 336

క. కుంభితక్రమము లకుచుం, గుంభులచే మత్తకుంభికుంభము లలతిం
గుంభములయట్లు పగిలిచి, కుంభినిఁ గప్పి రపుడేచుఁగులవీచుఁగులన్. 337

వ. ఇట్లు వనచరబలంబు లురవడించుటయు.

సీ. బంధురకంధరగంధసింధురములు బలువైనకొండలచెలువు గాఁగ
ధారామనోజ్ఞగాంధారాశ్వజాలము లావేశవైనతరగల పోల్కి గాఁగ

జృంభన్మహాధ్వజస్తంభోద్ధరథములు తీరైన నావల తెఱఁగు గాఁగ
తతదారుణవిహారదానవాకారము లక్కమనీయజలజంతు కరణి గాఁగ
గావి నెత్తురు బడబాగ్నికరణి గాఁగ, నసురచతురంగసేనామహాంబురాశి
మార్గణమహోత్తుంగవ్యాప్తి మట్టుమీఱి, వానరద్వీపము ముంపవచ్చె నంత. 838

చ. చెలియలికట్టభంగిఁ గపిశేఖరుఁ డంగదుఁ డాత్మయోధుల
గ్గల మగు శాత్రవాబ్ధి మునుఁగం బడనీక సముద్ధరించి ని
శ్చలధృతిఁ దచ్ఛరంబుల కసాధ్యతనుం డయి పోరె వానరా
వలిఁ గడుమేటి యీతఁ డని వారక యెల్లరుఁ దన్ను మెచ్చఁగన్. 839

వ. ఇవ్విధంబున మహాకాయుసైన్యంబు దైన్యంబు నొందించుచు. 840

గీ. ప్రకటగతి దాని చక్రరక్షకుల నేసి, సూతుతోడ రథ్యంబుల ద్రుక్కఁజేసి
యమ్మహాకాయుఘోరకాయమ్ము హార్య, హతినలంగ నేసి చెలరేఁగి యార్చుటయును.

ఉ. మత్తశిఖండినీధ్వజసముంచితమత్స్యరథంబు సూతుఁ డా
యత్తము చేసి వేఱ యొకఁ డప్పుడు వేగొని తేర నెక్కియుం
ద్వృత్తి బలంబులం బ్లవగవీరులపైఁ గవియించి యార్చుచుం
గుత్తుకబంటి నెత్తురులు గ్రోలుచుఁ బోరిరి రాక్షసాధముల్. 842

వ. అట్టి సంకులసమరంబున. 843

క. పృథుఁడు గవాక్షుఁడు నిరువురుఁ, బృథుతర మగు రణ మొనర్చి పృథివిఁ గలిపిరా
రుధిరాశు వజ్రనాభు, ల్రుధిరాశున్ ఘోరపటుతరప్రవిహతులన్. 844

వ. పృథుగవాక్షులు వజ్రనాభరుధిరాశుల విగతాసులఁ గావించుట సహింపక. 845

సీ. కాలదంష్ట్రుఁడు మహాకాలదంష్ట్రికరాళాస్త్రంబు లేయుచు నహితసైన్య
మెల్ల భీతిల్లంగ నేతెంచుటయు వృషభుండు వానరవృషభుండు వాని
బాణంబులెల్లను బాణంబుల మరల్చి సింహనాదము దిశాసింధురముల
కర్ణరంధ్రంబులఁ గదలుకొనఁగఁ జేసి యాత్మయోధులకప్పు డధికహర్ష
మావహింప నొకయహార్యకూటంబున, దనుజవ్రేయ నతఁడు దానిఁ దుమురు
సేయుటయును దడవు సేయక వానియే, నుంగుకొమ్ములను దునుంగ నేసి. 846

వ. ఐరావతకులసంభవంబును బర్వతనిభంబు నగు నిభదంతపాటనంబుఁ బాటవంబున
నాచరించుటయు దనుజసైన్యంబుల హాహాకారంబు లెసంగె నంత నక్కాల
దంష్ట్రుండు. 847

క. ద్విరదం బరద మగుటను నొక, యరదమునకుఁ బోవఁదలఁచనప్పు డరుదుగ వా
నరుఁడు గిరి వైవఁ గప్పుటం, బ్బిరి యతఁ డేఱుంగుతోడఁ బీఱుంగయ్యెన్. 848

చ. పనసుఁడు కాలకల్పుని శరాళి గజుండును దాఁకి వీఁక బ
ల్పనసమహీరుహాంబులఁ బలాశపుటంబులు వైచి యుర్వరం
దునిమి నిశాటసైన్యములఁ దోలిన దుర్భరవిక్రమంబునన్
ఘనగతి దుర్ధరుండు పగగన్నిజయోధుల నూఱుకొల్పుచున్. 349

గీ. నడచి యతఁడేయు క్రూరబాణముల నెల్లఁ, బువ్వులుగఁ బోలె మేఘపుష్పుఁడు సరకు
గొనక కడకాళ్ళ వట్టి యుద్ధముజువాత, నెత్తు రురులంగ మీఁదికి నెత్తివైచె. 350

క. దుర్ధరుఁడా సారథివధ, దుర్ధరుఁ డిట్లగుటయుఁ గనుంగొని ధూమ్రుం
డర్ధేందుబాణజాలస, మర్థుఁడు తీవ్రగతిఁ గ్రోధనాఖ్యుం దాఁకెన్. 351

క. క్రోధనుఁడున్ ధూమ్రుఁడు న, క్రోధనులై వానరాసురులు మెచ్చఁగ నా
యోధన మతిదీర్ఘంబు, క్రోధనగాజిహ్మగముల రూఢప్రౌఢిన్. 352

క. పెద్దతడ వాచరింపఁగ, నద్దనుజాధీశవశము మరియఁ బిడికిటన్
గ్రద్దన గ్రుద్దిన నాతఁడుఁ, బెద్దనిదురవోయెఁ గడుఁ గపిప్రజయార్యన్. 353

క. శతముఖుని జంభుఁడున్బలె, శతశరశతములఁ దొఱఁగఁ జేయుచుఁ గడిమిన్
శతమాయుఁడు శతమాయుఁడు, శతబలి నాభీలసింహశతబలిఁ దాఁకెన్ 354

సీ. ఒకమాఱు శూలియై యుగ్రమూర్తి వహించు వహించి నిజదృష్టిరహ్నిఁ జెలఁగు
నొక్కమాఱచలుఁడై యుత్తుంగగతిఁ దోఁచుఁ దోఁచి పాషాణముల్ వైచి యార్చు
నొకమాఱు జిష్ణుఁడై యురుబలాంతకుఁ డగు నయిశాస్త్రవాగముల్ వేఁత మొనర్చు
నొకమాఱు ఘనరేఖ నుడువీథిఁ బఱతెంచుఁ బఱతెంచి శరవృష్టిపరఁగఁ జేయు
గంధవహుఁ డయియొకమాఱు గానరాక, యుండునట్లుండి కఱకుఁదుమ్మోలివిరుగ
శాస్త్రవాంబునిధి గలఁగ శతసహస్ర, మాయుఁ డనపాయుఁ డగు శతమాయుఁ డెట్లు.

క. బలిముఖచమూసమూహం, బలమిఖరగకోటి నెల్ల నచ్చెరువఱుపన్
బలిమి వెలయ నప్పుడు శత, బలి మిగులం గోపమెత్తి పార్థివు లలరన్. 356

మ. కృపయొక్కింతయులేక పాదపమహావృష్టిన్ మహాకాయమం
త్రపయి న్వానరుఁ డాగ్రహించుటయు దైతేయాధముం డుగ్రగం
ధపరీతాత్ముఁడు దైత్యయక్షురగంధర్వాళి భీతిల్లఁగా
విపరీతస్థితి ఘోరమార్గణములన్ వ్రేసెన్ మహాక్రోధుఁడై. 357

వ. ఏసి వియదంతరంబు నిండ నార్చుటయుఁ బలింపక. 358

క. సారథిశతబలి దానవు, సారథి వేయుటయుఁ దళితసారథికముగ
తేరురణక్షోణికిఁ గడు, దూరముగా రథ్యవితతి దొలఁగఁగ నీడ్చెన్. 359

చ. శతబలిసింహనాదము దిశాముఖము ల్వగులంగఁ జేయ దు
ర్మతి యసురాధముండు శతమాయుఁడు సైఁపక యుండ నాతనిన్
ద్రుతగతిఁ దోడొనర్చికొని తోఁచి వనాటులనేర్చుచు న్మహో
ద్ధతి మెఱయన్ దృఢవ్రతి రథంబునిలుపెఁ గపీంద్రుఁ డుగ్రుఁడై. 360

క. శతకాయుఁడు, శతమాయుఁడు, గతమాయుఁడు వానరప్రకటవిగతశతాం
గత నొందియు వెతనొందక, జతనంబున దుర మొనర్చు పనియు మూనన్. 361

ఉ. ఆయతరోమరక్తభయదాక్షియుగుండు కపిప్రభుండు శా
ఖాయుత ఘోరసాలమునఁ గంతుక్రేయుఁడుఁ జాలనొచ్చి వై
తాయుసవృత్తిఁ దక్కు దనుజాధముఁ దోఁకబిగించి చావఁబో
మ్మోయని కూలనేసె శతమాయుని మాయలు మాయమందఁగన్. 362

గీ. ఇవ్విధంబున శతమాయుక్రొవ్వు చెఱచి, సుస్థిరత మించు శతబలిఁ జూడ వెఱచి
దైత్యబలము పలాయనతత్పరత్వ, మగుటఁ గాంచి మహాకాయుఁ డాగ్రహించి. 363

క. పునరథముఁ గపిబలముపైఁ, జననిమ్మని పలుకుటయును సారథిసరయ
మ్మున్మఁ దేరువోవనిచ్చెన్, గనుఁగొని దనుజాధములు సగర్వస్ఫూర్తిన్. 364

క. నాదము దివినిండ మహా, నాదముఖాసురులు బలసి వడువం గపుల
న్నాదగుశరములఁ గూల్చిన, నాదరమొప్పంగ నని మహాకాయుఁ డనెన్. 365

చ. ప్రదరముల స్వనాశనుల బద్ధలు సేయుచు నన్యహృద్భయ
ప్రదరవముల్చిగుర్చుచు సురద్విజముద్దము వచ్చె నేనియుం
బ్రదర మొనర్తునంచు వలపావని ముఖ్యుల దేహయష్టిక
ల్ప్రదరము లొందఁ జేయుచు నృపాలురపైఁ బడనప్పళించుచున్. 366

క. నభము విఱిగి పడుభంగి, న్నభశ్చరులు వెఱఁగుపడ ఘనప్రదరముల
న్నభసం బుద్రేకముగా, సభయాకృతి దుర మొనర్చు సందడిలోనన్. 367

క. పొదుకొని మహాకాయుని, సోదరుఁడును రక్తపటురసోదరుఁడు మహా
నాదము దివినిండ మహా, నాదుఁడు నతిభీష్మతరరణం బొనరించెన్. 368

క. అట్లన్న దమ్ము లిరువురు, నట్లుపగిదిఁ జెట్లుపగిదిఁ గపిమసఁగిన ప
మ్మెట్లనఁగ శిలలు గట్లుం, జెట్లు విసరి కపులు రణము సేయుచు నున్నన్. 369

క. దేవాసురసంగ్రామము నా, వెక్కసపుగు మహారణం బయ్యెఁ గరు
ల్దీర్ఘులుగా సురరథములు, నావలుగా నొప్పె రక్తనదులు భయదమై. 270

క. దండడి నుభయబలంబులు, సందడిగయ్యాం బొనర్పసాగినరుధిరా
నందడిని యుద్ధరంగము, పెండడిరై యొప్పెఁ గరులు పీతిల్లంగన్. 371

సీ. కరిఘటాకుంభము ల్కడవలపోలిక బహువిధంబులు గాఁగ బగులునెడలఁ
బృథుహయరింఛోళి పిండిచందంబునఁ దఱచుగా నందందుఁ దొరుగునెడల
నసురకరంబులు హస్తంబులట్టులు పటుసాంద్రగతిఁ దెగిపడినయెడల
ఘనరథాంగములు చక్రమ్ములరీతిగా మొనసి రక్తనదుల మునుఁగునెడల
నతినిశితకంకపత్రమ్ము లాకులట్లు, వాలవాతూలవినిహతిఁ దూలునెడల
నయ్యెఁ దపనసుతాదు లహంకరించి, మించు వేడుకఁ బోరొనరించునెడల. 371

క. సంగరదార్ఢ్యమున మహా, సంగర మొనరించు కపుల సమయించుచు రా
శం గరవాలముఁ బూని త,సంగరములు ద్రిప్పుచు న్నిశాచరులలరన్. 372

వ. మహానాదుండు భుజబలాంగదు నంగదుం దలపడుటయు నతండు.

క. కరవాలమాడిపడ భీ, కరవాలము ద్రిప్పివైచి క్రవ్యాదనభా
సురసాలంకృతదేహము, సురసాలం బేసి డాసి చూర్ణముచేసెన్.

క. అనుజుమహానాదుం డం, పినవాలికుమారు రోషభీషణుఁడగుచు
న్మొనసి మహాకాయుం డా,తనిపై నిగిడిచె సుతీక్ష్ణతరసాయకముల్. 373

చ. నినిదిసవర్ణధారల వినిశ్చలతం దపరారు నద్రిచా
దుప్పనను దదగ్రశాతశరముల్ విపినాటుఁడు లెక్కసేయ కా
తనిపయిఁ గింశుకంబులఁ గదంబములు న్నిగిడింప నాతఁడుం
దునుకలు సేసి తోన పదితోమరము ల్దొరగించి యార్చుడున్. 374

క. పదితోమరములు లీలా,స్పదుఁడై తను దాఁకకుండఁ బట్టి విఱిచి యం
గదుఁడు గదావినిహతికిం, గదలక శిలవైచి సూతుకంఠముఁ దునిమెన్. 375

ఉ. సూతుం గంఠము ద్రుంచి యాతుణమరక్షోధ్యత్తు నీక్షించి ఖ
ద్యోతుం డుగ్రముగాఁగ బిట్టడరి ఖద్యోతంబుఁ బట్టం బ్రభా
తీతుండై చనునట్లు వానిపయి నుద్వృత్తిన్ వడిన్ దాఁటి వి
ఖ్యాతుం డంగదుఁ డాహవోద్ధతు మహాకాయు న్మహాకాయునిన్. 376

క. పట్టుకొని యట్టునట్టు, న్నెట్టిపడఁగనీకఁ గాలమెట్టిపువమిపై
బిట్టువిసరి కడురుధిరం, బుట్టిపడన్మెట్టిచంపె నుద్ధతిమెఱయన్. 377

మ. బలము న్నుగ్రుఁడు చంపుచుండమున నప్పాపాత్ము నారాధని
శ్చలుఁ డారీతి నధించి రథ్యముల నాశ్చర్యంబుగాఁ గూల్చి ది
క్కులు భేదిల్లెడు సింహనాద మసురక్షోభంబు గావింప ను
జ్జ్వలుఁడై తేరటికెన్ హిమాలయము స్వేచ్ఛన్ డిగ్గుసింహాకృతిన్.

వ. ఇవ్విధంబున దక్షిణద్వారంబు వెలువడి వచ్చిన మహాకాయు దక్షిణదిగ్ద్వారంబుఁ
జేరం బుచ్చి నిజసైనికులం గలసికొని సముల్లాసంబున వారును దానును రాక్షస
సంహారంబునం దనివిఁగని రామచంద్రు చరణారవిందసందర్శనంబు గావించుటయు
నమ్మహాత్ముఁడు మహానందంబునొంది పురందరనందను నందనుం గనుంగొని. 378

క. ఏమొదల మహాకాయుఁడ, జేయుఁ డని విభీషణుఁడు వచించుచునుండు
న్నారొదురఁ గట్టివాని ను,పాయంబునఁ జంపితెట్టు ప్రస్తుతిచేయన్. 379

సీ. అని పల్కి మతిమయు నయ్యంగదు బిగియారఁ గౌఁగిటఁ గదియించి కపులనెల్ల
సంభావనము సేయు సంతోషమునఁ దేలి సింహనాదంబులు సేసిరంత
హతశేషులెల్ల దశాస్యునిపాలికిఁ జని మహాకాయుని చావుఁ జెప్ప
నతఁడు మ్రాన్పడి తనయాప్తగుణంబులు తలపోసితలపోసి తల్లడిల్లి
యుచితభంగి మంత్రులూఱడింపఁగఁ దల,యెత్తి దిశలు చూచియెంతయాప్త
లైనవారితోడఁ దనైన భాషింపక, యుండియుండి యుల్ల ముడుకుచుండ. 380

శా. సేనానాథుఁ బ్రహస్తుఁ గన్గొని కటాక్షింపం దలంతేని మ
ద్దీనానాథచమూసమూహమతిభీతిం బోకయుండం గృపా
నూనత్వంబున దీనిఁ జేకొని యజేయుం డీప్రహస్తుండు నాఁ
గానొప్పారి నరప్లవంగశిరముల్ ఖండించిరాఁ బోవనా. 381

ఉ. ఆసవుడు నాతఁ డిట్లను దశానన యేఁగలుగ న్విచారభా
జనతఁ గృశించు టర్హమె నిశాచరజాతులు సంతసింపఁగాఁ
జని కపివీరుల న్విపినచారులఁ జంపక రోహాటించి ని
న్గనఁగొన వెండి యత్తుగా సగర్వుఁ బ్రహస్తుని నీవెఱుంగవే. 382

వ. అని పరవసంబు దోఁప నాడి యప్పుడు. 383

క. అధికాశ్వికసైన్యస్త్రీంశిక, రథికప్రాసికసుహస్తిపకశాక్తికస
ద్రథికోగ్రయాష్టికవర, శ్వధికులు దనఁ గొలిచిరా నవార్యస్ఫురణన్. 384

క. క్రందన మురురథస్త్రావ్య క్రందనముం బెల్లురేఁగి గగన వద్రువ సం
క్రందనభయద మగుమహా, స్యందనుఁడై వెడలె నాప్రహస్తుఁడు కడిమిన్. 385

క. రణశాంతున్ శ్రవణవిదా, రణకారణభీమవిజయరణము మొఱయు దా
రుణగుణగణరణనఁ దరమా, ర్గణ డ ప్రహస్తుఁడు తూర్పువాకిని వెడలఁడగన్. 386

సీ. అమితప్రశాంత తూర్యములశధ్వనులయి గ్రోగు నెవ్వరఁ దము మట్టుకుఁడఁ
బడుసిడంబులు ధరాభాగంబుపైఁ గూలి విస్తారముగ గాలి కీవకుండ

నుత్తమాశ్వంబుల కొల్లెడు కన్నీరులురుగ రణంబున శ్రమనొందకుండ
మొనసి ప్రత్యాసారములను రక్తాసారములు గల్గు మేఘముల్నిలువకుండ
బూకరించుచు నెదిరి వాపోవుచుండఁ, జెలఁగి వంచకములు భీతిఁ జెందకుండ
సైన్యమున నుబ్బుమీఱంగ సంచరించు, మృత్యువెవ్వారలును దన్ను నెఱుఁగకుండ.

క. అట్టిమహోత్పాతంబులు, పుట్టిన దానవులు వెఱపుఁబొందక చలముం
బట్టి పఱతెంచుటయుఁ గని పెట్టికపులు ససమరోషభీషణులగుచున్. 388

వ. వృక్షపాషాణపాణులై సమరసన్నాహసముత్సాహంబునం బొలిచినిలిచి రట్టియెడ న
పూర్వసముద్రంబుల చందంబున నుభయబలంబులు నొండొంటిం దలపడి ఘోరంబు
గాఁబోరం దొడంగుటయు. 389

క. పడువారలు మిగులం జే, డ్పడువారలు హితుల కడ్డపడువారలు మ్రా
న్పడువారలు ససమునఁ దల, పడువారలునగుచు దురము భయదం బయ్యెన్.

సీ. తఱచుగా నెగసిన ధరణీపరాగంబు కడుచిత్రమగు మేలుకట్టు గాఁగఁ
గడునడి నుడుగక వెడలెడు కీలాల మతిహృద్యమగు కలయంపి గాఁగఁ
గాళులుదెగిపడఁ గదలనేరకయున్నవార లెల్లను దలవరులు గాఁగఁ
బలువురొక్కనిఁ జలపట్టివధించుట తులువలశిక్షించు చెలువుగాఁగ
స్యందనంబులు ఫలమహీజములు గాఁగఁ, దగినవారలు వినోదపాత్రములు గాఁగ
నొప్పుగాంచెసమిద్భాగము జ్వలత్ప్ర, భావిభాసితమగు సమిద్భాగ మనఁగ. 391

వ. అట్టి దారుణవ్యవసాయంబునఁ గింశుకసంగతం బగు దానవసేనాసస్యంబు రక్తజలా
భిషేకంబునఁ బెచ్చుపెరిఁగి వానరవాలవాతూలంబునం బడల్పడం జొచ్చెనంత. 392

ఉ. అంతకదండహస్తుఁడు ప్రహస్తుఁడు చాపము నెక్కుపెట్టి కా
లాంతకరాళవిగ్రహ విహార వినోదనిబద్ధచిత్తకా
లాంతకశూలసన్నిభమహాశరజాల పినద్ధదిఙ్ముఖా
త్యంతకుతూహలుండు ప్లవగావలి నుద్ధతిఁ జుట్టుముట్టెన్. 393

చ. పులిఁ గనఁగొన్న లేళ్లగమి పోల్కిఁ బ్లవంగము లార్తనాదులై
నలుగడఁ బాఱఁ జొచ్చిన వనాటశిఖామణి నీలుఁ డేఁచి యోఁ
గలుగఁ దలంకనేల యని క్రమ్మఱ సైన్యముఁ గ్రమ్మఱించి ని
శ్చలధృతి వానిరథ్యరథసారథులం బడనేసె నంతటన్ 394

మ. ఒహాళాస్త్రాగ్నుల జంటమంటలు కడుం బర్వ న్విజృంభించి గుం
భహానం దద్దగడిం బెనఁగుటయు నప్పాపాత్ము నాఖీలద్ర

త్యహితుం దారుఁ డుదారుఁడై కలిసి శ్రావ్యస్ఫూర్తి సంధిల్ల భ
గ్నహనం జేసి వధించె నాతఁడమరత్కుగ్రశ్రేణి భీతిల్లఁగన్. 395

ఉ. తద్విజయంబుఁ గాంచి పరితాపము నొంది నరాంతకుండు మా
ద్యద్విరదాకృతిం బ్రబలి యద్రిచరావలి యార్తి నొందఁగా
నుద్వృత్తాస్యవృత్తి మెయినుండెఁ గరంబుఁ జలంబుమీఱఁగా
నద్వినిదుండు సింహసుక్రియ న్నలిరేఁగి వధించె గోరులన్. 396

వ. తత్సమయంబున. 397

క. నాదసమున్నతుల మహా,నాదసమున్నతుల విధితనయదుర్ముఖులు
న్మాదహరిముఖులం గూల్చిరి, భూదేవికి బలియొనర్చు పోలికి గాఁగన్. 398

క. బలియురు వలువురు నిజమంత్రులు పొలియుటఁ జూచి శోకరోషసమగ్రా
కులచిత్తుఁ డాప్రహస్తుఁడు, కలనువలసు జూచి మిగుల గర్వమెలర్పన్. 399

ఉ. అత్యధనుర్లాసము మహారథముం గొని వచ్చి వైర్యనీ
కిన్యధినాథు నీలుఁ బ్రతికృష్టమనస్కుత నొవ్వనేసి రా
జన్యునిమీఁదికిం గడు వెసం జనఁజూచిన వాని నాఁగి కా
ఠిన్యశిలాహతిం బలువిడి రథవాజులఁ గూల్చెఁ గ్రమ్మఱన్. 400

క. రథము విరథముగుడు న్సారథి యుండొకరథము సత్వరంబునఁ గొనిరా
నధికమతి నధిష్ఠించి స్వధికాస్త్రములేయఁ బ్రథన మక్కజమయ్యెన్. 401

వ. అట్టియెడఁ బ్రహస్తుండు. 402

క. ఆఁకలిగొనినపులియునుంగఁ, గేకలిడుచు నిల దీనఁ గెడసితనుచు న
మ్మూఁకలిడు దెసల నొదుఁగఁగ, రోఁకలి విసరెన్ సమగ్రరోషుం డగుచున్. 403

క. అసమున వెస విసరిన యా,ముసలము పసఁబట్టి కొనియమోఘము దీన
న్వసమతు మని కసుఱుచు బర,వసమున వసమగతి విసరె వసుమతి యదరన్. 404

ఉ. వైచిన నష్టబాణముల వాఁ డది చూర్ణము చేసి డాయఁగాఁ
జూచి నగాటుఁడుం గదనసుస్థిరుఁడై గిరిఁ గేలఁబట్టి పె
ల్లేచినకిన్కఁ బాతనిపయి న్నిగిడించిన విల్లు నమ్ములన్ 405
వైచి మహోద్భుతం బగురవంబున నేడ్చుచుఁ జచ్చెఁ జచ్చినన్

క. బలిముఖులు సింహనాదం,బులు సేయుచు సంతసమునఁ బొదలి నిలిచిరా
కులమానసులై వాతశే,షులు దోషాచరులు లంకఁ జొచ్చిరి భీతిన్. 406

వ. చొచ్చి మాతులమరణప్రకారం బెఱింగించుటయు రావణుండు డదరిపడి ప్రహస్తుం
జేర్కొని విలాపంబు గావించి యెట్టకేలకు ధైర్యం బవలంబించి యంతర్గతంబున.

క. దనుజులు ననుజహితబాంధవ, తనుజులతో నేగి మడిసెదరు వానరుల
స్వనుజుల జయించలేకే, మనఁజను విధికృతము లెందు మానక చెందున్. 408

ఉ. కావునఁ జింత నొందఁ బనిగా దిఁక నేన కడంగి యాప్లవం
గావలిఁ ద్రుంతు నంచు భుజగావళికేళికి నుత్సహింపఁ ద
ద్భావ మెఱింగి యయ్యెడను దచ్చు సువర్ణసుగాత్రి శారదాం
భోవిశదాబ్జనేత్ర మయపుత్రి చరన్మణిఛత్రికాగతిన్. 409

వ. పరిచారికాశతసహస్ర పరివృతయై మందోదరి మందమందయానంబునం జనుదెంచి.

క. అంతఃపురిఁ జింతాక్రాంతాంతఃకరణధృతి రావణాంఘ్ర్యమలసరో
జాంతఃకలితశిరయగుచు, నంతఃపుర మిట్టులనియె నతనికి నిభృతిన్. 411

తే. చెలఁగి మున్నిట్టినీట తాల్నిలిపినపుడ, కపులు దేవత లగుట నిక్కము తలంప
నట్టివారలఁ బనులకుఁ బెట్టినపుడ, దేవదేవుఁడు ఖరవైరి దివిజవైరి. 412

వ. కావున నమ్మహామహులతోడి విగ్రహంబు లెస్సగాని లగ్గు గాదని పలికి వెండియు 413

క. ఇంతకు మున్నుఁ బ్రహస్తుఁడు, నంతభుజావిక్రముఁడు మహాకాయుఁడు కా
లాంతము నొంది రకంపనుఁ, డెంతటివాఁ డట్టివాఁడు మృతుఁ డయ్యెఁ గదా. 414

క. కపులఁ బోలియింతు మని చని, కుపాచరులు కపులచేత సమసెదరు మహా
విపరీత మట్లు గావున, నపగత బుద్ధివయి చెడుదు వాగ్రహవృత్తిన్. 415

చ. మిగిలినవారిఁ జంపక యమేయ బలాఢ్యుఁ గృపావిభూషు స
త్త్వగుణగరిష్ఠు సర్వజనవందితు నాశ్రితవత్సలుం గళా
ధికతు విశేషమాత్ర తితికు ముముక్షుజనానుకూలు రా
ముఁగనుము సీత నిచ్చి కలుము స్వలము ల్నిలుపం దలంచినన్. 416

శా. సీత న్నాథుసు క్త ప్తకాంచన రుచి స్ఫీత న్సచర్చించి భూ
జాతం దెచ్చిన తప్పు సైఁపుము నమస్కారంబు నీ కంచు భూ
నేతం బ్రార్థన చేసి వానరులను న్మిత్రత్వముం జూపి నా
భ్రాతం జూచిన యట్లు చూచుఁ జనుమీ రాముం బ్రసేవింపఁగన్. 417

చ. అతిబలుఁ డెత్తి పైవిడిసినప్పుడు సంధి యొనర్తు గాని యం
ధతిఁ దొడరం దలంతువె నయానయవేది విభీషణుండు మా
న్యతముఁడు దీర్ఘదర్శి మతిఁ దాలిచి నిన్నుఁ దొలంగి మానవ
ప్రతిముఁడ యౌని ధీరమతి రాఘవునిన్ శరణంబు వేఁడునే. 418

క. అను నప్పలుకులు వెడ వెడ, విని మానవుఁ గొలిచి దిటవు వీడి బ్రమకకం
బైను రాముచేత సమరంబునఁ గూలుట యొప్పనేయు సుదితా నాథున్. 419

క. మద్ధితకర యుష్మద్వా,క్పద్ధతి వినవచ్చుఁ గీడు వాటిలు నైనన్
యుద్ధము వలదని యిట్లు వి,రుద్ధపుబుద్ధు లిపుడేల రోషము పెరుఁగన్. 420

క. జయ మొసఁగన్ రిపుఁ బరా,జయుఁ గావించు రాక్షసప్రవరునకుం
బ్రియ నీవాక్యములు మనః,ప్రియములు గా వెల్లభంగిఁ బ్రథులాజి యగున్. 421

క. అతివాద మేల వగవక, యతివా యంతఃపురమున కతికాయపుర
స్కృతవై చను మనుటయు మఱి, సుతి మందోదరియుఁ జనియె శోకముగదురన్.

వ. అంత రావణుండు. 423

క. లయకాలకరాళయమా,లయసదృశాచ్ఛదశోగ్రలపనము లలరన్
రయమహితపిశాచానన, హయములఁ బూంచిన రథంబు నధిరోహించెన్. 424

వ. అనేకవిధబాణబాణాసనవర్మకలితంబును జయధ్వజవిరాజితంబును గోటిద్వయఘంటాకోటిప్రకాశితంబును నగురథంబున. 425

శా. శంకాతంక మొకింతలేక యసురోత్సాహంబు మీఱఁగన్ ధను
ష్టంకారంబు విహాయసం బవియ నిండం జంద్రహాసంబు వీ
రాంకుం డెంతయు వేడ్క నూని పటుశౌర్యస్ఫూర్తి రక్షఃకులా
లంకారుం డగు రావణుండు వెడలెన్ లంకోత్తరద్వారమున్. 426

వ. ఇవ్విధంబున యమకింకరసదృశనిశాచరధ్వజినీపరివృతుండై వెడలుటయుం గనుంగొని.

క. చాపకళానిపుణుఁ డసమ,చాపుఁడు ఘోరప్రతాపసంయుతుఁడు మహా
కోపారుణితాక్షుండై, యూపాక్షుఁడు వెడలె రణజయోన్నతి వెలయన్. 428

క. కుంభినుటాపరివృతుఁడై, కుంభిని గ్రక్కదల శౌర్యగుంభితుఁ డగుచున్
జంభాంతకభయదుఁ డగు ని,కుంభుఁడు కుంభీనసోగ్రకోపుఁడు వెడలెన్. 429

సీ. నరసురఖచరకిన్నరయక్షతతులకు నెత్తిపిడుగు శక్రజిత్తుఁ డొకఁడు
బూరుమరుత్తసంపూరితోగ్రపిచండకుం డగు దేవాంతకుం డొకండు
నఖిలజంతుగ్రసనాసక్తవ్యాదభీకరుఁ డగు నమ్మహోదరుఁ డొకండుఁ
బరిపంథిచిత్తనిగ్రంథకృత్ప్రదరనికాయుఁ డౌ నయ్యతికాయుఁ డొకఁడు
మఱియుఁ ద్రిశిరాదినుతు లురుమత్తమతులు, వెడలి యొక్కట దనతోడ నడువ వడిఁ
దవహుతాశనుకైవడి దశముఖుండు, కవిసె వానరవాహినీకాననంబు. 430

క. దుశ్శకునములకు వెఱవక, దుశ్శీలుఁడు రావణుండు దొడిఁబడఁ గపుల
న్నిశ్శంక బిట్టు గవిసి ధ,నుశ్శిఖి నొకపెట్ట నుగ్గునూచము సేసెన్. 431

క. ఈవిధమునఁ గపివాహిని, చేవసెడ మహారణంబు చేసెడువానిన్
రావణుఁడగు టా విభీషణు,చే విని రాఘవుఁడు విల్లు చేఁబూని వెసన్. 432

వ. సమరసన్నాహంబునం బొలిచి నిలిచి రంతక మున్న. 433

క. సుగ్రీవుఁడు కుముదగ్రసమాగ్రహుఁడై యుద్ధవిధి మహాగ్రావము న
త్యుగ్రగతి వైచుటయుఁ బం, క్తిగ్రీవుఁడు తుమురు సేసి కినుక నులర్పన్. 434

క. పదిచండకాండములుఁ దొ, మ్మిదిశితసాయకము లొక్క మేటిములుగును
న్మదవృత్తి వైవ నయ్యిరు, వదిశరములు వాలనిహతి వ్రక్కలు సేయన్. 435

చ. రవిసుతు పెన్నురంబునకు శరంబు రయంబునఁ ద్రుప్పి ముష్టి సా
ష్ఠవమున నాటనేసి వివశత్వము నొందిన యాప్లవంగపుం
గవుఁ గని రోషశోకములు గ్రమ్మఁగఁ దన్నెదిరించు వానర
ప్రవరుల లెక్క సేయక నృపాలకులం దొడరం దలంచుచున్. 436

చ. మలఁగనికోపవేగమున మారుతి పైఁ దొరఁగించు మోఁకులా
కులగతిఁ దూలనేసి యొకకోల ముఖంబునఁ బంక్తికంఠుఁ డు
జ్జ్వలగతి నాటనేయుటయు వానరుఁ డెంతయు నొప్పమీఱె శృం
గలలిత మేరుభూధరము కైవడి నట్లు దర్చి ధీరుఁడై. 437

క. కోల వెఱికి వైచుడుఁ గడుఁ, గీలాలం బాననమునఁ గిల్కొనుటయు వా
తూలసుతుఁడు రోషారుణ, ఫాలస్థుఁడై వటట్టిభంగిఁ దనరుచున్. 438

ఉ. రావణుఘోరమార్గణపరంపరకు న్వెనుకంజ వేయు క
ప్యావళి వానితేరికి గుబాలున దాఁటి తదీయదీర్ఘమూ
ర్ధావళి సంచలింపఁ జరమాంగము నొవ్వఁగ నేసె నయ్యెడం
బావని వానరాసురులు సంతసమందుచుఁ గుందుచుండఁగన్. 439

క. రక్షోధ్యక్షుఁడు ప్లవగా, ధ్యక్షు నిరీక్షించి కలుషితాత్ముఁ డగుచు నో
వృక్షచర భవద్గతి మా, యక్షకుమారుని జూచి మరల నదలించితిఁ జూ. 440

మ. అని సాటోపమనస్కుఁడై శమనదండాభీలచండాస్త్రమే
సిన సామీరియురంబు గాఁడ నట్టను మూర్ఛిల్లెన్నిజాఘాతవే
దనకుం జావఁడు రావణుండనెడు చింతక్రొవ్వాలు చందంబునన్
హనుమంతుం డదిమాచి వానరులు హాహాకారముల్సేయఁగన్. 441

క. కనకాచల మొరగినగతి, హనుమంతుఁడు నొచ్చి పడిన దైపుటయు నా
తనిపాటు గాంచి తాఁ గ్రో, ధనుఁడై నీలుండు దశవదను నెదిరించెన్. 442

ఉ. అట్లెదిరించి నీలుఁడు దశాస్యముఖంబులు వ్రయ్య దిట్టపుం
జెట్లు నిగుర్చుచుం గవిసి చిక్కులు వెట్ట నరాదుఁ డోలినీ

దాట్లుడిగింతు నంచు భయదప్రదరంబుల నీలుమేను బెం
దూట్లొనరించి దేరతలు తొట్రుపడ న్వెసవార్చె నార్చినన్. 443

ఉ. అక్రమ మప్పళాకు ననలాంశభవుం డగు నీలుఁ డగ్నిభూ
రిక్రమఁ ద్రుమలం దరుల వ్రేసి మడించిన భూరిసంగరో
పక్రమఁ దద్దశాస్యుఁడు కృపాపరిహీనమనస్కుఁ డంతఁ జ
క్రక్రకచోగ్రశూలపరిఘాప్రతతు ల్విగిడించె నయ్యెడన్. 444

క. తనకన్న మున్న తెలివొందిన తపనజుఁగూడి యరుగుదెంచి యునుప్రభం
జనసుతుఁడు రణద్విష్టతఁ, జనఁ డద్దము రావణునకు సంభ్రమఁ డగుచున్. 445

క. అంతకుఁ డన నంతఁ బ్రహ, స్తాంతకుఁ డరదంబుఁ జేర నరుగ నతఁడు నీ
గంతు లుడిగింతు ననుచుం, బంతంబున నగ్గిదిలుకుఁ బైనిగిడించెన్. 446

ఉ. అయ్యనలాస్త్ర మగ్నియను విహాయసము న్విజవీపి పర్వఁగాఁ
జయ్యనవచ్చె నీలుఁ డదె చచ్చెను జచ్చె నటంచు వానరుల్
కుయ్యిడఁ జుట్టుముట్టి కపికుంజరుఁ గుంజరవైరివిక్రమున్
దియ్య నొనర్చె శత్రులు వడంక నిశావరు లుబ్బి యాడఁగన్. 447

క. రావణుఁడు శిఖిశిఖకుఁగ, జావని నీలుఁ గని కడువిచారించుచు దు
ర్భావమున నద్రిచరసే, నావిపినం బస్త్రధార నణకెడు నెడలన్. 448

క. సౌమిత్రి ససంభ్రముఁడై, రామునితోఁ జూడు మిట్లు రావణుఁడు కపి
స్తోమము నలఁచెడు నీతని, తోమార్గుని వీని దుర్మదం దలఁకింతున్. 449

వ. అని పలికి యన్నకు నమస్కరించి తదాజ్ఞా ప్రకారంబున. 450

శా. సింహధ్వానధనుష్టంకృత ద్విపత్సేనాతి భీమంబుగా
సంహారప్రక్రియ నేగుదెంచి సమరారంభంబు మీఱన్ జగ
త్సంహారంబొనరించు రుద్రుఁ డనఁ బ్రత్యర్థిసన్నాహకారియై
యుఁహహోద్భాషితకుంచు లక్ష్మణుఁడు సాహంకారఘోరంబుగన్. 451

క. మర్మవిభేదకములు ఘన, శర్మచ్ఛేదకము లైన వాలమ్ముల న
ద్దుర్మతిపైఁ దొరఁగించెఁ బ్రతుర్ముఖముఖ్యాదులు నుతులు సేయంగన్. 452

వ. ఇట్లు తొరఁగించి యద్దురాత్ము నుద్దేశించి. 453

చ. కపటమున న్వనిఁ జానకి నకల్మషఁ దెచ్చినయట్లు గాదు మ
ద్విపులశరాగ్ని సంజనితవేదన కోర్చుట యంచుఁ బైపయిం
గుపితమనస్కుఁడై విశిఖఘోరశరంబులు నింప రాక్షసా
ధిపతి దశాననుండు జగతీధరధన్వుఁ గాంచి నవ్వుచున్. 454

క. అన్నపయిం గలమన్నన, నన్నయు విడనాడి కాయ లాకులఁ దిని యి
ట్లున్న సహింపక నిను మీ, యన్న ననుం జెనకఁ బంపెనా చావంగన్. 455

క. అన్నం బఱచితిఁ దమ్ముని, దన్ని విభీషణుని వెడలఁ దఱిమితి శరణం
బన్న వధించితి సాధుల, నన్నెఱుఁగక యెదుర వచ్చినాఁడవు కుమతీ. 456

ఉ. కోఁతులఁ గొండముచ్చులను గూర్చి పయోధిఁ దరించినంతనే
పోతర మెత్తెనే చనక పోటరి వై నిలు మంచు మించుకో
పాతిశయంబునన్ దశరథాత్మజు లక్ష్మణు సప్తమార్గణా
ఘాతునిఁ జేసి యార్చె దశకంఠుఁ డకుంఠితలీల నార్చుడున్. 457

గీ. పంక్తికంధరుశిరములు పదిశరముల, నొవ్వనేసి సుమిత్రాతనూజుఁ డాతఁ
డెన్నిశరములు నిగిడించె నన్ని శరము, లుగ్గడిగ నేసి మరలించుచున్న వేళ. 458

ఉ. పావని ముఖ్యులద్దనుజుపై నెదిరింపఁ దొలంగుఁ డంచుధా
త్రీవరుఁ డెంతయు న్రణవిధిజ్ఞుఁడు పోరొనరించె నీసుమి
త్రావరపుత్రబాణహతి రావణుఁ డోపక కాందిశీకుఁ డై
పోవక నిల్చెనే యనుచు బోరన దివ్యులు దన్ను మెచ్చఁగన్. 459

శా. యూపాక్షుండు మహోదరుండు నతికాయుం డానికుంభుండు సా
టోపుండైన నరాంతకుండడఁగఁ దోడ్తో వారి నెల్లఁ బ్రణ
వ్యాపారుండగు లక్ష్మణుండు కఠినవ్యాహారఘోరుండు ర
క్తాపోస్నాతులఁ జేసి యార్చె విజయాహంకారదుర్వారుఁ డై. 460

క. కోపమునఁ బంక్తికంధరు, చాపముఁ దునుమాడి యొండుచాపముఁ గొనఁ ద
చ్చాపమును దునిమి రథ్య,వ్యాపార మడంపఁ దలఁచునంతటిలోనన్. 461

క. శక్తి మిగుల నసురేంద్రుఁడు, శక్తి నెగువ మంట లాకసము నిండ నుర
స్సక్త మగుచు నురునిద్రా, సక్తునిక్రియ మూర్ఛ వడియె సౌమిత్రి వడిన్. 462

వ. ఇట్లు మహాశక్తి ప్రయోగంబున సమ్మూర్ఛితుం డగు లక్ష్మణుం గనుంగొని యద్దు
రాత్ముండు రథావతరణంబు గావించి. 463

క. నెట్టుకొని నిజరథంబునఁ, బెట్టుకొని వనాటబలము బెదరఁగఁ బరికిం
బట్టుకొనిపోవఁ దత్తను, వెట్టుటుఁ గదలింపలేక యెంతయు వెత్తిన్. 464

చ. ఇరువది చేతులం బెనచి యెత్తఁగఁ జాలక మేరుధన్వికిం
పుర మగు కొండకొండ సరిపోవునె లక్ష్మణు దేహయష్టి క
చ్చెరు విది యంచు విస్మయముఁ జెందెను రావణుఁ డ్రోచి తత్కృశో
దరము గ్రహించి మారుతి స్వపాలకుపాలికిఁ బోయెనంతటన్. 465

చ. అరుదుగ నష్టశక్తి సరయంబుగ రావణుఁ జేర లజ్జచే
నరదము గ్రమ్మఱంగ విబుధాహితుఁ డెత్తెఱ మీఱ నెక్కె వా
నరకరవాల పక్షచరణంబులు ఘోరరణంబులోన భీ
కరకరవాలపక్షహతి ఖండములై పడ నేయుచుండఁగన్. 466

చ. పొదలెడుకిన్కఁ జాపరవము న్నిగిడించుచుఁ గన్నదోయిఁ గెం
పొదవ లయాంతకాకృతి శరోగ్రగరుద్ధతి నూఱఁబిచ్చుకం
బొదువుఖగేంద్రుమాడ్కి నృపపుంగవుఁ డెత్తెఱ రాక్షసేశ్వరుం
బొదివిన సంతసించిరి కపుల్ముదమందిరి మింట నాకపుల్. 467

వ. ఆరఘుకులశిఖామణి నిజవిశిఖశిఖిశిఖాకలాపంబుల నీకరణిం బొదివి. 468

మ. మహిజాన్యాపహరు న్సహింపక రణోన్మాదంబు మీఱ న్ర్గమూ
ద్వహుఁ డష్టార్ధనిశాకరాస్త్ర నిహతిం దగ్ధాత్ర మారక్తసం
విహితంబు న్నిఖిలం బొనర్చి యహితా భీలాట్టహాసంబుతో
విహరింపంగని దానవుండును సమిద్విస్ఫూర్తి దీపింపఁగన్. 469

మ. పదివిం డ్లెక్కిడి చాపతంకృతి నభోభాగంబు భేదింప ను
న్మదుఁ డుద్వృత్తుగ రాఘవేశ్వరు పయి న్మార్కొంట యత్యద్భుతా
స్పద మయ్యెన్ ఖచరాళి కప్పుడు నభఃపాత్రుండు రాము న్రణా
భ్యుదయుం జేరి సునీతి నిట్లనియె హర్షోత్కృష్టవక్త్రాబ్జుఁడై. 470

క. విరథుం డగు రావణు భూ, విరథుఁడవై మార్కొంట మేల్గాదు నరే
శ్వరవర కరుణామతివై, సరగున నెక్కుమిదె మద్భుజస్యందనమున్. 471

వ. అని మహానందంబునం బలుకుటయు నమ్మహాబలనందనునందలి మన్ననంజేసి లాం
గూలధ్వజవిరాజితంబును మనోవేగంబును మహోత్తుంగంబును గామగమనంబును
నగు కపిరథం బధిష్ఠించి యుదయశిఖరి శిఖరస్ఫురితుండగు తరుణారుణ మయూఖుం
డునుం బోలె శిలీముఖమయూఖప్రసారంబున శత్రునేత్రకుముదంబులకుఁ గుముదం
బావహింప దశముఖున కభిముఖుండై. 472

క. శరణార్థి నగుచు నిఁచుక, శరణార్థివి గాక తొలఁగి చనకున్న నినున్
శరవణభవుఁడో యతఁడో, శరణ్యునిఁ జేసి బిట్టు చంపుదు నాజిన్. 478

వ. అదియునుంగాక. 474

చ. అవికలధర్మ్యు లెందు శరణార్థి వధించుట కుత్సహింప రీ
నవికలబుద్ధి సాధ్వి వసుధాత్మభవం గొని తెచ్చి యిచ్చి దా

నవరులమున్ హరింపను మనం గరుణించెదఁ గాక బంటవై
బవరము సేయ నద్దవిడి భస్మము సేయక యూరకుందునే. 475

వ. అని పలికి తోడన. 476

క. సొలుఁగ విసరెడి విశిఖజ్వాలలు వరుణాస్త్రనిహతిఁ జల్లార్చి మహీ
పాలు నురంబును వనచరపాలంబును నొవ్వనేసి పంక్తిముఖుఁ డనున్. 477

క. విను మాలిమీఁది యాసం, జనుదెంచితి గాక నీకు శౌర్యము గలదే
మనుజునొకనిశరణము చొత్తునె వెఱతురు నాకు దిక్పతులు మార్కొనఁగన్.

క. వనచరసమాశ్రితుండవు, మనుజుండవు వశమె నీకు మార్కొన మనుజా
దననాథుఁ బంక్తికంధరు, ననుచు వెసం గవియుచుండు మహోగ్రహుఁ డగుచున్.

సీ. నాఁడు వ్రాల్చుచు దర్వీకరంబులభంగిఁ దూపులు వీఁపునఁ దూఱనేసి
కులశిఖిభృత్కూటకోటిపైఁ బిడుగులు పడుభంగిఁ దలల రోపములు నినిచి
యటవిపై దావాగ్ని యడరినకైవడి నవయవంబుల విశిఖాగ్నిఁ జొనిపి
ఘనవారిదమ్ముపై గాలివీచినమాడ్కి నరదంబు నాశుగాహతి విరిచి
వెఁడుపడిచినఁ బోలివోని విక్రమంబు, మెఱయ దశకంధరుఁడు పదికఱకుటమ్ము
లేయఁ గనలుచు నబ్జాప్తులేయుసదృశుఁ, డాయతాంబకముల బాహులేయుటయును

ఉ. అక్కజ మందు దైత్యుఁ గని యుక్కటికం బొకయింతలేక వి
ల్లుక్కలు చేసి తోడన యమోఘశిలీముఖవృష్టి ముంచి యే
దిక్కునఁ దానయై పటుగతి న్విహరించినఁ బంక్తికంఠుఁ డ
మ్మొక్కలనరుండు గాఁ డితఁ డహర్పతితేజుఁడు రాముఁ డారయన్. 481

చ. అని తలపోయు రావణముఖాంబుజము ల్చిదుఁగ న్శిలీముఖ
ప్రణిహతి నొవ్వనేసి ప్రసభంబున వెండియుఁ జండకాండము
ల్గొనిచినఁ గాలుఁ జేయిఁ గదలింప సమర్థుఁడు గాక భీతుఁడై
మనము గలంగ వానరసమాజము నవ్వుచుఁ జూచుచుండఁగన్. 482

వ. సంగరపరాఙ్ముఖుండై. 483

క. రౌద్రోద్రేకన్నృపశరో, పద్రవమున కోర్వలేక ప్రాణాపేక్షన్
నిద్రావిత్రస్తుండు భయద్రుతుఁడై లంకఁ జొచ్చె నసురులు దలఁకన్. 484

ఉ. ప్రల్లద మేది యిట్లసురపాలుఁడు లంకకుఁ బాఱి మేదినీ
వల్లభమూర్తి వెన్దగిలి వచ్చినచందము దోఁప నెంతయుం
దల్లడ మందుచున్న వసుధావిబుధాహితుఁ గాంచి బాంధవుల్
చల్లని యిష్టవాక్యముల సాధ్వసముం దొలఁగించు నయ్యెడన్. 485

వ. సమరతలంబున. 486

గీ. దనుజశరకోటి తను నంత దాఁకకుండ, నాఁగి యమ్ములు శోణితం బానకుండ
నుచ్చి చనసేసి యసువుల నుక్కడఁచెఁ, గదురయంబున నొక్కనిఁ గడవకుండ.

గీ. రాముఁ డరుణాంబుజముఖాభిరాముఁ డగుచుఁ, దక్కనిశాచరుల నెల్ల నుక్కడంచి
మీఱి యంతకమును మూర్ఛదేఱియున్న, యనుజుఁ బొడఁగాంచి కపిరథం బవతరించి.

వ. గజగవయగవాక్షగంధమాదననలనీలసుషేణపనసవినతతారకుముదవేగదర్శివృషభమైంద ద్వివిదసుగ్రీవాంగదపవనతనయకేసరిశతబలిదధిముఖప్రముఖవలీముఖపరివేష్టితుండై సముల్లాసంబునం దేలుచుండె నంత నక్కడ లంకాపురంబున నెట్టకేలకు నొక్కింత భయంబు దక్కి దశముఖుం డాప్తుల నవలోకించి. 489

క. హరికులిశము హరిచక్రము, హరువరశూలమును గ్రౌంచహరు శక్తియు నా
హరిభీకరతరదండము, సరిగా వీరామచంద్రుసాయకములకున్. 490

చ. ప్రథితయశుం డ్రఘూత్తము నృపాలశిఖామణి నోర్వలేక దై
ర్యధనుఁడ నయ్యు వైరినిచయంబులు నవ్వఁగ సంతసింప వే
పథువు జనింప లంక కిటు పండవిధంబునఁ బాటివచ్చితి
న్విధి విపరీతవృత్తిఁ బ్రభవించిన యాపద కింత యేటికిన్. 491

వ. అని పలికి విషాదవేదనాదోధూయమానమానసుండై యూరకుండి. 492

ఉ. నాయనుజన్ము నన్యవిపిఁ బ్రబలార్చికకాండజన్ము నా
గాయుతసత్త్వుఁ బర్వతగుహాసదృశోగ్రవిశాలవక్త్రర
క్తాయతచారునేత్రుని బితామహదత్తవరప్రలబ్ధని
ద్రాయుతుఁ గుంభకర్ణుని సదప్రవిదారితకుంభికర్ణునిన్. 493

క. బోధింపుఁ డాతఁ డైన విరోధివరూథిని వధించి రూఢధృతిమను
ష్యాధములఁ గూల్చి లవణప,యోధిఁ గలపి మరలివచ్చు నొకనిముసమునన్. 494

గీ. కాన నాతమ్ము సుఖసుప్తినూనియున్న, వాని మేల్కొల్పి యాహవవర్తనంబు
నిర్వహించి మదీయసాన్నిధ్యమునకుఁ, దోడికొనిరండు నా నరాదులు కడంగి. 495

క. ఘననిశ్వసనోచ్ఛ్వసనో,జ్జనితధ్వనిభయము నతినిశాచరమయము
న్మనజాగ్రదికకలచయమునం, జని కాంచిరి కుంభకర్ణు శయనిలయమునన్. 496

వ. కనుంగొని యతిప్రయత్నంబున. 497

క. చేరి ఘటకర్ణకర్ణ,ద్వారంబులు రెండు బిట్టు వ్రయ్యలు గాఁగన్
ఘోరభేరీనాద ఘనశంఖారవము లొనర్చి నిద్రఁ గదలకయుండన్. 498

సీ. కృష్ణవర్ణనిశాతకీలలఁ గ్రాఁగిన తైలంబు కర్ణరంధ్రములఁ జొనిపి
ధారాకఠోరకుఠారసంఘాతులచే ముఖమున సందంద మొనసి మోఁది
మత్తదంతావళవ్రాతంబుఁ గొనితెచ్చి కడువడి నురమున నడవఁజేసి
పలువురు బలియురు పనివడి తెచ్చి గండాశ్మజాలంబు దేహమున విసరి
గదల నడిచియుఁ బొడిచియుఁ గఱచియు మఱి, యెన్నియే న్నాయలొనరింప నిట్టునట్టు
పొరలి వెసనావులించుచుఁ బొంగ నిద్ర, యెట్టకేలకుఁ దెలివొంది యిట్టు లనియె.
గీ. దివిజరిపులార నన్నుఁ బ్రబోధింపనేమి, యవసరం బిప్డు వచ్చె దశాననుండు
రోషవిమనుండు బలవద్విరోధ మెదిరి, తెచ్చికొనియెనొ తెల్పుఁ డదియునుఁగాక;
క. కులభూషణుండు విభీషణుఁ, డలఘుగుణుండు కుశలియే కదా యతఁడున్నం
గలుగదు విపరీతస్ఫుటా,కులపాటిపుడేల మేలుకొలిపితిరి ననున్. 501
గీ. పెద్దనిదుర వేళ్ళపెద్ద వరం బిమ్ము, నెపల బలిమి నెవ్వరేని దెలుప
నాఁడు పెద్దనిదుర వీఁడొందుఁ దనుదాన, లేచెనేని జగము నేఁచుననిరి. 502
వ. అట్లు గావున నా షాణ్మాసికసుషుప్త్యవస్థుఁడ నగు నాకు యుద్ధంబున మరణంబు
సిద్ధం బని పలికి. 503
సీ. ప్రకట నిద్రాభంగక్రూరలోచనము లంగారధానికల ప్రకార మొంద
నలసత దోఁపంగ నావులించినవక్త్ర మద్రిగహ్వరలీల ననుకరింప
నాఁకలిగొని చెన్ను మంటిన జఠరంబు దిక్కీజలరాశి కీడుగాఁగ
దంతసందష్టనోష్ఠతభైరవాకార మద్భుతంబు పెట్టిలెడునట్లు గాఁగ
నున్నకుంభకర్ణు నుజ్జ్వలాననకర్ణు, నగ్రభాగమునకు నరుగ వెఱచి
పార్శ్వముల వసించి ప్రణుతించి యల్లన, నిట్టు లనిరి దైత్యభృత్యవరులు. 504
క. ఓ యన్న మహాకాయము, మీ యన్నకుఁ గల్గె నిన్ను మేల్కొలుపఁగ న
త్యాయతమతిఁ బుత్తెంచిన, నీ యున్నెడ కరుగుదెంచి నిపుణత మెఱయన్. 505
క. నినులేపితి మన్నవలన, విన దగుకార్యంబులెల్ల నిందు బుభుక్షా
వినివృత్తి గాఁగ మాచే, సినవంటకములను దృప్తిఁ జెందు మనవుతున్. 506
క. శాల్యములు దీర్చి గంధసుమాల్యాఢ్యశాకసూపసహితధవళశ
శ్యాల్యన్నకుధరములు దధికుల్యంబులతోడ భక్ష్యకోటులతోడన్. 507
వ. పాతాళవివరంబునుం బోని నిజకంఠబిలంబునం దిగవైచి వెండియు నక్కుంభకర్ణుం
డనేక మార్జారమాంసంబును నపరిమితకుక్కుటపలలంబును నిశ్శేషమహిషామిషంబును
న బహుస్పృగతరసంబును నసంఖ్యాతసూకరక్రవ్యంబును నగణితమానవపిశితంబును

నధికగోధికాధాతువును సమధికమూషికపిండికయును నతిరిక్తవిహంగమకాళికయును సమగ్రజలచరపలలంబును రాశీకృతతిత్తిప్తంబును మెసవి. 508

క. శతఘటశోణితమున్ దశ, శతఘటమద్యమును బంచశతఘటమధువున్
శతఘటగోఘృతము న్నవ, శతఘటతైలంబుఁ గ్రావి సమమునం దగ మున్. 509

మ. విపరీతాకృతి ఘోరహుంకృతిఁ గులాగ్నిధ్వస్తవృక్షోన్నతిం
జపలప్రక్రియ రాజపద్ధతిని జేచ్ఛన్ భ్రాతృనిష్ఠాప్రలో
లుపబుద్ధిం జనుకుంభకర్ణు ఖలశీలుం గాంచి నిశ్చేష్టమై
కపిసంఘంబు భయార్తిఁ జేరెను రఘుశ్రేష్ఠునాథుసామీప్యమున్. 510

వ. మహోద్భుతలంకాసముద్భూతభూతంబు చందంబున నరుగుచున్నం దదీయవికృతాకృతిం గాంచి వెఱగి పఱచు తరుచరుల నోడకుం డని ధనుర్ధరుండును సత్త్వాఢ్యుండు నగు పూషవంశభూషణుండు దోషాచరకులవిభూషణుండగు విభీషణుం గనుంగొని.

మ. తనఘోరాకృతిఁ గాంచి భూత మనుచున్ ధైర్యంబు పోల్పడఁ జే
తనరాహిత్యులపోలె వానరవరుల్ త్రస్తాత్ములై యుండఁ గే
తనశస్త్రంబులు జానులగ్నములుగా దర్పంబునం బోవు నీ
తనిపే రెయ్యది నాకుఁ దెల్పు మరియాంత్రప్రక్రియావేదివై. 512

వ. అనుటయు నమ్మహాత్మున కవ్వినీతాత్ముండు. 513

గీ. వీఁడు రావణు ననుజుండు వీనిపేరు, కుంభకర్ణుండు నిద్దురగూరియుండు
సమధికబలుండు సమరప్రచండుఁ డాజి, సుస్థిరభుజుండు నాకగ్రజుండు.

క. నాగరకుల నెఱుఁగక నిద్రాగరిమను నాఱునెల లితఁడు పవళించున్
జాగరమొకదివసము నాఁ, డోగిరము భుజించు సుఖసమున్నతిఁ గాంచున్. 515

వ. మఱియు నద్దివసంబున దివిజులకు నజేయుండు నేఁడు ప్రజాగరణదినంబు గామి నెఱిఁగియు దశకంధరుండు భవదీయదివ్యాయుధశిథిలీకృతదేహుండైనవాఁడు గావునం గార్యాకార్యవినిశ్చయబుద్ధిహీనుండై ప్రబోధింపం బంచినం దెలివినొంది యగ్రజాలోకనాయత్తచిత్తుండును మత్తుండునై చనుచున్నవాఁ డిన్నండేని యన్యులచేత బలాత్కారంబున బోధితుం డగు నాఁడ మృత్యువుం జెందు నని బ్రహ్మవచనంబుగలదు గావున నితండు నీకశ్రమసాధ్యుండుగాని దుర్విభేద్యుండు గాఁ డని పలికి వెండియు నక్కుంభకర్ణు జన్మబలపరాక్రమప్రకారంబులు వేఱువేఱ విన్నవించి మఱియును, 516

క. కపులవెలుపు దీఱఁగ నిక్కపుదైత్యుఁడు గాఁడు కాష్ఠకల్పితవివర
త్కపటాకృతి యని చాటఁ బనుపు మనవుడు మెచ్చి నృపుఁ డనుజ్ఞ యొసంగన్.

క. నీలుఁడు సమస్తసైన్యము, నాలోకించి కపులార యసురుఁడు గాఁ డు
ర్వ్యాం మరుదాదు యంత్రము, పోల స్వాకృతిం బు గూల్చఁ బతి యాజ్ఞతిమన్.

చ. అనవుడు గ్రమ్మఱంగ విపినాటచమూనివహంబనీకసా
ధనమయి నిల్చె నల్లునాపథప్రవిలేఖుఁ తుంగమస్తుఁడై
ఘనభుజవిక్రముండు ఘటకర్ణుఁడు దీవనఁబ్రాలు ఫుణ్యకా
మిను లురుసౌధకూటముల మీఁద వసించి పయి న్విమర్శఁగన్. 519

మ. చని కాంచె న్నవరత్నకీలితమనోజ్ఞస్తంభసంవాహముం
గనదభ్రంకషకేతువాతనిచలన్హంగాంబుజవ్యూహమున్
ఘనజ్రాగాళయు వైరిభీకరచమూమందీకృతోత్సాహమున్
దనుజవ్యూహముఁ బాత్తికంధరమహోన్మదచత్సభాగేహమున్. 520

క. కని యూహాక్షనిరూపాం,క్షునికుంభాద్యనిమిషగ్రపుసంభృతగేహం
బనివాఁతుఁడై చేరం, జని యాగ్రజు చరణసరసిజములకు మ్రొక్కన్. 521

క. మ్రొక్కి నిలిచిన సహోదరు, నక్కునఁ గదియించి యగ్రజాస్యుఁడు గదు పెం
పెక్కినరత్నపుగద్దియ, గ్రక్కున నిడఁ బంచెఁ గుంభకర్ణునకుఁ దగన్. 522

వ. పనుచుకు బలియుంగు పలువురు రక్కసులు పెక్కుసంబునం గొనివచ్చి యుడిన
సమున్నతంబగు పసిండిగద్దియ సుఖాసీనుండై హుంకృతుల నభోభాగం బదియించు
చు నన్నం గనుంగొని. 523

ఉ. తెంపరులై నిలింపు లనధీరణ చేయుఁదలంచిరో విరో
ధింపుము నష్టదిక్పతులు దేటిగొ సూర్యముఖగ్రహాళి వే
ధింపఁ దలంపు గల్గెనొ సుధీజనమేనుపమీన నబ్రబో
ధింపఁగ నేమికారణము తెల్పుము నిద్దుర దీరకుండఁగన్. 524

చ. కలఁచుమనో పయోరాశి యుదకంబులు బొదడిగాఁగ మేదినిం
గలపుమనో నభంబు పెలుగంబడఁ గ్రోఁచి దినేంద్రచంద్రుల
న్నిలుపుమనో నభోయసరణిం జనకుండఁగ నాకుఁ గార్యముం
దెలుపుముగాక నావుడు నతిప్రమదంబునఁ బొంగి యిట్లనున్. 525

క. మనుజు న్సోదరియగు శూర్పణఖ నిరపరాధఁ బట్టి ప్రసభంబున ఘో
రనికారాత్మ్యాక్షతి ముక్కును గర్ణయుగంబుఁ ద్రెవ్వగోసి సాధేచ్ఛన్. 526

వ. జనస్థానంబున నుత్తమక్షత్త్రియకులుం డొకండు ప్రియానుజప్రియాసహితుండై ప్రమ్మ రుచున్నం గనుంగొని సహింపక. 528

చ. అనఘమతు ల్చతుర్దశసహస్రనిశాచరసైన్యయుక్తులై
ఘనఖరదూషణాదు లసమానబలు ల్చని పోరి నర్చి త
ద్ఘనశరవృష్టిఁ బ్రాగినఁ బదింపడి కంధరసేతు గాలవే
దినగుడు వానిభార్యఁ గొనితెచ్చితి సీతఁ గజాతలోచనన్. 528

క. కటుకపటంబునఁ దక్సతిఁ, దటుకునఁ దెచ్చుట యనఘుఁడు దమ్మ్రానను న
క్కటశోకవేగమున మర్కటులం గూర్చుకొని కడలిఁ గడచెను నెడలన్. 529

క. అర్కకులుఁడు రాముఁడు కోట్యర్కవిభుం డావిష్ణుఁ డనుచు మతి యా వ
మ్మర్కటులు దివిజు లనుచుం, బేర్కొని వెలపించె నను విభీషణుఁడు గడున్. 530

క. ఏరుమహీసుత రామున, కీనని పలుకుటయుఁ గోప మెక్కి నసుమతీ
జానిశరణంబు వేడఁగఁ, దా నప్పను వెడలిచని యెఁ దనమంత్రులతోన్. 531

వ. తదనంతరంబున రాముం డనేకవనౌకసనీకపరివృతుండై సేతుమార్గంబున లంకాపురంబుపై విడిసి ప్రహస్తధూమ్రాక్షమహోదరమహాకాయాకంపనాదుల నరాదుల ననేకుల సంహరించి మించి పరాక్రమించి యున్నవాఁ డది యునుంగాక. 532

క. హనుమంతుం డొంగా నొకవ చనుఁ డనసుత వెనకవచ్చి బలియుఁడై
విను మింతకు మును విక్రమ,సును నక్షయుఁ జంపి లంక గాలిచి పోయెన్. 533

ఆ. మఱియు నింద్రజిత్తు మహితోరగాస్త్రిలిఁ, జిక్కువడని రాజసింహుమీఁదఁ
గడఁగి యేనపోయి కాండిశీకుండనై, జరగిరచ్చితని నిజంబు కల్ల. 534

క. నీవు సహజబలశాలివి, గావున బోధింపరల సెఁ గయ్యమున ధరి
త్రీవరుఁ గూలిచి నాచే,వీరస వడయు మన నతఁడు ధృతిచలనుండై 535

గీ. కొంతతడవూరకుండి యక్కుంభకర్ణుఁ, డన్నఁ గన్గొని వింటె దశాస్య వీత
గాదె నరవానరులు వార్ధిగడచు టెల్ల, భంగిఁ దఁపోయు దురము శుభంబు గాదు 536

మ. మునుముం దాటకసంహరించి భృగురాముం గెల్చి తోడ్తోవిరా
ధునిఁ జక్కాడి ఖరాదులం జిదిమి మత్తుండైన మారీచునిం
దునకత్సేసి బృహన్మదాంధునిఁ గబంధుం గూల్చి యే శాలుగ
మ్ముద వాలిం బడనేసినట్టి రఘురాముం డేల మర్త్యుం డగున్. 537

క. సముఁడైనవానియెడ సా, మము దానం బధికునెడల మత్తునియెడ భే
దము హీనుఁడైనయెడ దండ మ్మెల్లు ఁ డిదయు నెప్పెగడ బేమియొక్కెన్ 538

క. సింధుగ సైంధవరథభట, బంధువితతి తెగినఁ గాంచి పదపడి రిపుతో
సంధి యొనర్చిన నదిదు, స్సంధి యగుం గాన మొదల సామము వలయున్. 539

క. లోకంబునకుఁ ద్రివిష్టప, లోకమునకు మన మొనర్చు లోపంబులు ము
ల్లోకములకు హితుఁడగు నా, లోకేశుఁడు మున్న శేషలోకేశునకున్. 540

మ. వినయం బొప్పఁగ విన్నవించుటయు నవ్విష్ణుండు దైవాళి న
వ్వినయం బొప్పఁగ బ్రహ్మతో దశరథోర్వీనాథపుత్రుండనై
దనుజధ్వంసన మాచరింతునని యంతర్ధానముం జెంది య
య్యనుతాకారుఁడు రాముఁడయ్యె బలవద్వ్యాప మింకేటికిన్. 541

క. మును పిది యంతయు నారద, ముని విని చెం దద్వచన మమోఘము నాకుం
జనువు గలిగి తెలిపితి రా, జన సేయుము వలదు దుర్విచార మనవుడున్. 542

ఉ. పక్కన నవ్వి పెద్దయుని పాడి దలంపక నిండుఁ గొల్వఁగం
బెక్కులుఁ ద్రేలి నాఁడ వరిబృందము సంతసమందఁ జట్టినీ
వెక్కుడు సోదరుండ వివి యేటివినీతులు చాలుఁ జాలు నీ
వెక్కుడ సంగరాంగణ మదెక్కడ నిద్దుఁ పొమ్ము సొమ్మఁకన్. 543

చ. పెనఁగొను భీతిచే మును విభీషణుఁ డెంతయు నొత్తిచెప్పె నా
తని దొకచిన్నపట్టి విదితంబుగ నీదొక పెద్దపట్టి యా
తనిక్రియ నన్నుదూఱినకతంబున బింక మెఱుంగకట్టి వీ
రునినిను లేపునాదొక విరుద్ధపుపట్టిగదా తలంపఁగన్. 544

క. రాముఁడ వలమురి దాల్పు వలీముఖు లప్పోల్పైన లిబ్బెపడఁతి సీ
తామానినియైనను వగు, సామంబేనొల్ల నెట్లు సంగ్రామమగున్. 545

వ. అది యట్లుండనిమ్ము నిద్రాసక్తులు నంగనాసక్తులు భోజనాసక్తులును సంగ్రామం
బున కర్హులుగారు నీ వధికనిద్రాసక్తుండవు భోజనప్రియుండవు భయభ్రాంతుండవు
గావున నీసహాయం బేనొల్ల నెల్లభంగి సమరంబున విరోధుల వధింపక తక్కుమనే
యని పలికి మొగంబు గంటువెట్టుకొని యూరకున్న యన్నం గనుంగొని కుంభకర్ణుం
డు తనమనంబున. 546

క. దుర్ణయుఁ డితఁడు వినీతివి, నిర్ణయవాక్యములు వినఁగ నేర్చునె యనుచున్
ఘూర్ణితలోచనుఁ డగు ఘట, కర్ణుం డిట్లనియె నన్నకర్ణము లలరన్. 547

చ. తెగనిసుషుప్తిచేఁ జలికితిం గలహం బశుభం బటంచుఁ ద
ప్పగొనకు మిప్డు లేచితి నృపుల్గపు లెంతటివారు వైరులం

దిగిచి తూణంబులోనఁ బగ దీఱ గ్రసించెద మేనఁ బ్రాణముం
దెగ వసుధాతనూజ నరనాథుని కీయఁగ నీయకొందుమే. 548

క. బాణకృపాణపటుతను, త్రాణంబులు వలదు బాహుదర్పమున రిపు
ప్రాణములు గొందు మూర్ధా, ఘ్రాణం బొనరించి కుంభకర్ణు ననుపమా. 549

వ. అనుటయు సంతసించి. 550

క. వాలి నడిచి కపుల రవిజు, నేలించిన భంగి నిన్ను నేలించెద ది
త్యాలి రిపుఁ దునిమి యనుచుం, బ్రేలునటు నృపుండు మన విభీషణునొద్దన్. 551

వ. అదియునుంగాక. 552

క. నిద్రితుఁడవు నీవధికభ, యద్రుతుఁడవు నేను నగుట నహితబలం బ
త్యుద్రేకము నూపెను న, య్యద్రిచరావలి వధింప నరుగు మనవుడున్. 553

సీ. శరశరాసనకవచస్యందనాదిరణోపకరణములు సజ్జగించి
యపజయం బెఱిఁగించు నమితతూర్యధ్వనులకు నుపశకునములకు వెఱవక
శూలంబుఁ జేదాల్చి శూలికైవడిఁ బొల్చి పురజను లోర్వనఁ బొగడుచుండఁ
గతిపయభయదరక్షస్సైన్యయుక్తుఁడై తనదునిద్రాభంగమును విరించి
తనయువాక్యములును దలపోసి మరణంబు, సిద్ధ మగుటెఱిఁగి చింతలేని
మానసంబుతోడ మానవేంద్రునిచేతఁ, జావుఁ గోరి వెడలె సమరమునకు. 554

క. వడిఁ బుర మిర్వెఘమున వెలువడి పనివడి కలహమునకు వచ్చెను వాఁడే
క్రేఁడితండని కపులచ్చెరు, వడి చూచుచు నుండి కొంతవడికిం దమలోన్. 555

ఉ. నీలుఁడు చెప్పెనట్ల రజనీచరరూపకకాష్ఠపుత్రి గాఁ
బోలును గట్టిబొమ్మఁగని పోఁడిమి దూలఁగనేల రామభూ
పాలుఁడు దీనిఁ గూల్చునని పల్కుచు నుల్కుచుఁ జూచుచుండ నా
భీలుఁడు కుంభకర్ణుఁడు విభీషణపూర్వజుఁ డాత్మయోధులన్. 556

క. తలకడచి దావదహనము, చలిచీమల నేర్చుపగిది సర్వకపులఁ గొం
దలమందఁ గుంభకర్ణుఁడు, లలిమ్రింగఁదొడంగెఁ బ్రవిపులముఖుం డగుచున్. 557

వ. భీషణాటోపంబునం గనిమసంగి వనచరులం దిగిచి మహోర్వీగుహాకుహరసదృశం
బగు నిజబంధురకంధరకుహరంబునఁ జాఱ విడుచుచున్నం గనుంగొని. 558

చ. పనివడి వానరుల్ పనసపంటికిఁ జీమలు చుట్టినట్లుగా
మునుకొని గంధభద్రగజము న్వడి నీఁగలు మూఁగులాగునం
బెనఁగొన నబ్బలిష్ఠుఁడు కుభృన్నిభమూర్తి విదిర్చి వెండియుం
గొనకొని బొక్కఁజొచ్చె రఘుకుంజరు లంతయుఁ గాంచి పొక్కఁగన్. 559

క. అద్రిచరావలి తనపై, నుద్రేకము మీఱ వైచు నుర్వీరుహఘో
రాద్రిప్రకరములు పృథుచ్ఛిద్రము లొనరించి దనుజసింహుఁడు మఱియున్. 560

సీ. పలువుర బలియుఁడై పట్టి యుద్వృత్తుఁ డగ్రమింగి వక్త్రంబు దెఱచి యార్చు
మఱియును వేఱొకమాఱు వేవుర ముద్దగావించి మేమనఁ గలయు నలఁదు
నొకమాఱు నూర్వుర నొగి శూలమునఁ గ్రుచ్చి కావిక్రొన్నెత్తురు ద్రాఁగ్రేఁచు
నింకొక్కసారి యనేకుల నేకులకైవడి మూఁకంబుగా విసుర్చు
నిర్వ్యథంబున దానవుఁ డేచి విలయ, సమయసమవర్తిసమవృత్తిసమదమూర్తి
సమయుఁ జేయుచు సమరవసుమతి విడిచి, పాఱె వనాటు లసుర తేపారిమూఁక. 561

చ. సమరము సేయఁ జాలక వెసం బఱవెత్తెడుసేనఁ గాంచి రో
షమహితుఁ డంగదుండు రభసంబున నడ్డమువోయి శౌర్యవా
క్యములు వచించి వానరులఁ గ్రమ్మఱ నాజికి నూలుకొల్ప నొ
క్కమొగి ద్రుమంబులన్ దనుజు కాయము గప్పిరి దాన నెంతయున్. 562

క. లింగము మాలూరదళా,లిం గప్పిన కైవడిం జలింపక యతఁడో
లిం గపుల కొఱికి మ్రింగఁదొ,డఁగిన ద్విపిరుండు గడు బెడంగు లీలన్. 563

ఉ. రక్కసుపెన్నురంబున ధరాధరకూటము వైచి యార్వఁగా
నక్కరినాథుఁ డుక్కుమెఱుఁ గన్నిజదేహహతిం బగిల్చి యా
చక్కటి వానరోత్తములఁ జక్కఁడఁపం గని మారుతాత్మజుం
డొక్కయుపోర్వ నద్దనుజు డొక్క చిమ్ముంగఁగ వైచె వైచినన్. 564

క. తద్ధతి కించుకసోలి దు,రుద్ధతి నక్కుంభకర్ణుఁ డుద్దవిడి సమి
త్పద్ధతి వెడి మూర్ఛిల్లి బ,లోద్ధతు హనుమంతు నేసె నురుశూలమునన్. 565

సీ. ఆలంబుమాని వాతూలబాలుఁడు నేల వ్రాలిన నీలుఁ డుద్వేలుఁ డగుచుఁ
బాపాత్మ నిలు నిలు పాఱిపోకు మటంచుఁ బాషాణపటలంబుఁ బఱపఁ జేయ
నది పిండిగాఁ జేసి యతఁ డున్నెడ గవాక్షనలవృషభాదు లనలసదృశులు
తన్నెదిరింప నందఱఘోరహుంకారమునఁ బాఱఁగఁ జేసి వనచరాలి
బిట్టు చుట్టుముట్టి పీనుఁగుపెంటగా, నిందు మున్నఁ జూచి విహ్వలించి
యాత్మసేన నిట్టు లలయించు నే యుద్ధు,రాత్ముఁ డనుచు వాని కడ్డ మేగి. 566

క. వాలిసహోదరుఁ డురుతర,శైలంబున వైవ దానిఁ జక్కాడి వడిన్
శూలము విసరుడు నదివా,తూలసుతుఁడు మూర్ఛదేఱి తునుకలు సేయున్. 567

క. శూలంబుఁ గేలఁ దాల్పని,శూలిక్రియం బేర్చి రాక్షసుఁడు తపనజు ను
త్తాలాద్రికూటమున మూ,ర్ఛాలసుఁ గావించెఁ గపిబలాంబుధి గలఁగన్. 568

వ. ఇట్లు లంకామలయాచలకూటపాటనంబున సమ్మూర్ఛితుం గావించి యక్కపిపుంగవుని పట్టిం బట్టుకొని భుజంబునం బెట్టుకొని. 569

క. లంకాభిముఖుండై చను, లంకానాథానుజుం దలంకక శౌర్యా
లంకారుఁడు హనుమంతుఁడు, హుంకారముతో నెదుర్చ నూహించి మదిన్. 570

క. ఇనజుఁడు విక్రమఘనుఁడే, చనునో తనదాన దెలిసి యరుదెంచు వరా
దను మోసపుచ్చి యూతం, డనితరభేద్యుఁ డని తలఁచునంతట్టిలోనన్. 571

ఉ. అన్నకుఁ బ్రాపువేడ్క హరిదశ్వసుతుం బృథుగాఢమూర్ఛితుం
గ్రన్ననఁ గొంచుఁబోవు ఘటకర్ణునిఁ గన్గొని పౌరభామ ల
త్యున్నతసౌధభాగములనుండి సుమంబులు పైవిదిర్చి రా
పన్నత వానరుల్ వివిధభంగుల నేడిచి రార్తవాదులై. 572

గీ. అంతఁ గుంభకర్ణు వంసభాగంబునఁ, బుష్పమాలికయును బోలియున్న
రవిసుతుండు తేటి రక్కసుచే నిట్లు, కట్టువడితిఁ దప్పెఁ గార్య మనుచు. 573

క. లోసంతాపము నొందుచు, హాసమయంబున విభీషణాగ్రజు చెవులు
న్నాసికయును మొదటికిఁ దెగఁ, దీసెన్ ఖరనఖరదంతతీవ్రత మెఱయన్. 574

క. ఉక్కుం జేవయు వెలయఁగ, ముక్కుం జెవులును గ్రుంచి ముదితాత్ముండై
దిక్కుంజరములు మ్రొగ్గఁగ, నక్కుంజరహితాత్మజన్ముఁ డవనికి నుఱికెన్. 575

చ. పృథివికిఁ జాతకుంభమహీభృచ్ఛిఖరాగ్రవిహార పింగద
క్పృథుకము దాఁటు మాడ్కి నసుహృత్పుటభేదనకోటి నెంతయుం
బృథుగతిఁ జెంగలించి ప్లవగేశుఁడు కీశులభీష్టతాప భూ
మిధవుల రాఘవేంద్రుల సమీపముఁ జేరెఁ గరంబు మెచ్చఁగన్. 576

ఉ. అంతటఁ గుంభకర్ణుఁ డవురా విపరీతపు వానరంబు ము
క్కంతయు రక్కెఁ బోయె నిఁక నన్నుఁ గనుంగొనఁ బోవఁజాల నా
గొంతుకఁ గ్రోవి నమ్ముసలిఁ గ్రోఁతిని వైచెదనంచు శోణితా
క్రాంతశరీరుఁ డాతఁడు మఱి క్రమ్మఱియెన్ రణ మాచరింపఁగన్. 577

చ. మిగిలినవానరాలి దిగ్భ్రమింగఁ దలంచెడు కుంభకర్ణుని
న్మిగిలి నరాదు లుద్భట సమిత్ప్రసితాత్ములు పోనొర్వ రాఁ
దగిలినకీశ మర్కటనితానము దార్కొని తద్బలంబులం
దగిలి నటించె నద్భుతవిధంబున నెత్తుట నీఁదులాడుచున్. 578

క. తనసైన్యము దైన్యముఁ గనుఁగొని రోషావేశుఁ డగుచుఁ గుంభశ్రవసుం
డనివారితుఁడై మర్కటులను గారించుటను చూచి లక్ష్మణుఁ డలుకన్. 579

శా. జ్యానాద స్తనితంబు నిష్ఠురధనుష్టంకారనిర్ఘాత ము
గ్రానేకాంబకవృష్టి మర్కటమహోద్యచ్ఛాతకామోదము
శ్రీనాథానుజధూమయోని ఘనమూర్తిం గుంభకర్ణాద్రిర
క్తానూనోత్సవ ముంచె దానవమహాదర్పా మోదహీనంబుగన్. 580

చ. ప్రకటబలుండు రాముఁడును బాణపరంపరఁ జెల్లి ముంప మ
త్తకరికి నిళ్ళు నూపిన విధంబున నున్మదలీల శాత్రవ
ప్రకరము నైజసైన్య మనుపాడి దొలంగి కరంబు సాఁచి యం
దిగొని గ్రసింపఁజొచ్చె నవధీరణఁ గ్రోఁతుల దైత్యజాతులన్. 581

వ. అక్కైకసీనందనుండు రామలక్ష్మణభయంకరాస్త్రవహ్నిజ్వాలాపిహితుండును వి
నాశితసర్వసైన్యుండును విదారితనాసికాకర్ణకోటరుండును నిరాయుధుండును నిరవధి
కాయోధనశ్రముండును నయ్యును జలింపని ధైర్యంబున. 582

క. కరి తుంగమదముపొచ్చిన, కరణి న్మందరము జలధిఁ గలఁచుపగిది ని
ర్జరముఖుఁ డరణ్యమేర్చు ప్రకరణంబున నలఁచెఁ గుంభకర్ణుఁడు కపులన్. 583

క. కట్టలుక నిట్టలంచుచుఁ, గట్టిడి యగునట్టి కుంభకర్ణుఁడు గనియెం
గట్టెదుర విభీషణుఁ దోఁ, బుట్టువు నంచద్గదావిభూషితు దుఃఖిన్. 584

చ. కనుఁగొని తల్లడిల్లి కుందక నగం దనుజాన్వయుమంతరింప నుం
డ నిలుపువాఁడ వీవ నరనాథు దయ న్నమ్ము నెల్లఁబాసిపో
తి వని మనంబునం దలఁపఁ దీరదు మూర్జనులైన బంధుల
న్మమతను రోసి నిత్యసుఖముం జిరకీర్తియుఁ జెందఁ జెల్లదే. 585

క. నీకలిపులు వినని యప్రశ్రీకరుఁ డగు దశముఖుండు చెడుట నిజము సు
శ్లోకుండ వీవిధంబున, శోకింపఁగ నేల తొలఁగి చూడుము నన్నున్. 586

వ. అని పలికి తనకు నమస్కరించి యధోముఖుండును నిరంతరబాష్పసలిలధారాపరిపూ
రితలోచనుండు నై యూరకున్న విభీషణు ననునయించి యతనిం దలమిగిలి. 587

క. చని వానరు లడ్డము సొచ్చిన వారల నింత నరకు సేయుక రాముం
గని యిదె వచ్చితిఁ గలహంబునకు రా రమ్మ తొలఁగి పోవకు మనుచున్. 588

చ. పొగరున నిన్నెదిర్చి సరిపోరుట జన్మఫలంబు పోరిలోఁ
దెగితిన యేని వెండియును దేజము నొంద జనించి నీ మొదం
బగగొని గెల్తునందు నినుఁ బట్టి జయింపఁగఁ జాలనేని పొం
దుగ నినుఁ జేరి బంటు నగుదు న్వినుమిట్లు ప్రతిజ్ఞపట్టితిన్. 589

క. ఏను మనుజమాత్రుండను, గాననికాఁబోలు నింత గర్వించెదు నీ
తో నెవ్వని పోరవచ్చిన, యేను దనుజమాత్రుఁడనె రహిం దలపోయన్. 590

క. సర్గస్థితివిలయములు నిసర్గముగాఁ గలుగు నింద్రజాలుఁడవు గుణ
నిర్గుణుఁడ వనుచు దాశరథి, సద్గుణసాంద్ర విభుఁడు దనుజపతితోడన్. 59

క. నీకంఠము దునిమి మహోద్రేకుండగు రావణు న్వధించెద నిఁక ము
న్పోకటఁబోయినఁ జెల్లను, మీకని దశరథసుతుఁడు సమీకోన్ముఖుఁడై. 592

సీ. ఘాటకర్ణ సముదీర్ణ కర్ణకోటరములు పటుపత్త్రులకు మన్కి పట్టుచేసి
పావకరన నేత్రరూపము లిక్కాలి తెఱమగా శరపూరితములుచేసి
రాక్షసకుక్షిగహ్వరంబు నానాజిహ్మగములకు వాసయోగ్యంబుచేసి
దశకంధరసహోదరుశరీరకాంతార మతులబాణకదంబమయము చేసి
కైకసీపుత్త్రు హస్తశాఖలను ఖగని,వాసములుచేసి మఱి దుర్వ్యాసవారి
ఘోరవక్షఃకవాటంబుఁ గ్రూరనార,సంబులకుఁ దావుచేసి గాసంబు మిగుల.

క. వాసి గలుగు వాలిం బడ, నేసిన యస్త్రమును దానికెక్కువ యగు బా
ణాసారంబున ముంచుచు, నాసురపతి నొచ్చియును మహోగ్రహుఁ డగుచున్. 594

క. గొదకొని వైరిబలంబుల, కదనంబున వైచికొనుచు వాఁడనికినుకన్
గదగొని కదనంబునఁ, గదిసెం గాలాంతకప్రకారము గాఁగన్. 595

వ. కదిసి భయంకరసింహనాదంబు గావించుటయు సహింపక. 596

క. హస్తిసమప్రబలుఁడు కృత,హస్తుఁడు వాయవ్యశరనిహతి దనుజుప్రహ
ద్ధస్త్రము ద్రుంచుటయుఁ బరిప్రస్తంబై పడియె గదయు జగతితముగన్. 597

చ. గదయును బాహుదండమును ఖండము లైపడ నొండుకేల ను
న్మదుఁడయి సాలముం జెఱికి మానవనాయకు వ్రేయఁబూనఁడు
న్నదురనిభేంద్రసాయకముఁ బెద్దయు వేడుక నారిఁ గూర్చి నిం
డఁ దిగిచి తత్కరంబును బడ న్వడిఁ నేసె నమోఘవేగుఁడై. 598

క. శరయుగమున ఘటకర్ణుని, కరయుగముం గూల్పఁ జెల్లు గానవియును సమి
ద్ధరణిఁ బడి చదిపె నసురోత్కరముం గపిబలము నద్భుతస్థితిపొంపన్. 599

క. శాఖారహితమహోన్నత, శాఖిప్రక్రియ దశాస్యసహజుఁడు దురా
శాఖిలమానసుఁ డగుచువి, శాఖనిభుం గవిసె రామచంద్రు న్మిగన్. 600

క. పదహతులన్ ధరణి వియ,త్పదమున్ హుంకృతులఁ గ్రక్కదల బద్దలుగా
నదిరించి యిట్లు గిరియుండు, గదసి శౌరదుఁడు సమధికబలోద్ధతుఁడై. 601

క. తరుచరులోనసఁ గర్కశ, శరణంబులు దనుజలోకశరణంబులు సం
చరణంబులు ఘటకర్ణుని, చరణంబులు దునిమె నర్ధచంద్రాస్త్రమునన్. 602

చ. పతితభుజుండు నిర్దళితపాదుఁడు నై దనుజుండు ఘోరప
ర్వతముక్రియన్ గుహాతులితవక్త్రము విచ్చుచు వైరిసైనిక
ప్రతతి గలంగఁ గ్రుంగ నరపాలు దెస బోరలంగ నద్భుత
స్థితి వెలయంగఁ దచ్ఛిరము ద్రెంచె భయంకరసాయకంబునన్. 603

క. సుత్రాముఁడు భీకరంబున, వృత్రాసురుఁ గూల్చినట్టివిధమునఁ గుంభ
శ్రోత్రుని యామ్యాస్త్రమున సుమిత్రాపుత్రాగ్రజుండు మేదిని గూల్చెన్. 604

గీ. ఘోరసంగరసముదీర్ణుఁ గుంభకర్ణు, ధరణిఁ గూల్చుటఁ దత్కబంధ ముదరక్త
ధాతువై యుప్పొంగ సంధ్యాసమయము, హాస్తమయగిరివోలె దైత్యతతి చెదర.

వ. తన్మస్తకంబు కదంబవేగంబున రౌద్రవమైనాకంబు నందంబున నంబుధిగర్భంబు సొచ్చె నంత రాఘవుపయిం బుష్పవర్షంబులు గురిసె దేవదుందుభిధ్వానంబులు చెలంగె నఖిలవానరులుం దమ్ముఁ గ్రమ్మఱ జీవించినవారలుగాఁ దలంచుకొనుచు రామున్ జయజయశబ్దంబుల నగ్గించుచు విభీషణపురస్సరంబుగా నతనిం బరివేష్టించి రతండును సహోదరసహితుండై మహోత్సవంబు నొందుచు నగ్నిజ్వాలాభీలకటాక్షవీక్షణంబు లంకాపురంబుపై నిగిడించుచుఁ గలహంబున కెదురుచూచుచున్నత నక్కడ.

క. హతశేషులచేఁ దమ్ముని, మృతివిని దశముఖుఁడు దాను మృతునివడువున
స్మృతిచెడి మూర్ఛవడెను ఖండితమగు వటభూరుహమువడినచందమునన్. 607

వ. పడి కొంతవడికిం గామినీకరకలితశీతలజలాభిషేచనంబునను గ్రుతరసౌరభవ్యజనవీజనంబులవలనను నొకయించుక తెలివినొంది యాప్తులం గనుంగొని దుఃఖాతిరేకంబున. 608

చ. బుసగులుపెట్టుచు న్నిగురవోయెడుతమ్ముని లేపితెచ్చి యే
నసదుశిలంపున న్నవపరావలికిం బలివెట్టినాఁడ నాఁ
డ సమరమేల మేలని వెడంగు తలంపు దలంచితింబు భీ
తిసెడి విభీషణుండు దగఁ దెల్పె నెఱుంగక మోసపోయితిన్. 609

క. అనుపూర్వాద్యాప్యమున సమిద్వ్యసనతఁ దానొఱగుచున్నవాఁడై ననుమా
నసమున దూఱఁడె యిప్పుడే, తనువులయెడ సీతయెడ నిరాశుఁడనైతిన్. 610

గీ. పృథులదర్పసమీరసమేధితంబు, శూలకీలాకరంబమై కుమ్భఘోర
వర్కటాగ్ని మేర్చిరామశరవృష్టి, నాఱిపోయెను కుంభకర్ణానలంబు. 611

క. ఏనొకరుండన వైరులఁ, బూని వధించెదనటంచుఁ బోయి రిపులచేఁ
దాన మృతుఁ డయ్యెఁ బురుషుఁడు, దానొకఁడు దలంప నొకఁడు దైవము దలఁచున్.

వ. అని బహుప్రకారంబులం బరిదేవనంబు గావించి తమ్ములం జేరం గని. 613

క. హా యను మేరుతులితదే,హా యను శక్తిజితగిరిగుహా యను దగునా
హా యను రిపువనహవ్యవ,హా యను సుమనోమదాపహా యను మతిచెడున్. 614

మ. అనుజా నిన్నుఁ ద్రివిష్టపస్థులును డాయన్లేరు నీపట్టి వో
మనుజాధీశ్వరమార్గణాగ్నిశిఖలన్ ద్రుంచం గనుంగొంటి నే
నని జాలింబడి రావణాసురుఁడు ధైర్యాస్త్రుతచిత్తంబునం
దనుజాలింగని యిట్లు వల్కెఁ బటుచింతాక్రోధఘూర్ణాత్ముఁడై. 615

చ. గతజలసేతుబంధనము గాదె మృతుండగు వానిఁ గూర్చి శో
కితమతు లౌట మీ రరిగి ఖేచరకోటి దలంకఁ బట్టది
క్ష్వితులు వడంక హస్తిహయపద్గరథధ్వజినీసమేతులై
హితమతులార రాఘవమహీశులఁ గీశులఁ జంపి రం డనన్. 616

క. అంతకసన్నిభు లగుచున్, రాంతిరి దేవాంతకులు మహాపార్శ్వాదు
ల్వింతశరనంబులను నత్యంతగ మింతయనులేని యాత్మలతోడన్. 617

సీ. కాటుకకొండలు కదలి యేతెంచెడుభంగినొప్పెడు మదేభనికరంబుఁ
బూర్వవాయువుల నుప్పొంగు సముద్రంబు తరగలఁ బోలు సైంధవచయంబు
సంచరదసమయానగరాకాల శాలికాక్రమము గాంచెడు శతాంగవ్రజంబు
సమవర్తికింకరసదృశఘోరస్వరూపప్రదీపితవీరభటచయంబు
నాహవపటిమ మెఱచుచుఁ దోడరుగుదేరఁ, సమరభేరీరవంబులు చదలునిండఁ
గదలి యుద్ధాశకతన లుత్క్రాంతు లగుచుఁ, దాఁకి రహితబలంబులు తల్లడిల్ల. 618

క. తాఁకిన నంతకమున్న స,మీకోన్ముఖు లగుచునున్న మిహిరసుతాదుల్
డీకొని ప్లవంగపృతనా,నీకముఁ బురికొల్పు దురము నిష్ఠుర మయ్యెన్. 619

క. ద్రుమచరులు తరుశిలావర్షము దనుజుల మీఁదఁ గురియ రాక్షసులుం ద
ద్ద్రుమచరులమీఁద శరవర్షము గురియించి రతిలోకసాహసవృత్తిన్. 620

చ. అపుడు నరాంతకుండు సరయంబు హయంబు మరల్చి సాధ్వస
వ్యపగతవృత్తి వానరచయంబు గలంగఁ దొలంగఁ ద్రుంగ శ
క్తిపటిమ శక్తివైవ వినతించుచు దైత్యులు సందడించి ర
ట్లుపరిమిళ్ళ తాపసధరిత్రి దనుజాధముఁ డాక్రమించుడన్. 621

క. కని వానియేపు సైఁపని, హనుమంతుని కడ్డ మరిగి యంగదుఁ డురుసా
లనిహతి శిరంబు విప్రులా, శ్మనిహతి నశ్వంబు గూలి చదియఁగ నేసెన్. 622

చ. అటులఁ విహీనశాంతకు నరాంతకు నంతకుచెంత కంపుచుం
గుటిలమనస్కులై రిపులు గూడినతోడన వాయుసూనుఁడుం
జటులరయంబునం బరమసాహసులం బృథుఘోరయుద్ధలం
పటుల నిశాటులం జదిపె బాహుబలంబుఁ జలంబు మీఱఁగన్. 623

వ. మరుత్పుత్రమరుత్ప్రేరితంబును వాలజ్వాలాజాలంబును రోమధూమావృతంబు నగు
జంగదానలంబు విరోధిసేనాకాననంబు దహింపం దొరకొనుటయు సహింపక. 624

క. అశనినిభుఁడు దేవాంతకుఁ, డుశనాంతేవాసిపతి మహోదరుఁ డసుహృ
త్త్రిశితాసి మహాపార్శ్వుఁడు, త్రిశిరుండును గదఁగి యాజిదీపితు లగుచున్. 625

శా. సుగ్రీవాంగదజాంబవత్ప్రముఖు లక్షుద్రప్రభావాఢ్యు ల
త్యుగ్రగ్రావమహీరుహావలి సమీకోద్రేకముం జూప దా
శగ్రీవాగ్రణు లాత్మ మెచ్చక ధనుష్టంకారము ల్సేసి తీ
క్ష్ణాగ్రామోఘశరౌఘము ల్వఱపి బాహాదార్ఢ్యము ల్చూపినన్. 626

క. ఆ గడు మునుమున మునుభీ, తిం గూరిన దైత్యబలము దేఱి కపులం
బొంగుచుఁ దలపడుటయు నురు,సంగరము బలద్వయమునకు నసమగతి నయ్యెన్. 627

క. తలఁప విపరీత మగురణ, తలము గనుంగొనఁగ నద్భుతస్థితి నయ్యెం
దలఁపడు నెడయును న్వాఱును, త్రుంపను నెడయుం గడంగి తలపను నెడయున్. 628

వ. అట్టి క్రందుకయ్యంబునందుఁ గబంధపాఠీనబహుళంబులును విపులాస్థిమార్గసైకతప్రదే
శంబులును మాంసకర్దమంబులును వాలశైవాలంబులును గరవాలవ్యాళవ్యాళంబులు
ను గపాలపుండరీకషండంబులును నగుగ రక్తనదీప్రవాహంబులు వెడలి యనేకముఖం
బుల సాగరసంగమంబు లగుచుండె నట్టియెడ. 629

ఉ. ఆసన వెట్టివాఁ డిలఁ బ్లవగావలి మీఱ మరుత్తనూజపుం
చానన ముగ్రభంగి నఖరావలి శాత్రవకుంభికుంభము
ల్మానక క్రక్కులింపుచుఁ బలాదనకాననవహ్ని యన్నదై
త్యామగుణంబు గాఁగ విబుధాంతకుఁడుం ద్రిశిరుండుఁ జావనిన్. 630

క. శరములు ముంచునెడ మహో,దరుఁడు మహాపార్శ్వుఁడును మదంబునఁ దోడై
యాఱుముడు నీలవృషభు లా, హరివరునకుఁ దోడువడ మహాహవ మయ్యెన్. 631

గీ. త్రిశిరదేవాంతకులఁ గులాద్రిప్రతిముల, నప్రతిహతప్రతాపుల ననిలసుతుఁడు
పిండి గావించె గండాశ్మ పిండిఁ జేసి, యుగమనోహారతరరథయుగముతోన. 632

క. దరమింతయు లేక మహో,దరుని బ్రహస్తాంతకుండు ముదంబునఁ గూల్చెం
దరుచరులు మెచ్చికొనఁ ద,త్కరియును ఘీంకారపూర్వకం బసుఁ బ్రాలెన్. 633

క. ఆదర మింతయు లేక మ,హోదరు సోదరు వధించి యొప్పెను నీలుం
డ్డీనిఁ గూల్చె నరాంతకా,హ్లాది మహాపార్శ్వుఁ డట్టహాసముతోడన్. 635

ఉ. నీలుపయి న్నరాంతక మహీరుహచారులు తల్లడిల్ల నా
భీలతఁ బోరనిచ్చి శరభీకరవృత్తి వహింపఁ గాంచి య
న్నీలుని వెన్కఁ ద్రోచి యవనీరుహముం బెకలించి యెంతయుం
జోలిక లేనికన్క వృషభుం డరిభిద్వృషభుండు ద్రేసెనన్. 636

గీ. ఇట్టు మూర్ఛఁ జెంది పెద్దతడవుకనుఁ, దేరిమీఁద మూర్ఛ దేరియున్న
యవసరంబు గాంచి యమ్మహాపార్శ్వుని, వాతనెత్తురుగల దాఁతనైచె. 637

వ. పవనతనయప్రముఖులచేతం ద్రిశిరదేవాంతకమహోదరమహాపార్శ్వులు గూలుటయుం గనుంగొని కపిబలంబు లుప్పొంగి దనుజబలంబులం గలంపం దొడంగుటయు. 638

క. తుండంబులు దెగిపడు వే,దండంబులుఁ బడెడు వాహువండంబులుఁ గో
దండంబులుఁ దొరిగెడు మా,ఖండంబుగ నచుముఁ బ్రకంపుకయ్యం బయ్యెన్.

ఉ. ఇట్టుల గాఁగ నాప్లవగసింహులతోడ నెదిర్చి పోరి తోఁ
బుట్టువు లేవుకం బలిసిపోయిన నగ్గతకోస వేగుఁడై
కట్టుక ద్రధంబు నతికాయుఁడు వే మరలించి క్రోధులం
బుట్టలగట్టులం జెదరి పోవఁగ నేసె మహాస్త్రసంపదన్. 640

క. ఇన్నిశిచరవ్రాతముఁ, గ్రొవ్వాడికరంబు లేసి క్రొవ్వ వెలయ నుమ
న్నవ్వుమఁ జివ్వకఁ గదియుచు, నవ్వుల నవ్విరు రాము తమ్ముఁడు గనియెన్.

క. కని సరభసంబు మీఱం, జనుదెంచి తొలఁగు మింక నిశాచరకులపాం
సన రిత్తవాపు సనుమూ,ర్కొనవ లనను నా దశాస్యకొమరు డిట్లనియెన్. 642

చ. ఇతఁ డతికాయుఁ డీతనిపయిం జనుదెంచితి పిన్నవాట న
ప్రతిహతబాహువిక్రముఁడు పంక్తిగళాత్మజనామ ధన్యుఁ డన్
ప్రతియుఁ డనల్పుఁ డల్పుల దురంబునఁ మార్కొనఁ డెంచు విక్రమో
న్నతు భవదగ్రజన్ముఁ గదనప్రియుఁ రాము జయింపఁ బోవెదన్. 643

క. అలంబుల లెఱుఁ గెఱుఁగని, బాలుండవు తొలఁగు మనుచుఁ బటుగతి విశిఖ
జ్వాలలు నిగుడింప మహీ,పాలానుజుఁడు న్మగల్చెఁ బ్రతివిశిఖమునన్. 644

వ. మరలించి యాధ్యాన్యమాలినీఫ్రతునకు సుమిత్రాపుత్రుం డిట్లనియె 645

చ. కదనము సేయ నిన్నెదిరి గర్వమెలర్పఁగ నున్న నన్నుఁ జా
ల్కఁదనము సేయుటగ్గమె ప్రలాపములం దగు బంటువోలె నీ
వదలిచి యొందుచోటికి భయంబున వంచన చేసి పాఱిపో
వఁ దలఁచితి వింతెకాక బలవంతుఁడవే గణికాకుమారకా. 646

గీ. అనిత్యణీకరించి యద్రివైఁ బిడుగులు, వడి తెఱంగు గాఁగ బహుశరములు
దఱిపి యట్టహాసభాసురుం డగుచుఁ గోల్పులిష్వవంబుఁ బోలెఁ బొదువుటయును.

క. హరిసాథు నెదిర్చిన మద,కరినాథుని భంగి నిగ్రహఁ గవిసిన మహాభృ
త్సరణి హరిఁ దాఁకు కైటభు, కరణిం దాశరథి దాశకంఠి యెదిర్చెన్. 648

క. దివ్యాస్త్రరాజ మగువా,యువ్యాస్త్రం బహితుఁ డేయ నసనిశుఁడై
త్యవ్యాపాతఘోరతరశ,రవ్యాపారం బడంప రావణి కినుకన్. 649

క. దోషాచరులు నతిచపఁగ, నైషికరౌద్రాస్త్రములు రయంబారఁగ న
పూషకులీనుని వ్రేయుడు, శోషించిరి కపులు నృపుఁడు సుక్కఁటుంచున్. 650

క. అగ్నినిభై ద్రాస్త్రము ఘోరాగ్నేయాస్త్రంబు నేసి యవిపొడి యైన
న్భగ్నభ్రుకుటియగు మశగ, మగ్నినిఁ గాఁ జేసె నృపుఁడు మార్గణవహ్నిన్. 651

గీ. ఏసి విల్లు రెండు సేసి సూతుని మెడ, దీసి టెక్కెము వడఁ ద్రోసి పగతు
డాసి పార్శ్వచరులఁ గోసి వారనికిన్కఁ, జేసి లక్ష్మణుండు వాసి మిగుల 652

క. అస్త్రశిఖామణి యగు బ్రహ్మాస్త్రమున నభేద్యకవచ నతికాయు ధను
శ్శాస్త్రవిధిజ్ఞు వధించెఁ గృతాస్త్రుఁడు రాజసుతుఁ డగచరవలి పొగడన్. 653

వ. కుంభకర్ణుండునుంబోని యతికాయుఁ గొండగూలిన చందంబునం గూలనేసి సింహనా
దంబు గావించుటయు. 654

క. వనచరులు సుమిత్రాసుతుఁ, గొనియాడుచు గుంపుగూడికొని యాడుచు రా
మునిఁ జేరఁ బోవుటయుఁ దద్; మ్మునిఁ గౌఁగిటఁ జేర్చె నతఁడు ముదమున నంతన్

క. రణహతిశేషులు విప్రల, ద్రణ శోషులు దైత్యవరులు వడిలంకాప
ట్టణమునకుఁ బాఱి యట రావణునకుఁ గన్గొని యిట్టు లనిరి వడఁకు నొదవితోన్.

గీ. సమర మొనరింపఁ జాలక, సమసె నభవనీయపుత్రషట్కము మేము
స్సమరవిముఖుల మగుచుని, సముఖమునకు వచ్చితిమి నిశాచరనాథా. 657

వ. అని యిట్టిట్టివా రిట్టిట్టివారిచేతఁ దెగిరని నిరూపించి చెప్పి, యేకనిశ్చయంబున నద్వితీ
యం బగుసంగరంబు త్రిలోకభయంకరముగా నాచరించి సేనాంగచతుష్టయం
బుతోఁ బంచత్వంబునొందె భవదీయపుత్రషట్కంబ బనుటయు నప్రత్యూసపరిభూ

తుం డగు రావణుం డష్టదిక్పాలుం బరికించి యశోకవనయాన పుండరీకంబు లెఱ్ఱవడ
దశాననంబు లెత్తి దుఃఖవశానిరుషణంబుగా నిట్టులనియె. 658

క. అమితబలాధికు లతికా,యమహాపార్శ్వత్రిశిరనరాంతకులును ఘో
రమహోదరవిబుధాంతకు,లు మరణ మ దేఁట దైవలోపమునఁ గటా. 659

క. ఏకముఖరావణుఁడ సు,ఖాకరశ్రీరాక్షసీ ఘటకర్ణుఁ డతం
డేఁ రణి నిద్రలేఁ బ్లవగా,నీక మలర ధాన్యమాలినీసుతుఁ జరిచెన్. 660

క. సుతుఁడు వకుట విని హృదయము, శతఖండములగుట లేమిఁ జర్చింప నయః
కృతి మని తలఁచెద దురిముఁ, నకేఁడు వడిఁ ఁ జడిసె దానవావలి యెల్లన్. 661

వ. అని పుత్రశోకవ్యాకులచిత్తుఁ డగు కైకసీపుత్రుఁ గని మందోదరీపుత్రుం డిట్లనియె.

చ వగకఱుమయ్య పంక్తిరథవైరుల నెల్లఁ ద్వదీయదివ్యబా
ణగళితకంఠులై పృథుఁ ణక్షితిఁ గూలఁగఁ జేసి సంతసం
బుగఁ జనుదెమ్ము నీవనుచుఁ బొమ్మని వేసెల యిచ్చి పంపినం
బగ యడఁగింతు రాఘవులఁ బట్టి హరింతు గ్రసింతుఁ గోఁతులన్. 663

క. అని ప్రమోదముఁ జితుఁడు మోదం,బున సెలవొసఁగుమనఁ బా శుభముమిఁ గ్రశానన్
ఘనమగు పూజఁ దనిపి త,జ్జనితోద్ధరధాశ్వకవచశరధిశరుఁ డై 664

క. చతురంగతురంగముఖ్య కు,శతాంగ ఘనమదకరిప్రచారముకతనన్
క్షితి క్రక్కదలఁగఁ గ్రమ్మ,క్షితికి నిజమఁలీల నింద్రజిత్తుఁడు వెడలెన్. 665

వ వెడలి తూర్యఘోషంబులు శంఖారవంబులు సింహనాదంబులు ధనష్టంకారంబులుఁ
గరిబృంహితంబులు హయహేషారవంబులు సుభటక్రందనంబులు రథనేమివిరావంబు
లు నింగి వగిలించుచుండ శరాసారఘోషంబుగాఁ గవిసి విజృంభించుటయు. 666

చ. జయమునఁ బొంగుచున్న హరిసైన్యముదైన్యములేక రావణ
ప్రియతనయుం డ్సహింపక విభృన్నగగండశిలాశిలాళి దు
ర్జయగతి వైచి యార్చుటయు రాక్షసరాజతనూభవుండు న
త్యయసమయాష్టమూర్తి నయనాగ్ని సదృక్శరకోటి నించుచున్. 667

ఉ. వెండియుఁ జండకాండముల ప్రేసిన నోడక చండభానుపు
త్రుండు మరుత్సుతుండు ద్వివిదుండు నలుండు గజుండు జాంబవం
తుండను వాలినందనుఁడు దోడ్పడి భూరిహరికోటి నింద్రజి
త్తుంబై మునుంగఁ జేసిరి విధూతవిరోధిచమూసమూహులై. 668

క. స్పర్ధ మిగుల నతిలోకధ,నుర్ధరుఁ డప్పంక్తిముఖతనూభవుఁ డమిత్రా
త్పర్ధివజయర్ధి యద్ర దం,ష్ట్రర్ధి వహించె న్నహోరథసమేతుం డై. 669

వ. అయ్యనేకవిధరణవిధానంబు శాంబరీవిధానంబునై. 670

క. వడిఁ బిడుగులజడి వడుక్కై, వడి నురవడి బాణకోటి వఱపుడుఁ గపులే
ద్వడి పడియెఁ బ్లవగబలమొక, యడుగిడఁగా వశమ్ములేని యట్టులు గాఁగన్. 671

సీ. కఠినాత్ముఁ డొకమాటు గమనాటులు దలఁ కఁ బటుగతిఁ బాషాణపటలి యుర్వి
దుర్మార్గుఁ డొకమాటు క్రూరవాయు లకుంకొదఁ బనివడి ముద్గఁ గంపలును విసరి
భరసాదుఁ డొకసారి తరుచాగణమీఁద సరిగు రక్తవర్షంబు గురిసి
గతధర్ముఁ డొకవేళఁ గపిజాలము వడఁక బలువిడిఁ జిల్లకోలలు నిగిడ్చి
కోఱవి గిరగిరఁ ద్రిప్పినతెఱఁగు గాఁగ, ఘోరలయకాలఝంఝామారుతపరీరమట్ల
నైజమాయావిరచితకృత్రిమవరాలి, కందుఁజూచిన దాశరథులు యేఁపురేఁగి. 672

తే. ఒక్కెడ సవాద్యుఁ డేర్పు వేలొక్కయెడల, నొక్కచోఁ బాము వాడు నింకొక్కచోట
నొక్కచోఁ దోఁచు వైమ నింకొక్కడిశను, బ్రహుళరావలిసుతుఁ డయ్యింద్రజిత్తు.

వ. ఇట్లు మాయాతమోవిలీనుండగు నమ్మహాసురుండు పేర్చి చేయునదిసేసిక యెల్ల
వారలుం దమతను వైచిన కండోపలంబులు విఫలంబు లగుటకు వచ్చెరువందువారు
ను గాలుఁజేయి తునిసినం బడి పొరలువారును గపిప్రళయంబు గాఁ బోలు ననువారు
ను గరంబుల డాఁగువారును మృగకరివారుభటనికరబంధంబులం దూఁగువారును
రాఘవులం జీరువారును నమ్మరిలెమ్మలం గిటివడూఁగాకుచు నెక్కడుచదంబున
చేరువాఁడి రక్కసులం దలపడి పోరాడువారునై మిక్కుమ్మగిలం గనుంగొని. 674

ఉ. ఆహాకళిఁకిర్ దశరథాత్మజనూజులు మీఱు లేమి సం
దేహముఁ బొందుచున్న యెడ దివ్యశరాగ్నికి వైరికోటిఁ బూ
ర్ణాహుతి సేయుటంచు దనుజాధముఁ డేఁడెఱ గాఢశక్తి స
మ్మోహనబాణ మేసె మృతిఁబొందుగతిం గపు లుర్వి గూలఁగన్. 675

గీ. ఇట్లు కూల్చి లంకకేఁగి తండ్రికి జయ, మెఱుఁగఁజేయ నాతఁ డెల్లవారిఁ
గలయఁ జూచి పుత్రుఁ గౌఁగిటఁ గదియించి, యమితహర్షమగ్నుఁ డయ్యెనంత.

ఉ. చావక శత్రుకోటియెడ సందియు మించుకలేక యున్నచోఁ
బావనిద్రోణభూధరవిభాసి విభావితుపాద్యమైన సం
జీవనిఁజేసి వానరుల సేనయుదంగిఁ గ్రమ్మఱంగ యు
ద్భావనికిం దలంకక ప్రయాణ మొనర్చిరి కందుమీఱఁగన్. 677

వ. దివ్యాస్త్రబంధబంధితుండు గాని పవనసందనుండు దనుజమాయామోహితుండు గాని
వభీషణుండు నహోదయుండ్లుగా నిద్దముక తెలివి నొందియున్న జాంబవంతునుపద్ధ

శంబున ననేకయోజనదూరస్థితంబగు ద్రోణపర్వతంబు ననసహాయశూరుండై సముద్ర
మార్గంబునం బెటికి తెచ్చి ప్లవంగసైన్యంబు సముద్ధరించి రామచంద్రు నలరించి
తదాదేశంబున నద్దివ్యౌషధధరంబు యథాస్థానసంస్థాపితంబు గావించి వచ్చె నివ్వి
ధంబున. 678

క. సమ్మోహన శాతాంబక, సమ్మూర్ఛిత మగు వనాటుసైన్యము సంగ్రా
మమ్మునను గ్రమ్మికొనియెం, గ్రమ్మఱ బలగర్వసమధికస్ఫూర్ణముననా. 679

వ. ఆసమయంబున. 680

క. నక్రమింగు నితఁడు తేజస్సూర్యకరుమున ననుమఁ బవనపుత్రుని జూడ
స్వప్నమున సిగ్గువోడమి యే గి కైవసి నస్త్రు డస్త్రగిరికిం జేరెన్. 681

క. పంకజహితుఁ డరుగుడు సాయంకాలపుసాంధ్యరాగ మతిశయ మయ్యెన్
లంకాపురమంతయు ధూమ్రానూనునిచే నిప్పు కాలు నని తెల్పఁగతిన్. 682

క. సంజీవినీమహౌషధ, సంజీవితమగు ప్లవంగసైన్యము గెలువం
గుంజరములు చనుదెంచు గతిం జీకంటు లడరె నెల్లదిశలు మునుంగన్. 683

ఉ. వానరులంత రామనరవల్లభు నానతినొంది ఘోరలం
కానగరంబుఁ గాల్పను మకట్టిన హోల్ముకపాణులై యమ
స్థానలమంతినంతఁ దమ కగ్గలమై పెనుపొందనందఱు
శ్వానలు దిక్కులం దగులఁబెట్టిరి వహ్నిశిఖాకలాపముల్. 684

వ. అర్ధరాత్రసమయంబున. 685

క. దట్టించి లంక నవలము, ముట్టించి ప్లవంగవంశముఖ్యులు భయముం
బుట్టించి నంత్రికింకరుఁ, దిట్టించిరి సీత నేల తెచ్చెనటంచున్. 686

క. పొగ మిగుల నెల్లదిక్కుల, బుగబుగమను శిఖలు వెలుఁగఁ బోరిఁబోరి భయం
బుగ నోకమంటుగ జనము వెటవెఁ గూడని మేని వేల్పురతరప్రబలుడున్. 687

క. సీతాశోకాగ్నిపరి, స్ఫీతమగుచు లంకఁ జుట్టఁబెట్టె నగగ ఖ
ద్యోతనసమదయసమదము, మాతటిం యొయ్యనన నష్టమకుజమైనన్. 688

సీ. వడిరవుల్గ్రాని శిఖావళులు మీఱమి వాలవిపులవ్యజనముల విసరువారుఁ
దమరెక్కయాడు సౌధవితతి కాలిపూలఁగ నొండుగడలకు నెగయువారుఁ
గన్నులఁబొగచుట్టి కదలనేరకయున్న వారిఁ గన్గొని క్రేళ్ళువాఱువారుఁ
దమ్మెదిరించి యుద్ధమునర్చువారలఁ బట్టి మంటలలోనఁ బెట్టువారు
నింటివారలు బైటికి నేగుదేర, కుండగొండ్లములను బిగఁగొట్టువారుఁ
గొఱవులందండ త్రిప్పుచుఁ గొఱలువారు, నైరికపినాథు లుత్సాహమతిశయిల్ల. 689

క. ఆ లేడిమందిరము లొరగి, యా లేడిమందులు గడఁగుకొట్టములు నెక
వ్వోలెను సింధురములుఁ దగ్ధాలంబున మిగుల నద్భుతంబొనరించెన్. 790

వ. అత్యవసరంబున బ్రాఁచి బహుళార్చిశ్చేచ్చ యనేకవిధలోహదాహవిపరీతభానుండ
గుటఁ జిత్రభానునామధేయంబును రాక్షసపురప్రారంభంబున శుక్రసమాహ్వయంబును
సార్థకంబులు గావించుకొనియె నప్పావకుని యరుణరుచి జ్వాలాజాలాభిషిక్త
మహోదధిపానస్ఫులస్థాపవప్రకల్పితసౌధంబులు కరఁగి నీరై ప్రవహించినచందంబు
న గమలాకరత బ్రజలంబులం బ్రాణపరిక్షీణంబులై తేలియుండ జరత్కమఠపాఠీనం
బులు వారకులు వైతరణీమూఁతలనొందు ప్రకారంబును గాన్పించె నాయుధాగా
రంబుల మంటలు వెడలుటం వింతగాకయుండె రథంబులు ధూమధ్వజాభిరామంబు
లయ్యె నయ్యెడ. 791

ఉ. రావణువారలెల్ల సమరం బొనరింపఁగ నోర్వలేక ధూ
మావృతనేత్రులై గతభయంబు విభీషణునాలయంబునం
బ్రోవులుగట్టి యగ్నిభయముం దమఁ బొందమి నిల్చి రార్యసం
భావితుఁ డీతఁ డంచు బహుభంగుల నాతనిఁ బ్రస్తుతించుచున్. 792

క. భూతభయకరలీలన్, ద్యూతశిఖాజాతహాస్యభుగ్గాయణసం
పాతమున లంక భస్మీభూతమగుచు దైన్యసమితి పొగిలెడునెడన్. 793

క. సౌధంబులు త్వరఁ గ్రాఁగ, రోధంబులు గాలె నని సరోజహితునకున్
బోధించుపగిది నసి రోధంబులఁ జక్రవాక రుతములు సెల్లెన్ 794

క. బలులంకాదహనంబునఁ, గలిగిన ధూమమున నభము కాటుకవారెం
దెలిమిన్నేటిజలంబులఁ, బోలఁచి రమములనఁగ(?) దెలుపు తూర్పునయ్యెన్. 795

క. తమజాతికెల్ల సంతాపము లుపశమములు పొరయుట చర్చించి విహం
గముల పిసుర్కొంచు నపేక్షము లవవస్త్ర(?)న తరుణసముదయమయ్యెన్. 796

చ. అపు డరుణోదయంబు వెలి … లమ్రింగి తూ
రుప్రదేశఁ జంద్రాళి … దుమయం బగు … బులం
గపు లవిపుత్రముఖ్యులు సుఖంబునఁ గావ్యము లెల్ల విచ్చి భూ
మిపతుల రామలక్ష్మణుల మేలుఁ జేర భజించిరంతటన్. 797

సీ. శతమఖజిష్ణుహాస్త్రములఁ జచ్చియు వానరులెల్లఁ గ్రమ్మఱన్
బ్రతికి పురంబు గాల్చి సమరంబొనరింపఁగ నుత్సహించి ర
ప్రతిహతులింక వీరల దురంబున గెల్చుట యెట్టులంచు విం
శతిభుజుఁ డేకతంబున విచార మొనర్చుచుఁ గుందుచుండఁగన్. 798

క. తేఁపరులై దానవులు న,తింపఁ గరిఘటాభటాశ్వపృథురథములు తూలై
కంపనముఖ్యులు సమరా, కంపనగతి నడచి రుతన్నకల్పస్ఫూర్ణన్. 699

క. కుంభనికుంభులు భీకర, కుంభీనసయుగ్మగతి మిగులరోఁజుచు ది
క్కుంభినిభులపుడు వెడలిరి, కుంభినిఁ గ్రక్కదల శౌర్యకుంభితు లనికిన్. 700

క. క్రోధనుఁడుఁ బ్రజంఘుండును, గ్రోధములఁ బ్రజంఘులగుచు ఘోరాకృతులై
యోధనముఖులు వెడలిరా, యోధనమునకు సమధికరోష్టి వెలయన్. 701

క. ఆక్షణమున వడిఁ దివిర, సిత్తునికాద్యూర్ధ్వప్రసిద్ధకరులు యూ
పాక్షమకరాక్షు లతిభీ, మాక్షులగుచు ననికి శోణితాక్షసహితులై. 702

క. హుంకారము లధికధను, ష్టంకారములుం బ్రమోదసాధనభేరీ
ఝాంకారములుం జెలఁగ స,హాంకారత ననికి వెడలి రసురులు వడిమన్. 703

క. ఇట్లు పురివెడలి సేనం, జెట్లు గడంగుటయుఁ దడవుసేయక యట్లుం
జెట్లువిసరి యాహితులఁ గపి, కోట్లుం దలపడినఁ బోరు ఘోరం బయ్యెన్. 704

వ. అయ్యుభయసేనాపదాహతి సముద్భూత ధరారేణుపటలంబు నభంబున ఘనంబగుట
యును విద్యుల్లతయుం బాణంబు లంబును వసుంధరాభాగంబు కబంధమయంబు నయ్యె
నంత. 705

సీ. ప్లవగశిలాహతిఁ బ్రాణము ల్విడిచియుఁ గైతవృత్తిఁ దనవారి నట్టి యసుర
రక్షోవిదారిత వక్షకవాటులై పడియుఁ బైఁ బడఁ జూచుసడిత నంబుఁ
గీశ-ఖరముఖకీలాలధారలఁ దడిసియు జడియని దండిమనము
వానరమానశ సారసమమున నునిఁగియు మొనసి మొఱపెదవము
ప్రాణముల నాసచేయని బటుత్వమును, దుశ్శకునముల వెఱవని దుడుకుఁదనముఁ
జూడఁ ఖరావలద్దలు లారఁ జిక్కొనఁగ, భోరిరి కపి ప్రముఖులు మాసభోజనులు 706

మ. నగముల్ త్రొగ్గగము లరుహిఁ బ్రముఖు సుధాంశకృత్రములన్నియుఁ
న్నగముల్ నక్రలుగాఁగ రక్కసులు బాణవ్రాతముల్ చిత్రం
బుగఁ గీలాలకపీశవాహినుల వీథత్యాహవం బొప్పఁ బో
రెంగముల్గాఁ జెలంగఁ గంపనుఁడు గుంభుండుం బ్రజంఘాసులన్. 707

క. వాహనములు మెఱయ రుడా, వాహులై సైనరయోధవరు లలర నస్వ
గ్వాహినులమూనఁగ మగ్గుట, వాహినుల నలఁచు యావనసముతోనన్. 708

వ. అంగదుండు తొడరి. 709

శా. సుగ్రీవుం డయి చూచి కంపనుపయిన్ హుంకారమేపార భా
స్వద్గ్రావంబు నిగిడ్చి తన్ని హతి యూర్చం దన్ని కొంచున్న సం
చద్గ్రైవేయకచారుకంధరమిలాచక్రంబుపైఁ గూల న
ద్దుర్గ్రావంబున వైచె దానవులు హాహాకారముల్సేయఁగన్ 710

వ. శిలాపాతంబున మూర్ఛితుం డై పర్వతాఘాతంబున. 711

క. కంపనుఁడు పడినఁ గ్రోధనుఁ, డంపజడిన భంగి నిండ నంగదుఁ గడిమిం
జంపుదునని రోసమున నిలింపులు గుంపులయి దివినిలిచి భయమందన్. 712

క. మూఁడు శరంబు లురంబునఁ, గాఁడించి యుష్వ్రయము ముఖంబున నేయు
న్వాఁడి శరంబుల నతనికిఁ, దోఁడుపడి ప్రజంఘుఁ డంగదుం దలఁకించెన్. 713

ఉ. మూఁడుఁ బదాఱు నాఱు బదిమూఁ డిరుమూఁడుఁ బదేను వీఁడు నీ
రేడు నిశాతబాణముల నేసి మదించిన నంగదుండు దూఁ
గాడియు నీడఁబోవక మహోగ్రమహాప్రవృత్తి నగంబు వైచి చ
క్కాడె ప్రజంఘుఁ గ్రుస్తనఁ గంపనమార్గముఁ గ్రేణిసేయఁగన్ 714

వ. అదిగని క్రోధనుండు జంభాంతకపౌత్రుండగు ప్రజంఘుం దలపడియె, యూపాక్షశోణితాక్షులు మైందద్వివిదులను కుంభనికుంభులు సుగ్రీవపవనతనయులను మకరాక్షుండు పుండరీకాక్షుండగు లక్ష్మణాగ్రజుం దలపడుటయుఁ దక్కినరక్కసులు నయ్యాయి వనచరులం దాఁకిన 715

క. కుంభములు పగిలి శోణిత, సుంభితగాత్రములఁ గాలికొండలభంగిన్
గంభీరవేదిపటునద, కుంభిసుతులుగూలెఁ బ్రధనకుంభినిఁ దఱచై 716

గీ. అంతమీఁటి కంపనాంతకుం డంగదుఁ, డహితమార్గణంబు లన్నిఁ జెదిచి
తోఁకపొడకఁ జుట్టి దుమ్ములునలఁగంగఁ, జెండివిసరెఁ గ్రోధనుండు గూలె. 717

క. ద్వివిదుండు శోణితాక్షుఁడు, విశిఖశరములేయ వాని విరియించి విరో
ధివరూథిని తలఁకఁగవై, చెవవాటాగ్రేసరుండు శిలఁ దలవగులన్. 718

సీ. క్రుద్ధుఁడై యుద్ధసన్నద్ధుఁడై శోణితాక్షునితోడి యాతఁ డిషువితతంబు
నాటింప వాని ఖండంబులు గాఁజేసి సాలంబుచే వనచరవిభుండు
వేఁడియు మైందుపై భిందిపాలమ్ములఁ బరిఘముద్గరములఁ బఱపి యార్వ
ద్వివిదుని సహజుఁ డుద్వృత్తి సర్వత్తకంబు ల్పటుమహీరుహములు వైచి యేచి
వానిఁ బెఁచిపట్టి వక్షంబుఁ బిడికిటఁ, బిట్టుఁబొడిచి కాలమెట్టి పిడుగ
శోణితము స్రవింపఁ బ్రాణంబు విడిచెయూ, పాక్షుఁ డక్షీగతుల యతులలర. 719

క. తరుచరరక్షోధీశ్వరు, లరిభీములు శఖశిలీముఖాయుధులు పర
స్పరవిజయార్థులు పోరిరి, కరముం భోజాప్తకుంభకర్ణతనూజుల్. 720

క. ఒండొరులమీఁ ఱువేఁడుకఁ, గొండుక క్రియఁ గండు మిగిలి ఘోరాహవము
ద్వంద్వులయి యాచరించుచు, నఁడ మహాశ్చర్య ముభయయోధులకయ్యెన్. 721

ఉ. అజ్జిమొదం దలంబునఁ బ్రభాకరన దనుఁ దశ్వకర్ణను
స్నెట్టఁ బట్టి యేయు శరనీరుహాముం గదఁ బిండి చేసి యా
పట్టునఁ గుంభకర్ణజుఁ డపారశిలీముఖపఙ్క్తి నింపఁ బె
న్గట్టుఁ బెకల్చి మస్తకముఁ గట్టుటకం బగులంగ నేయుడున్. 722

గీ కుంభకర్ణుఁబోని కుంభునిఁ గుంభిని, జంభు మున్న పాకశాసనుండు
నోలెఁ గూల్చి నను ను బోరన సుగ్రీవుఁ, బొగడి రెల్లకపులు భూమిపులును. 723

ఉ. అంత నికుంభుఁ డంతకుక్రియ స్థానమంతు నెదిర్చి మోమునస్
క్రాంతము గాఁగ మార్గణచయంబు రయంబున రొప్పి వెండియుం
గుంతపరశ్వథ్రముద్రఘణకోటులునించుచు వగ్ల బిందు లా
వంతయు లెక్కసేయని కులాద్రిక్రియం గపినాథుఁ డుబ్బుచున్. 724

క. పవన జవుఁడు నవ్వుచు దు, ర్భవసరి భుజాంతరంబు సాలంబున వి
ట్టు విదారింప నికుంభుఁడు, పవనహతిం గూలు తరువు భంగిం దూలెన్. 725

గీ. కృష్ణవర్త్మునిఁ గవియు మక్షికము భంగి, నప్రుడు ఖరనందనుఁడు మకరాక్షుఁ డేది
యతులసునిశితనారాచవితతి. బఱపె, రాముమీఁద విరోధివిరాముమీఁద 726

వ నఱపి దుర్మదంబున. 727

చ. ఇపుడు డీక నెందుఁ బోయె దవనీశ్వర చిక్కితి వస్మదీయచం
డపటుశరాగ్ని కడ్డము వడ న్నర లోపరు మర్త్యులెంత నా
నృపుఁడు గుణంబు మీఁటి రజనీచరు గుండెలు మున్న నీరొన
ర్చి పిదప వాని కిట్లని వచించె లయోగ్రఘునాథుశార్ఙ్గభటికిన్. 728

శా. తాతం జంపిన యిన్నినాళులకుఁ గ్రోధస్ఫూర్తి నేతెంచి దు
ర్నీతుల్ ప్రేలితి బంటు వౌదిక భయార్తిం బోయి నీతాతము
త్రాతం జొచ్చినఁ జావు దప్పునె వృథాదర్పంబు లిట్లేటికిన్
న్నాతోఁ బోరఁగ వచ్చితంచు విసరెన్ నానాప్రచండాస్త్రముల్. 729

క. విసరుఁడు శాతిమఁ డాశర, విసరంబుల కోర్చుటధిక విస్మయము దివా
కములకుఁ గావించె నపుడు, కసరు మిగుల ఖరసుతుండు కాస్త్రశకలికన్. 730

చ. పది నిశితాశుగంబులు నృపాలశిఖామణి సేయు రాముఁడుం
బదిశరము ల్విగిడ్చి పరబాణముల న్విదళింప నొండియుం
గదఁ గొని రక్కసుండు సరగం జనుదెంచిన నించుకేనియుం
బ్రిదులఁగనీక శక్తిఁ గడపె న్మకరాక్షుని శోణితాక్షుఁడన్. 731

వ. మకరాక్షుం గూల్చుటయుం దక్కినరక్కసులు. 732

క. తఱిమగఁ బెరిఁగెను భీతి, న్వెఱిఁగి పురము చొచ్చి దనుజవిభుఁ గన్గొని యుం
డఱుదొర లీల్గుట యాతని, కెఱిఁగించిన నల్కపడి విహీనస్వాంతుఁడై. 733

వ. అగ్రభాగవర్తియగు నగ్రనందనుం గనుంగొని. 734

చ. తనయ మహేంద్రుఁ గెల్చి విదితంబుగ నొందినవాఁడ వింద్రజి
ద్ఘనతరనామధేయము జగంబున నీవ మగండ వట్టి నీ
వనయముఁ జేర్చి శత్రునివహంబులనోర్చి కరంబుఁ దండ్రి నె
మ్మనమునఁ బుట్టినట్టి దగమాన్పవు నీకిది వీరధర్మమే. 735

క. విస్ఫారంబు లజాండస్ఫురిస్ఫోటన మాచరింప రిపుల హరింపం
బ్రస్ఫురితధనుర్ధర బాహాస్ఫాలన మాచరించి యరుగు మనవుడున్. 736

ఉ. తామసవృత్తి దోఁపఁ దనతండ్రి పంచిన నింద్రజిత్తు సం
గ్రామమొనర్చువేడ్క బలగర్వితుఁ డెంతయు నేకతంబునన్
హోమ మొనర్చి యందు దనయొందిన కృత్తి సహాయమొప్పఁగా
నామన దాడివెట్టెఁ జతురంగసమేతముగా నుదగ్రతన్. 737

వ. ఉత్తరద్వారంబున దండువెడలి శస్త్రాసహితంబులై దారుణంబుగా నెదుర్కొను మారుతంబులకు శివారుతంబులకుఁ దలంకక నడిచి వనచరబలంబుం గనుంగొని నిజబలంబునకుఁ జేయివీచుటయును. 738

క. పూనికఁ దనుశరకోటుల, నూనముగా విసరికొనుచు యుద్ధముసేయు
న్వానరతుస్సేనా, శాసనములు రక్తవర్షకలితము లయ్యెన్. 739

క. అంతట నధికాగ్రహుఁడై, యంతకనిభుఁ డింద్రజిత్తుఁ డద్భుతగతితో
నంతర్ధానుఁడై నభ, మంతయుఁ దాన యయి మిగులనార్పులు సెలఁగన్. 740

చ. వితతగుణధ్వనిస్తనిత వీరఘనుం డిటు మిన్నుఁ బ్రాఁకి ఘో
రతమిగ మానిహించి సమరస్థలమంబకవృష్టి భూతస
మ్మతరుధిరప్రవాహమున మానకముంపఁ దరింపలేక దు
స్స్థితిఁ దమకూర్పు వుచ్చుటకుఁ దీరక వానరు లార్తనాకులై. 741

క. ఘల్లనఁడి చూచుచుండ రణోల్లాసము మెఱయ మఱియు నుగ్రాస్త్రములం
జెల్లాచెదరై పోవఁగ, నెల్లయెడలఁ దాన యై కపీంద్రుల నేయున్. 742

చ. దనుజుల కుబ్బు మీఱఁగ శతక్రతుజిత్ప్రథితాంబకంబుల
న్ననిఁ గిన సేనఁ గాంచి రఘుముఖ్యుఁ డధిజ్యశరాసనుం డమో
ఘనిశితసాయకాను లలుకం బఱఁగించి విరోధిబాణఖం
డన మొనరించె భండనమునం బిశితాశుల రూపుమాపుచున్. 743

గీ. రఘుకులశిఖామణి భయంకర ప్రచండ, దనుజశరకోటి కపికోటిఁ దాఁకకుండ
నుమశరంబుల మరలించుచుండె నింతె, కాని దానవుఁ డున్నెడఁ గానఁడయ్యె. 744

మ. దనుజుం డున్నెడ గానకున్నెడఁ బయోదస్ఫూర్తి నాకాశమె
ల్లను నీరంధ్రము గాఁగ నెంతయు రణోల్లాసంబు మీఱన్ దశా
ననపుత్రాగ్రణి వెండియుం బెరిఁగి నానాఘోరఘోరాస్త్రసం
తతి నిగుడ్ప రఘునాయకుండు కనలం గ జాఱు రంజిల్లఁగన్. 745

చ. గుమిపడి సుప్రయోగవిశిఖుం డితఁ డంచు సుర ల్నుతింప దే
వములు కనొంద దశరథక్షితిభృత్తనయాగ్రజుండు శా
ర్ఙ్గ మినుమడింప భీకరమహాస్త్రము వాంగిరసప్రశస్తము
ద్యుతి మెఱయ వారిఁ గూర్చి రిపుఁ గూర్చి కడుం దెగలాగి యేయుఁడున్. 746

క. దిగ్ధ మొనరించె నధికవి,దగ్ధుఁడు గా నక్కుదంబడహనము పేర్మిన్
స్నిగ్ధాగ్రణసాంద్రశరా, పృగ్ధారాపిహితమూర్తిఁ గన్నట్టికృతిన్. 747

క. కృత్తిమపు దివ్యధనుఃబున, మిత్తిగొనిన శాంబరీకమిశ్రప మడఁగున్
మత్తుఁ డగు నింద్రజిత్తుఁడు, చిత్తము జెడియుం డోఁచెఁ గపుల చిత్తములలరన్. 748

క. మరుదుపకారపరాయణ, మరుదాదేశముగ రాముమహితాంతుం డాం
గిరసాస్త్ర మేసి కృత్తి, బరిమార్చ నంత బరులు పడియు వెఱవమిన్. 749

చ. తదరథ మెందు నప్రతిహతంబయి వర్తిలుచుండ వాలినం
దనరవిపుత్రమారుతసుతద్వివిదముఖాత్మభవాత్మభూకుమా
రనలసుషేణముఖ్యులు ధరాధరభూమిరుహోత్కరాలము
ల్బరగున నింపఁ బిండిగ రజంబుగఁ జూర్ణము గాఁగ నేయుచున్. 750

క. ఉన్ముఖుఁడు గాక యాహవ, మన్ముఖ్యుల నేచుచుంచి మాయాప్రౌఢిం
గన్మొఱఁగి యింద్రజిత్తుఁడు, సన్మర్త్యుఁడు తొలఁగి చనియె సమరంబునకున్. 751

వ. చని హుతాశనోపాయుండై. 752

ఉ. పాతకవృత్తితోఁడ ననపాయత హోమము సెల్ల శాంబరీ
సీతసమర్చి సంగరము చెంతకు వేఁ గొనివచ్చి వానర
వ్రాతము చూచుచుండఁ దల వ్రక్కలు సేసె నిశాతహేతి దుః
ఖాతిశయంబున న్రఘువరాయని యేడ్చుచు నేల వ్రాలఁగన్. 753

క. మాయాసీతం గపటో,పాయంబున నిట్లు చంపి ప్లవగబలము లా
హా యని వగ నొందఁగ నస,హాయుఁ డయి నికుంభిలకు రయంబున నరిగెన్. 754

వ. అరిగి స్థండిలాసీనుండై. 755

క. రిపువంశభయంకరము, స్స్వపక్షశుభద మగు నాభిచారికహోమం
బపరిమితక్రోధహృదయుఁ, డుపక్రమించి యతఁ డత్యభిశోత్సాహమునన్ 756

వ. మధురమధుర మదిరాసవ సర్షప విశేషాసృఙ్మాంసంబులవలనను దధ్యాజ్య
తైలాద్యాహుతిబహుళంబు వలనను దేవముఖు సుముఖుం గావించుచుండునంతఁ గల
హాముఖంబున. 757

ఉ. క్ష్మాసుత నిశ్చయంబుగ నిశాచరశాతకృపాణధారచే
తానుత నొందె నింకఁ గలహం బొనరింపఁగ నేటి కంచుఁ దా
రానుతముఖ్యు లున్నయెడ రాఘవులం గని విన్నవించె ఘో
రానుగకృత్య మంతఁ బవనాత్మజుఁ డాత్మ విచార మందుచున్. 758

క. అశ్రుకలితాననయు నై,న్యాశ్రయహృదయయును నై ధరాత్మభవ విశే
షశ్రమమున నేడ్వ నసంశ్రశ్రితుఁ డదయుఁ డయి చంపి పడవైచె ననన్. 759

క. విని వినివాతమతు లై యి,ట్లని రని పని దీఱెఁ గటకటా విధిచెయిదిం
దనతను వభివినుతసతీ, జనజనకజ త్రుంగనే నిశాచరుచేతన్. 760

గీ. అనుచు వతిపయ సద్ధరాత్మజఁ దలపోసి, వనరి వనరి యొకట వసుధఁ గొరగి
రధికవాతవిపతితాశ్వకర్ణకతరుగ, భంగి గాఁగఁ బ్లవగబలము లడల. 761

వ. మృతులచందమున మూర్ఛితులయి మహీతలంబునం బడి రంత నొంతవడికిఁ దెలిసి
రామచంద్రుండు ప్రేమాతిరేకంబునం బ్రేయసిం బేర్కొని. 762

చ. విధిఁ బతిఁ బాసి శోకమున వేఁగియు నెన్నఁటికైన భర్తసం
న్నిధిఁ బడయంగఁ గాంతునొకొ నేనని ప్రాణముఁ జిక్కఁబట్టి వా
ర్నిధి నసురాధివాసమున నింద్యచరిత్రవు గాకయున్న దో
షధరుఁడు నిన్వధించెను కుజాత ప్రభాత కజాతలోచనా. 763

క. నను మాయలేడిఁ గొని తె,మ్మని పనిచిన నాఁటఁగోలె నతివ భవద్ద
ర్శనమెన్నఁ డగునొకో నా,కని తలఁచెద నత్తలంపు వ్యర్థంబయ్యెన్. 764

వ. కాక నీకోడిన లోకం బగుంగాక యన్యథాత్వం బగునే యని నిజచరణసమీపం
బునం బలవించుచున్న సుమిత్రానందనుం గనుంగొనుచు దుఃఖాతిరేకంబున వడలు
చుండ నఖిలవానరులు బాష్పాకులలోచనులై చిత్రరూపంబులం జిత్రరూపంబులై
చేష్టలు దక్కి యుండిరంత నేతెంచి. 765

ఉ. భీతివిదూరచిత్తుఁడు విభీషణుఁ డెంతయు భక్తినమ్రుఁడై
ఖేతులు మోడ్చి యిట్లని వచించె మహీధవ భూతధారిణీ
జాతకుఁ జావు గల్గుట పృథాస్థితి దుఃఖము దక్కు మాఖిలం
డీతెఱఁ గాచరించెఁ గపటేచ్ఛుఁడు నెమ్మది వ్రేఁకఁ బెట్టఁగన్. 766

వ. అంతి కాకాని నిశ్చయంబుగ జానకి వధింపుటలేదని నమ్ముంబలికి యెంచియు నసుర
కులవిభూషణుఁ డగు విభీషణుం డిట్లనియె. 777

క. ఉద్ధూమభయద మగునే, తద్ధోమము పూర్ణమగుడుఁ దజ్జనితమహో
యుద్ధోపకరణధరుఁడై, సిద్ధమతం డనికి వెడలి చెఁకినయేనిన్. 768

ఉ. చెప్పెడిదేమి బ్రహ్మకు నజేయుఁడు వాని నెదిర్చి చంపఁగా
నిప్పుడ లక్ష్మణుంబనుపు మీ వన రాముఁడు సంతసించి నీ
వప్పని నిర్వహింపు మనఁగా యన భక్తి నమస్కరించి పెం
పొప్పెడు దీవన ల్వడసి యుగ్రధనుశ్శరచాపహస్తుఁడై. 769

క. పవనజవతిరస్కరణముఁ, బవనజగధ మదయశిఖరి భానుపగిది నె
క్కి విభీషణుండు ముంగలఁ, గవిభీషణగృత్తి వెడలెఁ గలహంబునకున్. 770

క. కనకాచలనిభతనులం, జనపర్వతసదృశకర్కశశరీరులు గా
ఢనిబిడజీమూతతులిత, ఘనదేహులు కీశభల్లుకకులాధీశుల్. 771

మ. శారదమరాద్రిఁ బాదమునఁ దన్ని పగుల్పఁగ నోపువాఁడు దు
ర్వారరదంబునం బలసి రాఘవవంశవరేణ్యుఁ డెంతయున్
దూరము వోయి దైత్యపరిదుష్టవిహారమున న్నికుంభిలా
ద్వారముఁ జేరి శాత్రవభిరాచణచిత్తుని శక్రజిత్తునిన్. 772

ఉ. కని రిపుహోమకర్మము నఘాతము సేయఁదలంచి వానిని
ల్పిఁ చతురంగసైన్యములు పీనఁగుపెంటలుగాఁగ నుజ్జ్వల
త్పునిశితసాయకాలి నృపసూనుఁడు దా నిగిడించెఁ గ్రవ్యభు
గ్వ్రజహృద్యభూషణదళక్షతమధస్వాగుణాద్భుతాస్ఫటిన్. 773

ఉ. అంతకుమున్న వానరబలాంబుధి వాలతరంగకోటితో
ఱెంతయుఁ బొంగి దానవబలోద్ధవారేణువు విట్టు ముంచి బ

ర్వ్యంతరణంబుమీఁద నతివేలపరాక్రమశక్తి నొంచు నా
ద్వ్యంశము గాంచి ఘోర బడబానలతుల్యమహారథస్థుఁడై. 774

క. యుక్తాభిచారహోమ,వ్యక్తుఁ డగుచుఁ బంక్తిముఖసుతశ్రేష్ఠుండా
రక్తమయ నుండఁ గలహో,మ్యక్తుఁ డనై యిల్లు వెడలి హుంకారమునన్. 775

వ. మెఱుఁగుమెఱసి నచందంబునఁ గొఱవి గిరగిరఁ ద్రిప్పినప్రకారంబున ఝుంఝామారు
తంబు మూర్తీభవించినతెఱంగున దశదిశలం దానయై కడంగి. 776

శా. చాపం బింద్రధనుస్సుగా నెసఁగు పర్జన్యుండు గాఁ దాను ద
ద్వ్యాపాద్యత్త్వరుచుల్ తటిత్సమితిగా జ్యానాద సద్రథధ్వని
వ్యాపారంబుగ వారణస్థలవనాటారణ్యమున్ముంచె భీ
మాపాద్యంబకవృష్టిశోణితము తుల్యప్రక్రియం దాల్పఁగన్. 777

క. లెక్కయిడరాని ప్లవగుల, నొక్కొక్కని నగణితాంబకోత్కరములచే
నుక్కఱ మెఱయఁ గ్రుక్కించుట, యక్కజ మయ్యెం దివౌకసావలి కంతన్. 778

చ. కొగదుకుడంగ నిల్చి ప్రతివీరులెల్లఁ గలంచి యాడి శ
క్తిగరిమ లక్ష్మణుం బ్రమత్తతీవ్రశరంబుల నొవ్వ నేసి గం
ధగజమృగేంద్రభంగిఁ బంక్తిముఖనందనుఁ డంతయు వంచనామతి
న్మగుడఁగ నేగ హోమము సమాప్తముగా నొనరింపఁ బూనికన్. 779

తే. చని హోమంబు సమాప్తం, బొనరింపఁ దలంచి యాతఁ డున్న సుమిత్రా
తనయునకు విభీషణుఁ డిట్లనియెం గార్యదశ దెలియునట్లు నిపుణతన్. 780

క. అవశిష్టహోమకర్మము, నవనిం ఘటించి మగుడ నరుదెంచిన దు
ర్వ్యవసాయుఁ డీనిఁ జంపఁగ, నవశమగుం బోడు నిదియ యవసరము సుడున్. 781

క్రమ్మఁగఁ గోపమ్మున నాగ్రమ్ములగు శరమ్ముల నికరమ్ముల పఱపెన్
సమ్మెటవ్రేటులటుంచు నగమ్ముదపాతమ్ము లనుచు రావణి నొవ్వన్. 782

వ. వెండియు నండకాండంబు లొండొండ దండోద్దండంబులుగా నిగిడింప నింద్ర
జిత్తు మండిపడి. 783

క. అపగతహోమకలాపుఁడు, వ్యపగతనిజసైన్యభీకరాలాపుఁడు న
త్యపగతకోపుఁడునై బిట్టుపగతుపై నేగు నాతఁడు మహోగ్రుండై. 784

వ. విభీషణుండు దృగ్గోచరుం డగుటయు సహింపని కోపాతిరేకంబున. 785

క. కన్నకొడుకు నట్టిడ నాకన్నకొడుకు నీవు తగునా కరుణామతి నే
కన్న నను జంపఁబో నీ,కన్నను తెఱగుండు గలఁడె కానన్. 786

గీ. శరణుచేరి బంధునాశంబునకు నోడి, గట్టి దయయు నీతి గట్టిపెట్టి
వాఁడ వట్టినీవు వాని వెక్కడిపిన, తండ్రి వనుచు నతండు తత్క్షణంబ. 787

సీ. నవ్విభీషణవృత్తి నవ్విభీషణుఁ డిట్లు పల్కు దురాత్మ నీబాంధవంబు
చాలు పోనిక నోర్వఁజాలక బలవద్విరోధంబు గలదని రూఢభంగి
నీకు నీతండ్రికి నేనెంత యుక్తిచెప్పిన నీవుఁ గొల్వఁ బ్రియములేక
యభియాతిరీతి నాకభిభూతి యొనరించినందున మిమ్ముఁ బాయంగవలసె
నదియుఁగాక దుష్టమైనబంధుకోటి విసర్జనీయమండ్రు సజ్జనులు
నాఁటిమాటలాడ నేటికి నేఁటికి, మృత్యువశుఁడ వైతి నృపతిహంత 788

చ. అనవుఁడుఁ గోప మెక్కి నరలాంగలహంబున నగ్నియించు వా
రని విసఁ జాప మెక్కిడి జయానకము ల్మొగయంగఁ గ్రవ్యభు
గ్జనుఁడు త్రొక్కద్రొక్కిన భుజంగమపుంగవు చంద మొందినన్
దనుజులు పోక నిక్కి ప్రమదంబున మార్కొని రస్త్రవైఖరిన్. 789

క. మార్కొనుటయుఁ గపిబలము న్నెదుర్కొన నమ్ముగ్గలు రెండు దుర ఘోరించెం
బేర్కొని పెత్తురు పుడమిం, బేర్కొని భూమిచరఖచరభీషణము గాఁగన్. 790

వ. తత్సమయంబున విభిన్నరథాంగంబును విశీర్ణపుండరీకంబును వినష్టహరిప్రతాపంబును
విజృంభమాణరాక్షససంచారఘోరంబును విస్పష్టమానసర్వనక్షత్రప్రకాశంబును నై
సంధ్యాసమయంబునుంబోలె. 791

గీ. వరమరుత్సుతభుజపీఠి మరి దహార్క్య, శిఖివిస్ఫురితంబగు సింహమనఁగఁ
బొల్చుసౌమిత్రి శరవృష్టిఁ బొదివెఁ బంక్తి, కంధరసుతుండు కంధరక్రమము గాఁగ. 792

గీ. పొదివి చిక్కి తెంపుఁ బోయెదు నిలుమని, చులుకుమాటలాడి కలుకుటమ్ము
లాలునాలు వైవ నన్నిబాణంబులఁ, ద్రుంచె వాని నృపసుతుండు కనలి. 793

ఉ. త్రుంచి దురాత్మ నీశిరముఁ ద్రుంచెదఁ బ్రేలకు మంచు దైత్యుల
క్షించి ప్రమత్తశత్రువినికృత్తవరంబు శరంబు పింటు సం
ధించి బలంబునం దిగిచి తెంపున వానిమహోదరంబు భే
దించిన మృత్యుసంగతుఁ గతి స్మహి సాతఁడు ప్రాలెఁ జెచ్చెరన్. 794

క. తెలిసి నరాధుఁడు పులివై, యలసింహమభంబు పోవుభంగిఁ జనుటయుం
దలిసి నరేంద్రుఁడు వానిం, బలిసిన రక్కసులు హెచ్చుగఁ బడి పఱవంగన్. 795

శా. ఇంద్రాంతకాఖ్యనతుఁడు రఘుపుఁడు దోర్వీర్యంబు నిండారఁ జం
డక్రోధంబున వైరిభీకరధనుష్టంకార మేపార శా

శత్రూరాస్త్ర మొకండు దీర్ఘగతి నద్దైతేయుండేయ న్భయో
పక్రాంతాత్ముఁడు గాక దానవుఁడు ఘోరోద్యత్స్వసంరంభుఁడై. 796

క. దుర్ణయగతి నురగాస్త్రముఁ, బూర్ణక్రోధమున నేయఁ బొడవడఁచె గదో
దీర్ణగతి లక్ష్మణుం డాకర్ణాంతము గాఁగఁ దిగిచి గరుడాస్త్రమునన్. 797

క. గరుడాస్త్రనిహతంబై, యురగాస్త్రము పడిన వెచ్చనూర్చుచు దశకం
ధరనందనుఁడు దశరథవరనందను నేసె నలుక బ్రహ్మాస్త్రమునన్. 798

ఉ. ఏసిన నిందుకేసియుఁ జలింపనిచిత్రముతో సమంత్రముగా
జేసి తదస్త్రమా జమనిశేవధృతిం బ్రగిరింప భాస్వ
ద్భాసనబాణయుగ్మము రయంబునఁ బోరొనరించె దేవతా
త్రాసమొనర్చు నంత వసుధాస్థలిఁ గూలెఁ బరస్పరాహతిన్. 799

క. అవ్యాహతరీతి నవ్వు, ర్వవ్యాహ్యస్త్రముల దానవాధపుఁ డేయ
న్నవ్యాపపర్యాగతిఁ బ్రతి, దివ్యాస్త్రంబుల మరల్చె ధృతి నరపతియున్. 800

వ. ఇవ్విధంబున నన్యోన్యబాణవిదారణంబునుం బరస్పరశరచ్ఛేదనంబును మిథఃక్రోధ ద
ండంబును గావించుచు. 801

క. శారిం బోరి హరిహరి గిరిగిరి, కరికరి కంఠీరవంబుఁ గంఠీరవమున్
బెరసి కలహించుగతి నన్నరవర దనుజవరు లని యొనర్చిరి కడిమిన్. 802

గీ. కార్ముకాస్యులు ఖేటకకరవరసము, గస్త్రగదములుఁ బ్రత్యేకనాసమాన
భూరికరరుహ లసునస్ప్రుంగకసుఖ, లలుకఁ బోరిరి జంటబెబ్బులికరణి 803

వ. అద్దశరథనకకంధరనందనులు వశీమిత్రక తత్వంతావళియుగళంబు చందంబున మారు
పరిగ్రహోగ్రప్రత్యగ్రయుగ్మంబు ధర్మంబును బూర్వాపర సంధ్యాపయోద
యాస్పదయానలంబులం గ్రేణిసేయుచుండి గంతి లక్ష్మణుండును మండలీకృతకోదం
డుండై పరివేషమధ్యగుం డగు మధ్యందిన తిగ్మభానుండునుం బోలె శరకిరణసహ
స్రంబుల వేఁడిమిం జూపుచుండె నలింపని దైత్యాతిరేకంబున నింద్రజిత్తు భండనం
బుద్ధగతి నాగరిపు చుండె నద్భుత. 804

గీ. అసురమాంగ భ్రపటలంబు వసుమతీశ, నందనుఁడు హోమగాహతి డిందుపడుట
దనుజబాణాగ్ని గాంగపుత్రశరవృష్టి, నాశిపోవుట గని పొంగి రమరవరులు. 805

క. సారథి సౌమిత్రి శరా, సారంబున బ్రుంగఁ దానసారథి యగుచుం
దేరు మరలించి రాజకుమారఁ గుమారనిభుఁ బొదివె మార్గణవహ్నిన్. 806

వ. మఱియునుం బాలివోని విక్రమమునం బొదివి యాగావణి. 807

గీ. గంధవహనికుమారు కటకంబు వాలు, నైరుతు నారాచముల నేసి యార్చుటయును
గుఱుఱులంపటుఁ దహితురథ్యముల నేలఁ, గూలఁగా నేసె మెఱుఁగారు కోలఁ జేసి

వ. లక్ష్మణుండు తోడన వాని కోదండంబుఁ దుండెంబులు గావించుటయు నింద్రజిత్తు.

మ. విరథుండు న్వినికృత్తచాపుఁడును నిర్విణ్ణాంతరంగుండునై
సురసంఘంబులు పిచ్చలింపఁగ మహేష్వస్త్రముల్ ద్రుంచె భా
స్వత్కోదండ మొకండు పుచ్చికొని తచ్చాపంబు ఖండించిన
త్వరయుం బోరఁగ నొండు విల్లుగొనినం జక్కాడె నద్ధ్వమున్. 810

ఆ. విండులెన్ని యెక్కువెట్టిన విఱుచుచు, నుగ్గుఁ జూచి దైత్యుఁ డుక్కుదక్కి
యధికదుఃఖమగ్నుఁడై యిట్లని తలంచె, హృదయమునఁ బ్రమత్తుఁ డింద్రజిత్తు. 811

తే. శంబసదృశంబు లస్మత్కలంబములు గ,లంబముల పోలె నాటవు లక్ష్మణునకు
శంబసదృశంబు లగుచుఁ దదంబకములు, తనువు నొప్పించు నెంతయుఁ దనువులయ్యె.

ఉ. ఇంద్రు జయించి తద్విభవ మెల్ల హరించి విరించిచేత ము
న్నింద్రజినామ్నకంబు జగ మెల్ల నెఱుంగఁగ గాంచినట్టి దై
త్యేంద్రసుతుండ నన్నరుని జయించుట దుర్లభ మయ్యెఁ బ్రీతిన
య్యింద్రుని బ్రోచు వేషకనుపేంద్రుఁడు మానవమూర్తి యయ్యెనో. 813

క. అని తగచి మతియుఁ దన యేసినశక్తి ప్రముఖములు నశించిన లజ్జా
వనతాననుఁడై లక్ష్మణు, నని బాహాబాహిఁ బెనఁగ నాలోచించెన్. 814

క. ఈరీతిఁ దలఁచి దనుజుఁడు, కోఱలు వెఱిచిన మహోరగునికైవడి వి
స్తారాస్యంబునఁ బ్రతి, వీరు నిమురుచుటయు నెదిరి విరథాగ్రహుఁడై. 815

చ. అనుడు గ్రకదత్తమగు నస్త్రము దారి నమర్చి పేర్చి సు
స్థిరభుజశక్తి లక్ష్మణుఁడు శీఘ్రగతిం బరఁగింప గుండల
స్ఫురితము దైత్యమూర్ధము వసుంధరఁ ద్రెళ్లె మహోగ్రగాహతో
ద్ధురమురుదుర్విభృచ్ఛిఖరితోయమున న్మహి సంచలింపఁగన్. 816

క. తలఁకుడుగ నింద్రజిత్తుని, తల కుండలకర్ణశోభితం బగుచు మహీ
తలమున దిగఁద్రుంగ నమ్మోన్న, తలవడిసం గపుల కతిముదం బొసరించెన్. 817

వ. తత్సమయంబున. 818

శా. ఖాసారంబులు నిర్మలోదకములై కన్పట్టె లోకంబు శో
భాసారంబయి తెల్విఁ దాల్చె దిశలు వ్యాపిల్లె నంతేనియు
న్నాసారంబ్రథఫలీకృతాగ్రసుగంధస్వాకమందార సూ
నాసారంబులు పెల్లు గ్రమ్మె సురవేశ్యాలాస్యముల్ మీఱఁగన్. 819

క. సురదుందుభిరవములు వానరుల జయజయధ్వనులు పెనంబడ ధరణీ
వరుఁ డబ్ధి నీఁదిపారము, చేరుఁ గైకొన్నవాని విధమున నలరెన్. 820

వ. మహానందంబున నిజయోధవీరపరివృతుండై కుంభిలాద్వారంబు వెడలి వచ్చు నవస
రంబున. 821

సీ. మలయధరాధరోజ్జ్వలహారిచందనప్రథ్వీరుహంబులతోఁ బెనఁగులాడి
గంభీరతరవిశాలాంభోనిధితరంగశీకరంబులతోడఁ జెలిమిచేసి
మల్లికాజాతిచంపకకురవకకుసుమోపవనంబులను బూలబంతులాడి
భాస్వదభ్రధునీపకస్వాంతకాంతస్వర్ణాంబుజాతముల నుయ్యాలలూఁగి
నందనంబున మందయానంబు నేర్చి, చైత్రరథమునఁ జైత్రుతో సరసమాడి
నట్టిమరుదంకురము హర్షమావహించె, భాసితులకు మరుత్సుమిత్రాసుతులకు. 822

వ. పిదప నమ్మహావీరుం డగులక్ష్మణకుమారుండు విజయవార్తాశ్రవణకుతూహలాయత్త
చిత్తుండగు రామచంద్రుకడ కనతిదూరంబునఁ గపిరథావతీర్ణుండై. 823

క. రూఢధృతి నేగి వినయారూఢశి నగ్రజుని చరణతోయజముల కా
రూఢప్రౌఢిమ మ్రొక్కుడు, గాఢాదరతత్పరమునఁ గౌఁగిటఁ జేర్చెన్. 824

క. స్నేహమి కుఱలొత్తఁగా నుపగూహనసౌఖ్యంబు నొంది కొనియాడె మహా
సాహసు దానవవీరు ఘనాహవమునఁ జంపినాఁడ వనుచు నుతిసేయన్. 825

క. దేవాసురవరు లొక్కటి, యైవచ్చినఁ జిక్కఁ డమ్మహామాయికుని
నీవు వధించిన నస్మద్భావం బానందపూరమగ్నం బయ్యెన్. 826

వ. అని వెండియు ననేక మధురవచనముల నగ్గించుచు దారుణవిపక్షబాణక్షతశతం బగు
సహోదరుదేహంబు నిమురుచు నిట్లనియె. 827

క. నీ వింద్రజిత్తుఁ గూల్చితి, కావున నే నెల్లభంగి ఖండింతు దశ
గ్రీవుని దురమున మఱి సుగ్రీవాదులు చూచి మిగులఁ గీర్తింపంగన్. 828

వ. అని తదనంతరంబున. 829

ఉ. సన్నుతు లొప్ప మారుతిఁ బ్రశంస యొనర్చి విభీషణుం గడు
సన్మాననమాటలం దనిపి మర్కటకోటి బహూకరించి ధై
ర్యోన్నతి రావణుం దునుమ నున్న యెడం దదనీక మెంతయుం
జెన్నువహించెఁ బున్నమ నిశిన్ శశిఁ గన్నపయోధితోయమై. 830

క. అట దశముఖుండు భయదోత్కటసంగరమున సుతుండు గడతేఱుట నె
త్తుటఁ దేఱుట శేషవిముఖభటులవలనఁ దెలిసి వికలభావుం డగుచున్. 831

క. పెదవులు దడిపికొనుచు గద్గదికం బడినోళ్ళు దెఱచి కరిచాగమున
స్మృదిచెదర నేడ్చె నపుడి,ర్వ్యాదికగముల దశశిగములు బొంగుకొని వగన్. 832

వ. బ్రహ్మాండకోటిపరిస్ఫోటనాదంబున నేడ్చి నమాయం దలంచి. 833

క. పురి నీ వున్నయపుడు సుగ,నరులకు నేవెఱపుగానిపాడుదను గంటే
పురి నీవు లేమి నియ్యెడ, దలకు వెఱవంగవలసె నాపం గొదుకన్. 834

క. మతినారయ నేఁటికి వసు,మతి యుపశమాగ మయ్యె మాసుగచేఁకన్
సుత నీపకట యిది విని,శ్చిత మేని న్నాకుఁ గావు సిద్ధ మరులచేన్. 835

క. మాలల నొదిగి తిరుగుడి, కావులకు లగ్గాల భగముపడుకొన్న రయంబుం
జాలబలుల పై ఆసిరి నీ, వాలంబున నట్లుపడిరి యుతన కుశాత్రా. 836

సీ. గరుడగంధర్వకిన్నరయక్షుముసపత్తి గొందిపోవుటలు నీకోడికాదె
దుర్వారయుమహాగ్నివాహిని పాలుట నీ కలిగిపడియగాదె
తఱముగా నెదిరించు దానవగుల్మము ల్బలన మొంగుట నీకు జడిసికాదె
యవ్యాహతవిరోధి దివ్యాంబరంబులు విఱిగిపోవుట నీకు వెఱచికాదె
యధికభీకరకీశబలాంబురాశి, కదలి సుళ్ళువడుట నీకుఁ దలఁకికాదె
యట్టిశూరాగ్రగణ్యుఁడ వరయఁ జేత, వ్యథుఁడ వైనాఁడ విది విధికృతముగాదె. 837

వ. అని వెండియు. 838

ఉ. దాయను గాను బల్కఁ దగదా యన నాపయి నీకుఁ బ్రేమలే
దాయను దల్లిఁ బిల్వవుగదా యను బంత మిడేల చేరరా
దాయను సుంత జాలి వలదా యను వైరితనూనపాత్రపారా
దాయను నాకు దిక్కు గలదాయను బంధుసుమిత్రవరా యనున్. 839

ఉ. రాయను నింత పట్టెఁ గదరా యను నెవ్వట కేగితో వమా
రాయన నల్కచెయ్యవుర రాయను మానవు లింత యింతవా
రాయను నాకుఁ దోడుగలరా యను మాయలు మాయమాయెఁ బో
రాయను వైరులం జిరుమరాయను నూరక చూతురా యనున్. 840

క. వెండియు నిట్లన నోర్వనయుండ విరోధివనపీతహోత్రుండ వగుచు
న్నండి యదంపడి యెవ్వ,డుండను నీగమన మెటులపోయితె కండ్రీ. 841

వ. అనిన యయ్యంగదుని పరిదేవనాలోకంబుపై దడ కెట్టి బయిల్చట సొమ్మయిన
దుండిది ఓరంబుల కొఱంగు లగ్గడించుచుఁ బ్రవ్వఱఁ దెలినొందుచు నవిశవావ్వ
లిందుపాపిష్కలసుండై నందనవరణవార్తాకర్ణనంబున స్నానంబు గావించినవాని
చందంబు నొందె నయ్యెదన వారిదోదరోద్భూతశోకశరసహాస్రాలాపంబులు నెగసి

ఘనరథమధ్యవేళాసముద్భాసితఘనఘనాఘనతద్ధ్వానంబుల ననుకరించుచుండు దశ
ముఖుండు రోషారుణముఖుండై. 842

క. సీత వధించెద నీసతి, చేతంగాదే మదీయసేనాబంధు
జ్ఞాతు లడంగుటని మహో,ద్ధతము దీపంబు నార్పవచ్చిన కరణిన్. 843

క. ఆలి వెదకన్న నన్నుడి, యాలింపక వాలు వెఱికి యలుకం బుడమిన్ బ్రో
యాలి యనంగుంగూంతుం గ్ర,వ్యాళి వధించెద నటంచు నసురపతి చనన్. 844

చ. అప్పుడు సుపార్శ్వుఁ డిద్ధమతి యయ్యెడ నడ్డము వోయి దశాస్య మానినిం
గృపణ వధింపఁ బాడి మది కీడగుఁ గోఁతులకోడి గోఁతి ని
ట్లపరిమితాగ్రహంబున మహోన్నతి వేసిన నవ్వ రెట్లు స
త్కృప యొకయింతయు న్వలవదే మది రాక్షసవంశవర్ధనా. 845

క. పాపులు నవ్వఁ దగఁజెడి మన, పాపమునకుం జొనిపి పొడుతునటె సమమున
వ్యాపులఁ దగురీతి నెఱతురు, పాపముగలిగి మూలముసలిఁ జంపుట గాదే. 846

వ. అని యవసరోచితవాక్యోపన్యాసంబున జనకతనయావధోద్యోగంబు నివారించు
టయును. 847

శా. శోకక్రోధతమోవృతాస్యుఁడు దశాస్యుం డాహవాపేక్షన
స్తోకక్షిప్రతురంగయోగ్యము ననుస్తోమప్రదీప్తంబును
ట్టాకోటిధ్వజకల్పితంబు నగు నుంచె న్నయ్యందనారూఢుఁడై
కాకోలూకముఖోగ్రపక్షిపతనాకంపధ్వజస్తోముఁడై. 848

క. మత్తులగు పురోహితులో, ద్వృత్తులు పాత్రిహితభటసమృద్ధులు రాఁగన్
ద్వృత్తి నగు ప్రజ యుసంప్రతి మెఱయఁ బ్రాగ్ద్వారమున మహాద్రుఁడు దనరన్.

వ. రక్తగంధమాల్యాంబరాభరణభూషితుండై విజయఘోషణపరాజంబులు సెలఁగ రణ
వమూలు గుఱంబునకు వెడలుటయును. 850

సీ. మనుజసామాన్యకనత్త్రిశూలకాంచిభగండ్లేకమృగములు నిమ్మపదకయుల వారు
శోణితపానప్రశోణఘూర్ణాక్షులు మితిలేని యుపకష్టపముష్టుల వారు
క్రవ్యనిషేవణోగ్రముఖులు కొలఁది వెట్ట గానిగంపగొడ్డళ్లవారు
జవగలఖడ్గభక్షణవివశాత్ములు దరిలేని యస్త్రశస్త్రములవారు
లెక్కలేని కట్టి చేతిబల్లెములవారు, సమిత సంఖ్యాకపృథుల గదలవారు
వెడలి రావణు వెంటఁ గవ్వడితివారు, వలి బోగరుపరాక్రమ మూలబలంబువారు. 851

క. వెడలి నడచున నగరముననఁ, గడలి విధంబున భ్రమి గికురము వలుగడ
ల్గవలుకొని ప్రతిబలంబులు, బడలువడ న్మెఱసె పిడుగు వైరవముల్. 852

క. శరదంబుదములకై వడి, నరపంబులు మిన్ను ముట్టి యరుగఁగ నడిచెన్
ద్విరదంబులు మహిఁ దడుపుచు, శరదంబులభంగి మదరసస్రావములై. 853

క. సురరిపుతురగఖురాహతి, ధరారజఃపాతమున గదా గంగాభా
స్వర్గా ర్తస్వర్గజలజము, లురుపంకజములుఁ బరాగయుతములు నయ్యెన్. 854

వ. బహుళప్రదీప్తంబుగావున వనరాశివదంబున సారస్యాదనంబుగావున వనరాశికైవడి
భయంకరాంతరంబైన యమ్మూలబల కలాహకపటలంబు నిబిడంబై శరాసారంబున
ముంచుటయుఁ బెచ్చుపెరిఁగి యవ్వానరసేనాసస్యంబును దలమోటి కవిసె 855

క. వ్యూహములు రెండు సమితిం, దాహమునఁ దలాతలింగ చాకచి బాహా
బాహి నఖానఖి సన్నద్ధాహవ మొనరించె ఖచరు లచ్చెరుపడఁగన్. 856

చ. అమృతనిమిత్తపూర్వాబ్ధ మాయగసంఘములట్లు దండవి
క్రమమున దైత్యభూరుహనగప్రకరంబులు పోరొనర్చి నం
క్రమమున నేఱువాఱె రుధిరం బది సంకులకాననాంతర
స్థమగు ప్రశోణగైరికవిశాలశిలాప్రవాహమై 857

క. పలువురు బలియుఁ లోకనిష్ఠ, నలముక మార్కొని పెనఁగుట్టి మొదలు న
ప్పలువురు బలియుని నొకఁడుం గ, నలి మార్కొని చలమునం బెనంగడు నెడలన్.

సీ. పాషాణములు పిండిభంగి రాలెడుచోట్లఁ బాషాణములఁ దలల్ వగులుచోట్లు
విచ్చుకత్తులు పట్టి విఱిచెడు నెడలును విచ్చుకత్తుల కొడలిచ్చునెడలు
భూరుహంబులు చూర్ణములుగఁ జేయుపట్లును భూరుహంబుల మృతిఁ బొందుపట్లు
బాణజాలంబులఁ బాఱఁద్రోలెడునిక్కు లమితబాణంబుల నడఁగునిక్కు
తేనఁగుల గుత్తులఁ బడనేయుతావు, తేనఁగుల గుత్తులచేత నీల్గుతావు
లారలు తలములు నోరగింప నన్నతలము, లయ్యె రణవగదైత్యసైన్యములును.

వ. అయ్యుభయవాహినీయోధనాథు లాయోధనమున లోహాటింపక రౌహారిసాహారిం
బెనంగులాడునప్పుడు కేలువడినం బెఱకేలఁ బరాక్రమించువారును దలలువడినను
లక్ష్యంబులం బడనేయువారును జిక్కువడియు నుక్కుడక్కనివారును బ్రేవులు బ్రే
లాడినం బేరువాఁడిం బోరాడువారును బ్రాణంబులు విడిచియుఁ గృపాణంబులు
విడువనివారును రుధిరంబునం దడిసియుఁ జలింపనివారును జచ్చియు ముఖంబులఁ
గ్రోధంబు డింపనివారును విచ్చియుం బెచ్చుపెరిఁగి కవ్వించువారును గాలుసేతు
లుఁ దునిసియుఁ గఱవ నప్పళించువారును బడియుఁ బోవఁబోవ నుపవారును
సహాయులు మన్నిగొనినను జొన్నిలువారును నై రయ్యవసరమ్మున. 860

క. కుల్యాశకలసైకతములు, శల్యతటంబులుఁ గబంధశవమీనంబుల్
కాల్యోద్వాఙ్ములు నసృక్కుల్యాశతములును సమరకుంభిని వెడలెన్. 861

గీ. ఘోరవిజయశంఖభేరీరవంబుల, హుంకృతులును జాపటంకృతులును
జిత్రరథకదకరణి సింహనాదంబులు, సంగరంబు ఘోరభంగి యయ్యె. 862

క. అసురశరాగ్నిప్రస్రుత్రోథసమీరోద్రేక మగుచుఁ దటిమికొని వనా
కసవన్యావాహము సేయుచు నున రాఘవుఁడు మహోగ్రుండగుచున్. 863

క. శరదభ్రేక్షణములఁ గ్రోధకనదేక్షణము లొనరించి కపు లలరఁగ న
జ్జవకులనాథుఁడు పలకో, జనకులవాశన మొనర్చు సంరంభమునన్. 864

క. ప్రత్యాలీఢస్థుఁడు శత, ధృత్యాండస్ఫోటనరణధికాకృతిరం
కృత్యనుపమచాపధరుఁడు, భృత్యతిదుస్తుండయి యొగిఁ జేఁ దీవ్రాంబకముల్. 865

వ. ఎకుమటుయు నద్విన్యశంబున ననేకఘోరసాయకంబులు భూనభోంతరాళంబు నిర
వకాశంబుగా నుద్భవించి. 866

సీ. కఠినదానవకాలఖండంబులను జేర్చి పొడవైన యెముకలు పోగుచేసి
మేదురమహాస్థిమేదము లగరించి కమనీయతరభటాంగములు తఱిగి
తీక్ష్ణధావనములు చికురులు గావించి సాంద్రశోణితరక్తజలముఁ జేర్చి
యుత్తమయోధులచిత్తంబు లుడికించి కంఖాణఘోణాప్రకరము గాల్చి
ప్రకటఘోరకపాలపాత్రికలు గూర్చి, సూకటింపులు చేసె భూతావలులకు
రణమహోత్సవమున దశరథమహీశ,తనయుశరములు చిత్రసూపజనులట్ల 867

సీ. మానవాధీశ్వర మార్గణావళు లేచి యమనపిరోధికంతములు వెదకు
భూమీశ్వరునిశరంబులు మట్టుమీఱుచుఁ గట్టిడిదనుజుల గొట్టుచుండు
దాశ్రితాధ్యక్షునిపత్రులు బారులై రాక్షసశ్రుతికోటరములు దూఱు
ఊర్మిళానాయకుకోలిగుంపులు సలిరేఁగి సకలభోజనముఖాబ్జముల వ్రాలు
తుత్రిగుణనార్యసుధసుదాశుగములు మీఱి, ఖలనిశాచరకఠినాంగములు స్పృశించు
నద్భుతావహము లగుచు నార రామచంద్రుసాయకజాలము లన్వర్థకములు. 868

క. వచ్చినవారల నంటఁగ, నచ్చెనె యారామబాణవర్గ మసురులన్
గ్రుచ్చికొని యొడల నుండక, వచ్చినదారిం గ్రక్కునఁ దటుకుండఁగ వేగన్. 869

క. గుడుసుగుడు నింట శరములు, దొడుగుట తె వాపుటయును దోఁపదనులపైఁ
బడుటయును దనుజులవనిం, బడుటయు నంద్రోఁచు నొక్కభంగిన యొప్పున్.

వ. వెండియు రామచంద్రుండు. 871

సీ. పసుగుర నూర్వర బాణరజ్జువులచే గుదిగ్రుచ్చు నొకవేళఁ గోపి యగుచు
మంత్రించి పదఁద్రోయుమాడ్కి నేనుంగులఁ బడనేయు నొకవేళ భయదుఁ డగుచు
ఘోటికదంబము ల్పుంఖానుపుంఖము ల్నిగిడించు నొకవేళ నిపుణుఁ డగుచు
దానవోపాశ్రితతతి మార్గణాగ్ని కాహుతిసేయు నొకవేళ నుగ్రుఁ డగుచు
దనుజశత్రుకవాటపాటన మొనర్చు, ధారుణీనాథుఁ డొకవేళఁ గ్రూరుఁ డగుచుఁ
దాళఫలముల పోలికిఁ దలలు రాల్చు, భూదయితుఁ డొకవేళ [illegible] డగుచు. 872
క్రుగ్విశి శ్యానమై కీశసైన్యంబు రేకెత్త సంగ్రామభూమీధరాగ్రస్థమై శస్త్రర
స్థామితప్రౌఢి దైత్యాటవి నమ్మంచె శ్రీరామరాజన్యధారాధరం బీక్రియన్. 873
వ. అద్ధనుర్విద్యాపారంగతుండు దోర్గర్వీణపాండిత్యంబుఁ జూపుటయుం జతురంగం
బగు నమ్మూలబలంబు శల్యసంకీర్ణ కంటకక్షితిజాతం బగు దుర్గమారణ్యంబునుం బోలె
నందుఁ గపాలంబులు పిఠాలంబు లగువారును ప్రభ్రష్టకంబులు ప్రభ్రష్టకంబు లగు
వారును గాత్రంబులు కర్తితంబు లగువారును ఖండంబు లగు వేదండతుండంబులును
జీర్ణంబులు నగువర్ణాకీర్ణంబులును విరూపంబు లగు రూపంబులును రజంబు లగుధ్వ
జంబులును భూతంబు లగుభూతంబులును గల్గి పుండరీకపుండరీకంబును శిలీముఖ
శిలీముఖంబును రథాంగరథాంగంబును బరాగపరాగంబును భంగభంగంబును రక్తో
త్పలరక్తోత్పలంబును వాలశైవాలంబు నగుసంగరసరోవరంబు రౌద్రబీభత్సాద్భుత
భయానకంబులకుఁ దానకం బై యొప్పె. 874
క. చాపకరకుంభరుధిరక్తోయఘుసృణమూలబలపయోజవదన తాఁ
జేరంజాలదు రామున్నారపురుషనాయకు రజోవతి యగుటన్. 875
తే. లవనములు పిండి యైన విలపను లగుట, చరణములు నఖులయిన విచరణు లగుట
హస్తములు తెగిపడిన విహస్తు లగుట, నద్భుతాకార మయ్యె నయ్యాహవంబు 876
క. మూలబలమహోన్మూలము రామాశుగప్రయూల మని మహీ
పాలు నెదిరించె రక్షఃపాలుఁ దలఁకమి ఆ సైన్యపాలుడు మెచ్చన్. 877
ఉ. నిజకాంతిపరిహాసచంద్రికావిభాసుఁ బగుచంద్రహాసభయభట్టహాసభాసుం డై రామ
చంద్రుపై రావణుం డురవడించుటయుం దనుజభటపరివృతుం డై. 878
క. ఎత్తిచని విరూపాక్షోన్మత్తులును సుపార్శ్వుఁడును వనచరబలము ను
న్వేత్తుగఁ దలఁపడిపోరెను, నత్తతి భీషణము గడు భయంకర మయ్యెన్. 879
క. శ్వేతములప్రోవులు పొడవగు, దీవులుగా నెమ్మి లిసుకతిన్నెలుగా బా
ణావలి తరగలుగా రక్తానిలకీలాలసంగరాంబుధి మెఱసెన్. 880

క. అతఁ డనుపఁ జొచ్చి యరూపాక్షోన్మత్తుల మహాపార్శ్వ యత్తుల యు
ద్ధక్షోణికి బలిగాఁ ద్రివ్యక్షుంబులు భానుసుతుఁడు ప్రక్రియలు సేసెన్. 881

తోదకము. అంగదుఁ డంతట నంగము పొంగం, దుంగరసాలము తూర్ణము గాఁగన్
బ్రుంగఁగ దానవపుంగవు నేయ, న్భంగము నొంది సుపార్శ్వుఁడు గూలెన్. 882

వ. నిజపార్శ్వవర్తులును మిత్తులు నగు సుపార్శ్వవిరూపాక్షోన్మత్తుల మృత్యుగోచరత్వం
గనుంగొని రోషాతిరేకంబున. 883

క. దశకంధరుండు కార్ముక, దశకంధరుఁ డగుచుఁ గిశలత నెంతయు దు
గ్ధళనోదిందు నసుచు నిజ, ద్విశనంబులు గీటుచును రథంబు మెఱయఁగన్. 884

గీ. వాన గురిసెఁ గ్రక్కడి వడిగ నిసుము, చల్లికట్టులు వి-గ్రూలచాలు భంగిఁ
దెఱపిలేకుండఁ దొడిగించె దివ్యబాణపటలి నొక్కట విపినాటుభటులమీఁద 885

వ. సంవర్తసమయసమవర్తింబోలె విజృంభించి. 886

మహాస్రగ్ధర. పదిచండాస్త్రంబులు న్మృప్పదిన నిశితరోచంబులు న్నాల్గుకోత
ప్రదరంబుల్ వైచి సౌరిం బవనతనయునిం బాకభిత్పుత్రు నొంప
న్మగులై యమ్మృవ్వగండ స్మకుటము లదర న్మావు ల్మ్రాంప నాహ
గ్హ్రాదయుం దాజ్యాహుతిం బేర్చినహుతవహుఁడో యనఁ డంచుం దలంకన్.

లలితపదము. వెరిఁగి దివాంసభీమము గాఁగం, దరుచరవంశవితానము సెల్లన్
శరబహుళాగ్నిజ్వాలల పేర్మిం, దరికొని కాల్చు హుతాశనమూర్తిన్. 888

వ. దశకంఠుం గనుంగొని రాముండు సమీరింపక. 889

లయవిభాతి.

రభసత నెదిర్చిభుజగభ జదముఁ గార్ముకముఁ బ్రభమి గుఁడాల్చివరవిభుఁడభ యుక్త్రిన్
గుభ గుభయుఃన్గుణము నభ మవియ నున్మవ దిగిభములోగి మూర్ఛగవ బుభుతతికి నెంతే
విభవమెసఁగం బ్రదివసుభ వొగడ మీటుమను శుభభరితదృష్టిఁ బ్లవగభటతతిపార్శ్వ
ప్రభవ మగుమండ రవినిభశరముల న్విసరెఁ గుభృదధికుమీఁద నెగుచాభిదుగమల్లున్.

కవిరాజవిరాజితము.

తనయయి నిట్లుమితం బగుబాణవితానము వైచినఁ దా నలుకన్
దనుజవిభుండు నుదాత్తశరంబుఁ దక్షణమాత్రన దాశరథిం
జొనపిన నిర్వ్యరుఁ జూడఁగ నొప్పిరి శోణితగాత్రు లశోకయుగం
బనయముఁ బుష్పితమై నట్టియించె నటంచుఁ దలంపఁగ నట్టిమెడన్. 891

స్రగ్ధర. రౌద్రాస్త్రం బుగ్రలీల న్రఘువరునిపయి న్రావణుం డేయఁ గ్రోధో
న్నిద్రుం డారాముఁడుం దన్నిశిచరకతి నాగ్నే య మహాసాయకం బ

త్యుద్రేకస్ఫూర్తిమై నేయుఁడు శరయుగళం బుద్ధతిం బోరి కూల
ద్రోద్రిద్వంద్వంబు నాసిర్వరు నిజవిజయార్థ ల్మహాఘోరవృత్తిన్. 892

వసంతతిలకము.

కొండియు నిశాచరులు వృత్తుచరవర్యు, ల్కొండికము మెచ్చ రజనీచరవరుండుం
జండకిరణాన్వయుఁడు శాతశరకోటిన్, దండిమగ లిప్పగిదిఁ దార్కొని పెనంగన్.

క్రౌంచపదము.

దిక్కులఁ జీఁక ట్లెక్కొన యయ్యెన్, దినకరరుచి యలఁతిగఁ గనఁబడెం
జుక్కలు ధాత్రిం బెక్కులు రాలెన్, సుర్లలు మనములను సొలసిరి భీతిన్
నిక్కక కంధు ల్మిక్కిలి యుంకెన్, న్నిగమవినీతి యవని నొరిగిపడియెన్
నిక్కము గాఁగ న్మొక్కలు రాలెన్, న్నిబిడతరగిరినికరములందున్. 894

తరళ. అపుడు రావణుఁ డార్చి పేర్చి శితాస్త్రపంచక మొక్కటన్
న్నృపతిసింహుని వ్రేయ నమ్మహనీయకార్ముకుఁ డంతయుం
గుపితుఁడై పలలాదువక్షము ఘోరదివ్యశరాహతి
న్నృపుఁడు పగిలింప మూర్ఛమునింగె వానరు లార్వఁగన్. 895

శుద్ధవిరాటి. అంత న్మూర్ఛితు నద్దశాననుం, జెంతం జేరక చిత్రరూపులై
భ్రాంతిం జెంది యుపాయహీనతం, జింతం బొంది కృశించి రాశరుల్. 896

మత్తకోకిల. తేరిమీఁదవ మూర్ఛదేఱి యధిజ్యకార్ముకుఁడై సము
ద్ఘోరవృత్తి నృపు న్వధింపఁగఁ గోరివచ్చు దశాస్యుఁ గం
ఠీరవంబు గజంబుఁ డీకొనుఠీవి మార్కొనియె న్మహా
వీరవర్యుఁడు లక్ష్మణుండు వివృద్ధవిక్రమసంపదన్. 897

క. అన్నకుఁ గష్టాత్మై యి, ట్లన్నరభోజను నెదిర్చి యాతనిధనువు
ల్మున్న విఱిగించి సిడము, న్మిన్నొనగసి యున్న దాని మేదినిఁ గూల్చెన్. 898

ఉ. అట్టియెడన్ గదాకలితహస్తయుగుండు విభీషణుండు తోఁ
బుట్టువు రథ్యసారథులఁ బొంక మడంగఁగ మోఁది యార్చినం
దొట్టిన చింత నట్లు విరథుండు నహాస్తశరాసనుండునై
కట్టలుక న్విభీషణునిఁ గాంచి బొమ ల్ముడి వెట్టి యిట్లనన్. 899

ఉ. బుద్ధులు చెప్పఁ దద్దనిఁ బోయి నరాధము నాశ్రయించి ద
ర్పోద్ధతిఁ దద్ధితంబుగ మహోత్కటు నన్నెదిరించి బంటవై
యుద్ధము సేయవచ్చితి మహోగ్రమృగేంద్రము సారమేయ మే
పద్ధతి మార్కొనంగల దుపాయము పెంచుఁగ కహో సహోదరా. 900

క. సురదుందుభిరవములు వానరుల జయజయధ్వనులు వినంబడ ధరణీ
వరుఁ డబ్ధి నీఁది పారము, వొవుఁ గైకొన్నవాని విధమున నలరెన్. 820

వ. మహానందంబున నిజయోధవీరపరివృతుండై కుంభిలాద్వారంబు వెడలి వచ్చు నవస
రంబున. 821

సీ. మలయధరాధరోజ్జ్వలహారిచందనపృథ్వీరుహములతోఁ బెనఁగులాడి
గంభీరతరవిశాలాంభోధితరంగశీకరంబులతోడఁ జెలిమిచేసి
మల్లికాజాతిచంపకకురవకసుమోపవనంబులను బూలబంతులాడి
భాగ్వాగ్రభసునీకస్వరకార్తస్వరాంబుజాతముల నుయ్యాలలూఁగి
నందనంబున హంసయానంబు నేర్చి, చైత్రరథమునఁ జైత్రుతో సరసమాడి
నట్టిసురుచిరము హర్షమావహించె, భాసితులకు మరుత్సుమిత్రాసుతులకు. 822

వ. పిదప నమ్మహావీరుం డగులక్ష్మణకుమారుండు విజయవార్తాశ్రవణకుతూహలాయత్త
చిత్తుండగు రామచంద్రుఁ గనతిదూరంబునఁ గపిరథావతీర్ణుండై. 823

క. రూఢధృతి నేగి వినయోద్గూఢత నగ్రజుని చరణతోయజముల కా
రూఢప్రౌఢిమ మ్రొక్కుఁడు, గాఢాదరతత్పరమునఁ గౌఁగిటఁ జేర్చెన్. 824

క. స్నేహ మిగురొత్తఁగా సుప్రగాఢానసౌఖ్యంబు నొంది కొనియాడె మహా
సాహసు దానవవీరు ఘనాహవమునఁ జంపినాఁడ వనుచు నతికరుణన్. 825

క. దేవాసురవరు లొక్కకోటి, యైవచ్చినఁ జిక్కఁ డమ్మహామాయికుని
నీవు వధించిన నస్మద్భావం బానందపూర్ణమగ్నం బయ్యెన్. 826

వ. అని వెండియు ననేకమధురవచనముల నగ్గించుచు దారుణవిపక్షబాణక్షతశతం బగు
సహోదరుదేహంబు నిమురుచు నిట్లనియె. 827

క. నీ వింద్రజిత్తుఁ గూల్చితి, కావున నే నెల్లభంగి ఖండింతు దశ
గ్రీవుని దురమున మనసుగ్రీవాదులు మెచ్చి మిగులఁ గీర్తింపంగన్. 828

వ. అని తదనంతరంబున. 829

ఉ. సన్నుతు లొప్ప మారుతిఁ బ్రశంస యొనర్చి విభీషణుం గడు
న్మన్ననమాటలం దనిపి మర్కటకోటి బహూకరించి ధై
ర్యోన్నతి రావణుం దునుమ నున్న యెడం దదనీక మెంతయుం
జెన్నువహించెఁ బున్నమ నిసిన్ శశిఁ గన్నపయోధితోయమై. 830

క. అట దశముఖుండు భయదోత్కటసంగరమున సుతుండు గడతేఱుట నె
త్తుటఁ దేఱుట కేహవిముఖభటులవలనఁ దెలిసి వికలభావుం డగుచున్. 831

క. పెదవులు దడిపికొనుచు గద్గదికఁ బదినోళ్ళు దెఱచి కఠినగనమున
న్మదిచెదర నేడ్చె నపు డిర్వదికరముల దశశిరములు బాదుకొని వగన్. 832

వ. బ్రహ్మాండకోటిపరిస్ఫోటనారావంబుగ నేడ్చి సమాధుం దలంచి. 833

క. హరి నీ వున్న యపుడు సురనరులకు నవెఱపుగొనని వాఁడను గంటే
హరి నీవు లేమి నియ్యెడ, సురలకు వెఱవంగవలసె నా సుం గొడుకా. 834

క. మతినారయ నేఁటికి వసుమతి సుపుత్రసమాగ మయ్యె మాకుఁజేరన్
సుత నీపగటు యిది విని స్మిత మేని న్మాకుఁ జావు సిద్ధ మరులచేన్. 835

క. మూలల నొదిగి తిరుగుదు, రాపలుకులు గ్గసాల భటానుపదుకిన్నరులం
జాలబయులు పెఱసిరి నీ, వాలంబు నట్టుపడినయంతన సుత్రా. 8 6

సీ. గరుడగంధర్వకిన్నరయక్షసురపంక్తి గొండిపోవుటలు నీకోడికాదె
దుర్వారయమపాశగర్వాపహారిని పాఱుట నీ కన్ను పడియకాదె
తలముగా నెదిరించు దానవగుల్మము ల్పాలన మొందుట నీకు జడిసికాదె
యవ్యాహతవిరోధి దిక్పాలకాంతాంబరంబులు విడిగిపోవుట నీకు వెఱచికాదె
యధికభీకరకీశబలాంబురాశి, కడఁగి సుళ్ళఁబడుట నీకుఁ దలఁకికాదె
యట్టిశూరాగ్రగణ్యుఁడ వరులచేత, వ్రాలుఁడవైనాఁడ విది విధికృతముగాదె. 837

వ. అని వెండియు. 838

ఉ. దాయనుగాను బల్కఁ దగదా యన నాపయి నీకుఁ బ్రేమలే
దాయను దల్లిఁ బిల్వవుగదా యను బంతి మిఁదేల చేరరా
దాయను నంత జాలి వలదా యను వైరికనూనపాత్రగో
దాయను నాకు దిక్కు గలదా యను బంధుసుఖప్రదా యనున్. 839

ఉ. రాయను నింతపట్టెఁ గదరా యను నెచ్చట కేగితో సమా
రాయన నల్వచెయ్వు లవురా యను మానవు లింత వింతవా
రాయను నాకుఁ దోడుగలరా యను మాటలు మాయమాయెఁ బో
రాయను వైరులం జిరుమరా యను నూరక చూతురా యనున్. 840

క. వెండియు నిట్లను నోదనుజుండ విరోధిరసపీతహోత్రుండ వగుచు
న్మండి పదంపడి యిప్పుడు నీరసు నట్లపోయితె శక్రద్విట్. 841

మ. అని పంజయం దనేక వరుఁ డవరలోకంబుపై దాడి వెట్టి బయిచట మొదలయిన
నడిచెడి శేరంబుల వెఱఁగు లగ్గడించుచుఁ బ్రవర్తిల దెలిసినొందుచు నవిరళబాష్ప
బిందుప్రభిక్తకలుండై నందనమరణవార్తాకర్ణనంబున నన్నంబు గావించినవాని
చందంబు నొందె నయ్యెడన వందదేర్భ్రభృత్యశ్రేష్ఠప్రస్తావలాపంబులు నెగసి

వనధిమథనాశేషాసురద్యుష్టకుసుమాయుధధ్యానంబుల ననుకరింపుచు దశ
ముఖుండు శోకాకులముఖుండై. 842

క. సీత వధింపెద నీసతి, చేతం గాదే మదీయసేనాబంధు
జ్ఞాతు లడంగుట ని మహా,పాతము దీపంబు నార్పవచ్చునె కరణిన్. 843

క. అలి వచ్చిదన్నె నన్నుఁడి, యాలింపక వాలు వెదికి యలుకఁ బడమిత్రో
యాలి యనుఁగుఁ గూఁతుం గా,యాళి వధించెద నటంచు నసురపతి చనన్. 844

చ. అపుడు సుపార్శ్వుఁ డిద్ధము రయంబునఁ బోయి దశాస్య మానినిం
గృపణ వధ పు ... మెట్టిచె కీడగుఁ గోఁతులకోడి గోఁతి ని
ట్లుపరిమితాగ్రహాంబున మహాసిరి వ్రేసిన నవ్వ రెట్లు స
త్కృప యొకయాఁతయు న్వలవదే మది రాక్షసవంశవర్ధనా. 845

క. సామిలు నవ్వఁ దగని మన, సామునకుం జొనిపి పోడుతునను టప సమమున
వ్వాఁ దగురీతి నెంతయు, సామిగ అది మూలముసలిఁ జంపుట గాదే. 846

వ. అని యనునయోచితవాక్యోపన్యాసంబున జనకతనయావధోద్యోగంబు నివారించు
టయును. 847

శా. శోకక్రోధసమాయత్తాస్యుఁ డు దశాస్యుం డాహవాపేక్షన
స్తోకక్షిప్రతురంగయోగ్యము ననుస్తోమ ప్రదీప్తంబు ను
టాకోటిగ్ర... శిల్పంబు నగు మండనస్యందనారూఢుఁడై
కాకోలాకము ఖోగ్రపక్షిపతనాకంపధ్వజస్ఫూర్తుఁడై. 848

క. మతులకు పరూపాక్షో,గ్రకులు మహాసిరాధటసమన్వితులై యును
దృష్టి నగర... జ ... ప్తి మెఱయఁ బా ... సుపార్శ్వుఁడు దనరన్. 849

వ. రక్తగంధమాల్యాంబరాభరణభూషితులై ... తేరులంగ ... దశ
వమాబ ... వెడలుటయును. 850

సీ. మనుసాసాన్వకము ... ఱికిమీంటు నిను పగుదియలవారు
శోణితపానప్రశోణఘూర్ణాక్షులు మితిలేని యురస్కంఠ మూర్తులవారు
క్రవ్యనిషేకనోగ్రఖుఖులు కొలఁది పెట్టఁ గాని ... గొడ్డ డ్డవారు
జన ... లఖ దభక్షణవిశారదుల్లు దరిలేని యస్త్రశస్త్రములవారు
తెక్కలే ట్టి చేతిబల్లెములవారు, సమితసంఖ్యాకపృథులశుండములవారు
వెడలి రావణు ... శ్వేతవారు, ఒలి బోగము ... మూలబలంబువారు. 851

క. వెడలి పడచున కరముఁ, గడలి వి ... బు ప్రమి ... నగము వలుగడ
ల్గవలుకొని ప్రతిబలంబులు, బడలుపడ ... కర ... 852

క. శరదంబుదములకైవడి, నరదంబులు మిన్ను ముట్టి యరుగఁగ నడిచెన్
ద్విరదంబులు మహీధ్రములు, శరదంబులభంగి మదరసస్రావములై. ౮౫౩

క. సురరిపుతురగఖురాహత, ధరారజఃపాతమున గదా గంగాభా
స్వత్కార్తస్వరజలజము, లురుపంకజములుఁ బరాగయుతములు నయ్యెన్. ౮౫౪

వ. బహుబాణప్రవృష్టంబు గావున వనరాశిచందంబున సారస్యందనంబు గావున వనరాశికైవడి
భయంకరాంతరంబైన యమ్మూలబల బలాహకపటలంబు నిబిడంబై శరాసారంబున
ముంచుటయుఁ బెచ్చుపెరిఁగి యవ్వానరసేనాసస్యంబును దలమీఁటి కవిసె. ౮౫౫

క. వ్యూహములు రెండు నమితో,త్సాహమునఁ దలాతలిం గచాకచి బాహా
బాహి నఖానఖి సమృద్ధాహవ మొనరించె ఖచరు లచ్చెరుపడఁగన్. ౮౫౬

చ. అమృతనిమిత్తపూర్వబుధామరసంఘములట్లు చండవి
క్రమమున దైత్యభూరుహచరప్రకరంబులు పోరొనర్చినం
గ్రమమున నేలవాలె రుధిరంబది సంకులకాననాంతర
స్థమగు ప్రశోణగైరికవిశాలశిలాగళితప్రవాహమై ౮౫౭

క. పలువురు బలియు లొకనిపై, నలుక మార్కొని పెనఁగుట్టి మొదలు న
ప్పలువురు బలియుర నొకఁడుఁ గ, నలి మార్కొని చలముఁ బెనఁగడు నెడలున్.

సీ. పాషాణములు పిండిభంగి రాలెడుచోట్లఁ బాషాణములఁ దలల్ పగులుచోట్లు
విచ్చుకత్తులు పట్టి విఱిచెడునెడలును విచ్చుకత్తుల కొడలిచ్చునెడలు
భూరుహంబులు మార్గణముఁగఁ జేయుపట్లును భూరుహంబుల మృతిఁ బొందుపట్లు
బాణజాలంబులఁ బాఱఁద్రోలెడునిక్క లమితబాణంబుల నణఁగునిక్క
లేఁగుల గుత్తులఁ బడనేయుతావు, లేఁగులు గుత్తులచేత నీల్గుతావు
లొరలు తలములు నొరగింప నున్నతలము, లయ్యె రణచరదైత్యసైన్యమునను.

వ. అత్యుగ్రభయవాహినీయోధనాథు లాయోధనమున లోహాటింపక ఘోరాహరిసాహరిం
బెనంగులాడునప్పుడు కేలువడినం బెఱకేలఁ బరాక్రమించువారును దలలువడినను
లక్ష్యంబులం బడనేయువారును జిక్కువడియు నుక్కడక్కనివారును బ్రేవులు వ్రే
లాడినం జేసువాఁడిం బోరాడువారును బ్రాణంబులు విడిచియుం గృపాణంబులు
విడువనివారును రుధిరంబునం దడిసియుఁ జలింపనివారును జచ్చియు ముఖంబులఁ
గ్రోధంబు డింపనివారును విచ్చియుం బెచ్చుపెరిఁగి కవ్వించువారును గాలుసేతు
లు దునిసియుఁ గఱవ నుప్పళించువారును బడియునుం బోరుపోరు మనువారును
సహాయులు మన్నిగొనినను వెన్నీనివారును నై రయ్యవసరమ్మున. ౮౬౦

క. తుల్యశకలసైకతములు, శల్యతటంబులుఁ గబంధశైవలమీనంబుల్
కుల్యాగ్రావాబ్జము లసృ,క్కుల్యాశతములును సమరకుంభిని వెడలెన్. 861

గీ. ఘోరవిజయశంఖభేరీరవంబుల, హుంకృతులును జాపటంకృతులును
జిత్రరథచక్రకరణి సింహనాదంబులు, సంగరంబు ఘోరభంగి యయ్యె. 862

క. అసురశరాగ్నిస్ఫురదుగ్రోద్ధతసమీరోద్రేక మగుచుఁ దటిమికొని వరా
కసవన్యావాహము సే,యుచు మసలెను రాఘవుఁడు మహోగ్రుం డగుచున్. 863

క. శరదక్షిణములఁ గో,కనదేక్షణము లొనరించి కపు లలరఁగ న
జ్జనకులనాథుఁడు పలభో,జనకులనాశన మొనర్చె సంరంభమునన్. 864

క. ప్రత్యాలీఢస్థుఁడు శత,ధృత్యాండస్ఫోటనరణధిక్కారతరం
కృత్యనుపమచాపధరుఁడు, ధృత్యతిరిక్తుఁ డయి యొసఁగె దీవ్రాంబకముల్. 865

వ. రఘుమణియు నద్దివ్యశరంబున ననేకఘోరసాయకంబులు భూనభోంతరాళంబు నిర
వకాశంబుగా నుద్భవించి. 866

సీ. కఠినదానవకాలఖండంబులను జేర్చి పాడైన యెముకలు పాదుముచేసి
మేదురమదవాస్తిమేదము ల్గరఁగించి కమనీయతరభటాంగములు దఱిగి
తీరథావయవముల చికురములు గావించి సాంద్రశోణితరక్తజలముఁ దేర్చి
యుత్తమమేధుల చిత్రంబు లుడికించి కంఖాణఘోణాప్రకరము గాల్చి
ప్రకటఘోరకపాలపాత్రికలు గూర్చి, సూపకటింపులు చేసి భూతావళులకు
రణమహోత్సవమున దశరథమహీశ,తనయుశరములు చిత్రసూదజనులట్ల. 867

సీ. మానవాధీశ్వర మార్గణావళి లేచి యమరవిరోధికంధరములు వెదకు
భూమీశ్వరునిశరంబులు మట్టుమీఱుచుఁ గట్టిడిదనుజాల గొట్టుచుండుఁ
బార్థివాధ్యక్షునిప్రసూనముల పారులై రాక్షసశ్రుతికోటరములు దూఱు
క్ష్మానాయకుశిలీముఖంబు లలిరేఁగి పలభోజనముఖాబ్జముల గ్రోలు
క్షత్రియాన్వయధనదాశుగములు మీఱి, ఖలనిశాచరకఠినాంగములు స్పృశించు
నద్భుతావహము లగుచు నౌర రామ,చంద్రుసాయకజాలము లన్వర్థకములు. 868

క. వచ్చినవారల నంటఁగ,వచ్చెనె యని రాముబాణవర్గ మసురులన్
గ్రుచ్చికొని యొడల నుండక, యుచ్చిపడన్ రక్త మంటుకొనఁగ వేగన్. 869

క. కుడుసువడు నంటు శరములు, దొడుగుట తె వాడుటయును దోఁప దనుజులపైఁ
బడుటయును దనుజు లవనిం, బడుటయుం దోఁచు నొక్కభంగిన యెపుడున్.

వ. వెండియు రామచంద్రుండు. 871

సీ. పసుపుర సూర్యర బాణరజ్జువులచే గుదిగ్రుచ్చు నొకవేళఁ గోపి యగుచు
మంత్రించి పదఁద్రోయు మాడ్కి నేనుంగులఁ బడనేయు నొకవేళ భయదుఁ డగుచు
భూరికదంబము లంపుంఖానుపుంఖము ల్వెగిడించు నొకవేళ నిపుణుఁ డగుచు
దానవోపాకృతతతి మార్గణాగ్ని కాహుతిసేయు నొకవేళ నుగ్రుఁ డగుచు
దనుజకతుఃకవాటపాటన మొనర్చు, ధారుణీనాథుఁ డొకవేళఁ గ్రూరుఁ డగుచుఁ
దాళఫలముల పోలికిఁ దలలు గాల్చు, భూదయితుఁ డొకవేళ నసోముఁ డగుచు. 872
ద్రుగ్విశీ శ్యాసమై కీశసైన్యంబు రేకెత్త సంగ్రామభూమీధరాగ్రస్థమై శస్త్రాస్త్ర
గ్రామితప్రౌఢి దైత్యాటవి నమ్మంచె శ్రీరామరాజన్యధారాధరం బీక్షికుఁడై. 873

వ. అద్ధనుర్విద్యాపారంగతుండు దోర్గరిమాణపాండిత్యంబుఁ జూపుటయుం జతురంగం బగు పమూ్ాలబలంబు శల్యసంకీర్ణ కంటకక్షితిజాతం బగు దుర్గమారణ్యంబునుం బోలె నందుఁ గపాలంబులు పిష్టాలంబు లగువారును ప్రభ్రష్టకంబులు ప్రభ్రష్టకంబు లగువారును గాత్రంబులు ఖండితంబు లగువారును ఖండంబు లగు వేదండతుండంబులును జీర్ణంబులు నగు నశ్వాంగంబులును విరూపంబు లగు రూపంబులును రదంబు లగుధ్వజంబులును భూతంబు లగుభూతంబులును గల్గి పుండరీకపుండరీకంబును శిలీముఖశిలీముఖంబును రథాంగరథాంగంబును బరాగపరాగంబును భంగభంగంబును రక్తోత్పలరక్తోత్పలంబును వాలశైవాలంబు నగుసంగరసరోవరంబు రౌద్రబీభత్సాద్భుతభయానకంబులకుఁ దావలం బై యొప్పె. 874

క. దాయకరకుంభకుంభదరస్తోత్రఘుసృణమూలబలపయోజవనతాఁ
జేరం జాలదు రాము న్యారపురుషనాయకు వ్రజోవతి యగుటన్. 875

తే. లవనము లింపిండి యైన విలసను లగుట, చరణములు నలువయిన విచరణు లగుట
హస్తములు దెగిపడిన విహస్తు లగుట, నద్భుతాకరమయ్యె నయ్యాహవంబు 876

క. మూలబలమహోద్ధృతన్యూలము రామాశుగ్రప్రయూల మని మహీ
పాలు రెదిరించె రక్షఃపాలుఁ దలఁకమి యెఱిఁగి సైన్యపాలురు మెచ్చన్. 877

క. నిజకాంతిపరిహాసచంద్రికావికాసుఁ బగు చంద్రహాసభయదట్టహాసభాసుఁ డై రామ
చంద్రుపై రావణుం డురవడించుటయుం దనుజభటపరివృతుండై. 878

క. ఎత్తిచని విరూపాక్షోన్మత్తులును సుపార్శ్వుఁడును వనచరబలము ను
త్తుంగాఁ దలఁపడిపోరెను, నత్తఱి భండనము గడు భయంకర మయ్యెన్. 879

క. ప్రేవుల ప్రోవులు పాచులుగ, దీవులుగా నెమ్ములు నిసుకతిన్నెలుగా బా
ణావలి తరగలుగా రక్తావిలకీలాలసంగరాంబుధి మెఱసెన్. 880

క. అతఁ డనుచు వచ్చి విరూపాక్షోన్మత్తుల మహాపార్శ్వాదుల యదు
ద్ధక్షోణికి బలిగాఁ దచ్ఛక్షంబులు భానుసుతుఁడు ద్రెక్కలు సేసెన్. 881

తోటకము. అంగదుఁ డంతట నంగము పొంగఁ, దుంగరసాలము తూర్ణము గాఁగన్
బ్రుంగఁగ దానవపుంగవు నేయ, న్భంగము నొంది సుపార్శ్వుఁడు వ్రాలెన్. 882

వ. నిజపార్శ్వవర్తులును మిత్రులు నగు సుపార్శ్వవిరూపాక్షోన్మత్తుల మిత్తిగొనుటం
గనుంగొని రోషాతిరేకంబునన్. 883

క. దశకంధరుండు కార్ముకదశకంధరుఁ డగుచుఁ గిశలతతి నెంతయును దు
ర్దశనొందించుచు ననుచు నిజదశనంబులు గీటుచును రథంబు మెఱయఁగన్. 884

గీ. వాన గురిసినక్రైవడి వడిగ విసుము, చల్లినట్టులు విసురుగాలిచాలుభంగిఁ
దెఱపిలేకుండఁ దొరఁగించె దివ్యబాణపటలి నొక్కట విపినాటభటులమీఁద 885

వ. సంవర్తసమయసమవర్తింబోలె విజృంభించి. 886

మహాస్రగ్ధర. పవిచండాస్త్రంబులు న్మప్పదిని నిశితరోపంబులు న్నాల్గుకోత
ప్రదరంబుల్ వైచి సౌరిం బవనతనయునిం బాకభిత్పౌత్రు నొంప
న్మదులై యమ్ముల్పువ్వులందు మ్రుకుటము లదర న్మావుల న్నొంప నాము
గ్ధావదయుం డాజ్యాహుతిం బేర్చినహుతవహుఁడో యౌతఁ డెంచుం దలంకన్.

లలితపదము. పెరిఁగి దివాంసభీమము గాఁగం, దరువరవంశవితానము నెల్లన్
శరజహుతాగ్నిజ్వాలల పేర్మిం, దరికొని కాల్చు హుతాశనమూర్తిన్. 888

వ. దశకంఠుం గనుంగొని రాముండు సయిరింపక. 889

లయవిభాతి.

రభసత నెదిర్చిభుజగభ గదముఁ గార్ముకముఁ బ్రభమిగుఁ దాల్చినరవిభుఁడభయుఁత్రిన్
గుభగుభయసన్నుతము నభమవియ నుప్పడిగిభములాగి మూర్ఛగొనుబుభుతతికి నెంతే
విభవమెసఁగం బ్రదిదినభ వొగడ మీటుమను శుభభరితదృష్టిఁ బ్లవగభటతతి హర్ష
ప్రభవ మగుమండ రవినిభశరముల న్విసరెఁ గుభృదధికుమీఁద నెగుచాభిదుగమ్మున్.

కవిరాజవిరాజితము.

తనయయి నిట్లు మితం బగుబాణవితానము వైచినఁ దా నలుకన్
దనుజవిభుండు సుదాత్తశరంబులఁ దక్షణమాత్రన దాశరథిం
జొనిపిన నిర్వురుఁ జూడఁగ నొప్పిరి శోణితగాత్రులు కింశుకయుగ్మం
బనయముఁ బుష్పితమై నటియించె నటంచుఁ దలంపఁగ నట్టియెడన్. 891

స్రగ్ధర. రౌద్రాస్త్రం బుగ్రలీల న్రఘువరునిపయిం బ్రావణుం డేయఁ గ్రోధో
న్నిద్రుం డారాముఁడుం దన్నిశిచరపతి నాగ్నేయ మహాసాయకం బ

త్యుగ్రవేగమూర్తియై శ్వేయుఁడు శరయుగళంబుద్ధతిం బోరి కూల
ద్రొద్రిద్దంబు నాసిరస్సైరు నిజవిజయార్థ మ్మహాఘోరవృత్తిన్. 892

వనమయూరము.

కొండియు నిశాచరులు వృతుచరవర్యు, ల్పిండితము మెచ్చ రజనీచరవరుండుం
జండకిరణాన్వయుఁడు శాతశరకోటిన్, దండిమగ లిప్పగిదిఁ దార్కొని పెనంగన్.

క్రౌంచపదము.

దిక్కులఁ జీఁక ట్లెక్కొన యయ్యెన్, దినకరరుచి యలంతిగఁ గనఁబెచ్చెం
జుక్కలు ధాత్రిం బెక్కులు రాలెన్, స్సాలు వనములను సాలసిరి భీతిన్
నెక్కొని కంధు ల్మిక్కిలి యింకెన్, గమనిశాతి యవని సోరిగిపడియెన్
నెక్కము గాఁగ న్మక్కలు రాలెన్, బిడతరగింవినికరములందున్. 894

తరళ. అపుడు రావణుఁ డార్చి పేర్చి శితాస్త్రపంచక మొక్కటన్
నృపతిసింహుని వ్రేయ నమ్మహనీయకార్ముకుఁ డంతయుం
గుపితుఁడై పలలాదుననుము ఘోరదివ్యశరావళి
న్నిపుణుఁడై పగిలింప మార్గ్గమునింగ వాసరు లార్వఁగన్. 895

శుద్ధవిరాటి. అంత న్మార్చితు సద్దశాననుం, జెంతం జేరక చిత్రరూపులై
భ్రాంతిం జెంది యుపాయహీనతఁ, జింతం బొంది కృశించి రాశరుల్. 896

మత్తకోకిల. తేరిమీఁదన మూర్ఛ జెటి యధిజ్యకార్ముకుఁడై సమి
ద్ఘోరవృత్తి ప్రవృత్తిఁ పైఁగ గోరివచ్చు దశాస్యుఁ గం
ఠీరవంబు గజంబు డీకొనుఠీవి మార్కొనియె న్మహా
వీరవర్యుఁడు లక్ష్మణుండు వివృద్ధవిక్రమసంపదన్. 897

క. అన్నకుఁ గన్నా డై యి, ట్లున్న రఘోజను నెదిర్చి యాతనిధనువు
లున్నమ్మ విఱిగించి సిడము, న్నిన్నా నొగసి యున్న దాని మేదినిఁ గూల్చెన్. 898

ఉ. అట్టియెడన్ గదాకలితహస్తయుగుండు విభీషణుండు తోఁ
బుట్టువు రథ్యసారథులఁ బొంక మడంగఁగ మోఁది యార్చినం
దొట్టిన చింత నట్లు విరథుండు సహస్తశరాసనుండునై
కట్టలుక న్విభీషణునిఁ గాంచి బొమ ల్ముడి వెట్టి యిట్లనన్. 899

ఉ. బుద్ధులు చెప్పవద్దనిఁ బోయి నరాధము నాశ్రయించి ద
ర్పోద్ధతిఁ దద్ధితంబుగ మదోత్కటు నన్నెదిరించి బంటవై
యుద్ధము సేయవచ్చితి మహోగ్రమృగేంద్రము సారమేయమే
పద్ధతి మార్కొనంగల దపాయము నెఱుఁగ వహో సహోదరా. 900

వ. అని పలుక నాడి. 901

క. వడిఁ దోమరంబులు వైచుచు, నడిమికి లక్ష్మణుఁడు వాని నఱికిన మంద
స్గడుఁ గోప మెత్తి యించుక, తడయక యొకశక్తి వైచె దనుజుఁ డతనిన్. 902

ఉ. వైచిన విస్ఫులింగము లవారణఁ గ్రమ్మఁ గొనంగ నెయ్యెడం
జూచిన నైన పిశంగు చొప్పున వచ్చెడు దాని దవ్వులం
జూచి కృపాణ ంగ పరిశుద్ధ వసుం డగు రాలు నింక నా
లోచన సేత్రి ంచుఁ దమంగఁ బ్లవగోత్తము లుల్కి యుండఁగన్. 903

చ. అనఘుఁడు లక్ష్మణుండు దనుజాధము శక్తికి నడ్డ మేఁగి త
త్ప్రవిహతవక్షుఁడై వివశభావము నొందుచు మూర్ఛఁ జెందెఁ జ
చ్చిన క్రియ నాశ్రితుండు మృతిఁ జెందుట కోర్వక ప్రాణహాని యా
నని తలపోసె రాముఁ శరణార్థులఁ బోవఁదలంచు ధార్మికుల్. 904

క. శక్తి యురము గాఁడుచు నిజ, శక్తి తఱిఁగి లక్ష్మణుండు జగతీతలసం
సక్తుఁ డగుచు నతినిద్రా, సక్తిక్రియఁ దోఁచె రాక్షసవనాటులకున్. 905

ఉ. భూపతితాఖ్యునందును భూరికరంబులు సాఁచి లక్ష్మణుం
డాపద నొందినట్టుఁ దపనాన్వయుఁ డెంతయుఁ గోప మెక్కి యు
ద్దీపితచాపహస్తుఁ డయి దివ్యశరంబులు గ్రుచ్చె రావణుం
డూపిరివుచ్చఁ దీరక గతోగ్రత నివ్వెఱఁ గంది నివ్వెఱన్. 906

గీ. శస్త్రగజ్జులు కాలపాశంబు గాఁగ, నాయుగ్రోన నృత్యసుహోము డగుచుఁ
బ్రబలకోదండదండవిభాసి కాలమూర్తి రాముఁ డెంతయు నుట్టిరోనుడు. 907

చ. చిరఁగిరకంటకంబును గ్రసించిన ధైర్యముఁ గావి సెత్తుట
న్మగిన మేను నైన నదిమోములరక్కసుఁ డాగ్రకిన్ నో
చ్చిన మది సిగ్గుఁ బోవిడిచి చేతులు సాఁచి పదిన్పోవు నా
మునిదెసఁ జూడఁజాలక యమోఘునయ బున ౘ తెల కరుణ్. 908

వ కాందిశీకుండై వెనకొనిన యాపయశంబునుం బోని కేశ లాపంబు వీఁపునం బొరలి
యాడ నఱలిమాడక పురంబు సొచ్చె. 909

క. తనవు న్నిశితశరంబులు, దనక న్నిలువంగ లేక దశకంఠుఁడు తా
వెనుకంజవేసె నాతని, వెనుకం జనఁనేల యని రవికులాంగకుండున్. 910

క. కల్పతరుమున సెంతయు, నల్పమరీచి యయి ఘనశౌర్యభాస్వ
త్కల్పుఁ డగుచు నురుమూర్ఛాకల్పితుఁడై పడిన యట్టి ఘనలక్ష్మణునిన్. 911

చ. కనుఁగొని చేరి యుల్ల ముడుకం గడుఁ గంపితగాత్రుఁ డాస్యపుం
దును బెనుమూర్ఛ నొందె యతనన్ శ్రమఁ గొండొక తేటి ధూళిలో
మునిఁగిన తన్ముఖాబ్జమున మోమిడి యశ్రులు వెల్లిగొల్పుచున్
జనకసుతావరుండు కపిసైన్యము దైన్యము నొంద నార్తుఁడై. 912

వ. సహోదరుం జేర్కొని. 913

క. తూలమ్ముఁ జిమ్ము పటువా,తూలమ్మన రిపుబలమ్ముఁ దూలించిన నీ
వాలమ్మున నొరగితివె ని, టాలమ్మునఁ గడునలుకపటుల మలమికొనఁగన్. 914

తే. అధికమదలీలఁ బటుకలహప్రసిద్ధ, విపినభూమి నిరంకుశవృత్తిఁ దిరిగి
శత్రుకీపలంబు శేటి నామిత్రి రామ,మత్తకరి పంక్తిముఖపంకమగ్నమైతె. 915

క. ధరమయ్యెనె నీ బ్రదుకి,ద్ధరణికిని ధరాధురంధరవరను
స్థిరుఁడగు నహీనమూర్తి క,సురహితుఁజేఁ బడగవలసెఁ జోద్యము గాదే. 916

క. పుడమిని బంధుల గురులం, బుడమినిసువు విడిచి విపినభూమిఁ దిరుగున
ప్పుడు నిన్నుఁ గని ప్రాణంబులు, విడువ నిపుడు విడతు నిన్ను విడిచిన కతనన్ 917

సీ. తూరిమి నిద్రింపఁ గోరినయప్పుడు పల్లవచారుతల్పం బొనర్తు
వధికనిద్రాసక్తి నందియుండినయప్డు చేరి యల్లఁ బదసేవసేతు
దాఁకలిగొని పారణాసక్తి నొందినఁ దీయనిఫలములు దెచ్చి యిత్తు
వవనీజఁ దలపోసి యలఁత నొందినవేళ సచిత్రంపుమాటల నూఱడింతు
వట్టి నీ విట్టివో నను బెట్టి నిదుర, పోక తగునయ్య యదియును గాక చిత్త
వెంతయుడలిన నూరార్ప వేటిధర్మ, మలుక నొందితె పిలిచినఁ బలుకవనుజ 918

క. తమ్ముఁడ నీపడుటయుఁ జి,త్తమ్ము శ్శోకసహస్రకలితము గామినిమి
త్తమ్ము పృథుకఠినవజ్రక,తమ్మగుటం గాదె నిశ్చితం బూహింపన్. 919

చ. నిను విడనాడి ప్రాణముల నిల్పఁగనోపితినేని రావణుం
దునుమఁగనేర నొక్కగతి దున్మఁగనేర్చితినేని వీటికిం
జనుటకుఁ జాల నట్లు చనఁజాలితినేని సుమిత్ర నుత్తమం
గనుఁగొనఁజాలఁ గాన నిటుఁ గాలకళవ్యథ నొందు టొప్పగున్. 920

గీ. ఒంటినున్నయపుడు సౌఖ్యమొందునపుడు, వాడునప్పుడు బంధులఁ గూడునపుడు
మఱపురాక సహోదరమరణశల్య, మెమ్ములను గీఱకున్నె నూత్నేండ్లకైన. 921

ఉ. ఖండనభూమి నీపడినభంగిఁ గనుంగొని వానరుల్ భయా
ఖండితరాత్రి నేడ్చుటయ కాదు విహాయసమండపస్థులా

ఖండలముఖ్యులుం దెలిపి గానని మూర్ఛ మునింగి రింద్రజి
త్ఖండనుఁ డగ్గె నం చెటులు గాంతును బారము దుఃఖవార్ధికిన్. 922

ఉ. ఏటికిఁ జీమలద్దముగ నేగి భయంపడునట్లు నీధను
ష్కోటికి నగ్గమై వెలుపు గూరెడు దానవకోటి మించరయు
న్నేటికి మాఱు నీవు ధరణిం బడఁగా నవి గింగనోము నిం
కేటికిఁ బ్రాణ మేటికి మహీసుత నాకని మాటిమాటికిన్. 923

వ. అనేకవిధవిలాపంబుల వగచుచు ధూళిధూసరితం బగు సహోదరుశరీరంబు నియ్యరుచుఁ గౌఁగిటం జేర్చికొని మానవమాత్రుండుం బోలె నిశ్చేష్టనుండై కొంతతడ వూరకుండి దీనాననం బెగయించి. 924

క. మిగులఁ దవకంబె వగలం, బొగులు కపిబలంబు నెల్ల బొదిగని కరుణం
బుగ వారి కిట్లనియెఁ బెల్లుగ నొదవెడు గద్గదిక నెలుఁగు రాలుపడన్. 925

ఉ. కానన వృత్తికంటె జనకక్షితినాథతనూజ రాక్షసా
ధీనత నొందినం గలుగు దీనతకంటె సహోదరుండు ప్రా
ణానకుఁ బాసినం గను ఘనవ్యథకంటె సుమిత్ర పుత్రశో
కానల మైనఁ జూచుట భయం బగుఁగాన మృతుండ నయ్యెదన్. 926

క. అనుటయు బాష్పములోచను లనుపమచరులు రామచంద్రు నధికశో
కనిమగ్నమానసుం గన్గొని దుఃఖించిరి రణంబు ఘోరముగాఁగన్. 927

గీ. అధికశోకమగ్నులై హనుమన్ముఖ్యు, లుండ నపుడు సుషేణుఁ డుచితభంగి
డాయఁబోయి మూర్ఛవోయిన లక్ష్మణు, నంగకంబు లెల్ల నరసి చూచి. 928

క. హృదయము బెదరుట, ధాతువు లదరుట వదనము కాంతిమైయుంటయు నె
మ్మది నరసి చూచి రాముని, గదిసి సుషేణుండు నిపుణగతి నిట్లనియెన్. 929

మ. అవనీభారధురంధరప్రవర ధైర్యస్థైర్యచిత్తాబ్జ నీ
వవివేకింబలెఁ జింతనొందకుము మూర్ఛాయత్తుఁడై లక్ష్మణుం
డవశత్వంబున బ్రాలెఁ గాక మృతదేహం బిట్లు నిద్రావికా
రవపుఃప్రక్రియ నొప్పునే యితఁడు సప్రాణుండు నిక్కంబుగన్. 930

వ. అని నమ్మం బలికి. 931

ఉత్సాహ. జీవశతసహస్రశేముషీవిశేషలక్ష్మణుఁ
జీవయుక్తుఁగాఁ దలంపు చిత్తమం దితండు ని
ర్జీవుఁడేని దేహ మిట్లు చెన్నుమీఱ దింకసం
జీవనీమహౌషధంబుచేతఁ దెల్వి నొందెడున్. 932

ఉ. నీవు కృతప్రతిజ్ఞుఁడవు నీకలపోసినదాని కంతరా
యాదరి యెన్నఁడుం గలుగ దర్కకులాగ్రణి పద్మినీఘనో
ద్భావితుఁ డయ్యనం దుదయపర్వత మెక్కఁగఁ గాకమున్న సం
జీవనిఁ జేసి లక్ష్మణు సజీవుని జేయుట చాల మేలగున్. 933

క. అని హనుమంతు విపులజవనిరాకృతఫణికృతాంతు స్వామిప్రియకా
ర్యనిరూఢబుద్ధిమంతు సదనుపమధైర్యహిమవంతు నతిబలవంతున్. 934

ఉ. శ్రీరమణీశభూధరశరీరుని ధీరుని గీర్తనీయవి కా
ధాముని నిర్వికారుని సదాగతిమద్దుమమాతునిం గడుం
గూరిమితోడఁ గన్గొని కనత్పృథుదాసవచందనాయుమా
నోపయశంబు గైకొనఁగ నొప్పుఁడ వచ్చెదు రమ్ము చెచ్చెఱన్. 935

వ. అని ససంభ్రమంబును సప్రేమంబును సస్నేహంబును సగౌరవంబును సబహు
మానంబునుగాఁ జేరఁబిలిచి కార్యగతానిరూపణంబుగా నిట్లనియె. 936

గీ. ద్రోణధాత్రీధరము కడుదూరమందు, గలుగుసంధానసౌవర్ణ్యకరణులను వి
శల్యసంజీవకరణులు సవనులనఁగ, రాత్రు లయ్యోషధీనికరము వెలుంగు 937

వ. సర్వసేనామూర్ఛాసమయంబున జాంబవంతుం డెఱింగించినచందంబున దూరంబును
మార్గంబును లక్షణంబును నీ వెఱుంగుదువు. 938

సీ. ఈవల నావల కినమాఱు ముమ్మాఱు దాఁటనోపుదు పయోదధికడంక
నమితవేగంబగు నర్కుని తేరిగుఱ్ఱంబులతోడఁ బాఱంగనేర్తు
భూనభోవలయంబు పూర్ణంబుగా మేనుఁ బెరిఁగింపఁ గడునేర్తు బిగువుగాను
బాలలీలాప్రౌఢి భానుబింబమునైనఁ బట్టి మూడఁగనేర్తు ఫలముభంగిఁ
దెత్తు వేసిమలోకప్రవృత్తినైన, నట్టి నీకెన్నియంతరాయములు గల్గె
కాని వారించి సంజీవనీనగంబు, నిమిషమాత్రంబులోనఁ దేనేర్తు వనఘ. 939

గీ. అనుడు ముదమంది యతఁ డమ్మహౌషధీవిశేష మారసి తేఁదలంచెఁ దదీయ
ముఖవికాసంబు గాంచి రాముఁడు ప్రహర్షమగ్నుఁడై యిట్లనియె హనుమంతుతోడ.

శా. చంద్రద్రోణధరాధరాగ్రవిలసత్సంజీవని న్యాంబరీ
సాంద్రద్రోహాలవిఘ్నమేమఱక కీశశ్రేణి యగ్గింపఁ బ
క్షీంద్రుం డయ్యమృతం బజయ్యుఁ డగుచున్ హేలాగతిం దెచ్చిన
ట్లింద్రారాతుల గెల్చి తెచ్చి యిపు డిమ్మీ దాన విఖ్యాతమ్మునిన్. 940

క. భూపదిపము లాతుగనుము, నోవేగము లాతుగనుమ నోధవ యెట్లు
న్నీ వెసఁగు జాలునదఁగ, దేవరవునైనఁ దీర్పు మీకార్యంబున్. 941

క. అనుటయు మేరువుగతి మే,నునిగిడ్చి నరేశ్వరుం గనుంగొని సంజీ
వని దెచ్చెద నరుణోదయ,మునకు న్మనుగాఁగ నగల మునుఁగను మింకన్. 942

వ. అని యనుజ్ఞ వడసి. 943

క. ఆక్షణమునఁ గపులక్ష్మీ,ణక్షణులై విజయలక్షణంబులఁ బొగడం
బక్షీంద్రుపగిది నిజవా,లక్షేప మొనర్చి దాఁటె లవణపయోధిన్. 944

వ. దాఁటి యెగసి మిన్నునంటి యుత్తరాభిముఖుండై. 945

క. ప్రకటలవణాంబునిధిఁ బ్రచ్ఛ,న్నగుంటువిధంబుగాఁగఁ జూపట్టు నగ
ప్రకరంబులు దనకుం దోఁ,తెడ వెలైకనఁ బడఁగ నతిత్వరితగతిన్. 946

సీ. బహుదూరమార్గోణపర్వతం బేకియుఁ జనువాఁడనో యనుసంశయంబు
యత్కురకుప్రభయంబు మార్గం బొక్కరుండ నెట్లొకో యనుగుండెదిగులు
నాలస్యమునఁ బట్టి యంతరాయంబులు తోఁచునో యనెడు నాలోచనంబు
నమ్మహౌషధుల రయంబున నెవ్విధిఁ గనుఁగొందునో నిసి నవతలఁపు
నించుకయు లేక నిజరమాహీనరణము,బ్రహ్మలోకంబు వారికి భయముగూర్పఁ
బూతసంజీవినీసమానీతబుద్ధి, నరుగు పవమానసుతుని లోకైకనుతుని. 947

క. పొరిఁబొరి సుర లగ్గించుచు, విరులు గురిసి రమరదుందుభిధ్వానంబు
లురము మెఱసె త్రైలోక్యసమా, కరుఁడై సుతు నెఱుకొని యెఁ గరువలికరుణన్. 948

వ. అంత నయ్యాజనేయుఁ డనిరంకుశద్వీపంబు కుశద్వీపంబు గడచి యెడనెడ క్షీరోదంబులగు నదీనదంబులను హిమానీపిహితచ్ఛదంబులై పాలసముద్రంబునుం బోని యభినవంబు లగు వనంబులను విశేషంబు లగుఘోషంబులును మహోత్తుంగంబు లగు మహీధరశృంగంబులును గతమునిజనతాశ్రయంబు లగు నాశ్రమంబులును జూచుచు నేకనిశ్చయంబునం జనునవసరంబున. 949

గీ. పంక్తికంధరుండు పనిచిన కంధరు, పంక్తి వోనికృశకబహుళమైన
కానఁగూర్చి యందుఁ గాలనేమి జపంబు, సలిపె నిక్కపుఁ బంజటిలునిభంగి. 950

సీ. మకరందరసతుందదమధుకరనికరఝుంకారశుభకరశ్మశ్రుహంబు
సహకారకిసలభక్షణపృథుక్షణప్రతిక్షణకుహూకారపికవ్రజంబు
లంబబింబారుణలసనావిలంబభాపాకవనీయుశౌకాకరంబు
సమబాలతృణభక్షదగ్ధస్థలచంక్రమణకుమనోహరహరిణపృథుకంబు
గాఁ దన మొనర్చి యచ్చోటఁ గపటవేష,ధారియై దనుజాధమాధముఁడు కాల
నేమి తప మొనరించెడు నెఱవుగాంచి, యంతరంగంబునం బవనాత్మజుండు. 951

క. మును సంజీవని దేఁబో, యినతతి నిర్వనముఁ గాన నే మార్గము ద
ప్పినవాఁడనో యిమ్మునికత, మునఁ దెలియుమనవుము దాసి ప్రొక్కెను నీతిన్. 952

క. ఇక్ష్వాకుకులంబునఁ గని భీమ, ప్రత్యూషముఁ దపించెడు శుభవనాంబురుహారా
రత్నోద్ధారి లయాసమ, యత్నశకలుండు రాముఁ డసురవరులకున్ 953

క. అతనితమ్ముఁడు లక్ష్మణుఁ, డాతతమార్గానశాత్ముఁ డగుటయుఁ దెలుపన్
దూత నగుట సంజీవని, దేతెమ్మని పనుప వచ్చితి న్మునినాథా. 954

వ. అని తదీయసమయప్రకారంబు సవిస్తరంబుగా నెఱింగించి వెండియు. 955

క. వచ్చితి మార్గము దప్పితి, నిచ్చట నినుఁగంటిఁ ద్రోవ యెఱింగించి దయం
బుచ్చు మది గాక కొలఁపోకఁ, డిచ్చేరువ నున్నఁ జెప్పవే దగఁగొంటిన్. 956

చ. అనుటయు సంతసించి దనుజాధముఁ డెంతయు దివ్యదృష్టిచేఁ
గనుఁగొను వానిపోలికి మొగం బొకయించుక యెత్తి మాచి పా
వనిఁ గని సర్వముం దెలియవచ్చెను మామక దివ్యబోధచే
నినవిభ తేజు లద్దశరథేశుతనూజుల కింక మేలగున్. 957

గీ. వారు పితృవాక్య చెల్లింప వచ్చినారు, వచ్చి ఘోరాటవిఁ జరింపఁ జొచ్చినారు
తాటకాత్మజపంక్తికంధరులు ఖలులు, హెచ్చి వారి నడట మోసపుచ్చినారు 958

వ. వంచించి సీతాపహరణంబు గావించుటయును వనచరసహాయులై సేతుమార్గంబున లం
కాపురంబుపై విడిసి. 959

క. ఉద్ధితవిస్ఫారంబు హు,రద్ధస్తిశ్రుతిఘటబధిరీభూతగతిన్
యుద్ధ మొనరించి పిదప స,మిద్ధతఁ దైత్యుఁ లక్ష్మణుండు మృతునివడ వునన్. 960

ఉ. రావణుశక్తిఁ గూల సుకరంబుగ నాతనిఁ దెల్పవేడ్క సం
జీవనిఁ దేర నీవిటుకుఁ జెచ్చెర వచ్చె దెఱుంగుదుం దదీ
యావసరంబు లేదు విమలౌషధరాజము లేనొసంగుదుం
ద్రావుము నీరు నీ వతిముదంబున నిక్రమలాకరంబునన్. 961

వ. అని పలికి తదీయాంతరంబున మకరంబు మెలంగుట దానెఱుంగుం గావున 962

క. అకలంకున కామాయికుఁ,డు కరాంగుళిఁ జూపె నటు మడుపుకొక్కండు
న్మకరాకరతుల్యమును హి,మకరాతపహేన మగ్రమకరాకరమున్. 963

క. చూపుడు రంభాకారం,భాషణసక్రమకతీభాగం బగున
వ్యాపిఁ గనుంగొని యాపుష్కర,తాపోశనబుద్ధి డిగ్గి ఱున్నోసడిగ్గెన్. 964

క. కడఁగి కొలనఁ గాల్సేతులు, గడిగికొనఁ దలంచి మించి కరువలికొమరుం
డడుగిడుడుగ శాపమ్మృతి, నడిగెడుగతి మకరి యతని యడుగుం బట్టెన్. 965

ఉ. చక్ర మచక్రవిక్రమమునం జరణంబులు పట్టిన న్భయో
పక్రమవృత్తి గాక యొకపట్టున దాని విదిర్చి వారిపా
చక్రియ నుత్సహించిన ఘనక్రమ మొప్ప మరుత్కుమారపా
దాక్రమణం బొనర్చి సగమంబున నమ్మకరంబు వె డీయుఁడున్. 966

వ. ఘోరంబుగా పోరంబునకు మానంబు గాలంబు చాపంబునం బొదువుటయును. 967

క. కూలంకషకలుషత లాం,గూలము వెస బ్రిప్పిత్రిప్పి కొట్టి యుఁ గోలాం
గూలోత్తముండు కడిఁ కడఁ, జాలక ఘుర్ఘురనినాదయుజాలము వగుచున్. 968

క. గ్రాహంబుం బాదపరిగ్రాహంబుం బ్రాణి మరణగ్రాహంబు ఘన
గ్రాహనిషదీర్ఘభుజుఁ డు గ్రాహావనిపుణుఁడు విదుర్చ నాలోచించెన్. 969

వ. ఆలోచించి. 670

క. దుప్పించి యుఁటికి ఖచరుల, మెప్పించియుఁ దోఁక దాని మెడఁ జుట్టి కడు
న్నొప్పించియు నమ్మకరముఁ, దప్పించుకొనంగ లేక తిరుచరుఁ డాత్మన్. 971

ఉ. లక్ష్మణుఁడు సంగరతలంబున రావణుఘోరశక్తిచే
నక్కజమై మూర్ఛనొందఁగని యౌషధులం గొననిందువచ్చి యేఁ
జిక్కితి నక్కటా మకరిచే నుదకంబులఁ గ్రోలఁబోయి యొ
ట్లాక్కు గిరాకరం బొదయ మెండినఁ గర్జము దప్పె నెంతయున్. 972

క. అని యగచుఁ గని మకరము, దనుఁ బట్టుట కించుక యును దలఁకఁడు హృదయం
బున రాము నిలిపి హనుమంతుని వంటు గనిలుఁ దొరకు దొసఁగులు గలవే. 973

వ. అని చింతించి ధైర్యాతిరేకంబున 974

క. అభ్రనిభంగి నూష్మవిరాభ్రపశరీరుఁ డగుచు విబుధులు మెచ్చ
న్నభ్రగమార్గంబునఁ దద్భ్రము వెసఁ జొచ్చె నివృతకఁ దబిలగతిన్. 975

చ. తిరుణాశను స్తుహత్వమునఁ దజ్జఠరాంతరసీమఁ జొచ్చి సు
స్థిరమతి నాడికావళులు చీల్చుచుఁ బ్రేవులఁ ద్రోవుఁ ద్రుంచుచు
న్నరములఁ ద్రెంచుచుం బవనసంగరరూపమహావిషంబు గ
ర్భరుజయొనర్చ నోడి మకరంబు కరంబు భరంబు నొందుచున్. 976

క. నరుఁడు విషాన్నము గుడిచిన, పగిది సుఁగను నావదిన్న పసరము భంగిం
దిరము చెడి మకర వల్లనఁ, గిరుగఁదొడఁగె మడువు ఏపు తిరుగుడపడఁగన్. 971

వ. జలచరంబులు సుడివడ జలజంబులు చిక్కువడం బరిభ్రమించు నెడ. 978

క. బుడిబుడి నుడుగక కను వెన్, లెడు నెత్తుటఁ దొప్పదోఁగి లేఖాద్భుతమై
వ్రుత్తవరి సంజకడఁగెం, పశరిత యాతువీథికరణి నాసమయమునన్. 989

క. అలసత వాఁ డేఱమునఁ దప్పిలముఖుఁ డగు గ్రాహక్రతిమి రుణమగు మకర్
జలములు రాఁ గుత్తుకఁ ద్రెబ్బె, వుల ద్రోవ్వు బనవఁ జుఁ దవుల్కొనఁ జేయన్. 980

సీ. వనగజంబుల గ్రసించిన రానఁ గావరే యను భంగిఁ బద్మగంధ్యంబు సొచ్చి
నెలనెలనిగఁ గొల్తు నెలకొన్న కృపఁ గాడ నెఱయను భంగిని నింగిఁ జూచు
ధ దురిడు సదమూఁదై నను దాఁచ నవమాడ్కి నుత్తరాశముని గ్రుంకె మొదిఁగియుండు
జలచరం బలుకొంది స్థలచరం బయ్యెనో యను నట్లు లోనికి నరిగి నిలుచు
రామకార్యంబునకు నంతరాయకారి, నైతి నని పంకనిమగ్నయై పొల్కి
బొగలు మిగులఁగ వెడవెడ బురదఁ జొచ్చి, మొనసి యూపిరి వెడలక మ్రగ్గసలి మొసలి

వ. ఘటికయు ననేకవిధ బాలం బరితాపంబు నొందుచుం బరిభ్రమింపం జొచ్చెఁ దత్సమ
యం బర్ధరాత్రంబయ్యె రక్తఘనక్రూరంబుగతంబునను గుముదకుముదంబులనను
జక్రప్రబోధకారణంబునను భాస్కరోదయావసరంబునుం బోలె 981

క. వనచరుఁడ నేను మకరను, వనచర మటు గాన దుఃఖవననిధితీరం
బునఁ జేర్పవలదె యను నీతి, రుణఁబరఁగు నట్టు దాని క్రోధముఁ జేర్చెన్. 982

ఆ. వె. ఇట్టు గట్టుఁ బెట్టి దిట్టతనము నుడి, గొట్టుపట్టి దాని గట్టఁబట్టి
బిట్టు చించి రక్తపిహితశరీరుఁడై, కాడలె నినఁడు మల్లవెడలు కాణి 983

వ. ఉపాయంబున వెడఁగటయు నయ్యుపకృత్యంబున. 984

సీ. తాటంకగచిఘగర్ధగితంబులగు చెక్కుటద్దములు మకరికా వ్యాప్తములుగ
ముఖసరోజంబున మూఁగెడు భ్రమరకంబులమాడ్కి భ్రమరకంబులు నటింప
వలిపపుఁ బట్టుకంచెలఁ బిక్కటిలఁ జేయు తోరంపు కీఁకుఁ జందోయి గులుకఁ
గమికొన్న కామాంధకారంబు వెన్నంటు కైవడి నుగాదలకట్టు దనరఁ
దొవల మకరందబిందుసందోహ మురలు, కరణి సంతోషబాష్పముల్ గ్రమ్మికొన్న
కన్నులమరంగ నన్నుల మిన్న యనఁగ, సౌమ్యసుపక్వ బింబాధరోష్ఠ మొప్ప.

క. కాసారలక్ష్మి భువనోల్లాస నొనర్చితివి దుర్జలచరము చావం
జేసి యని వటునిఁ గనవిచ్చె నెనఁగ మకరి యొక్క చేడియ యగుచున్. 985

ఆ. వె. ఎదుర నిలిచి మ్రొక్కి యేధాన్యమాలిని, నొక్క మానినీ పయుక్తిఁ జేసి
మకరి రూపుఁ దాల్చి మనువునఁ దుండితి, నివటు నెన్నియేని యేండ్లు పట్టి 986

వ. అని తనరూపం బూర్వసంచిత మునిశాపం బెఱింగింపం దలఁచి దిరమై. 987

క. అస్ఖలితాగమవిదుఁడవు, నస్ఖలితాహవున కున్న మహాత్ముఁడవు ను
ద్ధాస్ఖాలితోర్వ్యక్తికి నను, యస్ఖలిత బ్రహ్మచారి కప్పరస యనన్. 988

క. చండకిరణసంకాశుఁడు, చండక్రోధుఁడు తపోవిచారుఁడు గాండి
ల్యుం డను పేరిటి మునినాథుం డొకతఱి నన్నుఁ గని పృథుసుమశరజాలిన్. 991

గీ. మనము గలఁగ ధాన్యమాలినీవృత్తపుష్ప, మాలినీ తపంబు మాలి నీకుఁ
జిక్కువడితి నింకఁ జిక్కులు వెట్టుకు, తీయవిల్తునారి కీయకుమని. 992

వ. చిడిముడిపాటునం దమకించిన యోద్ధగణీదేవత సత్తమునకు నాత్తసంబును సంప్రా
గ్ధవంబును సవినయంబునుం దేటపడునట్టి హితవచనోపన్యాసంబునం జిత్తంబు
మెత్తఁడమి యెఱింగి. 993

క. ఏను రజస్వల నన్నన్, భూసుతగుణ యోగ్యవధునుఁ బొంగెసెను స్నానం
బైనఁ జనుదెంతుఁగ, వయము, నానట్టులు చేయుమని యనఘుఁ దతిఁ దయగన్. 994

సీ. ఏగాన మిది రాహ్యాదరోతువ్యాదయంబు గఁగఁచి విమానంబు గలుగఁజేసె
నేగాన మద్భుతం బెసఁగ రాల్గరఁగిచి వట్టిమ్రాఁకుల నన ల్పుట్టఁజేయు
నేగానము భవాబ్ధి నీఁద నూహించు మౌనీంద్రులనైన మోహింపఁజేయు
గంధర్వకామినీగణముల నేగాన మింపుచునేనియుఁ దలమొత్త నీకు
దట్టిసంగీత మొకసమయమున గంధ, మాదనంబునఁ దగుతాళమానముగను
విస్తరింపఁగ నచటికి నేఁడ్వచ్చె, రావణుండు త్రిలోకవిద్రావణుండు. 995

క. వచ్చి నను మెచ్చి కలదని, యచ్చుపడం దెలుప వినక యనిలహతలతా
వచ్చలిత నన్నుఁ గైకొని, యచ్చపలుఁడు దేలియాడె నభిమతగతులన్. 996

క. అతనికతన నాకదుపు, నతిబలుఁ డతికాయుఁ డనెడునతఁడు వొడమినన్
సుతుఁగొని యప్పటితుఁ డనుర, నతి పనియెన్ వైజయోధపరివృతుఁ దగుచున్. 997

గీ. అంత నాలకనాఁడు నీరాడి వలిప, తెలిమడుగుఁ దెలిపూఁతయుఁ దెలియలరులు
నలర నేనున్న గాఁడిల్యుఁ డనిమొడి జడ, దారి చను దెంచె నలపున్వదారి యనఁగ.

వ. వచ్చి నిజతపోమహానుభావంబున నాదుండగం బెఱింగికొనినవాఁడు గావున నపరిమిత
క్రోధదుర్నిరీక్షుండై. 998

క. ఇంతుల పాపమునకుఁ గుదు, లింతుల యన్యత్రప్రవచన లింతుల శఠల
య్యంతు లోకనికిం గూర్త్రే, యింతుల నమ్మంగఁ దగునె సుమేషునకైనన్. 999

వ. అని నన్నుం గనుంగొని. 1000

మ. మతి వస్వంచన చేసి రావణు నసుజ్ఞాన్యుస్వసృత్రీతిఁ దే
ల్చితి వీవిట్టుపరాధహేతువున గాసిం బొంది నక్రంబు నా
కృతి దుఃఖస్థితి ఘోరమూర్తి వగుచుం గ్రీడింపఁ బొమ్మంచు శా
పితఁ జేసె న్ననుఁ గీకవంశకలశాబ్ధిప్రోజ్జ్వలేందూదయా. 1001

వ. తదనంతరంబున. 1002

క. మదమునఁ దెలియక నిన్నున్, మదధీన ప్రావణుఁడు సుమతిక్రీడం
గదియుట సుతహితయుతుఁడై, యొదుఁగుచు సంఘాతమరణ మొందు నరులచేన్.

వ. అని యివ్విధంబున. 1005

క. వాఁడు కోపించుచుఁ జటు, శాప మొసఁగిపోఁ దలంచు సమయంబునఁ జిం
తాపరతంత్ర నగుచు, న్తాపసిపదములను భక్తిఁ దాల్చ్యముకన్. 1006

చ. కరములఁ బట్టి నన్నుఁ గాఁగ శపించెదె యొందుఁ గామిను
ల్గన మఱి నీతలిట్లుగుటఁ గాదె బుధుండ ప్రతీపదర్శనీ
పరిసరవర్తి గాక యనపాయతపోమహిమానుభావ సు
స్థిరమతి నిత్యసౌఖ్యమును జెంది సుఖించుమి నుండు నెప్పుడున్. 1007

వ. యతివరా శాంతుండవు గమ్ము తపఃఫలభంగంబగు నన్యాంగనాసంగ మసంగుండ
వయ్యును దానిచేయు మహాక్రోధంబున కేలవశగతిం బొందెదవని ప్రార్థించుటయు.

క. అవనీసురవరుహృదయము, నవనీతము పల్కు దారుణవిడౌజమహా
స్త్రోరుద్ధము గావున న, న్నవలోకించి కరుణారసార్ద్రహృదయుఁడై. 1009

క. వ్యర్థ మగునె మద్వాక్యము, సార్థ మగుంగాక ఘోరశాపప్రతిమో
క్షార్థిని వినుము రాఘవ కార్యార్థి త్రిలోకహితకారి యనిలజుఁ డిటకున్. 1010

క. వచ్చి మొసలి నీయుదరము, వ్రచ్చి నతనికతనఁ బాపరాశిఁ దొలఁగి పో
వచ్చి దివంబున కని సెల, వచ్చుపడ నొసఁగి చనియె నదినిజమహిమన్. 1011

వ. మహాత్మా భవదీయచరణారవిందదర్శనస్పర్శనంబులు శాపమోక్షంబు గావించుట
వింతయే. 1012

మ. కపివంశోత్తమ కాలనేమి యను రక్షశ్శ్రేష్ఠుఁ డీరీతి ని
ట్లు ప్రమాణింపలేఁ ద్వత్ప్రయాత్నమున విఘ్నప్రక్రియాలోలుఁడై
తపస్విమిషోచ్చ మృషాస్థితిం బ్రకటతాస్థం జేయు వీనిం బరం
తప ఖండింపుము పొమ్ము కన్గొనుము చంద్రద్రోణశైలాంతమున్. 1013

క. కృతకార్యసిద్ధుఁడవు ని, మ్మతిశాభిష్టుతుఁడ వగుము కీశోత్తమ దు
ష్కృతమునకు న్నన్ను బహి, ష్కృతఁ జేసితి వాత్మ సంతసించితి ననుచున్. 1014

క. తన యుపకృతిఁ గావించి, దనుజుం దనతోడ సురపథమునకుఁ గొనిపో
మనమునఁ దలంచియో వా, నినిఁ జంపన్ ధాన్యమాలిని పనుచు టగయన్. 1015

వ. పనిచి యద్దురాత్ము కాపట్యంబును మహాపాతకధురపంథానసంధానకరణా
ద్యవధసంధానక్రమంబును సవిస్తరంబుగా నెఱిగించి యమ్మహామహు వల

గొని యదృచ్ఛాకార శిల యగుచు నర్ధాన్యమాలిని యంతర్ధానంబు నొందుటయుం
బరమాద్భుతక్రోధసంభరితవ్యాపరయుం డగుచు నాంజనేయుండు కల్మషక్రియా
నిత్యు దైత్యుం గనుంగొనుటయు నెఱుంగమి భావించుచు నతం డతనితో నిట్లనియె.

క. తడసితివి మిగుల నెత్తుటఁ, దడిసితి విది యేమి మంత్రతంత్రౌషధము
లడిగెదవే గురుదక్షిణఁ, బడసెదవే రమ్ము నాఁగఁ బావని కినుకన్. 1017

క. గురుదక్షిణ యొసఁగెద నని, గురుదక్షిణభుజము సాఁచి క్రుద్ధుం డతఁడున్
గురుపక్షు నెమరఁగ నియ, గురుఁ దక్షిణమునఁ జలంబు గొని పోయెడన్. 1018

ఉ. వెక్కసమైన యంతఁ గని వింత శరీరము రూపమూని యా
మ్మొక్కలి రక్కసుండు కపిమూర్ధము శాతనఖాళిఁ జీరినన్
ముక్కుపగిల్చి యెక్కులను ముక్కలు చేసిన దంబునిండఁ బే
రుక్కున నక్కపీంద్రుఁడు మహోద్ధతుఁ డార్చెఁ గాలనేమియున్. 1019

క. సింహప్రక్రియ వానర, సింహంబున కడ్డ మేగి స్థిరధృతి ననుమా
త్సాహారణకరణఖరనఖ, సంహతుల నొంపఁ బవనసంభవుఁడు వడిన్. 1020

ఉ. పాటవ మొప్ప వాలమునఁ బట్టి యదీయ జటాచ్ఛటా సము
త్పాటన మాచరించి వెస దంష్ట్రిలు దుల్చిన దుష్టచిత్తుఁ డ
త్త్రాటక మన్నఁ దప్పటివిధంబు దొలంగి దినేంద్రసూనుఁడై
గాటపువైరి మొప్ప సముఖంబునకుం జనుదెంచి యిట్లనున్. 1021

క. అశ్రముఁడై బాహుబలపరిశ్రముఁ డగు లక్ష్మణుం డరిప్రకరముదై
న్యాశ్రయముగఁ గడఁ దేల్చెఁ బృథాశ్రమ పోనేల యామధరుధరమునకున్. 1022

క. సౌమిత్రి మూర్ఛ దెలిసెను, సామీరిం దోడితెమ్ము చయ్యన ననుడున్
రామాజ్ఞ వచ్చి యయ్యా,రామంబునఁ గంటి మఱలి రమ్మననిన్. 1023

ఉ. ఇంచుక సంశయించి మొగ మెత్తి కనుం బరికించి పోల నూ
హించి దినేంద్రసూనుఁ డిట కేమిటికిం జనుదెంచు వీఁడెన
న్వంచన చేసి యాకరణి వానరమూర్తి వహించె వీని ఖం
డించెద నంచు నెంతయుఁ గడింది మగంటిమి యుల్లసిల్లఁగన్. 1024

క. తేలెమ్ము దురాత్మ యనుచుఁ, గోలెమ్ము విఱిగెడునట్లు క్రుద్ధుండతఁ డీ
కీలెమ్మయిఁ దెలిసె ననుచుఁ, గోలె మ్మన నోరు దెఱచికొని విదళింపన్. 1025

క. పడియుఁ దనుజాధముఁడు గీ, ద్వాసి శతశ్రుంగుఁ డయి వేగ వానరపతిపైఁ
బడినఖరాయుధములఁ గద్దువడి నొప్పించుటయుఁ గొంతవడి కదియుండై. 1026

మత్తకోకిల. కాలపాశముఁ గాలపాశము బాహుదండము దండముం
గాలయాంతకుఁ డీతఁడో యనఁ గాలనేమి మృషాకృతిం
గూలఁద్రోచిన పిండి దైత్యుఁడు ఘోరమాయపురూపముల్
చాలఁ దాలిచి వాయుసూనుఁడు సంహరించుచు వచ్చినన్. 1027

క. ఉక్కఱి మారీచసుతుఁడు, టక్కరితన ముడిగి సుడివడం గపికోలపుం
జక్కరవతి వానెత్తుక, జక్కర పిడెలంగఁ బట్టి చంపె మగఁటిమిన్. 1028

వ. ఇట్లు నిజరూపధరుం డగు కాలనేమిని రణంబునఁ గాలనేమీరణంబు వినం బుచ్చి
యటుఁ దదీయ మాయాజాలంబులోన కాననం బదృశ్యం బగుటయు విస్మయాంత
రంగుం డగు నబ్బల్లిదుండు. 1029

చ. పృథుగతుల నొప్పు నేగి కనియెన్ హనుమంతుఁడు ద్రోణశైలమున్
ప్రథితమహౌషధీలతికాచ్ఛవిభాకరదీపజాలముం
బ్రథితగుహావిశాల విచరత్సురకిన్నరకామినీమణీ
మధురసుధారసప్రచురమానితగానవినోదమూలమున్. 1030

వ. అమ్మహాబలనందన మహౌషధీకంబు ద్రోణధాత్రీధృచ్ఛిఖరస్థితం బగుటయుఁ
దశవిధదివ్యౌషధప్రకటౌషధీలతావితానం బంతర్ధానం బగుటఁ గనుంగొని. 1031

గీ. పరమధార్మికుఁడను జగద్భాగధురంధరుఁ డయ్యెఁ దగు రాము నాజ్ఞఁ బై వచ్చినాఁడ
నీజగత్ప్రాణతనయుండ నీవును జగతీధరసహిష్ణుఁడవు మందుతీఁగెలిమ్ము. 1032

క. అని హనుమంతుఁడు సంప్రార్థన యొనరించుటయు ద్రోణధాత్రీధర మా
తని వగఁగొనదు పయసముఁ జనమున నీరీతియేక వాఁ రాయాపుల్. 1033

వ. వెండియు నప్పవనమానవకుండు. 1034

ఉ. జన్యములోన రావణుని శక్తి యురంబున నాటి రామరా
జన్యుని ముద్దుసేయు నవజన్ముఁడు లక్ష్మణదేవుఁ డిప్పుడా
త్తిగ్మప్రమూర్ఛ నొందిన వడి న్విమలౌషధసంగ్రహార్థమ
ధ్యవ్యయమహాచ్ఛప్రదరయంబున వచ్చితి నిన్నుఁ గాంచితిన్. 1035

క. రఘుపతియులకు పెలవగు, మహీధృచ్ఛ్రేపాదకటకముండవ సాకున్
బహుశౌషధధనముం గత్రివపాదయుఁ డవుగాక యొసఁగినను జగమెల్ల గన్.

వ. ఏను కృతార్థుండ నగుదు నీవును మహోన్నతుండవయ్యెదు నామం గరుణింపవే యని
ప్రస్తుతించి. 1037

క. లక్షింపన్ ద్రోణము ముప్పులక్షించి పెస న్మహౌపలక్షేపముగా
లక్షగజబలుఁడు మునలు వ్విలక్షు లగుచుఁ జూడఁ గసుబలంబున దార్చెన్. 1038

గీ. ఆర్చి నిజదీర్ఘవాలవల్లార్చి కన్నుఁ,గవను సప్తార్చికణములు గ్రమ్మఁజేయఁ
జేర్చి గిరిఁ బట్టి పృథుగతిఁ బెఱచి బలిమి, బెఱికె దంతావళము తూఁడుఁ బెఱికినట్లు.

వ. భైరవాట్టహాసుండై చటచ్చటాశబ్దప్రాగ్భారంబుగా మహామహీధ్రశృంగముత్పాటనం
బాచరించి యావ్వటుశిఖామణి శిఖామణిం బోలె నిజమూర్ధంబున వహించుటయు
సహింపక. 1040

క. గర్వితులు ద్రోణనామక, పర్వతము గాచియున్న గంధర్వులు సమ
ఖర్వమతు లసంఖ్యులు గం,ధర్వులు పోరు మని తత్పథం బాఁగి రుడుకన్. 1041

క. మను సేమఱించి భూమీ,ధ్రము నురవ్యాపదీయుతకుఁ గొనిపోవన్
భ్రమగొని కీశకులా,ధమ నిలు నిలు మనుచుఁ గడు నదల్పులు సెగన్. 1042

క. అని ముసల విసర మెసఁగ, న్వెసరి ముసరి కసరికొనుచు విసువక వెసఁబెం
బసఁ బోసఁగి కవియఁగ నస,మసమసమవిస్ఫురబలుఁడు మసల కపమున్ 1043

చ. అనుపమశక్తియుక్తిఁ బవనాత్మజుఁ డప్పుడు మత్తనాగమో
యనఁ బటువాలతుండమున వియచ్చరసంచయమ్ము సరోజముల్
చిదుగఁగఁ ద్రిప్పి దంతములఁ జీల్చి నఖంబులఁ జీఱి పాదతా
డనముల ముష్టిఘట్టనములం బరిపోవఁగ మోఁది చెండియున్. 1044

గీ. ధరణిభృచ్ఛాయ కృష్ణసర్పము దీర్ఘ,వాలకీలాకరాళంబు వాయుపుత్ర
దరదంశతతిరోమశాతముఁ జేర్చి, కాల్చె నీరసగంధర్వకాననంబు 1045

గీ. చిత్రసేనాదిగంధర్వసేన పటుకృ,పాణములతోన విడిచెను బ్రాణవాంఛ
హనుమకరవాలజర్జరితాంగ మగుచు, ద్రోణములతోన విడిచెను ద్రోణవాంఛ. 1046

క. గురుబుద్ధిప్రియు వాకపి,హరణము సుశర్మగతు రిపుబలాంతకు జిష్ణున్
హరి గిరిభేదిం గల్పక,సురసుమములఁ గప్పి రతిముదంబున విబుధుల్. 1047

వ. లబ్ధజయుండై మహాముదంబున మిన్నుముట్టి మరుత్కుమారుండు మనోవేగంబున.

ఉ. తామస మింతలేక జలదంబు విధంబున నభ్రపథంబునన్
భూమిధరంబు వేడ్కఁ గొనిపోయెను నాథ యదద్రిఁ జూచి శ్రీ 1048
రాముఁడు లక్ష్మణుండును బ్రహృష్టులై పరిప్లుతాంగులై
దీపనమేని పంకజదృగంబులఁ గాంచి భీతులై. 1049

క. భాస్వద్గోత్రుఁడు భవ్యతుఁడు, భాస్వద్గోత్రుఁడు భవ్యతుఁడు బంధుసహితుఁడై
దుస్స్వప్నదోషపటాపృ,తు లై దినదినంబు ప్రముదము నవపరమునన్. 1050

క. కర మద్భుతాకరముగా, గిరిఁ గొని పంతమున మిగుల గిఱికొనఁగా నం
బరవీథిం బఱతెంచెద్దు, గురుబలునిం గాంచి దుర్మతున మనుబుద్ధిన్. 1051

ఉ. అక్కట రామలక్ష్మణుల కాపదవొందెనొ భూమిజాత కే
చిక్కు ఘటిల్లెనో మిగులఁ జెట్టకలంగను గొంటి వానరుం
డొక్కఁడు గట్టుఁ బట్టి పుయిలోడక వేకొనిపోవఁజొచ్చెను
న్నిక్కము ఘోరరూపరజనీచరభూతము గాఁగ నోపెనున్. 1052

క. పసిబాలుఁడు శబ్దంబులఁ, దుదిముట్టఁగ వచ్చి నిపుడు దుర్జనవం బి
ట్లాదవుని రాముని కేయూపని వచ్చెనొ యనుచు వగచి పదపడి కినుకన్. 1053

శా. వైశాఖప్రభుఁడు భూమిభృద్వరధరున్ శ్యామరుచ్చయం గాంచి ఘో
రాకారం బిది కాలుదంచు ద్విరదశ్రేష్ఠప్రభూరగణారావము
స్తోకక్షిప్రత నేయఁ జూచుడుఁ బరిక్షుణ్ణంబు లయ్యెన్ దిశా
దూకంబు ల్గలఁగెం బయోనిధులు గట్టుల్ ద్రెళ్ళె నుల్కల్ వడెన్. 1054

వ. అయ్యవసరంబున. 1055

ఉ. అంబరవాణి యోదశశతాంగతనూభవ మాడు వీఁడు నీ
కుం బెఱవాఁడు గాఁడు కపికుంజరుఁ డారఘురాము దూత నీ
నిం బరిమార్పఁ జూచుటవునే విడురోమరుటంచుఁ దెల్పన
య్యంబరరత్నవంశ్యుఁడు భయాద్భుతసంభ్రమసమ్మనాత్ముఁడై. 1056

క. రోపముతో వ్యాదయుపరి, తాపముతో వహితవ్యాదయు వారుణరణక్ర
చ్చాపముతోఁ దోనయాలము, కోపము విడవాడి యారఘుప్రభుఁ డంతన్. 1057

ఉ. పాయక రామమూర్తికి శుభప్రతిపాదకదేవతార్చనల్
చేయుచునుండె నట్లు కపిసింహుఁడు వే చని కాంచెఁ దుంగభం
గాయతదోఃప్రగాఢపరిఘాత్యుపగూహనలబ్ధశావ్నవి
ప్రాయికలోహితాంబుజపరాగలసద్ఘుసృణప్రవాశమున్. 1058

క. వనచరకులానుకూలము, వననిధికూలమ్ముఁ గాంచి వనచరుఁడు భవాం
బునిధి దరించుపగిది నం, బునిధి న్వేస సంక్రమించి పోయెను వెసలన్. 1059

క. హనుమంతుఁ గూల్చి ద్రోణము, వనధిని వైచెదనవార్యఘ్నఘనన్
దనుజవిభుఁడు దశకంఠుఁడు, పనిచె న్మతిమంతు మాల్యవంతు న్మంతున్. 1060

వ. పనుచుటయు నయ్యామినీచరవరుండు. 1061

క. పొసఁగినపను వటువదికో, ట్లసమబలాఢ్యు లసురులు సహాయులుగా స
త్తసమృద్ధి వేగి యాఁగ, న్వేస ద్రోణముఁ గొంచుఁ బోవువీరశ్రేష్ఠున్. 1062

క. ఇట్లాఁగి ద్రోణ మెట్టిరిఁ, బోట్లాడక విడిచి బ్రదికిపొమ్మనువెడలన్
కొల్లొనవఁ బికితాశన్నకో ట్లాకనిఁ జుట్టుముట్టికో యని తాఁకన్. 1063

చ. పవనకులంబు మూర్ధధృతపర్వతుఁ డందఱ కన్నిరూఢులై
జవ మొసఁగం బదాహతుల జర్జరితాంగులఁ జేసి కొందఱం
బ్రవిమలదంతకుంతనఖరక్షురికాహతిఁ జేసి కొందఱన్
రవినిభుఁ డుగ్రదీర్ఘశికరంబులఁ గొందఱ బిట్టు చంపుచున్. 1064

క. రంహఃప్రక్రియ నసుహృత్సంహతి సంహారణలసదశనికైవడి పే
తాంహుఁడు వాలముఁ ద్రిప్పుచు, సింహధ్వని చేసె దిశలు చెవుడుపడంగన్. 1065

వ. భైరవారావుండై యసురజీవితకాలక్షేపంబుగా వాలక్షేపంబు గావించి. 1066

క. గాలి వసుధాకుపములుం, దూలించినభంగి నగ్గి దూదితునుకలం
గాలిచినపోల్కి సోఁకుల, గాలిసుతుఁడు ద్రేసె వేడ్కఁ గ్రాలెడుమదితోన్. 1067

గీ. ఇట్లు లోకనిష్ఠ నిట్టట్టు పోనీక, చంపి జలధిలోనఁ జల్లు టరయ
వనచరుండు గాన వనచరంబులకెల్ల, నెరలు వెట్టె ననఁగ నెసఁగె నంత. 1068

మ. అరిమర్దాంతుఁడు మాల్యవంతుఁడు మహాహంకారఘోరాకృతి
స్ఫురితుండై గగనాధ్వ నప్పవనసంభూతుం దలంకింప స
త్వరుఁడై యడ్డము వోయి పోకు మనుచు న్వాతూలబాలుండు ను
ద్ధురసత్త్వాతిశయంబుమీఱఁ గవిసెన్ దోర్దర్ప మేపారఁగన్. 1069

చ. మొదలఁ బదద్వయిన్ దనుజుమూర్ధము దన్నిన మాల్యవంతుఁడుం
గదలక మాల్యవంత మనఁగా నచలస్థితి నిల్చియుంట గాం
చఁదగ మహీధ్రభృత్ప్లవనసంభవుఁ డొక్కట నెత్తిఁబెట్టి దు
ర్మదుఁ డగుపంక్తికంధరు సమక్షముఁ జేర్చఁ దలంచెనో యనన్. 1070

క. తదనంతరమున భయదప్రదరద్రుఘణాసిముసలపరశుగదా దు
ర్మదశక్తిప్రముఖంబులఁ, బొదివెఁ బయోధరము ధరముఁ బొదివినమాడ్కిన్. 1071

చ. పొదివిన నంతకేని వెఱఁ బొందని డెందముతోడ నాగముం
గదిసిన పింగదృష్టి యనఁగాఁ బవనప్రియనందనుండు త
ద్వదనబిలంబునన్ రుధిరధారలు గ్రమ్మఁగ బిట్టురంబు బె
ట్టిదముగఁ దన్ని దౌడలు కడిందిబలంబున నూడఁబీఁకుడున్. 1072

వ. తొల్లి గరుడవాహనుండును జక్రధరుండును నగు విష్ణువుతోడం గడంగి పెనంగి యో
హటింపని యమ్మాల్యవంతుండు వివిధమాయాజాలంబులు ప్రయోగించి విఫలం
బగుటకుఁ జింతించుచు నగ్రశక్తి విసరి యదియునుం బొల్లవోయిన నిశ్చలఁగొండి
యుండెఁ బవనవందనుండు నద్దురాత్ము నిజవాలపాశంబునఁ గట్టి గిరగిరం ద్రిప్పివైచిన

ద్రోణంబు దాఁచిన ప్రాణంబులు వదలి తోడిదానవులఁ దోడుచేసికొనం బోవు
చందంబున నంబుధి మునింగె. 1073

క. హెచ్చి పగమాననము ముందు, లెచ్చెడు విరులాంచితౌషధీసుధరసము
ద్వ్యచ్చాయలోహితరుచిస,ముచ్చయము గాంచి రాముఁ డురుచకితుండై. 1074

వ. అరుణోదయంబగుటయుం బున 1075

మ. అనువిద్ధోష్ఠమున సహోదరుఁడు మూర్ఛాయుక్తుఁడై యుండఁగా
ననువృద్ధగుణభూరంబున నిక్కృపతి సింహం బిట్లు చింతించె నో
యి సుమిత్రాసుత సంగరాంగణమునం దీరీతి నిక్కడించితో
యి సుమిత్రాదిక బంధుకోటి కెవ్వరై యేనెట్లు జీవించెదన్. 1076

క. ఏనున్నఁ గూడవచ్చెదఁ, గాని బ్రతుకనోపఁ దిక్కుకంగఁ దుదయింపం
గానున్న వాఁడు మారుతిసూనుం డయుదేక మున్న సుకరుం డగుమన్. 1077

తే. ప్రథితసంజీవనీరవహౌషధులఁ జేసి, వెలయలక్ష్మణుఁ ప్రాణము ద్దెలి యుకుండఁ
గాలఁ జొచ్చెనినుఁడు వల్కరయురయ్యె, దల్లి పిల్లలఁ దిననేమి తగవుగలదు. 1078

వ. భగ్నప్రతిజ్ఞుండనైతి నని కపులంగలయఁగఁ గొనిన వారలు సవిశేషావృధారాపూ
రితలోచనులై రందఱుఁ గొందఱుచితవచనంబుల నాశ్వాసించినం గుదురు వడని డెం
దంబున దినకరునుద్దేశించి కలుషించి. 1079

తే. హారితపనుఁ డగ్రమూర్తి మారయానినోడి, పద్మినీకాము కుఁడు సత్ప్రభానసోడి
లోకహితవర్తి కువలయశోభకారి, తవుసె యూతని లోకబాంధవుఁ డనంగ. 1080

సీ. మిత్రుఁడుగాఁడు నాకితఁ డమిత్రుఁడు నన్నుఁగరంబు భూమి భృ
న్మిత్రునిఁగాఁ దలంచె నతిమాత్రమదీయ శరాగ్నిహోత్ర మి
ద్ధాత్రివడఁక నిప్పుడ పతంగముఁ బోలెఁ బతంగు నేర్చి లో
కత్రితయంబుఁ జీఁకటులుగమ్ముఁగఁ జేయుదె యద్భుతాకృతిన్ 1081

క. అనిరౌద్ర మెసఁగ రౌద్రాస్త్రనిరూఢప్రహతిఁ దరణి ధరణింబడనే
యనిరతాపించెదు రాముఁ, గనుఁగొని యట్లనిరి భల్లుకప్రభుముఖ్యుల్. 1082

మ. నృపమాడావణి వాయునందన సమానీకశస్త్రౌషధీ
విపరీతచ్ఛవిగాక భాస్కరకరావేశంబుగాఁ దోఁప దీ
నపలాపింపకఁ డెల్లవాఁడనని ధైర్యస్థైర్యచిత్తుండ వౌ
దిపరీక్షింపుము మూఁడ యామములు వర్తించు నిన్నిజం బింతకున్. 1083

క. భూమి శయింపఁదగ వల్లవ,జాము ప్రవేశించె నుదయసమయం బగునే
నీమయిఁ దారక లలరెను, కోమలభూమిరుహకోటిఁ గూయవె ఖగముల్. 1084

క. ప్రచ్చన్నెదిరించు దనుజులఁ, దెచ్చును సంజీవనీ లతికలిప్పుడు నీ
కిచ్చునొక్కదము మరల, న్వచ్చు న్మహీనాథలక్ష్మణప్రాణంబుల్. 1085

క. మనమారఁ న్మనమారుతి, వినుమానికమునకు మున్న వినుమావచ్చు
న్మనుమానవపతి లక్ష్మణుఁ, డనుమానము మాను మాత్మ నణుమాత్రంబున్. 1086

క. అంబరమణి సంశ్రితులకు, నంబరమణి కొలఁతుగాని యాతనిఁబడనే
యం బరికింతువె డింపుచలం బెసురుగఁ బనుపు కపిబలము మారుతిన్. 1087

ఉ. సందియమేల యొక్కనిమిషంబునకుం జనుదెంచు నన్మరు
న్నందనుఁ డౌషధంబులు ఘనంబుగఁ జేకొని సావుకు న్మహా
నందము నొంది రామనరనాథుఁడు కీశుల భల్లుకేశులం
గ్రందుగ వానరేంద్రు నెదు రన్నియమించె ననేకకోటులన్. 1088

వ. అయ్యుత్తరక్షణంబున. 1089

సీ. ద్రోణధాత్రీధరద్రుమసంచలనపక్షిత్సుచములాచార లాజములు గాఁగ
విపులకర్కశఘోరరిపుభయంకరదీర్ఘ తరవాలయష్టి కైదండ గాఁగ
సదమలమణివిభాచ్ఛాదిసంజీవనీక్షోణీధరము వెలిగొడుగు గాఁగ
దగ నెమరొక్కనవచ్చి తనచుట్టు నడిచెడి తరుచరపతులు కింకరులు గాఁగ
నిజరయప్రజనితమహోన్నద్రభూరి, పవనసంచారములు బరాబరులు గాఁగ
ప్రకటసంజీవనీధనరాశిఁ గొనుచు, క్షిప్రగతి మీఱ వచ్చెఁ గపిప్రభుండు. 1090

వ. వచ్చి యమ్మహామహీధరంబును యథోచితస్థానస్థితంబుగా డించి. 1091

క. తివిరి కపు లభినుతింపఁగఁ, బవనసుతుఁడు మోడ్పుఁగేలు ఫాలతలమునం
దవిలిచి సరభసగతి రాఘవునింగని యిట్టు లనియెఁ గడు ముద మొదవన్. 1092

ఉ. విఘ్నము లెన్నియేని ప్రభవించినఁ ద్వద్దయవాని మామకో
పఘ్నముఁ జేసినీక యొకభంగిగ మందులు దెచ్చినాఁడ శ
త్రుఘ్నవనాశసావలికిఁ దుష్టి కడున్ జనియింప నింక శ
త్రుఘ్నుని తోడఁబుట్టువున దూర్ణము తెల్పుద మేల గాసిలన్. 1093

మ. అనిశం బెన్నిధిగన్న పేదక్రియ నయ్యార్యాగ్రయాథ్యత్తుఁ డా
హనుమంతున్ బిగియారఁ గౌఁగిటికి దీయం బొంగి మిన్నందె నా
ఘనుఁ డావేళ సుషేణుఁ డోషధులఁ జక్కం జూచి తానేర్పుతె
చ్చిన సౌమిత్రి సుసంజ్ఞుఁడై తెలిసె నక్షీణప్రభాపూర్ణతన్. 1094

క. పృథుసత్త్రితుఁడు మేల్కను, విధమునఁ దెలివిగని రామవిభుసదంఘ్రి
గ్రథితశిరస్కుఁ డగుడు ఘూ,మ్యధినాథుఁడు కౌతుకమున నాలింగనమున్. 1095

వ. కావించె నయ్యగనీపతిం గనుంగొని వనచరులు నపరిమితపరితోషు లైరంత హనుమం
తుం గని యనుగ్రహాతిశయంబున లక్ష్మణాగ్రజుం డిట్లనియె. 1096

గీ. తొల్లి ఖగనాథుఁ డమరులఁ ద్రుళ్ళడంచి, తల్లి వినతను గుణవతీమతల్లి సంత
తమ్ము ముదమొంద నయ్యమృతమ్ముఁ దెచ్చె, కరణిఁ దెచ్చితి సంజీవకరణి వత్స.

చ. వనచరవర్య నీవబలవంతుఁడవు న్మగవాఁడ వెల్లచోఁ
గనుఁగొనిరమ్మ సీత ననఁ గాంచివచ్చితి పంక్తికంఠుప
త్తన మిపు డౌషధంబులు ముదంబునఁ దెమ్మనఁ గొండఁదెచ్చి తె
ట్లు నతి యొనర్ప నేరుతు పటుప్రవరా నిను నీగుణంబులన్. 1097

క. మారుతి యేగతి నీఁగుదు, నీఋణ మస్మత్కులంబు నిలిపితివి సమి
ద్ఘోరస్థలి మూర్ఛకడిఁ, యీరాజకుమారు నెత్తి యెంతయుఁ గరుణన్. 1098

వ. రెండవలోకేశుండవై లక్ష్మణప్రాణంబులు సృజియించితివన్న యని కొనియాడు
చుండె, నపు డమరు లమృతరసాస్వాదంబునం బరితృప్తి నొందిన ద్రోణసానుమ
త్సానుప్రదేశంబుల ఫలరసమధురమధురసానుభవంబునం బ్లవంగపుంగవులునుం బ్ర
మోదమగ్నమానసు లైరి. 1099

క. మిత్రసుపుత్రసుమిత్రా, పుత్రాదులు నిజగయంబుఁ బొడఁగని పొగడన్
ధాత్రీపతియాజ్ఞ నా, ధాత్రీధర ముంచవచ్చెఁ దగ నెప్పటిచోన్. 1100

వ. జంఘాలుండగు నమ్మరున్నందనుండు స్థూలజంఘులగు స్థూలజంఘాదు లనేకులు
పొదివినం జిక్కువడక యొక్కమొగిఁ జిక్కువఱచి యుక్కడంచి యమ్మహౌ
షధీమహీధరంబు నాస్థానస్థాపితంబు గావించి వచ్చినంతట. 1101

క. తన కంతేవాసి మిగులఁ, దనయంతేవాసి ద్రోణధాత్రీధరముం
గొనితెచ్చి వైచివచ్చుట, విని కనుఁగొన వచ్చెనన రవి యుదయంబయ్యెన్. 1102

గీ. ఇట్లు భానూదయంబైన నెల్లకపులు, నుల్లసంబున రాఘవయుక్తిఁ దగుచుఁ
గయ్యమునకు సాయత్తులై కాలు ద్రవ్వ, చుఁటు చారులచేతను వింటఁ జేసి 1103

వ. విషాదవేదనాయత్తుండును బశ్చాత్తప్తుండు నగు దశకంఠుండు. 1104

క. విక్రాంతత్వము డిగి వైరక్రమము దొఱంచి విగతరాక్షసుఁడై ని
ర్వ్యగ్రు స్వచకితక్రమున్, శక్రుం గని యిట్టు లనియె శోకితుఁ డగుచున్. 1105

చ. గురువర రామతోడఁ బగఁగొంటి సహోదరుఁ గుంభకర్ణు సు
స్థిరబలశౌర్యధుర్యు బలజిజ్జితు నాత్మసుతుం బ్రహస్తభీ
కరతరహస్తు సైనికనికాయపతిం గడతేర్చికొంటి నీ
తెఱఁగు నక్షీణతం గడచితి న్వను తోడిజీభూతి చెల్లునే. 1106

క. అతికాయమహాకాయా, ద్యతిలోకపరాక్రములు లయ్యుం బరిది నా
గతి నీక యిట్లు నేనే, గతిసహితులఁ గూల్చి హితులఁ గతి నంపింతున్. 1107

క. శుంభనిశుంభసదృక్షులు, కుంభనికుంభు లనిలోనఁ గూలి రహితదో
స్తంభనిగృహీతు లగుచున్, దంభముగా దెట్లు వారిఁ దఱుమఁగ నన్నున్. 1108

క. హితసుతసోదరబంధుస, హితుఁ హితులచేత దితిజు లీల్గిరి పోరన్
హిత యిష్ట నీకుఁ బ్రసమీ, హిత మిది యని తెలుపు మార్గ భృగుకులవర్యా. 1109

క. పత్తనముం గాలిచి రప్పిత్తయుచే ఘోరగతిఁ గపిప్రకరము లా
పత్తున మిత్తిం జిక్కెఁ గతి, నిత్తఱిఁ జే పట్టకున్న నెవ్విధిఁ బోదున్. 1110

వ. అని సరవానగ్రహణంబును నిజపరాజయంబును జెప్పి. 1111

క. ప్రగ్విభవము విప్రేంద్రతు, భుగ్వనితాకృతము సుంతపాలుపటిమండన్
దిగ్విజయము త్వగ్రహా, దృగ్విలవతగాదె యున్న తేజము నొందెన్. 1112

ఉ. కావున భూమిసుట్చరనికాయసమాశ్రితు లన్న రాధము
ల్లావు దొలంగి సిగ్గటి చలంబు మహీసుతలోన డించి నా
పోవుచుఁ బోవుట్లు భృగుపుంగవ యెట్టు లనుగ్రహించెదో
వావులు బంధికంబులు గన్గొని కావ్యుఁ డెంతయున్. 1113

క. బోధించి బుద్ధి చెప్పినఁ, గ్రోధించినయట్టి సురవిరోధిం బ్రవరో
వ్యాధినిరోధిం బంత్తిశ్రోధింగని నవ్వుచున్ గురుం డిట్లనియెన్. 1114

క. దిక్ప్రభులు దలంకఁగ హుత, భుక్ప్రియమగు హోమకర్మము నొకఁడు యాంపా
స్పృక్ప్రకటిత మొనరిచి యుస, కృత్ప్రబలుఁడ వౌదు వింక దివిజులకైనన్. 1115

ఉ. తూర్ణముగాఁగ వేలిమి యుదూషితమై విధివంతమై సుసం
పూర్ణమునొంద నం దసురపుంగవ వర్మశరోరుచాపని
స్తీర్ణరథంబు పుట్టు నది చేకొని వైరుల వాడి వెట్టినం
జీర్ణపలాశము ల్పవనుచేతఁ బలెంగడు నోహటింపరే. 1116

క. సురు లెంతటివారివా, నరు లెంతటివారు లేక సమచని వైశ్వా-
నరుఁ బూజింపు సుహాలఁ గి, న్నరులు పొగలు మిగులఁ బొగుల వరతరసాసీ. 1117

క. నిఘ్నకృతిగాక వేల్మికు, నిఘ్నం బగునేని రిపుల వేఁచెదు నమము
న్విఘ్నము గల్గిన శమనో, పఘ్నముసరఁ బోదు విది నిబద్ధి తెలియుమా. 1118

వ. అని తన్మంత్రంబును దదాహుతిప్రమాణంబును దత్పశుప్రకారంబును దన్నిధానంబు
ను దద్విధానంబును యథోచితంబుగా నెఱింగించి సమధిగతకాలచక్రుం డగు
శుక్రుం డంతర్ధానంబు నొందుటయు 11

శా. ఉగ్రాంశుప్రతిమానతేజుఁ డగు నయ్యుర్వీశురాడ్గ్రేసర
వ్యాఘ్రాదేశముఁ జాలనమ్మి నిజధైర్యస్ఫూర్తిఁ బోఁద్రోఁచి నీ
లగ్రీవుం బరమేశు నీశ్వరుఁ గడఁకన్ లక్ష్యంబు గావించి పం
క్తిగ్రీవుం డపు డగ్నికార్యకరణాంగీకారచిత్తుండై. 1120

వ. పెద్దయుఁబ్రొద్దు చింతించి యేకనిశ్చయుండై. 1121

మ. మహానిశ్శంకుఁడు పంక్తికంఠుఁ డసదృక్షోణీభృదంచద్గుహా
మహారం బొక్కఁడు చొచ్చి యందు హుతభుక్కుండంబుఁ గల్పించి దై
త్యహితుం డెల్లెడఁ గాపువెట్టి పలరక్తద్రోణికల్గూర్చి ని
ష్ఠ హుతాశ స్సముకొల్పి వేల్వఁదొడఁగె న్సమ్యగ్విధానంబునన్. 1122

వ. దారుణహోమకర్మతంత్రుండును రక్తగంధమాల్యాంబరధరుండును మౌనవ్రతుండును నై
కుక్కుటమార్జారాదిఖగమృగనివహంబులు సంగ్రహించి. 1123

క. దుర్భగశస్త్రాస్త్రంబులు, దర్భలు గా రక్తమాంసదధ్యాజ్యముల
న్నిర్భీతి శ్మశానమహీ,గర్భాభీలాగ్ని వేల్వఁగాఁ దొడఁగుటయున్. 1124

క. గ్రహరాజపరిగ్రహణా,గ్రహమున వెల్వఁగ తమఃప్రకారమున భయా
వహ మగుచు నెల్లయెడ మహత్వమహానిగ్గతమైన ధూమవర్గము పొడలెన్. 1125

సీ. వనచరు లొక్కవలఁటు మనలంకఁ గాల్చు మన్నారేమొ యని దైత్యనారు లడల
ఖచరకాంతలు దశకంఠుఁడు పంపిన కాలిసంకెలలంచుఁ గదలకొదుఁగ
బిలములలో నున్న యెలుకలగతి సద్రిగుహలఁ గిన్నరుల ముక్కులుబిగింప
వసురాధముమహాపదుళ మిట్టుమూర్తిభవించి రోదసి నాక్రమించె నలఁగ
హోమధూమంబు వెలువడి యుగ్రమగుచుఁ, గపులు నివ్వెఱపడిరి తత్కారణంబు
గలుపఁడఁగ విభీషణుచేతఁ దెలిసి, జన్యరిపుమూర్తి రామరాజన్యమూర్తి 1126

శా. తద్ధోమప్రవిఘాతసంఘటనబద్ధస్పర్ధుఁడై పంచెనం
చద్ధాత్రీధరభూరిసాలమహోద్వృక్షాద్రిహాగాయులం
బద్ధాశ్యంబునరావళీమళికితాపస్వర్ధసీకోధశా
వ్యద్ధైర్యప్రథమదబ్జసంభవహాయవ్యాపారవిస్తారులన్. 1127

మ. నలనీలాంగదవాయునందనసుషేణక్రోధనాథుల్మహా
బలసంకాశులు కీశులాతృణమనానాదిక్ప్రరిస్ఫోటనో
వలవిక్షేపులు కామరూపులు దృఢప్రాకారదుర్గాంతమున్
ఖలరక్షఃకరకుంతము న్భయదలంకాపట్టణప్రాంతమున్. 1128

క. పడిఁ జేరి యాహవంబున, గడిఁ జేటిన వారి నూరి కావలి వారిం
గడ తేఱిచి ప్లవగులు బడి, బడిఁ దేఁకుల సద్రిసన్నిభముల నిభములన్. 1129

గీ. విఱిచి ప్రోవులు వెట్టుచు విసరికొనుచుఁ, గోప మొదవంగ ఘోట్టాణకోటిఁ జదిపి
యంగడులు రచ్చకొట్టము లవనిఁ గలిపి, లంక సకలంక నిట్లు కలంచి యాడి. 1130

క. వెండియు వెండియుఁ బైఁడియు నిండఁగ నుండెడు నిశిథినీచరవిలస
ద్భాండాగారము లసవ్య, త్భాండాగారములు నీఱుగావించి వడిన్ 1131

వ. గృహారామసీమాయనోహరప్రదేశంబులు, గలంచి యయ్యుప్తలంబులఁ ద్రిమ్మరి
యుండును దారుణరావణహోమస్థానంబు గనుంగొనఁ జేరక తొట్రుపడుచున్నంత.

క. రాకణుఁ డీమెడ వేలిమి, గావించెడు ననుచు సరమ కడుఁగొనముల వెం
దీవి విభీషణు పట్టపు, దేవి యుపాంశుగతిఁ దమకుఁ దెల్పి చనఁటయున్. 1132

క. బిలముఖమునఁ గిశులు బిల, బిలఁ జని యొకచోట నైలబిలగర్వహరున్
జ్వలనసమర్పణధృతచరు, కలితకరు న్వింశతికరు ఘుటితపరికరున్. 1133

క. కని జెట్టి జీమలుచు, ట్రిసభంగిం బ్లవగు లురవడిం గవిసి చలం
బున నెన్నియేని బాధలు, పొనరించినఁ జలింప కనుగవ మూఁడు ధృతిన్. 1134

శా. నిర్విఘ్నంబుగ హోమకార్య మనుసంధింప న్మహాక్రోధు ల
య్యుర్వీయుట్పత్యనాథయోధులు పురస్తోమాకృతస్థాలికా
దర్వీగ్రంథస్త్రుక్స్రువసమిద్దర్భపాత్రాదికా
పూర్వప్రాకటహోమవస్తుతతిఁ బోకార్చి పెల్లార్చుచున్. 1135

క. వదలని మౌనంబున దశవదనుఁడు నిష్ఠ మెయి హవ్యవాహుఁ గృశానుం
బదిలుఁడయి పూజసేయుచుఁ, గదలక యుంట గని రోషకలితాత్ములై. 1136

క. కనకాద్రి నినుపసమ్మెట, లను గొట్టినమాడ్కిఁ గడుఁ జలంబునఁ గపుల
ద్దనుబాధము దృఢదేహము, ఘనముష్టిప్రహతి నొంచి కదలక యున్నన్. 1137

వ. హోమవిఘ్నముకై యుడిపియుం బొడిచియుం గఱచియు నద్దనుబాధమునం దించు
కయు సంచలనంబు గానక శాఖాచరులు నివ్వెఱఁగంది కంది కుంది రయ్యెడ

క. శుద్ధాంతఃకరణుఁ డగుచు, శుద్ధాంతము సొచ్చి వాలిసూనుఁడు నయుసం
వృద్ధాసుర వృద్ధచయుః, శుద్ధాంతముఁ బంక్తికంఠు శుద్ధాంతంబున్. 1138

తే. చేరి తత్సుందరీపరిచారికాస, మాశ్రమస్రప్రపూర్ణనేత్రాంత మగుచు
నొదుగ మందోదరి కబరి నొడిసిపట్టె, భయదకూపపాశసదృశోగ్రవాలుఁ డగుచు

వ. మందారకుసుమదామసంబంధం బగు మందోదరీచికురబంధంబు వామకరంబునం
బట్టి రక్షోరాజ్యలక్ష్మిం దిగిచినచందంబున మణిమయోన్నతాసనంబు డిగఁ ఖచ్చిఁ

ద్రోచి తొమ్మిదిసందోహంబు కంఠహోమముక్తాఫలయుక్తంబై నేలరాల భద్ర
దంతావళంబు మృణాళనాళంబునుంబోలె నీడ్చికొని పోయి దశకంఠు సమక్షం
బునం బెట్టి నిర్గమియుండై. 1142

క. అజ్జదెలిసి దశముఖ నీ, పజ్జకుఁ గులకాంతఁ దెచ్చి పతివ్రతమునుండఁగ
లజ్జించి వెనుకఁ జూడక, యొజ్జల బుద్ధి విని వమనె హోమము సేయన్. 1139

శా. ఫుల్లాంభోజముఖీ నవీన సుమచాపున్ ఘోరచాపుం గృపా
కల్లోలివ్యధిబాధు రాఘవు శరుం గాఁ బాత్మనూహించి సం
పల్లాభంబులు పొందెదెల్లు కపటోపాయంబుఁ జింతించి ము
న్ముల్లోకంబులమాత సీతఁ గడుదుర్మోహంబునం దెత్తురే. 1140

వ. అని కఠినోక్తు లాడుచు ధరణిం బడఁద్రోసిన నమ్మహితనయు. 1141

క. వలఁ గట్టువడిన పులుఁ గన, నిలఁగు మిగుల దైవమునిషేధించుమఁ దా
వలిగట్టుఁ గదలక రిపు, వలుగక యున్నదవుఁ గాంచి యడలుచుననియెన్. 1142

క. పతి డాఁగురించి సీతా, పతి దెచ్చితి చోరవృత్తిఁ జన్పింప భవ
త్సతి మందోదరి దీనతఁ, బతిసన్నిధిన కపిచేత భంగము గుడిచెన్. 1143

ఉ. వాలికుమారుఁ డాలి బలవంతుఁగాఁ దలపట్టి యీడ్వ దే
వాలిఁ దలంకఁ జేయు ద్రవిణాఢ్యుఁ డితం డని పెంపునొందఁగాఁ
జాలినవాఁడవయ్యు మునిచాకున నూరక చూడఁగాదు నీ
వేలిమి బూదిగాను బడవేయుము మత్పరితాపకారకున్. 1144

క. అని పదరి యింద్రజిత్తుఁ, దనమదిలోఁ దలఁచి పుత్రుఁడా నీవున్న
న్నను దేటి చూడఁగా వచ్చునె మర్కటఘటుపికనుచు శోకించు నెదన్. 1145

వ. పరిత్యక్తనిజహోమకర్మకలాపుండై 1146

ఉ. ఆయతరోషలోహితదశాననుఁ డైన దశాననుండు గా
త్రేయక మద్రభంగిగమకించుచుఁ గేల నమర్చి యుద్ధగన్
ద్రేయుడు నంగదుండు పిరిపిడిన తాలిమి వీడె. నాసురి
స్థాయు దనర్ఘశస్త్రగనుబంధముఁ దత్సతికేశబంధమున్. 1147

క. భీమము విచకితఖేచర, భూమము సంపిహితఘన నభోవలయ మహా
ధూమము నిజసంకల్పిత, హోమము విఘ్నంబగుడు మహోగ్రుం డగుచున్. 1148

క. హోమమ్మనిద్రాపి దశముఖుఁడు, సమూర్ఛితునంగదు న్నిశారింపఁ బ్రబు
త్తు మొగ్గరింపనెత్తిఁగి త్వరితమ్ముననెవసాచ్చి మారుతసుతుఁ దనల్చెన్. 1149

ఉ. ఈకరణిం గడంగిన కపీంద్రుఁ దిరంబుగఁ జూచి దానవుం
డాఁకలి గొన్న మృత్యువుక్రియం బదికుత్తుక లెత్తి వానితోఁ
గాకుల మెల్ల నీరుగ నొనర్చితి వక్షయపుత్రుఁ జంపి నీ
వేకతమండ వెల్లకపివీరులలోన మదం బడంచెదన్. 1150

వ. అని మిట్టిపడి యువ్విళ్ళిట్టుపట్టిం దొట్టి చెట్టుమునికిపట్టు దిట్ట తిట్టులం గట్టి సెలకట్టి యలం గొట్టి సజ్జెట్టులున్ దట్టుఁగఁ జలపట్టి చుట్టుముట్టి మెట్టులమెట్టియు నెట్టన మొట్టియు బెట్టుఁ దిట్టియు నిప్పట్టున నెట్టుపుట్టం గుట్టు మట్టు వెట్టి 1151

క. పగతు న్నిస్త్రాణైర్యాపగతుం గావించి ప్లవగభల్లుకముఖ్యుల్
విగళితమూర్ఛాకళంకులు, దగు వాలిసుతుండు తమకు నగ్రేసరుఁడై. 1152

గీ. కడఁగ నడుమ నున్న కావలివారలఁ, దఱిమి తాయివగులఁ దన్ని చొచ్చి
నట్టిబిలముఖమున నందఱు నడిచిడి, స్వామి రామధరణి విభునిఁ గాంచి. 1153

వ. తాము పోయివచ్చిన కార్యం బెఱిఁగించి తదీయసంభావనాతిశయంబునం బ్రమోదం
బునొందిరి. అధికత్రపావనతవదనయై విజాతఃపురంబు సొచ్చి

క. దరిగడచిన సిబ్బితి సుం,దరి గంధగజేంద్రయానతగుచానఁ గృశో
దరి కమలనేత్ర మందో,దరి కన్గొని శోకగద్గదస్వరయగుచున్. 1154

ఉ. మన్ననఁ గల్పితాప్తులఁ గుమారులఁ బ్రేమ సిభంగిపాటు నీ
కన్నులనిండఁ జూచి గతగర్వతనొందితి మున్న శత్రుఁ ద
రోన్నతిఁ గాంచితి తయినొందితి వేటిచలంబు శౌర్యసం
పన్ననరేంద్రు రాముఁగని భక్తి మహీసుతనిచ్చి మ్రొక్కినన్. 1155

క. నినుఁ బ్రాణయుక్తుఁ గావాఁ,రని కృపరక్షణ మొనర్చి రతితో రాజ్యం
బున నీతమ్ము విభీషణులఁ, దనరఁ బ్రతిష్ఠించి చనుఁ గృతక్రియుఁ డగుచున్. 1156

ఆ. వె. సీతఁ దెచ్చి తప్పుచేసితిఁ గరుణింపు, మనుచు రామభద్రు నంఘ్రియుగముఁ
బట్టుమింకఁ జలము పట్టఁగ నేటికి, వినుము నాదుపలుకు దనుజనాథ. 1157

క. మానవు గద చలము రిపు,న్మానవుఁగఁ దలంచుటయు సుమానవుఁ బాటు
న్నాత్మనమున కనువుఁ గవు నను, మానము నూన మగు ననుపమానవిచారా. 1158

వ. అనిన నిజకల్లభకు దనుజవల్లభుఁడు. 1159

క. కాయంబులు బహుళసుఖని, కాయంబులు వివిధధననికాయంబు లభి
ప్రాయంబులు ప్రాయంబులు, ప్రాయంబులు సతి తృణాంతరప్రాయంబుల్. 1160

వ. కావున. 1161

క. ఆశల జయించుటుడిగి దు,రాశలన జయించి జనకజాత్మాధీశున్
బాశార్వప్రతినిధి న,ద్దాశరథిం దొడరి పోరఁ దగు నాకెట్లున్. 1162

క. తరణీతచ్ఛరధారా,పరిధౌతప్రకటితాత్మ పంకుఁడనై సు
స్థిరపుణ్యలోకసంప్రా,ప్తి రహింపం దలంపుచేసితి న్మదిలోనన్. 1163

వ. అని కృతనిశ్చయుండై. 1164

క. ముకుళితచెయివట్టి మెల్లన, మది తల్లడము డుగుఁబట్టి మాటలు పొసఁగిం
చి దశాస్యుఁ డెట్టకేలకుఁ, దదనుజ్ఞాతుఁడయి కదల తాత్పర్యమునన్. 1165

సీ. బ్రహ్మాండభాండంబు పగిలి బీఁటలువాఱ ద్రుతగతి విజయదుందుభులు మొరయఁ
గల్పాంతబహుళప్రకారఘోరాకార యములువాఖడ్గరోమాదు లరుగ
జలములపై నోడ చలన మందెడుగతిఁ జతురంగబలగతి జగతిగదలఁ
బటుహాటిద్ధరికర్ణపుటభేదన సమర్థ కలితశంఖారవంబులు సెలంగ
శంకశతకోటి సదృశంబు శాతఘోర,చంద్రహాసంబుచే నిజాంసంబు దనర
రథమధిష్ఠించె లోకవిద్రావణుండు, రావణుండు మదాహతైరావణుండు. 1166

సీ. సలలితకల్యాణశరపరిపూర్ణమై షాణ్మాతురోద్భవస్థానమనఁగ
ఘనరాహుముఖకేతు కలితాంబరం బయి మహనీయతారకామార్గ మనఁగ
నధికసారాత్మబాణాసనకలితమై కఠినకాంతారభాగం బనంగ
వరసువర్ణసహస్రహరిపరిస్ఫురితమై నవచండభానుమండల మనంగ
గణితమణిప్రభాధగద్ధగిత మగుచు, సదమలోత్తుంగరోహణాచలమనంగ
నొప్పునరదంబు రక్తగంధోత్తరీయ,మాల్యదైగంధ మెసఁగ సమ్మదిక్కి నెక్కె. 1167

చ. అనుపమశక్తి షోడశరథాంగపరిస్ఫుట నేమి ఘట్టన
ధ్వనియును ఘంటికాపృథురవంబును నొక్కట విస్తరిల్లఁ బె
ల్చన వరదంబుఁ జిత్రగతులం దనసారథి కాలకేతుఁ డొ
య్యనఁ గడపం దదశ్వహ్రేషయంబున కెంతయు నాత్మ మెచ్చుచున్. 1168

క. శకునాపసవ్యగతిదు,శ్శకునంబని యాత్మ నద్దశశిరుఁ డొకయిం
చుక యేని సంశయము నొందక వడితో నడలి యోధతతిఫ్రేకొనఁగన్. 1169

వ. అనర్గళవీరస్వర్గాపవర్గమార్గ నర్గనిర్గళులై పెనఁగుఁడని చేయివీచి. 1170

క. రాముం జంపెదఁ జచ్చెద, రామునిచే నింతెకాని రణరంగమునన్
దీమసమేది చలించితి,రే మఱి పురంబుఁ జొత్తునే యొప్పంగిన్. 1171

వ. అని బరవసంబు గావించె. 1172

క. కపిసేనావార్నిధిపై, విపరీతాసురబలాబ్ధి వెల్లి విరిసెనా
నుపమాతీతమగుచుఁ బొం,గి పయింబడనదియు నిశ్చలితగతి నొనయన్. 1178

క. ప్రాగ్ద్వీపమతఁ బూర్వమరు,ద్విద్విషలోకంబు వారి వెఁడుగుడుపఁగా
నద్వయ మగుసంగరము బ,లద్వయమునకయ్యె సంకులబహులమగుచున్. 1179

క. రజనీచరచతురంగ,ధ్వజినీకృష్టచరఘోరవాహిన్యంఘ్రి
ప్రజనిహతభూతధాత్రీ,రజోనికరజలద మంబరంబున ఘనమై. 1180

క. శరవర్షము విపులోపల, కరకాయుత మగుచు బలయుగవనద్వయి న
ద్ధరసింహనాదగర్జా,స్ఫురితం బై శరకాసరక్తము నదులు గాఁగన్. 1181

ఉ. హత్తిన నక్క నత్తిరాదనయోధులు గండగొడ్డళు
ల్గత్తుల డొంకెనల్గుదెలఁ గట్టెలఁ గోలలు బారుటీటెలు
న్మొత్తముగాఁగ వానరచమూనివహంబులపై విదుర్చుచుం
గుత్తుకబంటి నెత్తురులు గ్రోలుచుఁ బోరొనరించి రార్చుచున్. 1181

శా. మద్యాపానమఁ బ్రభతుణ మదోన్మాదంబుఁ జేర్చి సిం
హాధ్వానంబునభోధ్వనిం చయభిమాపాది గా నెంతయుం
బృథ్వీభృత్ప్రతిభిద్యభంగఘనకుంభిస్యందనారోహులై
పృథ్వశ్వంబుల నెక్కి దైత్యులరియార్తిన్మ్రొత్తిఁ బోరాడఁగన్. 1182

క. రణావకంపులై పా,షాణాసారమున సుభటసామజరథఘో
ట్టాణాశ్వశకటికనికర,ఘోణాపుటములనలంగఁగొట్టుచుఁ గపులన్. 1183

ఉ. దుర్దమభంగి శాత్రవవిధూననకేళి యొనర్చి గట్టి స
వ్యార్ద్రపుటాహవంబున విమర్దితమైన నిశాచరావలిన్
దుర్దశనొందనీక మునిదూషితనాముఁడు కద్దరోముఁ డ
స్పర్ధయఁ జేచి వీరమున నిర్జరయోధుల పిచ్చలింపఁగన్. 1184

చ. కదలి దురం బొనర్పఁగని వృశ్చికరోముఁడు సర్పరోముఁడుం
గడకొని మార్గణానలశిఖానిచయంబుల వానరావలిన్
బడలువడంగఁ జేర్చి ప్రసభంబున వెండియు నన్యసైన్యముల్
సుడివడ నెంతయు న్సమరసుస్థిరులై విహరించిరయ్యెడన్. 1185

క. వెడిదములగు నడిదమ్ముల,జడిదమ్ములమ్ముచు శైలచరయోధులు దం
డడి మార్కొనఁ జేరి కొని సం,దడి కయ్యంబు గ్రహరయ్యఁ దత్పరయమునన్. 1186

సీ. పరిఘధిదారణప్రణిపాతవారణ మృదువపాపసనసమితిధరించి
ప్రేవుల్ద్రాణము ల్చీరియఁగటులఁగూర్చి కత్తుల చిమ్ము గ్రోవ్వులాని

రహిని మేదోహరిద్రాలేపన మొనర్చి నగ లెల్ల నస్థిమార్గణతటి నూడ్చి
పటుకుంభికుంభకుంభప్లవంబుల నెక్కి వాలశైవాలనువ్వలికిఁ ద్రోసి
ముఖజలజలోచనోత్పలంబులు వెలుకుచు, శవనగప్రాంతకీలాలఝురమునందుఁ
బలలఖండాంబుచరజంతువులు నుడివడ, నోలలాడిరి భూతబేతాళసతులు. 1197

చ. అపుడు మరుత్కుమారుఁ డవురా యితఁడే తగెఁ గైసెఁ జాలువాఁ
డపరిమితప్రతాపనిధి యంచు నుగల్వినుతించుచుండ ఖం
డపరశుఁ డంథకుం బొడవడంపఁ గడంగినభంగి గాఁగ శౌ
ర్యపటిమ ఖడ్గభీముని మదారి విరాముని ఖడ్గరోముని౯. 1198

క. ముట్టికొని చెట్టు నీవి, ప్పట్టునఁ గిట్టి యము చెట్టువట్టు మనుముఁ బెం
జెట్టు విసరన్ జెట్టియు, మిట్టిపడం గొట్టె దాని మిట్టకులఁగులన్. 1199

వ. తన ప్రవేసిన భూరుహంబు విమతాళుగావాతి నిష్ఫలం బగుటకు నిర్వేదించి యుత్తర
చరోత్తముండు. 1200

గీ. ఖడ్గరోముని చేతి ఖడ్గంబుఁ దునిమి, యుష్టిఁ సరంబు నిజవాలయష్టి విసరి
శక్తి వైచిన నది నిజశక్తిఁ ద్రుంచి, హరిసుతుఁడు ఘోరపరిపంథి హరిసుతుండు.

క. ఘాలాత్తుఁ డీఁ దనంగ శి,ఘాలి తాఁగంబు వెటికి పరనఁ జూఁ డనుహ్యా
త్ఫాలప్రదేశము అక వి,ఘాలన మొనరించెఁ గడు గుబాలు మనంగ౯. 1202

క. తానవ్వుఁ గాక యనఁగ న, ద్దానవుఁ గాఁక నిటుచంపి తనియన్ మదిరా,
పాన మొనరించి బలుకో,పాన మొనసి యొడలువఱచి పలభుజుఁ డలర౯. 1203

సీ. ధైర్యమందరమహీధర మొకో యితఁ డన రతిశౌర్యశపయోరాశిఁ గలఁచుఁ
గమనీయకాంతిభాస్కరుఁడో యితఁ డనంగ మానసాంధమాయతమంబు బడఁచుఁ
జండప్రతాపానలుఁడో యితఁ డనంగ దానవకుమ్మకాంతార మేర్చు
ఘనరయాంచత్ప్రభంజనుఁడో యితఁ డనంగఁ బలలభుజ్జీమూతపటలిఁ దోలు
హరికుమారుఁడు వాలపాశాభిరాముఁ, డనఁగ దంష్ట్రికరాళవిహాస్యుఁ డగుచుఁ
గోప మొదవఁగఁ గాలస్వరూపుఁ డగుచుఁ, దతనిశాచరప్రాణవాతములు గ్రోలు.

సీ. తుండదండంబులఁ గుండలుండంబులఁ గుంభంబు లట్లు పగులఁ దంచుఁ
గీటకాలంభంగి ఘోటకంబుల నిర ఘాటదర్పవృత్తి గీటడంచు
పహ పద తలవ హాదముల పహ పద పదపంబుల దూండ్ల పగిదిరాల్చుఁ
పృథుకుధంబుల పహ ప్రచ్ఛదంబుల కవిధల ధంబున ఖండముల నొనర్చు
రథికులఁ గలచు విచసారథులఁ గూల్చు, వాశ్వికులఁ జంపువేటాడి వాశ్విపకులఁ
గనలి రణభూమి వీరనర్తన మొనర్చు, మారవసుగిన దాశరథి స్వామి మాటి. 1205

క. సమదగ్రహకూటము లనుసమ, యమహేశ్వరి కూటమైన నాజి ననుగుల
న్సమసామ్రాజ్యక్రమమున, సమయింపంగలవె పవనజమ్ము విధమునన్. 1206

క. అని తన్ను నీవిధంబున, నామిషు లగ్గింప మారుతాత్మభవుండు వా
రనికిన్ వని యొకవస్పుదు, వనితరభేద్యుండయు యుద్ధ మూతనిలోనన్. 1207

ఉ. పన్నగరోముఁ డాప్పుల నభంబవి కుంబితెంచి క్రన్నన
బన్నగమో యుంగ హాస్తులు నెగుచ్చ సరోషశాస్త్రపం
పన్నగతిం గడంగుటయు మారుతి వెన్కకుఁ ద్రోచి తానిరా
పన్నగభీకరీదుఁ దరిగ్న నగుఁ దంగముఁ దమ్ము తాకృతిన్. 1208

తే. సప్పరోమ నీగుదప్పు బడంచెవ, నిలుము నిలుము నాఁగ నీలుఁ డేఁచి.
వెమ్ము దన్ని నిలువ వృశ్చికరోముఁడు, నీలుఁ డాఁకఁ బోవ నిలిచె నమ్మ.

క. వృశ్చికరోముఁడు నీలుని, నిశ్చయధృతి నంగదుఁడు ఘటించనూ పహతుఁడుం
బశ్చాత్స్థితి నురుపమరవి, పశ్చిమ్యాసు లమరవరుఁ బ్లవపులుఁ బోగడన్. 1210

వ. తలపడి. 1211

క. విగ్రహా మొనరించు నెత దు, రాగ్రహుఁడై యగ్నివర్ణుఁ డవలించుమ భూ
పాగ్రణి దశరథసహితా, ధాగ్రసుతుం డాఁకెఁ గ్రోధ మధికము గాఁగన్. 1212

వ. ద్వాదశద్వాదశాత్మమండలంబు లేకీభవించిన చందంబునఁ బ్రదీత్తాగ్న లోకకోటి
రైనవిధంబున నిజతేజోనలంబు విరోధివాహినీనీరసారణ్యంబు దహింపం దాఁకి.

చ. క్రమమున శంఖ మొత్తి నిజకాయకరాకృతి గంటగొట్టి సం
భ్రమమున దొఱంగి సంశయము మాని సమగ్రశకకంకపత్త్రప
త్త్రముల శతాంగగంధసహితమ్ముగ నొక్కగఁ బూజసేసె న
ష్టు మొనసి యగ్నివర్ణుఁ డగు పున్యజనాగ్రణి రామమూర్తికిన్. 1214

గీ. వాఁడి రాత్తుఁడు పునగాకృతిసహిత, వీరవాకస్థిరావాసవిశదబుద్ధి
యగుచు శ్రీరాము భానువంశాబ్ధిసోముఁ, గప్పె శరముసుదుంబుల నొప్పిమిగుల.

క. లసలీలవ మవలీలఁ బ్రలవదిభము తెమల్చుభంగి ల స్త్రకమునక
య్యవనీవిభుఁడు వలీముఖు, లవలోకింపంగ విఱిచె నమ్ముశభంగిన్. 1216

క. విల్లు దునిమి తోడన పటు, భల్లంబున దైత్యురథము భగ్నముసేయం
బెల్లాప్పుచు నురవడి నృపుతల్లజుపై వాలుఁ బలుకఁ దాల్చి మొనసినన్. 1217

గీ. అలిగి కాకుత్స్థకులకలశాబ్ధిసోముఁ, డంతకాకారమునఁ జేర్చి యగ్నివర్ణు
మస ముగనగ్లభూపాలశస్త్రవని, డొల్లగా నేసెఁ బటుచండకల్లనిహతి.

క. అంతకమున్న విలకుసుమ,శ్రాంతకనిభు లంగదప్రహస్తాంతికులున్
గంతు లుడిపి రెుఱింరించిరి, గంతుగొన స్సర్పవృశ్చికతనూరుహులన్. 1219

గీ. ఖడ్గసర్పవృశ్చికతనూరుహులవారు, తవయు వాలితనయుదహనతనయు
లురక గూలుమతులు సుగ్రీవుఁ డగ్నివర్ణుఁ బోరిగొనుట రావణుండు దెలిసి.

క. కనికరముగ వ్యాసకుంభుఁడు, గనికరముఁ దలంచికొనక ఖలుఁడై దోఃకుం
గనికరయుగదశనుఁడు ప్లవగనికరముం జీల్చికొనుచు గర్వస్ఫూర్తిన్. 1221

సీ. ఖచరవిస్మయవిశిఖశిఖాకలాపము బడబాగ్నిపై వార్ధి నడచినట్లు
శాతాస్త్రకుండాండజప్రభూతముపైఁ గ్రూరసర్పం బెదుర్కొనినయట్లు
లమితప్రభాజాతపార్కబింబంబుపైఁ బటుతమఃపటల ముప్పొంగినట్లు
ఖరశరనఖరమా కంఠీరవంబుపైఁ గ్రొవ్వి సామజము కాల్గ్రొవ్వినట్లు
క్రోధశతకోటి దంభోళి భూధరంబు, డీకొనిన యట్టులు హుటాహుటిగ దశాన
నుండు గండుమిగిలి దోఃప్రచండలీలఁ, దలపడియె రాముఁ గ్రూరశాత్రవవిరాము.

క. నరసింహాకృతిఁ బూనిన, నరసింహు నెదుర్చు రాక్షసపలాదన మూ
ర్తిరహించిన కనకకశిపు,కరణిం గపిరూప సురనికర మొదఁగఁగన్. 1223

గీ. స్ఫారవిస్ఫార మంబుస్థలిఁ బకుల్పఁ, బొట్టక్రొవ్వెగ నిట్టులు బిట్టుడిర్చి
ములుకులను బోలుపలుకుల మున్నుకొంచి, మొనసి సాయకవృష్టిచే ముంచె నతఁడు.

క. దర్పముఁ గార్పణ్యంబుఁ దవర్పఁగ నాయ్యూ దలిర్ప వనవధమహో
సర్పము ఖశరావలుల న్విహాగ్నతిగుల నాథు నొంప నాతఁడు గినుకన్. 1225

క. హుమ్మని హుమ్మని కరిసిం,హమ్ముపగిదిఁ బోదివి విగ్రహమ్మున రిపుదే
హమ్ము చిమ్ముఁగంగ శరనిక,హమ్ములు నిగిడించి యుగ్రహమ్ము మిగులఁగన్.

క. దాశరథి యిట్టు లనియె, న్నాశరుల కగ్గమైతి నాశమగుమహీ
నాశర నిశఁ గావవశమె, కేశవ లోకేశ గగనకేశులకైనన్. 1227

ఉ. కావలఁ జెందలంబడి లభంబుమ క్రోధము లేక సాధులై
కానల నున్న తాపసులఁ గాఁతియు వెట్టఁగవచ్చు నీలువుం
గానలఁ జోరవృత్తి నిముసంబునఁ బట్టఁగవచ్చు మత్కృదం
బానల మోర్చె దిట్టులు దశానన విప్రకనీ విధూనసా 1228

వ. అని మర్మభిదారుణంబుగా నాడి క్రోధోద్రేకంబున. 1229

శా. ఆలీఢాంఘ్రిస్థితుండై రాఘవుండు దైత్యస్వామి నొంచేయుచో
గోళీకాదివ్యగంధుల ద్రుటద్ధరభ్ గ్రూరదృష్టి నొంగొం గ్రు

త్యాలీఢస్థుఁడు పంక్తికంధరుఁడు శ్రావ్యస్ఫూర్తి శోభిల్లఁ జా
పాలీఢాంకరణంబు మీఱఁగను సాహంకారహుంకారుఁడై. 1230

గీ. కదిసి కపికోటి శోకమూల కొదుఁగఁ జేసి, రాముఁ దలఁకింప వాఁడు క్రకచరశ్మి
నమరుచుండిన నభమునఁ బైశ్యాగ్నిశస్త్రప్రదర్శన మయ్యెఁ జూచి తత్ప్రతి యమునకును.

మ. రథియై రావణుఁ డుగ్రసంగరకళారంభంబుఁ గావింప భూ
రథియై రాముఁడు పోరుటొప్పదని యుగ్రామాత్యు లూహించి సా
రథి గా మాతలిఁ గూర్చి దివ్యరథ మారాజన్యపంచాస్యు నీ
రధి గాంభీర్యునిఁ జేరఁ బంపి రమరారాతుల్ సురారక్షితిన్. 1232

గీ. ఇట్లు పనుప నిజధ్వజాహీనయుగములు, మెఱుఁగు మెఱుఁగుగ నరద మమ్మహితవేళ
భూవరునిఁ జేరవచ్చె నప్పుడు ప్రగాఢి, విస్మయమునొంది యమరులు వీక్షించిరి.

చ. కనుఁగొనుచుండ రామసముఖంబుగ నుంజమునొందె భాసమా
ననిబిడఘంటికాఝణఝణంకరణస్ఫుటభీమనిస్వన
ప్రవిహితకర్ణగర్భదిగిభప్రబలోచ్చలితాంగ మంచితా
భిమతపతంగవేగ మగభేదిరథాంగ మథంగవైఖరిన్. 1234

వ. చనుదెంచిన యద్దివ్యరథంబు మణిప్రభాపటలపిహితదిశావిభాగంబుఁ బ్రదక్షిణనమ
స్కారపూర్వకంబుగా మాతలిప్రార్థనం బనఘుం డధిరోహించె. 1235

క. తనవారి కుత్సవంగ, న్నాతనకేతనదివ్యతారథ మధిష్ఠింపన్
దివకరుఁ డుదయాచలముం, దివకరణిం బొలిచె రామదేవుఁడు పెంపున్. 1236

ఉ. మాతలి మాతృకృత్యము సమాప్తి మొనర్పఁగఁ జిల్లు బూని ధా
త్రీశలనాథుఁడై తనదు దేజముఁ బొందితుణంబు మీఁటఁగ
ర్మాతులితోగ్రవాక్యముల రాక్షసనాయకు నొంచి వైచెని
ర్ఘాతలసద్ధనుష్కరళరంబు గరంబు దరంబు గాఁడఁగన్. 1237

క. కాఁడిన శోకింపుచుక తూఁ, గాడి నరాధుండు ధైర్యమమర భయమాఁ జ
క్కాడి తమ పెల్లుకు బలుప్రు, కాఁడితఁ డని నాఁగడే సమధికస్మయుఁడై యేచున్ 1238

క. తోమరమువైచి మాతలి, తోమరలుప్రు మురద మనుచి యూర్ధ్వగతి నా
రాముని మఖాంబుజాబు శిలీముఖముల నించె నలవలీ ముఖులవేళన్. 1239

క. తనసారథి నొచ్చిన నృప, తనయుఁడు కోపించి రిపురథప్రాకటనా
తనకేతనపాతనమం, తన యొరిచి రోమకలుషితముఖుండగుచున్. 1240

క. రథ్యముఁ గూల్చి విమతా, సాధ్యుఁ డతండేసెఁ గఁ దేరుఁ జక్కాడి ధను
ర్మధ్యము తెగిచేఁ దశా, స్యు నిత్యంబున వారలెల్ల నివ్వెఱపడఁగన్. 1241

తే. అంతఁ దత్పూర్వదిక్కోణ యనఁద మాయు, శర్య్వ గావించి తెచ్చిన దానినెక్కి
మఱియు విఘులు పూని రామమహీకాంతు, నెమకఁ గదన యవిస్మ యాస్పదముగ నర్చె
వ. ఆదశరథనందనుండు. 1243
క. పదివిండ్లెక్కిడి శరములు, పదిపదులుగ విగిడ్చి యొక్కఁ బడపడి శరము
ల్పదినూఱు లెక్కిడింతున, పదియుండై నను రామభద్రుఁడు మఱియుక్. 1244
క. మునుకొను నైశమునఁ గ్రమ, మ్మున నా విశరంబులే మునువైచి య
య్యను వెనుక వైచినశరం, బుదుదాఁకె కొక్కి నిముసముఁ జిట్టుగక్. 1245
ఉ. పూర్ణధృతి న్నరేశ్వరుఁ డపూర్వశరంబులు నాఁటఁ గూర్చుచు
ల్దూర్ణముగాఁగ నేయుటలుఁ దూణములోని శరాళిఁ గొంటలు
న్నిర్ణయ మొప్పఁ దోఁప నొకనేర్పున దక్షిణహస్త మొప్పఁగం
గర్ణముఁ దాయకుంట కనఁ గానకుఁ దక్కెఁ గలానువంబునక్. 1246
సీ. పావపంబులు కంకపత్రము లగులమ్యొ మపరనంబులు బాణ యుతములయ్యె
నంబరంబెల్ల ఖగాకీర్ణ మయ్యెను శరమయంబయ్యె సాగరము కరము
నాశుగపరిపూర్ణ మయ్యె రోదసి యయ్యె మందురంబులు కాండమందిరములు
కోశపూర్ణములయ్యె గుములతాభవనము లతికదంబములు పూర్ణ లయ్యె గిరులు
రామరాజన్యమాన్యధారాధరంబు, ప్రమదమగ్గానగర్జా ప్రవీణ మగుచు
పారసీకంధ్రసాయకాసారమనను, మొనసి రావణసుధరంబు మీఁద మురియు 1247
గీ. ఆదరించి మనువుఁ దరవారుఁ బంపిరె, దద్ధనుల కొండ దపులనీ కుఁ
గూడదనుచు మిగుల గూఁడుకట్టినభంగిఁ, బఱపె నంబకములు పార్థివుండు 1248
క. వడి చెవక పొలసుదిండి యు, నడివోవని తాల్మికల్మి నొప్పు చిలుకుల
ప్పొను ప్రదము తోఁక కొంచిక, నడ మోసులగతి దారుణ క్షత యుతులై. 1249
వ. ఇరువుర వనోన్యవిశిఖకాంక్షాపరాయత్తులై క్రోధమిద్ధహస్తియుగంబుచందంబు
నఁ బరివేషాంతర్విభాసితభాస్వద్బింబద్వంద్వంబు చందంబున రక్షోరణంబులు నెఱపుచు
మండలీకృతకోదండకుండలులై మండలాదిస్థానపంచకంబులు నెఱయం బ్రస్వరగక్త
పరిషిక్తనానాముఖాయుధంబులు మహోదధితరంగంబులకుం బ్రవాళలతావితాన
ప్రకారంబు గావింప నుద్దవిడి నుద్దమజమనుజగల్లభులు పోరాడుచున్న సమయంబున.
గీ. ధర్మగుణయుక్తిఁ బాసి వక్రమ్మున విమతు, చిలుకు రావణు చిలుకులు చేరి రామ
చంద్రుగారఁడి యధోగతిఁ జెందకున్నె, యనఁగ నృపుమాని పాతాళమంటఁ జొచ్చె.
గీ. శరధి యన్నిఁచి సద్గుణస్ఫూర్తి కొంది, యధికదైత్యారి పాణిగ్రహణ మొనర్చి
నట్టిసాయకలక్ష్మి వెల్లడికట్టయున, గలుగ దానవఘోరులఁ గాపుబిధి 1252

క. నిర్ఘాతపాతవిస్ఫురదర్ఘ, నర్ఘోషము నిక్కటిల్ల నాఱుశరంబుల్
దుర్ఘటవేగం బొప్పఁగ, దీర్ఘభుజాబలుఁడు రామదేవుఁడు వైచెన్. 1252

సీ. పార్థివుం డేఁచి సర్పముఖాంబకం బేయ గరుడాస్త్రనిహతి రాత్రిచరుఁ డడంచు
నాగ్నేయసాయక మసురేంద్రుఁ డేసిన వరుణాస్త్రనిహతి భూవరుఁ డడంచు
సర్వాసహాభర్త పర్వతాళుగ మేయ నింద్రబాణహతి రావణుఁ డడంచుఁ
దివిరిదశాస్యుండు తిమిరాస్త్ర మేసిన భాస్కరాస్త్రహతి భూపతి యడంచు
సింధురశరంబు మానవసింహుఁ డేయ, సింహశరమున దానవసింహుఁ డడఁచు
నివ్విధంబున వడి నితరేతరాస్త్రఖండన మొనర్చుచుండిరి భండనమున. 1253

క. కంధరపృథుతరమగుం దశకంధరుఁడు నిగుడ్చ నృపతికంఠీరవుఁడున్
గంధవహాశుగమున నరిగం ధరణింగూల్ప నలిగి గంధాంధుం డై. 1255

క. శూలధరుఁ డొసఁగితం దన, శూలము రాఘవుని యురముఁ జూచి విసరుడున్
భూలోక మెల్ల వహ్నిజ్వాలాజాలములఁ గప్పి వచ్చెడు నెడలన్. 1256

గీ పిచ్చలించుచు ఖచరులు విచ్చి చనిరి, యచ్చెరువు నొంది కపులు హాహారవంబు
లిచ్చి సురలు రక్షణ మెచ్చుకొనిరి, చచ్చెఁబో దీన శ్రీరామచంద్రుఁ డనుచు.

తోటకవృత్తము. మాతలి మెచ్చ నమానమతేజో, రీతి నరేంద్రవరేణ్యుఁడు కీశ
ప్రీతికరంబుగఁ బిడి యొనర్చె, న్నాతిదివస్పతి సంచితశక్తిన్. 1258

క. ఈలీల నద్రిచరవరు, లాలోకింపఁగ భీకరాలోకుఁడై
శూలము సురలోకవ్యాదయ, శూలము బ్రజలోష్ఠపటుకసూలముఁ గూల్చెన్. 1259

మత్తకోకిల. శక్తిచే నిజశూలశక్తి కృశత్వ మొందిన నాహవో
ద్వృత్తుఁ డుద్ధతకంధరుండు మహోగ్రసాయకముం జయా
సక్తి నుద్ధతిఁ బూన్చె తన్నృపచంద్రు తేరిసిడంబు సం
సక్తవానరసంచయంబు విషాద మందఁగఁ గూల్చెన్. 2601

క. సాధ్వసముగ నిజదివ్యరథధ్వజము దశాననప్రదరభీకరధూ
మధ్వజమునఁ బడినఁ బ్లవగధ్వజనీనాథు లడలి కనుఁగొన నలుకన్. 1261

క. రఘునాథుఁడు విశ్వామిత్రుఁ డొసఁగినట్టిసాయకములలో
పామద్రాపతిదత్తరమోఘశరంబు లేయ నసురేంద్రుఁడున్. 1261

గీ. సహస్రశేఖరుండను నస్త్రయమునిడఁగ రవము కలపశము, ఖఁగడ పునిండ
భూనభోంతరమంత్రసంస్కరణ నిడుఁ, జేర్చె రక్షణుఁడు బోర్చుచుఁడు. 1262

గీ. పటులవణవార్ధిఁ బుడిసిలింపంగనైనఁ, గరఁగి వింధ్యంబు వణఁగఁ ద్రొక్కంగనైనఁ
జాలువాఁ డయిదెంచె నచ్చటికిఁ గుంభ,సంభవుండు కుగాకులాసంభవుండు. 1263

ఉ. వచ్చి నరేశ్వరుల్ జయ మహర్ష్యము నీ కగు నంచుఁ దెల్పుచున్
గ్రుచ్చి కవుంగిలించుకొని ఘోరవిరోధిశరాళి నంతయున్
నొచ్చిన కాయము న్నిజమనోహరహస్తముచే స్పృశించి తెం
పచ్చుపడంగ నిట్లనియె నమ్మునినాథుఁడు భక్తి మెచ్చఁగన్. 1264

క. దశకంఠుఁ ద్రుంచుటకు, విశదింపఁగ నోపునట్టి వరవు దెలిపెదన్
దశరథరాజసుతా విను, దశరథరాజాని వినుము దాని తెలుంగున్.

సీ. హరిజగద్బంధుఁ డఘాపహారి సహస్రపాదు సత్త్వాధారుఁ బరమపురుషుఁ
గమలానుకూలుఁ డక్రప్రియుం బుణ్యజన ఫలప్రదానుఁ డూర్జ్వఖగయాను
సవిత్రత్రయీపుత్రిపారాధ్య కాలంబు ఘనవిభావస్వభిఖ్యాదనోజ్ఞ
వపుఘు దేవోత్తము ఘనవిగ్రహుఁ బూర్వగాంత మిత్రుఁ డవ్యాత్ము విచిత్రచరిత
నిష్ఠుర ధ్వాంతధ్వంసనచాతు నిర్వికారుఁ, బ్రాకటుకీలుఁ బీతాంబరరుచిజాల
శచ్యుతు ననంతుఁ బుణ్యాధిరాగ్రగణ్యుఁ, బ్రస్తుతించినవారికిఁ బ్రాఁత జయము. 1266

భుజంగప్రయాతము.

త్రిమూర్తి స్వరూపు న్సుధీపాపదీప్తున్, భ్రమాశోకసంతాప రాశివియూప
స్వమీచీనభక్తిం బ్రజాతాంతరక్తిం, బ్రమోదంబునం గొల్వ భద్రంబు గల్గున్. 1267

కః కస్తిదోలఁగఁ నుదుకొలవా, స్వస్తి యగుం గావ ఖగకథస్తిం దురితా
పాస్తవతిఁ గొల్వ మనుచు న్గస్తి తెలిపి చనిన సమధిక కుతూహలుఁడై. 1268

క. భాస్కరు నాశ్రిత సుశ్రేయస్కరుని సహస్రకరునహస్కరు విపులో
రస్కుఁడు రాముఁడు భక్తిపురస్కరుఁడై నయము మెసఁగఁ బ్రణుతులొనర్చెన్.

వ. అనంతరం బయ్యనంతరత్నాకరశరత్నాకరాభినవసుధాకరుండు ప్రభాకరుంగూర్చి
దివిజవిరోధి దశశిరోధిశరధారా పవిత్రస్నాతుండును దివ్యదధదిత్రాసనస్థుండును
ధరాగ్రధిరతుండునై సూర్యుం దర్శ్యముండు భగుం దేమనివి యాదియగు నష్టోత్తరశత
మహానామోచ్చారణంబు గావించి మిత్రరవిసూర్యభానుఖగపూషహిరణ్యగర్భమరీ
చ్యాదిత్యదితదీయ ద్వాదశనామోపన్యాసంబు గడిపి సౌరసూక్తంబులు పఠించి
యగస్త్యోపదేశప్రకారంబున. 1270

తే. హృదయ మలరంగ నాదిత్యహృదయపఠన, మాచరించి తదీయదయాసమృద్ధి
నధికతరతరుఁడగుచు నయ్యధిపవరుఁడు, గట్టిగాలుఁ దాల్చె దశరథుని గెల్వ. 1271

శా. మారీచాధము దుస్సహోద్యమున ఛద్మస్ఫూర్తివై మున్న మ
న్నారీరత్నము దొంగిలించితివి కానం గాన నస్మద్ధనుః
స్ఫారామోఘశిలీముఖప్రహతులన్ ఖండంబు లొండొంతు నో
రోరీ రావణ దుర్మదాంధ యిఁక నా యాహవముల్ చెల్లునే. 1272

క. నారీమణి సీత మఱు, న్నారీమణిపూత నిచ్చినం దనుజులు మ
న్నారిపుబ్రదికెదేరు, న్నారివేళ నటుగాక నను మార్కొనఁగన్. 1273

వ. అని కఱుకుగోరకలనఱుపులం బోని చుఱుకుఁబలుకు లల్కొలుపు నెఱకులు గాఁడ
నాడి యంతనిలువక. 1874

మ. ఉదితధ్వానదనుర్గుణుం ప్రథమోద్యోగుండు కామత్స్థుఁ డి
ర్వ్యాదిభీమప్రసరంబు లేమటయు నిష్కోపం దశగ్రీవుఁ డి
ర్వ్యాదిభీమాస్త్రముఖేని యొక్కొ మొగిఁ బైపై నుగ్రప్రాస దు
ర్మదశక్తి ద్రుఘణాముఖంబుఁ బఱపఁ గుంభద్విధ్విస్వరూపంభుఁడై 1275

గీ. శిఖిశిఖాముఖ ముగ్రవిశిఖ మసురశిఖామణి యురంబు గాఁడఁగ రాముఁడేయ
విగతధర్ముఁ డశాంతుఁ డై నగుచుఁ జావు, వోనిమూర్ఛ మునింగె దశాననుండు. 1276

ఉ. చచ్చె దశాననుం డని విషాదము నొందిరి రాక్షసాధముల్
ముచ్చట లాడుచున్ ఖచరముఖ్యులు సమ్మదము దిరెల్లభూ
భృచ్ఛిరు లిచ్చ మెచ్చుచు నభిస్తుతి చేసిరి రామునిక్రమం
బచ్చోటు వాపె నుద్భట రథాంగశతాంగముఁ గాలకేతుఁడున్. 1277

క. కొంతవడికి దశముఖుఁ డొ, క్కింత తెలిసి యెల్లదిక్కు లీక్షించి సమి
ద్భ్రాంతి నరదంబు ద్రిప్పితి, సుంత కడిమిలేక యనుచు సూతుఁ గినియుచున్. 1278

వ. తదీయప్రతివచనరచనానుకూలుండై. 1279

క. ముఖము లెగయించి కలహోన్ముఖుఁడై దశముఖుఁడు దేవముఖభయదశిలీ
ముఖుఁడై నిజసారథి కభిముఖుఁడై యనరథము నపఘముఖరాంతకుపై. 1280

వ. అని పలికి యతం డట్ల చేయ. 1281

గీ. మలయుఁ కీలాలధారలు మదముగాఁగఁ, గరధనుఃకరవిశిఖశీకరనికరము
కరము దనరా దైత్యకుంజరము పేర్చి, తీవ్రగతినన్నృపతి పింగదృష్టిదాఁకి. 1282

ఉ. నిక్కుపుబంటు వోలె రజనీచరయోధులు నవ్వఁ గొంచపున్
ద్రుక్కుడిమూఁక సేర్చి కడు మోదము నొందెద నీవు నీవపే
రుక్కుగలాని రావణు మదోద్ధతు మార్కొని వంటుమీల్లమ
తైక్కు శకంబు చొచ్చుకతి నాల్గిద నైతివి మానవాధమా. 1:83

క. కాయలు పాకులుఁ గూడుగ, మేయుచును జరించుట్టి మేటివి నీకుం
గాయలు పాకులుఁ గూడుగ, మేయుచును జరించి కొమ్మమెకములు బంటుల్.

తే. తాటకాదులఁగూల్చి వనాటుపతుల,చేఁ బనల్గాని వార్నిధి శిలలు నిలిపి
మచ్చరించెదు నీవొకమాయికుఁడవు, గాని నిక్కపుమనుజుఁడవే నరేంద్ర 1285

క. మానాభిమానములు నవ,మానంబును నీకు లేవు మానిసి వోలెం
బూని విహరించెదవు గుణ,హీనుండవు నిన్నెఱుఁగనే సత్త్వనిధీ. 1286

చ. చలమున నన్నెదుర్చుటకుఁ బాలక సంద్రముఁ జొచ్చితేనియుం
బలమున మోచి తేనియును బ్రద్దలుగా మహి వ్రక్కలించి యు
మ్ములఁ బకళించి తేనియును బ్రోడునఁ బడ్లిగిలించి తేనియుం
దెలియక పాఱువాఁడ వయి తేనియుఁ జంపక పోవనిత్తునే. 1287

క. అని కార్ముకదళకగుణ,ధ్వనిగర్జాయుతుఁడు నాయుధతటిద్వ్రాతుఁడున్
ఘనుఁ డసురుఁడు శరధారల, మునిఁగించె బ్రామశైలముఁ గపులు వడఁకన్. 1288

క. క్ష్వేడాభీమండై ప్రక్ష్వేడన విసరములు విసరి వెఁడియు నిషువుల్
తోడన రోదసి నిండఁగ, వాఁడి మిగుల వైమనస్యావసరముఁ దుదన్. 1289

మ. క్షతనిర్యద్రుధిరప్రవర్షుఁ డురుమేఘశ్యాముఁ డారాముఁ డు
న్నతకోదండమహేంద్రచాప మమరన్ నక్తంచరాధీశప
ర్వతరాజంబు జగద్భయంకర శిభాస్వత్సాయకైరమ్మదా
వృతముం జేసె గుణాదర స్తనిత మూర్చాభాగభీమంబుగన్. 290

క. ఉగ్రాంశు నిశాచరవర,శగ్రామణు లగ్రబలులు సంగ్రామమహో
దగ్రులు భూనాయకపం,క్తిగ్రీవులు పోరు టధిక కీర్తి మయ్యెన్. 1290

క. అస్థిశకలముల నతిరుణ,పస్థానంబులను మాంసభక్షణచణభూ
తస్థిరనర్తనములఁ గల,వాస్థిర భయదవ్యవస్థితావస్థమై. 1291

వ. జగద్భయంకరంబు గావించె నప్పుడు. 1292

క. ప్రౌఢిమెలయఁగఁ దా నవ,గాఢశరాకలితుఁ బంక్తికంఠుపయి జయా
రూఢి నిగిడించి ప్రత్యాలీఢాంఘ్రిమఁ దగుచు మాతలిప్రేరితుఁడై. 1292

క. పదిశరములు వెడలించి సర్వదిశరములు వైచి భూమిపరుఁ డిలఁ గూల్చెం
బదిశిరములు రావణు నిర్వదికరములు నొక్కపెట్ట వానికి నన్. 1293

గీ. ట్లు పడకొని యొక్కట్ల మొలచి, యన్నికరశిరములు మాచి యనుగ్రప్రవృత్తి
వెండి పడకేసి మొలచిన వెండి గూల్చె, వెండి మొలచిన నురవడి వెండి గూల్చె.

క. పదపడి యొదవినవానిం, బదిలుండై కూల్చి యిట్లు బహువారంబుల్
పొదలినఁ గూల్చుచుఁ జిత్రా, స్పదహృదయాంబుజుఁ డధిజ్యచాపుఁడు కడఁకన్.

క. త్రెంచుం గరశిరములు మరల, త్రెంచుం గ్రమ్మఱఁగ నవి వర్ధించు స్మృతి యే
త్రెంచు నవి త్రుంచు వెసన్, త్రెంచు గ్రణమున రణం బతిస్ఫుటభంగిన్. 1296

క. శ్వరతోరణము మిగుల వి, స్ఫురితోరస్కుఁడు కదంబములు నిగిడింపం
గరతోరణ శిరతోరణ, శరతోరణపంక్తి నాకపథ మది నిండెన్. 1297

క. పుడమిఁ బడి పొరలుతలలుం, బుడమిం బడుతలలుఁ బుడమిఁ బొందనితలల
ప్పుడు తెగినతలలుఁ దెగుతల, లుడుగక వెడలు తలలయ్యె నుగ్రరణమునన్. 1298

క. లలి నెన్నిమార్లు దునిమిన, మొలతును నీవెట్టి కష్టముం బొందెదవు
చెలఁగవ్వ నవ్వఁగతి ఖ్యాలఁ గ్రక్కుడు పంక్తిలపనులపనము లొప్పెన్. 1299

గీ. భరితవిపులచతుర్దిశాపరిసరములు, భయదవేతాళఖేలనపరికరములుఁ
బరమశోణితకృతోదయసాగరములు, శరముఁ దవరాఁరె దశశిరు కరశిరములు.

గీ. కృష్ణవర్త్మని భానుని కీలలనఁగ, శరధిమధుగక మొదలెను తరగలనఁగ
భానుబింబంబుఁ దొలఁగని భానులనఁగ, దఱుఁగ వంచకములు న్నపుతరకసమున.

గీ. సంగరసరోవరమున రామసామజపతి, ఘననిరంకుశవర్తనఁ గలఁగుచుండఁ
గాము లూనిన నెత్తమ్మిగము లనంగ, నప్పొలసుఁ డిండి మొగములు నొప్పె నచట

శా. భూభృచ్ఛాతశిలీముఖాగ్రయుగపద్భగ్నోజ్జ్వలన్మౌళిరా
శోభాభాసురదీర్ఘబాహుపరిఘాస్తోమంబునం దత్సమి
ద్భూభాగంబు మణిప్రభావిభవవిన్యాసోజ్జ్వలత్కాభోగనా
నాభోగాన్వితభోగిసంకులలసన్నాగేంద్రలోకక్రియన్. 1303

వ. ఒప్పె నయ్యమోఘశిలీముఖకదంబకాండరాశికిం దిప్పలకరువ్వలై మహోన్నతపరిగ
గండోపలతాళఫలోపమానంబులైన శిరంబులుం గనుంగొని తదీయాసన్నద్ధిఁ గరం
బు నివ్వెఱఁగంది కందిన డెందంబున. 1304

క. వరశక్తియు పైతామహ్య, వరశక్తియు కాక పంక్తివదనువదనముల్
కరములు నూఱియు నూఱని, కరణిం బ్రభవించు నొక్కటితిర నిరతముగన్. 1305

క. అని కరములు విదిలించుచు, వినిహతమతి నని శరములు విడిచి పంక్తి
జ్జననాథుఁ డున్నఁ జేరం, జనుదెంచి వినీతిభరితసన్నతి యగుచున్. 1306

గీ. ఇద్దనుజునాభిఁ గుండలాకృతి రహించి, యమృత మున్నది పీయుశోర్ధిదాని
నివురఁజేయక రావణు పొరరడఁగక, వెలుఁకర్లపనంబులు మొలవకున్నె.

చ. అనుమఁ దదంగజాతవిభ్రలాద్భుతకృత్య మెఱుంగ నావిభీ
షణుఁడు ధరాత్మజాహ్వయసారసహేళికి రామవాళికి
న్వేయ మెలర్పఁ దెల్ప బృథివీభృదధీశుఁడు గూర్చియేసె నో
క్కనిముసమాత్ర వేనివురఁగా నపు డద్దహనాంబునాగ్ని చేతన్. 1808

వ. ఇవ్విధంబునం దనూనపాచ్ఛిలీముఖశిఖానివహంబులం దవిచువాభీస్థాపం సంస్థిత వవటు
ధారాబిందుసందోహంబు డిందుపఱిచి యాదళస్యందనంబునం దుండియు నవోత్త
రళతవారంబులు శిరఃకరవాలంబు లంత్తరించి నూటపదియునమాఱు మాఱుతేని విక్ర
మంబునఁ గ్రమక్రమంబునఁ గరయుగంబు నొక్కొక్కశిరంబుఁ దెగవ్రేయుచు
వచ్చు నయ్యాయుసమయంబుల సత్ప్రకాశ్మ లేకీభవించినచందంబున, నష్టవసువు లో
క్కటి నైకవిధంబున సప్తన్యపనయులు మూర్తీభవించినపగిది మఱియు సప్తమారు
తంబులు ప్రోవునకువచ్చున మణ్మికాఘ్రాకృతిఁ బంచానన ప్రకారంబునఁ జతురా
స్యనమ్మోఁ ద్రిమస్తకు నందంబున ద్విశిరస్కైవడిం బోలి వెనిట్లు దశముఖుం డేకము
ఖుండై యుండియుం బోలినోని మగంటిమిం బేర్చి యాప్చము. 1809

క. మిగిలిన బాహాయుగంబునఁ, బొగలెసఁగఁడు కార్ముకంబుఁ బూని రేగ్రుం
దగిలి శరంబుల నొంచిన, మిగిలిన నిజబాహుబలసమృద్ధి నృపతి గుఱున్. 1810

క. అశనాయాసంపీడిత, దశనా గాని యన రోమదిశనాహతి న
య్యశనాంతేవాసి వ్యాళశరేనఁ బొదువుటయుఁ గలంగినమదితోన్. 1811

క. మర్మములు గీఱి తొడిగిన, వర్మమ్ము చినింగి యంపవాన తఱుచునం
గార్ముకము విఱుగ వాదు, న్కర్మికు చేయునదిలేక గతమతి యయ్యెన్. 1812

మ. అసహాయుం డపమూర్ధబాహుఁడు నవాహాంకార్గమోఘుం డహా
స్తసుహృన్నృపుఁ డపేతదివ్యశవవస్త్రసైన్యుం డధైర్యుం డనా
ప్యయుగంధుం డపహృత్కులంబుఁడు నతీతావోహుఁ డయ్యాన్మహా
ముసలాసిక్షురికాదిసాధనముల న్మంచె న్మహీనాయకున్. 1813

క. హీనాత్ముఁ డివ్విధమున మహీనాయకు నేసి యావియయు వృథగా దంష్ట్రా
హీనాతి దీర్ఘవిపులాహీనాకృతి నొంది జీవితేచ్ఛ విడిచియున్. 1814

వ. కీలాలధారాధరుండై కులనగంబుచందంబునఁ గాండపరిప్లాంతుండై కదలిధంబున
దుర్నిరీక్ష్యుండై ప్రభాకరుకరణి సగంధుండై కరుకల్కియు భూతహితుండై మృత్యుం
జయువిధానంబున నసహాయుండై మహాశూరునిచాడ్పున ధైర్యగాంభీర్యతేజోద్ధ
తోగ్రవిక్రాంతులు మెఱుచు నప్పాపాత్ముండు మాయికుండై మహాకాయుం
డగు నమ్మహీనాయకుం బొదువం దలంచె. 1815

క. ఆహవ మివ్విధమున స్వాహాకారాస్త్రంబు లుగ్రమై చెల్లె జగ
ద్ద్రోహి వధియింపు మిక సందేహింపకు మనెను సారథి వచనరచనన్. 1816

శా. స్వస్త్రీభ్రూణవిభేదనక్షమపటుధ్వానాతిరిక్తంబు ర
క్తస్పృశ్యానవబాణఘోరవిపులాకారంబుఁ బ్రద్యోతన
చ్ఛస్త్రా జీవనజీవనానిలఫణీభ్యాసాగ్ర్యం బసామ్యంబు బ్ర
హ్మాస్త్రం బుద్ధతి వారిఁ గూర్చి ప్రబలాహంకారహుంకారుఁడై. 1817

చ. క్రతుభుగభీష్ట మింక నగుఁ గాక నిడీకొని దృష్టి ముష్టి సు
స్థితి వెలయ స్సమగ్రతకముఁ జేసి సరోరుహసంభవాస్త్ర ము
ప్రణిహతశక్రమక్రమధురంధరు రావణుఁ గూర్చి పంప నీ
క్షితి నతివిస్ఫులింగములు చిమ్మఁ జలమ్ము బలమ్ము గ్రమ్మఁగన్. 1818

క. నృపతీంద్రకరోద్గతవజ్రపతత్రిస్ఫూర్త్యగ్ర్యమై బ్రహ్మాస్త్రము వై
రికలాదన తనుగిరిశిఖరపరిమితంబైన తచ్ఛిరం బిలఁ గూల్చెన్. 1819

శా. ధాత్రా మోఘకళీముఖాగ్రనిజమూర్ధన్యస్తమై యెంతయున్
ధాత్రీభాగము గ్రుంగ రావణకబంధం బప్రశంసిక్తమై
చిత్రస్ఫూర్తిని గూలు టొప్పె శిఖరచ్ఛిన్నాత్తధాతుస్ఫుర
ద్ధాత్రీభృద్విభ్రమోదయంగ విబుధాత్యంతాగ్రభాగ్యోదయై. 1820

ఉ. ఆ తలమున్న యద్భుతగయాత్మసముద్భవహాస్యసుక్ఛటా
క్రాంతి నరాతిసూతతురగధ్వజసంయుత మైన తేరునిం
తింతలు చెక్కులై పడఁగ నేర్చి మహోగ్రగతి న్రసాతలో
పాంతముఁ జేరి మీఱి పాదియుం దిమిడె న్మహితాంబకం బొగిన్. 1321

సీ. పర్వతాగ్రములైనఁ బడఁద్రోయు దీనిశిర మెవరే యని చెప్పుటనఁగ
సీతాపహారి నిర్జించితి వగవకు మనుమ ధాత్రికిఁ దెల్పఁ జనియె నఁగ
దానవరక్తసిక్తతఁ బాప భోగవతీసరిత్ స్నానంబు చేసె ననఁగ
బ్రహ్మహత్యాలిరసవార్త మర్థించి వచ్చి రామునకుఁ జొచ్చె ననఁగ
రావణుని తల గోసి ధరాతలంబు, దూసి పాతాళలోకంబు డాసి రయము
వాసి నృపతినిషంగసంవాసి యయ్యె, సర్వరంబగు విశ్వసృట్సృష్టంబు. 1822

క. హర్షించిరి నరులు వియులు, వర్షించిరి సురలు పూనివరులు ముదమునా
కర్షించిరి ఖేచరులు, త్కృర్షించిరి జముని సన్నికర్షించి రగల్

సీ. అమృతపాన మొనర్చినట్లయ్యె సురలకు మునులు బ్రహ్మానందమునఁ బొదలిరి
ఖచరులకెల్ల నెక్కులు వచ్చినట్లయ్యె భయమేది పవనుండు బయలుమెలఁగె

గ్రహనాయకుఁ డక్రగతిఁ బొంది మిన్నందె ధరణి యంతయును సుస్థిరతఁ బొలిచె
గోలఁకులు కమలానుకూలతఁ గొమరారెఁ గడుఁ గిన్నరులకు రాగములు బలిసెఁ
దిశలు విశదంబులై యొప్పె దేవదుందుభిధ్వనులు నప్సరోవరప్రభృతుల కాండ
వంబులును జెల్లె నారదుఁ డంబరమున, నాఁడె రావణు పడుటకు నాత్మఁ బొంగి.

క. మందారకుసుమయోగా, చందనసురభి యగుచు మలయపహితం బగుచు
న్మందానిల మయ్యాశ్రిత, కందారుని సమ్ముఖమున మలసె శిశిరతన్. 1825

క. శౌరియు సౌమిత్రియు సా, మీరియును విభీషణుండు మృదువదనములం
జేరి కపినికరయుతులై, బోరన వినుతించి శాస్యములు వికసింపన్. 1826

క. కంధరములఁ దునుమాడిన, గంధవహాత్మజుఁ బంక్తికంధరుని లస
త్కంధరములు చిదిమి మహా, గంధవహుం డగుచు నృపతి కడు నొప్పారెన్. 1827

గీ. అంధకార మడంచిన యర్కుఁ డనఁగ, నంధకాసురుఁ దునిమిన యభవుఁ డనఁ మ
దాంధు రావణుఁ బరిమార్చి యప్పుడొప్పె, సాంద్రవిక్రముఁ డగు రామచంద్రవిభుఁడు.

చ. భృశబలు లంజనాసుతవిభీషణముఖ్యులు హర్షకృత్యముల్
విశదముగా నొనర్ప రణవేదిక నంబకవహ్ని విద్విష
త్పశువిసరం బసృక్ప్రఘృతపృథుస్ఫురణం దగ వేల్చి యిట్టి త
ద్దశరథసూతి యాజ్యవభృథం బదిసెల్లె మహాముదంబుధిన్. 1829

వ. అంత నమ్మహీనాయకాగ్రేసరుండు. 1830

గీ సంతసమునఁ జెఱకువిల్తుసంకుచేతి, కొప్పగించిన మదనునియొప్పు గాంచె
నెక్కుడుముదంబుతోడ విల్లెక్కుడించి, లక్ష్మణునిచేత నిడి కృతలక్షణుండు. 1831

ఉ. రాఘవఘోరకేసరి శరస్ఫుటదీర్ఘవిశాలభీకరా
మోఘనఖావళిం బ్రళయముం గను రావణభద్రదంతి వీ
తాఘుఁడు తత్సహోదరుఁ డహంకృతిదూరుఁడు మాన్యసజ్జన
శ్లాఘి విభీషణుం డురువిషాదమునం జని కాంచి దీనుఁడై. 1832

క. పుట్టినవాఁటం గోలెవు, దిట్టతనము గట్టి పట్టి దిగ్జాధిపుఁ డన్
బిట్టులుకఁ బెట్టు నీవుం, గట్టా కిట్టాగవలసెఁ గట్టెఁడివసుటన్. 1833

క. ఘటకర్ణుఁడు సోదరుఁ డఁట, కుటిలు నిపుణుఁ డింద్రజిత్తు కొడుకఁట తాను
త్కటబలుఁడు రావణుండఁట, యిటు కటకట పుడమిఁ గూలునే విధిచెయిదిన్.

క. బలవద్విరోధ మేటికి, వలదని నివ్వొత్తి చెప్పి వారింపఁగ లే
నిలఘుత్వబుద్ధి నగు నా, కు లభింపదె బంధువరగణఘోరార్తిఁ బడన్. 1835

క. అని మఱియుఁ గుంభకర్ణున్, దనుజవరుం దలఁచి తలఁచి తదనుజుఁడు విషా
దనితాంతహృదయుఁ డగుచుం, దను బ్లవగులు దేర్పఁ దెలిసెఁ దదవసరమునన్. 1835

సీ. గమికొన్న శోకాంధకారంబు వెనుకొన్న జాడఁ గొప్పులు విరివీడి యూడ
నిట్లు బాధలఁ జేసితే ధాత యని దూఱు సత్తెఱంగునఁ గరోద్వృత్తి దనర
సరసిజాకలి మించు దొలఁగెడుగతి నయనంబుల నశ్రుజలంబు లురల
నగములపై జలదాళి కఱుందూలుభంగిఁ గుచాగ్రముల బైఁట వెడల
గొంతు లెండఁ బదంబులు గుదివడంగ, దానవాంతఃపురస్త్రీవితాన మేడ్పు
లంబరమునిండఁ జని కాంచె నమితభీమ, భూతభూమి జగద్భయాఘాతభూమి. 1836

క. కని యుల్లల్లఁ జేరఁ, జని రక్తము దోఁగి యున్న స్వజనాంగకము
ల్గని యుడుకు మిగుల టటయుం బోఁగనసేసి దిరొక్కి పెట్టె నంబరమ్రుదువన్. 1837

వ. కొంసియు నద్దశకంధరసుందరీసందోహంబు విపులార్తిం గూరునప్పటి యవస్థ
మాంసకబళనాగ్రసమాహారమహాభూతబేతాళవ్రాతంబులకు జాలిఁ బుట్టించు
నట్టిదయ్యె నందు మందోదరి సుందరుం జేరొక్కని. 1838

సీ. నిర్జరాంగన దగునిల్వ్వటద్దము చూప మనుజకన్యక యూరుమదువు లొసఁగఁ
గిన్నరీకాంత సంగీతంబు వినిపింప గరుడసుందరి యుడిగము లొనర్ప
యతుకంజాతాక్షి యతుకర్దమ మీఁకు దనుజభామిని కయిదండ యొసఁగ
సిద్ధవిద్యాధరస్త్రీలు సీవులు లూనఁ జీవ్వచెల్వముకలాచిక వహింప
దైత్యపద్మాస్య పదవిన్యస్త మొసఁగ్వఁ, దఃలి గంధర్వసతి పూవుసందె యొసఁగ
నిన్నుఁ గూడి సుఖించు నన్నెలఁతదిక్కు, మాలె నేమని దూఱుదు మాయవిధిని.

మ. సకలాశాపతిచిత్తశల్యభయదాచారానుకూలాత్మ నిం
దుకళావాళి పదద్వయీఘటితమస్తుక్కౌశ్యభూమీధ్రకం
దుకలీలాలసితోగ్రబాహుపరిఘాస్తోమ్ముం బరుల్గూల్చి రెం
డుకు నా వేటికిఁ బౌరుషంబు విధి యొందుందుఁ జయం బందగున్. 1840

క. తను నెల్లరనితలకు ముఖ్యనుగా మన్నించు భర్త గడతేఱినచో
ననుగమనము చేయుఁ దలఁ, పనికట్ట యటుఁచు నాకు మార్పలుక వరో. 1841

లలితపదవృత్తము. అమరవిరోధి దశాసన నిన్నుఁ గ్రమగురణంబున రాముఁ డెగుచఁగా
నమరచమూపతి యాగ్రహుఁడై క్రొంగ్రమునఁ గూల్చినచందము దోఁచెన్. 1842

క. తమ్ముని వాక్యమ్ములు చి, త్తమ్మునఁ దలఁపోయ కిట్టి తమ్ముఁడఁ బడితే
తమ్ముఁతోఁ దనయులతో, తమ్ముఁతో బాంధవాయుతమ్ముఁ తోడన్. 1843

గీ. మయూరనూపురాత యింద్రజిత్సాత్విక శక్తి,వోవధూమణి కుంభకర్ణవోవధునిక
దేవకంటకుకు కట్టుపుడివి యనద, యయోధ్య భరమేమి బలకంత్రమైనవిధిక్. 1344

క. అని పతిమూఁ బెక్కు తెఱఁగుల, దనుజవిభుఁ దలఁచి పనివి తద్వల్లభకో
కనిమగ్నయగుచు నటుఁ గనుఁ,గొని మొ న్నిజపుత్రమిత్రకోటికవంబుల్. 1245

వ. కని సహింపని దుఃఖాతిరేకంబున. 1346

సీ. పరిపంథికాండాగ్ని పఃపీత మృణ్మ్య నే యయ్యనేఁ డింద్రజిదంబుగాశ
విద్విషత్పటుశోఃవృష్టిన యాతెనయూరె నెల ఘటకర్ణాలబు
అరికుమారకశక్తి హాతిఁజేసి మాయ మ్మగు మాకామ్మగునె యతికాయశిఖరి
యభియూతఘూర్ణాకు గావాతిఁ జెల్లఁబో చెల్లఁగోలుఁ బ్రహస్తసితఘనంబు
దన్యుకోపదవారలదగ్ధమయ్యె, కటకటా నిశాటభాగాటకి ప్ర
దేశ మని భీమభూతనివేశ మగుఁ గనుంగొనఁగ లేక మూర్ఛ మునుంగటయును.

క. వనచరులు దెలుపఁ దెలివొం,దినయట్టి విభీషణుండు దీర్ఘోక్తుల న
వ్యానితకడఁ జేరి తేటిచె, ననయానునయనయాసవినయాలాపములన్. 1348

వ. తదనంతరంబున. 1349

సీ. అప్రవాహినులనోలాడుభూతములు నెమ్ములు చవిమాచెడు భూతములును
బిట్టల నాంద్రను బిల్చుభూతములుఁ బ్రేవులు గబళించెడుభూతములును
మెద డేర్చికొని తిని మదమెక్కు భూతము లొప్పుల వెట్టెడుభూతములను
పీనుఁగులను ద్రొక్కి పీఁచుభూతంబులుఁ బొగరునఁద్రేఁచెడు భూతములును
ఆడుభూతములును బాడుభూతంబులు, నాఁడుభూతములును బాడుభూత
ములుఁ జెలంగుభూతములు నవ్వుభూతము, లటమభూతసంచయమును గలిగి. 1350

వ. భూతభయంకరంబు గాకుండియు భూతభయంకరంబై కీలాలపరిషిక్తంబు గాకుం డియుఁ గీలాలపరిషిక్తంబై హారికలీముఖచక్రపుండరీకబహులఘనరసాకరంబు గాకుండియు హారికలీముఖచక్రపుండరీక ఘనరసాకరంబై కబంధప్రసారితంబు గాకుండియుఁ గబంధప్రసారితంబై యొప్పు నప్పాలికలను నెట్టకేలకు వెలువరించి. 1351

చ. ధృతి మృతబంధుకోటికి విధిఁ దగు సాధనయుక్తి వహ్నిసం
గతిఁ బొసరించి యెల్లగ కకిల్బిషతం బరలోకసత్క్రియా
కృతి నెగడొందె యొప్పిన సుధీమతు కావ్యదక్షాచు వానర
ప్రతతియుతు న్విభీషణుని రాముఁడు గన్గొని సాదరంబుగన్. 1352

వ. సౌమిత్రిఁ జూచి. 1353

క. రావణుచేఁ జాలి తమగు,దీవి కిటు విభీషణుం బ్రతిష్ఠింపుము రా
జై వెలయఁ గాత నీరం, డాఃధుగిరిజాధిపారకాక్యముగాఁగన్. 1354

వ. అని సత్యసంధుండును గరుణాసింధుండును దీనజనబంధుండును బ్రతిజ్ఞాబంధురుండు నగు రామభద్రుం డానతిచ్చుటయు మహాప్రసాదం బని సువర్ణ స్వర్ణ మహార్ణ వార్ణఃపరిపూర్ణభద్రకలశహస్తులగు వనచరప్రశస్తులసహాయంబున సమిత్రవైభవాస్పదం బగులంకాపురంబుఁ బ్రవేశించి యుచితసమయజ్ఞుండై. 1355

క. పుణ్యసతులు సేసలిడఁగఁ, బుణ్యమతులు సన్నుతింపఁ బుణ్యదినమునం
బుణ్యజనసమ్మతమ్ముగఁ, బుణ్యశ్రాసీమఁ జేసి పుణ్యవిధి దగన్. 1356

క. లంకాపుటభేదన మకలంక ధృతి విభీషణునకు లక్ష్మణుఁడు గుణా
లంకారుఁ డించుకేని కలంకగొనక యాభిషేకలక్ష్మిం గూర్చెన్. 1357

క. పరమామహితు విభీషణు, పరమామహితు న్నిఖిలనిశాటపదవికిం
గరుణారససేవనభాసురతరపట్టాభిషేకశోభితుఁ జేయన్. 1358

చ. అమరులలోన నింద్రుఁడు హిమాద్రికులాద్రులలోనఁ దారకా
సముదయమండలంబున నిశాపతి భూరుహకోటిఁ గల్పక
క్రమమున నవ్విభీషణుఁడు రాక్షసరాజికిఁ దా నధీశుఁడై
యమరవిరోధివర్గలసదంతరము న్వెలిఁగించె నెంతయున్. 1359

క. ఈచందంబున సకలనిశాచరరాజ్యాభిషేకసామ్రాజ్యయుతుం
జూచి విభీషణుఁ బొగడిరి, భూచరభూమిరుహచరనభోరాత్రిచరుల్. 1360

వ. అతండు నిఖిలరాక్షసరాజ్యలక్ష్మీవిరాజమానుండై మండోదరీప్రభృత్యంతఃపురకాంతాసందోహంబు నానందించుచు వర్తవంబునఁ బ్రసిద్ధుండై. 1361

క. పదిమోముల యత్తమ్ముఁడు, పదితేరుల జిష్ణుకొడుకు పజ్జఁ జనితాఁ
బదివేల్జడే లొసరింపఁడివిజేజేలు తెలి పయి విరివానల్. 1362

తే. కురిసి రచ్చరలాడిరి మొరసె దేవ, దుందుభులు మింట నతిశయమానభాగ్యచరిత్రుఁ
డతి పవిత్రుఁడు మిత్రవంశాబ్ధిసముద, మిత్రుఁ డాతని మిత్రతమీఱఁ జూచి 1363

వ. అభినందించెఁ దదనంతరంబున. 1364

చ. సురసబహూకృతి న్వెలవొసంగిన మాతలి తేరుగొంచు వి
స్ఫురితగతిన్ దిశల్వెలుఁగ సూర్యసుతేశ్వర బాహుసాహస
స్థిరధృతి విక్రమాదులు నుతించుచు సత్ప్రతిలీల దేవతా
వరులకు నుబ్బుమీఱఁ ద్రిదివంబున కేగె ననంతరంబునన్. 1365

సీ. వరవిరోగాతపభరకృశయై ఘనోదయముఁ గోరికులతాతన్వి యనఁగ
నినకరస్పర్శనాపేక్షమై దోషావరనిబద్ధ యైనపద్మిని యనంగఁ

గతిఁ బలాశ్యగ్రలుఠితయై మాధవాకాంక్షిత శ్రీకలకంఠి యనఁగ
నాత్మవివర్జితాహారయై రాజావతంసు నెంచు సతీమతల్లి యనఁగ
రాఘవగతాభాదగ్ర వామోహబద్ధ, బుద్ధి సద్ధరణిజ జగద్ధితుఁడు మ
రుద్ధితసుతుఁడు వినయావనుద్ధుఁ డగుచు, సల్లసల్లన మిగులఁ బ్రియమునఁ జేరి. 1866

చ. కనుఁగొని కేలు మోడ్చి జనకక్షితినాథతనూజ కుబ్బు దోఁ
పనిధృతి వాయునందనుఁ డపాస్తభయుండగు నాంజనేయుఁ డి
ట్లనియెను బూర్ణ మాహిమకరాంకు పరిస్ఫుట రోగఘూర్ణమా
ననిబిడ వార్ధి భంగచయ సవ్య పరస్పర ఘట్టనార్భటిన్. 1867

తే. అమ్మ వినవమ్మ చాలమే లమ్మ నీకు, జాలమేలమ్మ రాముఁ డర్హనకు సేయు
సమయ మాసన్న మయ్యె నసత్యమాడఁ, జాలమేలమ్మ నెన్నైన జలజనయన.

ఉ. సేతువు గట్టి రక్కసులఁ జీల్చి విభీషణు నెల్ల వానర
వ్రీతిగ లంక నిల్పి విపరీత భవవ్యవహారభూత చి
త్రాతురుఁడైన రాఘవుఁ డహర్పతి తేజుఁడు దాఁ బ్రదిలోకవి
ఖ్యాతజయోక్తి నీకుఁ దెలియ న్వివిపింపు మటన్న వచ్చితిన్. 1869

చ. మనమున నూఱడిల్లు మనుమానము దక్కుము నాఁ డదీయవా
క్యనికర వారియోగ జనకక్షితినాథ కుమారికా నిదా
ఘనిహతి చారుచారు లతికాక్లమథం బడఁగన్మరంద బిం
ద్వనుపమ పక్ష్మ గ్ర నివహంబులు జాఱె సుమాంబకద్యుతిన్. 1870

క. పూని యిటు పంతసించిన, ముని నిని జనకమహీభృత్కుమారి కుమారుం
జోనివారికుమారునిద న, నూనిన మదిఁ గాంచి యిట్లను దెలివి మెయిన్ 1871

క. ఏకతమ యివ్వనమున, నేకతమ శ్రమఁ గుంది యిట్లు డిందుము
నీకతమునఁ బ్రాణంబులఁ, బోకఁ దమకఁ గాక యుంచిపి ప్రచ్చితి వత్సా 1872

వ. భవదీయ దయావలోకనంబున నాపత్పయోధి మునుంగక వెడలితి వత్స యని
మహానందంబు నొందుచు న్నగసుతంబున నర్పించు చూడామణి వాక్యరత్నంబులకు
మెఱుఁగు పెట్టిన చందంబున విభీషణ ప్రేషితంబగు దానవ పుణ్యాంగనామిన్నీ సమూహంబుం
బు పరమాపురస్కృతం జనకనందనం గదిసి.

సీ. ఘనవేణి కురులకుఁ గమ్మనూనియు రాచి యంబుధారాపూరితంబు నించి
మృదువాణి మేనున మేలిసొమ్ములు పెట్టి శరదిందుధవళాంశుకము చుట్టి
నగనావలగ్న ముఖమునఁ దిలక ముంచి తారకాన్వీక్షిత కైన్నాదఁ జేసి
లలి లతాతన్వికన్నులఁ గాటుకపొనర్చి సుమనోమనోహరస్ఫురణఁ బొసఁగి

గంధగజయానమేసున గంధ మలఁది, పద్మశామిత మృదులీలఁ బాదుకొల్పి
యాస్యారోహణోత్క విమానాధిరోహఁ, జేసి రాముని సన్నిధి సేసిరపుడు.

క. తడయక జేజేపూజడిఁ, దడియుచు నరమాపతియు సదాగతిసుతుడున్
జడియక మూఁగలసందడి, జడియుచు నా సీతఁ దెచ్చి సమ్మతి నిలుపన్. 1874

క. ప్రీత స్మితమృగీవి, స్ఫీత దృగబ్జాత రాత్రసీసముపేతన్
భూతలసంభూతం బరి, పూతం గని సురలు ముదముఁ బొందిరి మిగులన్. 1875

ఉ. మాన్యచరిత్ర కజ్జనకమానవనాయకపుత్రి కప్డురా
జన్యునిఁ జూచువేడ్క మహిజానికి నాథుఁ జూచువేడ్క సా
మాన్యముగాక యుల్లముల మల్లడి సేయఁగఁ దద్వధూవరా
న్యోన్యముఖావలోకన మహోమ్ముద మొక్కట నిల్లెఁ బెల్లుగన్. 1876

క. చిరకాలవిరహదుర్భర, తరచింతానిధుం భూసుతాదాశరథుల్
గరువారెను మేనుల నొం, డొరులం జూచికొని పొంగి రుల్లముఁ గడున్.

క, సిధిసన్నిధి యగు నధనుల, విధమున జలరాశి నీఁది వెడలిన భంగిం
బృథివీతనయా రాములు, మిథస్సవిధులగుచుఁ గరము మెఱసిన యంతన్. 1878

క. పావనిముఖ్యులు లక్ష్మణ, దేవునితోఁ గూడి యపుడధికహర్షమునం
బావనిఁ బుణ్యసతీసం, భావినిఁ గని నెమ్మనములఁ బ్రబలిరి మిగులన్. 1879

సీ. బ్రహ్మాదిదేవతాపటలంబు సనుదెంచి సుమనోభిరాము రక్షోవిరాము
జితపరశ్వధరాము వితతసద్గుణవిశారాము నాత్మారాము రాముఁ బొగడి
విపులకుచిప్రవేశపరమకుచిరుచిరరుచి మహీకన్యఁ బ్రస్తుతించి
సారకల్పకసుమాసారపూర్వకముగా నప్పతివ్రతఁ బతికొప్పగించి
యతని మతి వొంగ నప్పుడా యతులరణము, తులఁ బ్లవంగపతుల నమృతలలితప్ర
వృష్టిఁ బ్రదికించి వెండియు వివిధగతులఁ, బొగడిరి నరేంద్రు రవివంశపూర్ణచంద్రు

రగడ. జయజయపూషసుసంతతితతిభూషణ, జయజయరాఘవ జలజైరావణ
సుజనవిధాయక సుఖసంధాయక, సృజిత విచిత్రవ వేదవిచిత్రవ
సురసనిబంధన సాగరబంధన, భరితసలాంగద బాహుబలాంగద
అరిచయమారక యాజికుమారక, సురనివహావన సూరిమహావన
శుకసుమవర్తన శోకనివర్తన, సకలపదూషణ సాధితదూషణ
వ్యసన సుదారక సంశయదారక, యసదనినోదన హర్షవినోదన
జనకసుతావర శక్రహితావర, వినుతమహాబల విపుల మహాబల
కులరఘువధీవర కర్మేందీవర, కలితసులోచన కార్యాలోచన

పృథుభవతారక హితబృందారక, ప్రథననిశాచర పద్మనిశాచర
సమిత విభీషణ శాస్త్రికభీషణ, విమల యశోధన విద్యాశోధన
సుపూజిత నారద వందితశారద, విపులనిరూపక విశ్వసురూపక
శతశశిశేఖర నరపతిశేఖర, శ్రితవరదాంకిత సిద్ధపదాంకిత
భయహరివారణ ప్రథనావారణ, భయదశిలీముఖ భవ్యశిలీముఖ
నిహతశిరోరుహ నేత్రసరోరుహ, బహునుతబాడబ భవవనబాడబ
స్మయఖగనాశన మదపవనాశన వసుగుణవర్ధన నరభుగ్వర్ధన
మునిపరిపాలన్గ్రీ క్షవిఫాలన, యానఘనికేతన యహిరిపుకేతన
శశవతురాగమ భక్తవరాగమ, భృశబలవిక్రమ భీమ త్రివిక్రమ
వలిముఖరంజన వరద నిరంజన, సలలితతారక సన్ముఖతారక
కైశికకంధర కంబుసుకంధర, వీశసువాహన విబుధావాహన
అనయకదంబక మానసకదంబక, కనకకృతాంబర కాంతివృతాంబర
పాలితగోగణ పావనగోగణ, కాలనిరూపణ కార్యారోపణ
సకలసభాజన సమ్మదభాజన, ప్రకటనమజ్జన పంకనిమజ్జన
తమ వీరుల గెలుపగు నీకంటెను, మముఁ బ్రోచిన ధర్మము నీకంటెను
దీనులకొఱకెత్తితి వవతారము, మానుగ నీ నామము భవతారము
చొదరక నిన్ను భజించెడువారికిఁ, గదలఁగ నేట్టికి గంగావారికి
కృతకృత్యుఁడవై కీర్తి వహించితి, నతిశయమీ శ్రమ మంత సహించితి
నీవగువారము నీదేభారము, ఏదియునేరమిఁ గొంచకు నేరము. 1881

సర్వతశ్ప్రాససీసము.

నిస్తులదురిత నిరస్త సదాభయహస్త విశామ్య ద్విహస్త విపుల
విస్తీర్ణసంసార దుస్తరాంభోనిధి విస్తారక బుధేష్ట వస్తుదాయి
ప్రస్తుతసుజన సమస్త మునీశ్వర ప్రస్తుత విద్విషాపాస్తగంధ
శస్త్రప్రదశర యశస్తోమ తీక్ష్ణగభస్తి వంశాబ్ధిప్రశస్తసోమ
విస్తరామ్నాయ సువిచార నాస్తికహర, హస్తిరిపుకోటి శౌర్యవిధ్వస్త చౌర్య
త్రస్తలోకోద్ధరణ ఘనోపాస్తికరణ, స్వస్తిపదరామ భక్తవిన్యస్తకామ. 1882

ముక్తపదగ్రస్తకందము.

స్మరసుందర దరసంహార, హారవందిత దితిసుహారిహారివిభవభా
సురసురభూజిత జితఖర, ఖరశరశరకీర్తినికర కరపదపద్మా. 1883

ఖడ్గబంధోత్సాహవృత్తము. రామనాథ సోమధామ రాజరాజపూజకా
కామితార్థ దాయకా సుఖైక సద్విధాయకా
కామినీ సితాబ్జసాయకా మనోజ్ఞనాయకా
కామశోక మోహాలోభ ఖండనాదికారకా. 1884

చక్రబంధ శార్దూలము.

జన్యాలక్షితరాక్షసోత్కర దయాసామర్థ్య శౌర్యక్రమా
ధన్యాస్వజ్ఞవ మత్తపామరవిరామా ధ్వస్త శోకక్రియా
యన్యాయాపహ నాగభాస్వరశయానా వంద్య భూభ్రమా
మాన్య స్త్రీజనకామ నిర్భయద రామా శ్రీదయాద్యుత్తమా. 1885

పాదాదిపాదాంత ముక్తపదగ్రస్త సింహావలోకన ద్విప్రాస నిరోష్ఠ్యకందము.

శరధీడిత కీశరధీ శరధీహితకీర్తి నిరత చలితాశరధీ
శరధీద్ధరధేశరధీ, శంధీరార్పితసుసూన చయదాశరధీ. 1886

గోమూత్రికాబంధకందము.

సరసీజాక్ష రమాభా, సుగసీతాకామ దాసశోకవిరామా
సురపూజా వరశోభా, భరపూతారామవాసపైకపరామా. 1887

క. అని మిపలేని విధంబున, నిమిషులిట్లభినుతించి నందఱకును ద
జ్జననాథుఁడు సెలవొసఁగినఁ, జని పొందిరభీష్టలీల స్వస్థానంబుల్. 1888

వ. అయ్యవసరంబున దశస్యందనుండును నందన సందర్శన సంస్పర్శన సంభాషణ సంభా
వనంబుల నమందానందకందళిత హృదయారవిందుండై 1889

క. మీకొఱ గొడ్డెములాడిన, నాకొఱగాములు సహించి నాకొఱకు మదిన్
శ్రీకొఱకు లెక్కసేయని, మీకొరులు సమానులే సమిద్ధ్యములారా. 1890

చ. అని పదివేలచందముల నాత్మజులం దడవాడి కోమలిం
గనుఁగొని రాముఁ జూచి జనకక్షితినాథతనూజ సాధ్వసౌ
ఖ్యనివాతి కాత్మనోర్చి యనఘస్థితి లోకము కెక్కఁ జేసె నే
మని పలుకంగ వచ్చునని యాడి కడుం గొనియాడి వేడుకన్. 1891

క. తనకుఁ దగుభంగి మ్రొక్కిన, తనయుల దీవించి దశరథవిభుఁడు మునువ
చ్చిన సురవిమానరాజ, మ్మునఁ గ్రమ్మఱఁ జనియె దివిజముఖ్య సహితుఁడై. 1892

చ. హరిపదబంధురంబుఁ గపిలానుగుణంబు నరుణప్రభాఢ్యమున్
గరుడ సహస్రము వేగ మనఘుం బతిరిక్త విశాలకిన్నరా

వ. తదనంతరంబున వసుంధరానందనానందకపదారవిందంబులకు మ్రొక్కి యథోక్తము
లిరువుర్కుడుగుణంబు లగ్గించి మిక్కిలి దీవనలు వడసి సమస్తంబు కుశలంబ యని
యడుగుటయు. 1416

క. అతఁ డతఁడైన విధమునఁ, గౌతూహల మొప్పఁ దల్లి గాఢస్నేహో
త్సేకమతిఁ గౌఁగిలించిరి, ఖ్యాతిసుమిత్రాసుతుండుఁ గైకొనుచుండున్. 1417

తే. అచట శత్రుఘ్నుచే రాఘవాగమనము, విని వసిష్ఠుఁడు ముదమంది విస్మయమున
దశరథాంగనలును దోఁడ దగినయూన, పంక్తితోఁ జనుదేఱఁగఁ బయలుదేఱి 1418

క. పరమోత్సవం బయోధ్యా, పురమునఁ గావింపఁ బంచి భూరిద్యుతివి
స్ఫురితాంబరప్రపూర్ణుం, డగు భరద్వాజనియమిధన్యాశ్రమమున్. 1419

ఉ. చేరి వనాటరాత్రిచరసేవితు నాతఁడు భ్రాతృయుక్తు ధా
త్రీరమణీసుతాయుతుని శ్రీరఘురాముమునీంద్ర వంద్యుఁగ
న్నారఁగఁ జూచి జన్మము కృతార్థత నొందె నటంచుఁ దన్నమ
స్కారము లర్ఘ్యపాద్యములుఁ గైకొని కైకొని యాదరంబునన్. 1420

వ. ఆశీర్వదించి యభినందించి. 1421

క. దశకంఠుని బాధల దుర్దశఁ గంతుకానులైన ప్రజల దివిజుల
న్వశదగతిఁ బ్రోచు మతిమను,జశరీరం బూనినట్టి శార్ఙ్గి సుమహా 1422

త్రిమూర్త్యాత్మక స్తవకందకము. శివవిప్రవినుత యమృత,భవభయమోచన శశిప్రభాకరరాజీ
వవిలోచన దేవముఖవి, భవభాషానాథవంద్య భవ్యవిధానా. 1428

వ. అని యనేక విధంబుల నతని విపినవాసకథాసేతువిధానుగకథాధిక ప్రయోజనం
బు లుగ్గడించి సౌమిత్రి యుదితవర్తనంబుఁ గీర్తించి జానకి యుత్తమగుణంబులెత్తి
పొగడి యానందించుటయు. 1424

క. అంతటమున్న సుమిత్రా, సంతత్యవరజనితుండు శత్రుఘ్నుఁడు ఫా
లాంతాంజలిపుటుఁడ సత్కృ,త్సంతోషయుతుండు రామచంద్రుపదములన్. 1425

క. తననయనచకోరంబులు, దనివోవఁగ నూఁడియున్న తమ్ముని శత్రు
ఘ్నుని నప్పుడు గాఢాలింగన మొనరిచె న్చిరంబుఁ గడు మూర్కొనుచున్. 1426

క. దీవించుచుఁ దమ్ముని సం,భావించుచు నివ్విధమునఁ బరిరంభణసౌ
ఖ్యావహామున మేను మఱచి, భూవిభుఁ డసకృత్ప్రమోదమున మునుఁగుటయున్.

వ. లక్ష్మణానుజుండునుం బొంగియుండె నంత రాముండు వనజపమేతుండై. 14:8

క. మొగిచిన చేతులు ఫాల, మ్మొగిఁ జేరిచి నిభృతినారఘూత్తమమణి వే
ముగురమ్మలఁ బోలిన యా,ముగురమ్మల పాదపద్మములకున్ మ్రొక్కెన్. 1429

మ్రొక్కినరామలక్ష్మణుల మోముల మోములుచేర్చి చేర్చి యా
యక్కులు నక్కుమారకుల యక్కుల నక్కులుమోపి మోపి చ
న్మక్కులదగ్గఱి దువ్వులు మోముల నమ్మదబాష్పపూరముల్
గ్రక్కుచుఁ బారవశ్యమును గాంచి మునింగిరి సమ్మదాంబుధిన్. 1430

క. బుడుతలు తమకు నమ్రద్ధులఁ, బుడుకుచు మ్రొక్కకు శిరములు మూర్కొనిమేనుల్
పుడుకుచు మువ్వున్నలు నప్పుడు గాల్చిరి చింతలనెడు పుడుకలనెల్లన్. 1431

వ. వెండియు నపరిమితానంద భరితలగుచుఁ గుమారుల ముహుర్ముహుర్నమస్కారంబు లకుం బునఃపునరాశీర్వచనంబు లొసంగుచుఁ దదీయవనవాసాదిక్లేశంబు లుగ్గడించి కన్నీరు నించుచుం బ్రత్యేకకుశలప్రశ్నంబు సేయుచు 1432

తే. కటకట కటిక గ్రొగ్గంటి తుటుములోడ, నొడల బ్రేలెడు నిడుద కెంజడలతోడ
మురువు దఱిగిన మెట్టుఁదామరలతోడ, వచ్చి కన్నులఁ బడినార వత్సలార. 1433

వ. అని యిట్టి ప్రేముడి పలుకులం బాలకులం బొదివికొనియుండి రట్టియెడ సీత యత్తలకు మ్రొక్కుటయు. 1433

ఉ. గ్రుచ్చి కవుంగిలించుకొని కోడలి దీవనలిచ్చి మచ్చిక
ల్పెచ్చుపెరుంగ నాపెగుణబృందము లెంతయు నచ్చిమెచ్చి వా
పుచ్చి పతివ్రతామణిరొ భూసుత పుట్టిన యిల్లు వేడ్కమైఁ
జొచ్చిన యిల్లుఁ గీర్తులకుఁ జొన్పితి ని న్వినుతింప నేర్తుమే. 1434

క. దాసీనివహం బెల్లను, దాసీనివహంబుగాఁగఁ దలఁచి సుఖములం
బాసి మది విసువవైతి స్వైదాసిక నినుఁ బోలునట్టి పడఁతులు గలరే. 1436

క. భాంగడు గతి నలవాణియు, మంగళదేవతయు సర్వమంగళయును గా
కంగనలు నీకుఁ బురుడే, మంగళదేవతవు సర్వమంగళవాణీ. 1437

సీ. క్షాళకసంవ్యాప్త కాళకపరిపూర్ణవనములు క్రీడోపవనములనుచుఁ
బటుపలాశపలాశ భయద కంటకలతా భవనము ల్కేళీభవనము లనుచు
వ్యాళసంవేష్టిత వ్యాళమహాద్రిగుహలు విలాసాంతర్గృహంబులనుచుఁ
గ్రవ్యాదకంచరక్రవ్యాద సంకలితారామలంచత్కృతకారాములనుచుఁ
గఠినకాంతారధూసరాగాధఘోర, రీకదంబంబు దీర్ఘికానేక మనుచుఁ
దలఁచి రొదఁదాల్మి సెలకొల్పి ధవుని పిఱుఁద, విపినములఁ దిరిగి వచ్చితివి గదమ్మ.

క. నినుఁ గోడలవని మన్నించిన కతమున మాకులము ప్రసిద్ధి వహించెన్
నినుఁ బుత్రిగాఁగ మహిఁబడసిన జనకుని భాగ్యమహిమ చెప్పన్వశమే. 1439

వ. అని సీతం బొగడి కన్నులం గప్పికొని పురుషార్థ చతుష్టయంబుంబోని పుత్రచతుష్టయంబుం గని ప్రమదం బావహింపం దమమనంబుల. 1440

క. వసురాశిఁగనిన చక్రము, లసకృద్వసురాశిఁ గనిన యధనులుఁ గడుసం
తసమందు రీతిఁ బుత్రుల, వసునిభులం గాంచి యుత్సవము నొందు నెవర్. 1441

వ. భరతుండును భృత్యామాత్య పురోహితాది సముచితపరివార బంధుసమేతంబుగా యుత్క్రమంబున భరద్వాజ సందర్శనంబు నడిపి పవనతనయాదుల సాహాసోపకార ప్రకారంబు లగ్గడించె నపుడు. 1442

క. భామ మెఱయు రాఘవుఁ డాజానుభుజుఁడు రాముఁ డుల్లసము మీఱ మహీ
జానుజులతో భరద్వాజానుమతిం బడసి కపిచయం బగ్గి పక్. 1443

సీ. కువలయానందమై గురుశైత్యకరమయి నవనూత్న చంద్రమండల మనంగ
నమితచంద్రామోద మైసద్విభూతియై పరమేశ్వరుని జటాభాగమనఁగ
నవిరళ నీలమై భువప్రశస్తమై యంచితప్రావృడ్ఘనము చమనంగఁ
గంధాతమయమయి కలితావదాతమై మేరుశైలాసప్రకారమనఁగ
భూరిసార ప్రవాళ విస్తార మగుచుఁ, బ్రకట పారిపూర్ణతరవనరాశి యనఁగ
రూఢి దనరారు పుష్పకారూఢుఁ డగుచు, రాముఁడు సమస్తజగదభిరాముఁ డగుచు.

క. వినుత హరికోటి రయమునఁ, జని నందిగ్రామము న్విశాలయశగపా
వనదిగ్రామము నెమరం,గని భూమివిభుండు పుష్పకముఁ దగ డిగె నొకర్. 1445

క. వసుధామకులమణియుభిన, వసుధామయవాజ్ఞితతుఁడు భరతుఁడు భక్తి
న్వసుధారాజ్యభరముతో, నొసఁగిన పాదుకలు దొడి శుభోజ్జ్వలభంగిన్. 1446

వ. నందిగ్రామంబున కపూర్వవిలాసం బావహింప భరతావాసంబునకుం జని. 1447

సీ. కోటిబాంధవవృక్షకోరంబులకు మందహాసచంద్రిక నుల్లాపమొసఁగి
సమ్మునీశ్వరసాధుసహాకారబృందంబు విపులదయామృతవృష్టిఁ దనిపి
వలిమఖధ్వజినీకులయుమందముఁ గటాక్షాంశు రోగంబున నలరఁజేసి
పౌరజానపదసంస్తాసమ్యము వాక్సుధాంబుపూరమున దైన్యంబువాపి
పరగ భరతాదిసోదర సమ్మతాంబు, రాశి నిజరాక మబ్బెంగఁ జేసి రాము 1448
చంద్రభూజాని భూలోకచక్రుఁ బోని, కాంతి నొప్పారె నపివారకత్నుఁ దేజము.

వ. అఖండాఖండల వైభవాధికుండై సమస్త బంధుపరివారంబుఁ బరివేష్టింప సుఖోత్సవిష్టుండై యుష్టగోష్ఠి సంతుష్టాంతరంగుం డగు రాముండు నిజపాదుకామూల భరతమహీపాలకృతవిశాలమహీపాలనసౌష్ఠవం బభివర్ణించు పౌరజానపదలోకాలోకనంబు నం గుతూహలుండై. 1449

క. బహుమాన పూర్వకముగా, గుహునిం బోఁబనిచి యారఘుప్రభుఁడు మహా
మహుఁడప్పుడు సోదరత్రయ, సహితుండై పటు జటావిసరము దిర్చెన్. 1450

చ. ఇటులు జటోత్కటుం బపనయించి పృథుస్తనయిత్నుమండలో
ద్భట పటలంబుఁ ద్రోఁచిన సుధానిధిచందము నొందె సద్భటా
ర్భటులు లలియంగ నంత రఘుభర్త మహార్తము నిశ్చయించె వి
స్ఫుట పటుశోభనంబులను జొన్పుదు దాని నయోధ్య కేఁగఁగన్. 1451

క. కడుకొని వినఁ దలఁచిన ష్యాప్పాను వత్తువుగాని కదలి పోమ్మని పూజ
లగను నొనరించి కుబేరుని, కడ కనిచె న్నృపుఁడు పుష్పకము సాదరుఁడై. 1452

వ. తదనంతరంబున.

శా. స్ఫాయద్భక్తితరు ల్సహోదరవరు ల్వాగ్మ్వంబులం గొల్వఁ బా
దూయుగ్మోచ్ఛ మహోత్తమాంగుఁడు మరుత్పుత్రుండు మున్నేగ దై
తేయస్వామి విభీషణుండు గనుభక్తిం జేరి రానవ్వు యా
త్రాయత్తంబగు చిత్తవృత్తి రఘువంశ్యస్వామి యుత్సాహియై

క. కుండల దీప్తిక్షాళిత, గండస్థలుఁ డగుచు రథముఁ గైకొని యొప్పెం
జండకిరణుండు పొడుపుం, గొండ పయిన్వెలుఁగు గతి రఘూద్భవుం డంతన్. 1854

శా. చక్రానంద సహస్రభానురుచిరోచ్చస్యందనారూఢిప
చ్చక్రాళి న్వెలయింపఁజేయుచు మనోజ్ఞ ప్రక్రియాలోలుఁడై
శక్రాద్యష్ట దిగీశభావితయశో జాలప్రతీతుండునై
శక్రాళిప్రహసత్తముండు వెడలె న్సాకేతవీక్షార్థియై. 1455

వ. తదవసరంబునం గౌసల్యయు సపత్నీద్వయసహితంబుగాఁ బుణ్యాంగనానినీకదంబకల
యితం బగు జనకనందన కర్ణీరథంబు ననుసరించి సముచిత యానంబున వెడలె నంత.

మ. హితవృత్తిం జని రాఘవుండు గనియెన్ హేమప్రభాజాలని
ర్జిత పక్షద్వయచక్రవాక మిథునాక్షేపప్రచారంబుఁ బా
యుతరంగోద్గతవాతకంపితమహీజాట్యాఖికాదోలికా
స్థితకీరంబు లసన్మనోజ్ఞ సరయూతీరంబు దూరంబునన్. 1457

క. కని తత్సమీపమునకుం, జనునప్పుడు కుముద కమలసౌరభము వెసం
గొనిన మలయానిలమున, మ్మనిఁగిన రామునకు లక్ష్మణుం డిట్లనియెన్. 1458

సీ. కలిత రక్తోత్పల కలికా విశేషహారతి దీపకలికా ప్రతతులతోడ
నధికవాఃకేళీసమాయాత భద్రేభపటుకుంభభద్రకుంభములతోడ

శైవాలసంగతచరమాంగ చక్రవాకమనోజ్ఞ కిసకలశములతోడ
హంసపక్షచ్ఛదాచ్ఛాదిత విశాలసైకతవేదికాచయముతోడ
కందళాచార లాజాప్రకరముతోడఁ, గమఠ సౌవర్ణచారుపీఠములతోడ
భావిపట్టాభిషేక సంభారములఁ బూనిన నది వోలె నున్న దిన్నదిఁ గాంచె. 1459

క. అని లక్ష్మణునకుఁ దెలుపుచు, వనముల నగ్గింప భరతశత్రుఘ్నులు మె
చ్చునటు గీర్తింపఁగ రాముఁడు, చని గాంచె నయోధ్య నహితజనతాసాధ్యన్. 1460

వ. కాంచి యపార కపివార పరివార సహితుండై తూర్యనాదంబులు దిశాంతరాళంబు
లు మిన్నుముట్ట నగాగమనంబునం బొంగు కులాంగనయుం బోలె వివిధాలంకార శో
భితయై వసంతసమయోద్యానంబునుం బోలెఁ గుసుమ ప్రకర విస్ఫురద్విశాల సా
లంబై హిమకరోదయావసర ఘూర్ణమానమహార్ణవంబుం బోలె ధవళ తురంగ తరం
గంబై శారదాముఖంబునుం బోలె సంగీతవిద్యానిలయంబై వెలయు నయ్యయోధ్యా
రాజధానీప్రవేశంబు కృతజయుంబునం బొదలు మహేంద్రుండు సురాచార్యానుమ
తుండై త్రిదశాలయప్రవేశంబు గావించు చందంబున దశకంఠజయుండగు రాముం
డు వసిష్ఠానుమతుండై యాచరించె నంత.

తే. గీ. తపవనంబులఁ దూఁటి పయోజవనవి, హారమొనరించి ధారాగృహములమలసి
గంధగజగండమిళితసకలితగంధ, గంధవహవృత్తి నెదిరించె గంధవహుఁడు. 1462

క. సుందరగతిఁ బొలుచు పురందరవిభవమునఁ దత్పురం బేగమనో
నందకులెవాటులు మిగతుం, బొందిరి రమ్యతమాను నవ్విబుధులవిధమున్. 1464

చ. ఇభఘటలున్నతోన్నత కిరీటుల వాకల నేగ మౌక్తిక
ప్రభలు వెలుంగ ఛత్రములు పట్ట సమస్తజనాంగకాళి
తభినవభూషణాకులోలయుం బటువేత్రకరుల్ నదింప భూ
విభులు పదారవిందములు వేడ్క భజింపఁగ రాముఁ డావృతిన్. 1465

వ. ఘంటాపథంబుఁ దరియం జొచ్చుచున్న యవసరంబున. 1466

క. లాజలు నతులితలహరి దూ, ర్వాజాలంబులును బూలు నవమౌక్తికముల్
రాజపథసౌధపుంక్తుల, స్త్రీజనములు చల్లి పుష్ప సేసలు పఱపై. 1467

క. శ్లాఘాతిశయవచోజప, మాఘాతసముద్రలంఘనాద్యభినుతితో
రాఘవవిరోధిజయునఁ, మాఘోషము చెల్లెఁ బురముఁ దెల్లెపలన్. 1468

క. హనుమద్భల్లూకపస్వౌరినలాంగదకుముదకేసరి దధిముఖమహా
పనసగజగంధమాదన, వినతసుషేణగవయద్వివిదమైందాదుల్. 1469

చ. బహువిధవాహనంబుల నపారవిభూషవిభూషితాంగులై
యుహిపరిముక్త కంచుక నిభాంశుకముల్ ధరియించి గంధమా
ల్యహితశరీరులై ఫలరసాసులఁ దృప్తి వహించి యెంతయుఁ
రహివిహరించిరప్పురవరంబున రాముఁడు సంతసింపఁగన్. 1470

క. తాలిమి శ్రీమానమతీస్న, తాలక్ష్మణభరతశత్రు దారకశత్రు
ఘ్నాలంబనుఁడై రఘుభూపాలుం డత్యాదరమున బట్టను మేగన్. 147

క. ఇట్లఖిలజనానందంబుగాఁ బురవిహారంబునం బ్రీతుండై. 1471

క. భూమీసురబాంధవ భృత్యామాత్యక నాగరకుల నానతిఁ బేరం
భామితకరుణాదృష్టి, ప్రేమాబహుమాన సుఖపరిప్రశ్నములన్. 1472

ఉ. సంతసమంద, జేయుచు వసంతుఁడు పుష్పవనంబులోని క
త్యంతముదంబునం జనిన యట్లు వినూత్నచిరత్నదీపికా
క్రాంతశిరోగృహాంతవిధుకాంతశిలాస్థగితోరువేదికా
భ్యంతరమందిరాంతర మహాద్యుతి తేజుఁడు సొచ్చె వేడుకన్. 1473

వ. అనంతరము భరతుం డభీష్టసుఖావాసంబు లగునివాసంబుల వానరముఖ్యుల విడి
యించె నంతసీతాకాంతయుం బుణ్యకాంతాకరాంకలతాంతతాళవృంతానిలాలోల
మూర్ధజకుంతలయై శుద్ధాంతంబు చొచ్చె నట్లఖండవిభవంబున నగరుసొచ్చి రాముం
డుచితోపనోదంబుల వీణాదిమనోహరసంగీతనాదంబుల బాంధవానుమోదవాదంబుల
నారేయి సుఖవృత్తిఁ గడపుటయు. 1474

సీ. ఉదయాభూభృచ్ఛిఖరోత్తుంగ ఫణిఫణా రమణీయకృదనంతరత్న మనఁగ
విధుమయూఖవ్యూహాల విస్రసనవిహాయసరసంచార హంసయనఁగ
భువనప్రకాశకబుద్ధి వీక్షితహాయపక్షిర ద్దక్షిణచక్షు వనఁగ
బంక్తికంఠవిదారి పట్టాభిషేచనార్థసుకల్పితవసురాశి యనఁగ
రహియజుస్స్వామబుగ్జుతురగసమృద్ధి, మూఁడుమూర్తులు మెదిపిన ముద్ద యనఁగ
నుదయమయ్యెనినుఁడు ప్రాక్తలోదరీముఖస్థగితచిత్రకాంతి ఖగతి ఖగతి 1475

తే. శ్రీరఘుస్వామి పట్టాభిషేకమునకు, సర్వతీర్థాంబువులు సంగ్రహించి
ధర్మకలశంబు వెలుపు ల్పంపిరనఁగ, భానుఁ డుదయించె నభినవభానుఁ డపుడు.

సీ. వజ్రసంకల్పితద్వారబంధములకుఁ బొలుపారు కుంకుమపూఁతలగుచుఁ
గమనీయబహుచిత్రకాయమానములకు నవకిసాలయతోరణంబు లగుచుఁ
బ్రాతస్సముద్ధిత భామాధరములకుఁ గర్పూరతాంబూలకాంతులగుచు
మీనగోత్రాధరచామరకూటనిభసౌధశతకైరికధాతు లగుచు

వరుణసరసీరుహాకరోవిహారమునకు, రమ్యములకునొప్పు సుమపరాగమ్ములగుచుఁ
బలురథములకు రత్నకంబళములగుచు, నరుణగతి మించెఁ దరుణారుణాతపములు.

చ. అహిమకరోదయభాస్వదుదయమ్మునకు న్నమరుగాఁగ వేడుక
న్సహసహజన్ముఁ డన్నృపతిచంద్రుఁడు రాముఁడు వందిమాగధ
ప్రహితనుతుల్వెలంగఁగఁ బ్రభాతమునం దగ మేలుకాంచె బూ
ర్ణహిమకరాననాంబురుచి యందొఱకందొవలుత్సహింపఁగన్. 1478

వ. మేలుకని కృతకాల్యకరణీయుండును ధృతదివ్యాంబరవిభూషణుండును నతసామంత మహీపాలకుండును వృతబంధుసహోదరామాత్యుండును ధృతమహీదేవతానివహుండును సంతతపౌరజానపదకవిప్రవరప్రకరుండును స్మితసుందరాధర ముఖాంభోజుండును మితచతురమధుర వాక్సమాజుండును మహాతేజుండునగు రామరాజుం గనుంగొని సమన్విత వామదేవాది మహామునిశ్రేష్ఠుండగు వసిష్ఠుం డెల్లవారల యుల్లంబులఁ బల్లవింప నల్లన నిట్లనియె. 1479

ఉ. చేరుడ యయోధ్య మారుతము శిష్యులఁగూడి మునీంద్రులెల్లసం
జేరి రయోధ్యజానపదసేవిత యయోధ్య వరాభిషేకసం
భారములెల్లఁ జొప్పడె సమస్తమహీవలయాధిరాజ్య మిం
పారఁగ రామమూర్తికి సమర్పణసేయక జాలమేటికిన్. 1480

క. నుతపుణ్యనదీజలములఁ, జతురంభోధ్యుదకములును శైలచరులు స
మ్మతిఁ దెచ్చి రఖిల జనమాన్యతమై పట్టాభిషేకనిలయం బమరెన్. 1481

వ. అని పలికి కౌసల్యాగర్భసంభూతభూతప్రభూతవర్తనం బుగ్గడించి. 1482

క. పదువాలుగునబ్దంబులఁ, బదునాల్గు యుగంబులయ్యె ధరతున కతఁడు
మ్మదమందె ధరాభారముఁ, గదలిచి రాముతలఁ బెట్టఁగాఁ దితిసనుమన్. 1483

క. కావున రాఘవు నఖిల మహీవలయముఁ జేర్మిమీఅనేలు నిభునిగాఁ
గావింతము యభిషేకమహావిభవం బనుచు దుర్భరానందమునన్. 1484

వ. సమస్తజనానందకరం బగునమ్మహావార్త దశరథాంగలకెఱింగించి తదనుమతంబు వడసి దేవతాజయజయధ్వానంబుతోన భూదేవతాశీర్వాదంబులును దివ్యదుందుభిరవంబులతోనఁ దూర్యాంతరంబులును గల్పకప్రసూనాసారంబుతోన పుణ్యకాంతాకరాక్షతాసారంబులును గంధర్వాప్సరోలాస్యంబులతోన వేశ్యాలాస్యంబులును నొక్కట నిరతికి న్నలరిం జాలిరుప్పొ నప్పు డరుంధతీవల్లభుండు వివిధప్రభాభాసురంబును ముక్తాఫలవితర్దికాలంకృతంబునై క్షితిపార్శ్వదిశయందొంటి సభామండపాభ్యంత

రంబున నత్తుంగంబై పూర్వశైలసదృశంబగు భద్రాసనంబున రోహిణీపతిసముండగు
హిమకరుఁబట్టి జానకీసనాథు రామమహీనాథు సుఖాసీనుం జేసెనంత 1485

క. నవరత్నమయాలంకరణవిశేషము పేర్మిరోహణమహీధ్రమునా
నవనివిభుఁ డొప్పుచుండె నపుడు వసిష్ఠాదులుగడఁగి కడునెమ్మనమునన్ 1486

మ. ఉపమాతీత యశోధురంధరు గుణాఢ్యు న్సర్వ సర్వంసహా
ధిపతిత్వంబు వహింపు మీ వనుచుఁ బ్రీతిన్భర్మపట్టంబు సు
త్యపదిష్టస్థితి మానవేశ్వరలలాటోపాంతముం గూర్చి ర
చ్చపుఁగప్పుం బెనుమబ్బు తీవమెఱపు న్సంధించుచందంబునన్. 1487

చ. కలిత మనోజ్ఞపల్లవవికాసిత పుణ్యనదీజలోజ్జ్వల
త్కలశము లొప్ప నవ్యకరకంజములన్ ధరియించి వారిచం
ద్రులిటులు తద్దకారసముఁ జిల్కుము మాపయినంచుఁ దెల్పు న
చ్చెలువున రామచంద్రు నభిషేక మొనర్చిరశేషభూతికిన్. 1488

వ. మఱియుం దగువారెల్ల రాఘవుం బుణ్యతీర్థజలంబుల విధ్యుక్తక్రమంబున నభిషే
కించిరి. 1489

కుముదబాంధవు బోలెఁ గువలయానందుఁడై యమృతధారాపూరితాత్ముఁడగుచుఁ
గనకాచలముఁబోలె ఘనపావకటకుఁడై విబుధనదీజలవిమలుఁ డగుచు
నష్టమూర్తిఁ బోలె నారాధ్యమకుటుఁడై సంగతగంగోత్తమాంగుఁడగుచు
నీలాంబుదముఁ బోలె కాలివిలాసుఁడై విహితాంబుపూర సంవిహితుఁ డగుచు
గల్పకముపోలె మధురసకలితపాణి, పల్లవుండయి యభినవఫలదుఁ డగుచు
సీతతోఁగూడి పట్టాభిషేకశోభనము వహించెడు వేళ రామమహీవిభుఁడు. 1490

క. పాటించి రామమూర్తికి, హాటకకలశోదకంబు లభిషేకింపన్
మేటి జలధారలొప్పెం, గాటుకకొండపయి నజకవచము మాడ్కిన్. 1491

వ. ఈరీతి నఖిలభూతధాత్రీవలయాభిషేక సామ్రాజ్యసంశోభితుండై గురుబ్రాహ్మణ
మాతృదేవతావందనంబు లాచరించి సమస్తజనంబుల నభిమతప్రదానంబులం దనిపి సం
తుష్టుండై. 1491

క. ఆవిభుఁడు దనకుఁ గావ్కలు,గా వేలుపు లంపినట్టి కనకాంబరభూ
షావిసరము వాదృతి సుగ్రీవాదుల కొసఁగి సత్కరించుచు మఱియున్. 1493

సీ. అభీష్టగస్తుప్రియవచనంబుల నలనీలాంగదజాంబవద్విభీషణాదులందనిపి వచ్చుచుం
బోవుచుందురుగాకయని వారివారి నివాసంబుల కాదుచుం గ్రాదుచుం బోవనట్లు

సేవాసంగి పీడ్కొల్పి జనకనందన నందనస్నేహంబున మన్నించు మహాబలన దనుం దమ్ముల౦ గలిపికొని తనయొద్దన యునిచికొని. 1494

క. మందారముఁ గల్గికొనిన, నుందీవరు లగు పుత్త్రులను జెన్నొంద మిం
చుం గోరయము జనక మహీభృన్నందనఁ గూడి మహీ యాజనందనుఁ డేలెన్. 1495

క. వలసినయప్పుడు వానలు, గలుగఁగ మగణములు సట్టుకా రుక్ క్షామా
నలబాధలుఁ దస్కరజాతుల పేరులు నెఱుఁగకుండఁ బ్రోచెం బ్రజలన్. 1496

క. ఆ సూర్యాపతి హితుఁ డొ,య్యనసూర్యాణముగ నాజ్ఞనలరిచి మహిలో
నసూయాసుహృదయుఁ డీ,యనసూయా సజ్జ ప్రియుం బొనరుచు నెన్. 1497

వ. సమస్తజనహృదయానంద జనకంబుగా ననేకసహస్రవర్షంబులు మహీపాలనసుఖం బనుభవించుచుండె నిమ్మహాకావ్యరత్నంబు దురితాపహంబును జయావహంబును నగు నని చెప్పి వాల్మీకిమహర్షి మహామహులు దయ్యె మహాప్రభూ వేంకటేశ్వరా యవధరించి రక్షింపుము. * 1498

గద్యము.

ఇది శ్రీసూర్యనారాయణపదాబ్జధ్యానపరాయణ భూమదైర్యవినను రామశాస్త్రి
తనయ పండితసేవాసముచ్చయ శ్రోత్రస్థ లక్ష్మణాగ్రణీకుఁడైన
దాశరథివిలాసంబను మహాప్రబంధంబునందు
సర్వంబును షష్ఠాశ్వాసము.
సంపూర్ణము.

---

* కవి యాశ్వాసాంతపద్యములు రచింపలేదు.

# అముద్రిత ఆంధ్రగ్రంథ సర్వస్వము.

| | | | | |
|---|---|---|---|---|
| 1 | జాహ్నవీమాహాత్మ్యము. (ఏరుఁగు లక్ష్మణకవి) | 0 | 10 | 0 |
| 2 | సీమంతినీకళ్యాణము. (పెనుమళ్ళ సోమన్నకవి) | 0 | 10 | 0 |
| 3 | విజయనందనవిలాసము. (మంగళగిరి ఆనందకవి) | 0 | 10 | 0 |
| 4 | వాల్మీకిచరిత్రము. (రఘునాథభూపాలుఁడు) | 0 | 8 | 0 |
| 5 | రంగనాథరామాయణము. (కాచభూపతి విఠ్ఠలరాజు) | 1 | 0 | 0 |
| 6 | శ్రీరంగమాహాత్మ్యము. (కట్టా వరదరాజేంద్రకవి) | 1 | 0 | 0 |
| 7 | సారంగధరచరిత్రము. (కూచిమంచి తిమ్మకవి) | 0 | 12 | 0 |
| 8 | భార్గవపురాణము. (కాండూరి వేంకటదాసు) | 1 | 4 | 0 |
| 9 | నారాయణాచలమాహాత్మ్యము(ఎల్లమరాజురంగధామకవి) | 0 | 12 | 0 |
| 10 | శ్రీలక్ష్మీనారాయణపరిణయము. (శివపల్లి సర్వోత్తమకవి) | 0 | 12 | 0 |
| 11 | నలచరిత్రము. (రఘునాథభూపాలుఁడు) | 1 | 0 | 0 |
| 12 | సర్వకామదాపరిణయము. (శిష్టు కృష్ణమూర్తికవి) | 0 | 10 | 0 |
| 13 | సీతాపరిణయము. (వాసిరెడ్డి సుబ్రహ్మణ్యకవి) | 1 | 0 | 0 |
| 14 | మిత్రవిందాపరిణయము. (శ్రీరాజా రావు జనార్దనరంగారాయణింగారు, బొబ్బిలి.) | 0 | 4 | 0 |
| 15 | నానార్థనిఘంటు | 0 | 4 | 0 |
| 16 | నీలాపనిందానివారణము. (మాడభూషి నృసింహసూరి) | 0 | 4 | 0 |
| 17 | బలరామక్షేత్రమాహాత్మ్యము. (మండపాకకామకవిగారు) | 0 | 8 | 0 |
| 18 | సుధీరంజనము అను ధ్రువోపాఖ్యానము. (ఓగిరాల జగన్నాథకవి) | 0 | 4 | 0 |

వలయువారు:—అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము,

చిత్రాడ, పిఠాపురము,

తూర్పుగోదావరిజిల్లా.

# శ్రీ రామవిలాస గ్రంథమాల

## — నవలలు. —

| | | |
|---|---|---|
| 1 | ప్రభాతము | 1-0 |
| 2 | వినోదిని 1 వ భా. | 0-12 |
| 3 | వినోదిని 2 వ భా. | 0-12 |
| 4 | ప్రేమలత | 0-8 |
| 5 | పరుసవేది | 0-8 |
| 6 | మయసభ | 0-10 |
| 7 | అపూర్వప్రతిభ | 0-10 |
| 8 | చాందసులాన | 0-10 |
| 9 | చినరంగరావు | 0-6 |
| 10 | హర్ష చరిత్రము 1 భా | 0-8 |
| 11 | పాణిగ్రహణము | 0-1 |
| 12 | సహృదయ | 0-4 |
| 13 | తాతాజీవితము | 1-0 |
| 14 | దోమాడయుద్ధము | 0-12 |
| 15 | కమలావతి | 0-10 |
| 16 | స్నేహలత | 0-14 |
| 17 | రసపుత్రజీవనసంధ్య | 0-14 |
| 18 | కాంచనమాల | 0-3 |
| 19 | సీత | 0-10 |
| 20 | మధురమంజరి | 0-1[illegible] |
| 21 | దమయంతి | 0-8 |

## — ఇతరగ్రంథములు. —

| | | |
|---|---|---|
| 22 | స్త్రీనీతిపద్యరత్నావళి | 0-[illegible] |
| 23 | రాయలరాజనీతి | 0-4 |
| 24 | ఐరోపామహాసంగ్రామము | 0-2 |
| 25 | ఓటరులకర్తవ్యము | 0-2 |
| 26 | విద్యావంతుని ధర్మములు | 0-2 |
| 27 | హితవాది (విమర్శనము) | 0-1 |
| 28 | గోషా | 0-8 |
| 29 | సంగీతవ్యాసములు | 0-4 |
| 30 | భగవద్గీతామృతబిందువు | 0-4 |
| 31 | చమత్కారరత్నావళి | 0-4 |
| 32 | బద్దినీతులు | 0-4 |
| 33 | కీ॥ శే॥ కావ్యనిధి శ్రీచెలికాని లచ్చారాయజీవితచరిత్రము | 1-0 |
| 34 | కుచేలుడు | 0-2 |
| 35 | ప్రేమమయిరాధ | 0-4 |
| 36 | రుధిరస్రవంతినాటకము | 0-4 |
| 37 | శ్రీరాముని జీవితచరిత్రము. | 1-8 |
| 38 | మల్లెమొగ్గ | 0-1 |
| 39 | రోహిణి | 0-2 |
| 40 | పాణిగ్రహణము | 0-1 |
| 41 | వెలమలుక్షత్రియులా ? | 0-2 |
| 42 | కురంగము | 0-1 |

వలయువారు:— శ్రీరామవిలాసగ్రంథమాల,
చిత్రాడ, పిఠాపురము,
తూర్పుగోదావరిజిల్లా.